మహిళావర్ణం

Womanscape

First published in 2001 by
Asmita Resource Centre for Women

Asmita Resource Centre for Women
10-3-96, Plot No. 283, 4th Floor, Street No. 6, Teacher's Colony,
East Marredpally, Secunderabad - 500 026. A.P. India
Ph.: +91-40-773 3251 • Fax : +91-40-773 3745
E-mail : asmita@hd1.vsnl.net.in

ISBNs : 81-7525-206-5(HB)
81-7525-207-3(PB)

Photographs : *Bharath Bhushan*

Design & Production :
Ramesh S. Deshpande
Lingeswara Rao K.V.D.
Chandra Babu J.
Ramachandra K.
Sridhar
& Raj Mohan Tella

Processing & Printing : *Pragati Art Printers*

Publication of this book has been made possible through grants from
HIVOS *and* **UUA-Holdeen India Program**

రేపటి చరిత్రను నిర్మించే స్త్రీలకు

For those women who will
build history tomorrow

మా ప్రయత్నం

కొత్త సహస్రాబ్దంలోకీ, శతాబ్దంలోకీ అడుగుపెడుతున్న సందర్భంలో గడిచిన కాలాన్ని పరామర్శించుకోవటం, ఆ అనుభవాలను స్మరించుకోవటం, భవిష్యత్తు మీద ఒక ఆశతో ఆశను పెంచుకోవటం ఎవరైనా సామాన్యంగా చేయాలనుకునే పనే. ఆ పని చేస్తూ ఈ శతాబ్దపు సామాజికాభివృద్ధిలో, సామాజిక మార్పులలో స్త్రీల భాగస్వామ్యాన్ని గురించి ఆలోచించినపుడు ఎన్నో విషయాలు మా ముందుకు వచ్చాయి. గడిచిన శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా చెప్పవచ్చనిపించింది. గత శతాబ్దపు చరిత్ర నిర్మాతలుగా వారిది తిరుగులేని స్థానమనిపించింది. ఐతే దీనిని సాధికారంగా, సోదాహరణంగా నిరూపించటానికి ఎంతో అధ్యయనమూ, మరెంతో సమయమూ పడుతుంది. ఆ పని చేయాలనుకుంటూనే ముందుగా ఈ శతాబ్దంలో భిన్నరంగాలలో, కీలక స్థానాలలో, కీలక సమయాలలో పనిచేసి అక్కడ తమ ముద్రవేసిన వందమంది స్త్రీల ఫోటోలతో, వారి గురించిన ముఖ్య వివరాలతో ఒక పుస్తకం తీసుకు రావాలనుకున్నాం. కొత్త శతాబ్దంలో స్త్రీలందరం కలిసి చేసుకునే ఉత్సవంగా ఈ పుస్తకాన్ని తీసుకురావాలనుకున్నాం. ఫోటోలు ప్రచురించాలనే నిర్ణయం చాలా ఆలోచించే తీసుకున్నాం. వ్యక్తులను చూస్తూ, వారి గురించి తెలుసుకోవటానికీ, ముఖమైనా తెలియని వ్యక్తుల గురించి చదవటానికీ ఈ తరంవారు చూపే ఆసక్తిలో తేడా ఉంటుంది. ఈ తరం యువతకు గత చరిత్రను పరిచయం చేసేటపుడు వారి మనసులపై ముద్ర వేయటానికి ఫోటోలు అవసరమనిపించింది. ఆ రకంగా వాళ్ళ జ్ఞాపకాలు మనలో ఎక్కువ కాలం ఉంటాయని మా ఉద్దేశం. వంద సంవత్సరాలుగా స్త్రీలు చేసిన పోరాటాలను గుర్తుచేసుకుంటూ జరుపుకునే విజయోత్సవంగా ఈ పుస్తకం నిలబడుతుందనుకున్నాం.

గడిచిన శతాబ్దంలో స్త్రీలు చేసిన పోరాటాలూ, భాగమైన ఉద్యమాలూ, రాణించిన రంగాలూ ఎన్నో ఉన్నాయి. మొదటిసారి చదువుకున్న సామాన్య స్త్రీలు, మొదటిగా వితంతు వివాహం చేసుకునే సాహసం చేసిన స్త్రీలు, స్త్రీ విద్య కోసం ఉద్యమించిన స్త్రీలూ, ఉద్యమాలలో చేరి జైలుకి వెళ్ళేందుకు తెగించిన స్త్రీలు, నాటకం, సినిమా, రేడియో వంటి రంగాలలోకి మొదటిసారి అడుగిడిన స్త్రీలూ– మొదటి తరపు డాక్టర్లు, శాస్త్రవేత్తలూ, సంగీతకారులూ నృత్యకళాకారిణులు, విద్యాధికులు – తలుచుకోగానే ఒళ్ళు పులకించే సాహసమూర్తులెందరో. వాళ్ళందరినీ ఒకచోట పెట్టటమనే ఆలోచనే ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. ఒకరి తర్వాత ఒకరు ఏ ఒక్క పుస్తకంలోనూ ఇమడనంతమంది మాకు తలపుకొచ్చారు. దాంతో చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన మరొకసారి బలంగా కలిగి ఎంతో గర్వమనిపించింది.

సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడా పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు. దానిని స్త్రీల ఉద్యమం ప్రశ్నిస్తూనే ఉంది. దేశం కోసం, తమకోసం ఒక సమూహంగా స్త్రీలు చేసిన పోరాటాలకూ, పడిన సంఘర్షణలకూ, సాధించిన విజయాలకూ గుర్తింపు దొరకదు. చరిత్ర అనే జగన్నాథ రథచక్రాల కింద వాళ్ల సామూహిక ఉనికి తునాతునకలైపోతుంది. దానితో కొన్ని విజయాలు సాధించిన స్త్రీలను ఒక్కొక్కరుగా తల్చుకుని వాళ్ళ శక్తికి ఆశ్చర్యపడతారు. అట్లాంటి శక్తి వంతులు అరుదుగా ఉంటారని, వారిని అసామాన్య ఉదాహరణలుగా మాత్రమే గుర్తుంచుకుంటారు. మొత్తం సామాజికాభివృద్ధి క్రమంలో విడదీయలేని భాగంగా వారిని చూడకుండా వారి జీవితకథలను విడిగా చదువుతారు. అలాంటి స్త్రీలు కూడా వేళ్ళమీద లెక్కబెట్ట గలిగినంతమంది కూడా మన చరిత్ర పుస్తకాలలో, సిలబస్‌లో కనిపించరు. ఇప్పటికి ముప్ఫయ్ సంవత్సరాలనుంచీ స్త్రీలకు చరిత్రలో స్థానం లేదనీ, ఉన్న చరిత్ర స్త్రీల ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబించే చరిత్ర కాదనే విమర్శ స్త్రీల ఉద్యమం పెడుతున్నా, దానిని మేము ఎంత అర్థం చేసుకున్నా, ఇంతమంది స్త్రీలను ఒక వరసలో చూడటం వల్ల మాకు కలిగిన కనువిప్పు గొప్పది. ఆంధ్రదేశ చరిత్రంతా కొత్తగా తెలిసినట్లనిపించింది. ఒక చైతన్య సమూహ ప్రవాహంగా స్త్రీలను మేము చూడగలిగాం. ఇంతకు ముందు విడిగా ఏ ఒక ఉద్యమంలోనో, రంగంలోనో పనిచేసిన స్త్రీల గురించి చదివినప్పుడు కలిగిన అనుభూతికీ, పలురంగాలలో పనిచేసిన వందలమంది స్త్రీలను, వారు సాధించిన విజయాలతో సహా చూడటంవల్ల కలిగిన అనుభూతికీ పోలికే లేదు. స్త్రీల చైతన్య ప్రవాహపు వేగం, జీవం, ఆ ప్రవాహక్రమంలోని మార్పులూ అన్నీ ఒక కొత్త విషయాన్ని మాకు చెబుతున్నట్లనిపించింది. సామూహికమైన ఉనికి, చైతన్యం యివే చరిత్రను రూపుదిద్దుతాయనే విషయం స్పష్టమైంది. ఇంత మంచి సాంఘిక, రాజకీయ సాంస్కృతిక వారసత్వం మనకుందని పొంగిపోయాం. ఈ స్త్రీలందరూ ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలుచుకుంటే మా గుండెలు బరువెక్కాయి. వాస్తవ జీవిత ప్రతికూల పరిస్థితులతో తలపడుతూ వారు కొత్త కలలు కనటానికీ, కొత్త జీవిత విధానాలను కనుగొనటానికీ ఎన్ని కఠిన పరీక్షలకు గురయ్యారో తల్చుకుంటే ఆ సామాన్యుల సాహసం అసామాన్యమనిపించింది. సమాజంలో ప్రతిదాన్నీ మార్చటానికి సమాయత్తమైన స్త్రీల సమూహం మాకు గొప్ప ప్రేరణ నిచ్చింది.

ఆ ప్రేరణతో, ఉత్సాహంతో ఈ పని మొదలుపెట్టాం. ఊహలకూ, ఆలోచనలకూ లేని పరిమితులు పనిలో ఎన్నో ఉన్నాయి. ముందు స్థల కాలాలకూ సంఖ్యకూ ఎన్నో పరిధులూ, పరిమితులూ ఏర్పడిఉన్నాయి. ఆంధ్రదేశానికి చెందిన స్త్రీలు అన్నపుడు ఆంధ్రదేశం గతంలో ఇప్పటి ఆంధ్రప్రదేశ్ వలే లేదు. భవిష్యత్తులో ఇట్లాగే ఉంటుందనీ లేదు. మద్రాసు ప్రెసిడెన్సి, నైజాం రాజ్యం, ప్రస్తుత కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సాలలో కొన్ని ప్రాంతాలు ఇవన్నీ ఆంధ్రుల సాంస్కృతిక రాజకీయ చరిత్రలో ఉన్నాయి. వాటిని కూడా మా పరిధిలోకి తీసుకున్నాం. తెలుగు అన్న పదాన్ని వాడకుండా ఆంధ్ర అన్న పదం వాడటానికి కారణం ఆంధ్రదేశం అన్న పదంతో ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీ లేకపోవటమే. అందువల్ల ఆంధ్ర చరిత్ర, ఆంధ్ర దేశ చరిత్ర అని అన్నపుడు పందొమ్మిదవ శతాబ్దంలో తెలుగు ప్రజల రాజకీయ సాంస్కృతిక జీవనానికి కేంద్రాలుగా ఉన్న ప్రాంతాలనూ, ఇప్పటి ఆంధ్రప్రదేశ్‌నీ, రెండింటినీ దృష్టిలో పెట్టుకోవాలి.

ఇక కాలానికి సంబంధించి ఆలోచించినపుడు సామాజికంగా స్త్రీలు తెచ్చిన పెద్ద మార్పులు ఈ శతాబ్దంలో ప్రముఖంగా ఉన్నాయి గాబట్టి ఈ శతాబ్దాన్నంతా తీసుకోవాలనుకున్నాం. వీలైనంత వరకూ అన్ని రంగాలనూ దృష్టిలోకి తీసుకురావాలనుకున్నాం. ఇక సంఖ్య విషయానికి వస్తే ఏదో ఒక సంఖ్యకు కట్టుబడక తప్పదు. పుస్తక ప్రచురణలో ఉండే ఆర్థిక పరిమితుల దృష్ట్యా వందమందిని ఈ పుస్తకంలో వుంచాలనుకున్నాం. కానీ ఆ సంఖ్యతో యేమీ తృప్తిలేదు. ఆర్థికంగా ఎంత కష్టమనిపించినా మరి కొంతమందిని చేర్చక తప్పలేదు. ఎంపిక చాలా కష్టమనటంలో సందేహం లేదు. ప్రతి రంగంలో తమ దంటూ ఒక ముద్ర వేసిన వారిని ఎంచుకోవాలి. అంటే ఆ రంగాలలో నిష్ణాతులైన ఇప్పటివారిని సంప్రదించాలి. కాలధర్మం చెందిన వారి వివరాలు సేకరించాలి. వర్తమానంలో ఉన్న స్త్రీలను కలుసుకోవాలి, మాట్లాడాలి. వాళ్ళ గురించి ఎట్లా రాయాలనేదాన్ని గురించి ఎంతో ఆలోచించాం. ఇంటర్వ్యూలు చేసి వారు మాట్లాడినది రాయటమంటే, ఇప్పుడు లేని వారితో అది కుదరదు. అందరికీ ఒక పద్ధతి పాటించటమే బాగుంటుంది. పుస్తకంలో విపులమైన ఇంటర్వ్యూలకు చోటు చాలదు. ఇంటర్వ్యూలు తీసుకుని తుంచటమూ సరికాదు. అందువల్ల ఆ పద్ధతి ఒద్దనుకున్నాం. వారి జీవిత విశేషాలనూ, వాళ్ళు చేసిన పోరాటాలనూ, సాధించిన విజయాలనూ క్లుప్తంగా చెప్పటం తప్ప మరో మార్గం కనిపించలేదు. అది కొంత నిరాశ కల్గించినా ఒక సమూహంగా సాగివచ్చే స్త్రీ మూర్తులు మా ఉత్సాహాన్ని ఏమాత్రం నీరుకారనివ్వలేదు.

ఈ పనిలో ఎందరో స్త్రీలను కలిశాం. వాళ్ళతో మాట్లాడటమే పెద్ద ఉత్సాహంగా ఉండేది. వాళ్ళ అనుభవాలు వింటుంటే ఉద్వేగం కలిగేది. చరిత్రను మా కళ్ళముందు పరిచిన వారి జీవితాలను వినటం ఈ పనిలో మాకు అన్నిటికంటే ఆనందాన్నిచ్చిన విషయం. సరిదె మాణిక్యాంబగారు "అపుడు మా కులం వారిని ఆడవద్దన్నారు. తర్వాత అన్ని కులాలవారినీ ఆడవచ్చన్నారు. మా వృత్తి, పొలాలు, జీవనం అన్నీ తీసేసుకున్నారు. ఇపుడు ఇదే జీవనోపాధిగా అన్ని కులాల వాళ్ళు బతుకుతున్నారు" అన్నపుడు సంస్కరణోద్యమ రథ చక్రాల కింద నలిగిన ఎందరో స్త్రీలు మా కళ్ళముందు మెదిలి కన్నీరు కార్చారు. స్త్రీలేమంటున్నారో వినకుండా, స్త్రీలేం కావాలనుకుంటున్నారో పట్టించుకోకుండా సాగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో ఘర్షణపడి నిగ్గుదేలి కొత్త చరిత్రను సృష్టించిన స్త్రీలూ - వీళ్ళందరి అనుభవాలతో చరిత్ర కొత్తగా పరిచయమయినట్లనిపించింది.

ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని.

ప్రతివాళ్ళూ ప్రయత్నించారు చరిత్రను మార్చటానికి.

పతితలని వెలివేసిన స్త్రీలకి పురుడుపోసిన అప్పటి కందుకూరి రాజ్యలక్ష్మి నుంచి మేకప్ రంగంలో ఆడవాళ్ళకు ఎందుకు స్థానం లేదని పోరాడిని శోభాలత వరకూ ప్రతి ఒక్కరూ కొత్త మార్పేదో తీసుకురావాలనీ, తమ జీవితాలలో సామాజిక జీవనరంగంలో కొత్త అర్థాలనూ, వెలుగులనూ సృష్టించాలనీ తాపత్రయ పడినవారే.

"నాటకరంగంలోకి కుటుంబ స్త్రీలు రావాలంటారు - మేమంతా కుటుంబ స్త్రీలం కామా - ఆమాట ఎవరు మాట్లాడినా నాకు కోపం వస్తుంది. ఏ స్త్రీయైనా కుటుంబంలోంచి రాకుండా ఎక్కడ నుంచి వస్తుంది" అని పావలా శ్యామలగారు కోపంగా అడిగిన ప్రశ్నలతో, ఈ పిత్రుస్వామ్య సమాజం స్త్రీలను శాశ్వతంగా విడదీసి, మర్యాద-అమర్యాద పరిధులలో వాళ్ళను కదలకుండా బంధించి, తనకనుకూలంగా మాత్రమే వాళ్ళ కదలికలను నియంత్రించే విధానమంతా కళ్ళకు కట్టింది.

షావుకారు జానకిగారు ఒక ఇంటర్వ్యూలో అంటారు. "శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్లు ఆ తర్వాతే... ఇదీ మన సమాజ విధానం. చివరకు మిగిలేది హీరో గొప్పతనమే" అని. చరిత్రలో కూడా అంతే. ఆ సమాజ విధానాన్ని మార్చటం తేలిక కాదు గానీ ప్రయత్నాలు ప్రారంభించటానికీ, స్త్రీలను చరిత్ర నిర్మాతలుగా అర్థం చేసుకుంటూ చరిత్రను తిరిగి రాయటానికీ ఇది అనువైన సమయమనిపిస్తోంది.

మేం ఈ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని మాత్రమే ఎంచుకున్నది మా పరిమితుల రీత్యానే. మరింత ఆర్థిక వెసులుబాటు ఉంటే ఇంతే ప్రాముఖ్యతగల మరో రెండు మూడు వందల మంది ఈ పుస్తకంలో ఉండేవారు. ఇది మొదటి పుస్తకమే. తరువాతి పుస్తకాలలో వాళ్ళూ ఒక క్రమంలో పరిచయమవుతారు. వీరినే ఎందుకు ఎంచుకున్నారనే దానికి అది మా ఎంపిక అనటం కంటే సమాధానం ఏముంటుంది. ఆయా రంగాలలో వాళ్ళు చేసిన కృషి, వాళ్ళు వేసిన ముద్ర, మొట్టమొదటిగా ఒక ప్రత్యేక రంగంలో అడుగుపెట్టినప్పుడు వాళ్ళెదుర్కొన్న సంక్లిష్ట సందర్భాలు, ప్రజలలో వారికున్న స్థానం, వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నాం. ఐనా ఎంపికలో స్వీయకోణాలు (subjective dimensions) రాజకీయ కారణాలు ఉంటాయనటంలో సందేహంలేదు. ఈ స్త్రీలను ఏ వరుసలో వుంచాలనే ప్రశ్నకు కాలక్రమమే సరైందనిపించింది. ఒకే సమయంలో పలు రంగాలలో పనిచేసిన స్త్రీలను ఒక వరసలో ఉంచటం వల్ల ఒక సమగ్రత వస్తుందనిపించింది. ఒకే కాలంలో భిన్న రంగాలలో అంటే మొత్తం సమాజంలో జరిగిన మార్పులకు స్త్రీలు చేసిందేమిటి, వారి భాగస్వామ్యం ఏమిటి అనేది చూడాలనుకున్నపుడు కాలక్రమం పాటించటమే సరైందనుకున్నాం. ముందుమాట గురించి ఒక నిర్ణయం తీసుకున్నాం. తెలుగులో ఇటువంటి ప్రయత్నం మొదటిది కనుకా, ఈ పుస్తకం ఆంధ్రదేశ చరిత్రకు సంబందించినది గాబట్టీ తెలుగులో వివరమైన ముందుమాట ఉండాలనుకున్నాం. ఇంగ్లీషులో దానిని సంక్షిప్తం చేశాం.

ఈ పుస్తకంలో స్త్రీలను ఎంపిక చేయటానికి మాకు ఎందరో సహకరించారు. ఎందరినో సంప్రదించాం. వారందరికీ మా కృతజ్ఞతలు. ఫోటోలు తీయటానికి భరత్‌భూషణ్‌ని ఎంచుకున్నాం. ఆయన ఈ పని గురించి ఎంతో ఉత్సాహం చూపించారు. అనారోగ్యాన్ని పక్కన పెట్టి ఈ పనిచేశారు. ఈ పనిలో ఆయన పొందిన సంతోషం కూడా మాకు తృప్తి నిచ్చింది. ఇపుడు జీవించిలేనివారి ఫోటోలు సేకరించటంలో ఎందరో సహాయపడ్డారు. వారందరికీ మా కృతజ్ఞతలు.

మేమీ ప్రయత్నం తలపెడ్తున్నామని చెప్పిన మరుక్షణం నుంచి దానిని గురించి మాకంటే సీరియస్‌గా ఆలోచించి, మమ్మల్ని ప్రతి సందర్భంలోనూ తరచి తరచి ప్రశ్నించి, మేము ఎంచుకున్న వారిని గురించి ఎందుకు ఎంచుకున్నారనీ, ఎంచుకోని వారిని ఎందుకు వదిలారనీ, ప్రశ్నించి ఎంతో విలువైన సలహాలిచ్చిన వ్యక్తులు ఇద్దరు. ఒకరు ఎస్.ఆర్. శంకరన్, రెండవవారు అక్కినేని కుటుంబరావు. ఈ పుస్తకానికి 'గ్లోసరీ' తయారు చేసే బాధ్యత తీసుకుని, చేసి మాకు సహాయ పడింది నాగార్జున. ఈపుస్తకానికి సంబంధించిన భాషా విషయంలో తమ అమూల్యమైన సలహాలిచ్చింది చేకూరి రామారావుగారు. ఇక ఈ పుస్తకం ఎలా వుండాలి, లోపలి విషయానికి తగినట్లుగా ఎంత అందంగా, హుందాగా, గంభీరంగా అదే సమయంలో ఆకర్షణీయంగా ఎట్లా పుస్తకాన్ని తీర్చిదిద్దాలని తపనపడి, ఇంత చక్కని రూపంలో మా చేతుల కందించిన వ్యక్తి రాజ్‌మోహన్ తేళ్ల. డిజైన్‌లో, ఆర్ట్ వర్క్‌లో ఒక పరిపూర్ణత సాధించటానికి ఆయన చాలా శ్రమపడ్డారు. పుస్తకం అనుకున్న సమయంలో రావటానికి మాకంటే ఎక్కువ కష్టపడింది రాజ్‌మోహన్.

అస్మితలో ప్రధానంగా ఈ బాధ్యత తీసుకుని పని చేసింది నీనాజాదవ్, కంచ రమాదేవి. భరత్‌భూషణ్‌తో పాటు వెళ్ళటం, జీవిత విశేషాలు సేకరించటం, అన్నింటినీ ఒక పద్ధతిలో భద్రపరచటం మొదలైన పనుల బాధ్యత వీరు తీసుకున్నారు. పద్మిని, సుజాత, సుబ్బలక్ష్మి ఇంగ్లీషులో పుస్తకాన్నంతా కంప్యూటర్ మీద కంపోజ్ చేశారు. సంవత్సరం పాటు జరిగిన ఈ పని చేయటానికి వీలుగా అస్మిత రోజువారీ పనుల నుండి మాకు సమయం కల్పించి, ఆ పనులు కూడా బీనా నిర్వహించటం వల్ల మా పని కొంత తేలికయింది. ఈ పుస్తక ప్రచురణకు సహకరించిన వారందరికీ మా కృతజ్ఞతలు.

ఓల్గా

వసంత కన్నబిరాన్

కల్పన కన్నబిరాన్

Our Effort

Taking stock of the achievement in the past is a normal exercise especially at the beginning of a millennium. As we looked at what women have done and what they had achieved in the last century it seemed as if the century belonged to women. Many women had shaped the century and its history with their questions, concerns and struggles leaving an indelible mark on every aspect of social life. And we felt that it would be a rewarding effort to document their presence and their achievements in various fields. This meant searching out sources and making choices about who to include and why. Discovering details about their lives, collecting photographs and putting it all together was a far more difficult and far more enriching experience than we had expected it to be.

We had to give up the idea of interviews since women who are dead figured prominently on our list. Instead we wrote brief profiles of these women to accompany the portraits. The decision to use photographs was one which complicated the process and added to the time and resources involved. It is our pride that it has also added to the richness and texture of the book. If this record is for future generations then we felt it was important to put a face to the name. So that the faces of the women whose deeds stamped the history of the last century would also people the imagination of the youth of tomorrow. Yet another complication was the considered decision to make it bilingual. We felt it was important to reach out.

The last century belonged to women... women who learned to read and write, women who as widows dared to remarry, fighting for the right to education, entering movements, flocking to jails, stepping for the first time into the world of radio, cinema and stage, becoming the first doctors, scientists, musicians, dancers, artists, students. Their courage writ large across the century fills us with a sense of awe. This book is a celebration of the past and a hymn to the future.

Bringing all these women together under one roof and seeing how that act of putting them together, however arbitrary, set in motion a dynamic that threw up a new story was an intellectual feast. Instead of blind wives who were expected to also serve by standing and waiting we found that women had strained against the boundaries that held them rushing rapidly into reform, revolution and radical change. Instead of an occasional heroine to write or sing about we found a veritable torrent of women thronging these pages.

There were many difficulties in the decisions that had to be taken. Did Andhra mean the present Andhra Pradesh? Would it include Telangana? Did we mean the Deccan Plateau? Coastal Andhra? The Madras Presidency? Women who spoke Telugu? What was the geopolitical boundary of the history we were going to map? We wanted to put in a hundred women and then it went up to hundred and eighteen. For the hundred who are part of this book, we are sure there are a hundred reasons that make them the wrong choices. All we can say in defence is that this is our choice. And that all choices have personal, political and social dimensions. We have approached the story of each of the women we have profiled with humility and respect. After wondering how to organise the histories and what order to use we decided that a chronological order would be best for our purpose. We have tried our best to present them in their own context. The exercise has deepened our understanding of their praxis.

There were important decisions we had to make about the introductions. We felt that it was necessary to state our positions explicitly guiding the reader through our analysis in Telugu step by step. This work being the first of its kind we needed to be sure that our purpose was not lost. With the English introduction however we have taken for granted an acquaintance with principles of feminist scholarship and the fact that we are addressing a different readership.

An effort like this cannot carry on without a network of support. **Daughters of Maharashtra** edited by Vidya Bal was the initial stimulus in this effort. Many people willingly gave us their time and procured details for us. Many friends sent us photographs and profiles. We chose Bharat Bhushan to shoot the photographs. His eagerness, familiarity with the subjects and commitment despite ill health added to our pleasure and difficulty in working as a team. From the day we started on this project there were several people who constantly questioned our choices and challenged our decision, making criticisms and suggestions forcing us to think time and again about our choices. One was S. R. Sankaran, the other Akkineni Kutumba Rao. Nagarjuna worked on the glossary and compared the texts. For helping us with the design of the book, thinking creatively about it day and night, insisting on perfection and bringing a new excitement to the project we are deeply indebted to Raj Mohan Tella.

In Asmita which has protected and guarded this project, Neena Jadhav and Kancha Rama concentrated on securing biographic notes and travelling with Bharat Bhushan for photographs. Padmini, Subbalakshmi and Sujatha continuously typed in the English manuscripts. Finally it was Beena's taking over the day to day activity of Asmita for almost a year releasing us to concentrate on this work that helped us to complete it. Without the support of all these people and many more we could not have completed this task.

Volga
Vasanth Kannabiran
Kalpana Kannabiran

"నిరుడు కురిసిన హిమసమూహాలు"

నేపథ్యం - సందర్భం

స్త్రీల చరిత్ర గురించి మాట్లాడాలన్నపుడు, ఆచరిత్ర ఏ కాలంలో ఏ సందర్భంలో ఏ సాంఘిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యాలలో జరిగిందో తెలియాలి. నేపథ్యం స్త్రీల చరిత్రను రూపుదిద్దితే, స్త్రీలు అన్ని కాలాలలో, అన్ని దేశాలలో ఆయా సమాజాలకు ఒక రూపాన్నీ, సారాంశాన్నీ సంతరించి పెడతారు. ఏ సాంఘిక చరిత్రకైనా ఇది తెలుసుకోవటం చాలా అవసరం. 19వ శతాబ్దం రెండవ భాగం నుంచీ ఆంధ్రదేశ నిర్మాణంలో స్త్రీలు కీలక భాగస్వాములయ్యారు. స్త్రీల చొరవ, క్రియాశీల భాగస్వామ్యం లేకపోతే ఈ నూటయాభై సంవత్సరాల చరిత్ర వేరొక విధంగా ఉండేది. ఆంధ్రదేశంలో అనేక రంగాలలో సంస్కరణ, విప్లవం, సృజనాత్మకతలను ప్రవేశపెట్టి, ఆయా రంగాలలో తమదైన ముద్రవేసి స్త్రీలు సమాజాన్ని నడిపించారు. స్త్రీలు సామాజిక జీవితంలోకి ఒక సమూహంగా అడుగుపెట్టిన తర్వాత, ఏ ఒక్క రంగాన్నో అందులో ఏ ఒక్క కోణాన్నో సంస్కరించుకోవటంతో సరిపెడదామనుకునే ఆలోచనలకు చోటు లేకుండా పోయింది. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకై జరిగే పోరాటాలతో, జాతి విముక్తి పోరాటాలతో, రకరకాల సిద్ధాంత సంఘర్షణలతో, సృజనాత్మక సాంకేతిక శక్తుల కలయికతో, వంద సంవత్సరాల కాలగమనాన్ని స్త్రీలు నిర్దేశించారు. సామాజిక జీవనంలో, వ్యక్తుల ప్రాపంచిక దృక్పథాలలో అంతకుముందు రాని అలజడీ, మార్పూ, తిరుగుబాటూ స్త్రీలు ఒక సమూహంగా తమదైన చైతన్యంతో, నాయకులుగా, కార్యకర్తలుగా ప్రవేశించిన తరువాతనే వచ్చాయి.

భారతదేశంలో వచ్చిన సాంఘిక మార్పులకు వలసపాలన చురుకుగా దోహదం చేసిందనటంలో సందేహం లేదుగానీ, ఆ మార్పు వలస పాలనతోనే మొదలు కాలేదు. దానికి ముందే ప్రారంభమయింది. 18వ శతాబ్దంలో వలస పాలనకు ముందే, బ్రిటీష్ వారు రావటానికి ముందే సాంఘిక వ్యవస్థలో అసమ్మతి, నిరసన, సంస్కరణల కోసం కోరికతో కూడిన సాంఘిక, మేధా పరమైన మార్పులు కొన్ని ఉనికిలో ఉన్నాయి. ఈ యుగంలో జరిగిన ప్రధానమైన మార్పులు మత పరంగానూ, కుల నిర్మాణాల ఏర్పాటులోనూ జరిగాయని పణిక్కర్ ప్రతిపాదించారు[1]. హిందూ సమాజంలోని విగ్రహారాధన, బహుదేవతారాధన, కుల నిర్మాణం, మూఢ నమ్మకాలూ, వీటన్నిటినీ భారతదేశంలో అనేకమంది సవాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రుడు అలాంటివాడే. కులవ్యవస్థలో కూడా అనేకమైన మార్పులు జరిగాయి. కింద కులాలవాళ్ళు, పై కులాలవారిలా జందెం వేసుకోవటం, వాళ్ళ ఆచారాలను పాటించటం చేశారు. బ్రాహ్మణులు చాలామంది వ్యవసాయంలోకి వచ్చారు[2]. సాహిత్యంలో, ముఖ్యంగా తెలుగు, ఉర్దూ సాహిత్యాలలో రచయితలు, రచనలో సరళతకు, ప్రజలకు అర్ధమై ఆమోదం పొందటానికీ ప్రాముఖ్యత ఇచ్చారు. పన్నెండవ శతాబ్దం నుంచీ పదహారవ శతాబ్దం వరకూ భారతదేశమంతటా అల్లుకున్న భక్తి ఉద్యమం, వైదిక కర్మకాండలనూ, బ్రాహ్మణ అగ్రకులాల ఆధిపత్యాన్నీ సవాలు చేసింది. త్యాగరాజు, శ్యామశాస్త్రి వంటి వారు సంగీతాన్ని ప్రజారంజకం చేసి, సాంస్కృతిక అనుభవానికి కొత్త అర్థాలను ఇస్తే, తాళ్ళపాక తిమ్మక్క, మొల్ల, ముద్దుపళని, తరిగొండ వెంకమాంబ మొదలైనవారు భక్తి ఉద్యమంలో, రచనా వ్యాసంగంలో పురుషులతో సమాన స్థాయిలో నిలబడి, సాధారణ ప్రతిఘటనలో తమ ప్రత్యేక స్వరాలను వినిపించారు. ఈ నేపథ్యమంతా ఉన్నప్పటికీ, ముందే చెప్పినట్లు 19వ శతాబ్దం ఒక ప్రత్యేకత గలిగిన శతాబ్దం. ఆ శతాబ్దపు ఆర్థిక సాంఘిక స్థితిగతులను వివరంగా చెప్పుకున్నపుడు స్త్రీల సామాజిక కార్యాచరణను బాగా అర్థం చేసుకోగలుగుతాం.

19వ శతాబ్దం ప్రారంభం నాటికి సర్కారు జిల్లాలుగా చెప్పబడే ఆంధ్ర ప్రాంతం, దత్త మండలాలుగా చెప్పబడే రాయలసీమ ప్రాంతం, నైజాం నవాబు పాలన నుండి బ్రిటీష్ ప్రభుత్వం కిందికి వచ్చాయి. వ్యవసాయం ప్రధాన వృత్తిగా గల ఆంధ్రదేశంలో రైతులు బ్రిటీష్ ప్రభుత్వం విధించిన అధిక శిస్తువల్లా, అధిక కౌలు వల్లా బాధలు పడుతుండేవారు. శిస్తు చెల్లించటానికి అప్పులు తప్పనిసరిగా చేయాల్సి వచ్చేది. 19వ శతాబ్దిలో వచ్చిన కరువుల వల్ల కూడా గ్రామీణ ప్రజలు అనేక కష్టాలు పడ్డారు. 1807 నుంచీ 1878వ సంవత్సరం వరకూ వరసగా కరువులు ఆంధ్రదేశాన్ని పట్టి పీడించాయి. వీటికి తోడు బ్రిటీష్ వాళ్ళు ప్రవేశపెట్టిన న్యాయవ్యవస్థవల్ల అప్పులిచ్చిన వాళ్ళు కోర్టులను ఆశ్రయించటం, అక్కడ రైతులు తమ భూములను పోగొట్టుకోవటం జరిగింది. దానితో భూమిలేని నిరుపేదల సంఖ్య పెరిగింది[3]. భూమి మీద ఒత్తిడి పెరిగింది. వీటితో పాటు స్త్రీల ఆరోగ్య, పునరుత్పత్తి పరిస్థితులు బాగా క్షీణించాయి. ప్రసవ సమయంలో స్త్రీల మరణాలు, శిశు మరణాలు పెరిగి పోయాయి. స్త్రీల లైంగికత్వాన్ని కంట్రోలు చేయటానికి అమలులో ఉన్న సాంఘిక నియమాలూ, ఆచారాలూ నిబ్రితలలు వేసి స్త్రీల పరిస్థితి దుర్భరంగా మారింది. విద్యా రంగమూ క్షీణ దశలోనే ఉంది. స్త్రీలకు విద్య అసలు అందక పోవటమూ, సతీ సహగమనం, కన్యాశుల్కం, బాల్య వివాహాలు వంటి ఆచారాలూ, స్త్రీలను పట్టి పీడిస్తున్నాయి. శూద్రులు, అంటరానివాళ్ళు తమ వృత్తుల మీద ఆధారపడి జీవించలేక, చాలినన్ని కొత్త ఉద్యోగాలు లేక అవస్థలు పడుతూ, అగ్ర కుల పెత్తనం కింద అణిగిపోయి ఉన్నారు. కులపరమైన అగౌరవాన్ని పోగొట్టుకుని ఆర్థిక భద్రత పొందటానికీ, లింగపరమైన వివక్ష మీద తిరుగుబాటు చేయటానికీ, ఈ రెండింటికీ అవకాశమిచ్చే చదువు నేర్చుకోవటానికీ మిషనరీ సంస్థలను ప్రజలు ఆశ్రయించారు. మిషనరీలు మతంతో పాటు ప్రధానంగా విద్య, ఆరోగ్యాల మీద కేంద్రీకరించారు. ఆ రెండూ స్త్రీల పోరాట రంగాలే. ఆంధ్రదేశంలో మొదటగా క్రైస్తవ మతం తీసుకున్నది ఒక స్త్రీ. చిత్తూరు జిల్లాలోని పుంగనూరులో 1701వ సంవత్సరంలో ఒక వితంతువు తన నలుగురు పిల్లలతో క్రైస్తవ మతంలోకి మారింది[4]. 1805లో లండన్ మిషనరీ సొసైటీ విశాఖపట్నంలో తన కేంద్రాన్ని స్థాపించి ఒక బాలికల పాఠశాలను నెలకొల్పింది. ఆ తర్వాత 1822లో కడపలో అలాంటి కేంద్రాన్నే స్థాపించి ఒక బాలికా పాఠశాలను ప్రారంభించింది. కొద్ది కాలంలో ఒక కళాశాలను కూడా ప్రారంభించింది. 1842లో గుంటూరులో బాలికల పాఠశాలనూ, ఒక ఆస్పత్రిని కూడా ప్రారంభించారు. బ్రిటీష్ వాళ్ళు తెస్తున్న ఈ మార్పులను దేశీయ సమాజం రెండు విధాలుగా ఎదుర్కొంది. ఒకటి ఆ మార్పులను పూర్తిగా వ్యతిరేకించటమైతే, రెండవది ఆ మార్పులలో తాను అంగీకరించగల వాటిని దేశంలో ప్రచారం చేసి, మత మార్పిడితో నిమిత్తం లేకుండానే ఆ మార్పులను తీసుకురావటం. దాని ఫలితంగా బ్రాహ్మ మతం, స్త్రీవిద్య, ఇంగ్లీషు విద్య, మొదలైన అంశాలు చర్చకు వచ్చాయి. వెన్నెలకంటి సుబ్బారావు, (1784 – 1839) సామినేని ముద్దు నరసింహ నాయుడు, జియ్యర్ సూరి, జి. వేదాంతాచారి మొదలైన వారు అమలులో ఉన్న విద్య స్థానంలో శాస్త్ర విజ్ఞానాన్ని ఇచ్చే విద్యనూ, ఇంగ్లీషు విద్యనూ ప్రవేశపెట్టాలని వాదించారు. స్త్రీల కోసం 'హిత సూచని' 'స్త్రీ కళా కల్లోలిని' అనే పుస్తకాలు రాశారు. బాల్య వివాహాలనూ, కన్యాశుల్క వివాహాలనూ దురాచారాలుగా గుర్తించారు. ఈ కాలంలోనే ఆంధ్రదేశంలో ఒక ముఖ్య సంఘటన జరిగింది. సర్ ఆర్థర్ కాటన్ సారథ్యంలో గోదావరీ, కృష్ణా నదులకు ఆనకట్టలు నిర్మించబడ్డాయి. దాంతో గోదావరీ, కృష్ణా పరీవాహక ప్రాంతాలలో వ్యవసాయం అభివృద్ధి చెంది, ఆ నదుల కాలువల ద్వారా రవాణా సౌకర్యాలు ఏర్పడ్డాయి. దానివల్ల ఆ జిల్లాల్లో రైతులు బాగా బాగుపడ్డారు. గ్రామాలలో రోడ్లు, పాఠశాల సౌకర్యాలు ఏర్పడ్డాయి. రాజమండ్రి, కాకినాడ, బెజవాడ, గుంటూరు వంటి పట్టణాలు అంతకుముందున్న సముద్ర తీర పట్టణాల కంటే ఎక్కువ అభివృద్ధి చెందటం మొదలయింది. పట్టణాల అభివృద్ధి, అక్కడ విద్యాభివృద్ధీ స్త్రీల మనసులలో తిరుగుబాటు ఆలోచనలకు బీజాలు నాటాయి. 1867వ సంవత్సరంలో విశాఖపట్నంలో గోడె జానకమ్మ హిందూ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించింది. ఆమె తర్వాత ఆమె కుమార్తె రత్నమ్మ ఆ పాఠశాలను నిర్వహించింది. అక్కడ చదువు బోధించే తీరుని చూసి సహాయపడమని మిషనరీ పాఠశాల వారిని కోరి, క్రైస్తవ సన్యాసినుల సహాయం తీసుకుంది. ఆ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషుతో పాటు చిత్రలేఖనం, సంగీతం, అల్లికపని లాంటి కళలూ, చేతిపనులూ కూడా చెప్పేవారు[5]. ఆ తర్వాత


కందుకూరి రాజ్యలక్ష్మి, వీరేశలింగం

విజయనగరంలో, పిఠాపురంలో మహారాజులు బ్రాహ్మణ బాలికల కోసం పాఠశాలలు తెరిచారు. 1874లో వీరేశలింగం చొరవతో ధవళేశ్వరంలో బాలికల పాఠశాల ఏర్పడింది. మద్రాసులో మేరీ కార్పెంటర్ చొరవతో ఉపాధ్యాయినుల శిక్షణ కోసం ఒక పాఠశాలను 1870లో ప్రారంభించారు.

తొలి తిరుగుబాటు



కందుకూరి రాజ్యలక్ష్మమ్మ నివసించి మరణించిన ఇల్లు

ఈ నేపథ్యంలో స్త్రీలు తమ అణచివేతమీద తిరుగుబాటుని ప్రారంభించారు. ఇక్కడ ఒక విషయాన్ని ప్రత్యేకంగా చెప్పటం అవసరం. 19వ శతాబ్దంలో స్త్రీలు బాధితులుగా ఉన్నారేగాని మార్పును తెచ్చిన వారిగా లేరనీ, అందువల్ల స్త్రీలకు చరిత్ర లేదనే వాదన ఒకటుంది. భారత స్త్రీలకు ఎంచుకునే అవకాశం 19వ శతాబ్దంలో వచ్చిందనీ, ఐతే ఆ అవకాశం కూడా సంస్కర్తల, జాతీయోద్యమ నాయకుల బలవంతపు ప్రేరణతో, వారి ఆదర్శాలకు అనుగుణంగా వచ్చిందనే వాదనకూడా ఉంది. ఇక్కడ మనం అర్థం చేసుకోవలసిన విషయం ఒకటుంది. మేధావులు, సంస్కర్తలు దివినుంచి దిగిరాలేదు. వలస పాలకుల దయాదృష్టికూడా అవ్యాజంగా స్త్రీల మీదకు తిరగలేదు. తమ లైంగిక అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీలలో పెరుగుతున్న అలజడినీ, తిరుగుబాటునూ శాంతింప జేసేందుకూ, వారినీ, వారి లైంగికత్వాన్నీ పూర్తిగా తమ పాలనలోకి తెచ్చుకునేందుకూ సాంఘిక కంట్రోళ్లలో కొన్ని మార్పులు చేయక తప్పని పరిస్థితిలోనే సంస్కరణవాదులు, మేధావులు ఉద్భవించారు. పణిక్కర్ మాటల్లో చెప్పాలంటే ఒక యుగంలోని మేధాచరిత్ర ఆ యుగంలోని మేధావుల మాటలు, రచనలు మాత్రమే కాదు. ఆ సాంఘిక వ్యవస్థలోని సభ్యులందరి 'మానసిక స్థితీ, విశ్వాసాలు, విలువలు, ఆలోచనలూ అన్నీ కలిసి ఆ యుగపు మేధాచరిత్రను సృష్టిస్తాయి'[6]. మేధావులూ, సంస్కర్తలూ భావజాలాన్ని తయారు చేసే ఆధిపత్యస్థానాల్లో ఉండటం వల్లా, వాళ్ళకున్న సాంఘిక, రాజకీయ హోదాలవల్లా, ఒక క్రమపద్ధతిలో ఆ ఆలోచనలను ముందుగా వ్యక్తం చేయగలుగుతారు. అందువల్ల వారు చరిత్రలో ప్రముఖ స్థానం ఆక్రమిస్తారు. తిరుగుబాటుని రికార్డు చేయటం కంటే సంస్కరణలను రికార్డు చేసి చట్టబద్ధత కల్పించటం వలస పాలకులకు అవసరంగా కనిపించటంలో వింతేమీ లేదు. కానీ ఆ చరిత్ర తప్ప మరో ఆధారం కోసం వెతక్కపోవటం మన తప్పవుతుంది. 'భ్రూణ హత్యలను' పాపంగానూ 'రండా గర్భాల'ను కుటుంబ పరువు ప్రతిష్టలకు భంగంగానూ మాత్రమే చూపించటం, చూడటం అలవాటైన సాంస్కృతిక నేపథ్యంలో, అవి తమ మీద విధించబడిన లైంగిక కంట్రోలుకు వ్యతిరేకంగా స్త్రీలు చేసిన తిరుగుబాట్లు అనటం కష్టంగా ఉంటుంది. ఆ తిరుగుబాటుని స్త్రీలు రకరకాలుగా వ్యక్తం చేశారు. అణచివేత కూడా రకరకాలుగా ఉంది.

ఆంధ్రదేశంలో తొలి సంస్కర్తగా పేరు తెచ్చుకున్న వీరేశలింగంగారి జీవిత చరిత్రలోనే మనకు స్త్రీల తిరుగుబాటుకి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. ముఖ్యంగా వితంతు వివాహాలను ముందుగా ఆమోదించింది స్త్రీలు. మొదటి వితంతు వివాహం దగ్గర్నించీ ఆడపిల్లలూ, వారి తల్లులూ వితంతు వివాహాలకు సిద్ధమయ్యారు. మొదటి వితంతు వివాహం 1881వ సంవత్సరం డిసెంబరు 11వ తేదీన రాజమండ్రిలో జరిగింది. ఎంతో అపాయాన్నీ, వెలినీ, అభద్రతనూ, నిందనూ ఎదురుగా ఉంచుకుని కూడా వారు ఆ సాహసం చేశారు. అది కచ్చితంగా ఆనాటి సంప్రదాయ హిందూ సమాజం మీద తిరుగుబాటని తెలిసే వారు అందుకు సిద్ధమయ్యారు. ఐతే వాళ్ళ పేర్లు కూడా మనకు తెలియవు. 'చిన్నది' 'చిన్నదాని తల్లి' అనే మాటలే ఎక్కువ సార్లు వీరేశలింగం జీవిత చరిత్రలో మనకు కనిపిస్తాయి. మొదటి వితంతు వివాహం జరిపించటానికి రాజమహేంద్రవరంలో సంస్కారప్రియులు చేసిన సాహసాలన్నీ వివరంగా రాసిన ఆయనకు, అసలు క్రియకు సాహసించిన వారి పేర్లు రాయటం ముఖ్యమనిపించలేదు. ఆ ధోరణివల్లా, స్త్రీల వైపు నుంచి జరిగిన వాస్తవాలను చూడక పోవటం వల్లా చేసినదంతా పురుష సంస్కర్తలే అనిపిస్తుంది. స్త్రీలు ఏమీ చేయనట్లు అనిపిస్తుంది. ప్రశ్నించనట్లు, పోరాడనట్లూ అనిపిస్తుంది. సంస్కర్తల మాటలను పాటించిన మౌనమూర్తులుగానే వారు కనిపిస్తారు. తిరుగుబాటులో విజయం సాధించటం, సాధించక పోవటం అనేది వేరే విషయం. అణచివేతకు గురైనవారు చేసే ప్రతి పోరాటమూ వాళ్ళకు విజయాన్ని తెచ్చిపెట్టక పోవచ్చు. కానీ ఒక సమూహంగా తాము పోరాడుతున్నామనే స్పృహ వాళ్ళకు ఎంతో బలాన్నిస్తుంది. పోరాటాన్ని కొనసాగించేందుకు తోడ్పడుతుంది. స్త్రీలకు ఆ సామూహిక స్పృహ లేకుండా చేసేందుకు కావలసిన వాతావరణమే నిన్నమొన్నటి వరకూ సమాజమంతా ఉంది. దానిని దాటి గతంలో తిరుగుబాటు చేసిన, ప్రశ్నించిన, పోరాడిన స్త్రీల సమూహాన్నీ వారి చైతన్యాన్నీ వెతుక్కుంటూ పోవటమే స్త్రీల చరిత్ర రచన ఔతుంది. వీరేశలింగం జీవిత చరిత్రలో, ప్రశ్నించిన, తిరుగుబాటు చేసిన స్త్రీలు ఎందరో ఉన్నారు. ఒక బ్రాహ్మణ యువకుడు తన చెల్లెలికి జుట్టు తీయించి ముతకబట్టలు కట్టబెట్టాలని ఆలోచించి ఆ బట్టలు తెచ్చి చెల్లెలికిస్తే, ఆ అమ్మాయి తనకు సరిపోయినన్ని చీరెలున్నాయనీ, వదినకు ఇవ్వమనీ అంది. దానికతను విధవలు కట్టుకోవాల్సినవి నా భార్య కట్టుకోవటమేమిటని కోపంతో అడిగితే, రేపో మాపో పెళ్ళిచేసుకోబోతున్న తనకు కూడా అవి అక్కర్లేదని ఆ అమ్మాయి సమాధానం ఇచ్చింది. అది తను చేసుకున్న నిర్ణయం. దానిని తన అన్నమీద తిరుగుబాటుగా ప్రకటించింది. ఐతే ఆ అన్న బంధువులతో సంప్రదించి ఆ వివాహాన్ని ఆపేశాడు. వివాహం లేకుండా ఆ అమ్మాయి తన ఇష్టం వచ్చిన వ్యక్తితో సంబంధం పెట్టుకోవటానికి బంధువర్గమంతా అనుమతించింది[7]. వీరేశలింగంగారి జీవిత చరిత్రలో ఇంకొక సంఘటన – "ఈ బాల వితంతువు కాకినాడలో తన పుట్టినింట నుండి కొన్ని నగలెత్తుకొని ఒక తూర్పువాని (శూద్రుని) వెంట లేచిపోయెను. బంధువులు దండవిధాయకుని యొద్ద నభియోగము తేగా, నినుపదారి బండి నెక్కుటకు పోవు దారిలో రక్షక భటులా యిద్దరినీ నగలతో పట్టుకొనిరి. విమర్శలో నా బాలవితంతువు తానీ నగలనెత్తుకొని వచ్చితిని గాని, వానికేమియు సంబంధము లేదని నాయకుని తప్పించజూచెను గాని దండవిధాయకుడిద్దరిని దోషులుగా నిర్ణయించి, వాని కారునెలలునూ, కోమటి వితంతువునకు నాలుగునెలలును కారాగృహవాస దండనము విధించెను.[8]" ఈ సంఘటనను లేచిపోవటంగానో, మోసానికి గురి అవటంగానో మాత్రమే అర్థం చేసుకుంటే ఆ వితంతువు చేసినది తిరుగుబాటు అనిపించదు. ఇంకొక సంఘటనలో, గంజాం మండలములోని యాసికా గ్రామం నుంచి సీతమ్మ అనే బాల వితంతువు రాజమహేంద్రవరం వచ్చింది. ఆ కాలంలో ఆ ఊర్లమధ్య రైలు మార్గం లేదు. మోటుబండ్లమీద రావాలి. పత్రికల ద్వారా రాజమహేంద్రవరంలో వితంతు వివాహాలు చేస్తున్నారని విని ఇంకొక బాల వితంతువుని కూడా తీసుకుని సీతమ్మ విజయనగరం వరకూ వచ్చింది. రెండవ ఆమె అక్కడ ఆగిపోయింది. సీతమ్మ చేతిపట్టెలలోని బంగారాన్ని కూడా అమ్ముకుని కొంతదూరం బండిమీదా, కొంతదూరం నడిచీ, శ్రమపడి రాజమహేంద్రవరం చేరింది. ఆ అమ్మాయి చేసిన సాహసాన్ని వీరేశలింగం మెచ్చుకున్నాడు. "చిఱుత ప్రాయముగల యొక యనాథకాంత యొంటిగా బైలుదేఱి మండలములు దాటి చేత సొమ్ములేక నూఱుల కొలది మైళ్ళు ప్రయాణముచేయ గలుగుట శ్లాఘాపాత్రము కదా"[9] అంటాడాయన. ఎంతోమంది ఆడపిల్లలూ, వాళ్ళ తల్లులూ, తమంత తాము, కుటుంబాలలో మగవారికి తెలియకుండా ఊర్లు వదిలి తమ జీవితాలను బాగుచేసుకోవాలనీ, చదువుకోవాలనీ వచ్చారు. ఒకటి రెండు తప్ప, దాదాపు ప్రతి వితంతు వివాహం ఇలా జరిగిందే. కందుకూరి రాజ్యలక్ష్మి వితంతు వివాహాల గురించి ఎంతో శ్రమపడింది. సామాజిక వెలిని, బంధువుల నుంచి బహిష్కారాన్నీ భరించింది. వితంతు వివాహాల్లో వంట చేయటానికి బ్రాహ్మణులు రాకపోతే తానే గోదావరి నుంచి నీళ్లు మోసి వంట చేసింది. వితంతు శరణాలయంలో చేరిన వారికి చదువు చెప్పించింది. పెళ్ళి కాకుండా గర్భవతులైన వారికి పురుళ్ళు పోసింది. ఆ పిల్లలను పెంచింది. బ్రహ్మ సమాజంలోకి వచ్చి ఏకేశ్వరోపాసన చేసింది. స్త్రీలలో దానిని ప్రచారం చేసింది. తన ఇంట్లో బాలికా పాఠశాలను స్థాపించింది. ఇట్లా ఎంతోమంది స్త్రీలు పనిచేశారు. వీరేశలింగం చేయాల్సివస్తుందని వూహించని పనులెన్నింటినో, ఆయన చెయ్యాలనీ, చేస్తాడనీ ఎవరూ అనుకోని పనులెన్నింటినో రాజ్యలక్ష్మి ఒక్క నిముషం ఆలోచించకుండా, మనస్ఫూర్తిగా ఆమోదించి చేసింది. వివాహం, ఇల్లు, పని – వీటిమధ్య లైంగిక శ్రమ విభజన ప్రయాణం చేసే తీరును చూసినపుడు స్త్రీలను పరిధులలో బిగించటం అసాధ్యమని అర్థమవుతుంది. స్త్రీలకు సంబంధించి పరిధులు అనేవి ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. అలాగే సంస్కరణలో స్త్రీల జోక్యం పురుషుల జోక్యం కంటే చాలా భిన్నమైంది. ఈ సందర్భంలో సంస్కరణవాద మేధా చరిత్ర గురించి కొంచెం ఆలోచించటం అవసరం.పణిక్కర్ దృష్టిలో మేధావులంటే, అభ్యుదయంలో, ముందుకు పోవటంలో ఆసక్తి, అంకిత భావం వుండి, ఉన్న సాంఘిక వ్యవస్థను విమర్శనాత్మకంగా చూసి, సాంఘికమార్పు కోసం ప్రచారం చేసేవారు[10]. ఈ నిర్వచనం ప్రకారం రాజ్యలక్ష్మి వంటివారు కొత్త సాంఘిక క్రమాన్ని సృష్టించటానికి పడిన తపన, చేసిన పనులు, వారి అంకితభావం, ఇవి సంప్రదాయకంగా సంస్కర్తలు చేసే ఆధిపత్యపూరితమైన చర్చల కంటే, పనుల కంటే చాలా భిన్నంగా ఉంటాయి. ఆ సంస్కర్తల సామ్రాజ్యమైన మేధా చరిత్రలో వీరికి స్థానం

సామాన్యంగా దొరకదు. ఇక వితంతు వివాహాలు చేసుకున్న వారూ, వారి తల్లుల సంగతి చెప్పనవసరమే లేదు. దానికొక చరిత్రేలేదు. సంస్కరణ అనే భావజాలం ఒక రూపం తీసుకోవటానికీ, దానికొక అర్థం ఏర్పడటానికీ బాధితులుగా ఉన్న స్త్రీలు పూనికతో కార్యచరణకు దిగవలసిందే. సంస్కరణ వాదంలో వితంతు పునర్వివాహాలు స్త్రీల విముక్తికి ప్రాధమికమైనవని దేశంలోని అన్ని ప్రాంతాలలో ఆమోదం వచ్చి, దానికొక విశ్వజనీనత ఏర్పడటం యదార్థమైనా, వితంతు పునర్వివాహాలలోని రాడికలిజం ఒక వితంతువు మళ్ళీ పెళ్ళి చేసుకోవటం మీదనే ఆధారపడి ఉంటుందనేది తిరుగులేని విషయం. ఆ చర్యే మేధా చరిత్ర యొక్క ఫలం. ఆ చర్యమాత్రమే ఆ చరిత్ర సృజనలో జరిగే పురోగమనానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. అప్పుడు రాజ్యలక్ష్మి వంటి మేధావులు వాళ్ళ కార్యాచరణ ద్వారా, చర్చలలో పాల్గొంటూనే వాటిని అధిగమించి, స్త్రీల ఏజన్సీని తిరిగి రాబట్టగలిగారు.

ఆ కాలంలో చదువుకున్న స్త్రీలు చాలామంది స్త్రీ విద్యను ఒక ఉద్యమంలా ప్రచారం చేశారు. మచిలీపట్నంలో భండారు అచ్చమాంబ, ఓరుగంటి సుందరీ రత్నమాంబలు బృందావనపుర స్త్రీ సమాజం స్థాపించారు. ప్రతినెలా రెండు మూడుసార్లు సమావేశమయ్యే ఆ సమాజానికి ఎనభైమంది దాకా స్త్రీలు వచ్చేవారు. సభ్యులుగా నలభైమంది చేరి, సభ్యత్వరుసుముతో పుస్తకాలు కొని ఒక గ్రంథాలయం నడిపారు. పత్రికలూ, పుస్తకాలూ స్త్రీలకు ఇంట్లోనే అందించేటట్లు ఒక మనిషిని పెట్టారు. కందుకూరి రాజ్యలక్ష్మిగారి దగ్గర పెరిగిన కొటికలపూడి సీతమ్మ (1872–1934) జెనానా పాఠశాలలో పాఠాలు చెప్పేది. ఆమె వీరేశలింగం జీవిత చరిత్రను పద్యకావ్యంగా రాసింది. లేడీజెన్‌గ్రే జీవిత చరిత్రా, అహల్యాబాయి జీవిత చరిత్రా రాసింది. స్త్రీల గురించి కొన్ని పుస్తకాలు రాసింది. కాకినాడకు చెందిన పులుగుర్తి లక్ష్మీనరసమాంబ పత్రికలలో స్త్రీ విద్య గురించి రాసేది. కాకినాడలో "స్త్రీ విద్యార్థినీ సమాజాన్ని" ఏర్పరిచి పనిచేసింది. "మహిళా కళా బోధిని" అనే పుస్తకాన్ని స్త్రీవిద్యను ప్రచారం చేస్తూ రాసింది. భండారు అచ్చమాంబ 1901లోనే "అబలా సచ్చరిత్ర రత్నమాల" అనే పేరుతో స్త్రీల చరిత్ర రాసే ప్రయత్నం చేసింది. తెలుగులో మొదటి కథ కూడా ఆమే రాసింది. వితంతు వివాహాలు జరిపించటంలో, స్త్రీవిద్య ప్రచారానికి సంఘాలు స్థాపించటంలో అచ్చమాంబ ఎంతో కృషి చేసింది. స్త్రీలు ఆంధ్రదేశంలో అనేకచోట్ల మహిళా సంఘాలు స్థాపించారు. గుంటూరులో "గుంటూరు స్త్రీ సమాజం", "స్త్రీ సనాతన ధర్మమండలి", విశాఖపట్నంలో "శ్రీభారతీ సమాజం", అనంతపురంలో "శారదా మందిరం" ఇట్లా ఊరూరా స్త్రీ సమాజాలు ఏర్పడ్డాయి. పట్టణ సభలు, జిల్లా సభలు, రాష్ట్ర మహాసభలు జరిగేవి. వాటిని స్త్రీలే అధ్యక్షత వహించి నిర్వహించేవారు. 1910లో గుంటూరులో అఖిలాంధ్ర మహిళా మహాసభ జరిగింది. దానికి పులుగుర్తి లక్ష్మీనరసమాంబ అధ్యక్షురాలు. ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలనుండీ స్త్రీలు ఆ సభకు వచ్చారు. ఆ మహాసభలోనే, పాఠశాలల్లో బోధించే మామూలు విద్య తమ బతుకుదెరువుకు అంతగా ఉపయోగపడటం లేదనీ, దానితోబాటు వృత్తి విద్యలు కూడా నేర్పాలనీ అడిగారు. 1897వ సంవత్సరం నుంచీ జిల్లా సాంఘిక సభలకు స్త్రీలు రావటం మొదలు పెట్టారు. సామాజిక కార్యక్రమం ఏది జరిగినా స్త్రీలు శ్రద్ధ తీసుకుని వచ్చేవారు. 1911వ సంవత్సరం ఏప్రిల్ 15వ తారీకున హిందూ పత్రికలో ప్రకటించిన సమాచారాన్ని బట్టి స్త్రీ విద్యా ఉద్యమం ముమ్మరంగా సాగుతోందని అర్థమవుతోంది. "స్త్రీ విద్య ఇంకా హీనస్థాయిలోనే ఉన్నప్పటికీ, వేగంగా వృద్ధి చెందుతున్నది. 1881లో బాలికల పాఠశాలలు 67, వాటిలో పిల్లలు 2569 మందీ ఉండగా, 1908 నాటికి పాఠశాలల సంఖ్య 329కీ, పిల్లల సంఖ్య 17,091కి పెరిగినాయి. స్త్రీలే సంపాదకులుగా, ప్రచురణ కర్తలుగా ఉండే తెలుగు పత్రికలు మూడు నాలుగున్నాయి. ఉత్తర సర్కార్లలోని ముఖ్య కేంద్రాలన్నింటిలోనూ మహిళా సంఘాలు ఉన్నాయి. వాటిలో స్త్రీలు పెద్ద సంఖ్యలో సమావేశమై ఉపన్యాసాలు, కాలక్షేపాలు, సంగీత కచేరీలూ మొదలైనవి నిర్వహిస్తున్నారు. అప్పుడప్పుడూ సాంఘిక సమస్యలు కూడా చర్చించబడతాయి. కొన్నిచోట్ల స్త్రీలు తామే బాలికల పాఠశాలలు ప్రారంభించి మామూలు చదువుతో పాటు సంగీతమూ , దర్జీపనీ వగైరా నేర్పుతున్నారు. స్త్రీవిద్య, ప్రాచీన భారతదేశపు స్త్రీలు, కుటుంబ ఆర్థిక వ్యవహారాలు, గృహ పరిశుభ్రత మొదలైన విషయాల మీద స్త్రీలే ఉపన్యాసాలిచ్చే మహిళా మహాసభలు జరుగుతున్నాయి.... తెలుగు వనిత ఉపన్యాసాల మీదా, సభల మీదా, ఊరేగింపుల మీదా గాఢమైన అభిలాష పెంచుకుంది... పాత భావాలనూ, అలవాట్లనూ, సంప్రదాయాలనూ విసర్జించడానికి ఇప్పుడామె మరింత సిద్ధంగా ఉంది గనుక, అనతి కాలంలోనే సమాజం బలమైన మార్పుకు లోనుగావడం తథ్యం."[11] సామాజిక మార్పుకూ, స్త్రీల కార్యాచరణకు ప్రత్యక్షమైన, సూటియైన సంబంధాన్ని చూపిన ఈ నివేదిక చరిత్రలో స్త్రీల స్థానాన్ని స్థిరపరుస్తోంది. స్త్రీల కోసం "హిందూ సుందరి" పత్రిక మొసలికంటి రమాబాయమ్మ సంపాదకత్వంలో వచ్చింది. ఆమె తర్వాత వెంపటి శాంతాబాయమ్మ, మాడభూషి చూడమ్మ, బాలాంత్రపు శేషమ్మలు నడిపారు. వింజమూరి వెంకటరత్నమ్మ 'అనసూయ' పత్రికను నడిపింది. 'సావిత్రి' పత్రికను పులుగూర్ల లక్ష్మీనరసమాంబా, 'విద్యావతి' పత్రికను కృపాబాయి ప్రచురించేవారు. బుర్రా బుచ్చిబంగారమ్మ ఉత్తరాంధ్రలో స్త్రీల అభివృద్ధికి చాలా కృషిచేశారు. అనేకచోట్ల స్త్రీ సమాజాలు స్థాపించారు. కళ్ళేపల్లి వెంకట రమణమ్మ ఒక పత్రిక నడిపారు. బేగం సుగ్రా హుమయున్ మిర్జా 1919లో హైదరాబాదులో రెండు బాలికా పాఠశాలలను స్థాపించింది. హిందూ ముస్లిం ఐక్యతను గురించీ, స్వదేశీ గురించీ రాసింది. బేగం తాయబా బిల్ గ్రామీ బీదపిల్లల కోసం ఏడు పాఠశాలలు స్థాపించింది.


సుగ్రా హుమయున్, రవీంద్రనాథ్ టాగోర్, సరోజినీ నాయుడు

ఈ కాలంలోనే, స్త్రీలు ఉపాధ్యాయినులుగా, డాక్టర్లుగా, సమాజంలోకి వచ్చారు. సంస్కరణోద్యమకాలం నుంచీ ఉపాధ్యాయినులుగా స్త్రీలకు ఎక్కువ ఆమోదం ఉంది. కాన్‌స్టన్స్ గిబ్స్ వంటివారు ఆ పనిలో సంపూర్ణంగా లీనమైపోయారు. ఉస్మానియా యూనివర్సిటీ మహిళా కళాశాల వ్యవస్థాపకురాలైన ఈమె ఇంటింటికీ తిరిగి, స్త్రీలను పరదాలలోనుంచి బైటికి వచ్చి చదువుకోమని మరీమరీ అడిగేది. ఆ కాలంలో టీచర్ అంటే పాఠాలు చెప్పటమే కాదు విద్యార్థులను వెతుక్కోవటం కూడా. చదువంటే పెద్దగా ఆసక్తి లేనివారిని ఒప్పించటం కూడా వారి బాధ్యతే. ఇక వైద్యరంగంలో స్త్రీలు మరింత కష్టపడాల్సి వచ్చింది. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రత్యేక విభాగాలు లేని ఆ రోజులలో మొదటి డాక్టర్లుగా వారి పోరాటం చాలా ముఖ్యమైనది. పాశ్చాత్య వైద్య విధానం ఆ రోజుల్లో భారతదేశంలో స్థిరపడుతూ, దేశీయ వైద్య విధానంతో పోటీపడుతోంది. అలాంటి సందర్భంలో విదేశీయమైన ఈ వైద్య విధానంలో నైపుణ్యం సంపాదించటంతోపాటు, స్త్రీలు గానూ, వైద్యులుగానూ తమకెదురయ్యే ప్రతికూల పరిస్థితులతో పోరాటం చేయవలసి వచ్చింది. బెంగాల్‌లో డాక్టర్ హైమావతీసేన్ (1866) జ్ఞాపకాలలో ఆమె బాల వితంతువుగా ఉండి డాక్టరైన తీరంతా ఉంది. తిరుగుబోతైన ముసలివాడికి బాల వధువుగా, బాధ్యతలు పట్టని మరో వ్యక్తిని మళ్ళీ పెళ్ళి చేసుకున్న బాల వితంతువుగా, వైద్యశాస్త్రం చదవటానికీ, బతుకుదెరువుకీ నానా కష్టాలూ పడుతూ, పురుళ్ళూ పెంపకాల మధ్య గిర గిర తిరుగుతూ, డాక్టరుగా పని చెయ్యటమంటే ఏమిటో ఆమె జీవితం చూస్తే అర్థమవుతుంది. సమాజంలో స్త్రీల, శిశువుల మరణాల సంఖ్య ఎక్కువగా ఉన్నపుడు, 1924 – 1936 సంవత్సరాల మధ్యకాలంలో ప్లేగు వంటి వ్యాధులకు ప్రజలంతా గురైనపుడు హైదరాబాదులో డాక్టర్ ప్రేమ ఎమ్. నాయుడు, డాక్టర్ శాంతాబాయి కిర్లోస్కర్, డాక్టర్ మార్సిలిన్ లిమ, ఆరోగ్యసేవలంటే ఉన్న అర్థాన్ని మరింత విశాలం చేశారు. డాక్టర్ పి.ఎమ్. నాయుడు హైదరాబాదులో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని, ఒంటిచేతిమీద పునర్నిర్మించి అధునాతనంగా తీర్చిదిద్దింది. ఆ ప్రాంతంలో స్త్రీల, శిశువుల ఆరోగ్యసేవల తీరుతెన్నులలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. చదువుకోవటం అవసరమైనా, దానిని అందుకోలేని అనేకమంది బీద పిల్లలకు ఆమె సహాయపడి చదివించింది. బెజవాడలో డాక్టర్ రంగనాయకమ్మ వైద్యాన్నీ, జాతీయోద్యమాన్నీ, సాంఘికసేవనూ నాలుగు చేతులతో చేసింది. వితంతువులకూ, అనాథ స్త్రీలకు ఆశ్రయమిచ్చి, నర్సింగులో శిక్షణ ఇచ్చి వాళ్ళకో దారి చూపింది.

స్త్రీల చైతన్యంలో గుణాత్మకంగా వచ్చిన ఈ మార్పులను విడివిడి సంఘటనలుగా కాక, ఆ నాటి లైంగిక రాజకీయ ఆర్థికంలో (Sexual Political economy) భాగంచేసి చూడగలిగినపుడే స్త్రీలు చేసిన తిరుగుబాటుని మరింత స్పష్టంగా అర్థం చేసుకోగలుగుతాం.

ఆనాటి భూస్వామ్య సమాజంలో ప్రధాన ఉత్పత్తి వనరు భూమి. ఆ భూమి ఎవరి ఆధిపత్యంలో ఉందో ఆ భూస్వామ్య వర్గమే భూమినుండి వచ్చే ఉత్పత్తినీ, దాని పంపిణీని నిర్ణయిస్తుంది. ఆ సమాజంలో పంటపండించే రైతుకూ కూలీలకూ భూమిమీద హక్కు ఉండదు. భూమి ఎట్లా ఉత్పత్తి వనరో స్త్రీల సంతానోత్పత్తి శక్తి కూడా పునరుత్పత్తి వనరు. దానిమీద ఆధిపత్యం వహించే వ్యవస్థ పితృస్వామ్యం. ఫ్యూడల్ పితృస్వామ్య సమాజం భూమి సంబంధాలనూ, లైంగిక పునరుత్పత్తి సంబంధాలనూ నిర్ణయిస్తుంది. నిర్వచిస్తుంది. వాటిని సాంస్కృతికమైన, వ్యవస్థీకృతమైన పద్ధతుల ద్వారా అమలులో పెడుతుంది. ఇవి ఆచారాలుగా, సంప్రదాయాలుగా జన జీవనంలో కొనసాగుతుంటాయి. ఇవి కొనసాగేలా చెయ్యటానికి ఏర్పడిన యంత్రాంగం రాజ్యం. రాజ్యం లోపల పితృస్వామిక అధికారానికి ప్రతినిధులుగా మతాధికారులు, నీతివేత్తలు,

కుటుంబ వ్యవస్థా, విద్యా వ్యవస్థా యివన్నీ ఉంటాయి. రాజ్యానికీ, పితృస్వామ్యానికీ ఉండే స్పష్టమైన, ప్రత్యేకమైన సంబంధం స్త్రీల సంతానోత్పత్తి శక్తిని రాజకీయం చేసి నియంత్రించటంలో కనపడుతుంది. ఐతే ఏ కాలంలోనైనా సంతానోత్పత్తి కంట్రోలు గురించి రాజ్యం తీసుకున్న నిర్ణయాలలో, విధించిన నిర్బంధాలలో ఉన్న లైంగిక, రాజకీయ, ఆర్థిక, పితృస్వామిక కోణాలను విడివిడిగా తీసి చూపించటం చాలా కష్టం. అవి వేరువేరుగా కనపడనంతగా ఒకదానితో ఒకటి కలగలసిపోయి ఉంటాయి. ఒక సామాజిక వ్యవస్థ మారి మరొక సామాజిక వ్యవస్థ రాబోతున్న సంధి దశలో పాత కొత్త విధానాల మధ్య ఘర్షణలు. అణచివేతకు గురైన ప్రజా సమూహాల తిరుగుబాటూ అనివార్యంగా జరుగుతాయి. ఉత్పత్తి, పునరుత్పత్తి వనరులపై అధికారం, పెత్తనం, పంపిణీల గురించి జరిగే ఆ ఘర్షణలు సంక్లిష్టంగా ఉంటాయి. ఆ ఘర్షణ పడే శక్తుల, వ్యక్తుల, సాంఘిక సమూహాల మధ్య సంబంధాలు కూడా సంక్లిష్టంగా, శత్రుపూరితంగా ఉంటాయి. ఆ ఘర్షణలలో మధ్యవర్తిత్వం చేసి మళ్ళీ ఒక ఉత్పత్తి విధానాన్నీ, పునరుత్పత్తి విధానాన్నీ ఏర్పరచి స్థిరపరచటం రాజ్యం యొక్క పని. ఈ విధానంలో పాత నిర్బంధాలూ, కంట్రోళ్ల స్థానంలో కొత్త నిర్బంధాలు వస్తాయి.[12]

జనాభా విషయాన్ని చారిత్రకంగా అధ్యయనం చేసిన యాంత్రోపాలజిస్టులు ప్రతి సమాజంలోనూ, అనేక రూపాలలో అనేక రకాలుగా అనేక పద్ధతుల్లో స్త్రీల సంతానోత్పత్తిశక్తిని కంట్రోలు చేయటం జరిగిందని తమ పరిశోధనలలో వివరించారు. మనదేశంలో బాల్య వివాహాలూ, వితంతు వివాహ నిషేధం మొదలైనవి సంప్రదాయం, మతం పేరుతో గొప్ప చేస్తే, కొన్ని దేశాలలో కన్యాత్వాన్ని గొప్ప చేసి స్త్రీలు కన్యలుగా ఉండిపోయేలా చేశారు. ఈ పద్ధతులన్నీ స్త్రీల లైంగికత్వాన్ని కంట్రోలు చేయటమే గాక భూమి పంపకానికి తక్కువ అవకాశమున్న ఆర్థిక పరిస్థితుల్లో వివాహానికీ, పిల్లలు పుట్టటానికీ ఉన్న పరిమితులను తెలియజేస్తాయి.

19వ శతాబ్ది ప్రారంభంలో వివాహ విషయాలలో, స్త్రీ విద్య, ఆరోగ్య విషయాలలో మార్పులు రావటానికి గల కారణాలు స్థూలంగా చెప్పుకోవాలంటే:-

1. భూమి, దాని నుండి వచ్చే ఉత్పత్తులూ మరింతగా వినిమయ సరుకులుగా మారే ఉత్పత్తి విధానం ప్రారంభం కావటం.

2. నగరాలు ఏర్పడి అభివృద్ధి చెందటం వల్ల వేతన శ్రమ మీద ఆధారపడిన ఆర్థిక విధానం మొదలవటం.

3. నగరాల అభివృద్ధి వల్ల భార్యాభర్తలు ప్రధాన సభ్యులుగా ఉండే కుటుంబం అభివృద్ధి చెందే అవకాశం. పిల్లల్ని కని పెంచటమే ప్రధానమైన పనిగా ఉండే న్యూక్లియర్ కుటుంబం కోసం తయారుకాబోతున్న సామాజిక పరిస్థితులు, క్రమంగా అన్ని వర్గాల ప్రజలకూ ఆ కుటుంబం ఆదర్శం కావాల్సిన అవసరాన్నీ కల్పించే రాజకీయ ఆర్థిక పరిస్థితులు.


4. శిశు మరణాలు ఎక్కువగా ఉన్న వైద్య ఆరోగ్య పరిస్థితి.

వీటన్నిటివల్లా ఆనాటి అగ్రవర్ణాల వారికి బాల్య వివాహాల నిషేధం, వితంతు పునర్వివాహం అవసరమయ్యాయి. ఈ అవసరం వల్లనే స్త్రీలకూ, సనాతన వాదులకూ మధ్య ఘర్షణ ప్రారంభమయింది. ఈ ఘర్షణలో మధ్యవర్తిత్వం వహించటానికి రాజ్యానికి సంస్కర్తలు ఉపయోగపడ్డారు. ఈ ఘర్షణలలో మధ్యవర్తిత్వం వహించిన క్రమంలో బ్రిటీష్ పాలకులు వితంతు వివాహాలను అనుమతిస్తూ, బాల్య వివాహాలను చట్టంచేస్తూ, భారతీయ సమాజానికి కీలకమైన కుటుంబవ్యవస్థలో తమ న్యాయ చట్టాలను ప్రవేశపెట్టారు.ఐతే ఈ న్యాయ, చట్ట పరిధిలోకి రాని కుటుంబాలు కొన్ని ఉన్నాయి. స్త్రీలు కొందరున్నారు. వాళ్ళు దేవదాసీలు.

భారతదేశంలోకి బ్రిటీష్ పాలన రాకముందు నుంచీ హిందూమతంలో, సంప్రదాయంలో దేవదాసీలు ఒక ముఖ్య భాగంగా ఉన్నారు. దేవదాసీలు ప్రధానంగా దేవాలయాలలో నృత్య సంగీతాలతో దేవుడిని పూజించేవారు. ఆపని చేసినందుకు గాను వారు దేవాలయానికి చెందిన కొంత భూమి మీద హక్కు కలిగి ఉండేవారు. ఈ స్త్రీలు సంస్కృతం, తెలుగు, ఇతర ప్రాంతీయ భాషలూ, ఆయా భాషల్లోని కావ్యాలూ చదువుకునేవారు. సంగీతం, నృత్యం, సాహిత్యం మొదలైన లలితకళల్లో మంచి ప్రావీణ్యం సంపాదించేవారు. చదువు లేకుండా, సమాజంతో ఎలాంటి సంబంధమూ లేకుండా బతికే సాధారణ గృహిణులకూ వీరికీ ఎంతో తేడా ఉండేది. ఐతే ఈ కులంలోని స్త్రీలందరూ దేవదాసీలుగా ఉండాలని లేదు. కొందరు పెళ్ళిళ్ళు చేసుకునేవారు. కొందరు రాజులవద్దా, జమీందార్ల వద్దా లలితకళల అభివృద్ధికి తోడ్పడుతూ ఉండేవారు. ఈ కులంలోని మగవారికీ, పెళ్ళి చేసుకున్న ఆడవారికీ హిందూ వారసత్వ న్యాయసూత్రమే వర్తిస్తుంది. పెళ్ళి చేసుకోకుండా దేవదాసీలుగా ఉండేవారికి మాత్రం ఆడపిల్లలే వారసులవుతారు. ఆడపిల్లలు లేనపుడు, ఉన్న ఆడపిల్ల దేవదాసిగా ఉండటానికి నిరాకరించినపుడు, ఇంకొక ఆడపిల్లను దత్తత చేసుకోవటం అవసరమవుతుంది. అట్లా దత్తత తీసుకునే హక్కు దేవదాసీలకు సంప్రదాయికంగా చిరకాలంనుండీ ఉంది. మొత్తం మీద దేవదాసీల లైంగికత్వం మీదగానీ, వారసత్వపు హక్కుల మీదగానీ, మతానికి తప్ప బ్రిటీష్ వారికి ఎలాంటి కంట్రోలు లేదు. వారి న్యాయ, చట్టపరిధిలోకి దేవదాసీలు రారు. ఇలాంటి పరిస్థితిలో, తమ దేశంలోని సాంఘిక పవిత్రోద్యమాల నేపథ్యంలో, మత సంస్కరణల నేపథ్యంలో బ్రిటీష్‌వారు దేవదాసీలను వ్యభిచారిణులుగా ముద్రవేశారు. వ్యభిచారమనే పేరుతో మాత్రమే దేవదాసీలను మతం నుండి వేరుచేయటం సాధ్యమనుకున్నారు. వ్యభిచారం బ్రిటీష్ శిక్షాస్మృతి ప్రకారం నేరం. ఐతే ఇక్కడ కూడా ఒక చిక్కుఉంది. వ్యభిచారం గురించి హిందూ సమాజానికి ఉన్న భావనకూ బ్రిటీష్ వారికి ఉన్న భావనకూ చాలా తేడా ఉంది. హిందూ సమాజం వ్యభిచారాన్ని ఎప్పుడూ నేరంగా పరిగణించలేదు. అట్లాంటి సమాజంలో దానిని నేరంగా న్యాయపరిధిలోకి తీసుకురావటం బ్రిటీష్ వారికి కష్టమే అయింది. అందువల్ల వాళ్ళు వ్యభిచారాన్ని కాకుండా, మైనర్ బాలికలను దత్తత తీసుకుని వ్యభిచారంలోకి దించుతున్నారనేదానిని నేరంగా తీసుకుని తమ న్యాయాన్ని మెల్లిగా అమలులోపెట్టే ప్రయత్నం చేశారు[13]. సరిగ్గా ఈ సమయంలో అగ్రవర్ణ ఆదర్శ స్త్రీలను రూపొందించుకోవాల్సిన అవసరంలో పడిన సంస్కర్తలకు దేవదాసీలూ, ఆ కులవృత్తీ సంస్కరించవలసిన విషయాలుగా ఎజెండాలోకి వచ్చాయి. వీరేశలింగం ఆ తర్వాత రఘుపతి వెంకటరత్నం నాయుడు ఈ విషయం మీద ఉద్యమం లేవదీశారు. సాంఘిక పవిత్రతా ఉద్యమాలుగా మొదలైన ఈ ఉద్యమాలు 1881-1910 మధ్యకాలంలో ఆంధ్రదేశంలో ఉధృతంగా సాగాయి. ఈ సంస్కర్తలు కూడా దేవదాసీ వ్యవస్థనూ, వ్యభిచారాన్నీ ఒకే గాటను కట్టారు. ఆ కులానికి చెందినవారు వ్యభిచారులనీ, వ్యభిచారం హేయమైందనే వీరేశలింగంగారి నమ్మకం, ముద్దుపళని రాధికా సాంత్వనాన్ని సాహిత్యపరంగా విమర్శించి అంచనా వేసేటపుడు కూడా అడ్డం వచ్చింది. "ఇది జారత్వమే కులవృత్తిగా గల వేశ్య యగుటచే స్త్రీజన స్వాభావికమైన సిగ్గును విడిచి శృంగార రసమును పేర సంభోగాది వర్ణనములను బుస్తకమునిండ మిక్కిలి పచ్చిగాఁజేసినది" అని వ్రాశాడాయన. దానికి అభ్యంతరం తెలుపుతూ బెంగుళూరి నాగరత్నముగారు "అగ్నిసాక్షికముగా నొక మగనిం గట్టుకొని రెండవ మగనితోఁబోవుట జారత్వ మనిపించుకొనునుగాని వేశ్య జారిణి యనిపించుకోదు. బ్రహ్మ సృష్టినాటి నుండియు వచ్చుచున్న మా జాతికి కులవృత్తి యెట్టిదో ఆ సంగతంతయు వాత్స్యాయన కామ సూత్రములఁజూచువారికి యదార్థము గోచరించును."[14] అని రాధికాసాంత్వన కావ్యానికి ముందుమాటలో రాశారు.


శ్రీమతి విద్యాసుందరి బెంగుళూరు నాగరత్నమ్మ

ఈ వృత్తి కూడా ఆంధ్రదేశంలోని ఆర్థిక సాంఘిక పరిస్థితుల ప్రభావానికి గురయింది. 1876లో వచ్చిన కరువు కారణంగా వారి పేదరికం పెరిగింది. సంస్కర్తల ప్రచారంతో వివాహాది శుభకార్యాలలో భోగం మేళాలను పిలవటం తగ్గిపోవటంతో కూడా వారు పేదరికం బారిన పడ్డారు. సంస్కరణలకు ముందు వివాహాలలో భోగం మేళం లేకపోతే అది వివాహమనిపించుకునేది కాదు. సప్తపది, మంగళ సూత్రధారణతో పాటు భోగం మేళం కూడా విధిగా ఉండాల్సిన పరిస్థితి ఉంది. అందువల్లనే వారిని చూడటానికి కూడా నిరాకరించి, ఆ వృత్తిని నిషేధించాలన్న వీరేశలింగం కూడా, మొదటి వితంతు వివాహానికి, తనకు ఇష్టంలేకపోయినా, అది అన్ని విధాలా శాస్త్రోక్తంగా జరిగిన పెళ్ళి అని నిరూపించాలనే తాపత్రయంలో భోగం మేళాన్ని కూడా ఏర్పాటు చేశాడు.[15] ఐతే రానురాను ఆ ఆచారం పోయింది. వారి ఆదాయం పడిపోయింది. అట్లాగే సంస్థానాలలో నర్తకులుగా ఉన్న స్త్రీలకు ఆ పదవులు రద్దు చేయటంతో ఉపాధి పోయింది. ఇట్లాంటి సంఘటనలకు జెట్టి తాయమ్మ (1863-1947) ఒక ఉదాహరణ. ఈమె నాట్యశాస్త్రంలో గొప్ప పండితురాలు. మంచి నర్తకి. శ్లోకాలు, పదాలు, జావళీలు అభినయించేది. నాట్యంలో 'చూర్ణిక' అనే అంశాన్ని ఆమె మొదటిసారి ప్రవేశపెట్టింది.[16] ఆమె తన పదిహేనవయేటనుంచీ మైసూరు సంస్థానంలో ఆస్థాన నర్తకిగా ఉండేది. సంస్కరణలవల్ల ఆ పదవిని రద్దు చేశారు. ఐతే సంగీతం, నృత్యం వీటిని పట్టించుకునేవాళ్ళు లేకపోవటంతో వాటిని నిలబెట్టటానికీ, అభివృద్ధి చేయటానికీ ఆ పదవీ, ఆ పదవిలో తాయమ్మ, అవసరమని భావించి మళ్ళీ ఆమెను నియమించారు. బెంగుళూరు నాగరత్నమ్మ తిరువాయూరులో త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఏటేటా జరిపించేందుకు కావలసిన సన్నాహాలను చేసింది. త్యాగరాజు సమాధిని నిర్మించే ప్రయత్నం పెద్ద ఎత్తున చేసింది. ముద్దుపళని రాధికా సాంత్వన కావ్యాన్ని పరిష్కరించింది. దీనినిబట్టి కూడా


గాంధీ ప్రసంగాన్ని అనువదిస్తున్న దుర్గాబాయి

దేవదాసీలనూ, ఆ కులంవారినీ కేవలం వ్యభిచారులుగా సమాజం చూడలేదనీ, కళలను అభ్యసించి, కాపాడి, అభివృద్ధి చేసి తర్వాతి తరాలకు అందించే వారిగా గౌరవించే వారనీ మనం అర్థం చేసుకోవచ్చు. ఐతే ఈ పరిస్థితి పైన చెప్పుకున్న ఆర్థిక, సాంఘిక కారణాలవల్ల మారిపోయింది.

సంస్కర్తలూ, బ్రిటీష్ ప్రభుత్వం, ఎంత ప్రయత్నించినా దేవదాసీలను నిషేధిస్తూ చట్టం చేయలేకపోయారు. నిషేధానికి అనుకూలంగా, వ్యతిరేకంగా రెండు వర్గాలుగా చీలి ఈ ప్రశ్నను పలువురు చర్చించారు. డాక్టర్ ముత్తులక్ష్మీ రెడ్డి దేవదాసీ వ్యవస్థను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. ఆ కులాలకు చెందిన స్త్రీలు భార్యలుగా, తల్లులుగా పౌరులుగా సమాజంలో స్థానం సంపాదించుకోవాలని ఆమె వారికి విజ్ఞప్తి చేశారు. ఐతే అదే సమయంలో రామమణి అమ్మాళ్ వంటి వారూ, బెంగుళూరు నాగరత్నంగారూ ముత్తులక్ష్మినీ, ఆమె ప్రవేశపెట్టిన బిల్లునూ తీవ్రంగా విమర్శించారు. దేవదాసీ సంఘాలు ఏర్పాటు చేశారు. వ్యభిచారాన్నీ, దేవదాసీ వ్యవస్థనూ, ఒకటిగా చూడకూడదనేది వారి విమర్శ. వీళ్ళకు తమ కుల అస్తిత్వమూ, ఆ అస్తిత్వం ద్వారా వచ్చిన హక్కులూ కాపాడుకోవటం ముఖ్యమైంది. ఇరు వర్గాల వారూ వివాహాన్నీ, అందులో ఏకపత్నీ వివాహాన్ని ఆదర్శంగా తీసుకున్నారు.[17] భారతదేశానికి స్వతంత్రం వచ్చాకే దేవదాసీ వ్యవస్థ రద్దయింది. అప్పుడు దేవదాసీలకు ఏం జరిగిందో సరిదె మాణిక్యాంబ జీవితంలో మనం చూడవచ్చు. ఐదవ యేటనుంచీ నృత్యం నేర్చుకుని తొమ్మిదవయేటనుంచీ దేవదాసీగా మారి నలభై యేళ్ళపాటు ఆ వృత్తిలో జీవించిన ఆమె, ప్రభుత్వం తన ఇరవై ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవటంతో వీధిలో నిలబడాల్సి వచ్చింది. ఆమె వంటి చాలా మందిది అదే పరిస్థితి. " ఆరోజుల్లో మేము ఆడటం తప్పన్నారు. తర్వాత అన్ని కులాల వారూ ఆడుతున్నారు" అన్న ఆమె ప్రశ్నకు, మర్యాద అమర్యాద పరిధులలో స్త్రీలను బిగించటానికి జరిగిన ప్రయత్నాలను గురించి సమగ్రమైన విశ్లేషణ జరిగితే తప్ప సమాధానం దొరకదు.

మాకొద్దీ తెల్లదొరతనము...... స్త్రీలు విద్యా రంగంలోకే దానివల్ల అనేక సామాజిక రంగాలలోకీ రావటంతో, వాళ్ళలో స్వేచ్ఛా కాంక్ష పెరిగి, తమ పరిస్థితిని బాగు చేసుకోవాలనే కోరిక తీవ్రం కావటంతో, వాళ్ళు జాతీయోద్యమంలోకి అనివార్యంగా వచ్చేశారు. 1917లో మార్గరేట్ కజిన్సు, సరోజినీ నాయుడుల నాయకత్వంలో భారతీయ మహిళా ప్రతినిధివర్గం మాంటేగుని కలిసి తమకు ఓటు హక్కు కావాలని అడగటంతో మొదటిసారిగా స్త్రీలు తమ రాజకీయ హక్కులను డిమాండ్ చేశారు. అనిబిసెంట్ మద్రాసులో దివ్యజ్ఞాన సమాజాన్ని ఏర్పరచి హోంరూల్ ఉద్యమం ప్రారంభించే కాలానికి ఆంధ్రమహిళల్లో జాతీయోద్యమ భావాలు నాటుకుని ఉన్నాయి. అనేకచోట్ల టెర్రరిస్టు ఉద్యమంలోని విప్లవకారులకు ఆశ్రయం ఇచ్చిన స్త్రీలు తీవ్రనిర్బంధాలకు గురయ్యారు. అనిబిసెంట్ని నిర్బంధించినపుడు గుంటూరు, విజయవాడ, కాకినాడ, మచిలీపట్నం, మదనపల్లి, బళ్ళారి, కడప, చంద్రగిరి, ఏలూరు, తెనాలి మొదలైన చోట్ల జరిగిన నిరసన సభలలో ప్రదర్శనలలో స్త్రీలు పాల్గొన్నారు. మదనపల్లి థియొసాఫికల్ కాలేజీలో పనిచేస్తున్న మార్గరెట్ కజిన్సు (1916–1921) ఆరోజుల్లో 'విమెన్స్ ఇండియన్ అసోసియేషన్' అనే స్త్రీల సంఘాన్ని ప్రారంభించి, 'స్త్రీధర్మ' అనే పత్రిక నడపటంతో ఆంధ్రదేశంలో జాతీయోద్యమానికీ, మహిళా ఉద్యమానికీ అంకురార్పణ జరిగింది. 1917వ సంవత్సరంలో జరిగిన కలకత్తా కాంగ్రెస్‌కు అనేకమంది ఆంధ్ర మహిళలు హాజరయ్యారు. నాగపూర్ కాంగ్రెస్‌లో చేసిన తీర్మానానికి స్పందనగా, 1921లో ఆంధ్రప్రాంత కాంగ్రెస్ కమిటి విజయవాడలో సమావేశమై సహాయ నిరాకరణనూ, నిర్మాణాత్మక కార్యక్రమాన్నీ చేపట్టాలని నిర్ణయించుకుంది. సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రజలలో రకరకాలుగా ప్రచారం చేయాలనుకుంది. సహాయ నిరాకరణోద్యమంలో ఆంధ్రదేశంలో జరిగిన చీరాల – పేరాల ఉద్యమం, పల్నాడులో జరిగిన పుల్లరి సత్యాగ్రహం చాలా ముఖ్యమైనవి. 1921వ సంవత్సరంలో గుంటూరు జిల్లాలో 1500 మంది జనాభాగల చీరాల పేరాల గ్రామ పంచాయితీ యూనియన్‌ని పురపాలక సంఘంగా ప్రభుత్వం ప్రకటించింది. దాంతో ప్రజలు చెల్లించవలసిన పన్నులు 4,000 నుండి 40,000కు పెరిగాయి. పన్నులు చెల్లించలేని ప్రజలలో నిరసన పెరిగింది. పన్నులు చెల్లించటం మానేశారు. మునిసిపాలిటీకి పన్ను చెల్లించలేదనే ఆరోపణతో పోలీసులు కేసుపెట్టిన పన్నెండుమందిలో రావూరి అలివేలు మంగతాయారమ్మ ఒకరు. ఆమె బాపట్ల మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరై ఏడురోజులు జైలుశిక్ష అనుభవించింది[18]. రాజకీయ నేరానికి గాను జైలుకి వెళ్ళిన స్త్రీలలో రావూరి అలివేలు మంగ తాయారే మొదటి వ్యక్తి అని చెప్పవచ్చు. చీరాల ప్రజలందరూ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో చీరాలను పాడుబెట్టి కొత్తగా నిర్మించిన రామనగర్‌కు వచ్చారు. 11 నెలలపాటు ప్రజలు సమాంతర ప్రభుత్వాన్ని నడిపారు. అన్ని కులాల వారినీ పంచాయితీ ప్రతినిధులుగా చేశారు. కావలసిన పరిపాలనా విధానాలను రూపొందించుకుని పాలన కొనసాగించారు. స్త్రీలు గ్రామం వదలి రావటంలో, కొత్తగా తాత్కాలిక గృహాలను ఏర్పాటు చేసుకుని ఏ వసతులూ లేని ఆ ఇళ్ళలో కుటుంబాలకు వండిపెట్టటంలో ఎన్నో కష్టాలు అనుభవించారు. నాలుగు నెలలపాటు ఆ కష్టాలను భరించి చౌరాచౌరి ఘటనల కారణంగా గాంధీ సహాయనిరాకరణోద్యమాన్ని విరమించటంతో మళ్ళీ చీరాలలో తమ ఇళ్ళకు చేరుకున్నారు. ఈ నాలుగు నెలలూ స్త్రీల జీవితంలో ఎలాంటి మార్పులొచ్చాయో రికార్డు చేసినవారులేరు.

పల్నాడు సీమలో జరిగిన పుల్లరి సత్యాగ్రహం సహాయ నిరాకరణోద్యమంలో ప్రధాన ఘట్టమని చెప్పాలి. ఈ ప్రాంతంలో అటవీభూములు ఎక్కువ. అడవుల్లో పశువులను మేపినందుకూ, కట్టెలు తెచ్చుకున్నందుకు, ఆకు అలముల ఎరువు తెచ్చుకున్నందుకూ ప్రజలు పుల్లరి చెల్లించాలి. అది చాలా ఎక్కువగా ఉండేది. అది చెల్లించినా అటవీశాఖాధికారులు ప్రజలను బాధించేవారు. ప్రజలమీద దౌర్జన్యం చేసేవారు. దాంతో అక్కడి ప్రజలు తమపట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్న రెవిన్యూ ఫారెస్టు ఉద్యోగులను 'సాంఘిక బహిష్కారం' చేయాలని నిర్ణయించుకున్నారు. కలెక్టర్‌తో సహా ఎవరికీ నిత్యావసర వస్తువులుగానీ, సేవలు గానీ దొరకకుండా ఆపేశారు. పన్నులు కట్టవలసిందిగా ప్రజలకు చాటింపు వేసి చెప్పేవాళ్ళు కూడా ఉద్యమంలో చేరారు. దాంతో పోలీసులు వచ్చి గ్రామస్తుల పశువులను బందెలదొడ్డిలోకి తోలుకు పోయారు. వీటిని విడిపించుకు పోవటానికి ప్రయత్నించిన వారిని అరెస్టు చేయటం, అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని కోరిన ప్రజలమీద కాల్పులు జరపటంతో గ్రామసీమలలో భయానక వాతావరణం ఏర్పడింది. పల్నాడులో శాంతియుతంగా ఉద్యమం నడపటానికి వచ్చిన ఉన్నవ లక్ష్మీనారాయణనూ, మాడభూషి వేదాంతం నరసింహాచారినీ మాచెర్లలో అరెస్టుచేశారు. ఆ అరెస్టులకు ఉన్నవ లక్ష్మీబాయమ్మ నాయకత్వంలో గుంటూరు ప్రజలు తీవ్ర నిరసన ప్రకటించారు. నాయకులను జైలుకు పంపుతున్న రైలును కదలనివ్వలేదు[19].

పోలీసులు గ్రామాలపైబడి చేసిన దాడులలో స్త్రీలు ఎన్నో బాధలనుభవించారు. అవమానాలను భరించారు. మించాలపాడులో పశువులను బందెలదొడ్డికి తోలుకుపోతుంటే అడ్డగించిన హనుమంతుని రిజర్వు పోలీసులు కాల్చారు. అతనికి మంచినీళ్ళు ఇవ్వటానికి వచ్చిన గంగమ్మను, అచ్చమ్మనూ తీవ్రంగా కొట్టారు. సహాయ నిరాకరణోద్యమం గురించి 1921 ఆగస్టు 17వ తేదీ ఆంధ్రపత్రిక ఇట్లా రాసింది.

" గుంటూరులో ఉన్నవ సతీమణి లక్ష్మీనారాయణగారి బంధమును అభినందించినపుడు.... వందలకొలది స్త్రీలు వారి కోమల హస్తములతో స్వరాజ్య రధము నడిపించినపుడు .... ప్రజాశక్తి అనర్గళముగా ప్రవహించుచున్న విధమును కన్నులారా చూడగలరు.[20]"

ఇట్లాంటి పరిస్థితుల్లో 1923వ సంవత్సరంలో కాకినాడలో కాంగ్రెస్ మహాసభ జరిగింది. ఆ మహాసభకు ఆంధ్రదేశమంతటినుంచీ స్త్రీలు వచ్చారు. వాలంటీర్లుగా వందలమంది స్త్రీలు పనిచేశారు. పదిహేనేళ్ళు నిండని దుర్గాబాయి ఎంతో మంది స్త్రీలను వాలంటీర్లుగా రిక్రూట్ చేసి, వయసుచాలని కారణంగా తాను వాలంటీరు కాలేకపోయింది. స్త్రీలు ఇళ్లను ఒదిలి, తమ ఊళ్లను ఒదిలి కొత్త వాతావరణంలో, తమపై కుటుంబ పెత్తనం లేకుండా జీవించటం, వారిపై గొప్ప ప్రభావాన్ని చూపింది. వారిలో అనేక విధాలైన స్వేచ్ఛా కాంక్షలను మేలుకొల్పింది. ఐతే ఆ స్త్రీలను నియంత్రించే విధానం కూడా ఇంకోపక్క తయారై పోతూనే ఉంది. స్వేచ్ఛాకాంక్షకూ నియంత్రణకూ మధ్య స్త్రీలు నలిగిపోతూనే ఉన్నారు.

ఈ సమయంలోనే దువ్వూరి సుబ్బమ్మ, పొణకా కనకమ్మ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ, అశేష ప్రజానీకాన్ని తమ ఉపన్యాసాలతో ఆకర్షించి జాతీయోద్యమాన్ని ప్రచారం చేయటంలో పురుషుల్ని మించిపోయారు[21]. 1922 జనవరిలో మహిళా కాంగ్రెస్ కమిటీ ఏర్పడి ఖద్దరు ప్రచారోద్యమాన్ని తీవ్రం చేసింది. మహిళా కాంగ్రెస్ కమిటీ

నిర్వాహకురాలైన దువ్వూరి సుబ్బమ్మ సత్ప్రవర్తనకు హామీఇవ్వాలని బ్రిటీష్ పోలీసులు అడిగితే నిరాకరించి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించింది. 1925 మే నెలలో గోదావరీ ప్రాంత మహిళా సదస్సులో గోటేటి మాణిక్యాంబ. రాజకీయ నాయకుల మధ్య పెరుగుతున్న విభేదాల కారణంగా స్వరాజ్య సాధన ఆలస్యమవుతోందనీ, సాంఘిక, రాజకీయ, హక్కులు యింకా లేవనీ మాట్లాడారు. ఆమె నిర్మాణాత్మక కార్యక్రమాల నిర్వహణనూ, జాతీయ విద్యను ప్రజల కందిచే పనినీ, ఖద్దరు ఉద్యమ బాధ్యతనూ స్త్రీల భుజాలమీదే పెట్టారు. ఆ సభలో దువ్వూరి సుబ్బమ్మ అస్పృశ్యత గురించి ఆవేశపూరిత ఉపన్యాసం చేశారు.


కాకినాడ కాంగ్రెస్ మహాసభకు ఇంకొక ప్రాధాన్యత కూడా ఉంది. కాకినాడ సభకు హైదరాబాదు నుంచి అనేకమంది వెళ్ళారు. ఉత్తర భారతదేశం నుండి కాకినాడ వెళ్తున్న నాయకులందరికీ సికిందరాబాద్‌లో కొంత వ్యవధి దొరకటంతో స్థానిక నాయకులు వారి ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. కాకినాడ సభకు వెళ్ళినవారు అక్కడే మొదటి హైదరాబాదు రాజకీయ మహాసభ జరుపుకున్నారు[22]. అంతకుముందే హైదరాబాదు మహిళలలో విద్యావ్యాప్తికోసం, సాంఘిక చైతన్యం కోసం కొన్ని ప్రయత్నాలు జరిగాయి. ఆ తర్వాత కొద్ది కాలానికి సుగ్రా హుమయూన్ మిర్జా బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పింది. హిందూ, ముస్లిం ఐక్యత, స్వదేశీ భావాలను తన రచనలలో ప్రచారం చేసింది. 1925వ సంవత్సరంలో నడింపల్లి సుందరమ్మ, మాణిక్యమ్మ, టి. వరలక్ష్మమ్మ మొదలైనవారు కలిసి ఆంధ్రసోదరీ సమాజం ఏర్పాటు చేసుకుని పనిచేశారు. నైజాంలో మొదటి ఆంధ్ర మహాసభలు జరిగినపుడే ఆంధ్ర మహిళా సభలను కూడా నిర్వహించారు. ఆ సభకు నడింపల్లి సుందరమ్మ అధ్యక్షులు. స్త్రీలు జాతీయోద్యమంలో పాల్గొనటానికి అవసరమైన శిక్షణ పొందటానికి ఒక వేదిక తయారైంది. 1929లో జరిగిన లాహోరు కాంగ్రెస్‌కు దిగుమర్తి జానకమ్మ, మల్లెమడుగు లక్ష్మి, రాజమ్మ మొదలైన స్త్రీలెందరో హాజరయ్యారు. రావినది ఒడ్డున సంపూర్ణ స్వాతంత్ర్య సాధన కోసం ప్రతిజ్ఞలు చేశారు. 1929లో గాంధీ, కస్తూర్బా గాంధీలు హైదరాబాదు వచ్చారు. స్త్రీల కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం జరిగింది. విదేశీ వస్తు బహిష్కరణ నినాదం అనేక మందిని ఆకర్షించి దానిని అమలు చేయటానికి పద్మజానాయుడు అధ్యక్షతన ఒక సంఘం ఏర్పడింది.

ఆంధ్రదేశమంతా జాతీయోద్యమ భావాలతో ఉప్పొంగుతుండగా ఉప్పు సత్యాగ్రహం ప్రారంభమైంది. గాంధీ ఆ సత్యాగ్రహానికి స్త్రీలను దూరంగా ఉంచుదామనుకున్నా స్త్రీలు అంగీకరించలేదు. సరోజినీ నాయుడు గాంధీజీతో పాటు దండియాత్రలో పాల్గొన్నది. ఆమె నాయకత్వాన్నీ, ఆదర్శాన్నీ ఆంధ్రమహిళలు అందుకున్నారు. గుంటూరులో కొండా పార్వతమ్మ గృహ ఆవరణలో ఉప్పు తయారుచేయటం ప్రారంభించారు. నెల్లూరు జిల్లా మైపాడులో, బందరులో చిన్నాపురం వద్దా, చీరాల వాడరేవు వద్దా, కనపర్తి, దేవరంపాడు, మాట్లపాలెం, చోళంగాలలో, విశాఖపట్నం ఓడరేవు దగ్గరా, గంజాం జిల్లా నేపదా వద్దా, మద్రాసులో సముద్ర తీరానా సత్యాగ్రహులు ఉప్పు తయారు చేశారు. పోలీసులు వారిని అడ్డగించి, లాఠీచార్జి చేయటం అరెస్టులు చేయటం సాగించారు. గుంటూరు కోనేటి గట్టువద్ద వందలమంది సత్యాగ్రహులు ఉన్నవ లక్ష్మీబాయమ్మ, కొండా వెంకటప్పయ్యలు వీరకంకణాలు కదుతుండగా, శారదా నికేతనంలో చదువుకునే బాలికలూ, స్త్రీలూ, కుంకుమబొట్లు పెట్టి దేశభక్తి గీతాలు పాడుతుండగా ఉప్పు తయారు చేసి అరెస్టయ్యారు[23]. వాడరేవు దగ్గర సత్యాగ్రహ శిబిరం దగ్గరకు సముద్రపు నీటిని తెచ్చి ఉప్పు తయారు చేసేవారు. రెండువందలమంది స్త్రీలు ఐదుమైళ్ళు నడిచివచ్చి ఉప్పు తయారు చేసివెళ్ళారు. ఉప్పు సత్యాగ్రహంలో దేవరంపాడు శిబిరం, నల్లూరు శిబిరం, కొమరవోలు ఆశ్రమం, అంగలూరు ఆశ్రమం బాగా పనిచేశాయి. ప్రతిచోటా స్త్రీలు నాయకత్వం వహించారు. దేవరంపాడు శిబిరానికి ఉన్నవ లక్ష్మీబాయి వెళ్ళింది. వివిధ గ్రామాలనుంచి జట్లు జట్లుగా వచ్చే సత్యాగ్రహులు మధ్య మధ్య నుండే గ్రామాలలో సభలు జరుపుతూ శిబిరం చేరుకునేవారు. పోలీసులు ఆ శిబిరాన్ని స్వాధీనం చేసుకుంటే ఇంకొక జట్టు వలంటీర్లు వచ్చేవారు. దేవరంపాడు శిబిరాన్ని ఇట్లా మూడుసార్లు పోలీసులు స్వాధీనం చేసుకుంటే వందమంది స్త్రీలు ధైర్యంగా వారినెదుర్కొని అరెస్టయ్యారు. పదవతేదీన మళ్ళీ ఎనిమిదిమంది స్త్రీలు అరెస్టయ్యారు. ఎనిమిదవ తారీకున వాళ్ళను పోలీసులు అరెస్టు చేసి అర్ధరాత్రి వరకూ లాకప్‌లో ఉంచి వదిలారు. మర్నాడు మళ్ళీ ఎనిమిదిమంది ఒకే జట్టుగా నల్లూరు వెళ్ళారు. అప్పటికే నల్లూరు శిబిరంలో ఆరుగురు మహిళలను అరెస్టు చేయటంతో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. పిచ్చమ్మ నాయకత్వంలో ఈ మహిళలు శిబిరాన్ని స్వాధీనం చేసుకుని విదేశీ వస్త్రాలు పోగుచేసి తగలబెట్టారు. పోలీసులు వారిని అరెస్టు చేసి నడిపించుకుంటూ రేపల్లె తీసుకువెళ్ళి సబ్‌జైలులో బంధించారు. కొమరవోలు ఆశ్రమం దగ్గర జాతీయ పతాకాన్ని పోలీసుల బారినుంచి రక్షించటానికి మహిళలు ఎంతో తెగువతో పోరాదారు. భట్లపెనుమర్రు గ్రంథాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు.[24] మొదటి దశలో పోలీసులు స్త్రీలను అరెస్టు చేయకుండా వాళ్ళమీద కారపునీళ్ళూ, మురికినీళ్ళు చల్లేవారు. బూతులు తిట్టేవారు. జీపులలో ఎక్కించుకుని దూరప్రాంతాలలో, జనం లేనిచోట ఒంటరిగా ఒదిలేవారు. వాళ్లు ఎంతెంత దూరాలో నడిచి ఇంటికి చేరేవారు. ఒకదశలో మహిళా కార్యకర్తలను మానసికంగా, శారీరకంగా హింసించటానికి ప్రభుత్వం రోజు కూలీలను కూడా పెట్టింది. ఎట్లాగయినా స్త్రీల మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలే ఇవి. రెండవదశలో యిక అరెస్టులు తప్పనిసరయినాయి. సత్యాగ్రహులకు భోజనం పెట్టిన నేరానికి కాట్రగడ్డ రామసీతమ్మ గారికి సంవత్సరం జైలుశిక్ష 400 రూ॥ జరిమానా విధించారు. మహిళలు పోలీసులనుండి తప్పించుకుంటూ గ్రామం నుంచి గ్రామానికి వెళ్ళి ప్రచారం చేసేవారు. అంగలూరులో పదకొండేళ్ల సుగుణమణి ఎంతమంది వారిస్తున్నా వినకుండా సత్యాగ్రహం చేసి రెండేళ్ళు జైలు శిక్షకు గురయింది. ఆమెను బోర్‌స్టల్ స్కూలుకి పంపారు.[25] పశ్చిమ గోదావరిజిల్లా సిద్ధాపురంలో తల్లాప్రగడ విశ్వసుందరమ్మ నాయకత్వంలో శిబిరం ఏర్పడింది. ఏలూరులో గాంధీ జాతీయ విద్యాలయంలో ఏర్పడిన శిబిరం వద్ద రిజర్వు పోలీసులు బీభత్సం సృష్టించారు. దుగ్గిరాల కమలమ్మ, దాసరి కృష్ణవేణి, శృంగవరపు లక్ష్మీనరసమ్మ, కొమ్మూరి వీరవెంకమ్మ, సత్తిరాజు శ్యామలాంబ ఇట్లా ఎందరినో అరెస్టు చేశారు. ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి, 144వ సెక్షన్‌ను లెక్కచెయ్యకుండా ఎన్నో పట్టణాల్లో, గ్రామాల్లో కాంగ్రెస్ మహాసభలు జరుపుకున్నారు. అనేక సభలకు స్త్రీలు అధ్యక్షత వహించారు. నరసాపురం తాలూకా పాలకొల్లులో రుద్రరాజు బంగారమ్మ అధ్యక్షతను జిల్లా మహాసభ జరిగింది. గుంటూరు మండల కాంగ్రెస్ మహాసభ తెనాలి గంగానమ్మ గుడి దగ్గర తల్లాప్రగడ విశ్వసుందరమ్మ అధ్యక్షతన జరిగింది. తెనాలి తాలూకా సభ కంభంపాటి మాణిక్యాంబ అధ్యక్షతన జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ మహాసభ గుంటూరులో వేదాంతం కమలాదేవి అధ్యక్షతన జరిగింది.[26] 1932 సంవత్సరం ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో ఇలా రాసింది.

"శ్రీమతి దుర్గాబాయమ్మ చెన్నపురియందున, శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ గుంటూరు నందున, శ్రీమతి రుక్మిణమ్మ వేదారణ్యము నందున, ఇతర యువతులు భిన్నప్రాంతములందున చూపిన సాహసోత్సాహములు ఆంధ్రుల ప్రతిష్టను విస్తరింపజేసినవి" ఈ స్త్రీలలో కోనేరు భారతమ్మలా గర్భవతులుగా జైలుకి వెళ్ళి అక్కడ పిల్లల్ని కన్నవారున్నారు. సరస్వతీ గోరాలాగా నెలల పసికందులతో జైలు జీవితాన్ని గడిపినవారున్నారు.

ఉప్పు సత్యాగ్రహం తర్వాత వ్యక్తి సత్యాగ్రహంలో మళ్ళీ అధికసంఖ్యలో స్త్రీలు జైలుకు వెళ్ళారు. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొనే వారు నాయకుల అనుమతి తీసుకుని, తాము సత్యాగ్రహం చేయబోతున్నామని ప్రభుత్వాధికారులకు తెలిపి, అరెస్టు కావాలి. ఆంధ్రదేశంలో అన్నిచోట్లనుండీ స్త్రీలు జైళ్లకు వెళ్ళారు. ఆ తర్వాత క్విట్ ఇండియా ఉద్యమంలో మళ్ళీ జైళ్ళు నిండిపోయాయి. ఒంగోలు బాంబు కేసులో వున్న ముదివర్తి సత్యనారాయణ, వేమూరి వెంకటసుబ్బయ్యలు గాయాలతో పోలీసులనుంచి తప్పించుకుని వస్తే రావిపాటి లక్ష్మీదేవి, సుబ్బమ్మలు వారికి ఆశ్రయమిచ్చారు. ఈ విషయం తెలిసి పోలీసులు సుబ్బమ్మను కుంచేడు పోలీస్‌స్టేషన్‌లో ఎన్నిహింసలు పెట్టినా ఆమె వారి ఆచూకీ చెప్పలేదు. వెంకటగిరిలో యాకసిరి చల్లమ్మ, రుద్రసముద్రంలో దుగ్గెంపూడి వీరమ్మ, పర్లాకిమిడిలో గున్నమ్మలు అటవీ అధికారులను ఎదిరించి పోరాడి పశువులను ఉచితంగా మేపుకునేహక్కు సాధించుకున్నారు. 1940వ సంవత్సరంలో సోంపేట తాలూకాలోని మందస ఎస్టేట్‌లో జరిగిన రైతు పోరాటానికి సాసుమాను గున్నమ్మ నాయకత్వం వహించింది. అధికారుల అవినీతిని, అణచివేతను విమర్శించింది. రాజమణి పురంలో పోలీసులను ఎదిరించి కాల్పులలో మరణించింది. ఆ సమయంలో ఆమె గర్భవతి. ఆ గ్రామాన్ని తర్వాత ఆమె పేరుమీద వీరగున్నమ్మ పురమని పిలుచుకున్నారు. ఆ రైతు పోరాటంలో గోర్ల పున్నమ్మకూడా కాల్పులలో గాయపడి జైలు నిర్బంధానికి గురయింది.[28]

క్విట్ ఇండియా ఉద్యమ సమయంలోనే హైదరాబాదులో, తెలంగాణా ప్రాంతంలో మహిళలు ఎంతోమంది జాతీయోద్యమంలోకి వచ్చారు. కాంగ్రెస్ సోషలిస్టు



ఉప్పుసత్యాగ్రహ దృశ్యం

నాయకురాలైన అరుణా అసఫాలీ వంటి వారు రహస్యంగా నైజాంలో పర్యటించి మహిళలలో ఉద్యమ వ్యాప్తికి ప్రచారం చేశారు. ప్రభుత్వ నిషేధాజ్ఞలు లెక్కచేయకుండా జ్ఞానకుమారి హెడా, పద్మజానాయుడు, బ్రిజ్‌రాణి వంటి వారు జాతీయ పతాకాలు ఎగరవేసి అరస్టయ్యారు. విమలాదేవి మేల్కొటే, సుమిత్రా ప్రసాద్, సంగం లక్ష్మీబాయమ్మలు తెలంగాణాలో జాతీయోద్యమ ప్రచారకులుగా పనిచేశారు.

జాతీయోద్యమంలో పనిచేస్తూనే స్త్రీలు తమ ప్రత్యేక హక్కుల కోసంకూడా సంఘటితమయ్యారు. తమకు ఓటుహక్కు కావాలని 1917 డిసెంబరు 17న మాంటేగు వద్దకు వెళ్ళిన మహిళలలో సరోజినీ నాయుడు కూడా ఒకరు. ఐతే మాంటేగు ఛేమ్స్‌ఫర్డు రిపోర్టులో ఈ మహిళల డిమాండ్ గురించి ప్రస్తావనే లేదు. ఆ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ కూడా స్త్రీల ఓటు హక్కుని గురించి తీర్మానం ఒద్దనే అనుకుంది. అప్పటికి ఈ విషయాల గురించి ప్రజలలో సానుభూతి లేదనీ, దాని కోసం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలనీ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. ఐతే మహిళా నాయకులు పట్టుబట్టటంతో ఆ విషయాన్ని పరిశీలించమని జాయింట్ సెలెక్ట్ కమిటీని నియమించారు. 1919లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టు స్త్రీల ఓటుహక్కు విషయం ప్రాంతీయ శాసనసభల నిర్ణయానికి వదిలివేసినట్లు ప్రకటించారు. 1923లోమద్రాసు బొంబాయి ప్రాంతీయ సభలలో స్త్రీలు మొదటిసారి ఓటు చేశారు. ఐతే స్త్రీలందరికీ ఓటు హక్కు రాలేదు. మహిళల ఆందోళన వల్ల 1931లో జరిగిన కరాచీ కాంగ్రెసు మత, కుల, లింగ వివక్షత లేకుండా వయోజనులందరికీ ఓటుహక్కు ఇవ్వాలని తీర్మానం చేసింది.[29] ఈ తీర్మానాన్ని మహిళా ఉద్యమ నాయకులు బాగా ఉపయోగించుకుని తమ ప్రాంతాలలో ప్రచారం చేశారు. 1936లో మార్గరెట్ కజిన్సు స్త్రీలు ఇంట్లో చేసే శ్రమ గురించి ఆలోచించింది. ఆ శ్రమకు విలువ కట్టాలని కోరింది. ఈ డిమాండ్లతో, మహిళా సంఘాల సమావేశాలతో ఆంధ్రదేశంలో మహిళోద్యమం చాలా తొందరగా శక్తివంతమైన ఉద్యమంగా రూపొందింది. 1941 డిసెంబరు నెలలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల చొరవతో, అఖిల భారత మహిళా సభ జరిగింది. విజయలక్ష్మి పండిట్, కమలాదేవి చట్టోపాధ్యాయ మొదలైన ప్రముఖులు వచ్చారు. అప్పటికే ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా, వారి చొరవతో విడివిడి మహిళా సంఘాలు ఏర్పడి పనిచేస్తున్నాయి. ఆ సంఘాల స్త్రీలు కూడా ఈ మహాసభలకు హాజరయ్యారు. మానికొండ సూర్యావతి, పరకాల అహల్యాదేవి, గోకరాజు సీతాదేవి మొదలైన వారు హాజరై మహిళా సంఘ సభ్యత్వ రుసుం మూడు రూపాయల నుంచి నాలుగణాలకు తగ్గిస్తే గ్రామీణ రైతులు, వ్యవసాయ కూలీలూ చేరేందుకు వీలుగా ఉంటుందని అంటే కాంగ్రెస్‌కు చెందిన వారు అంగీకరించలేదు. కమ్యూనిస్టులు గ్రామీణ రైతు కూలీలందరినీ చేర్చి తమ ప్రాబల్యం పెంచుకుంటారని అభిప్రాయపడ్డారు. మానికొండ సూర్యావతి గారిని మాత్రమే అఖిల భారత మహిళా సంఘం కమిటీలోకి తీసుకున్నారు.[30] దానితో ప్రత్యేకంగా ఆంధ్ర మహిళా ఉద్యమాన్ని నిర్మించటానికి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతి పరులూ అయిన స్త్రీలు సమాయత్తమయ్యారు. 1943వ సంవత్సరం బెజవాడలో రాష్ట్ర మహిళా రాజకీయ శిక్షణ శిబిరాన్ని నడిపి రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయాలలో తమ చైతన్యాన్ని పెంచుకున్నారు. ఆ శిబిరానికి హాజరైన స్త్రీలందరూ నాలుగైదు తరగతులతో చదువు ఆపేసినవారు. భారతదేశ చరిత్ర, రాజకీయ భూగోళం, ఆరోగ్య విజ్ఞానం, ప్రసూతి, శిశుపోషణ, సమాజంలో స్త్రీల హోదా, వారి సమస్యలు, స్త్రీలు–చట్టాలు, మహిళా ఉద్యమ కర్తవ్యాలు, ఆత్మరక్షణ పద్ధతులు, ప్రాథమిక చికిత్స, పత్రికా పఠనం, డిబేట్ మొదలైన వాటిలో శిక్షణ ఇచ్చారు. డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబ ఈ పాఠశాలలో అనేక విషయాలు బోధించేవారు. పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు, కంభంపాటి సత్యనారాయణ, చలసాని వాసుదేవరావు, వెంకట్రామశాస్త్రీ మొదలైనవారు ఉపాధ్యాయులుగా ఉన్నారు. ఈ పాఠశాల గురించి గోకరాజు సీతాదేవి ఇలా అన్నారు.

"మా జీవితాలలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రాజకీయ, సాంఘిక విషయాలు, చరిత్ర, ఆరోగ్య విజ్ఞాన విషయాలు మేము ఈ శిక్షణా శిబిరంలో నేర్చుకున్నాము. ప్రపంచంలో ఇన్ని దేశాలు ఉన్నాయని గానీ, మన దేశానికి ఇంత ప్రాచీన చరిత్ర ఉందనిగానీ, మనదేశ స్వాతంత్ర పోరాటం సిపాయిల తిరుగుబాటు దగ్గిరనుండి ఇంతకాలం దీర్ఘంగా జరుగుతున్నదనిగాని, మన శరీర నిర్మాణం, మన ఆరోగ్య విజ్ఞానం, ముఖ్యంగా ప్రసూతి, శిశుపోషణ విషయాలుగాని వాటి విజ్ఞానంగానీ అంతవరకూ మాకు ఇంచుమించు ఏమీ తెలియవు. అందుచేత ఇన్ని విషయాలూ వింటుంటే ఒక కొత్త వెలుగు మా జీవితాలలోకి వచ్చినట్టయింది. డాక్టర్ అచ్చమాంబగారు ఆరోగ్య విజ్ఞానం, శరీర విజ్ఞానం గురించి చెప్పడమే కాదు ఒక రోజున మేకను కోసి, అందులోని శరీర భాగాలు అన్నీ చూపించారు. అవి ఎలా పని చేస్తాయో చెప్పారు. ... స్త్రీలకు పురుషులతో సమాన ఆస్తిహక్కు, సమానంగా విద్యా అవకాశాలు ఎలా సాధించుకోవాలి.... మున్నగు విషయాలు మాలో ఎంతో చైతన్యం, అవగాహనా కలిగించాయి."[31]


పశ్చిమ గోదావరి జిల్లా మహిళా సభ

బెజవాడ వీధుల్లో కాకీ నిక్కర్లు వేసుకుని కర్రలు భుజాన పెట్టుకుని ఈ స్త్రీలు మార్చ్ చేసేవారు. రాష్ట్ర మహిళా ఉద్యమ నిర్మాతలు ఈ శిక్షణ శిబిరంలో తయారయ్యారు. స్థానిక సమస్యలతోపాటు సమాన వారసత్వహక్కు, రిజిస్ట్రేషన్ వివాహ పద్ధతి, విడాకుల హక్కును గుర్తిస్తూ హిందూ లా సవరణ బిల్లును 1944 జూన్‌లోగా శాసనం చెయ్యాలని, తమ జిల్లా మహా సభలలో తీర్మానాలు చేయించి పదివేల సంతకాలు సేకరించారు. 1945 ఏప్రిల్‌లో కృష్ణాజిల్లా మహాసభ కాటూరులో జరిగే నాటికి ఆంధ్రదేశం మీద వీరి ప్రభావం తీవ్రంగా ఉంది. ఆ సభలు అఖిల భారత మహిళా సంఘ నాయకురాలు హజరాబేగం ప్రారంభించారు. మెల్లీ సోలింగర్ మహిళా పతాకాన్ని ఎగరవేశారు. అచ్చమాంబగారు మహాసభకు అధ్యక్షత వహించారు. దాసరి పరిపూర్ణ చేసిన బెంగాల్ కరువు నృత్యం ప్రేక్షకులలో స్పందన కలిగించింది. మహిళలు అనేక నాటకాలు ప్రదర్శించారు. రెండువేలమంది మహిళలు పాల్గొన్న ఈ సభకు కాలి నడకనా, బళ్ళు కట్టుకునీ స్త్రీలు వచ్చారు. 1947లో ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళా సభ గుంటూరు జిల్లా చిలువూరులో జరిగేనాటికి ఏడు జిల్లాల్లో వంద గ్రామ మహిళా సంఘాలు ఏర్పడి పనిచేస్తున్నాయి. మొత్తం సభ్యుల సంఖ్య పాతికవేలు. ఆనాటి బహిరంగ సభకు ఆరువేలమంది స్త్రీలు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలకు పదిహేనువేలమంది హాజరయ్యారు. కృష్ణాజిల్లా మహిళా దళం నుంచి తాపీ రాజమ్మ, రాధ, వి.సరోజనీ బుర్రకథ చెప్పారు. ఆ మహాసభ మూడు ప్రధాన ఆశయాలను ప్రకటించింది.

1. ఆర్థిక, రాజకీయ, సాంఘిక హక్కులు స్త్రీలకు పురుషులతో బాటు సాధించటానికి ఈ సంఘం కృషి చేస్తుంది.
2. స్త్రీలలో విజ్ఞానాభివృద్ధి, సంఘసేవ, సంస్కరణాభిలాష మున్నగు వాటిని ప్రోత్సహించుతుంది.
3. భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యం సంపాదించుటకై ప్రజాతంత్ర సంస్థలతోనూ, జాతీయోద్యమంతోనూ కలిసి ఆర్థిక హక్కులు ప్రజల హస్తగతమై యుండే ప్రజాస్వామిక ప్రభుత్వము స్థాపించుట ఈ సంఘ ఆశయము.[32]

ఇట్లా విస్తరిస్తున్న మహిళా ఉద్యమానికి స్వాతంత్రం వచ్చిన తర్వాతనే ఆటంకాలు ఎదురయ్యాయి. 1948 మే నెలలో జరిగిన రాష్ట్ర మహిళా సభ మీద ప్రభుత్వం నిషేధం విధించింది. నిషేధాజ్ఞలు ధిక్కరించి వేయి మంది మహిళలతో ఊరేగింపు చేశారు. పోలీసులు భాష్పవాయువుతో ఊరేగింపును చెదరగొట్టి డాక్టర్ అచ్చమాంబ, మెల్లీ సోలింగర్, మానికొండ సూర్యావతి, మోటూరి ఉదయం, కొండపల్లి కోటేశ్వరమ్మ, తాపీ రాజమ్మ, ద్రోణవల్లి అనసూయ మొదలైనవారిని అరెస్టు చేశారు. నందిగామ సబ్‌జైలుకు పంపారు. డాక్టర్ అచ్చమాంబను, మానికొండ సూర్యావతినీ వెల్లూరు జైలుకు పంపి మిగిలినవారి మీద కేసులు పెట్టి కోర్టుచుట్టూ తిప్పారు. ఈ మహిళా ఉద్యమం తెలంగాణా సాయుధ పోరాట నేపథ్యంలో ప్రభుత్వ నిర్బంధం పెరగటంతో 1948–52 మధ్య కాలంలో ఛిన్నాభిన్నమైపోయింది.

నైజాము సర్కరోడా.....

దక్కను పీఠభూమిలో ప్రధాన ప్రాంతాలు నిజాం పాలనలోని హైదరాబాదు స్టేట్‌లో ఉన్నాయి. ఆ ప్రాంతంలో తెలుగు,ఉర్దు, మరాఠీ, కన్నడ భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు. ఈ నైజాం రాజ్యంలో ప్రజల అణచివేత, పౌరహక్కులనేవే లేని స్థితి, మెజారిటీ ప్రజలకు భాషాపరమైన, సాంస్కృతికమైన హక్కులు లేకపోవటంతో కరుడుగట్టిన భూస్వామ్య వ్యవస్థ అమలులో ఉండేది. మిగిలిన భారతదేశంలో జరిగే సంఘటనలకు ఈ ప్రాంతం దూరంగా ఉండేది. 1885లో భారత జాతీయ కాంగ్రెసు ఏర్పడితే హైదరాబాదులో మొదటి కాంగ్రెస్ కమిటీ ఏర్పడటానికి 1918 వరకూ ఆగవలసివచ్చింది. 1892లో ఆర్యసమాజ స్థాపనతో సాంస్కృతిక అస్తిత్వం, సంస్కరణలు పందొమ్మిదవ

శతాబ్దం చివరలో ప్రారంభమయ్యాయి.[33] 1895లోనే వినాయక ఉత్సవాలను బహిరంగంగా జరపటం మొదలుపెట్టారు. 1901లో శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం స్థాపించటంతో గ్రంథాలయోద్యమం కూడా మొదలయింది. 1901లో ఏర్పడిన ఆంధ్ర జన సంఘం తెలుగు ప్రజల సాంస్కృతిక హక్కుల కోసం, గౌరవం కోసం కార్యక్రమాలు చేపట్టింది. బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పటంతో పాటు తెలుగులో పుస్తకాలు, పత్రికలు, వార్తా పత్రికలూ ప్రచురించటం ప్రారంభమయింది. ఈ దశలోనే మహిళా సంఘాలు కూడా ఏర్పడ్డాయి.

1916లో జరిగిన అఖిల భారత మహిళా సభ, 1930లో జరిగిన ఆంధ్ర మహిళా సభ స్త్రీలు ఒక దగ్గరకు వచ్చేందుకు వేదికను కల్పించాయి. 1942వ సంవత్సరం వరకూ ఆంధ్రమహాసభ (ఆంధ్రజన సంఘం తన రాజకీయ కార్యాచరణతో ఆంధ్రమహాసభగా రూపొందింది) ఆంధ్ర మహిళా సభ ఒకే సమయంలో ఒకేచోట సభలు జరిపేవారు. ఆ కాలంలో హిందూ స్త్రీలూ, ముస్లిం స్త్రీలూ కూడా పరదా పాటించేవారు. ఆ పరదా వదిలి బైటి సమాజంలోకి రావటానికి వాళ్ళు చూపిన ధైర్యం, పట్టుదలలు చాలా గొప్పవి. ఆంధ్ర మహాసభ స్త్రీల విషయాలైన పర్దా, విద్య, వితంతు పునర్వివాహం మొదలైన సమస్యలమీద పనిచేయటం ప్రారంభించటం ఆ సభలోని సంప్రదాయవాదులకు నచ్చలేదు.[34] వారు అసమ్మతిని ప్రకటించారు. 1932లో ఖమ్మంలో ఎల్లాప్రగడ సీతాకుమారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రమహిళా సభలో సంప్రదాయ వాదులు హిందూ ధర్మాన్ని రక్షించాలంటూ ఈ సంస్కరణలను వ్యతిరేకించారు. ఆ సమయంలోనే మహారాష్ట్ర, కన్నడ పరిషత్తులు ఏర్పడ్డాయి. నవజీవన మహిళా మండలి స్థాపించబడింది. రెండువేలమంది హిందీ మాట్లాడే స్త్రీ సభ్యులతో ఉన్న నవ జీవన మహిళా మండలి స్త్రీలను సామాజిక జీవితంలోకి తీసుకురావటంలో ప్రముఖ పాత్ర వహించింది. ఆ మండలిలో అన్ని వర్గాల స్త్రీలూ – రాణులు, బేగం సాహెబాలూ, ఆర్.ఎస్.ఎస్ వారూ, కాంగ్రెసు వారు, సంప్రదాయ వాదులూ ఉండేవారు. స్త్రీల కోసం, దేశం కోసం పనిచేద్దామనుకునే స్త్రీలందరికీ నవజీవన మహిళా మండలి వేదికయింది. నవజీవన మహిళా మండలిలో బ్రిజ్‌రాణీగౌడ్, ప్రేమా తాయి, సర్జుబెన్, యశోదా బెన్ వంటివారు తర్వాత వామపక్ష ఉద్యమాలలో చురుకైన కార్యకర్తలయ్యారు. 1938వ సంవత్సరం హైదరాబాదులో కొత్త రాజకీయ చైతన్యాన్ని నింపింది. స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించింది. నిషేధాజ్ఞలు ధిక్కరించి స్త్రీలూ, విద్యార్థులూ వందేమాతరం గీతాలు ఆలపించారు. ముస్లిం అభ్యుదయవాదులు అనేకులు నిజాం పాలనను వ్యతిరేకించి యువతరంలో వామపక్ష భావాలు ప్రచారం చేశారు. ప్రజలను ఉత్తేజితుల్ని చేసే వార్తలతో, రచనలతో 1930 నుంచీ "పాయం", "రయత్" వంటి వార్తాపత్రికలు, నియాజ్ ఫతేపూరి సంపాదకత్వంలో వెలువడిన నిగార్ వంటి మాస పత్రికలూ ప్రచురితమవుతున్నాయి. కళాశాలల్లో స్త్రీలను వెనక కూర్చుని పాఠాలు వినటానికి మాత్రమే అనుమతించిన ఆ రోజులలో 1939లో స్థాపించిన ఆల్ హైదరాబాద్ స్టూడెంట్ యూనియన్ కార్యవర్గ కమిటీలో ముగ్గురు స్త్రీలుండేవారు. ముస్లిం స్త్రీలు కొందరు పరదాలలో నుండి బైటికి వచ్చి కాఫీర్లనే నిందను ఎదుర్కొన్నారు. హిందూ, ముస్లిం స్త్రీలు పరదాలు దాటి వచ్చి బహిరంగ సభలలో మాట్లాడారు. మల్లు స్వరాజ్యం, జమాలున్నీసా బాజి, రజియా బేగం, కుముదిని దేవి మొదలైన వారంతా అట్లా పరదాలు దాటి వచ్చిన వారే. తెలుగు ప్రజల సాంఘిక సాంస్కృతిక హక్కుల కోసం ఏర్పడిన ఆంధ్రమహాసభ దృక్పథంలో క్రమంగా రాజకీయ పరిణితి వచ్చి, తన సంప్రదాయ సంయమన పద్ధతి నుంచి రాడికల్ ఆలోచనలోకి మారింది. ఆంధ్రమహాసభ వార్షిక సభలలో రైతుల సమస్య గురించి చేసిన తీర్మానానికి ధనిక రైతుల సహకారం లభించింది. భవిష్యత్తులో జరగబోయే విప్లవ పోరాటాలకది సహాయపడింది. అణచివేత, నిర్బంధం, నిషేధాల మధ్య స్టేట్ కాంగ్రెస్‌ను నిలబెట్టే ప్రయత్నాలు కూడా జరిగాయి. భువనగిరి వంటి చోట్ల రైతుల ఆందోళనలు ప్రారంభమయ్యాయి[35]. ఇత్తెహాద్ ఉల్ ముస్లిమీన్‌లు మొదలుపెట్టిన తబ్లిక్ ఉద్యమం వల్ల జరుగుతున్న మత మార్పిడులను నిరోధించటానికి, ఆర్య సమాజం, హిందూ మహాసభ పనిచేసి, మళ్ళీ మత మార్పిడిని జరిపించాయి.

1939లో రెండవ ప్రపంచయుద్ధం ఆరంభమవగానే కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించారు. ఐతే వాళ్ళు ఆంధ్రమహాసభలో పనిచేస్తున్నారు. 1944లో భువనగిరి మహాసభలో మితవాదులకూ, కమ్యూనిస్టులకూ బహిరంగంగా జరిగిన వివాదం చీలికకు దారితీసింది. ప్రజలకు వ్యవసాయం జీవనాధారం కావటంతో భూమి సమస్య కీలకమయింది. దున్నే వానికే భూమి అనే నినాదంతో జమీందారీలను నిషేధించాలనే డిమాండ్‌తో జాతీయ వాదులు, కమ్యూనిస్టులు ముందుకొచ్చారు. గోండుల నాయకుడైన కొమురం భీం అదిలాబాద్ అరణ్యప్రాంతంలో గిరిజన హక్కుల కోసం పోరాడుతుంటే 1940లో నిజాం పోలీసులు కాల్చి చంపేశారు. కొమురం భీంతో పాటు ఆయన భార్య సోంబాయి నెలల పిల్లవాడిని నడుముకు కట్టుకుని ఆ యుద్ధరంగంలో ఆయుధాలందించిందనే విషయం అతికొద్దిమందికే తెలుసు.

చిట్యాల ఐలమ్మ తన భూమి సాగు చేసుకోవటం కోసం చేసిన పోరాటమే ఒక విధంగా తెలంగాణా రైతాంగ పోరాటానికి ప్రారంభమని చెప్పుకోవాలి. తెలంగాణా రైతాంగ పోరాటంలోకి స్త్రీలు ఒక అంతులేని ప్రవాహంలా వచ్చి చేరారు. పోరాటానికి బలాన్నిచ్చే వెన్నెముకలా నిలబడ్డారు. వాళ్ళు రోకళ్ళను, కారంపొడిని, రాళ్ళనూ ఆయుధాలుగా చేసుకున్నారు. గెరిల్లా దళాలకు అన్నంపెట్టి ఆశ్రయమిచ్చారు. తుపాకులు చేరవేశారు. నిధులు వసూలుచేశారు. సాహిత్యాన్ని పంచిపెట్టారు. గాయపడిన వారికి సేవలు చేశారు. కామ్రేడ్లకు దొంగ శవయాత్రలు జరిపి, ఏడుస్తూ పోలీసుల కన్నుగప్పి కామ్రేడ్లను రక్షించారు. ప్రసవం జరుగుతోంది రాకూడదని చెప్పి నాయకులున్న ఇళ్ళలోకి పోలీసులు రాకుండా సమయస్ఫూర్తి చూపించారు. పెరిగిన లెవీ గురించీ, భూమి గురించే ఈ స్త్రీలంతా మొదట ఉద్యమంలోకి వచ్చారు. పెసర సత్తెమ్మ "పోరాటం భూమి కోసం. బీదవాళ్ళకు భూమి కావొద్దా? బీళ్ళు ఎందుకట్లా పడివుండాలి?" అని అడిగింది.

శిక్షణ పొందుతున్న గెరిల్లాదళం

1945లో ఆంధ్రమహాసభ నిజాం అధికారాన్ని కూలదోయమనీ భూస్వామ్య జాగిర్దారీ విధానాన్ని రద్దు చేయమనీ పిలుపు ఇచ్చినపుడు గ్రామసీమలన్నీ పోరాట వెల్లువలయ్యాయి. పోలీసులు తుపాకులతో గ్రామాలలో స్వైరవిహారంచేశారు. ఆకునూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాలలో 70 మందికి పైగా స్త్రీలపై లైంగిక అత్యాచారాలు జరిపారు. ఆ విషయం తెలిసి గాంధీ ఆ సంఘటన వివరాలతో రిపోర్టు పంపమని పద్మజా నాయుడిని అడిగారు. ఆమె స్త్రీలతో మాట్లాడి రిపోర్టు పంపింది. గాంధీ నిజాం ప్రధాన మంత్రి అక్బరు హైదరీకి రాస్తే న్యాయవిచారణ కోసం హైకోర్టు జడ్జిని నియమించారు. ఆకునూరు నుంచి స్త్రీలు వచ్చి హైకోర్టులో సాక్ష్యమిచ్చారు. ఆ సంఘటన హైదరాబాదులో విద్యావంతులైన స్త్రీలెందరినో కదిలించింది.[36] అక్కరాజు పల్లిలో స్త్రీలను బట్టలు విప్పి తమ ముందు నాట్యం చేయాలని రజాకార్లు హింసించారు. రజాకార్ల బాధలకు స్త్రీలు ఉయ్యాలల్లోని పసిబిడ్డలను సైతం వదిలి అడవుల్లోకి పారిపోయేవారు. కొన్నిసార్లు ఎదిరించి వారి కళ్ళల్లో కారంజల్లి తప్పుకునేవారు. భయంకరమైన విధ్వంసాన్నీ, హింసనూ, హత్యాకాండనూ, తమ పిల్లల చావునీ భరించి, స్త్రీలు తమకున్న కొద్ది తిండిగింజలనూ అడవులలో దాక్కుంటూ ఆహారం కోసం అడిగే కామ్రేడ్లకు ఇచ్చేవారు. స్త్రీలు దెబ్బలను, హింసలను, లైంగిక అత్యాచారాలనూ, సామూహిక దహనకాండనూ తట్టుకుని నిలబడి పార్టీకి సహకరించారు. దళాలలోకి వెళ్ళే స్త్రీలను విజయవాడ పంపి శిక్షణ ఇచ్చేవారు. ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ ఈ పోరాటాన్ని పూర్తిగా బలపరచి కావలసిన శిక్షణను, వైద్య సహాయాన్నీ, నిధులనూ, సాంస్కృతిక దళాలనూ సమకూర్చింది. డాక్టర్ అచ్చమాంబ, కొండపల్లి కోటేశ్వరమ్మ, మోటూరి ఉదయం మొదలైన ఎంతోమంది స్త్రీలు ఈ సహాయ సహకారాలనందించారు. తెలంగాణా అంతటా వ్యాపించిన గెరిల్లా పోరాటాలలో ఎంతోమంది భూస్వాములు ఓడిపోయారు. వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, మెదక్, అదిలాబాదులలో ఉద్యమం ఊపందుకుంది. నాలుగువేల గ్రామాలలో నిజాం పాలనకు బదులుగా గ్రామరాజ్యాలు ఏర్పడ్డాయి. భూమి పంపకం జరిగింది. వెట్టి నిషేధించారు. అప్పులు రద్దయ్యాయి. కౌలుదారులు, కల్లుగీత కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారు. రాజకీయంగా చైతన్యవంతమైన ఈ పరిస్థితిలో స్త్రీలు ఆయుధాలతో రజాకార్ల నెదిరించారు. పెనుకొండలో రెండువందలమంది స్త్రీలు చేతికి ఏది దొరికితే అది తీసుకుని పోలీసులను తరిమికొట్టారు. అప్పాజీపేటలో పోలీసువ్యాను మీద స్త్రీలు రోకళ్ళతో, కారంపొడితో దాడిచేసి ముగ్గురు ఆంధ్రమహాసభ కార్యకర్తలను విడిపించుకువెళ్ళారు. తుళ్ళపాలెం గ్రామంలో చల్లపల్లి రాజాపై తిరుగుబాటు చేసిన రైతులకు సహాయపడ్డారని స్త్రీలను అరెస్టు చేశారు.

నిజాం ఇండియన్ యూనియన్‌లో భాగం కావటానికి తిరస్కరించి స్వతంత్ర ప్రకటించటంతో భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపాలని నిశ్చయించుకోవటంతో పోరాటం కొత్త మలుపు తిరిగింది. 1948లో జరిగిన పోలీసు చర్య రజాకార్లను అణచివేసి, కమ్యూనిస్టులపైకి తిరిగింది. నిర్బంధం పెరిగి పోరాటం ఉధృతమయింది. నిజాం పాలన పోవటంతో ధనిక రైతులు కమ్యూనిస్టు పార్టీతో సహకరించటం మానేశారు. వేలమంది హత్య చేయబడ్డారు. దళాలు అడవులను ఆశ్రయించాయి. 1951లో తెలంగాణా రైతాంగ

పోరాటవిరమణ జరిగింది. పోరాటం విరమించబడినా తెలంగాణా గ్రామీణ పరిస్థితుల్లో కొన్ని కీలకమైన మార్పులు వచ్చాయి. స్త్రీలు పరదాలనుండి బయటకు వచ్చారు. వెట్టి నిషేధించబడింది. లెవీ ఆగిపోయింది. పోరాటంలో పాల్గొన్న స్త్రీలు తమ హక్కులను ఎజెండాలో పెట్టారు. కుటుంబ హింస, లైంగిక వేధింపులు, అత్యాచారాలను నేరాలుగా పరిగణించి వ్యవహరించారు. స్త్రీల భాగస్వామ్యంతో స్త్రీపురుషులిద్దరూ సమానులై, సమానంగా ఇంటి బాధ్యతలు చూసుకునే ఒక 'నవ సమాజం' గురించిన ఆలోచన ప్రారంభమై రూపం దాల్చింది. ఐతే స్త్రీల లైంగికత్వం గురించిన చర్చ మాత్రం జరగలేదు. వితంతు వివాహాల ద్వారా, దేవదాసీల నిషేధం ద్వారా స్త్రీల లైంగికత్వాన్ని కంట్రోలు చేసి క్రమబద్ధీకరించాలని సంస్కరణ ఉద్యమం ప్రయత్నిస్తే, అలాంటి సందర్భాలలో కమ్యూనిస్టు పార్టీ కూడా వివాహాన్నే ఆశ్రయించింది. ఉద్యమ సానుభూతిపరురాలై తెలివిగా చురుకుగా ఉన్న ప్రతి స్త్రీనీ పార్టీ వివాహంలోకి నెట్టింది. పైకి వివాహం, కుటుంబం ఉద్యమాన్నించి దృష్టి మళ్ళిస్తాయని చెప్పినా పార్టీ పరిధిలోకి వచ్చిన స్త్రీలకు మాత్రం పెళ్ళి చేయకుండా ఊరుకోలేదు. తల్లులుగా స్త్రీలు బిడ్డలను ఒదిలి ఉద్యమంలోకి రావాల్సి వచ్చినా, ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఏ సదుపాయాలూ లేకుండా గర్భస్రావాలు చేయించుకోవాల్సి వచ్చినా పెళ్ళి మాత్రం తప్పనిసరి అయ్యేది. బిడ్డలను వదలమని పార్టీ అడిగిన అనేకమంది స్త్రీలలో కమలమ్మ, పద్మ ఇద్దరి గురించే మనం చెప్పుకుంటాం. కోటేశ్వరమ్మ ఏ సదుపాయాలు లేని చోట గర్భస్రావం చేయించుకుని అనారోగ్యం పాలయింది. దీనితోపాటు పోరాట విరమణ జరగగానే స్త్రీలందరూ కుటుంబాలకూ, వంటిళ్ళకూ చేరాల్సి వచ్చింది. తనకున్న వాగ్ధాటితో ఉపన్యసించగల శక్తితో, ఇంటికి పంపినా మళ్ళీ వేదికలెక్కి రాజకీయాలు మాట్లాడగలిగిన మల్లు స్వరాజ్యం తప్ప మిగిలిన స్త్రీలంతా ఇళ్ళకే పరిమితమయ్యారు[37]. సమస్యలూ, ఎజెండాలూ రాజకీయంగా సాంఘికంగా ఎల్లా వడకట్టబడతాయో అన్నదానికిది ఒక ఉదాహరణ. ఉద్యమ రాజకీయాలలో సర్వస్వం ధారపోసిన స్త్రీలు సాంఘిక సేవా రంగంలోకీ, నిర్మాణ కార్యక్రమాలలోకి వచ్చి అధికార రాజకీయాల నుండి తప్పుకున్నారు. లేదా తప్పించబడ్డారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రాంతాలలో అమలయ్యే జండర్ విధానం, అతి సహజంగా అప్రయత్నంగా జరిగినట్లు కనపడటంతో ఎవరికీ దానిని ప్రశ్నించాలని కూడా తోచదు.

మానికొండ సూర్యావతి 1942లో రైతు సంఘం తరపున ప్రభుత్వానికి పిటిషన్ పెట్టి కృష్ణా కాలువ కోసం పెద్ద ప్రదర్శన జరిపింది. ప్రభుత్వం స్పందించకపోతే ఆమె, కొండపల్లి కోటేశ్వరమ్మ, ఇంకెందరో స్త్రీలూ, వందలమంది వలంటీర్లతో కలిసి కృష్ణా కాలువ తవ్వారు. ఉదయం, పార్టీ ఆదేశిస్తే చాలు ఎంత అసాధ్యమైన పనైనా సాధిస్తాననేది. చాలామంది స్త్రీలు ఉద్యమం తమకా శక్తి, అధికారం యిచ్చిందని అనుకున్నారు. తాము కమ్యూనిస్టులం గాబట్టి ఏ పనైనా చేయగలమని చేశారు. అట్లా చెయ్యగల విశ్వాసం ఒక భావజాలాన్నించి వచ్చింది. అది కుటుంబ భావజాలం కంటే భిన్నమైనదే. కుటుంబ భావజాలం నుంచి బైటికి వచ్చి అంతకంటే విశాలమైన ఉద్యమంలో భాగమైన స్త్రీలు తమ మీద తమకున్న విశ్వాసంతో, ఉద్యమంలో తమ పాత్ర గురించిన విశ్వాసంతో కొండలను కదిలించారు.

రేప్ కు వ్యతిరేకంగా



కొత్తనీరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ జరిగిన తర్వాత పది పన్నెండేళ్ళపాటు ప్రజలు రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే ఆశతో ఉన్నారు. నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం, హైదరాబాదులో ప్రభుత్వరంగ పరిశ్రమల స్థాపనతో, సామాజికాభివృద్ధి గురించి అరవయ్యవ దశాబ్దపు రెండోభాగం వరకూ వేచి ఉన్నారు. స్వాతంత్ర ఫలాలు దక్కుతాయని ఆశించారు. కానీ 1965వ సంవత్సరానికి ప్రజలలో అశాంతి ప్రబలింది. పాలకులెవరైనా సరే ఆందోళన చేస్తే తప్ప అభివృద్ధి జరగదనే విషయం అర్ధమై ప్రజలు మళ్ళీ ఉద్యమాలలోకి సమీకృతులవ్వసాగారు. ఆ దశాబ్దంలో భారతదేశమంతటా, ప్రపంచ వ్యాప్తంగానూ యువతరంలో అశాంతి పెరిగి పెద్ద ఎత్తున విద్యార్థి తిరుగుబాట్లూ, పోరాటాలూ జరిగాయి. ఫ్రెంచి విద్యార్థుల తిరుగుబాటు వాటిలో చెప్పుకోదగినది. చైనాలో సాంస్కృతిక విప్లవం ఆ దశాబ్దంలోనే జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ పట్టణంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పటానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదనీ, రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెట్టడం లేదనీ 1966వ సంవత్సరంలో విద్యార్థులు 'విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు' అనే నినాదంతో ఉద్యమించి, విశాఖ ఉక్కుఫాక్టరీ నిర్మాణానికి కారకులయ్యారు. అప్పటినుంచీ రాష్ట్రంలో వామపక్ష విద్యార్థి సంఘం బలం పుంజుకుంది. అదే సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) దోపిడికీ పీడనకూ గురవుతూ సామాజికాభివృద్ధికి చాలాదూరంగా ఉన్న గిరిజనులతో పని చేయటం ప్రారంభించింది. ఆనాటి శ్రీకాకుళ గిరిజనోద్యమం స్వతంత్ర దేశంలో జరిగిన అతిపెద్ద ఉద్యమంగా, స్వతంత్రదేశంలో అనేక మౌలిక రాజకీయ ఆర్థిక ప్రశ్నలను లేవదీసిన ఉద్యమంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మైలురాయిగా నిలిచింది.

శ్రీకాకుళ ప్రాంతపు గిరిజనులమీద భూస్వాముల, వడ్డీ వ్యాపారస్తుల దోపిడితోపాటు అటవీ అధికారుల పీడన కూడా ఉంది. పోడు వ్యవసాయం చేసుకోనివ్వకుండా, కలప, చింతపండు, కట్టెలు మొదలైన వాటిమీద వారికి హక్కు లేకుండా చేశారు అధికారులు. భూస్వాములిచ్చే కూలి అతి తక్కువ. వెట్టి చాకిరికి అంతులేదు. అప్పులిచ్చే వ్యాపారస్తులు వడ్డీరేట్లను పెంచారు. గిరిజనులు అమ్మే సరుకులను మాత్రం కారుచౌకగా కొనేవారు. ఈ సమస్యలన్నీ ప్రధానంగా గిరిజన స్త్రీల సమస్యలయ్యాయి. ఎందుకంటే గిరిజన సమాజాల్లో వ్యవసాయంలో, అటవీ సంపద సేకరణలో, అమ్మకాలలో స్త్రీల పాత్ర, వారి శ్రమా అధికంగా ఉంటుంది. అందువల్ల అతి తక్కువ సమయంలో గిరిజన స్త్రీలు ఈ పోరాటంలోకి వచ్చారు. వారి ఆచారాల ప్రకారం కూడా ఆ స్త్రీల మీద కుటుంబ నిర్బంధాలూ, కట్టుబాట్లు లేకపోవటంతో వారు పోరాటంలోకి తొందరగా రాగలిగారు. పని చేయగలిగారు. మైదాన ప్రాంతపు స్త్రీలు కొందరు వచ్చి చేరినా పోరాటంలో గిరిజన స్త్రీలు ముందున్నారు. 1967వ సంవత్సరానికి గిరిజన సంఘం తన పోరాటాలవల్ల ఎన్నో విజయాలు సాధించుకుంది. వ్యవసాయ కూలీరేట్లు పెరిగాయి. పండిన పంటలో మూడింట రెండు వంతులు దున్నే వాడికే రావాలనే డిమాండ్ సాధించుకున్నారు. ఐదువేల ఎకరాల బంజరుభూమిని రైతులు ఆక్రమించారు. లక్షల రూపాయల అప్పు రద్దు చేయించుకోగలిగారు. దీనితో అక్కడి భూస్వాములూ, వడ్డీ వ్యాపారస్తులూ ప్రభుత్వ సహాయంతో ఉద్యమాన్ని అణిచివేయాలనుకున్నారు. సి.ఆర్.పి పోలీసులు ఏజన్సీ ప్రాంతానికి వచ్చిపడ్డారు. గిరిజన మహాసభకు వెళ్తున్న గుమ్మ గ్రామానికి చెందిన నాలుగు వందల మంది స్త్రీలపై భూస్వాముల గూండాలు దాడిచేశారు. స్త్రీలమీద దౌర్జన్యం చేశారు. కొందరు స్త్రీలు తప్పించుకుని వెళ్ళి మహాసభలో ఈ విషయం చెప్పటంతో అక్కడి నుంచి స్త్రీ, పురుషులు వచ్చి గూండాలను ఎదుర్కొన్నారు. గిరిజన స్త్రీలు ఎంతో ఉత్సాహంతో గూండాల కళ్ళల్లో కారప్పొడి చల్లి, రోకళ్ళతో కొట్టి పోరాడారు. ఆ కొట్లాటలో కోరన్న, మంగన్న అనే ఇద్దరు గిరిజనులను కాల్చివేశారు. ఆ తర్వాత గిరిజనోద్యమం సాయుధ పోరాట రూపాన్ని తీసుకుంది.[38] ఐతే గిరిజనోద్యమ నాయకత్వం మైదాన ప్రాంతం వారిదే. ఉద్యమం చివరి రోజులలో నాయకత్వ స్థానాలలోకి వచ్చిన పంచాది నిర్మల, చౌదరి సంపూర్ణమ్మ, పులి రమణమ్మ, రామసీత, తామాడ చంద్రమ్మ మొదలైన వారంతా మైదాన ప్రాంతానికి చెందినవారు. దళాలలో పనిచేస్తూ, నిర్బంధం తీవ్రమైనపుడు దళాలకు భోజనం, మంచినీరు అందిస్తూ స్త్రీలు ఆ ఉద్యమంలో కీలక పాత్ర నిర్వహించారు. పోలీసులు ఎన్ని హింసలు పెట్టినా దళసభ్యుల ఆచూకీ చెప్పకుండా దళాలను కాపాడారు. ఈ ఉద్యమంలో సుమారు మూడువేలమంది స్త్రీల మీద కేసులు పెట్టారు. వెయ్యిమంది పైగా స్త్రీలు జైళ్ళలో నిర్బంధించబడ్డారు. పోలీసు క్యాంపులలో అత్యాచారాలనూ, చిత్రహింసలనూ అనుభవించారు. ఎన్‌కౌంటర్లలో మరణించిన పదిహేడుమంది స్త్రీలలో పదమూడు మంది గిరిజన స్త్రీలు. ఉద్యమం కొంత చల్లారాక, జైళ్ళనుంచీ, కాన్‌సెంట్రేషన్ క్యాంపుల నుంచీ ఇళ్ళకు వెళ్ళిన స్త్రీలు మళ్ళీ ఇళ్ళు కట్టుకోవాల్సి వచ్చింది. వాళ్ళ ఇళ్ళు పడగొట్టారు. మళ్ళీ మామూలు జీవితంలో జీవనాధారం వెతుక్కోవటానికి వాళ్ళు ఎన్నో కష్టాలు పడ్డారు.



స్త్రీ శక్తి సంఘటన ప్రదర్శనలు

శ్రీకాకుళ గిరిజనోద్యమం విద్యార్థులలో మేధావులలో ఎన్నో ప్రశ్నలు రేపింది. అభివృద్ధి ఫలితాలను ఏ మాత్రం పొందకుండా ఉన్న వర్గాల గురించీ, అసలు అభివృద్ధి అనే భావన గురించీ మౌలికమైన అంశాలను పరిశీలించింది. శ్రీకాకుళోద్యమం అందించిన సిద్ధాంతం ఆంధ్రదేశ రాజకీయాలలో కొత్త పరిణామాలకు దారితీసింది. ప్రభుత్వాన్నీ, ప్రభుత్వం చేస్తామంటున్న అభివృద్ధిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవటం సరి కాదనీ, ప్రభుత్వాన్ని నడిపిస్తున్న భూస్వామ్య సామ్రాజ్యవాద శక్తుల మీద ప్రధానంగా కేంద్రీకరించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది. భారతదేశాన్ని అర్ధవలస అర్ధ భూస్వామ్య దేశంగా పేర్కొని, భూస్వామ్య సామ్రాజ్యవాదుల నుండి పీడిత ప్రజలు సాయుధ పోరాటం ద్వారా

విముక్తిని సాధిస్తారనే సిద్ధాంతాన్ని తిరుగులేనిదిగా 1968లో మార్క్సిస్టు పార్టీ నుంచి విడిపోయిన కోఆర్డినేషన్ యూనిట్ ప్రతిపాదించింది. అప్పటినుంచీ మార్క్సిస్టు లెనినిస్టు పార్టీల నాయకత్వాన విప్లవోద్యమాలు కొనసాగుతున్నాయి.

శ్రీకాకుళ గిరిజన పోరాటంలో ఆంధ్ర ప్రాంతపు విద్యాధికులెందరో ప్రాణత్యాగం చేశారు. క్రమంగా విప్లవోద్యమం తెలంగాణా ప్రాంతానికి వ్యాపించింది. అప్పటికే ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో, అభివృద్ధి క్రమంలో తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాలకు ప్రజలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏడాదిపాటు జరిగిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో విద్యార్థులు ప్రధాన పాత్ర వహించారు. ఈశ్వరీబాయి, సదాలక్ష్మి వంటి మహిళా నాయకులు ఈ ఉద్యమంలో నాయకత్వ స్థాయిలో పనిచేశారు. దీనికి స్పందనగా ఆంధ్రప్రాంతంలో ప్రత్యేకాంధ్ర కావాలంటూ ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమంలో కూడా విద్యార్థులూ, మధ్య తరగతి స్త్రీలూ ప్రధాన పాత్ర తీసుకున్నారు. మల్లాది సుబ్బమ్మ వంటి స్త్రీలు నాయకత్వం వహించారు. 1973వ సంవత్సరానికి రెండు ఉద్యమాలూ ఆగిపోయి ఒక విధమైన రాజీ కుదిరింది. దానిపట్ల ప్రజలకు అసంతృప్తి ఉన్నా ఉద్యమ నాయకత్వం రాజీ ధోరణిని అవలంబించింది. 1974వ సంవత్సరంలో దేశమంతటా అసంతృప్తి జ్వాలలు వ్యాపించాయి. ఆ సంవత్సరంలో జరిగిన రైల్వే సమ్మె ప్రభుత్వాన్ని కుదిపి వేసింది. ఆ సమ్మెలో కూడా స్త్రీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అప్పుడే జయప్రకాష్ నారాయణ్ 'ప్రజాస్వామ్యం కోసం పౌరులు' అనే ఉద్యమాన్ని ప్రారంభించాడు. "సంపూర్ణ విప్లవం" సాధించాలంటూ యువతరానికి పిలుపు ఇచ్చాడు. అప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వామపక్ష విద్యార్థులు ఒక గ్రూపుగా ఏర్పడి సామాజిక సమస్యలపై విద్యార్థులను కదిలించారు. ఈ సంక్షోభ సమయంలోనే 1975వ సం॥ జూన్ నెలలో ఇందిరాగాంధి భారతదేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించింది. ప్రభుత్వ వ్యతిరేకులని భావించిన ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకుని నిర్బంధించింది. విద్యార్థులు, మేధావులు, అన్ని ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలూ, సామాజిక కార్యకర్తలూ అనేకమందిని ప్రభుత్వం జైళ్ళలో నిర్బంధించింది. కొందరు అజ్ఞాత జీవితంలోకి వెళ్ళారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో మార్క్సిస్టు లెనినిస్టు పార్టీల కార్యక్రమాలన్నీ అజ్ఞాతంలోకి వెళ్ళాయి. అభ్యుదయ మహిళా సంఘం అధ్యక్షురాలు కె. లలిత అజ్ఞాతంలోకి వెళ్ళిన కొన్నాళ్ళకు అరెస్టయింది. గీతారామస్వామి అజ్ఞాతంలోకి వెళ్ళింది. అంబిక, వీణా శత్రుఘ్న మొదలైనవారు జైళ్ళలో నిర్బంధించబడ్డారు. యు.సి.సి.ఆర్.ఐ.యమ్.ఎల్ కు చెందిన మరుద్వతి, ప్రభావతీ, వసంత, అనసూయ అజ్ఞాత జీవితంలోకి వెళ్లారు. దాదాపు రెండేళ్ళపాటు నడిచిన అత్యవసర పరిస్థితి 1977లో జరిగిన ఎన్నికల తర్వాత రద్దు చేశారు. ఆ తర్వాత తెలంగాణాలో రాడికల్ విద్యార్థి ఉద్యమాలు, విప్లవోద్యమాలు ఊపందుకున్నాయి. 1978లో జగిత్యాల – సిరిసిల్లా ప్రాంత రైతాంగపోరాటాలు తీవ్రమయ్యాయి. 1981లో సింగరేణి కార్మిక సమాఖ్య ఏర్పడి కార్మికులలో పనిచేసి 1989 నాటికి కార్మికులకు అనేక ప్రయోజనాలను సాధించిపెట్టింది. దండకారణ్య ఆదివాసీ మహిళా ఉద్యమం ఇంకొకపక్క రూపుదిద్దుకుంది. గిరిజన స్త్రీలు పోరాటాలలోకి అధిక సంఖ్యలో వచ్చారు. వాళ్ళు తమ మీద దోపిడి చేసే భూస్వాముల మీదా, తమ తెగలలోపల తమమీద అమలు జరుగుతున్న ఆధిపత్యం మీదా పోరాటం చేశారు. తునికాకు పోరాటాలు, వెదురు కూపుల సమస్య మీద పోరాటాలు, సమాన వేతనం కోసం పోరాటాలలో గిరిజన స్త్రీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంద్రవెల్లిలో అమరవీరుల న్థూపాన్ని కూల్చినపుడు జరిగిన ఆందోళనలోకూడా స్త్రీలు ప్రధానంగా ఉన్నారు. గిరిజన స్త్రీలతో పాటు విప్లవోద్యమాలలోకి, యూనివర్సిటీలనుంచి విద్యార్థినులూ, ఉద్యమం వల్ల ఆకర్షితులైన గ్రామీణ పట్టణ ప్రాంతాలకు చెందిన బీద, మధ్య తరగతి స్త్రీలూ కూడా వచ్చారు. తెలంగాణాలో లచ్చక్క, కుంచపు నాగలక్ష్మి, లోతా రాజేశ్వరి, మద్దెల స్వర్ణలత, కుర్సం చిన్నక్క నాగక్క సూరమ్మ, మంజుల, వెన్నెల వంటి మహిళలెందరో పోలీస్ ఎన్‌కౌంటర్లలో మరణించారు. అది ఇంకా సాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా విప్లవోద్యమంలో స్త్రీలకేం జరుగుతుందనేది చర్చనీయాంశమయింది. ఈ విప్లవ పార్టీలలో స్త్రీలకున్న నిర్ణయాధికారం, స్వేచ్ఛల గురించి ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి. శ్రీకాకుళోద్యమం నుండీ 80వ దశాబ్దం మధ్యవరకూ ప్రజల సమస్యలపైన పోరాడిన పార్టీలు క్రమంగా తమ ఎజెండాలను ప్రజలచేత అమలు చేయించటమనే పనిలో పడిపోయాయి. నిర్బంధం తీవ్రం కావటం, పార్టీలు నిషేధించబడటంతో వ్యవసాయ విప్లవం కంటే పోలీసులతో పోరాడటం ముఖ్యావసరమై క్రమంగా అదే ప్రధాన కార్యక్రమమయింది. దానితో దళాలు, మిలటరీ వ్యవస్థల నిర్మాణాలు ముఖ్యమై, ప్రజలతో సంబంధాలన్నీ వాటితో ముడిపడటంతో విప్లవోద్యమ స్వభావమే మారిపోయింది.[39] మొదటి దశలో ఉద్యమంలోకి వచ్చిన స్త్రీలలో ఎక్కువమంది లోపలి పనులకే పరిమితమైనా క్రమంగా స్త్రీలు దళాలలోకి వెళ్ళారు. ఐతే దళాలలో స్త్రీలు అత్యాచారాలు, అవమానాలు, హింస ఎదుర్కోక తప్పలేదు. విప్లవోద్యమంలోని స్త్రీలు కూడా ఈ హింసను ఉద్యమంలోపలి నుంచీ ఎదుర్కోవాల్సి వస్తే, స్త్రీలు దేనికోసం పోరాడుతున్నారన్న ప్రశ్న తలెత్తుతోంది.[40]





మహిళల హక్కులు, మానవ హక్కులు :

అరవైయ్యవ దశాబ్దపు చివరి సంవత్సరాలలో రాజకీయ సంఘాలుగా ఏర్పడే హక్కుకూ, వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులకూ భంగం కలిగించే ఘటనలు జరగటంతో పౌరహక్కుల ఉద్యమం ప్రారంభమయింది. ప్రారంభంలో దీనికి మహాకవి శ్రీశ్రీ నాయకత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం మానవహక్కుల గురించి అవగాహనను కలిగించి, కోర్టుల లోపల, బైటా చట్టబద్ధతను కోరి, ప్రాథమిక హక్కులైన జీవించేహక్కు, వ్యక్తిగత స్వేచ్ఛల గురించి ప్రభుత్వాలను జవాబుదారీగా నిలబెట్టింది. రాజకీయ కార్యకర్తల హత్యలను విచారణ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం డెబ్భయ్యవ దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజా ఉద్యమాలకు జాతీయ, అంతర్జాతీయ మద్దతును సంపాదించి, దేశంలో ఇతర ప్రాంతాలలో కూడా ఇలాంటి పని జరగటానికి మార్గాన్ని చూపింది. ఐతే జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి స్త్రీల విషయంలో పూర్తిగా వేరే అర్థంలో అన్వయిస్తాయి. స్త్రీల విషయంలో ఆ హక్కులకు మరికొన్ని కోణాలు ఉంటాయి. కొత్త ప్రశ్నలు వస్తాయి. ఐతే ఈ ప్రశ్నలు అడగటానికి ఎక్కడా చోటు లేదు. ఉద్యమాలు, పోరాటాలూ, రాజ్యహింసను గురించీ, పబ్లిక్ హింస గురించీ మాట్లాడతాయేగాని స్త్రీలపై జరిగే ప్రత్యేక హింసను పట్టించుకోవు. దానికోసం ప్రత్యేకంగా స్త్రీల సంఘాలు ఏర్పడి పనిచేయటం అవసరమైంది.



భారత జాతీయ కాంగ్రెసు చేసిన ప్రాథమిక హక్కుల తీర్మానంలో స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవం అనేవి దేశ నిర్మాణానికి అత్యంత అవసరమని అభిప్రాయపడినప్పటికీ, స్వాతంత్రానంతరం స్త్రీలు వాళ్లు కొత్తగా సంపాదించుకున్న హక్కులకూ, పితృస్వామ్య సమాజంలోని సాంప్రదాయక విలువలకూ మధ్య ఒక వైరుధ్యం ఉందని గమనించారు. దేశాభివృద్ధికి ఒక రూపాన్నిస్తున్న స్త్రీల గురించిన చర్చ కూడా క్రమంగా మసకబారిపోయింది. డెబ్భయ్యవ దశాబ్దపు తొలి సంవత్సరాలలో స్త్రీలకున్న భ్రమలు తొలిగి వాస్తవమేమిటో తెలిసింది. ఆ సాంఖిక వాస్తవ దృశ్యంలో స్త్రీల జనాభా తగ్గిపోవటమూ, ఆయుఃప్రమాణాలలో, మరణాలలో స్త్రీ పురుషుల మధ్య ఉన్న తేడా, కుటుంబంలో స్త్రీల మీద హింస, వరకట్న మరణాలు, ఆడపిల్లలను చంపటం, గర్భస్థ శిశువులు ఆడపిల్లలయితే చంపటం, లైంగిక హింస, స్త్రీలలో పోషకాహారలోపం, యివన్నీ పెరిగాయి. 60వ దశాబ్దం చివరి సంవత్సరాలలో వచ్చిన నక్సలబరీ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమాలలో స్త్రీల సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. హైదరాబాదులో అభ్యుదయ మహిళా సంఘ నాయకులు మార్క్సిస్టు లెనినిస్టు ఉద్యమాలతో సంబంధం ఉన్నవారైనప్పటికీ, స్త్రీల సమస్యలమీద ఆందోళన చేసి ప్రజల మద్దతును సంపాదించగలిగారు. లైంగిక హింస, వరకట్నం, అశ్లీల ప్రకటనలు వంటి విషయాల మీద కొంత మిలిటెంటు స్వభావంతో పనిచేసిన మహిళా నాయకులకు ప్రజలలో ఆమోదం, ఆదరణ


మహిళల హక్కులు మానవ హక్కులు

లభించటంతో వారిని పార్టీ రాజకీయ కార్యక్రమం అని తాను భావించే పనులలోకి తీసుకు వెళ్ళింది. దాంతో స్త్రీల సమస్యలమీద సమాజంలో కేంద్రీకరించి పనిచేయటానికి చేసిన చిన్న ప్రయత్నానికి తెరపడింది. కె. లలిత, గీత, మిని వంటి వారందరూ పూర్తిగా విప్లవోద్యమంలో మునిగిపోయారు. అత్యవసర పరిస్థితి విధించిన కాలంలో వీరిలో కొందరు పార్టీలో ప్రజాస్వామిక నిర్మాణం, పనివిధానం లేదని, తీవ్ర విభేదాలతో బైటికి రావటం కూడా రాజకీయాలలో జండర్ ఎలా పనిచేస్తుందనే విషయాన్ని ప్రతిఫలిస్తుంది.

70వ దశాబ్దంలో నగరాలలో అటానమస్ స్త్రీ సంఘాలు అనేక సమస్యల మీద పని చేయటంతో కొత్తదిశలో మహిళా ఉద్యమం సాగింది. ఈ శతాబ్దపు మొదటి భాగంలో వచ్చిన మహిళా ఉద్యమాలకూ, ఇప్పటి మహిళా ఉద్యమాలకీ ఒక తేడా ఉంది. ఇప్పటి మహిళా ఉద్యమం స్త్రీల శరీర రాజకీయాలను పట్టించుకుంది. తొలినాళ్ళ మహిళా ఉద్యమం సాంఘిక దురాచారాలమీద, ఉదారవాద భావాలతో పనిచేస్తే ఇప్పటి మహిళా ఉద్యమం కుటుంబ హింస, లైంగిక అత్యాచారం, వరకట్న మరణాలు, లైంగిక వేధింపులు, పునరుత్పత్తి హక్కులు, వంటి విషయాలపై కేంద్రీకరించింది. స్త్రీల అణిచివేతకు పితృస్వామ్యం, పురుషాధిపత్యం కారణమని చెప్పటంతో ఈ ఉద్యమాన్ని రాడికల్ అనీ, స్త్రీవాద మనీ, కుటుంబాలను, సంఘాన్నీ, ఉద్యమాలనూ విచ్ఛిన్నం చేసేదనీ అనటం పరిపాటి అయింది. బయట గుర్తించదగిన శత్రువు అంటూ మహిళా ఉద్యమం చూపకపోవటం, హక్కుల గురించి మాట్లాడటం వల్ల, ఈ ఉద్యమానికి సోషలిస్టు ఫెమినిస్ట్ దృక్పథం ఉన్నా వామపక్షాలకు చెందిన పురుషుల మద్దతు సంపాదించలేకపోయింది.

1978వ సంవత్సరంలో రమీజాబీ మీద పోలీసులు అత్యాచారం చేసిన సమయంలోనే హైదరాబాదులో స్త్రీశక్తి సంఘటన ఏర్పడింది. వామపక్ష ఉద్యమ సానుభూతి పరులు, ఉద్యోగినులు, విద్యార్థులతో కూడిన ఈ గ్రూపు స్త్రీల సమస్యలను రాజకీయం చేసి ప్రచార, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టాలనుకుంది. అభ్యుదయ మహిళా వేదిక 1978లో కూరగాయల ఎగుమతిని నిషేధించాలంటూ ఆందోళన చేసి అనేకమంది స్త్రీలను సమీకరించింది. ఆ ఆందోళనలో స్త్రీశక్తి సంఘటన కూడా పాల్గొన్నది. ఆ ఆందోళన కూరగాయల ఎగుమతిని ఆపలేక పోయినా స్త్రీలను ఒకచోట సమీకరించటంలో విజయం సాధించటంతో, ఆ ఆందోళనలో నాయకత్వ లక్షణాలను ప్రదర్శించిన స్త్రీలను రాజకీయ పార్టీలు తమ పార్టీ అనుబంధ మహిళా సంఘాలలోకి తీసుకున్నాయి. దాంతో ఆ వేదిక చీలిపోయి తన శక్తిని కోల్పోయింది. స్త్రీశక్తి సంఘటన తీసుకున్న మరొక సమస్య ఉద్యోగినుల హాస్టళ్ళు. హాస్టళ్లలో స్త్రీలకు ఎదురయ్యే ఆంక్షలూ నిర్బంధాల మీద సాగిన ఆందోళన ఒంటరిగా జీవించే స్త్రీల వసతి గురించిన సమస్యను చర్చకు పెట్టింది. ఫెమినిస్టు రాజకీయాలలో, కుటుంబంలో, వివాహంలో ఉన్న హింస కేంద్రస్థానంలో ఉన్నపుడు, ఒంటరి స్త్రీల హక్కుల గురించిన చర్చ ఒక మౌలికమైన మార్పుని మొదటిసారి తీసుకొచ్చింది. కుటుంబ హింసను నిర్వచించటం, ఒంటరి స్త్రీల హక్కుల కోసం అడగటం వీటివల్ల వివాహాన్నీ, కుటుంబ వ్యవస్థనూ మరొకసారి నిశితంగా పరిశీలించినట్లయింది

స్త్రీశక్తి సంఘటన రేప్ లా లో సవరణలు తీసుకురావటం కోసం జరిగిన ఆందోళనలో పాల్గొన్నది. మధుర రేప్ కేస్‌లో వచ్చిన తీర్పు గురించి దేశంలో ఉన్న మహిళా గ్రూపులన్నీ ఒకటిగా ఆందోళన చేశాయి. ఆ ఆందోళనలో స్త్రీశక్తి సంఘటన చురుకుగా పాల్గొంది. ఆ ఆందోళనతో పాటు రమీజాబీ కేసు విచారణలోనూ, భువనగిరిలో షకీలాబీ రేప్ గురించీ ఆందోళన చేసింది. రైతాంగ ఉద్యమ కార్యకర్త అయిన సత్తెమ్మ రేప్ కేసుని తీసుకుని పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ కింద సుప్రింకోర్టుకు వెళ్ళింది. దెబ్భయ్యవ దశాబ్దంలో వరకట్న హత్యలు పెరగటంతో, న్యాయంకోసం సహాయపడమని అడిగేవారి సంఖ్య కూడా పెరిగింది. ఆ సమయంలో వరకట్న మరణాల విచారణ కమిటీ ఏర్పడింది. ఇందులో కొందరు స్త్రీశక్తి సంఘటన సభ్యులూ, వరకట్న బాధితులూ ఉండి విద్యారణ్య స్కూలులో సమావేశమయ్యేవారు. 'కుటుంబంలో జరిగే ఆత్మహత్యలన్నీ హత్యలే' అన్న నినాదంతో ఈ కమిటీ చాలా మంది మద్దతు సంపాదించింది. అప్పటి నుంచీ వరకట్న హింసను కుటుంబ విషయంగా చూసే దృష్టి మారి దానినొక నేరంగా చూడటం, క్రిమినల్ లా సెక్షన్ 498-ఎ ని సవరించి మానసికంగా హింసించటం కూడా క్రూరత్వంలోకే వస్తుందని చేర్చటం జరిగింది. సామాన్య స్త్రీలకు ఎదిరించటానికీ, తమను తాము రక్షించుకోవటానికి ఉపయోగపడే ఈ సవరణను ఒక విజయంగా చెప్పవచ్చు. స్త్రీశక్తి సంఘటన లింగ నిర్ధారణ పరీక్షల గురించి ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్‌తో కలిసి పనిచేసింది. ప్రభుత్వం జనాభా పాలసీకి వ్యతిరేకంగా, నిరక్షరాస్యులైన గ్రామీణ స్త్రీలకు ఇంజెక్షన్ల రూపంలో గర్భనిరోధక మందులివ్వటానికి వ్యతిరేకంగా ఆందోళన చేసింది. హైదరాబాదులో తరచుగా మతకల్లోలాలు జరుగుతూ, హింసాకాండ పెరిగినపుడు హైదరాబాద్ ఏక్తాతో కలిసి స్త్రీశక్తి సంఘటన మతసామరస్యం కోసం, శాంతి కోసం పనిచేసింది.

స్త్రీశక్తి సంఘటన పరిశోధన వైపుకూడా శ్రద్ధపెట్టి 'మనకు తెలియని మన చరిత్ర', 'సవాలక్ష సందేహాలు' అనే పుస్తకాలను ప్రచురించింది. మొదటిది తెలంగాణా రైతాంగ పోరాటంలో పాల్గొన్న స్త్రీల మౌఖిక చరిత్ర. రెండవది స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకం. దీనితో స్త్రీశక్తి సంఘటన కార్యాచరణ దశ దాదాపు ముగిసిందనే చెప్పాలి. అందులోని కొందరు సభ్యులు 'అన్వేషి' అనే పేరుతో స్త్రీల అధ్యయనాల పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పారు. పరిశోధనకు కావలసిన చోటూ, గ్రంథాలయ సదుపాయం అందించే ఈ సంస్థ "విమెన్ రైటింగ్ ఇన్ ఇండియ: 600 బిసి టుది ప్రజెంట్" అనే విలువైన పరిశోధనా గ్రంథాలను తీసుకువచ్చింది.

స్త్రీవాద సిద్ధాంతం, చర్చా తెలుగులో లేని లోటు 80వ దశాబ్దంలో కొట్టొచ్చినట్లు కనపడింది. జండర్ అనే భావన గురించిన పరిచయం, విశ్లేషణ కుటుంబ అణచివేత, పితృస్వామ్యం, లైంగికత్వం, మాతృత్వం వీటి గురించి ఆసక్తి ఉన్న వారందరికీ పరిచయం చేయటం అవసరమనిపించటంతోనూ, విప్లవ పార్టీలలో, ప్రజాసంఘాలలో స్త్రీల అణిచివేత గురించి స్త్రీవాద దృక్పథాన్నీ పరిచయం చేయటం కోసం హైదరాబాదులో 'ఫెమినిస్టు స్టడీ సర్కిల్' ఏర్పడింది. ఈ స్టడీ సర్కిల్ ప్రతినెలా నగరంలో స్త్రీవాదంలోని ప్రధాన అంశాలను గురించి చర్చ నిర్వహించటం, స్త్రీవాద సిద్ధాంతాన్నీ, సాహిత్యాన్నీ తెలుగులో తీసుకురావటం తన కార్యక్రమంగా పెట్టుకుంది. తెలుగులో స్త్రీవాద పత్రిక లేని లోటును కొందరు స్త్రీలు కలిసి 'భూమిక' అనే స్త్రీవాద పత్రిక పెట్టటంతో పూరించారు.

1992 స్త్రీలకు సహాయ సహకారాలనిచ్చే 'అస్మిత' సంస్థ ఏర్పడింది. అస్మిత స్త్రీలకు సహాయ పడటంతోపాటు పరిశోధన, సాహిత్య రంగాలలో కూడా ఆసక్తితో పనిచేసి సారావ్యతిరేకోద్యమాన్ని అధ్యయనంచేసి 'సారాంశం' అనే పుస్తకాన్ని ప్రచురించింది. 'నీలిమేఘాలు' పేరుతో స్త్రీవాద కవితా సంకలనాన్నీ, 'సరిహద్దులు లేని సంధ్యలు' అనే పేరుతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళా ఉద్యమం గురించిన సిద్ధాంత వ్యాసాల సంకలనాన్నీ ప్రచురించింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అనేక మహిళా సంఘాలు పనిచేస్తున్నాయి. చట్టసభలలో స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ పార్టీల మహిళలతో మహిళా రాజకీయాధికార వేదిక ఏర్పడింది. నేషనల్ ఎలయన్స్ ఆఫ్ ఉమన్ (నవో) రాష్ట్ర స్థాయిలో ఎన్‌జివోలలో, గ్రామీణ మహిళా సంఘాలలోని స్త్రీలను ఒక వేదిక మీదకు తీసుకు వచ్చింది. వాళ్ళకు తమ పనిలో ఎదురొచ్చే సమస్యలను చర్చించుకునే అవకాశం కల్పించింది.

సారాంశం : జాతీయోద్యమంలో 1920 నుంచీ మద్యపాన నిషేధం ఒక ప్రధాన అంశంగా ఉంది. 1937లో ప్రావెన్షియల్ అటానమీ ఫలితంగా అనేక రాష్ట్రాల్లో అధికారానికి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వాలు సాంఘిక రాజకీయ పోరాటాల్లో మద్యపాన నిషేధాన్ని ఎజెండాలో మొదటి అంశంగా పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీలు మద్యపానానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు. ప్రచారం చేశారు. లాఠీచార్జీలు, జైలుశిక్షలు అనుభవించారు. 1947లో స్వాతంత్రం వచ్చాక భారత రాజ్యాంగంలో డైరెక్టివ్ ప్రిన్సిపల్సులో మద్యనిషేధం ముఖ్యమైన ప్రభుత్వ పాలసీగా రూపొందింది. ఆర్టికల్ 47 ప్రకారం రాష్ట్రాలు "ఆరోగ్యానికి హానిచేసే మత్తుపానీయాలనూ మందులనూ, వైద్యపరంగా అవసరమైతే తప్ప వాడకూడదనే నిషేధాన్ని తీసుకురావటానికి కృషి చేయాలి" అని ఉంది. కానీ క్రమంగా మద్యపాన నిషేధం గురించిన శ్రద్ధ, కార్యక్రమాలూ తగ్గిపోయాయి. 1967వ సంవత్సరం వరకూ ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధం ఉంది. ఐతే 1968లో ఎ.పి ఎక్సయిజ్ యాక్టుని తీసుకొచ్చి ప్రభుత్వమే సారా వ్యాపారాన్ని నడపటం మొదలుపెట్టింది. దానితో ఆంధ్రప్రదేశ్ రాజకీయ సాంస్కృతిక రంగాలను సారా కాంట్రాక్టర్లు శాసించటం మొదలైంది. ఆర్థిక వ్యవస్థలో సారా ఒక ముఖ్య భాగమైంది. దానివల్ల గ్రామీణ పేద స్త్రీల

జీవితంలో హింస, దోపిడీలు పెరిగాయి.[41] 80వ దశాబ్దం నుంచీ మన దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు సంక్షేమ పథకాలనూ, కార్యక్రమాలనూ తగ్గించటంతో గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగం, పేదరికం పెరిగాయి. ఆ పేదరిక భారం కుటుంబ భారాన్ని యదార్థంగా మోస్తున్న స్త్రీల మీద సూటిగా పడింది. హింసా, పేదరికాల మీద తిరుగుబాటుగా 1992వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ దళిత స్త్రీలు సారా వ్యతిరేకోద్యమాన్ని నిర్మించారు.

1992వ సంవత్సరంలో నెల్లూరు జిల్లాలోని పలు గ్రామాలలో ప్రారంభమైన సారా వ్యతిరేకోద్యమం అతి తక్కువ కాలంలో అన్ని జిల్లాలకూ వ్యాపించింది. గ్రామాలలో స్త్రీలు సారా దుకాణాలను మాయించటం, సారా పాకెట్లను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేయటం, తమ గ్రామాలకు సారా రాకుండా రాత్రింబవళ్ళూ కాపలా కాయడం, వ్యాపారస్తులు దాచిన సరుకును వెతికి పట్టుకుని పారబోయటం, తాగి వచ్చిన పురుషులను రకరకాల పద్ధతుల్లో శిక్షించటం వంటి పనులు స్త్రీలు స్వయంగా చేశారు. ప్రదర్శనలు నిర్వహించటం, నినాదాలు తయారు చేయటం, పాటలు రాయటం, ప్రభుత్వానికి విజ్ఞప్తులు, అర్జీలు రాయటం వంటి పనులను మహిళలు ఉత్సాహంగా చేశారు. 1992 సెప్టెంబరు పన్నెండున వేలాది మంది గ్రామీణ స్త్రీలు జిల్లా అంతటి నుంచీ నెల్లూరు చేరి సారావేలం పాటలను ఆపేశారు. ఆ సంఘటన ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల స్త్రీలకూ ప్రేరణ అయింది. ఒంగోలు, కర్నూలు, కృష్ణా, గుంటూరు, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ మొదలైన జిల్లాల్లో స్త్రీలు వేలంపాటలను ఆపటానికి ఉద్యమించారు. ప్రభుత్వ వేలం పాటలను ఆపివేయటానికి స్త్రీలంతా కదిలారు. స్త్రీల ఈ సామూహిక చైతన్యాన్ని, చూసి అన్ని రాజకీయ పార్టీలూ వారికి మద్దతు నివ్వక తప్పలేదు. హైదరాబాదుకి అన్ని జిల్లాలనుంచీ స్త్రీలు వచ్చి ప్రదర్శనలు జరిపారు. రాజకీయ నాయకులను ఎక్కడికక్కడ నిలదీశారు. లాఠీచార్జీలను అరెస్టులనూ, కోర్టు కేసులనూ తట్టుకుని నిలబడ్డారు. సంవత్సరం పైగా నడిచిన ఈ ఉద్యమం వల్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైంది. ఉద్యమం వెంటనే జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మద్యనిషేధాన్ని అమలు చేస్తానని వాగ్దానంతో గెలిచి అధికారంలోకి వచ్చింది. ఐతే ఒక సంవత్సరం కూడా అది తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయింది. మహిళలందరూ నిరసన, వ్యతిరేకత తెలుపుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మద్యనిషేధాన్ని ఎత్తివేసింది. దీనికి నిరసనగా 1996 జులై పదిహేడున హైదరాబాదుకి రాష్ట్రమంతటి నుంచీ పదివేలమందికి పైగా మహిళలు వచ్చి ప్రదర్శన జరిపారు. రాష్ట్రంలో తొంభయ్యవ దశాబ్దంలో జరిగిన సారావ్యతిరేకోద్యమం తన లక్ష్యాన్ని సాధించలేకపోయినా, గ్రామీణ మహిళల రాజకీయ చైతన్యాన్ని పెంచింది. ప్రభుత్వ విధానాలకూ, తమ జీవితాలకూ ఉండే సూటి సంబంధాన్ని గ్రామీణ స్త్రీలు అర్థం చేసుకోటానికి ఈ ఉద్యమం అవకాశమిచ్చింది. గ్రామీణ స్త్రీలకు కుటుంబ హింసను గురించి మాట్లాడి దానిని తమ కమ్యూనిటీ సమస్యగా చూపించగలిగిన పరిస్థితి సారా ఉద్యమం వల్ల వచ్చింది. తాగిన భర్తలను ఇంట్లోకి రానివ్వకపోవటం, అన్నం పెట్టకపోవటం, వాళ్ళను తోటి స్త్రీలతో కలిసి ప్రశ్నించి శిక్షలూ, జరిమానాలు వెయ్యటం ఈ పనిని కుటుంబంలోని స్త్రీలంతా కలిసి చేయటం – వీటన్నిటితో గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ వ్యవస్థను ఒక కుదుపు కుదిపింది. "ఆడోళ్ల రాజ్జెమైపాయె. ఒండుడు లేదు. పండుడులేదు. రాత్రింబగళ్లు వూరిమీద బడి తిర్గుడాయె". సంవత్సరం పాటు గ్రామాలలో కొనసాగిన ఈ వాతావరణం మొదటిసారిగా కుటుంబంలో పురుషుల అధికారాన్ని సవాలు చేసింది. పోలీసుల, రాజకీయ నాయకుల, అధికారుల నిర్లక్ష్య వైఖరి, అణచివేసే స్వభావం అతిదగ్గరగా చూసిన స్త్రీలకు ఇంట్లో తమమీద జరుగుతున్న పెత్తనానికీ, హింసకూ, బైటి ప్రపంచంలో పెత్తందార్లు చేసే పెత్తనానికీ హింసకూ ఉన్న సంబంధం అర్థమవటం ఈ ఉద్యమం సాధించిన పెద్ద ప్రయోజనం.

సాంస్కృతిక రంగం : సాహిత్యం, నృత్యం, నాటకం, సినిమా ఇవన్నీ నలభయ్యవ దశాబ్దం నుంచీ జాతీయోద్యమ భావాలను ప్రచారం చేసే సాధనాలుగా ఉన్నాయి. కొత్తగా వస్తున్న మేధావులకూ, కళాకారులకూ యివి వేదికలయ్యాయి. ఈ వేదికలను తయారు చేయటంలో, అభివృద్ధి చేయటంలో స్త్రీల పాత్ర చాలా కీలకమైంది. దేశం స్వతంత్రమయ్యాక ఈ వేదికలలో కొన్ని పెరిగాయి మరికొన్ని మార్పులకు గురయ్యాయి.

తెలుగు సాహిత్య రంగంలో పదిహేనో శతాబ్దం నుంచీ స్త్రీల రచనలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి రంగాలలో రాణించిన స్త్రీల పేర్లు కూడా పదహారవ శతాబ్దం నుంచీ వినిపిస్తున్నాయి. సుభద్రా పరిణయం రాసిన తాళ్ళపాక తిమ్మక్కను ప్రథమాంధ్ర కవయిత్రిగా చెబుతారు.[43] గంగాదేవి సంస్కృతంలో రచన చేసింది. మొల్ల, తిరుమలాంబ, ముద్దుపళని, రంగాజమ్మ, మధురవాణి, రామభద్రాంబ, ఈశ్వరమ్మ, తరిగొండ వెంకమాంబ మొదలైన కవయిత్రులు పందొమ్మిదవ శతాబ్దానికి పూర్వం తమ కావ్యాలతో యక్షగానాలతో తెలుగు సాహిత్య వికాసంలో పాలుపంచుకున్నారు. భాషలో, భావ వ్యక్తీకరణలో రచయిత్రులుగా తమ ప్రత్యేకతనూ అస్తిత్వాన్నీ నిరూపించుకున్నారు.


పందొమ్మిదవ శతాబ్దపు ఉత్తరార్థం నుంచీ స్త్రీలు రచనా వ్యాసంగంలోకి అసంఖ్యాకంగా వచ్చారు. స్త్రీ విద్య వ్యాపిస్తున్న తొలినాళ్ళలో చదువునేర్చుకున్న ప్రతి స్త్రీ ఏదో ఒక పద్యమో, కీర్తనో, పాటో, ఉపన్యాసమో రాయకుండా ఊరుకోలేదు. వచన రచన స్త్రీలను ఎక్కువ ఆకర్షించినా పద్యరచన, భావగీతాల రచనా కూడా స్త్రీలు చేశారు. తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, చావలి బంగారమ్మలు చక్కని భావగీతాలు రాశారు. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ వంటి పండితులు పద్య వచన రచనల్లో తమ వైదుష్యాన్ని ప్రదర్శించారు.

స్వాతంత్ర్యానంతరం రచయిత్రుల సంఖ్య పెరిగింది. హైదరాబాదులో జీనత్ సాజిదా, జిలానీ బానూ దక్కనీ ఉర్దూని ప్రచారం చేయటం కోసం కృషి చేశారు. సాహిత్య విమర్శ, కల్పనా సాహిత్యం రెండింటిలో విలువైన రచనలు చేశారు. 50వ దశాబ్దపు రెండవ భాగం నుంచీ డెబ్భయ్యవ దశాబ్దం వరకూ రచయిత్రులు ఒక వెల్లువలా తెలుగు సాహిత్యాన్ని ముంచెత్తారు. ఆచంట శారదాదేవి, ఇల్లిందల సరస్వతీదేవి, మాలతీ చందూర్, లత, శ్రీదేవి, వాసిరెడ్డి సీతాదేవి, రంగనాయకమ్మ, ద్వివేదుల విశాలాక్షి, కోడూరి కౌసల్యాదేవి, యద్దనపూడి సులోచనారాణీ, ఆనందారామం, పవని నిర్మల ప్రభావతి, పి. రాజ్యలక్ష్మి, డి. కామేశ్వరి, బీనాదేవి మొదలైన రచయిత్రుల పేర్లు ఇంటింటా వినిపించే పేర్లయ్యాయి. రచయిత్రుల నవలలతో నవలా సాహిత్యానికి తెలుగులో విస్తృతమైన మార్కెట్ ఏర్పడింది. పైన పేర్కొన్నవారే కాక వందల సంఖ్యలో రచయిత్రులు తయారయ్యారు. యశోదారెడ్డి, నాయని కృష్ణకుమారి వంటివారు రచయిత్రులుగా, అధ్యాపకులుగా, పరిశోధకులుగా సృజనాత్మక, పాండిత్య ప్రతిభలను కనపరిచారు. పత్రికలలో రచయిత్రుల నవలలు సీరియల్స్‌గా వచ్చి లక్షలాది పాఠకులకు అందాయి. రచయితలు ఆడవారి పేర్లతో తమ రచనలను ప్రచురించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. యాభై, అరవయ్యవ దశాబ్దాలలో రచనలు చేసిన స్త్రీలు మధ్య తరగతి జీవితాలనూ, కుటుంబంలో స్త్రీల అణచివేతనూ ప్రధాన ఇతివృత్తాలుగా తీసుకున్నారు. ఐనప్పటికీ అభ్యుదయ సాహిత్యోద్యమం రచయిత్రులను తన ఉద్యమంలో భాగం చేసుకోలేక పోయింది. 70వ దశాబ్ద ప్రారంభంలో వచ్చిన విప్లవ సాహిత్యోద్యమం కూడా రచయిత్రులను ఒక సమూహంగా తనలోకి తీసుకురాలేక పోయింది. తొలి సంవత్సరాలలో కృష్ణాబాయి, ఓల్గా ఆ తర్వాత రత్నమాల, విమల వంటివారు వేళ్ళమీద లెక్కించగలిగినంతమంది మాత్రమే విప్లవ సాహిత్యోద్యమంలో భాగమయ్యారు.


సారా ఉద్యమంలో దళిత స్త్రీలు

1980వ దశాబ్దం తెలుగు సాహిత్యంలో స్త్రీల దశాబ్దంగా చెప్పవచ్చు. నవలా సాహిత్యంలో అరవయ్యవ దశాబ్దంలో తిరుగులేని స్థానం సంపాదించుకున్న రచయిత్రులు 80వ దశాబ్దంలో కవిత్వంలో కథలలో తమ ముద్ర వేశారు. అంతవరకూ కవిత్వం తమదనుకునే పురుషుల భ్రమలను బద్దలు కొట్టారు. కవిత్వం రాయటమే కాదు, అంతవరకూ కవిత్వంలోకి రాని స్త్రీల అణిచివేతలోని పలు కోణాలను తమ కవితా వస్తువులుగా స్వీకరించారు. లైంగికత్వం, పునరుత్పత్తి, మాతృత్వం వంటి విషయాలను స్త్రీవాద దృష్టితో సాహిత్యంలోకి తీసుకువచ్చారు. ఈ శతాబ్దంలో వచ్చిన రెండవ ఉత్తమ కవితా సంకలనంగా 'నీలిమేఘాలు' స్త్రీవాద కవితా సంకలనాన్ని ప్రచురించారు. ఓల్గా 'రాజకీయ కథలు', 'స్వేచ్ఛ' నవల స్త్రీల శరీర రాజకీయాలనూ, కుటుంబ అణచివేతనూ కొత్త పద్ధతిలో పరిచయం చేశాయి. జయప్రభ, కొండేపూడి నిర్మల, పాటిబండ్ల రజని, పి. సత్యవతి సి. సుజాత, మృణాళిని, కె. వరలక్ష్మి, గీత, కుప్పిలి పద్మ, జానకీబాల, జయ వంటి స్త్రీవాద రచయిత్రులు తెలుగు సాహిత్యంలో స్త్రీవాదాన్ని స్థిరపరిచారు. కాత్యాయినీ విద్మహే స్త్రీవాద విమర్శలో కృషి చేస్తున్నారు.

80వ దశాబ్దంలో దళితుల పోరాట చైతన్యం పెరిగింది. కారంచేడు, నీరుకొండ, పదిరికుప్పం, చుండూరులలో అగ్రవర్ణాల హింసా దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దళితులు సంఘటితమయ్యారు. 1985లో దళిత మహాసబ ఏర్పడింది. సువార్త, అలీసమ్మల



చొరవతో ప్రారంభమైన ఈ దళిత ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసింది. 1990లో మండల్ కమిషన్ సూచనలను అమలు చేయటానికి వ్యతిరేకంగా రిజర్వేషన్ వ్యతిరేక పోరాటంతో, 1992లో జరిగిన బాబ్రీ మసీదు విధ్వంసంతో అగ్రకుల పెత్తనం, మత ఛాందస వాదం, మతకల్లోలాలూ పెరిగాయి. ఆ నేపథ్యంలో దళిత స్త్రీల అణచివేతను, అనుభవాలను అరుణ నవలలుగా రాస్తోంది. స్వరూపరాణి, దరిశి శశినిర్మల, జి. విజయలక్ష్మి, వినోదిని వంటి కవయిత్రులు కవిత్వీకరిస్తున్నారు. ముస్లిం మైనారిటీ స్త్రీల గురించి జిమిలా నిషాత్, షాజహానా రాస్తున్నారు.

1920వ దశాబ్దం నుంచీ స్త్రీలు నాటకరంగంలోకి ప్రవేశించారు. అంతకుముందు స్త్రీల పాత్రలను కూడా పురుషులే అభినయించేవారు. క్రమంగా ఆ పరిస్థితి మారి పురుష పాత్రలను కూడా స్త్రీలే ధరించి మెప్పించగల స్థితికి చేరుకున్నారు. స్త్రీ పాత్రలను స్త్రీలు అభినయించటం మొదలు పెట్టాక స్త్రీలు నాటకరంగంలో అతిముఖ్యమైన వారయ్యారు. మంచి నటి ఉండటమనేది నాటక విజయానికీ, నాటక సమాజాల అభివృద్ధికీ ముఖ్యమయింది. క్రమంగా ప్రతినటీ స్వయంగా నాటక సమాజాన్ని స్థాపించి నాటక ప్రదర్శనలివ్వటం మామూలయింది. నాటక సమాజాన్ని స్థాపించిన తొలి తెలుగు నటి గుంటూరుజిల్లాకు చెందిన దాసరి కోటిరత్నం. సినీ నిర్మాత అయిన మొదటి స్త్రీ కూడా ఆమే.నరసరావుపేట తాలూకాలోని నక్కబొక్కలపాడు అనే గ్రామంలో నాటక సమాజాన్ని స్థాపించి 'ఉషా పరిణయం', 'శశిరేఖ పరిణయం', 'కనకతార', 'కృష్ణలీల', 'సావిత్రి' నాటకాలను ఐదేళ్ళపాటు ప్రదర్శనలిచ్చింది.[44] ఆమె పురుష పాత్రలను కూడా ధరించేది. ఆమె నారదుడిగా నటించి రెండువందల రజత పతకాలు సంపాదించి వాటిని హారంలా మెడలో ధరించేది. కృష్ణ తులాభారం నాటకంలో కృష్ణుడిగా, నారదుడిగా రెండు పాత్రలనూ వేసి మెప్పించేది. "సక్కుబాయి" ఆమె మొదటి సినిమా. "బాలమిత్ర నవలా నాటక సమాజం" పేరుతో "సతీ అనసూయ" చిత్రాన్ని నిర్మించింది. సురభి కళాకారుల కుటుంబానికి చెందిన వెంకుబాయి, కమలాబాయి ప్రసిద్ధనటులు. అప్పటినుంచీ నాటకరంగంనుంచి మహిళలు సినిమాలలోకి రావటం పరిపాటి అయింది. క్షత్రియ పార్వతీబాయి రంగూన్‌రౌడి, విప్రనారాయణ నాటకాలతో ప్రసిద్ధురాలయింది. గుంటూరుజిల్లా అమరావతి దగ్గర నెమలికల్లు గ్రామానికి చెందిన రాజేశ్వరి "రాజరాజేశ్వరీ నాట్యమండలి" స్థాపించి అనేకచోట్ల నాటక ప్రదర్శనలిచ్చింది. ఆమె నటించిన "తారాశశాంకం" బెంగుళూరులో వరసగా వంద సార్లు ప్రదర్శించబడింది.[45] 1941లో మద్రాసులో జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్తు పోటీలలో ఉత్తమనటిగా ఎన్నికైన ఆవేటి పూర్ణిమ మంచినటి. కడప జిల్లాకు చెందిన ఆర్. యశోదమ్మ రాయలసీమలో నాటకాభివృద్ధికి కృషిచేశారు. కన్నాంబ బాలనటిగా నాటకరంగానికి వచ్చి అక్కడ పేరు తెచ్చుకుని సినిమాలలో ప్రవేశించి ప్రముఖ నటి అయింది. ఆరోజులలో తెలుగు నాటకాలలో పద్యాలూ, పాటలూ తప్పనిసరి కావటంతో వీరంతా సంగీతం తెలిసిన గాయకులు కూడా అయివుండేవారు. ఋష్యేంద్రమణి, శ్రీరంజని, గంగారత్నం, అబ్బూరి కమలాదేవి, వల్లూరి సత్యవతి, పువ్వుల అనసూయ, టి కనకం, గూడూరి సావిత్రి వంటి ప్రముఖనటులెందరో ఆంధ్రనాటక రంగాన్ని అభివృద్ధి చేశారు. సినిమాల ప్రాబల్యంతో నాటక సమాజాల పాత్ర తగ్గి నాటక పరిషత్తులు ఏర్పడి నాటక పోటీలకు ప్రాధాన్యత వచ్చినపుడు కూడా స్త్రీలు నాటకరంగంలో ప్రముఖంగా ఉన్నారు. పావలా శ్యామల తదితరులు నటులుగా సుప్రసిద్ధులు.

ఆంధ్ర నాటక రంగంలో ప్రజానాట్యమండలి చేసిన కృషిని చెప్పుకోవాలి, వామపక్ష భావాలు గల కళాకారులు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికీ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా నాటక ప్రదర్శనలూ, సాంస్కృతిక కార్యక్రమాలూ రూపొందించి జాతీయోద్యమానికీ, కమ్యూనిస్టు ఉద్యమానికీ సాంస్కృతిక ఫ్రంటుగా ఏర్పడ్డారు. అందులో కూడా స్త్రీలు ప్రధాన పాత్ర నిర్వహించారు. కొండపల్లి కోటేశ్వరమ్మ, వీరమాచినేని సరోజిని వంటి వారు నటనను వృత్తిగా తీసుకోక పోయినా తాము నమ్మిన సిద్ధాంతాల ప్రచారం కోసం ఆ రోజుల్లో నాటకాలలో నటించారు. జి. వరలక్ష్మి, జమున వంటివారు సిద్ధాంతాల ప్రచారంతో పాటు నటనను వృత్తిగా స్వీకరించారు. జి. వరలక్ష్మి 1952లో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని అశేష ప్రజా సమూహాలను నాయకుల ఉపన్యాసాలు వినేలా చేశారు. ఆ ఎన్నికల ప్రచారానికి వచ్చిన డాంగే వేల సంఖ్యలో వస్తున్న ప్రజలు జి. వరలక్ష్మిని చూడటానికి వస్తున్నారో, తనను వినటానికి వస్తున్నారో తేల్చుకోలేక "వరలక్ష్మి కార్యక్రమం నా సభలతో కలిపి పెట్టకండి. ప్రజలు తక్కువ వచ్చినా నే చెప్పే నాలుగు మాటలూ శ్రద్ధగా విని అర్థం చేసుకుంటారు అందువల్ల ఈ జాయింటు వ్యవహారం వద్దు" అని అన్నాడు.[46]

నాటకరంగం నుంచి వెళ్ళిన నటులూ, నేరుగా సినిమారంగానికే వెళ్ళిన భానుమతీ, కాంచనమాల వంటి నటులూ సినిమారంగంలో తమ ప్రతిభతో, నటనా సామర్థ్యంతో మార్పు తీసుకువచ్చారు. భానుమతి సినిమా రంగంలోని ప్రతి ముఖ్య విభాగంలోనూ పనిచేసి అసాధారణ ప్రతిభను కనపరిచారు. శాంతకుమారి, జి. వరలక్ష్మి, ఎస్. వరలక్ష్మి, కన్నాంబ, అంజలి, సావిత్రి, జమున, షావుకారు జానకి, కృష్ణకుమారి, సూర్యకాంతం, గిరిజ యిట్లా ఎంతమందో సినిమారంగంలో అతి ప్రధాన వ్యక్తులుగా రాణించారు. వాళ్ళు సినిమారంగాన్ని ప్రభావితం చేశారు. వాళ్ళను దృష్టిలో పెట్టుకుని కథలు తయారయ్యేవి. సినిమాలలో నటులుగా కాకుండా స్త్రీలు రాణించిన మరొక రంగం నేపథ్యగానం. రావు బాలసరస్వతి, సుశీల, జానకి, జిక్కి, జమునారాణి మొదలైన వారు వేలాది పాటలు పాడారు. మిగిలిన శాఖలలోకి స్త్రీలు ఎక్కువగా వెళ్ళలేదు గానీ అన్ని శాఖలలోకి కొందరైనా స్త్రీలు ప్రవేశించారు. భానుమతి, సావిత్రి, విజయనిర్మల దర్శకులుగా విజయం సాధించారు. శారదా అశోకవర్ధన్ వంటి వారు పాటలు రాశారు. రచయిత్రుల నవలల ఆధారంగా ఎన్నో సినిమాలు నిర్మించబడ్డాయి. రంగనాయకమ్మ, ఓల్గా సినిమాలకు స్క్రిప్టు, సంభాషణలు రాశారు. మేకప్ రంగంలోకి శోభాలత వచ్చారు. టి.వి. రంగంలో కూడా ఉత్తమ నిర్మాతలుగా, దర్శకులుగా స్త్రీలే గుర్తింపు పొందారు.

యాభై, అరవయ్యవ దశాబ్దాల నుంచీ కూచిపూడి నృత్యాన్ని ఆంధ్ర మహిళలు అభ్యసించటం మొదలుపెట్టారు. మొదట్లో అంతా పురుషులచేత ప్రదర్శించబడే కూచిపూడి నృత్య రూపకాలు క్రమంగా అంతా ఆడవాళ్ళే ప్రదర్శించే స్థాయికి వచ్చారు. శోభానాయుడు, రాధారెడ్డి, యామినీ కృష్ణమూర్తి, ఉమారామారావు, సుమతీ కౌశల్ వంటి నృత్యకళాకారిణులు ఆ రంగానికి ఎంతో సేవ చేశారు. విదేశాలలో తెలుగు వారికి నృత్యం నేర్పుతూ, ప్రపంచమంతా భారతీయ నృత్యాన్ని పరిచయం చేశారు రత్నపాపగా ప్రసిద్ధులైన రత్నకుమార్. సరిదె మాణిక్యమ్మ సంప్రదాయ నృత్యాన్నీ, చిందు ఎల్లమ్మ జానపద కళారూపాలనూ తర్వాతి తరాలకు అందించారు. శాస్త్రీయ సంగీతంలో శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి, జయలక్ష్మీ సంతానం, మాలతీ పద్మనాభరావు వంటి వాళ్ళు కృషి చేస్తే జానపద సంగీతాన్ని సీత, అనసూయల నుంచి అనేకమంది గాయకులు అందుకున్నారు. అన్నమాచార్య గీతాలను శోభారాజ్ ఆంధ్రదేశమంతా కచేరీలు చేసి ప్రచారం చేశారు. దామెర్ల సత్యవాణి, రాణి, కవిత, అంజనీరెడ్డి, పద్మారెడ్డి మొదలైనవారు చిత్రకళలో, కమలా కృష్ణమూర్తి వంటివారు హస్తకళలలో రాణించారు. ఉజ్రమ్మ 'దస్తకార్' తో చేతివృత్తుల వారితో ఎన్నో పనులు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థఐన ఎన్.ఐ.ఎన్., డి.ఆర్.ఎల్. మొదలైన సంస్థలలో మహిళా శాస్త్రవేత్తలు ఉన్నత స్థానాలను అలంకరించారు. ఒకప్పుడు వ్యాయామం కోసం, కాలక్షేపం కోసం అనేక ఆటలు ఆడిన స్త్రీలు క్రమంగా ఆటలను వృత్తిగా చేసుకున్నారు. కరణం మల్లీశ్వరీ, కోనేరు హంపీలు క్రీడారంగంలో అంతర్జాతీయ ఖ్యాతిని పొంది దేశానికి గౌరవం సంపాదించారు. విద్యా, వైద్య రంగాలు స్త్రీల రంగాలా అన్నంతగా వాటిలోకి మహిళలు వెళ్ళారు. స్త్రీల ఆరోగ్యం, ప్రసూతి, శిశుపోషణలోనిపుణులైన డాక్టర్లు ఆంధ్రదేశంలో ఎంతోమంది ఉన్నారు. ఏ రంగం తీసుకున్నా అక్కడ ఆ స్త్రీలు లేకపోతే ఈ అభివృద్ధి జరిగి ఉండేది కాదు అన్నంత కీలకంగా స్త్రీలు అన్ని రంగాలలోకీ వెళ్ళి ఆంధ్రదేశ చరిత్రను నిర్మించారు.

ఈ నూటయాభై సంవత్సరాల కాలంలో ఆంధ్రదేశంలో అనేక భావజాలల వ్యాప్తిలో, జ్ఞాన మార్గాల అన్వేషణలో సామాజిక అభివృద్ధిలో భాగమైన స్త్రీల ఫోటోలు, జీవిత వివరాలూ ఈ పుస్తకంలో ఉన్నాయి. ఆంధ్ర దేశపు మేధాచరిత్రలోని ఈ మైలురాళ్ళను ఒక క్రమంలో ఉంచి చూసేందుకు ఈ మా ప్రయత్నం ఉపకరిస్తుందని ఆశిస్తున్నాం.

అధో సూచికలు

1. కె.ఎన్. పణిక్కర్, కల్చర్, ఐడియాలజీ, హెజిమని: ఇంటలెక్చువల్స్ అండ్ సోషల్ కాన్షియస్‌నెస్ ఇన్ కలోనియల్ ఇండియా. న్యూఢిల్లీ: తూలికా, 1995, పేజి 4,5.
2. కె.ఎన్. పణిక్కర్, కల్చర్, ఐడియాలజీ, హెజిమని, పేజి 6,17.
3. వి. రామకృష్ణ, ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలు (1848-1919), హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 1986, పేజి 19.
4. వి. రామకృష్ణ, ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలు (1848-1919), పేజి 34.
5. వి. రామకృష్ణ, ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలు (1848-1919), పేజి 60.
6. కె.ఎన్. పణిక్కర్, కల్చర్, ఐడియాలజీ, హెజిమనీ, పేజి 62.
7. వీరేశలింగం రచనలు మొదటి సంపుటం, స్వీయచరిత్ర మొదటిభాగం, సంపాదకుడు: అక్కిరాజు రమాపతిరావు, హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, 1982, పేజి 123.
8. వీరేశలింగం రచనలు రెండవ సంపుటం, పేజి 243.
9. వీరేశలింగం రచనలు రెండవ సంపుటం, పేజి 74.
10. కె.ఎన్. పణిక్కర్, కల్చర్, ఐడియాలజీ, హెజిమనీ, పేజి 62.
11. వి. రామకృష్ణ, ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలు (1848-1919), పేజి 66.
12. రాజ్‌లాండ్ పెచెస్కీ, ఎబార్షన్ అండ్ విమెన్స్ ఛాయిస్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ప్రెస్, 1985, పేజి 71.
13. కల్పన కన్నబిరాన్, జుడీషియరీ, సోషల్ రిఫార్మ్ అండ్ డిబేట్స్ ఆన్ రెలిజియస్ ప్రాస్టిట్యూషన్ ఇన్ కలోనియల్ ఇండియా, ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి, అక్టోబర్ 28, 1995.
14. ముద్దు పళని, రాధికా సాంత్వనము, మద్రాసు: వావిళ్ళ రామశాస్త్రులు అండ్ సన్సు, 1948, పేజి 4.
15. వీరేశలింగం రచనలు మొదటి సంపుటం, పేజి 135.
16. చూర్ణిక, లయబద్ధమైన, సంగీతం నృత్య ప్రధానమైన, భక్తిరస వచనం.
17. కల్పన కన్నబిరాన్, జుడీషియరీ, సోషల్ రిఫార్మ్ అండ్ డిబేట్స్ ఆన్ రెలిజియస్ ప్రాస్టిట్యూషన్ ఇన్ కలోనియల్ ఇండియా, ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ, అక్టోబర్ 28, 1995.
18. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, హైదరాబాద్: కల్చరల్ రినైజాన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా, 1986, పేజి 80.
19. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 85.
20. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 97.
21. ఎమ్. వెంకట రంగయ్య, సంపాదకుడు, ది ఫ్రీడం స్ట్రగుల్ ఇన్ ఆంధ్రప్రదేశ్, వాల్యూం 3, పేజి 8.
22. కాటం రమేష్, ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, హైదరాబాద్: స్వాతంత్ర్యోద్యమ పరిశోధనా సంస్థ, 1992, పేజి 82,83.
23. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 127.
24. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 141.
25. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 143.
26. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 124.
27. మాదల వీరభద్రరావు, జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్వల పాత్ర, పేజి 164.
28. సరోజినీ రేగాని హూఈజ్‌హూ ఆఫ్ ఫ్రీడం స్ట్రగుల్ ఇన్ ఆంధ్రప్రదేశ్, వాల్యూం 3, హైదరాబాద్ : గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,1982
29. జనా మాట్సన్ ఎవరెట్, విమెన్ అండ్ సోషల్ ఛేంజ్ ఇన్ ఇండియా, న్యూఢిల్లీ: హెరిటెజ్ పబ్లిషర్స్, 1981 పేజి 94.
30. గోకరాజు సీతాదేవి, జననీ జన్మభూమిశ్చ, స్వీయచరిత్ర, విజయవాడ: సంఘమిత్ర ప్రచురణలు, 1998 పేజి 41.
31. గోకరాజు సీతాదేవి, జననీ జన్మభూమిశ్చ, స్వీయచరిత్ర, విజయవాడ: సంఘమిత్ర ప్రచురణలు, 1998 పేజి 44.
32. గోకరాజు సీతాదేవి, జననీ జన్మభూమిశ్చ, స్వీయచరిత్ర, విజయవాడ: సంఘమిత్ర ప్రచురణలు, 1998 పేజి 66.
33. దేవులపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణా ప్రజల సాయుధ పోరాట చరిత్ర (1946-51) మొదటి భాగము, హైదరాబాదు: ప్రొలిటేరియన్ లైన్ ప్రచురణలు, 1998, పేజి 173.
34. దేవులపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణా ప్రజల సాయుధ పోరాట చరిత్ర, పేజి 148.
35. దేవులపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణా ప్రజల సాయుధ పోరాట చరిత్ర, పేజి 243.
36. దేవులపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణా ప్రజల సాయుధ పోరాట చరిత్ర, పేజి 343.
37. మనకు తెలియని మన చరిత్ర, స్త్రీశక్తి సంఘటన వర్కింగ్ గ్రూపు, హైదరాబాదు: స్త్రీశక్తి సంఘటన, 1986, పేజి 258.
38. కల్పన కన్నబిరాన్, ఓల్గా, వసంత కన్నాబిరాన్, సంపాదకులు, సరిహద్దులులేని సంధ్యలు, హైదరాబాదు: స్వేచ్ఛ ప్రచురణలు, 1995 పేజి 134.
39. ఎస్. సుధాకర్, ఎం. కోదండ రామిరెడ్డి, సంపాదకులు, మూడు దశాబ్దాల నక్సల్బరీ గమ్యం గమనం హైదరాబాద్: పర్‌స్పెక్టివ్స్, 1998 పేజి 25.
40. ఎస్. సుధాకర్, ఎం. కోదండ రామిరెడ్డి, సంపాదకులు, మూడు దశాబ్దాల నక్సల్బరీ గమ్యం గమనం, పేజి 92.
41. ఓల్గా, కల్పన కన్నబిరాన్, వసంత కన్నాబిరాన్, సంపాదకులు, సారాంశం, హైదరాబాద్: అస్మిత, 1994 పేజి 19.
42. ఓల్గా, కల్పన కన్నబిరాన్, వసంత కన్నాబిరాన్, సంపాదకులు, సారాంశం, హైదరాబాద్: అస్మిత, 1994 పేజి 119.
43. గుమ్మా సాంబశివరావు, ప్రాచీనాంధ్ర కవయిత్రుల స్త్రీ స్వభావ చిత్రణం, విజయవాడ: విజ్ఞాన వికాస వేదిక 1991, పేజి 7.
44. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, నటరత్నాలు, మద్రాసు: రేణుకా గ్రంధమాల, 1980, పేజి 131.
45. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, నటరత్నాలు, మద్రాసు: రేణుకా గ్రంధమాల, 1980, పేజి 225.
46. జోశ్యభట్ల సత్యనారాయణ, జీవితం ఆటుపోట్లు, విజయవాడ: జె. వి. యస్ ట్రస్టు, 1993 పేజి 108.

No history of women can begin without an understanding of the context within which it takes shape. While the context undoubtedly shapes women's history, we know by now through thoroughgoing research worldwide that women have imbued societies across epochs with form and character, an understanding of which is necessary for any project in social history. It is also well documented by now, that the time when the most tumultuous changes were taking place in the lives of women, changes that radically transformed the character of Indian society, was the early nineteenth century. While British colonialism did act as a catalyst to social change, this change did not begin with colonialism, but preceded it.

Social and intellectual developments in precolonial India in the eighteenth century, before the coming of the British, were characterised by dissent, resistance and reform. Panikkar argues that one of the most significant changes of this era occurred with reference to religion and the changes in the structure and organization of caste.[1] The idolatry, polytheism, caste distinctions and superstition, which dogged Hindu society, was already being challenged by the several heterodox sects in different parts of the country. Of these, the Virabhramas in Andhra Pradesh were one. The caste system was undergoing radical changes, with several of the lower castes making claims to higher caste status by adopting customs and wearing the sacred thread, and brahmins in some parts of the country participating in cultivation in larger numbers than in priestly work.[2]

In literature, and this is particularly true of Urdu and Telugu literature, one witnesses a decided shift towards popular writing. The Bhakti movements that spread throughout the country from the twelfth century AD, right through the sixteenth century articulated resistance against the domination by upper castes and the practice of vedic Hinduism that was essentially a Brahmin preserve. While Tyagaraja and Syama Sastri popularised music and gave new meaning to cultural experience, Molla, Muddupalani and Tarigonda Venkamamba effected a major resistance within a resistance during and before the eighteenth century, to carve out a space in which women would stand along with men on equal terms.

The devadasi system, a practice that was subjected to the most concerted attack by reformers of the nineteenth and twentieth century, had ceased to exist in several areas of Madras Presidency by the early nineteenth century.[3] Where it did exist, the devadasi system was subjected to several contesting interpretations, not all of which saw it as entirely evil and derogatory of women. In fact, women from within the community, like Bangalore Nagarathnamma, entered into serious ideological debates with reformers advocating abolition, and challenged readings of the devadasi as prostitute. Alongside this, Nagarathnamma was responsible for putting in place the annual Tyagaraja festival in Tiruvayyaru, and resurrecting radical texts like Muddupalani's *Radhika Santwanam.* Jetti Thayamma (1863-1947) was a scholar of dance and a performer of repute. She introduced *Churnika* in dance for the first time.[4] A court dancer in the Mysore Samsthanam since the age of fifteen, Thayamma caused the post of court dancer to be retained despite its abolition, as the only way of ensuring the preservation of her art.

Despite these contestations and the resistance offered by devadasis opposing abolition, women like Saride Manikyamma found themselves completely dispossessed by reform, which not only divested them of material rights in land and income, but also of rights to perform, propagate or practice their art. This was also a denial of the right to worship in temples, with devotion and sublimation expressed through dance now being redefined as immoral. And yet, both as the dispossession was taking place, and with the rediscovery of a tradition that was forced into oblivion, women like Manikyamma did not lose faith in themselves and by extension in God. The persistence of faith in the face of adversity and denial has been an important form of resistance, particularly for women across centuries.

Courtesy : Nehru Memorial Museum and Library]





Salt Satyagraha (Courtesy : Nehru Memorial Museum and Library)

While some took their place in the Bhakti tradition and others in reinscribing their place in Hinduism through the defense of the devadasi system, yet others like Muthulakshmi Reddy sought to return Hinduism to its glorious past by ridding it of the malaise that seems to have afflicted it so badly. For Saraswathi Gora on the other hand, religion, particularly Hinduism was oppressive for women and was ridden with superstition and blind faith. She along with Gora set up the Nastika Kendra, the Atheist Centre, and campaigned on issues of survival and redistribution of endowment lands among the poor. But for women who had no recourse to any of these avenues and who did not have the education to transcend their social disability, conversion to Christianity was a form of religious resistance. Among the first persons in Andhra to convert to Christianity was a widow from Punganooru in Chittoor district, who along with her four children embraced Christianity in 1701.[5]

Two centuries later, in Kandukuri Veeresalingam's time, conversion was no longer the only recourse for widowed women. Women had begun to assert the right to remarry. The first widow remarriage was performed in Rajahmundry on 11 December 1881.[6] Veeresalingam speaks of a brahmin woman who had been recently widowed who told her brother that she had enough clothes to wear and that he should give the white saris he brought for her to his wife, as she intended to remarry. After stiff opposition, she was allowed to have a relationship with the person she wanted to marry, without marrying him.[7] Yet another child widow from Kakinada eloped with a Sudra boy carrying away some of her jewels. She and her lover were then jailed on charges of theft.[8] Seetamma, a widow from Yasika village in Ganjam, came all the way to Rajamahendravaram, where Veeresalingam lived, travelling by bullock cart part of the distance and walking the rest, after learning from newspapers that widow remarriages were performed there.[9]

While women's resistance to forced widowhood, domesticity and religious prescriptions took various forms, the continuity in resistance and in the fashioning of a radical intellectual and social life is something that we would like to underscore at this point. It is true that colonialism presents a critical moment in the history of social life and struggles in the sub-continent. However, it presents a moment that does not contain the totality of the radical traditions that women have created. It is this overflow and turbulence of women's resistance then that makes it impossible to slot women into clearly definable positions during the nationalist era. The same is the case with women who were active in social reform, particularly wives of noted reformers like Veeresalingam. Their radicalism and indefatigability is inevitably subsumed under emerging constructions of conjugality, with the ideal wife being one who is enlightened and supportive of her husband in his social mission. Kandukuri Rajyalakshmi worked tirelessly for widow remarriage braving social boycott. For a woman to espouse the cause of widow remarriage meant that when brahmins refused to cook at marriages that were so arranged, she would cook, carrying water from the Godavari.[10] When widows arrived pregnant, she would assist in childbirth and in many cases care for these children if the mother decided to remarry. All commitments that Veeresalingam was not even expected to make, but that Rajyalaksmi made spontaneously and willingly. The ways in which the sexual division of labour travels between conjugality and the home to work is only one more expression of our earlier argument

కొలకలూరి స్వరూపరాణి ఈమె గుంటూరుజిల్లా తెనాలి దగ్గర గోవాడ గ్రామంలో జన్మించారు. తల్లి ఇంటూరి మరియమ్మ. తండ్రి నడకుర్తి వెంకటరత్నకవి. ఆయన పద్యకావ్యాలూ, నాటకాలతో సహా యాభైకి పైగా పుస్తకాలు రచించారు. తల్లి మరియమ్మ మంచి గాయని. ఆమెకు శాస్త్రీయ సంగీతంతోకూడా పరిచయం ఉంది. స్వరూపరాణి గుంటూరులో ఉన్నవ లక్ష్మీబాయమ్మ గారు స్థాపించిన శారదానికేతన్‌లో భాషా ప్రవీణ చదువుతూ మధ్యలో ఆపేసి, టీచర్ ట్రైనింగ్‌లో చేరి దానిని పూర్తిచేసి, ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు.

చిన్నతనం నుంచీ ఇంట్లో సంగీత సాహిత్యాల వాతావరణం ఉండటంతో, సాహిత్య పఠనం, కావ్య రచనలు ఆ ఇంట్లో నిత్యకృత్యాలైపోవటంతో, స్వరూపరాణిలో కూడా సాహిత్యాభిమానం, అభిరుచీ కలిగాయి. స్కూల్లో చదివే రోజుల్లోనే ఆమె స్కౌట్లు, గైడ్లు – వీళ్ళ గురించి కవితరాశారు.ఆ కవిత 'స్కౌట్' పత్రికలో ప్రచురింపబడింది. అప్పటి నుంచీ ఆమె పద్య కావ్యాలు, వచన కవితలూ, వ్యాసాలు, సాహిత్య విమర్శ గ్రంథాలు రాశారు.

ఆమె రచనలలో "గంగావతరణ శివతాండవం" అనేది ద్విపద కావ్యం. "చంద్ర గ్రహణం" పద్య కావ్యమైనా ఇతివృత్తం ఆధునికమైనది. "ప్రబోధం" గేయ సంపుటి. 'నన్నయ మహిళ' అనే పరిశోధనా వ్యాసాన్ని రాశారీమె. "సంపెంగ మనస్సు" అనే వ్యంగ ప్రధానమైన పద్యకావ్యాన్ని కూడా రాశారు. 'చంద్రగ్రహణం' అన్న పద్య కావ్యంలో ఆమె భారతీయ కవి సంప్రదాయానికి విరుద్ధంగా చంద్రుని స్త్రీగా వర్ణించారు. రాహువుని చంద్రునికి భర్తగా చేశారు. భార్య వ్యక్తిత్వాన్ని భంగపరచి తన పురుషాధిక్యత ప్రదర్శించే దుర్మార్గుడైన భర్త నియంతృత్వాన్ని ఆమె గ్రహణంగా భావించి, ఈ ఆధునిక భావాలతో ఆ పద్యకావ్యాన్ని రచించారు. వర్ణనలో కొత్త పోకడలకు చోటివ్వటంతో ఈమె కవిత్వం ఆసక్తికరంగా సాగుతుంది.

ఆధునిక ఉపమానాలు వాడి తనకున్న సామాజిక చైతన్యాన్ని తెలియపరుస్తారు స్వరూపరాణి. స్త్రీ సమస్యలకు తన వర్ణనల్లో కూడా చోటివ్వటం ఆమెకు ఆ విషయం పట్ల ఉన్న ఆర్తిని తెలియజేస్తుంది. సూర్యాస్తమయ వర్ణన సంప్రదాయ కావ్య పద్ధతి ప్రకారం తన కావ్యంలో ఉంచుతారు. ఐతే అస్తమిస్తున్న సూర్యుడిని, కట్నం ఒకేసారి ఇవ్వలేదనే కోపంతో పెళ్ళి పీటల మీద నుంచి వెళ్ళిపోతున్న వరుడితో పోల్చటంతో ఆధునికతను చూపుతారు.

స్వరూపరాణిని హిందూపూర్ వరల్డ్ ఇవాంజలికల్ మిషనరీ సంస్థ వారు "కవయిత్రీ తిలక" అనే బిరుదుతో సత్కరించారు. 1986 లో రాష్ట్రావతరణ రోజున రవీంద్రభారతిలో, ముఖ్యమంత్రితో సన్మానాన్ని అందుకున్నారు.

Kolakaluri Swarupa Rani was born in Govada village in Guntur District. Her mother Inturi Mariamma was a good singer with training in classical music. Her father Nadakurthi Venkataratna Kavi has written several plays and poems and has published more than fifty books. Swaruparani finished her schooling at Bandlamudi Hanumayamma's Hindu School in Guntur. She joined Unnava Lakshmi Bayamma's *Sarada Niketan* and did her Bhasha Praveen. Interrupting this to take a teachers training she then settled down to a teacher's profession.

Growing up in an environment that was full of music, literature and poetry as daily activity Swaruparani developed a taste for literature. Even at the school she had written a poem on Scouts and Guides, which was published by the **Scouts Magazine**. She continued to write poetry, stories, essays and literary criticism.

Her "Gangavatharana Sivatandavam" is written in couplets. "Chandragrahanam" is a poem with a modern content while "Sampenga Manusu" is satirical verse. In "Chandragrahanam" contrary to Indian tradition she refers to the moon as female and makes Rahu her husband. The poem uses the eclipse as a metaphor for marriage with the husband eclipsing his wife's individuality and demonstrating his patriarchal character. She has an anthology of songs called **Prabodham.**

Her poetry creates interest because of its novelty and the way she uses modern imagery to convey her social concerns. To illustrate this, having described the sunset using traditional imagery, she likens the setting sun to a bridegroom leaving his wedding seat because he hasn't received his dowry.

She was awarded the title of "Kavaitri Tilaka" by the Hindupur Evangelical Missionary Society. The Chief Minister felicitated her in 1986 on the Andhra Pradesh State Formation Day.

KOLAKALURI SWARUPA RANI
(1943)



సూజీ తారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ (సిఫిల్)లో ప్రస్తుతం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సూజీతారు ఉగాండా దేశంలోని జింజా పట్టణంలో జన్మించారు. బుడో పట్టణంలోని కింగ్స్ కాలేజీలో, మాకెరెరె యూనివర్సిటీ కాలేజీలోనూ చదివారు. ఉగాండా స్వతంత్రోద్యమంలో భాగమయ్యారు. ఉగాండాలోని ఒక జాతీయ దినపత్రికలో పనిచేశారు. విశ్వవిద్యాలయంలోని డ్రామా ట్రూపులో సభ్యురాలిగా పనిచేస్తూ బ్రెక్ట్ నాటకాలు, గూగీవా ధియాంగో, ఉలె సోయింకా వంటి రచయితల నాటకాలు, ఆ యూనివర్సిటీలో మొదటిసారిగా ప్రదర్శించటంలో భాగమయ్యారు. 1960వ దశాబ్దం చివరిభాగంలో ఆక్స్‌ఫర్డ్‌లోని సోమెర్‌విల్లే కాలేజీలో చదివారు.

1973 నుంచీ సూజీతారు సిఫిల్‌లో పనిచేస్తూ హైదరాబాద్ నివాసి అయ్యారు. ఆమె రాసిన “ది సెన్స్ ఆఫ్ పర్‌ఫామెన్స్: స్టడీయింగ్ ది పోస్ట్ ఆర్టాడ్ ధియేటర్” అన్న పుస్తకం బెకెట్, బ్రెక్ట్, జెనెట్ నాటకాలలో ప్రదర్శనాపరమైన విషయాలను విశ్లేషిస్తుంది. స్త్రీల సమస్యల గురించి ఆమెకున్న ఆసక్తి, ఆ విషయాల గురించిన రాజకీయ కార్యాచరణలో భాగమవ్వాలనే కోరికా, సూజీతారును స్త్రీశక్తి సంఘటన చేసిన ఆందోళనలలో, కార్యక్రమాలలో భాగంచేయటంతో, ఆమె ఆంధ్రప్రదేశ్ రాజకీయ జీవితంలో కలిసిపోయారు. ఆ రోజులలో యూనివర్సిటీలోని, హైదరాబాదు నగరంలోని, మేధావులకు, విద్యావంతులకు, సోషలిస్టు ఫెమినిస్టు దృక్పథాన్ని పరిచయం చేయటంలో సుజీ ప్రధాన పాత్ర వహించారు.

స్త్రీ శక్తి సంఘటన ప్రచురించిన ‘మనకు తెలియని మన చరిత్ర’ రచయిత్రులలో సుజీతారు ఒకరు. దానిని ఇంగ్లీషులో “వియ్ వర్ మేకింగ్ హిస్టరి” పేరుతో ప్రచురించారు. (కాళి, ఢిల్లీ, 1988, జెడ్, లండన్, 1988) తెలంగాణా రైతాంగ పోరాటంలో పాల్గొన్న స్త్రీల మౌఖిక చరిత్రల ఆధారంగా రాసిన పుస్తకమది. “విమెన్ రైటింగ్ ఇన్ ఇండియా: 600 బి.సి టుది ఎర్లీ ట్వెంటీయత్ సెంచరీ” అనే పుస్తకం రెండు సంపుటాలకు, కె. లలితతో కలిసి సంపాదకులుగా ఉన్నారు. ఆ పుస్తకాలను ఫెమినిస్ట్ ప్రెస్, న్యూయార్క్ ప్రచురించింది. ఆ పుస్తకాలు ప్రపంచవ్యాప్తంగా స్త్రీల గురించిన అధ్యయనాలలో ప్రముఖంగా చోటు చేసుకున్నాయి.

సుజీతారు ‘అన్వేషి రిసెర్చి సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్’ వ్యవస్థాపక సభ్యులలో ఒకరుగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె సాంస్కృతిక సిద్ధాంతాన్ని గురించి పరిశోధన చేస్తున్నారు. ఆ పరిశోధనలో, స్త్రీవిద్య గురించి జరిగిన పోరాటాలనూ, వారి శరీరాలను వైద్యపరంగా చూసే భావనలనూ, మాతృత్వాన్ని పునర్నిర్మించే భావనలనూ, గత శతాబ్దంలో భారతదేశంలో జండర్ అనేది ఎట్లా వ్యవస్థీకృతమై వ్యక్తీకరించబడుతోందన్న విషయాలనూ పరిగణనలోకి తీసుకుంటారు. ఆమె పరిశోధనాసక్తి, స్త్రీల సాహిత్యం గురించీ, చరిత్ర గురించీ ఆమె చేసిన పనివల్ల ఏర్పడింది. ఆమె ప్రస్తుతం ఆధునిక భారతదేశంలో అస్తిత్వమూ హక్కుల గురించి, దాని చుట్టూ జరిగిన పోరాటాల గురించి, సమాచారాన్ని వెలికితీసి దానికి పుస్తకరూపం యిచ్చే పనిలో ఉన్నారు.

Susie Tharu. Currently a Professor at the Central Institute of English and Foreign Languages, Susie Tharu was born in Jinja, Uganda and studied at King's College, Budo and Makerere University College, Uganda. Involved with the Ugandan Independence Movement, she worked for a national daily and was an active member of a University drama troupe that staged the first productions of Brecht, Ngugi Wa Thiongo and Wole Soyinka. She was at Somerville College, Oxford in the late 1960s.

Since 1973 Susie has been teaching at the Central Institute of English and Foreign languages, Hyderabad. Her book **The Sense of Performance: Studying the Post Artaud Theatre** analyses the language of performance in Beckett, Brecht and Genet.

Her political activity around women's issues brought her into *Stree Shakti Sanghatana*. A founding member of *Stree Shakti Sanghatana*, the group's campaigns and programmes in the seventies and eighties provided her with roots in Andhra Pradesh and made her part of the political life of the state. Susie's contribution to an increased understanding of socialist feminist perspectives in Hyderabad during this period has been significant. A co-author of **We Were Making History**, she has co-edited a collection of women's literature in two volumes, **Women Writing in India: 600 B.C. to the Early Twentieth Century**, a work acclaimed as making visible for the first time the contours of a veritable subcontinent of women writing and a major contribution to feminist research.

A founder member of *Anveshi Research Centre for Women's Studies*, her current research is broadly in the area of cultural theory and takes into account struggles around women's education, the medicalization of their bodies, the reconstruction of motherhood and looks at the ways in which gender has been articulated and institutionalized in this country over the last century. Susie's research interests, have grown out of her earlier work on women's literature and history. She is a scholar of international repute whose presence in the women's movement in Andhra lends it strength.


Susie
Tharu
(1943)

శారద. నటనలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నటులకు ఇచ్చే జాతీయ అవార్డుని మూడుసార్లు గెలుచుకున్న ఏకైక తెలుగునటి శారద. గుంటూరుజిల్లా తెనాలిలో పుట్టిన శారద అసలు పేరు సరస్వతి. పదమూడేళ్ళ వయసులోనే ఆమె పరుచూరి రాజారాం నాటకబృందంలో చేరి నాటకాలలో నటించారు. ఆంధ్రదేశంలో ప్రసిద్ధి పొంది, కొన్నివేల సార్లు ప్రదర్శింపబడిన 'రక్తకన్నీరు' నాటకంలో ప్రధాన పాత్ర ధరించటంతో శారద నటనకు మంచి గుర్తింపు వచ్చింది. వందకు పైగా ప్రదర్శనల్లో ఆమె ఆ పాత్రను ధరించి ఒప్పించారు. సినిమాలలో నటించాలనే ఆసక్తితో ఆమె నటనలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నారు. 'కన్యాశుల్కం' సినిమాలో బాలనటిగా పుత్తడిబొమ్మ పూర్ణమ నృత్య నాటికలో నటించారు. అన్నపూర్ణ సంస్థ నిర్మించిన "ఇద్దరు మిత్రులు" సినిమాలో శారదకు మంచి పాత్ర దొరికినా చాలా సంవత్సరాలపాటు ఆమె ప్రతిభకు తగిన అవకాశాలు రాలేదు.

తెలుగు సినిమాలలో సహాయ పాత్రలకో, హాస్య పాత్రలకో, పరిమితమై పోతుందనుకున్నపుడు శారదకు మలయాళ సినిమా రంగంలో మంచి అవకాశాలు దొరికాయి. 'ఇన్‌ప్రావగళ్' అనే చిత్రంలో సత్యన్, ప్రేమ్‌నజీర్‌లతో సమానస్థాయిలో నాయికగా నటించటంతో మలయాళ చిత్రసీమలో, శారదకు స్థిరమైన స్థానం దొరికింది. 'తులాభారం' చిత్రంలో ఆమె ప్రదర్శించిన అసమాన నటనకు శారద మొదటిసారి 'ఊర్వశి' అవార్డు అందుకొన్నారు. దానితో భారతదేశమంతా శారదను గుర్తించింది. 'తులాభారం' ను తెలుగులో తిరిగి నిర్మించటంతో తెలుగు సినిమాలలో తిరుగులేని స్థానం దొరికింది. 'తులాభారం' సినిమాను ఎన్ని భాషలలో నిర్మిస్తే అన్ని భాషలలోనూ శారదే కథానాయికగా నటించారు. 'స్వయంవరం' అనే మలయాళీ చిత్రంలో 'నిమజ్జనం' అనే తెలుగు చిత్రంలో ఆమె నటనకు మళ్ళీ రెండుసార్లు 'ఊర్వశి' అవార్డుని అందుకున్నారు.

'ఊర్వశి' అనే చిత్రంలో కురూపిగా నటించి ప్రేక్షకులను మెప్పించారు. 'కాలంమారింది', 'జీవితం', 'అమాయకురాలు', 'బలిపీఠం', 'స్వాతి' మొదలైన చిత్రాలలో శారద నటన తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకొంది. శారద పేరునూ, ఆమె ధరించిన పాత్రపేరునూ సినిమాలకు పేర్లుగా పెట్టటం ఆమెతోనే మొదలయింది. లాయర్‌గా, డాక్టర్‌గా, జడ్జీగా, పంచాయితీ సర్పంచ్‌గా, కలెక్టర్‌గా శారద ధరించిన పాత్రలు ఆమెకు నటిగా పేరుతెచ్చి పెట్టటమే కాకుండా మహిళా ప్రేక్షకులను ప్రభావితం చేశాయి. ఒక అధికారంతో వ్యక్తిత్వాన్ని ప్రదర్శించే పాత్రలు దొరకటం వల్ల శారద సంభాషణలు పలికే తీరుకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది.

సినీ జీవితంతో పాటు రాజకీయ జీవితాన్ని కూడా ఎంచుకోవటం శారద ప్రత్యేకత. తెనాలి నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారు. నటనకు వినియోగించే సమయాన్ని తగ్గించుకుని రాజకీయాలలో పాల్గొంటున్నారు. అనేక సంస్థలు ఆమెను సత్కరించాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆమెకు 'గౌరవ డాక్టరేట్' ఇచ్చి గౌరవించింది.

Sarada. Born "Saraswati" in Tenali, in Guntur District, Sarada joined the *Paruchuri Rajaram Drama Troupe* and began to act at the age of thirteen. She gained recognition as a stage actress with her lead role in **Raktakanniru**, which ran all over Andhra for several thousand performances.

Deciding to enter films, she trained as an actress. She had a child's role in the film **Kanyasulkam**. Although she had a good part in Annapurna Films' **Iddaru Mithrulu** it was a while before she won true recognition. When she was still confined to humorous and supporting roles, her break came with a heroine's role in **Inpravagal** a Malayalam film along with Satyan and Prem Nazir.

Sarada shot into fame as a good actress in Malayalam Cinema. Her brilliant performance in **Tulabharam**, which earned her her first "Urvashi Award", and brought her national recognition, was produced in several languages with Sarada as the heroine each time. She won the "Urvashi Award" for her performance in two more films, **Swayamvaram** in Malayalam and **Nimajjanam** in Telugu, making her the only actress to have won the "Urvashi Award", a national award for excellence in acting three times.

She acted the part of a disfigured woman in **Urvashi** moving her audience to tears. Her performance in films like **Kalam Marindi**, **Jeevitham**, **Amayakuralu**, **Balipeetham** and **Swati** earned a permanent place in the hearts of Telugu filmgoers. Her performances as a lawyer, doctor, sarpanch, judge and collector not only earned her a reputation but also provided role models for women in the audience. She was particularly good in her depiction of people in authority. She later chose a political career and was elected from the Tenali Constituency to Parliament. Diverting some of her time from films she is now active in politics. She has been honoured by several institutions. The Potti Sriramulu Telugu University awarded her an honorary doctorate.

SARADA
(1945)



పంచాది నిర్మల. శ్రీకాకుళోద్యమాన్ని తల్చుకోగానే తలపుకొచ్చేపేరు పంచాది నిర్మల. నిర్మల శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకాలోని కావలి అనే గ్రామంలో జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. నిర్మల వివాహం పంచాది కృష్ణమూర్తితో జరిగింది. ఈయన కమ్యూనిస్టు పార్టీలో పనిచేసేవాడు. నిర్మల ఆయన ప్రోత్సాహంతో చదువుకుని రాజకీయాలపట్ల ఆసక్తిని పెంచుకున్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు, ఆ పార్టీ పనిపద్ధతులను ఆసక్తితో గమనిస్తూ అవగాహన పెంచుకున్నారు.

వివాహమయ్యాక సోంపేటకు దగ్గరగా ఉన్న బొడ్డపాడులో వుంటూ ఆ గ్రామ ప్రజలతో స్నేహసంబంధాలను పెంచుకున్నారు. ఆ గ్రామంలో, చుట్టు పక్క గ్రామాలలో స్త్రీలు తమ సమస్యలు చెప్పుకోవటానికీ, అవసరమైన సలహాలు పొందటానికీ నిర్మల దగ్గరకు వచ్చేవారు.

1967లో సాధారణ ఎన్నికల సమయంలో కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మహిళా సంఘాలను ప్రచారం కోసం నియోగించింది. ఆ మహిళా సంఘ నాయకురాలిగా నిర్మల నిర్విరామంగా పనిచేశారు. భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు స్త్రీలపై చేసే లైంగిక అత్యాచారానికి వ్యతిరేకంగా, నిర్మల, ఇతర మహిళా నాయకులు కలిసి చేపట్టిన కార్యక్రమాలు మహిళా సంఘంలోకి స్త్రీలు అధిక సంఖ్యలో వచ్చేందుకు కారణమయ్యాయి. నిర్మల నాయకత్వంలోని మహిళా సంఘం అత్యాచారాలను ఎదుర్కొనే ధైర్యాన్ని స్త్రీలకిస్తూ వారిని సంఘటిత పరిచింది.

1968 నవంబర్ 24న పంచాది నిర్మల నాయకత్వంలోని దళం కాశిబుగ్గ దగ్గర గరుడభద్ర గ్రామంలో ఒక ధనిక భూస్వామి పంటను కోసి తిరుగుబాటుని ప్రారంభించింది. ఆ తర్వాత గిరిజన మహిళా సంఘాల నిర్మాణంలో ఆమె నిమగ్నమయ్యారు. ఈ గిరిజన మహిళా సంఘాలు స్త్రీలను సమావేశాలు, ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలు, సమ్మెలు మొదలైన కార్యక్రమాలలో పాల్గొనేలా చైతన్య పరిచేవి. ఉద్యమం తీవ్రం కావటంతో నిర్మల గెరిల్లా దళంలో చేరారు. భూస్వాములపై, వడ్డీ వ్యాపారస్తులపై దాడులు చేయటం, వారి ఆస్తులు స్వాధీనం చేసుకోవటం, ప్రామిసరీ నోట్లు తగలబెట్టటం, ప్రజా కమిటీలు, ప్రజా కోర్టులు ఏర్పరచటం వంటి పనులతో నిర్మల శ్రీకాకుళ గిరిజనోద్యమంలో విడదీయరాని భాగమయ్యారు.

1969వ సంవత్సరం మే నెలలో నిర్మల భర్త పంచాది కృష్ణమూర్తిని పోలీసులు చంపేశారు. అది నిర్మలకు తట్టుకోలేని దెబ్బ అయింది. కొద్దికాలం అన్ని పనులనుంచీ దూరంగా, మానసిక అశాంతితో గడిపారు. ఆ తరువాత పార్టీ కోరిక, తన పునరాలోచనలతో పిల్లలిద్దరినీ తలిదండ్రుల దగ్గర వదిలి, తాను దళనాయకురాలిగా పనిచేయటం మొదలు పెట్టారు. వర్గశత్రు నిర్మూలనా కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. ఆ ప్రాంతంలో భూస్వాములకూ, వడ్డీ వ్యాపారస్తులకూ పంచాది నిర్మల సింహస్వప్నంగా ఉండేది. ఆమె పేరు వింటేనే భయపడిపోయేవారు. ఐతే కొద్ది నెలలలోనే ఆమెను పోలీసులు పట్టుకున్నారు. సుబ్బారావు పాణిగ్రహి, అంకమ్మ, సరస్వతి, సాహులతోపాటు ఒక చోట నిద్రపోతున్న నిర్మలను పోలీసులు పట్టుకుని హింసించారు. అదేరోజు రంగమోటియా కొండలలోకి తీసుకెళ్ళి కాల్చి చంపారు. అప్పటికి ఆమె వయసు 22 సంవత్సరాలు. ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు ఆమెను వీరవనితగా కీర్తిస్తూ ఆమె కథలను చెబుతుంటారు.

Panchadi Nirmala. The name that instantly springs to mind when you think of the Srikakulam struggle is Panchadi Nirmala. Born in Kavali a village in Palkonda taluk of Srikakulam, Nirmala married Panchadi Krishnamurti who used to work in the Communist Party. Encouraged by her husband, she began to take an interest in politics. Keenly observing Communist philosophy and its practice, Nirmala's political consciousness grew steadily.

After marriage she moved to Boddapadu near Sompeta and began to establish friendly relations with the village community. The women from that village and the surrounding villages began to come to Nirmala to discuss their problems and seek her advice.

In 1967 the Communist Party (Marxist) directed the mahila sanghas to take up electioneering work. Nirmala worked ceaselessly taking leadership of the mahila sanghas. The fact that Nirmala and other women leaders raised the issue of sexual exploitation by landlords and moneylenders brought large numbers of women into the movement. Nirmala's leadership provided the mahila sangham the impetus to confront atrocities they faced and end them.

On the 24 November 1968 the dalam led by Panchadi Nirmala harvested a field belonging to a rich landlord in Garudabhadra, a village near Kasibugga. This was the beginning of the revolt. After this Nirmala was completely involved in organising tribal women. The tribal women's sanghas were instrumental in raising political awareness to the extent of bringing women together in meetings, protest marches, conferences and strikes. As the movement entered a more acute phase Nirmala joined a guerilla dalam. She became an inseparable part of the Srikakulam tribal movement from this moment raiding the houses of landlords and moneylenders, destroying promissory notes, setting up people's committees and people's courts.

In May 1969, Nirmala's husband Panchadi Krishnamurti was killed by the police. This was a severe blow to Nirmala and she withdrew from all political activity, her peace of mind shattered. In a short while she came to terms with herself and in response to the party's request she left her two children with her parents and plunged into the struggle leading a dalam. She intensified the party programme of annihilation of the class enemy. The landlords and moneylenders of the area trembled at the mention of Nirmala. In a few months the police caught her when she was asleep along with Subbarao Panigrahi, Ankamma, Saraswati and Sahu. They tortured her and the same day shot her dead in the Rangamotiya hills. She was twenty-two years old then. To this day the people of that region remember her heroism and tell her story.

PANCHADI NIRMALA
(1947-1969)



చౌదరి సంపూర్ణమ్మ. శ్రీకాకుళం గిరిజనోద్యమంలో మైదాన ప్రాంతమైన ఉద్యానంలో మహిళలను సంఘటిత పరిచి పోరాటానికి సమాయత్తం చేసిన నాయకులలో చౌదరి సంపూర్ణమ్మ ఒకరు. ఈమె భర్త చౌదరి తేజేశ్వరరావు కూడా శ్రీకాకుళోద్యమ నాయకులలో ప్రముఖులు. సంపూర్ణమ్మ మహిళా సంఘాల బాధ్యత తీసుకుని పనిచేశారు. కొత్తూరు, బొడ్డపాడు గ్రామాలలో మహిళా సంఘాలు నిర్మించారు. కొంతకాలం గడిచి ఉద్యమం తీవ్రం కావటంతో పార్టీ ఆమెను ఏజన్సీ ప్రాంతానికి వెళ్ళమని ఆదేశించింది. పిల్లల్ని తన తలిదండ్రుల దగ్గర వదిలి ఆమె సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు.

భూస్వాములకు, వడ్డీ వ్యాపారస్తులకూ వ్యతిరేకంగా గిరిజనులను కూడగట్టి వారిమీద దాడులు చేయటంలో చౌదరి సంపూర్ణమ్మ పాల్గొన్నారు. గెరిల్లా దళ జీవితం అనేక కష్టాలతో కూడినది. భోజన సామాగ్రి, ఆహార పదార్థాలు, ఆయుధాలు మోసుకుంటూ ఒకచోటి నుంచి ఇంకోచోటుకి వేగంగా కదులుతూండాలి. దళం మీద శత్రువు దాడి జరగకుండా కాపలా కాయాలి. ఈ జీవితంలోని కష్టాలన్నిటినీ సంపూర్ణమ్మ అనుభవించారు. గెరిల్లా పోరాటమే కాకుండా గిరిజనులకు ఆరోగ్యం గురించీ, శుభ్రత గురించీ, పరిసరాల పరిశుభ్రత గురించీ బోధించేవారు. గిరిజనుల దయనీయ జీవితం ఆమెను కలతపెట్టింది. వర్గ శత్రు నిర్మూలన ద్వారా గిరిజన ప్రాంతాన్ని విముక్తం చేయాలనే ఆలోచన బలపడింది. కొన్ని వర్గశత్రునిర్మూలనా దాడులలో కూడా ఆమె పాల్గొన్నారు. పార్వతీపురం ఏజెన్సీలో తుంబలి గ్రామంలో భూస్వామి అయిన గుడ్ల సిద్ధాంతిని ఖతం చేసే దాడిలో సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

ఉద్యమం మీద ప్రభుత్వ నిర్బంధం తీవ్రమయ్యి ఎన్‌కౌంటర్లు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు సంపూర్ణమ్మను అరెస్టు చేశారు. ఆమెతో పాటు అరస్టయిన వారందరూ పురుషులు. పోలీసులు అందరినీ చిత్రహింసలు పెట్టారు. సంపూర్ణమ్మను పార్వతీపురం కుట్రకేసులో నిందితురాలిగా చేశారు.

సంపూర్ణమ్మ విశాఖపట్నం సెంట్రల్ జైల్లో ఎనిమిదేళ్ళు ఉన్నారు. జైల్లో రాజకీయ ఖైదీలా కాకుండా, మామూలు దొంగలను వుంచినట్లువుంచి ఆ సదుపాయాలనే యిచ్చారు. జైల్లో కూడా అనేక సమస్యల మీద ఆమె పోరాడారు. జైలు నుంచి విడుదలయ్యాక కొంత కాలానికి మార్క్సిస్టు లెనినిస్టు పార్టీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆ పార్టీ మహిళా విభాగానికి జిల్లా స్థాయి కార్యదర్శిగా ఉన్నారు.

Choudary Sampurnamma is one of the leaders responsible for bringing tribal women in the plains together in the struggle during the Srikakulam Girijan Movement in the plains. Her husband Choudary Tejeshwar Rao was one of the leading figures in the movement. Sampurnamma took the responsibility of organising the Mahila Sanghas in Kothuru and Boddepadu. As the struggle intensified, the party asked her to move to the agency area. Leaving her children in the care of her parents she chose the path of armed revolution. She organised tribals against landlords and moneylenders and led raids against them.

The difficulties of a guerilla life are many and Sampurnamma experienced them all. In addition to guerilla warfare she worked with the tribals educating them on health, cleanliness and care of the surrounding environment. She was so disturbed by the hardships the girijans suffered that she grew increasingly convinced of the need to liberate the tribal areas through a policy of annihilation of the class enemy.

As the state repression on the movement grew and death of activists in encounters increased Sampurnamma was arrested. The others arrested with her were all men. The police tortured all of them and named Sampurnamma an accused in the Parvathipuram Conspiracy Case. She was in Visakhapatnam Central Jail for eight years where she was treated not as a political prisoner but as an ordinary criminal. While in jail she fought over several issues. After her release from jail she resigned from the Marxist-Leninist Party and is currently an activist of Communist Party (Marxist) and the District Secretary of its Women's Wing.



CHOUDARY SAMPURNAMMA (1948)



లంక అన్నపూర్ణాదేవి. ఈమె కృష్ణాజిల్లా వెంట్రప్రగడలో జన్మించారు. ఈమె తల్లి మల్లాది సుబ్బలక్ష్మి సంగీత సాహిత్య విద్వాంసురాలు. ఆమె భారత రక్షణశాఖ సరిహద్దులలో ఏర్పాటుచేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులలో ఒకరిగా పనిచేశారు. తండ్రి క్రీడారంగంలో జాతీయ ఛాంపియన్ లంక లక్ష్మీనారాయణ. అన్నపూర్ణ తన ఆరవ ఏటనుంచీ శాస్త్రీయ నృత్యాన్ని నేర్చుకుంటూ ఏడేళ్ళ వయసునుండీ ప్రదర్శనలివ్వటం ప్రారంభించారు.

సంగీతంలో, నృత్యంలో సమాన ప్రావీణ్యత ఉన్న అన్నపూర్ణ తన పాట తనే పాడుకుంటూ కూచిపూడి సంప్రదాయ కట్టు ప్రకారం ప్రదర్శనలిచ్చిన నర్తకి, గాయని. ఈమె కొన్ని వందల నాట్య ప్రదర్శనలు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ ఇచ్చారు. సిద్ధేంద్ర కళాక్షేత్రం కూచిపూడిలో నాట్యశాస్త్రంలో పరిశోధన చేశారు. అతి చిన్నవయసులో సిద్ధేంద్ర కళాక్షేత్రం గుడివాడ శాఖకు నాట్యాచార్యులుగా, ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు పొందారు.

పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధసమయాలలో (1967,72) భారత రక్షణశాఖ వారి ఆహ్వానం మేరకు కోరాడ నరసింహారావుతో కలిసి నేఫా, లధక్ ప్రాంతాలలో జవాన్ల కోసం నెలల తరబడి నృత్యప్రదర్శనలు ఇచ్చారు. కోరాడ నరసింహారావుతో కలిసి భారతదేశమంతా నృత్యప్రదర్శనలిచ్చి జాతీయ రక్షణ నిధికి పదకొండు లక్షల రూపాయలు విరాళంగా సేకరించారు అన్నపూర్ణ.

అన్నపూర్ణ నాట్యానికి 1973వ సంవత్సరంలో పెద్ద విఘాతం కలిగింది. రైలు ప్రమాదంలో ఒక కాలు సగంవరకూ తొలిగించాల్సి వచ్చింది. ఆ సమయంలో అన్నపూర్ణ అనూహ్యమైన ధైర్య సాహసాలను ప్రదర్శించి, తను మళ్ళీ నృత్యం చేయాలనే దృఢ సంకల్పంతో వందకు పైగా ఆపరేషన్లు చేయించుకుని, కృత్రిమమైన కాలుతో 1974 నుంచి 82 వ సంవత్సరం వరకూ వెయ్యి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కాలులేని లోపాన్ని కృత్రిమమైన కాలుతో పూరించుకుని నృత్యం చేసిన మొదటి భారతీయ మహిళ లంక అన్నపూర్ణ. మోకాలికి కింద ఒక అంగుళం మాత్రమే మిగిలిన కాలుకి పి.టి.ఎస్, పి.టి.బి, ఉడెన్, ప్లాస్టిక్ మొదలైన కృత్రిమ కాలి నమూనాలు, నృత్యానికి పనికి వచ్చేలా తయారు చేయించుకోవటం కోసం తన రక్తాన్నీ, సమయాన్నీ, ధనాన్నీ ధారపోసి అనేక ప్రయోగాలు చేసి చివరకు విజయం సాధించారు. ఈమె తన కాలు మీద చేయించుకున్న ప్రయోగాల వల్ల, కృత్రిమ కాలు అవసరమైన వారికి తగిన నమూనాలు చేయటంలో ఒక సౌలభ్యం ఏర్పడింది. ఈ విషయంలో అన్నపూర్ణ చూపిన ధైర్యానికీ, పట్టుదలకూ వైద్యులీమెను సన్మానించారు.

కాలు కోల్పోయిన తర్వాత ఆమె వెంపటి చినసత్యం గారి ద్వారా నాట్యాచార్య కోర్సులో మరొకసారి ఉత్తీర్ణురాలయ్యారు. శాస్త్రీయ సంగీతంలో టెక్నికల్ బోర్డునుండి

LANKA ANNAPURNA DEVI
(1950)

Lanka Annapurna Devi was born in Ventrapragada in Krishna District. She began to learn classical dance from the age of six and began to perform from the age of seven. Equally proficient in music and dance, she was the first to sing and dance in pure Kuchipudi style. She gave over a hundred performances in Andhra Pradesh and other states winning acclaim. She was also engaged in research on Kuchipudi at the *Siddhendra Kalakshetram*. At a very young age she became a teacher and then Principal of *Siddhendra Kala Kshetram*, receiving the "Best Teacher Award" from the Andhra Pradesh Government.


A scholar in literature and music she organised cultural programmes for the Armed Forces through the Ministry of Defence. During the Indo Pak War, Annapurna Devi performed for the jawans for months on end in Ladakh and the North East Frontier Areas the at the invitation of the Defence Ministry. She gave performances with Korada Narasimha Rao all over the country collecting around eleven lakhs for the Defence Fund.

Calamity struck Annapurna in 1973 when she was in her prime. She lost a leg in a train accident. But with a courage that defies description Annapurna, in her determination to dance again went through a series of surgeries before she could dance with an artificial limb. She spent enormous energy, time and money experimenting with different materials to see which was best suited to dancing. As a result of her experiments the range of designs in artificial limbs increased helping many others who needed them. The medical profession honoured her for her determination.

After losing her leg she enrolled for a course in teaching dance with the help of Vempati Chinna Satyam and acquired a certificate from the Classical Music Technical Board and a diploma from the Andhra University. She gave about a thousand performances between 1974 and 1982. Annapurna was the first Indian woman to continue dancing with an artificial limb. She was an A Grade artiste in *Akashavani* and has danced on television both before and after the accident.

She is an examiner for the Kuchipudi Dance examinations and a member of the Dance Department Syllabus Committee for Andhra University and Nagarjuna University. Currently she works as the dance teacher in Ghantasala Venkateshwar Rao Music and Dance College. She has won several awards and titles in recognition of her merit. Sarvepalli Radhakrishnan, when he was President, conferred the title of "Natya Mayuri" on her. The Central Sangeet Natak Academy honoured her with the title "Kala Saraswati" and the State Sangeet Academy awarded her "Natyavidhushimani".

Annapurna Devi has knowledge of Ayurvedic medicine. She also likes to cook and experiment with new recipes. Deeply spiritual, she is committed to religious rites. When her father died she lit the pyre herself and performed all the Hindu orthodox ceremonies in place of a son, facing a lot of criticism for that act of defiance. Her greatest desire is to find a pupil who will inherit and preserve her Kuchipudi style and knowledge for future generations.




సర్టిఫికెట్, ఆంధ్రా యూనివర్సిటీ నుంచి డిప్లొమా పొందారు. ఆకాశవాణిలో 'ఎ' గ్రేడ్ ఆర్టిస్టుగా ఉన్నారు. దూరదర్శన్‌లో జాతీయ, ప్రాంతీయ కేంద్రాలనుంచి యాక్సిడెంట్‌కి ముందు, తర్వాత కూడా ప్రదర్శనలిచ్చారు.

ఈమె ఆంధ్రప్రదేశ్‌లో కూచిపూడి నాట్యపరీక్షకురాలిగా, ఆంధ్ర, నాగార్జున విశ్వవిద్యాలయాలలో సంగీత నాట్య విభాగాల సిలబస్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం అన్నపూర్ణ ప్రభుత్వ ఘంటశాల వెంకటేశ్వరరావు సంగీత నృత్య కళాశాలలో కూచిపూడి నాట్యశిక్షకురాలిగా పనిచేస్తున్నారు. ఈమె ప్రతిభకు ఎన్నో బహుమతులు, బిరుదులు లభించాయి. భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈమెకు 'నాట్యమయూరి' బిరుదునిచ్చారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ 'కళాసరస్వతి' బిరుదుతో సత్కరిస్తే, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ 'నాట్యవిదుషీమణి'గా గౌరవించింది. అనేక కళా సాంస్కృతిక సంస్థలీమెను పలుమార్లు సత్కరించాయి.

అన్నపూర్ణకు ఆయుర్వేద వైద్యంలో ప్రవేశం ఉంది. వంట చేయటం, కొత్త వంటకాలలో ప్రయోగాలు చేయటం అంటే ఇష్టం. ఆధ్యాత్మిక వ్యాసంగంలోనూ ఆసక్తి. అన్నపూర్ణ తండ్రి మరణించినపుడు స్మశానానికి వెళ్ళి తండ్రికి తలకొరివి పెట్టి హిందూ మతాచారం ప్రకారం సంవత్సరంపాటు కొడుకు చేయవలసిన కర్మకాండలన్నీ తానే చేసిన సాహసి. ఆ సాహసం చేసినందుకు చుట్టూఉన్న సమాజం పెట్టె కష్టాలన్నీ ఎదుర్కొన్నారీమె.

I. ROSAMMA
(1950)



ఐ. రోశమ్మ. 1992వ సంవత్సరంలో జరిగిన సారా వ్యతిరేకోద్యమంలో నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామంలో స్త్రీలకు రోశమ్మ నాయకత్వం వహించారు. ఆ గ్రామంలో సారా సమస్య ఎక్కువగా వుంది. అక్షరజ్యోతి కార్యక్రమాలలో ఆ ఊరి స్త్రీలు "సిరిపురం సీతమ్మ" కథ చదివారు. ఆ కథలో సీతమ్మ తన ఊరి స్త్రీలందరినీ కూడగట్టి ఊర్లోకి సారా రాకుండా చేయగలుగుతుంది. ఆ పాఠం చదువుకున్న రోజులలో దూబగుంటలో ఒక సభ జరగటం, తాగి వచ్చిన మగవాళ్ళు ఆ సభలో అల్లరి చేయటం చూసి, రోశమ్మ తన తోటి స్త్రీలతో, ఊరిలో అల్లర్లు లేకుండా ఉండాలంటే సారాను ఊరి నుంచి తరిమెయ్యాలని మాట్లాడారు.


ఆ విషయం అక్షరజ్యోతి తరగతులలోనే కాకుండా పనిచేసుకునే స్థలాల్లో, పొలాల్లో కూడా రోశమ్మ తోటిస్త్రీలతో మాట్లాడారు. గ్రామానికి కల్లు, సారా రానివ్వవద్దని నిర్ణయించుకున్నారు. సారా తెచ్చిన వారిని అడ్డగించి ఆ కల్లూ, సారా పారబోసేస్తే మీకు రావలసిన డబ్బు మేమిస్తామని చెప్పారు. ఇళ్ళల్లో మగవారిని సారా తాగవద్దని కఠినంగా హెచ్చరించారు. సారా వాహనాలు తమ గ్రామంలోకి రాకుండా రాత్రింబవళ్ళూ కొన్ని నెలలపాటు కాపలా కాశారు. ఆ సంగతి పత్రికలలో రావటం, అధికారులు వాళ్ళ గ్రామానికి వచ్చి, రోశమ్మనూ, ఇతర స్త్రీలనూ ప్రశంసించటం, ఇవన్నీ రోశమ్మకు తాను చేస్తున్న పని మంచిదనే అభిప్రాయాన్ని కలిగించాయి.

సారా వేలంపాటలకు వ్యతిరేకంగా నెల్లూరులో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆ జిల్లాలో వేలంపాటను స్త్రీలందరూ కలిసి ఆపేశారు. ఈ పోరాటం గురించి రోశమ్మ "ఏమనిపించిందా మంచి అనిపించింది. ఒక కష్టం తీరిపోయింది గదా అనిపించింది. సీకటి పోయి ఎలుతురు వచ్చినట్టుంది మాకు. అందరం కలిసి చేశాం. సరే అది ఒక దారికి వచ్చింది. అన్ని వాగులూ పెద్దవాగులో కల్సినట్టు. ఇంకా చెయ్యాలని ఎందుకు లేదు ఉంది. సీకటి పోయి ఎలుతురొచ్చిందనటంలా. ఇన్ని రోజులూ అట్టా లేదుగా. పని కాడ్నించి అటే పోయి సుక్కేసుకు రావటమాయె. ఆనందంగా ఉందమ్మ ఇప్పుడు", అన్నారు.

ఈ ఉద్యమం ఆంధ్రదేశమంతా వ్యాపించినపుడు రోశమ్మ ఎన్నో ప్రాంతాలకు వెళ్ళి సభలలో మాట్లాడారు. హైదరాబాదు వచ్చి ప్రదర్శనల్లో పాల్గొన్నారు. స్త్రీలు చేసిన ఈ ఉద్యమంతో ప్రభుత్వం చాలా ఇరకాటంలో పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఓడిపోయింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం మద్యనిషేధాన్ని ప్రకటించింది. రోశమ్మకు ఆంధ్రదేశంలో చాలా చోట్ల సన్మానాలు జరిగాయి. ఉషాకిరణ్ మూవీస్ వారు తీసుకొచ్చిన సారా వ్యతిరేక పాటల క్యాసెట్లను హైదరాబాదులో జరిగిన పెద్ద సభలో రోశమ్మ ఆవిష్కరించారు. ప్రభుత్వం కొద్ది నెలలలోనే సారామీద నిషేధాన్ని ఎత్తేసినపుడు ఏర్పడిన 'సంపూర్ణ మద్య నిషేధ సమితి'లో రోశమ్మ పనిచేశారు. మద్య నిషేధాన్ని అమలు చేయమని ప్రభుత్వాన్ని రకరకాల పద్ధతుల్లో డిమాండ్ చేశారు. 1999లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో గుంటూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం దూబగుంటలో వ్యవసాయం చేస్తూ ఉన్నారు.

I. Rosamma led the women of Doobagunta village in Nellore District during the Anti Arrack Movement in 1992. Alcoholism was in the village was in the village brought with it with severe problems.

As part of the "Aksharajyoti" programme, the women of that village read the story "Siripuram Sitamma" which tells of a woman who brought the village women together and stopped arrack entering the village. Around this time a meeting held in Doobagunta was disrupted by drunken men in the village. Rosamma angered by this disturbance began to discuss ways of dealing with this nuisance in the literacy class, in the fields and at places where women gathered to work. The women decided that they would not allow toddy or arrack to enter the village. They warned the men at home of severe consequences if they



continued to drink. They guarded the village night and day for months on end not allowing arrack carriers to enter the village. This news hit the press and officials and other dignitaries began to come to the village to congratulate Rosamma and her friends. This encouragement convinced the women that they were doing the right thing. Rosamma, along with the women in her village, participated in the protest against the arrack auctions in Nellore and succeeded in stopping **the auction of liquor contracts**.

About the struggle Rosamma says,

"*It felt good. Like our trouble was gone. Like the light had come after darkness. All of us joined together and brought it to an end. All the little streams flowed together to join the large stream. It was not like this before. I want to do more. It fills me with joy*".

When the movement spread all over Andhra Pradesh, Rosamma travelled to each region speaking at meetings exhorting women to join the struggle. She participated in protests at Hyderabad.

This struggle by the women of Andhra Pradesh put the Government in a fix. The Congress government lost the elections and the Telugu Desam Party came to power on a promise of prohibition. Rosamma was honoured all over Andhra Pradesh. When the Telugu Desam Government lifted prohibition, Rosamma worked on the **Total Prohibition Committee**, organising several appeals and demands to impose prohibition. In 1999 she contested the general elections to the Legislative Assembly from Guntur and lost. She has now gone back to working on her land at Doobagunta.

శాంతా సిన్హా రంగారెడ్డి జిల్లాలో 500 గ్రామాలకు చెందిన లక్షమంది పిల్లలు తాము చేసే చాకిరి నుండి విముక్తమై చదువుకునేందుకు పాఠశాలల్లో చేరారు. రంగారెడ్డి జిల్లాలోని 168 గ్రామాలలోని బాల కార్మికులు సుమారు 18,000 మంది, బ్రిగేడ్ క్యాంపులలో ఉండి పాఠశాలలో చేరేందుకు అవసరమైన శిక్షణ పొందుతున్నారు. ఈ పని శాంతాసిన్హా కార్యదర్శిగా, కోశాధికారిగా ఉన్న మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ చేస్తున్నది.

ప్రస్తుతం హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న శాంతాసిన్హా నెల్లూరులో జన్మించారు. వారిది పెద్ద ఉమ్మడి కుటుంబం. ఆమె తాత మామిడిపూడి వెంకటరంగయ్య పేరొందిన చరిత్రకారుడు, విద్యావేత్త. ఆమె నాయనమ్మ నెల్లూరులో షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల బాలికల కోసం ఒక వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్.ఏ చేసిన శాంత, జవహర్‌లాల్ నెహ్రు విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి చేశారు. 1976వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా చేరారు. తర్వాత హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయంలో చేరి శ్రామిక విద్యాపీఠానికి డెప్యుటేషన్ మీద వెళ్ళారు.

వెట్టి చాకిరి చేస్తున్న పిల్లల గురించి సర్వే చేసిన శాంత, బాల కార్మిక వ్యవస్థకు బీదరికమే కారణమని గ్రహించారు. 1981వ సంవత్సరంలో సాంఘిక మార్పు తీసుకురావటానికి సంబంధించిన అంశాల గురించిన పరిశోధనా సంస్థగా ప్రారంభమైన మామాడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్, ప్రస్తుతం బడికి వెళ్ళని పిల్లలందరూ బాలకార్మికులేననే విశ్వాసంతో, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించటానికీ, పాఠశాల విద్యను విశ్వజనీనం చేయటానికీ, గ్రామీణ ప్రజల సామర్థ్యాన్ని పెంచటానికీ కృషి చేస్తోంది.

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపి, బాలల విద్యకోసం ఆమె చేస్తున్న కృషికి గుర్తింపుగా 1998వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. అదే సంవత్సరంలో శాంతాసిన్హా 'అల్బర్ట్ శంకర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎవార్డు'ని కూడా పొందారు.

Shantha Sinha. A hundred thousand children from 500 villages in Telangana have been withdrawn from work and enrolled into schools. Nearly 168 villages in Ranga Reddy District have become free from child labour and nearly 18,000 child labourers have been put through "bridge camps" to equip them for the regular schools. This is the work of the Mamidipudi Venkatarangayya Foundation, which Shanta as Trustee and Secretary has conceived and taken forward with her team.

Currently a Professor of Political Science in the University of Hyderabad, Shantha was born in Nellore in a large joint family. Shantha's grandfather, M. Venkatarangayya, was an eminent historian and educationist. Her grandmother set up a hostel in Nellore for Scheduled Caste girls. Graduating from Osmania University, Shanta did her Ph.D from Jawaharlal Nehru University and began to teach in Osmania University in 1976.

She joined the Central University of Hyderabad and then went on deputation to the Shramik Vidyapeeth. She conducted a survey on children in bonded labour and felt that it was not only poverty that caused child labour. Adopting the definition that 'every child out of school is a child labourer' the M.V. Foundation, which was set up in 1981 as a research institution on issues related to social change, is today building the capacities of rural communities, abolishing child labour and universalising school education.

Shantha Sinha was awarded the "Padmasri" by the Indian Government in 1998 in recognition of her service to the cause of children's education and eradication of child labour. She received the "Albert Shankar International Education Award" in 1998.



SHANTHA SINHA
(1951)

పావలా శ్యామల. ఈమె అసలు పేరు నేతి శ్యామల. "పావలా" నాటకంలో ఆమె అద్భుతంగా నటించటంతో, ప్రేక్షకులు ఆమెను ఆ నాటకంతో గుర్తించి 'పావలా శ్యామల'గా పిలుస్తూ వచ్చారు. ఆమెకు ఆ పేరు స్థిరపడిపోయింది.

శ్యామల గుంటూరుజిల్లా అమరావతిలో పుట్టారు. చదువుకూడా అమరావతి హైస్కూల్‌లోనే జరిగింది. తండ్రి వ్యాపార రీత్యా ఆయనతో పాటు శ్యామల కూడా గుంటూరు, ఏలూరు, బెజవాడ మొదలైన ఊర్లు మారుతూ వచ్చారు. గుంటూరులో ఉన్నపుడు అక్కడ మహిళా సంఘాలకు, లయన్స్ క్లబ్‌కు నాటకాలు రాసి, తనే దర్శకత్వం వహించి నటించేవారు. అవన్నీ చిన్నతనపు ఔత్సాహిక ప్రదర్శనలు. శ్యామలకు పదమూడేళ్ల వయసులో (1964) వివాహమయింది. రెండేళ్ళలో ఆయన యాక్సిడెంట్‌లో మరణించటంతో, ఇద్దరు పిల్లలతో శ్యామల జీవితం ప్రశ్నార్థకం అయింది. ఆ ప్రశ్నకు సమాధానంగా శ్యామల నటనను వృత్తిగా స్వీకరించారు.

మొదటిసారి విశాఖపట్నంలో కె. వెంకటేశ్వరరావు దర్శకత్వంలో 'దొంగాటకం' అనే నాటకంలో నటించే నాటికి శ్యామలకు పదిహేడేళ్ళు. ఆనాటకంలో ఉత్తమనటిగా బహుమతి పొందిన శ్యామల ఆ తర్వాత మొత్తం రెండువేల ఐదువందలసార్లు ఉత్తమనటిగా బహుమతి పొందారు. ఆమె రెండవ నాటకం "పావలా". అప్పట్నించీ పావలా శ్యామల అయిన ఆమెతో ఆ నాటకం ఐదువందల ప్రదర్శనలు పూర్తిచేసింది. ఆ పాత్రకు ప్రేక్షకులనుండి వచ్చిన ఆదరణ అనూహ్యం. ప్రేక్షకుల నుండి ఎన్నో బహుమతులు వచ్చేవి. ఆమె పలికే సంభాషణలకు చప్పట్లతో హాలంతా మారుమోగేది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆ నాటకాన్ని ప్రదర్శించారు. ఆ తరువాత శ్యామల 'కొడుకు పుట్టాల', 'ఒక దీపం వెలిగింది', 'మంచుబొమ్మలు', 'భయం' 'నిర్మానుష్యం' వంటి ఎన్నో నాటకాలలో నటించారు.

'పావలా' నాటకం తర్వాత ఆమె కంత పేరు తెచ్చిన మరో నాటకం 'రసరాజ్యం'. ఈ నాటకాన్ని వందసార్లు ప్రదర్శించారు. పాత్రలో తేలికగా లీనం కావటం, నటనలో కృత్రిమత్వపు ఛాయలు లేని వాస్తవికతను ప్రదర్శించటం, వాచికంలో సౌలభ్యం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. సాత్విక భావ ప్రకటనలో సమకాలీన నాటకరంగంలో ఆమెకు సాటిలేరు. చిన్నపాత్ర ధరించినా ఆ పాత్రకు ఒక గుర్తింపు వచ్చేలా చేయగల శక్తి శ్యామలకుంది. ఈమె రచయిత్రి కూడా. నాటికలు రాశారు. సంభాషణలు అప్పటికప్పుడు ఆసువుగా అల్లి చెప్పగలగటం ఈమె ప్రత్యేకత. అలహాబాదులో 20 భాషల నాటక పోటీలు జరిగినపుడు శ్యామలకు బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా బహుమతి వచ్చింది. సంభాషణలు పలికే తీరుకి ప్రత్యేక బహుమతులు వచ్చాయి. 1974వ సంవత్సరంలో రాజమండ్రి లలితకళా పరిషత్తులో 'మహానటి కన్నాంబ అవార్డు' అందుకున్నారు. గుంటూరు కళా పరిషత్ వారు "కళాజ్యోత్స్న" అనే బిరుదిచ్చి గౌరవించారు. నాగభైరవ వారి పాలెంలోని కాకతీయ కళా పరిషత్ వారు శ్యామలను "విశిష్ఠవ్యక్తి" అవార్డుతో 1991వ సంవత్సరంలో గౌరవించారు.

శ్యామల 'దండోరా', 'చీమలదండు' మొదలైన సినిమాలలో కూడా నటించారు. ప్రస్తుతం సినిమాలలో, టి.వి. చిత్రాలలో కూడా నటిస్తున్నారు.

Pavala Syamala. Born in Amaravati in Guntur district, Neti Syamala finished her schooling there. Her father being in trade, she kept moving with him through Guntur, Eluru, Bezwada and other towns. When she was in Guntur she used to write plays for Women's Organisations and Lions' Clubs directing and acting herself. These were products of youthful enthusiasm. She was married in 1964 and just two years later her husband died in an accident leaving her to fend for herself and her two children. It was for a livelihood that Syamala had to take to acting as a profession.

She first acted in **Dongatanam** directed by K. Venkateshwar Rao when she was seventeen years old. She won the "Best Actress Prize" for her performance and went on to win a total of two thousand five hundred "Best Actress Awards".

Her next play was **Pavala** in which she appeared in five hundred performances. The ovations she received were unprecedented and the audience showered gifts on her. The applause she drew for her dialogues was thunderous and the play was performed all over the country. Nethi Syamala's exquisite performance in the play **Pavala** earned her the sobriquet "Pavala Syamala".

Syamala then acted in several plays like **Koduku Puttala, Oka Deepam Veligindi**, and **Manchu Bommalu.** After **Pavala**, the play that brought her fame was **Rasarajyam,** which ran to a hundred performances.

Syamala's acting was distinguished by the way she merged with her characters, her realism, integrity of performance and her clear delivery of dialogues. Her controlled and finely nuanced portrayals are unparalleled on the stage today. Syamala could bring accolades even to the smallest part.

A writer, she has written plays and can compose and string dialogues together on the spot. She won the "Best Character Actress Prize" in a competition of plays in twenty languages held in Allahabad. She has won prizes for her delivery of dialogues. She was awarded the "Mahanati Kannamba Award" by the Rajamundry Lalita Kala Parishad in 1974. The Guntur Kala Parishad conferred the title of "Kala Jyotsna" on her. The Kakatiya Kala Parishad in Nagabhairavipalem gave her the "Vishishta Vyakti" Award in 1991. Syamala has acted in films like **Dandora** and **Chimala Dandu.** Currently she acts in films and television serials.



PAVALA SYAMALA
(1951)



జంధ్యాల కామేశ్వరి. రాజమండ్రిలో ఒక ధనిక బ్రాహ్మణకుటుంబంలో పుట్టిన కామేశ్వరి బాల్యమంతా చీకూ చింతా లేకుండా సకల సౌకర్యాలతో గడిచింది. అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించి హైదరాబాదు వచ్చి, హైదరాబాదు విశ్వవిద్యాలయంలో చేరి స్త్రీ శక్తి సంఘటనలో భాగమయ్యారు. స్త్రీశక్తి సంఘటన, యూనివర్సిటీ జీవితం, ఈ రెండింటి కారణంగా కామేశ్వరి ఆలోచనల్లో, ప్రాపంచిక దృక్పథంలో జండర్ దృష్టి ఏర్పడింది. భారతదేశపు స్థితిగతుల గురించీ, బీదరికం గురించీ సీరియస్‌గా ఆలోచించటం మొదలుపెట్టారు.

స్త్రీశక్తి సంఘటన ప్రభావం కామేశ్వరిపై చాలా ఉంది. సాంఘిక సమస్యలలో పాల్గొనటంలో మొదటి పాఠాలు స్త్రీశక్తి సంఘటనలో పనిచేయటం వల్లే నేర్చుకున్నానంటారు కామేశ్వరి. స్త్రీశక్తి తయారు చేసి ప్రదర్శించిన వీధినాటకాలలో నటించటం ఆమెకు ఎంతో ఇష్టంగా ఉండేది.

1996 లో కామేశ్వరి హైదరాబాదు విశ్వవిద్యాలయాన్ని ఒదిలి మహిళా సమాఖ్యలో చేరాలనే నిర్ణయం తీసుకున్నారు. "మహిళా సమాఖ్యలో పనిచేయటంవల్ల నేనెప్పుడూ ఊహించని రీతిలో స్త్రీల జీవితాలను అర్థం చేసుకునే అవకాశం కలిగింది. గ్రామీణ పేద మహిళలకున్న అపారమైన శక్తినీ, జీవితంపై వారికున్న ఆశనూ, జీవితాన్ని మార్చుకోవాలనే పట్టుదలనూ చూడటం మర్చిపోలేని గొప్ప అనుభవం" అంటారు కామేశ్వరి. 1996 నుండీ ఇప్పటివరకూ మహిళా సమాఖ్యకు కన్సల్టెంట్‌గా ఉన్నారు. మహిళా సమాఖ్య ఎనిమిది రాష్ట్రాల్లో వున్న 7,400 గ్రామాలలో స్త్రీల అభివృద్ధి కోసం, విద్యకోసం తీసుకున్న జాతీయ కార్యక్రమం. అది కేంద్ర విద్యాశాఖతోకలసి, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది.

కర్నాటక, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, అస్సాం, కేరళ రాష్ట్రాలలో మహిళా సమాఖ్య కార్యక్రమాలను ప్లాన్ చేయటం, అమలు పరిచే వ్యూహాలను ఎన్నుకోవటం, శిక్షణ ఇవ్వటం, సరిగా పనిచేసేలా అజమాయిషీ చేయటం, ఎట్లా పని చేస్తున్నదీ పరీక్షించటం, దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆలోచించటం

KAMESHWARI JANDHYALA (1951)

వీటన్నిటిలో జాతీయ ప్రాజెక్టు డైరెక్టర్‌కు రిసోర్స్ సపోర్టును అందించే పనిని కామేశ్వరి నిర్వహిస్తున్నారు. తొమ్మిదవ ప్రణాళికా కాలంలో మహిళా సమాఖ్య స్కీముని తయారు చేయటంలో భాగమయ్యారు. మహిళా సమాఖ్య పనితీరుని పరీక్షించిన ఇండో-డచ్ గ్రూపుని కోఆర్డినేట్ చేశారు. 1998 వ సంవత్సరంలో భారతదేశంలో బాలికల విద్య గురించి కంట్రీ పేపర్ తయారు చేశారు. మహిళా సమాఖ్య కార్యక్రమాలను డాక్యుమెంట్ చేయటం, సంఘ సభ్యులైన పద్నాలుగు వందలమంది మహిళలతో జాతీయ సంఘమిత్ర వర్క్‌షాపు ఏర్పాటు గురించి ఆలోచించటం వంటి కార్యభారాలనెన్నింటినో మోస్తున్నారు కామేశ్వరి. 1992 వ సంవత్సరం నుంచీ 96 వరకూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్యకు ప్రోగ్రాం డైరెక్టర్‌గా ఉండి ఆ కార్యక్రమాలను ప్రారంభించారు.

అనేక సాంఘిక అభివృద్ధి ప్రాజెక్టులలో భాగమయ్యారు. అనేక జర్నల్స్‌లో ఈమె వ్యాసాలు ప్రచురితమయ్యాయి.

Kameshwari Jandhyala. Born in a wealthy Brahmin family in Rajahmundry, Kameshwari Jandhyala's childhood passed placidly without a ripple or disturbance. Returning from the United States after her studies, she joined the University of Hyderabad as a teacher and became part of *Stree Shakti Sanghatana.*

With her involvement in Stree Shakti and her life in the University, she began to think seriously about the social conditions in India and about poverty. Kameshwari feels that *Stree Shakti Sanghatana* was a strong influence on her, teaching her her first lessons on working on social issues. Participating in the street plays of *Stree Shakti Sanghatana* was a delight. "*My association with Stree Shakti has been a cardinal influence. My first lessons in engaging with social issues were with Stree Shakti. I enjoyed the street plays. I felt I had a flair for them.*"

Kameshwari then decided to move from teaching at the Hyderabad University to join the Mahila Samakhya and work for women's education. She was the State Programme Director of the Andhra Pradesh Mahila Samakhya from 1992-1996 establishing the programme in Andhra Pradesh.

She is now a consultant of Mahila Samakhya, a government programme for women's development and education from 1996. Kameshwari's responsibility includes planning the Mahila Samakhya programmes for the states of Karnataka, Andhra Pradesh, Uttar Pradesh, Gujarat, Madhya Pradesh, Assam and Kerala. She monitors the programmes, evolves strategies, provides training, evaluates the programmes looks at the long term objectives and assists the National Project Director providing resource support. She was a part of planning the Mahila Samakhya component for the Ninth Plan, co-ordinated the programme of the Indo Dutch Team that evaluated Mahila Samakhya and prepared the country paper on girls education in 1998. Documenting the Mahila Samakhya programmes and planning the national workshop with 1400 sangha members are part of Kameshwari's task.

She is involved in many social development programmes and has published widely in several journals.

జస్‌బీర్ కౌర్ హైదరాబాదులో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆమె తల్లికి సంగీతం అంటే అంతులేని ఇష్టం గాబట్టి కూతుర్ని చిన్నతనం నుంచీ పాటలు పాడించీ, సంగీతం నేర్పించీ ప్రోత్సహించేవారు. జస్‌బీర్ కౌర్ మొదటి గురువు కృష్ణారెడ్డి. ఆదివారం ఆకాశవాణిలో బాలల కార్యక్రమాలలో పాడటంతో జస్‌బీర్ తన సంగీత జీవితాన్ని ప్రారంభించారు. స్కూల్లోనూ, కాలేజీ రోజులలోనూ జరిగిన సంగీతపు పోటీలలో ఎప్పుడూ ఆమే ప్రథమస్థానం సంపాదించేవారు. ఎనిమిదేళ్ళ వయసులో హిందూస్తానీ శాస్త్రీయ సంగీతంలో ప్రథమ బహుమతిని సంపాదించారు. ఈ పోటీలను లలిత కళా ఎకాడమీ నిర్వహించింది. కలకత్తాలో జరిగిన గజల్ పోటీలకు దక్షిణ భారతదేశంనుంచి జస్‌బీర్ కౌర్ ఒక్కరే ఎంపికయ్యారు. కొంతకాలం తర్వాత ఆమె ఎస్. విఠలరావు వద్ద సంగీతాన్ని అభ్యసించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రురాలైన జస్‌బీర్ కౌర్ ఎనిమిది భాషలలో మాట్లాడగలరు, రాయగలరు, పాడగలరు. వాటిలో మార్వాడి, మరాఠీ, సంస్కృత భాషలు కూడా ఉన్నాయి. 1973లో జస్‌బీర్ కౌర్ సర్దార్ నిశ్చల్ సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత కుటుంబం కోసం, పిల్లల కోసం పద్ధెనిమిది సంవత్సరాలపాటు పాడకుండా మౌనం వహించారు.

గీతాలు, భజనలు, గురుబాణీలు అన్నీ పాడుతున్నా, ఆమెకు గజల్స్ పాడటంలోనే ఎక్కువ ఆసక్తి, అభిరుచి. రాగాన్నీ, స్వరాన్నీ విస్తరించటంలో, మాధుర్యాన్నీ, అర్థసౌందర్యాన్నీ అన్వేషించటంలో గజల్ ఎక్కువ అనుకూలంగా ఉంటుందని జస్‌బీర్ అభిప్రాయం. భారత స్వతంత్ర స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రసార భారతి నిర్వహణలో, ఆకాశవాణిలో ఆమె గజల్స్ పాడారు. ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో గుర్తింపు పొందిన కళాకారిణి. ప్రజాభిమానం పొందిన గాయని. అన్ని వర్గాలకూ, మతాలకూ చెందిన ప్రజలు ఆమె సంగీతాన్ని ఆనందంగా వింటారు. పాత తరానికి చెందిన సంగీత ప్రియులూ, పోషకులూ అదృశ్యమైన ఈ రోజుల్లో, జస్‌బీర్ కౌర్ వంటి గాయకులు కొత్త శ్రోతలను తయారు చేసుకుంటున్నారు.

జస్‌బీర్ కౌర్ 1997వ సంవత్సరంలో 'మహావీర్ విశ్వ సద్భావనా పురస్కారాన్నీ', 'మహారాణి ఝాన్సీ అవార్డునూ' పొందారు. ఆమె లలిత సంగీతం పాడుతున్నపుడు కూడా శాస్త్రీయ పోకడలు వినపడతాయి. "నువ్వు ఏ పని చేసినా మనసుపెట్టి చేయి" అన్న గురువుగారి ఆదేశాల్ని జస్‌బీర్ అక్షరాలా పాటిస్తారు. ఆమె బంగారు కంఠస్వరంలోంచి సంగీత రూపంలో పైకుబికే ఆశల, ఆవేదనల, ఆనందాల, ఉద్రేకపూరిత స్వరమాధుర్యం, శ్రోతలను మంత్ర ముగ్ధులను చేస్తుంది.

Jasbeer Kaur was born in a middle class family in Hyderabad. Her mother loved music and encouraged her to sing from an early age. Her first guru was Krishna Reddy and she sang in All India Radio Children's programmes on Sundays. S. Vittal Rao of Hyderabad was her next guru.

Jasbeer always stood first in all her school and college music competitions. She won the first prize for Hindustani light classical solo by the Fine Arts Academy when she was just eight. She has been the only participant selected from the South for a Ghazal contest held in Calcutta.

Graduating from Osmania University, Jasbeer can read, write and sing in eight languages including Marwari, Marathi and Sanskrit. She married Sardar Naichal Singh in 1973 and resumed singing after a gap of eighteen years which she devoted to the care of family and children.

Jasbeer sings geets, bhajans and gurbani but prefers to sing ghazals. She feels the ghazal gives her the maximum space to elaborate and explore meaning and melody. She has sung ghazals during the Golden Jubilee Celebrations of Independence organised by Prasar Bharati and All India Radio. A designated artiste for All India Radio and Doordarshan, Jasbeer is a popular singer who draws all classes of people to her through her music. In an era when the connoisseurs of old have disappeared artists like Jasbeer create a new class of listeners.

She won the "Maharani Jhansi Award" in 1997 and "Mahavir Vishwa Sadbhavana Puraskar" in 1998. Even when she sings light music she brings a classical touch to it. Following her guru's advice, Jasbeer's silver voice pours out her heart entrancing her listeners.



JASBEER
KAUR
(1952)

కె. లలిత. ఈమె ఖమ్మంలో పుట్టారు. తండ్రి స్వతంత్ర పోరాటంలో పాల్గొనటంతో ఇంట్లో రాజకీయ వాతావరణం ఉండేది. లలిత చదువంతా హైదరాబాదులో సాగింది. రెడ్డి కాలేజీలో బి.ఏ చదివే రోజులలో రమా మేల్కోటే అనే లెక్చరర్ వల్ల ప్రభావితురాలై ఆమెనుంచి మార్క్సిజం నేర్చుకున్నారు. లలిత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎ చదివే రోజులలో నగ్జల్బరీ ఉద్యమ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థి ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి జార్జిరెడ్డి మరణంతో విద్యార్థులు రాజకీయంగా మరింత పదునెక్కారు. లలిత, గీత, సుమిత్, రుక్మిణి, నందు, ఉమ మొదలైన విద్యార్థినులు కలిసి హైదరాబాదులో అభ్యుదయ మహిళా సంఘాన్ని (పి.ఒ.డబ్ల్యూ) ప్రారంభించారు. లలిత ఆ సంఘానికి వ్యవస్థాపక అధ్యక్షురాలు. అంకిత భావంతో పనిచేసే విద్యార్థినుల వల్ల అభ్యుదయ మహిళా సంఘం అతి తక్కువ కాలంలోనే జంట నగరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. వరకట్నాలకూ, కుటుంబ హింసకూ, కార్మిక వర్గ స్త్రీల పట్ల జరిగే అన్యాయాలకూ వ్యతిరేకంగా అనేక ప్రదర్శనలు జరిపారు. ఈ పోరాటాలు దేశంలో జరుగుతున్న మార్క్సిస్టు పోరాటాలతో అనుసంధానంగా జరిగాయి.

1975వ సంవత్సరంలో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించటంతో అనేకమంది విద్యార్థులు అరెస్టయ్యారు. కొందరు చంపబడ్డారు. లలిత కూడా అరెస్టయ్యారు. పోలీసు కస్టడీలో అనేక వారాలు ఆమెను చట్టవిరుద్ధంగా నిర్బంధించి, హింసించి, చివరకు జైలుకి పంపారు. కొద్దినెలల జైలు జీవితం తర్వాత పెరోల్ మీద బైటికి వచ్చి, పెరోల్‌ని అతిక్రమించి ఉత్తర భాతరదేశంలో సంవత్సరంపాటు అజ్ఞాతజీవితం గడిపారు.

ఎమర్జెన్సీ తర్వాత ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో పనిచేశారు. ఆ పనిలో భాగంగా మరియా మీస్‌తో కలిసి తూర్పుగోదావరి జిల్లాలోని నర్సాపురం మహిళాలేస్ వర్కర్ల జీవితాల గురించి పనిచేశారు. నర్సాపూర్ లేస్ వర్కర్లు గురించి అంతర్జాతీయ కార్మిక సంఘం ప్రచురించిన పుస్తకం చాలా ముఖ్యమైనది. అటువంటి అధ్యయనాలలో మైలురాయి వంటిది. వీరు నల్గొండ జిల్లాలో వ్యవసాయ కార్మికుల గురించి జరిపిన పరిశోధన కూడా ముఖ్యమైనది.

70వ దశాబ్దపు చివరి సంవత్సరాలలో హైదరాబాదులో 'స్త్రీశక్తి సంఘటన' అనే ఫెమినిస్టు కార్యాచరణ గ్రూపు ఏర్పడింది. లలిత స్త్రీశక్తి సంఘటన సభ్యురాలిగా అనేక సమస్యల మీద పనిచేశారు. స్త్రీశక్తి సంఘటన చేసిన పనులలో, తెలంగాణా రైతాంగ పోరాటంలో పనిచేసిన స్త్రీల మౌఖిక చరిత్రను 'మనకు తెలియని మన చరిత్ర' అనే పేరుతో ప్రచురించట మనేది కీలకమైనపని. స్త్రీల చరిత్ర రచనలో అది మొదటిది, ముఖ్యమైనది. స్త్రీల ఆరోగ్యం గురించి 'సవాలక్ష సందేహాలు' అనే పుస్తకం ప్రచురించారు. లలిత ఈ రెండు పనులలో వసంత కన్నబిరాన్, వీణా శత్రుఘ్నులతో దగ్గరగా కలిసి పనిచేశారు.

80వ దశాబ్దంలో ప్రారంభమైన 'అన్వేషి రిసెర్చి సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్' అనే సంస్థ వ్యవస్థాపక సభ్యులలో లలిత ఒకరుగా ఉన్నారు. సుజీతారు, లలిత సంపాదకులుగా, ప్రాంతీయ భాషా సంపాదకుల సహాయంతో "విమెన్ రైటింగ్ ఇన్ ఇండియా" అనే రెండు సంపుటాలను కూర్చారు. ఫెమినిస్ట్ ప్రెస్, న్యూయార్క్ ఈ సంపుటాలను 1991,93 సంవత్సరాలలో ప్రచురించింది. ఈ పుస్తకాలు ప్రస్తుతం ప్రపంచమంతటా స్త్రీల అధ్యయన కోర్సులలో చదవాల్సిన పుస్తకాలుగా ఉన్నాయి. ప్రస్తుతం లలితకు స్నేహితులతో విశ్రాంతిగా కాలం గడపటం వంటి చిన్న చిన్న సంతోషాలకు సమయం దొరుకుతోంది. ఏదో అవ్వాలనే, ఏదో చెయ్యాలనే అవసరం లేకుండా సంతోషంగా కాలం గడుపుతున్నారు.

K. Lalita. Born in Khammam, Lalita grew up in a political environment, with her father active in the Freedom Struggle. Drawn to a study of Marxism by her teacher Rama Melkote, she joined the student movement inspired by Naxalbari when she was at the Osmania University. The murder of George Reddy intensified the student movement and Lalita along with other women in the movement formed the *Progressive Organisation of Women*. With Lalita as the first President and a committed student membership the POW grew rapidly taking up several programmes in the twin cities. Campaigns and protests against family violence and injustice faced by working class women were taken up. These struggles were linked to the Marxist struggles all over the country.

In 1975 with the declaration of Emergency many students were arrested and several killed. Lalita was arrested, tortured in illegal police custody for several weeks and then finally sent to jail. After a few months in jail when she was released on parole, she jumped parole and lived underground in North India for about a year.

After the Emergency was lifted she worked briefly in the Administrative Staff College of India on a research project with Maria Mies on the lace workers of Narsapur. The book **The Lace Makers of Narsapur,** published by the ILO, was one of the earliest and most significant studies on the sexual division of labour, a book which marked the emergence of women's studies as a discipline in India.

Lalita as a founding member of *Stree Shakti Sanghatana* worked on several issues and was part of the team that recorded the oral histories of women in the Telangana Peasant Struggle, **We Were Making History.** The first of its kind in Andhra Pradesh the work is a milestone in feminist historiography. Lalita also put her energies into the issue of health and worked closely with Veena Shatrugna and others on the health book, **Savalaksha Sandehalu**, another *Stree Shakti Sanghatana* project.

A founding member of *Anveshi Research Centre for Women's Studies* in the mid-eighties, Lalita along with Susie Tharu edited two volumes of **Women Writing in India 600 BC to The Early Twentieth Century**. Now Lalita has time to enjoy the small joys of life and leads a relaxed life.



K
LALITA
(1953)



గీతా రామస్వామి. 1980వ సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ప్రతి సభ వద్దా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ వాళ్ళు పుస్తకాలను అమ్మటానికి పెట్టటమూ, సభకు వచ్చినవాళ్ళు అక్కడ గుంపు కట్టడమూ రివాజు అయిపోయింది. మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా తెలుగులో సాంఘిక శాస్త్ర పుస్తకాలనూ, కులం, లింగం, ఆరోగ్యం గురించిన పుస్తకాలనూ, కల్పనా సాహిత్యంలోని ఉత్తమ గ్రంథాలనూ అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ఆలోచననూ, కార్యాచరణను మెరుగుపరచటం హైదరాబాదు బుక్‌ట్రస్ట్ ఆశయాలలో ఒకటి.

1980లో ఈ సంస్థ ప్రారంభమైనపుడు గీత పూర్తి బాధ్యత తీసుకొని మారుమూల ప్రాంతాలకు బండెడు పుస్తకాలతో వెళ్ళి స్వయంగా అమ్మేవారు. ప్రస్తుతం హైదరాబాదు బుక్‌ట్రస్ట్ నూట అరవై పుస్తకాలతో ప్రచురణ సంస్థగా మంచి స్థానంలో ఉందంటే, దాని వెనుక గీతారామస్వామి నిర్విరామ కృషి ఉంది. కారంచేడులో దళితుల ఊచకోత తర్వాత, హైదరాబాద్ బుక్‌ట్రస్టు దళిత ఉద్యమంతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవటంలో, 'నలుపు' పక్ష పత్రికను ప్రచురించటంలో, గీతారామస్వామి ప్రధాన పాత్ర నిర్వహించారు.

షోలాపూర్‌లో ఒక సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో ఐదుగురు కుమార్తెలలో ఒకరిగా పుట్టిన గీత, ఆడపిల్లలను పెద్ద చదువులు చదివించటమూ, వీలైనంత తొందరగా పెళ్లిచేసి పంపటమూ, అని సతమతమయ్యే తల్లిదండ్రుల ఆందోళనమధ్య పెరిగారు. కుటుంబంలోని సంప్రదాయాలతో విసిగిన తనకు శాస్త్రీయ విజ్ఞానం, హేతువాద దృష్టితో ప్రపంచాన్ని చూడటం నేర్పి, తన భవిష్యత్తుని రూపొందించుకోగల ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందంటారు గీత.

1972లో విద్యార్థిగా మార్క్సిస్టు లెనినిస్టు రాజకీయాలలో ప్రవేశించారు, 1975వ సంవత్సరంలో దేశంలో అత్యవసర పరిస్థితి వచ్చేసరికి గీత పార్టీ సభ్యురాలయ్యారు. కానీ తొందరలోనే పార్టీ నిర్మాణం గురించీ, ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయటం గురించీ అభిప్రాయ బేధాలు రావటంతో పార్టీనుంచి బైటికి వచ్చారు.

హైదరాబాద్ బుక్‌ట్రస్టుని ఒక స్థాయికి తీసుకొచ్చాక, బీదవారితో పని చేయాలని, తనకు ఎంతోకాలంనుంచీ ఉన్న ఆలోచనను కార్యరూపంలో పెట్టాలనుకున్నారు. తన ఆలోచనలను ఆ ప్రజల మీద రుద్దకుండా, వారి సమస్యలనూ అవసరాలనూ గురించి వారి ప్రాధాన్యతనే అనుసరించి పనిచేయాలనుకున్నారు.

GITA RAMASWAMY
(1953)



రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలని నిశ్చయించుకుని ఇబ్రహింపట్నంలోని వ్యవసాయ కార్మికులతో, వెట్టిచాకిరి, అంటరాని తనం, భూమి సమస్య, హింస మొదలైన నిత్య సమస్యల మీద పనిచేయటం ప్రారంభించారు. ఒక స్త్రీగా గీతకు మొత్తం గ్రామంలోని పేద దళితులందరినీ కూడగట్టడం తేలిక అనిపించింది. పేద ప్రజలు భూమి పట్టాలను పొందేవరకూ, వారి పేర్లు మండల కార్యాలయాల్లో నమోదు చేయించే వరకూ ఆ పనిలో పూర్తిగా నిమగ్నమైన గీత, ఆ తర్వాత భూసంస్కరణల గురించి రాష్ట్రంలో పనిచేస్తున్న ఇతర గ్రూపులతో కలిసి పనిచేయటం మొదలు పెట్టారు.

1983లో తల్లి కావడంతో ఆమె కార్యకర్తగా జీవించటం ఆపి, మళ్ళీ హైదరాబాద్ బుక్‌ట్రస్టులో తన శక్తులన్నీ పెట్టి పనిచేస్తున్నారు. తమ జీవితకాలంలో విజేతలుగా ప్రసిద్ధులైన అరుదైన స్త్రీలలో గీత ఒకరు. తమకు అడ్డువచ్చేవి సంప్రదాయాలైనా, కుటుంబకట్టుబాట్లయినా, మార్క్సిజమైనా, వాటిని ఎదిరించి స్త్రీలు దేనినైనా సాధించగలరు, సాధిస్తారు అనేందుకు గీత ఒక ఉదాహరణ.

Gita Ramaswamy. No public meeting or gathering in Andhra Pradesh is complete without a cluster of people surrounding the stall of the *Hyderabad Book Trust* and busily snapping up the books on display. Founded in 1980 with Gita as the driving force behind it, *Hyderabad Book Trust* aimed to disseminate information to improve thinking, reflection and political action in Andhra Pradesh.

In its early days Gita travelled to remote towns in the state lugging cartons of books for sale at improvised bookstalls in the town centre. *Hyderabad Book Trust* is today an established publisher with a hundred and sixty books and booklets in areas that mainstream publishers would not touch. Focussing on areas like Social Sciences, caste and gender, health, epic translations and fiction, *Hyderabad Book Trust* primarily provides a space for marginalised movements and groups. With the Karamchedu carnage, *Hyderabad Book Trust* was closely associated with the Dalit movement and published **Nalupu** a fortnightly on Dalit issues.

Born at Sholapur in a traditional brahmin family of five daughters, Gita grew up coping with the anxiety of parents who were torn between educating the girls to make them self sufficient and marrying them off as early as possible. Stifled by the orthodoxy of her family Gita found that science gave her a rational way of looking at the world and the confidence to map her own future. She entered Marxist Leninist politics as a student in 1972 and found it possible to address both her rational concerns and the indignity she suffered, being born a woman. She became a full-fledged member of the Party by the Emergency in 1975 but left soon after, because of growing differences with the party on issues of organisational structure and democratic functioning.

After establishing *Hyderabad Book Trust*, Gita moved on to fulfil an old dream of working with the poor. She felt the need to attempt working with the poor prioritising their issues and needs, without imposing her thinking on them. Deciding to work within the Constitutional framework she began to work with the *Ibrahimpatnam Agricultural Labourers Federation* on bonded labour, untouchability and land issues. Violence was always present and Gita found it more natural as a woman to mobilise whole communities rather than sporadic group actions. Bringing this work to a point where pattas were issued to the people and their names recorded in the mandal office, Gita moved to work with other groups in the state on land reforms.

Motherhood in 1993 put a stop to activism and brought her back to the *Hyderabad Book Trust* where she puts her energies. Gita is a rare woman with the courage of conviction and indicates what women can and will achieve breaking out of the confines of tradition and family both orthodox and marxist.

Uma Devi
(1953)



ఉమాదేవి. ప్రస్తుత సమాజంలో తమ జీవితానికి సార్థకతను వివాహంలోనూ, మాతృత్వంలోనూ మాత్రమే చూసుకోకుండా, సేవారంగంలోకి వస్తున్న స్త్రీలు ఎంతోమంది వున్నారు. వారిలో కొందరు స్వయంగా సంఘాలు స్థాపించి, ఆశ్రమాలు నెలకొల్పి వాటిని నిర్వహిస్తున్నారు. వారికి తొందరగా గుర్తింపు దొరుకుతుంది. కానీ అంత ఆర్థిక వెసులుబాటూ, అవకాశాలూ లేని స్త్రీలు అనేకమంది తమ సంపాదనను, సమయాన్నీ, శక్తినీ సేవారంగానికి వినియోగిస్తున్నారు. వారి కృషి అందరికీ తెలిసే అవకాశం అరుదుగానే ఉంటుంది. అలాంటి అనేకమంది స్త్రీలలో ఉమాదేవి ఒకరు. కుటుంబంలో కలతలు రాగానే నిరాశ పడటం, ఆత్మహత్యలవైపు పోవటం, కక్షసాధింపులతో జీవితాన్ని వ్యర్థం చేసుకోవటం పరిపాటి అవుతున్న కాలంలో, ఆ ప్రతికూల పరిస్థితిని తన జీవితాన్ని విశాలం చేసి వెలుగునిచ్చే అనుకూలాంశంగా ఉమాదేవి మలుచుకోగలిగారు. తన శక్తినీ, సమయాన్నీ తన ఒక్క కుటుంబానికే కాకుండా అనేకమందికి పంచగల మంచి అవకాశంగా భావించారు.

మచిలీపట్నంలో పుట్టి పెరిగిన ఉమాదేవి ప్రీయూనివర్సిటీ కోర్సు చదివి, రాష్ట్రభాషా ప్రవీణ పరీక్షలో ఉత్తీర్ణురాలయ్యారు. ఉద్యోగం, వివాహం, సంసారం, మాతృత్వం వంటి అన్ని బంధాలతో 1986 వ సంవత్సరం వరకూ గడిచిపోయింది. 1987వ సంవత్సరం నుంచీ వృద్ధుల, రోగుల సేవకు తన సమయాన్ని వినియోగించారు. పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించటం, పుస్తకాలు కొనివ్వటం, పాతబట్టలు ఇంటింటా పోగుజేసి బీదపిల్లలకూ, వృద్ధులకూ పంచిపెట్టటం వంటి పనులు చేస్తున్న ఉమాదేవి 1993లో మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమ పాఠశాలలో వాలంటీర్‌గా పనిచేయటం ప్రారంభించారు. ఆరోజునుంచీ ఆమె 'నాపిల్లలు' అని మాట్లాడితే అది ఆశ్రమ పాఠశాలలోని పిల్లల గురించే.

ఈ ఆశ్రమ పాఠశాల ప్రారంభించినపుడు ఆ బాలికల కోసం ఏమేం చెయ్యాలి అనే సృజనాత్మక ఆలోచనల నుంచీ, వాళ్ళకు అన్ని రకాలైన సేవలూ చెయ్యటం వరకూ అన్నిపనుల్లో ఉమాదేవి లీనమయ్యారు. ఆ పిల్లలందరూ పేద కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళు. వాళ్ళ తలిదండ్రులు నిరక్షరాస్యులు. అందువల్ల ఆ పిల్లల కింత చదువు చెబితే చాలు, వాళ్ళది నేర్చుకోవటమే గగనం అని ఆలోచించేవారికి ఉమాదేవి కొత్త ఆలోచనలను పరిచయం చేశారు. రెసిడెన్షియల్ స్కూలు గాబట్టి, మామూలు తరగతి గది చదువులు పూర్తయ్యాక ఎన్ని విద్యలైనా నేర్పించ వచ్చని వాదించారు. నడవలేక పాకే స్థితిలో ఉన్న పిల్లలను నడిపించాలని తపనపడ్డారు. తమ పట్ల తోటివారు చూపే అలసత్వం, నిర్లక్ష్యం, అనాదరణల వల్ల కఠినమైపోయిన ఆ పిల్లల మనసులను సున్నిత భావాలతో, ప్రేమతో, నింపాలనే కోరికతో ఉమాదేవి ఆ పిల్లలతో స్నేహం చేశారు.

స్కూల్ హెడ్ మిస్ట్రెస్ కనకదుర్గ, వార్డెన్ విజయలక్ష్మి, ఉమాదేవీ కలిసి ఆ పిల్లల అభివృద్ధికి కృషి చేయటం మొదలుపెట్టారు. వాళ్ళతో వ్యాయామం, తోటపనీ చేయించారు. రకరకాల చేతిపనులు నేర్పించారు. నర్సరీ పెంపకంలో శిక్షణ, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, కుట్లు, అల్లికలు, చీరలపై అద్దకాలు, యాభై రకాల చేతి ఎంబ్రాయిడరీ, థర్మాకోల్‌తో రకరకాల బొమ్మలు చేయటం, పోటరీ, పచ్చళ్ళు తయారు చేయటం, తినుబండారాలు తయారు చేయటం, లేసుపనీ, జరీపని ఒకటేమిటి సమస్త విద్యలూ, చదువుతో పాటు ఆ పిల్లలకు ఆశ్రమ పాఠశాలలో అందుతున్నాయి. పదవ తరగతి వరకూ ఇక్కడ చదివి బైటికి వెళ్ళిన ఈ పిల్లలకు ఏదో ఒక విద్యను ఆధారం చేసుకుని బతకగలిగే శక్తినివ్వాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాలు రూపొందించారు. నడవలేని ఆ పిల్లలకు సైకిల్ తొక్కటం నేర్పించారు. కరాటేలో శిక్షణ ఇప్పించారు. ఆ బాలికలు తమ పనులు తామే చేసుకుంటూ హాస్టల్ నిర్వహణలో భాగస్వామ్యం తీసుకుంటారు. సమావేశాలు ఏర్పాటు చేసుకుని మాట్లాడుకుంటారు.

"ఈ శారీరక లోపం ఉన్న పిల్లలకు ఇవన్నీ ఏమిటనే వాళ్ళుంటారు. కానీ ఈ అమ్మాయిలకు ఏది నేర్పించినా వస్తుందని నా నమ్మకం. నా అనుభవంలో తేలిందేమిటంటే మామూలుగా ఉన్న వ్యక్తులకన్నా వేగంగా, వాళ్ళు పదిరోజులలో నేర్చుకునేది వీళ్ళు ఒక్కరోజులో నేర్చుకోగలర"ని అంటారు ఉమాదేవి. ఆమె ఇపుడు విమల్ నారీ సురక్షా వికాస్ పథకంలో చురుకుగా పనిచేస్తున్నారు.


Uma Devi. Many women enter the field of social work seeking personal fulfillment outside the confines of marriage and family. Some start institutions to support and help women in need, building shelters, schools or ashrams. Others lend their time and energy willingly to social service. Uma Devi is one such person. Tensions in the family can drive women to despair, suicide and vengeance but Uma Devi turned a difficult situation into a positive one that would broaden her horizons and brighten her future. She seized the opportunity to channel her energy to something larger than her family.

Born in Machilipatnam, Uma Devi did her Pre-University Course and passed the Rashtrabhasha in Hindi. Till 1986 her life was spent routinely on employment, marriage, motherhood and family. From 1987 she began to spend her time serving the old and the sick. She would pay the fees for poor children, buy their books, and collect old clothes from door to door distributing them to poor children and the old.

In 1993 she joined the Maharshi Sambamurthy Ashram and School for Handicapped Girls as a volunteer. From that day the children at the school became her children. She was completely involved in planning creative programmes for the children and tending to their various needs. Uma Devi introduced a new perspective to those who felt that these were poor children, with illiterate parents and that a little education would solve their problems. She argued that once some lessons were taught, a residential school could add on a lot of crafts and learning. She wanted to help those who couldn't walk to start walking. She took pains to see that the children who had been hardened by neglect and contempt were reassured with love and security.

The school head mistress Kanakadurga, Warden Vijayalakshmi and Uma Devi worked together for the development of these children. They taught the children to exercise and work in the garden. They taught them crafts, growing nurseries, music, embroidery, toy making, lace making, block printing, pottery and a host of skills. Children who finish their tenth class and leave the Ashram pick up enough skills to earn a livelihood. The children are also taught cycling and Karate. They do their own work and take an active part in running the hostel and arrange meetings and discussions.

Uma Devi believes the children will learn anything and learn much faster than others. The commitment, social responsibility and caring that women like Uma Devi provide infinitely enhances the potential of children with disability.



Vemana Vasanthalakshmi

(1953)

"ఎడిటింగ్ నాకు ఎంతగా అలవాటుగా మారిపోయిందంటే ఏ రాతప్రతి చదివేటపుడయినా చెయ్యి ఆటోమేటిగ్గా పెన్ కోసం వెతుక్కుంటుంది. బ్యాడ్‌లీ ఎడిటెడ్ పుస్తకాన్ని గానీ, వ్యాసాన్ని గానీ చదవలేనసలు. ఇరవై రెండేళ్ళుగా దేన్నో ఒకదాన్ని ఎడిట్ చేయటం వృత్తీ, ప్రవృత్తీ అయిపోయింది."

వేమన వసంతలక్ష్మి. భారతదేశంలో వార్తా పత్రికల జర్నలిజంలో న్యూస్ ఎడిటర్ స్థాయికీ, ఎడిటర్ ఇన్‌ఛార్జి స్థాయికీ ఎదిగిన మహిళలను వేళ్ళమీద లెక్కబెట్టవచ్చు. ఇక ఆంధ్రదేశంలో ఇంతవరకూ వేమన వసంతలక్ష్మి తప్ప మరొకరు లేరు. ఆమె కృష్ణాజిల్లా ఉయ్యూరులో పుట్టి నెల్లూరులో పెరిగారు. మద్రాసు చిల్డ్రన్ గార్డెన్ స్కూలులోనూ, క్వీన్‌మేరీస్ కాలేజీలోనూ చదువుకున్నారు. రాజకీయ శాస్త్రంలో ఎమ్.ఏ చేశారు.

1978 వ సంవత్సరంలో ఆంధ్రప్రభ బెంగుళూరు ఎడిషన్‌లో జర్నలిస్టుగా జీవితం ప్రారంభించారు. బెంగుళూరు, విజయవాడలలో ఆరేళ్లపాటు ఆంధ్రప్రభలో పనిచేసి 1984లో ప్రారంభమైన 'ఉదయం' దినపత్రికలో ఛీఫ్ సబ్ ఎడిటర్‌గా చేరారు. ఉదయంలో విజయవాడ ఎడిషన్‌కు ఇన్‌ఛార్జి ఎడిటర్‌గా ఉన్నారు. రాత్రిడ్యూటీ చేసిన తొలి మహిళా జర్నలిస్టుగా, న్యూస్‌డస్క్‌లో పనిచేసిన తొలి మహిళా ఛీఫ్ సబ్ ఎడిటర్‌గా, మొదటి మహిళా న్యూస్ ఎడిటర్‌గా, ఎడిషన్ ఇన్‌ఛార్జిగా, వేమన వసంతలక్ష్మి, మహిళలు పత్రికారంగంలోకి వచ్చి తమ ప్రతిభ నిరూపించుకునేందుకు మార్గాన్ని ఏర్పరిచారు. ఉదయం దినపత్రికలో పనిచేస్తున్నపుడు స్త్రీలకోసం 'మానవి' పేజీని సంవత్సరం పైగా నిర్వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ ప్రారంభించి, రెండేళ్ళకు పైగా ఆ సంఘపు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. వసంతలక్ష్మి నాయకత్వంలో, ఆ పత్రిక ఉద్యోగులు చేసిన ఆందోళన వల్ల, బచావత్ అవార్డుని అమలు చేయించుకున్న తొలిపత్రిక ఉదయం అయింది.

జర్నలిజం వృత్తి అయితే వసంతలక్ష్మికి ఆసక్తి ఉన్న రంగం మానవహక్కులు. 1983 వ సంవత్సరంలో పౌరహక్కుల ఉద్యమంలో చేరి, పౌరహక్కుల కార్యకర్తగా పనిచేయటం మొదలుపెట్టారు. అనేక నిజనిర్ధారణ కమిటీలలో పాల్గొన్నారు. పౌరహక్కుల సంఘం పత్రిక 'స్వేచ్ఛ' ఎడిటింగ్‌లో, ప్రచురణలో వసంతలక్ష్మి పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. పౌరహక్కుల సంఘంలో మహిళల అణచివేత గురించీ, హక్కుల గురించీ, ఆలోచనను ప్రవేశపెట్టిన ఇద్దరిలో వసంతలక్ష్మి ఒకరు. స్త్రీలపై జరుగుతున్న హింస గురించి, విజయవాడలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సదస్సు జరిగినపుడు, దానికోసం వసంతలక్ష్మి రాసిన కరపత్రం, పౌరహక్కుల సంఘంలోనూ, విప్లవ శ్రేణుల లోనూ సంచలనాన్ని రేకెత్తించింది. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ల కంటే వరకట్న మరణాలే ఎక్కువ జరుగుతున్నాయనీ, విప్లవకారుల కంటే స్త్రీలే (భార్యలు) ఎక్కువ చనిపోతున్నారనీ, పోలీసులకంటే భర్తలే ఎక్కువ హత్యలు చేస్తున్నారనీ వివరించే ఆ కరపత్రం "రాజ్యహింసతోపాటు కుటుంబహింసనూ ఎదుర్కొందాం" అనే శీర్షికతో వచ్చింది. 1998వ సంవత్సరంలో వసంతలక్ష్మి 'ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం' నుంచి బైటికి వచ్చి 'మానవహక్కుల వేదిక'లో చేరారు. మానవహక్కుల బులిటన్‌కు సంపాదక బాధ్యతలు తీసుకున్నారు.

ఎలక్ట్రానిక్ మీడియాతో కూడా వసంతలక్ష్మికి పరిచయం ఉంది. ఈ.టీ.వీ.లో, జెమినీ టీ.వీలో కొంతకాలం పనిచేశారు. ప్రస్తుతం 'నీహార్ ఆన్‌లైన్ డాట్‌కామ్' తెలుగు ఎడిషన్‌కు సంపాదకురాలుగా ఉన్నారు. తెలుగులో మొదటి పోర్టల్‌కు మొదటి ఎడిటర్ వసంతలక్ష్మి కావటం మరో విశేషం. ఇంతకాలపు జర్నలిస్టు జీవితంలో ఉదయంలో పనిచేసిన ఆరు సంవత్సరాలు, జెమినీ టి.విలో చేసిన పత్రికా ప్రపంచం కార్యక్రమం, ఎక్కువ తృప్తినిచ్చాయంటారు వసంతలక్ష్మి. ఈమె ఇంగ్లీషు నుంచి కొన్ని కథలు తెలుగులోకి అనువాదం చేశారు. 'డిమిస్టిఫికేషన్ ఆఫ్ లా ఫర్ విమెన్' అనే పేరుతో నందితా హక్సర్ రాసిన పుస్తకాన్ని 'దుశ్శాసనాలు' అనే పేరుతో తెలుగులోకి అనువదించారు. 'మానవి' పేరుతో ప్రచురణ సంస్థ ప్రారంభించి 'దుశ్శాసనాలు', 'మిస్సింగ్', 'ప్రయోగం', 'రెక్కలు' అనే పుస్తకాలు ప్రచురించారు. విరసం ప్రచురించిన శ్రీశ్రీ సాహిత్య సర్వస్వంలో మొదటి పది పుస్తకాల కంపోజింగ్, ప్రింటింగ్ బాధ్యతలను వసంతలక్ష్మి నిర్వహించారు.

"Editing has become second nature to me. My hand reaches for a pen automatically whatever I'm reading. I can't read a badly edited piece or book. For twenty two years my vocation and avocation has been editing something."

Vemana Vasanthalakshmi. One can count the number of women in the field of journalism who have reached the position of news editor or editor in charge. In Andhra Pradesh Vemana Vasanthalakshmi is the solitary example. Born in Vuyyuru in Krishna district, Vasanthalakshmi grew up in Nellore. She studied at Madras Children's Garden School and Queen Mary's College. She did her Masters in Political Science, and joined the **Andhra Prabha**, Bangalore edition as a journalist in 1978. She worked in **Andhra Prabha** in Bangalore and Vijayawada for six years and then joined the newly set up daily **Udayam** as Chief Sub-editor. Then she took over as Editor in Charge of **Udayam**, in Vijayawada.

The first woman journalist to work on night shifts, the first woman to work as Chief Sub-editor of a News Desk, the first woman to be a News Editor and Editor-in-Charge, Vasanthalakshmi started the Women's Page "Manavi" in **Udayam** and was President of the Journalists Association for over two years. The struggle of journalists under the leadership of Vasanthalakshmi resulted in the Bachawat Award being implemented in **Udayam** in 1989, the first paper to take this measure.

Vasanthalakshmi has also worked with electronic media with brief stints in Eenadu Television and Gemini Television. Presently she edits the Telugu edition of **nihar online dot.com**. Being the first editor of the first portal in Telugu is yet another first to her credit. Vasanthalakshmi feels that in her whole career as a journalist her work at **Patrika Prapancham** for Gemini TV gave her the most satisfaction.

She translates from English to Telugu, and has published Nandita Haksar's **Demystification of Law for Women** in Telugu, **Dussasanalu**. She started a publishing house called *Manavi* and published **Dussasanalu, Prayogam, Rekkalu** and several other books. She took up the responsibility for composing and printing the first ten books of Sri Sri's **Complete Works** published by Virasam.

While journalism is her profession, and publishing her field of interest, Vasanthalakshmi's commitment is to the human rights movement. She joined the Civil Liberties movement in 1983 and took part in fact finding committees, prepared reports and edited **Svecha** the journal of the *A P Civil Liberties Committee*. She and Vindhya were the two women primarily responsible for introducing women's issues and rights into the Civil Liberties movement in Andhra.

The pamphlet that Vasanthalakshmi prepared on Violence against Women for the *APCLC* State Conference on Violence against Women raised questions that had not till that point entered civil liberties discourse in Andhra. It pointed out that dowry deaths were greater in number than encounter deaths, that the number of women dying exceeded the number of revolutionaries dying and that husbands were killing on a larger scale than the police. She then called for a struggle to end family violence along with the struggle against state violence. In 1998 Vasanthalakshmi left the *APCLC* to join the Human Rights Forum.


Sugra Humayun Mirza, Rabindranath Tagore, Sarojini Naidu, 20th December, 1933. (Courtesy : Col.Y.A. Mirza)

that it is impossible to contain women within boundaries, because the boundaries are constantly shifting back and forth with the women. Consequently women's engagement with reform is substantively different from that of men.

In this context it would be fruitful to dwell for a moment on the production of an intellectual history of reform. As Panikkar argues, intellectual history is not merely ideas articulated by intellectuals of a particular era, but consists essentially of the "moods, beliefs, values and thoughts of members of all social strata."[11] The creators, reproducers and propagators of these ideas however, by virtue of their hegemonic role in the production of ideology and by virtue of their socio-political function, are in a position to provide a methodological advance and a more nuanced understanding of historical processes. They therefore occupy an important position in intellectual history. Intellectuals, according to Panikkar, were those people who had an interest in and commitment to progress and advancement, essentially non-conformists who were critical of the existing social order and propagated ideas of change and social transformation.

By this definition then, women like Rajyalaksmi participated in the creation of a new social order through propagation and active intervention, demonstrating in the process a commitment that was of a completely different order from the commitment of those who traditionally occupy hegemonic positions in intellectual history. Add to this the countless women from different strata, widows, mothers of widows, who came forward to make the agenda of reform real. The anonymous women in Veeresalingam's autobiography who came forward to remarry or offer support to women from their families who wished to remarry in the face of stiff opposition from the orthodoxy and faced possible ostracism, were women without whom there would be no intellectual history of reform. Unlike peasants and workers, who in Panikkar's view could function as "objects of investigation" without providing a "methodological advance or fuller understanding of the historical process",[12] women "subjects" of reform, particularly widows had to display an active agency in order to enable the ideology of reform to take shape and acquire meaning. While it is true that the debates on widow remarriage as fundamental to women's emancipation occupied a position of universality on the reform agenda across regions, the radicalism of widow remarriage unequivocally rests in the act of the widow in remarrying, an act that in itself constitutes the production of intellectual history, and represents the ultimate methodological advance in the creation of that history. Intellectuals like Rajyalakshmi then, in a sense reproduce the agency and radicalism of the women-widows through their praxis, which includes but transcends debate.

Deprived of all education, confined within the four walls of the house, seeing little of the world and knowing little of it, immersed in superstition and opposed by customs, our women – to our shame be it said – are no better than slaves" [13]

In 1805, for the first time we hear of a school for girls set up by the London Missionary Society in Visakhapatnam. The Church Missionary Society followed in 1841 with a centre and a school for girls in Machilipatnam followed by a girls' school in Guntur and a hospital in 1842.[14] This was the time when Indian intellectuals were engaged in serious debate on


the premises and purpose of education, specifically distinguishing an "organic" education from a colonial one. Needless to say, Indian intellectuals were concerned about the fact that colonial education was rooted in cultural realities that were completely different from and often in contradiction with Indian imperatives. Further, given the fact of colonial hegemonies, there was a recognition that such education was bound to have a denationalising potential that would prove adverse to ideas of national progress and emerging nationalist ideologies.[15]

In Andhra however, both with Veeresalingam's predecessors and with Veeresalingam himself, English education was seen as an intrinsic part of the mission of progress and emancipation, the vernacular being an effective vehicle for mass education. However, while Veeresalingam began with a firm belief in the civilising influence of western education, very soon he grew disenchanted with formal education as a vehicle for reform.[16] Vennelakanti Subba Rao (1784-1839), Samineni Muthoonarasimmah Naidoo, Jiyyar Suri, G. Vedanthachary and others argued for the inclusion of science and English Education in the existing educational system.[17] In 1867, Goday Janakiamma started a school for girls in Visakhapatnam, which her daughter Ratnamma took over after her. Soon after, the Rajas of Pithapuram and Vijayanagaram set up schools for rajput and brahmin girls. A teacher's training institute was set up in Madras in 1870 at the initiative of Mary Carpenter. Veeresalingam set up a girls' school in Dowaleswaram in 1874. Begum Sugra Humayun Mirza opened two schools for girls in Hyderabad in 1919 and wrote about Hindu Muslim unity and Swadeshi. Begum Tayeba Bilgrami set up seven schools for poor children in Hyderabad.

The first thing that women did when they came into the reform movement was to set up schools for girls, recognising the political import of education, particularly as an enabling force in spreading the ideology of reform. If the development and enrichment of the vernacular tradition represents a strengthening of the national-cultural perspective that is by definition anti-colonial, and one that makes a conscious departure from colonial education that privileged English, this shift from English education to Telugu/Urdu, a shift that was intrinsically political, was effected by women who were becoming increasingly active in the field of education.[18]

Women set up mahila sanghams all over Andhra and organised conferences at the town, district and state levels right from 1897. Covering a substantial part of the Deccan Plateau the Nizam's princely state of Hyderabad consisted of a majority Hindu population speaking Telugu, Marathi and Kannada.The official language was Urdu. Characterised by repression and a denial of linguistic and cultural rights to the majority, the State of Hyderabad was a feudal backwater. The events in this state and those in the rest of the country were in tandem. The Indian National Congress was formed in 1885 but the first Congress Committee in Hyderabad was set up only in 1918. Cultural assertions and revival had however begun at the end of the nineteenth century with the establishment of the Arya Samaj in 1892, the public celebration of the Ganesh Festival in 1895, and the launching of the library movement with the establishment of the Sri Krishnadevaraya Andhra Basha Nilayam in 1901. The Andhra Jana Sangham established in 1901 was an assertion of the rights of the Telugu people. Books, newspapers and journals in Telugu began to appear along with schools for girls.

This was the point of emergence of women's organisations. Begum Tayeba Bilgrami founded the Anjuman-e-Qawateen, a national level women's organisation, of which Begum Sugra was the Secretary. The All Andhra Women's Conference in Guntur in 1910 was presided over by Pulugurthi Lakshminarasamamba and drew women from all over Andhra. It was at this conference that the women demanded vocational training since they felt that the ordinary education available to them was no use in securing a livelihood. Bandaru Achamamba [1874-1905] was a key figure in women's education and writing, having written the first history of women of Andhra, the *Abalasacharitra Ratnamala*. Margaret Cousins who was working in Madanapalle founded the Women's Indian Association around this time and began to edit *Stri Dharma* a journal for women. Vinjamuri Venkataratnamma, a scholar and writer started a journal, *Anasuya* in 1916, that she ran for close to four decades. The prolific writing of the women of this period is very significant. Education took women directly into journalism and popular literature as vehicles for the dissemination of ideas. While Bhandaru Achamamba, Pulugurti Lakshminarsamamba and K. Seethamma were well known writers at this time, there were countless others who contributed columns and tracts to the burgeoning journals in towns and districts across Andhra.



M.A. Jinnah at a meeting of Anjuman-e-Qawateen Deccan during his visit to Hyderabad {Courtesy : Col. Y.A. Mirza}

On another track, women had begun around this time to enter the professions, theatre, teaching, journalism and medicine being particularly noteworthy. Dasari Kotiratnam was the first actress to set up a theatre group while Venkubai and Kamala of the Surabhi Company were well known stage artists. Dasari Kotiratnam later became the first woman to produce films. Teaching had, through the reform movement gained a fair degree of acceptability, with women being generally seen as more suited to teaching women. Yet, women like Constance Gibbs approached their profession with missionary zeal. A founder and architect of the Osmania University Women's College, she dedicated herself to the cause

of women's education, visiting homes to persuade women out of purdah. The role of a teacher was not merely to teach but to find the pupils to teach and to convince the reluctant of the necessity of education.

In medicine, the rigour of training and medical practice and the impossibility of a clear cut separation of men and women in the public hospitals, made the struggle of the first women in the medical profession more poignant. This at a time when Western Medicine had only recently entered India, and was still contending for legitimacy with indigenous systems. Without going into the merits of the various contending systems of medicine, it can be stated quite simply that for women to opt for a career in western medicine and practice it with skill, humility and in the face of adversity both for being women and for practising an alien craft was commendable. The memoirs of Dr. Haimabati Sen of Bengal (1866-1933) a child widow who went on to become a doctor speak of her experiences as a child bride of an ageing debauch husband and as a child widow who remarries an ineffectual and irresponsible man, of her struggle to study medicine and make ends meet, spinning between birthing, mothering (her own and adoptive children) and doctoring.[19] In Hyderabad, Dr. Prema Masilamani Naidu, Dr. Shanthabai Kirloskar and Dr. Marceline Lima bore the reponsibility of expanding the meaning of health care for women when mortality in general was high, particularly higher for women and children, when epidemics like the Plague decimated entire populations between 1924 and 1936. Dr. P.M. Naidu, a legend in her own lifetime, singlehandedly reorganised and updated the Government Maternity Hospital in Hyderabad, a direct intervention that transformed the meaning of health care for women and children in the region. Dr. Marceline Lima, was perhaps the only woman doctor to have worked with Plague victims. Recognising the need for education and the fact of people's lack of access to education, Dr. Lima supported several children who wanted an education and could not afford it. Dr. Ranganayakamma, a Gandhian, doctor, freedom fighter and social activist, worked primarily in Bezawada, practising medicine, setting up a shelter for widowed and destitute women and training these women as nurses so they could support themselves.


Women's Political Education Camp, Bezawada, c.1940

With education and the active propagation of reform, women moved into the nationalist struggle. When Margaret Cousins and Sarojini Naidu led the delegation to Montagu in 1917 to demand suffrage for women, they were in fact taking the first step in the assertion of women's political rights.

This was a significant period in the history of women's mobilisation in Andhra as well. Many women from Andhra attended the Calcutta Congress in 1917. Women provided shelter to terrorists facing state repression. When Annie Besant was arrested in 1917 in Ootacamund, protest meetings in Guntur, Vijayawada, Kakinada, Machilipatnam, Madanapalli, Bellary, Cuddappah, Chandragiri, Eluru and Tenali were attended by a large number of women.

In response to the Nagpur resolution of the Congress, the Andhra Provincial Congress Committee met at Vijayawada in January 1921 and decided to step up the boycott and the constructive programme. A multitude of propaganda devices was used to popularise the non-cooperation movement. The Chirala Perala Movement and the Pullari Satyagraha in Palnadu in 1921 were an important part of the Civil Disobedience Movement. Chirala and Perala are two neighbouring villages in Bapatla Taluk of Guntur District with a population of 15,000. From 1915, there were plans to constitute them into a municipality. For the inhabitants, largely poor people – petty ryots, weavers and labourers – this would mean an increase in local taxation from Rs. 4,000 that they were currently paying as a Panchayat Union to Rs. 40,000, without corresponding benefits. Despite large-scale protests to this proposal, the municipality was forced on them in 1919, leading to protests, memorials to the government and a no tax campaign by the people. In March 1921, twelve of those who refused to pay taxes were arrested. Among them was an elderly lady, Ravuri Alivelu Mangathayaramma, who was perhaps one of the first women to be sent to prison for a political offence.[20] She appeared before the Magistrate's Court in Bapatla and was sentenced to seven days in jail.

On Gandhi's suggestion that a mass exodus from the town would automatically result in the disappearance of the municipality, the people of Chirala moved to temporary makeshift shelters in Ramanagar under the leadership of Duggirala Gopalakrishnayya in April 1921 and lived there for eleven months. They experimented with the idea of a parallel government, establishing Panchayat representatives of all communities, passing necessary legislative enactments and issuing administrative orders.[21] There is however, no record of the change in women's lives during this period. When Gandhi called off the Civil Disobedience Movement after Chauri Chaura in 1922, they returned to their homes in Chirala and reconciled themselves to the continuance of the municipality.

The people of Palnad were required to pay prohibitively high fees for grazing their cattle, for cutting wood for fuel and for gathering leaf manure. They were also persecuted constantly by the subordinate staff of the Forest administration. Conditions were particularly bad in 1921 owing to an unfavourable season, shortage of food and water and rigorous enforcement of forest rules. When the concessions they demanded were delayed, the people decided to organise a social boycott of both the forest and revenue departments. The boycott had its centre at Macherla and the villages in its

neighbourhood, and resulted in a complete suspension of essential services to all government officials. Unnava Lakshminarayana and Madabhushi Vedantam Narasimhachari who came to lead a peaceful protest in Palnad were arrested in Macherla. Led by Unnava Lakshmibai there was a massive protest in Guntur and a no tax campaign in Palnad. Reporting this incident, the *Andhra Patrika* of 17 August 1921 says: "When Unnava's wife hailed her husband on his arrest in Guntur, hundreds of women steered the chariot of Swaraj with their gentle hands... In this you can see the outpouring of peoples' power." The situation precipitated in February 1922, with Swaraj being proclaimed in several villages. On 26th February, on the outskirts of Minchalapadu, a police posse that had seized fifty goats and a hundred and twenty buffaloes sent to graze in defiance of forest rules was attacked by a crowd of two to three hundred men and women. The firing that followed killed one of the leaders of the Palnad struggle, Kannuganti Hanumanthu. Among those arrested subsequently were 28 men and 9 women.[22]

It was in this environment that the Kakinada Congress Mahasabha was held in 1923. Women came from all over Andhra. Hundreds worked as volunteers. Fifteen year old Durgabai recruited many women as volunteers but could not work herself because she was too young. For women, the experience of leaving their homes, their villages and their families was enormously liberating. This was a period when Duvvuri Subbamma, Ponaka Kanakamma and Unnava Lakshmibayamma "excelled the men propagandists in their ability to sway large masses of people."[23] The Ladies' Congress Committee was formed in January 1922 and was reported to have done remarkable work in the organisation of use and production of Khaddar. Subbamma, the organizer of the Ladies' Congress Committee was "the first lady patriot to be called upon to furnish security for good behaviour and to be sentenced to one year's rigorous imprisonment."[24]

In 1925 the Andhra Sadhavi Sangham was set up by Nadimpalli Sundaramma, Goteti Manikyamba and T. Varalakshmamma. In May 1925, speaking at the Godavari Ladies' Conference, Goteti Manikyamba said that increasing differences of opinion among political leaders were delaying Swaraj, there was a rise in orthodoxy and conservatism and women had as yet no economic and political rights on par with men. She placed the responsibility of imparting a national education, fulfilling the constructive programme and producing khaddar squarely on women. Duvvuri Subbamma, speaking at the same meeting condemned the practice of untouchability. Along with the Andhra Mahasabhas, Andhra Mahila Sabhas were also being held. Nadimpalli Sundaramma presided over one such conference. A forum was established to train women for the nationalist movement.

While there were organisations set up at the national level during this period the single most influential organisation in the early twentieth century was the All India Women's Conference initiated by Margaret Cousins in 1927, incorporating the Women's Indian Association which was started in 1917 by Cousins, Dorothy Jinarajadasa and Annie Besant, all British women. Achanta Rukmini, an associate of Margaret Cousins was the first secretary of the All India Women's Conference. Although education was primary on the agenda of the AIWC during its formative years, very soon members recognised the indivisibility of issues and drew the link between education, women's suffrage, social problems–dowry, purdah, child marriage and widow remarriage – and colonisation. The setting up of the All India Women's Conference coincided with the appointment of the Simon Commission to explore the possibility of establishing responsible government in India. This marked a turning point in the nationalist struggle with nationalist leaders stepping up their demand for complete independence and Gandhi launching the civil disobedience movement in 1930.[25]


L to R: Sugra Humayun Mirza, Vijayalakshmi Pandit, Padmaja Naidu and Sardar Patel's sister, at a meeting of the "All India Women's Conference" {Courtesy : Col. Y.A. Mirza}

When Gandhi and Kasturba came to Hyderabad in 1929, there was a special conference arranged for women. The call for Swadeshi and boycott of foreign goods appealed to women and a committee was set up under the leadership of Padmaja Naidu to implement its programme. Although Gandhi was reluctant to let women participate in the Salt Satyagraha, Sarojini Naidu took part in the Dandi March in 1930. After Gandhi's arrest, she assumed leadership as Dictator of the March to the Government Salt Depot in Dharasana. On May 21, a crowd of about 2500 persons assembled and Sarojini Naidu addressed them: "You will be beaten, but you will not resist; you must not even raise a hand to ward off the blows."[26] Inspired by her, women in Andhra began to make salt in Guntur near Konda Parvathamma's house inviting lathi charge and arrest, in Maripadu of Nellore district, near Chinnapuram in Bandar, near Vadarevu in Chirala, Kanuparthi, Devarampadu, Matlapalem, Cholangi, Visakhapatnam, Ganjam district – Nepadu, and the seashore in Madras. In Guntur, as the girls in Sarada Niketan applied kumkum to the foreheads of Satyagrahis singing national songs the Satyagrahis made salt and got arrested. Two hundred people, men and women, walked five miles to the camp at Vadarevu made salt and returned home.

The Satyagraha camps in Devarampadu, Nellore, Komaravolu ashram, Angaluru ashram worked intensely during the Salt Satyagraha. Women assumed leadership everywhere. Unnava Lakshmi Bai went to the Devarampadu camp. The batches of Satyagrahis who came to the camp would halt at each village they passed through holding meetings. If the



'omen's Conference, West Godavari District, 24-25 December, 1943. Sitting on Chairs – left to right : Degala Venkataratnamma, Parakala Ahalyadevi, Venkayamma, Sanku Lakshmi Kantham, Srimati Yallabandi, Goparaju Seetadevi, Bhoopatiraju Bangaramma, Manikonda Suryavati, not known, ·natulasamma, not known, Parakala Ratnamma, Achanta Seshamma, Alluri Annapoorna. Among those sitting on floor are : Vemulapalli Vimala, ıti Suryakantham, Kommareddi Prameela. Among those standing are : Nekkanti Subbayamma, Nadimarti Syamala, Nadimarti Ramadevi

police occupied one camp then another batch of volunteers would enter the fray. The Devarampadu camp was attacked by the police thrice and a hundred women faced the police and took part in the Satyagraha boldly. More than ten women were arrested on the 3rd and 4th April 1930 in the Nalluru Camp. Gaddapati Picchamma led a procession of women carrying national flags on 8th April in Repalle. When six women from the camp were arrested the situation grew tense. With Pichamma leading them the women took over the camp and set fire to foreign goods. The police, after arresting them, made them walk to Repalle sub jail.

Near the Kommaravolu Ashram women fought fiercely to save the national flag from the police and took over the Bhatlapenumarru Library. In the early stages the police used to throw dirty water with chilli powder at women without arresting them. They would abuse them, transport them far away from home, forcing them to walk back long miles. The government hired people to harass these women emotionally and physically, in an attempt to break their will. In the second phase arrests became inevitable. Katragadda Hanumayamma was sentenced to a year's imprisonment and fined four hundred rupees for feeding satyagrahis. Women would avoid the police and travel from village to village propagating nationalist ideas. Eleven-year old Sugunamani performed satyagraha in Angaluru disregarding advice and was arrested and sentenced to two years imprisonment. She was sent to the Borstal School. In Siddapuram, in West Godavari, Tallapragada Vishwasundaramma conducted a camp. The Reserve Police wrought havoc on a camp set up in the Gandhi National School. Many women were arrested including Duggirala Kamalamma, Dasari Krishaveni, Srugavarapu Lakshminarasamma, Kommuri Veera Venkatamma and Sathiraju Shyamalamba. Many Congress meetings were held all over Andhra defying prohibitory orders and Section 144. Women presided over these meetings. Rudraraju Bangaramma presided over a district meeting held in Palakolu in Narasapuram District. Tallapragada Vishwasundaramma presided over a meeting in Guntur Taluk. Kambampati Manikyamba presided over the Tenali Taluk meeting. Vedantam Kamala Devi presided over the Andhra State Political Conference.

The *Andhra Patrika* of 1932 lauds Durga Bai in Chennapuri, Unnava Lakshmi Bai in Guntur, Rukmini in Vedaranyam and other young women for spreading the fame of Andhra with their deeds of bravery.

After the Salt Satyagraha many women went to jail for individual satyagraha. After that they were jailed during the Quit India Movement. When Mudtivarthi Satyanarayana and Vemuri Venkatasubbaya escaped from the police, wounded in the Ongole Bomb case, Ravipati Lakshmi Devi and Subbamma gave them shelter. The police took Subbamma into custody and tortured her in the Kurichedu police station in an attempt to get information. Yakasiri Chellamma, in Venkatagiri, Duggempudi Veeramma in Durgasamudram and Gunamma in Parlakamidi fought with forest officials and won the right to graze their cattle. Sasumanu Gunamma assumed leadership over the struggle in the Mandasa estate in Sompeta in 1940. She was pregnant when she confronted the police in Rajimanipuram and died in a firing. The village was named Veeragunamapuram after her. Gorla Punamma was also wounded in that firing and sent to jail. There were women who were pregnant and delivered children in jail, like Koneru Bharathamma and women who went to jail with suckling infants like Saraswathi Gora. The women used to march through the streets of Bezawada wearing khaki shorts and wielding sticks. Students and labourers were urged to go on strike. Vakils and government servants were persuaded to resign, and no tax campaigns intensified in all parts of the state. On 15th September 1942, eleven Congressmen led by



Melly Zollinger visited the houses of lawyers in Bezawada and requested them to suspend practice.[27] On 2nd October 1942, Melly Zollinger was arrested when she hoisted a Congress flag, distributed leaflets, shouted slogans and attempted to hold a meeting at Bezawada.[28]

In Telangana, women like Gyankumari Heda, Padmaja Naidu and Brijrani hoisted national flags. Vimala Devi Melkote, Sumitra Prasad, Sangam Lakshmi Bai worked to propagate ideas of the nationalist movement. As the Communist influence in the Andhra Mahasabha was stronger than that of the Congress moderates, the fight against Razakars and landlord exploitation began and the consciousness in villages grew.

In the Telangana region both Hindu and Muslim women of middle class families were bound by purdah and the courage and determination they displayed to step out of purdah and enter the public arena was of a high order. The Nav Jeevan Mandal with a membership of nearly two thousand Hindi-speaking women was instrumental in bringing women into public life. Full of women from different sections of society ranging from ranis and begums to the RSS, Congress, and conservatives, the Nav Jeevan Mandal provided a forum for all those who felt the urge to work together for the cause of women and the country. The Mandal contributed active members to the left movement like Brijrani Gour, Pramila Tai, Sarju Ben and Yashoda Ben to name a few.

1938 was a year of new and increased political consciousness in Hyderabad. The State Congress began the Satyagraha Movement. Students and women defied the ban on the singing of Vandemataram. Many Muslim progressives opposed the Nizam's rule and worked to spread socialist consciousness among the youth. Progressive papers and literature appeared rapidly in the 1930's and papers like *Payam* and *Rayat* and the monthly magazine *Nigar* edited by Niaz Fatehpuri found their way into the Nizam's state inspiring people. The All Hyderabad Students Union formed in 1939 had three women on its Executive Council at a time when women were permitted to attend classes only sitting behind *chilmans*. A sizeable number of Muslim women gave up purdah at the cost of being called Kafirs to take on public work and along with Hindu women began to speak at public meetings. Mallu Swarajyam, Jamalunissa Baji, Razia Begum, Kumudini Devi were all women who came out of purdah into public life.

The Andhra Maha Sabha which had started initially as an assertion of the socio-cultural rights of the Telugu people began to grow more political in its focus and gradually move from a moderate to a more radical position. The resolutions in the third annual conference of the Andhra Maha Sabha on peasant issues gained the support of the rich peasantry for the revolutionary struggles of the future years. In the face of repression and threats to ban the organisation there were efforts to set up the State Congress. Peasant unrest and protests had also built up in areas like Bhongir.

With the outbreak of the Second World War in 1939 the Communist Party was banned but continued to work within the Andhra Maha Sabha until the rift between the moderates and the militants resulted in a split during the Bhongir Conference in 1944. The control of land being critical to the survival of a people "land to the tiller" and the "abolition of zamindari" were the main planks of the nationalist demands for land reform. Komuram Bhim, the legendary leader of the Gonds was killed by the Nizam's police in 1940 over a struggle to retain tribal rights to forest land in Adilabad. Komuram Som Bai's fight with an infant strapped to her waist in the pitched battle with the police when her husband was killed is a little known fact.

Chityala Ailamma's struggle to establish her right to cultivate her own land marks in a sense the beginning of the Telangana Peasant Struggle. Women who poured into the Telangana Peasant Struggle in an unending stream, strengthening it were in fact the back bone of the movement. They used pounding pestles and chilli powder, carried stones and slings, provided food and shelter, ran guns, collected funds, distributed literature tended the wounded and provided cover for fleeing comrades by loudly mourning a faked death or celebrating a birthing or coming of age. Rural women were directly affected by the levies and land issues, which come first. As Pesaru Sattemma says, "The struggle was for land. Why should the poor be without land? Why should it lie barren?".

In 1945 when the Andhra Maha Sabha gave a call for the overthrow of the Nizam's regime and the struggles in the countryside against the feudal jagirdari system intensified. During the reign of terror unleashed on the countryside by a police armed with stenguns, countless women were assaulted and raped in Aknoor and Machireddipalli. The terror was so great that Padmaja Naidu, was asked by Gandhiji to enquire into the mass rapes and submit a report. Women in Akkirajupalli were forced to strip and dance before the Razakars and often fled to the forest, leaving babies in their cradles. They threw chilli powder at them and ran away sometimes. Suffering untold destruction, violence and the death

of their children these women survived and still gave away scarce food to comrades who were hiding in the forest and asked for food. Women were gagged, raped, beaten and sometimes burnt together yet unwavering in their support of the Party. Several women made the difficult choice between motherhood and the movement, deserting babies and undergoing abortions in trying conditions. Kamalamma and Comrade Padma were just two of the many women asked to give away a child, Koteswaramma went through an abortion which affected her health seriously.

Meanwhile dalams were being trained and prepared with men and women in Vijayawada. The Andhra Communist Party supported the struggle through training, medical help, fund raising and cultural activity. Dr. Acchamamba, Kondapalli Koteswaramma, Moturi Udayam were among the many women from the Andhra Communist Party who provided this support. As the guerilla struggle spread over Telangana, many landlords were defeated. Warangal, Karimnagar, Nalgonda, Khammam, Medak and Adilabad were in the thick of the movement. The Nizam's administration ground to a halt in nearly four thousand villages, Gram Rajyas were established, land distributed, vetti abolished, debts cancelled, and tenants and toddy tappers regained their rights.



Women in the Telangana Peasant Struggle

In this politically vibrant environment women seized arms to drive back marauding Razakars. In Penukonda, two hundred women got together and drove the police out using any weapon they could lay hands on. In Appajipet, the women of the village surrounded a police van and rescued three Andhra Maha Sabha workers using wooden pestles and chilli powder. Women of Tullapallem village were arrested for supporting the peasants against the Rajah of Challapalli. While this struggle was at its most intense in Telangana the Andhra Mahila Sangham was protesting against Section 144 demanding their right to function as a democratic organisation in Andhra.

Events took a new turn as the Indian Government decided to send in its Army when the Nizam proclaimed independence and refused to merge with the Indian Union. The Police Action in 1948 resulted in disbanding the Razakars but turned on the Communist Party. Repression increased, the struggle intensified, old allies in the rich peasantry had vanished with the old enemy, the Nizam, thousands were killed and the dalams forced to retreat into the forests. In 1951 the Telangana Peasant Struggle was finally called off. The rural ethos of Telangana however had radically changed. Women had come out of purdah, vetti was abolished, lands were distributed and levy was gone. Women by their presence in the struggle had put issues of their rights on the agenda and domestic violence, sexual harrassment and rape were recognised and dealt with as crimes. The presence of women had shaped the concept of a Nava Samajam where men and women would be equal and where domestic responsibility would be shared.[29]

In 1941 the All India Women's Conference was held in Kakinada with the support of the Congress. Vijayalakshmi Pandit and Kamala Devi Chattopadhaya were among those present. By then the Communist Party had also encouraged the formation of women's sanghas across the state. Manikonda Suryavathi and Vavilala Ahalya Devi and Gokaraju Sita Devi, all members of the Communist Party, attended these conferences and demanded, without success that the membership fee should be reduced from three rupees to four annas so that the rural poor could become members. Manikonda Suryavathi was admitted as a member of the AIWC. Suryavathi petitioned the Government in 1942 on behalf of the Rythu Sangham and then led a huge rally demanding the Krishna Jilla Canal. When the Government failed to respond she and Kondapalli Koteswaramma and many other women built the Krishna Zilla Canal digging and carrying baskets of earth on their heads along with hundreds of volunteers. Udayam tells of how the Party had to just issue an order and she would execute it no matter how difficult it seemed. Many women felt that the movement gave them the power to act. As communists they felt they could do anything.

The women in the Communist Party took keen interest in promoting women's sanghas. They conducted a political training camp in Bezawada in 1943 to raise the awareness of women on issues like the history of India, the political world, health, science, childbirth, child care, status of women, women's issues, women and laws, aim of the women's movement aims, self defence, first aid, reading newspapers, and public discourse. Dr. Kommaraju Acchamamba, Pucchalapalli Sundarayya, Chandra Rajeshwar Rao, Maddukur Chandrasekhara Rao, Kambambati Satyanarayana and Chalasani Vasundara Rao were some of the teachers at this course. Gokaraju Sita Devi talks about how these political classes opened up a world of information and knowledge they had no access to before. This was almost immediately after the Japanese bombing of Kakinada and Visakhapatnam in 1942, and the sudden realisation by the people that the British government was incapable of protecting their interests. The widespread protest and sabotage by the people under the leadership of the Congress led to violent repression by the police. One account mentions that "the wife of a proclaimed offender was stripped naked and was raped by 10 policemen and was also allowed to be raped by another 10 persons..."[30]

By the time of the conference in Bezawada, Krishna District, in April 1945 these influences were very strong in Andhra. Hajra Begum, a leader of the All India Women's Conference, inaugurated the conference. And Melly Zollinger hoisted the flag. Acchamamba presided over the conference and a dance ballet on the Bengal Famine was presented by Dasari Paripurna. Almost two thousand women came to this conference, some walking, others travelling by bullock carts. By the time the first Andhra State Women's Conference was held in Chilukaluru in Guntur there were mahila sanghas in a hundred villages in seven districts already working actively. Nearly six thousand women attended the public meeting and ten thousand women came to the cultural programmes.

The government banned the State Women's Conference held in May 1948. A thousand women marched in a procession defying the ban. Dr. Acchamamba, Melly Zollinger, Manikonda Suryavathi, Moturi Udayam and Kondapalli Koteshwaramma were arrested. Dr. Acchamamba and Manikonda Suryavathi were sent to Vellore jail.

The Burrakatha told by Tapi Rajamma, Radha and V.Sarojini who were part of the women's cultural squad of Krishna District spoke about rights, scientific knowledge, social reform, and swaraj. Theatre, literature, the performing arts and cinema played a critical role in this period, as vehicles for the transmission of nationalist ideas. The Praja Natya Mandali worked to promote a progressive consciousness among the people, and generate public opinion against colonialism and exploitation. These provided the platform on which the emerging intellectual community could consolidate itself. Women, we find, have been crucial to the creation of the platform as well as to its consolidation.

Women have been writing in Telugu since the fifteenth century. Bhandaru Achamamba, Pulugurti Lakshminarsamamba, Vinjamuri Venkataratnam, Kotikalapudi Sitamma, Balantrapu Seshamma and Kanuparti Varalakshmamma and Zeenat Sajida wrote within the context of reform, and were the first women writers of modern Andhra. Dasari Ramatilakam, Surabhi Kamalabai, Rushendramani, Sriranjani, Gangaratnam, Abburi Kamala Devi, Gaduri Savitri and Kommuri Padmavati Devi opened up the stage to women at a time when purdah was still a norm in many communities, a time when the stage was identified with public/immoral women. Anasuya Devi and Seeta Devi, both daughters of Vinjamuri Venkataratnam took to singing folk songs, demonstrating that once women had stepped out to take their place in the public sphere, they fanned out disregarding existing boundaries and redefining notions of women's spaces. Within the broad realm of popular public culture, women straddled different forms with ease and moved from one to another with amazing proficiency. Anjali Devi, Sarada, Bhanumati and Suryakantham used cinema to create role models in society and had an unparalleled foothold in the industry right through their active careers.

For two decades after independence, women flooded the literary and cultural fields. Malathi Chandur, Latha, Sridevi, Vasireddy Seeta Devi and Ranganayakamma expanded the readership of novels in general, and through their work, created space for hundreds of women to write and publish their work. Zeenat Sajida and Jeelani Bano put their energies into securing recognition for Deccani Urdu. Literary critics and scholars like Yashoda Reddy and Nayani Krishna Kumari brought recognition and academic legitimacy to the Telangana dialect and folk literatures. In the performing arts, Shoba Naidu, Yamini Krishnamurti, Uma Rama Rao and Sumathi Kaushal made their mark as performers and teachers of Kuchipudi, a dance form that was, till their entry, an exclusively male preserve. The initiatives of women in the sixties extended to their entry into professions like law, science (as distinct from medicine), animal husbandry and government service, K. Amareswari, Vinodini Reddy, Mahtab Bamji, Snehalatha Bhoopal and Daphne de Rebello having played the critical role of opening out new tracks for the increasing number of women in Independent India who were now opting for higher education and entrepreneurship.

However, the close of the sixties, despite extremely significant gains made by women for women, marked a gradual closure of public spaces to women. There was a transformation of the meaning of these public spaces, and the fading out of the Nava Samajam that women of the earlier era had tried to build so assiduously, evident in the sharp decline in theatre, the sharp changes in the character of cinema, and a fading of the energetic and sonorous voices of resistance.

Two decades after the formation of Andhra Pradesh, the benefits of independence and development had still not reached the people.

The sixties was a decade of unrest and struggle all over India and all over the world. Student revolts and struggles across the world grew sharply. This was reflected in Andhra, in the large number of students who took part in the Visakhapatnam Steel Factory struggle in the mid sixties. The Srikakulam Girijan Struggle under the leadership of the

Communist Party of India (Marxist-Leninist) raised several significant questions. Landlords, moneylenders and forest officials exploited the Girijans and deprived them of their right to podu cultivation and forest produce. High rates of interest, low wages and low prices for their produce worsened their condition and affected the Girijan women's condition adversely. By 1967 the Girijana Sangham had won many victories. The wages had gone up and the tiller had won the right to two-thirds of the harvest. Five thousand acres of wasteland had been distributed to the peasants. Huge debts had been written off. The landlords and moneylenders in collusion with the government tried to break the struggle. Two girijans Koranna and Manganna were shot dead. With that the Girijan Movement turned into an armed struggle. Among the women who came into leadership during the final stages of the struggle were Panchadi Nirmala, Choudhary Sampoornamma, Puli Ramanamma, Medavarapu Ramasita, Tamadu Chandramma from the plains. There were several girijan women as well in the struggle. Working with the dalams and providing food and water to them, the women played a critical role in the struggle. They protected the secret hideouts of the dalams. Hundreds of women were arrested in the course of the struggle and faced torture and violence in police camps. Of the seventeen women killed in police encounters, thirteen were girijan women. The deaths of women in police encounters demonstrated yet again that women's involvement in struggles, far from being passive or nominal, put them in positions of risk and vulnerability on par with men.

Reflecting this political turbulence and in response to it, literature during the late sixties and seventies was marked by the rise of revolutionary writing, with a few women playing an active part in the Revolutionary Writers' Association (VIRASAM).

By this time the uneven development and exploitation of the Telangana region caused widespread discontent and unrest in the region. Students were a part of the Separate Telangana Movement and women like T. N. Sadalakshmi and Eshwari Bai were leaders of the movement between 1969 and 1973. The proclamation of Emergency in 1975 and the ensuing repression of all democratic forces across the country resulted in a democratic upsurge by the people under the leadership of Jayaprakash Narayan. The mood and character of this moment was reminiscent of the Freedom Struggle at its peak. Andhra Pradesh occupied a vital place in this upsurge, through its resistance struggles and movement for civil liberties.

The infringement of the rights of political association and the right to life and personal liberty of political activists from the late sixties in Andhra created the conditions for the emergence of the civil liberties movement, under the leadership of Sri Sri. The Andhra Pradesh Civil Liberties Committee articulated an understanding of human rights, due process and rule of law within and outside courts, forcing state accountability on the critical question of the fundamental right to life and personal liberty. Investigating custodial deaths of political activists, the APCLC in the late seventies forged a national and international solidarity for peoples' struggles in the region, and provided an example for similar work in other parts of the country.

The infringement of the right to life and personal liberty carried an added dimension and an altogether different meaning for women. Although the Fundamental Rights resolution of the Indian National Congress postulated freedom, justice, dignity and equality for women as essential to nation building, women in Independent India were far from free. There was a sharp rise in violence against women in the family, dowry deaths, female infanticide, female feticide, sexual violence, female malnutrition, forced marriages, trafficking and rape. There was a higher drop out rate among girls of school-going age when compared to boys, and infant mortality rates among girls was higher. But there was no space to articulate these questions. Movements and struggles had only dealt with public/state violence.

One of the first women's groups in the country, the Progressive Organisation of Women (POW), started as a response to this generally deteriorating situation. The POW took up a series of campaigns on women's issues particularly sexual harassment, dowry, and obscenity with a high degree of militancy and popular approval drawing a large public following.

hatana, 1980



Several women's groups were formed in different parts of the state through the late seventies and eighties, articulating a consciousness of women's rights and campaigning in extremely creative and innovative ways against discrimination and violence against women, particularly domestic violence, rape, caste based violence and unequal wages. Stree Shakti Sanghatana, Feminist Study Circle and Dowry Death Investigation Committee were particularly active in Hyderabad.

One demand that came up in the course of this struggle by women's groups over issues of violence against women, particularly rape and dowry deaths, was the demand for women police officers, as women felt this would mitigate their suffering while in custody and make for more sympathetic investigation in the increasing cases of violence against them. Aruna Bahuguna's entry into the police force in 1979 marks this moment.

The eighties was appropriately, a decade of feminist writing particularly in Telugu, with poetry, novels, short stories and feminist literary criticism moving centre-stage in the literary arena. Writers like Volga, Jayaprabha, Kondepudi Nirmala, Patibandla Rajani and P.Satyavati introduced subjectivity into writing, while Ashraf Rafi, Katyayani Vidmahe, Qamar Jamaali and C. Mrinalini brought feminist perspectives into literary criticism.

From the mid eighties, violence against Dalits reached a peak in Andhra, Padirikuppam, Karamchedu, Neerukonda and Tsundur becoming synonymous with upper caste violence. The Dalit Mahasabha was formed immediately after the attack on Dalits at Karamchedu in 1985. Suvartha's initiative in Dalit mobilisation at this stage is important, particularly because this marked the re-emergence and consolidation of Dalit identity in a rapidly changing political milieu. The anti-reservation movements to protest against the implementation of the recommendations of the Mandal Commission in 1990 and the demolition of Babri Masjid in 1992, signalled the rise of upper caste assertions, communalism and religious fundamentalism, and the rapid and alarming erosion of the socio-political fabric.

In these troubled times, the strengthening of the Dalit Movement in Andhra Pradesh, and the building of coalitions against communalism across the board are reflected in literature, the sign of the times. Challapalli Swaroopa Rani, Darisi Sasinirmala and Vinodini brought Dalit feminist consciousness into Telugu literature, while Jameela Nishat and Shahjehana spoke about the meaning of being Muslim in India today.

The Anti Arrack Movement in 1992 marked the culmination of struggles for women's rights in Independent India, absorbing the perspectives and understanding of women's rights and struggles for democracy of the past three decades on a scale that matched women's participation in the Freedom Struggle and the Telangana Armed Struggle of the first half of the century. Thousands of women – predominantly Dalit and working class – poured into the streets demanding an end to domestic violence and exploitative revenue policies of the state. Doobagunta Rosamma and Sandhya led the struggle in different parts of the state. The government in power was brought down and the party that adopted the women's agenda voted in. And this victory, for the first time, belonged to the women of Andhra.

There has, in this past decade, been a parallel process at work in the mainstream political arena with the consolidation of women's wings in political parties and the widespread building of alliances. The Fourth World Conference on Women at Beijing in 1995 provided an opportunity for this coming together. Women who have been active in the post Emergency period in Andhra, have drawn inspiration from the life and work of the foremothers, several have returned to projects begun in that early period, be it by starting a women's journal, writing histories of women and struggles, writing stories and poetry, campaigning for political rights (now political representation for women), making a difference in education or entering new professions. What was a passion with our foremothers, games and sport, something they saw as necessary and liberating, has now become a profession, with young women like Purnima Rau, Karnam Malleswari and Koneru Humpy, carving out a space for coming generations of women.

This book presents profiles of women who have actively engaged in the production of ideologies and knowledge in the past century and a half in Andhra Pradesh, a process that has been shaped by women across class, caste, community and calling. It attempts to put in place the milestones of an intellectual history of the region.

ENDNOTES

1 K.N. Panikkar, *Culture, Ideology, Hegemony: Intellectuals and Social Consciousness in Colonial India*, New Delhi: Tulika, 1995, pp. 4-5.

2 K.N. Panikkar, *Culture, Ideology, Hegemony*, p.6, n.17.

3 Kalpana Kannabiran, "Temple Women in South India: A Study in Political Economy and Social History", unpublished Ph.D. dissertation, Jawaharlal Nehru University, 1992.

4 Churnika is a long unbroken, rhythmic chant of prose that intersperses music/songs in a dance.

5 V. Ramakrishna, *Social Reform in Andhra*, New Delhi: Vikas Publishing House, 1983, p.49.

6 V. Ramakrishna, *Social Reform in Andhra*, p.119.

7 Kandukuri Veeresalingam, *Rachanalu*, Volume I, Hyderabad: Visalandhra Publications, 1984, p. 123.

8 Kandukuri Veeresalingam, *Rachanalu*, Volume II, p. 242

9 Kandukuri Veeresalingam, *Rachanalu*, Volume II, Hyderabad: Visalandhra Publications, 1984, pp. 74-75.

10 V. Ramakrishna, *Social Reform in Andhra*, p.122, n.166.

11 K.N. Panikkar, *Culture, Ideology, Hegemony*, p.62.

12 K.N. Panikkar, *Culture, Ideology, Hegemony*, p.62.

13 R. Venkata Subba Rao, ed., *Kamla's Letters*, Madras, 1902, p.191, cf V. Ramakrishna, *Social Reform in Andhra*, p.89.

14 V. Ramakrishna, *Social Reform in Andhra*, p.52.

15 K.N. Panikkar, *Culture, Ideology, Hegemony*, p.105.

16 K.N. Panikkar, *Culture, Ideology, Hegemony*, p.67.

17 V. Ramakrishna, *Social Reform in Andhra*, pp. 58-59.

18 See V. Ramakrishna, *Social Reform in Andhra* for a detailed account.

19 Geraldine Forbes and Tapan Raychaudhuri, *The Memoirs of Dr. Haimabati Sen: From Child Widow to Lady Doctor*, New Delhi, Lotus, Roli Books, 2000.

20 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume III, Andhra Pradesh State Committee appointed for the compilation of A History of the Freedom Struggle in Andhra Pradesh, 1965, pp. 31-32.

21 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume III, p. 33.

22 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume III, p.38.

23 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume III, p.8.

24 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume III, p. 328.

25 Joanna Liddle and Rama Joshi, *Daughters of Independence:Gender, Caste and Class in India*, New Delhi: Kali for Women, 1986, pp.33-34.

26 A.C.Guha, *India's Struggle: Quarter of a Century (1921-1946)*, Part 1, New Delhi: Publications Department, Government of India, 1982, p.168.

27 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume IV, p. 913.

28 M. Venkatarangaiya, ed., *The Freedom Struggle in Andhra Pradesh*, Volume IV, p. 938.

29 Stree Shakti Sanghatana, *"We were making history…": Life Stories of Women in the Telangana People's Struggle*. Delhi: Kali for Women, 1989.

30 A.C.Guha, *India's Struggle: Quarter of a Century (1921-1946)*, Part 2, New Delhi: Publications Department, Government of India, 1982, p.542.

మహిళావరణం
WOMANSCAPE


KANDUKURI
RAJYALAKSHMI
(1851-1910)

కందుకూరి రాజ్యలక్ష్మి. ఆంధ్రదేశంలో సంఘసంస్కరణకు నడుంకట్టిన స్త్రీలలో మొదటి వారు కందుకూరి రాజ్యలక్ష్మి. స్త్రీవిద్య, వితంతు పునర్వివాహాలతో మొదలైన సంఘసంస్కరణోద్యమం రాజ్యలక్ష్మిగారి ఇంటినుంచే ప్రారంభమైందని చెప్పవచ్చు. ఈమె రాజమండ్రికి దగ్గరగా ఉన్న కాతేరు గ్రామంలో జన్మించారు. ఆ రోజులలో ఆడపిల్లలు చదువుకోవటం చాలా అరుదు. స్త్రీ విద్య అనే మాట విడ్డూరంగా వినపడే కాలంలో మేనమామ వెన్నేటి వెంకటరత్నము ప్రోత్సాహంతో రాజ్యలక్ష్మి బడికి వెళ్ళి చదువుకున్నారు. ఆమెకు ఎనిమిదవయేట కందుకూరి వీరేశలింగంతో వివాహం జరిగింది. ఈమె చిన్నతనం నుంచీ సాహసవంతురాలు. సంఘసంస్కరణోద్యమంలో జీవితమంతా నిందలు, నిష్టూరాలు, కష్టాలు, నష్టాలు భరించారు. ఆంధ్రదేశంలో మొదటి వితంతు వివాహం రాజ్యలక్ష్మి గారింట్లోనే జరిగింది.

వారు నడిపే వితంతు శరణాలయంలో చేరాలని, కుటుంబాలను ఒదిలి దూరాలనుంచి వచ్చే బాలవితంతువులతో, రాజ్యలక్ష్మి యెంతో ఆదరంగా మాట్లాడి ధైర్యం చెప్పేవారు. వారిలో చదువురాని వారుంటే తాను చదువు నేర్పేవారు. వితంతువులు ఏ సమయంలో వచ్చినా, తానే పనిలో ఉన్నా, అన్నిటినీ ఆపి, వచ్చిన వారికి కావలసిన సదుపాయాలు చేసేవారు. ఒక్కొక్క వివాహం ఒక్కో యజ్ఞంలా జరిగేది. కొట్లాటలు, అల్లర్లు, పెళ్ళిని బలవంతంగా ఆపించే యత్నాలు ఎన్నో జరిగేవి. వారి ఇంటిమీద దాడి జరిగిన రోజు కూడా రాజ్యలక్ష్మి ధైర్యం కోల్పోలేదు. పెళ్ళి చేసుకోవాలని వచ్చే వితంతువులను ఆదరించటమే కాదు, పురుషుల చేత మోసగించబడి, గర్భవతులై, బహిష్కృతులై ఏ దిక్కూలేని స్త్రీల కోసం, రాజ్యలక్ష్మి తన ఇంటి ఎదురుగా ఒక శరణాలయం స్థాపించారు. వారి సంగతంతా స్వయంగా విచారించి వాళ్ళ జీవితాలనొక దారికి తీసుకొచ్చే ప్రయత్నం చేసేవారు. ముగ్గురికి వివాహాలు చేసి పంపగలిగారు. ఇద్దరు స్త్రీలు పిల్లల్ని కని వెళ్ళిపోయారు. ఒక యువతిని ప్రసవసమయంలో క్రైస్తవ మిషనరీ ఆస్పత్రికి పంపిస్తే, ఆమెపుట్టిన బిడ్డను అక్కడే ఒదిలి వెళ్లబోతుంటే, ఆ బిడ్డను తాను తీసుకుని 'ప్రేమావతి' అని పేరు పెట్టి తాను చనిపోయేవరకూ పెంచారు. పనివాళ్ళు ఆ పసిపిల్ల పొత్తిళ్ళ గుడ్డలను ఉతకమంటే తానేఉతికారు. వితంతు వివాహాలు చేశారనే కోపంతో పనివాళ్ళెవరూ రాకపోతే తానే గోదావరి నుంచి నీళ్ళు మోసేవారు.

ఆమెకు విగ్రహారాధనలో నమ్మకంలేదు. బ్రహ్మ సమాజ పద్ధతులను అనుసరించేవారు. స్త్రీల కోసం ప్రార్థనా సమాజాన్ని స్థాపించి ప్రార్థనలు జరిపేవారు. కీర్తనలు రచించి అందరికీ నేర్పేవారు. 1906వ సంవత్సరంలో కందుకూరి రాజ్యలక్ష్మిగారు తన ఇంట్లో, క్రైస్తవులతో సహా అన్ని జాతులవారికీ సహపంక్తి భోజనాన్ని యేర్పాటు చేశారు. ఒకరోజు మాల యువకుడు స్పృహ తప్పి వీధిలో పడివుంటే చూసిన రాజ్యలక్ష్మి అతనిని అరుగు మీద పడుకోబెట్టి ఉపచారాలు చేశారు. అన్ని కులాల వారితో స్నేహంగా మసలుకునేవారు. వేశ్యావృత్తిలో బాధపడే స్త్రీలకోసం ఏమైనా చేయాలని తపన పడేవారు. 1905వ సంవత్సరంలో శ్రీ విక్టోరియా బాలికా పాఠశాలను రాజ్యలక్ష్మిగారి స్వగృహంలో స్థాపించారు. ఆమెకు పువ్వులంటే చాలా ఇష్టం. రోజూ తాను తలలో పువ్వులు పెట్టుకునేవారు. శరణాలయంలోని బాలవితంతువులందరికీ తాను స్వయంగా పూలు అలంకరించే వారు. వారికి సంగీతం నేర్పేవారు. అవసరమైతే పురుళ్ళు పోసేవారు. ఏపనీ లేకుండా సోమరిగా కూర్చోవటం ఆమెకు గిట్టదు. తన ధనం, ఆస్తీ హితకారిణీ సమాజానికి సంతోషంగా దానం చేశారు.

ఆమె చనిపోయిన రోజు అన్ని మతాలకూ, జాతులకూ చెందిన ప్రజలు వందలసంఖ్యలో తరలివచ్చి నివాళులిచ్చారంటే ఆమెకు ప్రజలలో ఉన్న నాయకత్వ స్థానం మనం అర్థం చేసుకోవచ్చు.

Kandukuri Rajyalakshmi. Undoubtedly the first woman in Andhra Pradesh to plunge into the work of social reform–women's education, widow remarriage and other revolutionary changes originated in Rajyalakshmi's house. Kandukuri Rajyalakshmi was born in a village called Katheru near Rajahmundry. In an age when the very mention of women's education raised scorn, Rajyalakshmi went to school and studied, encouraged by her uncle Venneti Venkataratnam. Married to Kandukuri Veeresalingam at the age of eight, she was a woman of courage and suffered abuse, accusations, troubles and loss as a result of her commitment to social reform.

Rajyalakshmi was a source of tremendous support and courage to the young widows who flocked from far and wide to the shelter for child widows that she ran in her home. She taught uneducated widows and would drop her work to attend to the needs of any child widow who had just arrived without hesitation.

The first widow remarriage in Andhra Pradesh took place in Rajyalakshmi's house. Every widow marriage performed was a veritable yagna. Quarrels, chaos, threats, attacks, attempts to stop the marriage at any cost were routine. Rajyalakshmi was undeterred even when her house was attacked. When servants, angry with the widow remarriages refused to work for her, she would carry water home from the Godavari and cook herself.

Not only did she help widows who wanted to remarry, she set up a rescue home for the ones who were cheated, pregnant and cast out by family and community. She looked to each of their needs personally, striving to bring some comfort and order into their lives. She managed to get three young women married. Two women gave birth under her care and then left. When a girl she had sent to the Christian Missionary Hospital wanted to leave her child behind, Rajyalakshmi brought the child home, called her Premavathi and cared for her till her death. Her servants refused to wash the baby's clothes and she washed them herself. A hard worker, she was impatient with laziness.

Rajyalakshmi did not believe in idol worship and was a follower of the *Brahmo Samaj*. She set up a Prarthana Samaj for women, held prayers there and wrote kirtans which she taught them. She arranged interdining for all castes and communities in her house. Once when a Mala boy fell unconscious in front of her house Rajyalakshmi brought him into the house, and nursed him. She moved freely with people of all castes and was deeply concerned about improving the lives of women in prostitution. She set up the Sri Victoria Girls' School in her house.

Rajyalakshmi loved to wear flowers in her hair everyday, encouraged the child widows in her house to wear flowers and taught them music, violating orthodox norms. She donated her wealth gladly to the *Hitakarini Samaj*. A significant figure of her time, respected for her resistance, hundreds of people of every caste and community flocked to grieve at her funeral.

" నేను తెలంగాణా స్త్రీని. ఆంధ్రదేశానికి చెందిన దాన్ని"

సరోజినీ నాయుడు "మాది నిజమైన తెలంగాణ. నైజాము ప్రాంతంలో ఎక్కువ భాగం తెలుగునాడే. మీరందరూ (మద్రాసు ప్రాంతంలో వుండే ఆంధ్రులు) నిజమైన ఆంధ్రభూమిలో నివసించుట లేదు. ఆంధ్రుల పూర్వ చరిత్ర, ప్రసిద్ధి కెక్కిన ఆంధ్ర వంశీయుల చరిత్ర అంతా తెలంగాణాకు సంబంధించి ఉన్నది. వరంగల్ మొదలైన తెలంగాణా ప్రాంతాలలో జాగ్రత్త చేయబడిన శిలాశాసనాలు చూస్తే ఆంధ్రుల కీర్తి బోధపడుతుంది".

సరోజినిదేవి తలిదండ్రులు బెంగాలీవారైనా హైదరాబాదులో స్థిరపడ్డారు. తండ్రి అఘోరనాథ చటోపాధ్యాయుడు హైదరాబాదులో నిజాం కళాశాల ప్రారంభకులలో ఒకరు. ఆ కళాశాలలోనే ఆచార్యుడిగా చివరివరకూ పనిచేశారు. ఆమె లండన్ కింగ్స్ కాలేజీలోనూ, కేంబ్రిడ్జిలోనూ చదువుకున్నారు. అనారోగ్య కారణాలతో ఇంగ్లండ్ నుంచి స్విట్జర్లాండ్ వెళ్ళారు. అంతకు ముందే సరోజినీ దేవి ఆంగ్లంలో కవితలు రాసేవారు. స్విట్జర్లాండ్‌లో ఆ కవితా వ్యాసంగం మరింత చురుకుగా సాగింది. ఆమె రాసిన కవిత్వం నాలుగు సంపుటాలుగా తర్వాతికాలంలో వెలువడింది. మధురమైన కవితల వల్ల ఆమెకు "నైటింగేల్ ఆఫ్ ఇండియా" అనే పేరు వచ్చింది. సరోజిని కులాంతర వివాహం చేసుకున్నారు. డాక్టర్ గోవిందరాజులు నాయుడుతో ఆమె వివాహాన్ని కందుకూరి వీరేశలింగం గారు జరిపించారు. 1905వ సంవత్సరంలో జాతీయోద్యమంలో ప్రవేశించాక ఆమె భారత రాజకీయరంగంలోని కీలక ఘట్టాలన్నింటిలో తన ముద్రను వేశారు. అప్పటి నుంచీ ఆమె జీవిత చరిత్రకూ జాతీయోద్యమ చరిత్రకూ పెద్ద తేడా ఉండదు.

సరోజినీ దేవి స్వరాజ్య నినాదంతో భారతదేశమంతటా పర్యటించి ఆ నినాదం వెనుక ప్రజలను సమీకరించారు. కాన్పూరులో జరిగిన (1925) కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షురాలయ్యారు. కాంగ్రెస్ మహాసభకు ఒక మహిళ సారథ్యం వహించటం పరాధీన భారతంలో అదే మొదటిసారి. 1937 ఎన్నికలలో పాల్గొనటం ఆమెకు వ్యక్తిగతంగా ఇష్టం లేకపోయినా కాంగ్రెస్ తరపున దేశమంతా తిరిగి ప్రచారం చేశారు. ఆమె మంచి ఉపన్యాసకురాలు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీతో పాటు దండికి బయలుదేరిన సాహసి సరోజినీదేవి. గాంధీ నెహ్రూ అరెస్టుల తర్వాత సరోజినీ నాయకత్వం కింద ఉప్పు కొఠారుల మీదకు వెళ్ళిన సత్యాగ్రహుల బృందాన్ని ఆపేందుకు పోలీసులు ప్రయత్నం చేసి చివరకు సరోజినీ దేవిని అరెస్టు చేశారు. ఆరోగ్య పరిస్థితిని కూడా లెక్కజేయకుండా క్విట్ ఇండియా ఉద్యమంలోనూ అరెస్టయ్యారు. దేశం స్వతంత్రమయ్యాక ఈమె సంయుక్త రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేశారు.

ఒక అగ్రశ్రేణి నాయకురాలిగా జాతీయోద్యమం వంటి పెద్ద ఉద్యమంలో ఉండటం సామాన్యమైన విషయం కాదు. ఉద్యమంలో నిర్ణయాధికార స్థానంలో ఉండేందుకు కావలసిన మేధ, చొరవ, వాక్చాతుర్యం, ధైర్యం వంటి గుణాలన్నీ సరోజినీదేవిలో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభ సమయాలలో సరోజినీ దేవి కీలకపాత్ర వహించేవారు. హాస్యంతో, చమత్కారంతో కూడిన ఆమె సంభాషణా చాతుర్యం ఎంత క్లిష్ట సందర్భాన్నయినా తేలిక చేయగలిగేది. గాంధీ నుంచీ మొదలుబెడితే ఎవరూ ఆమె హాస్య, వ్యంగ్య వాగ్బాణాల్నించి తప్పించుకోలేకపోయేవారు.

"I am a Telangana woman. I belong to Andhra Pradesh".

Sarojini Naidu believed that the true Telangana was the larger part of the Nizam's dominions. The rest of the Telugus had come from the Madras Presidency and so were not born on Andhra soil. The history of the Andhras, who had achieved fame belonged to Telangana and the sculptures at Warangal could testify to their glory.

Sarojini Naidu's parents were Bengalis settled in Hyderabad. Her mother Varada Sundari was a poet and her father Aghorenath Chattopadhyay was one of the founders of Nizam College and taught there all his life. Sarojini Naidu studied at King's College and Cambridge and went to Switzerland because of ill health. She had already started writing poetry and her output increased in Switzerland, and was later published in four collections. Sarojini's marriage with Dr. Govindarajulu Naidu was an intercaste marriage solemnised by Kandukuri Veeresalingam. In 1905 she entered the Nationalist Struggle and from that moment, regardless of her constant ill health, was part of the struggle. She soon moved to Madras and from that point onwards her personal story flowed along the course of the Nationalist Struggle.

She toured the country and mobilised popular opinion around the demand for Swaraj. She was elected President of the Congress Mahasabha held in Kanpur in 1925, the first woman to preside over the Congress in colonial India. Although personally opposed to the idea, she toured the country working for the Congress for the elections in 1937.

She set out with Gandhi on the Dandi March during the Salt Satyagraha. After Gandhi and Nehru were arrested, Sarojini led the Satyagraha towards the salt pans. Unable to stop the crowds the police arrested Sarojini Naidu. She was arrested again during the Quit India movement.

To reach her position as one of the chief leaders in the Freedom Struggle among the stalwarts present, was no ordinary feat. Sarojini's intelligence, eloquence and sharpness made her more than equal to the task. She played a significant role negotiating and settling matters of internal governance within the Congress. A vibrant personality, her sparkling humour, and her persuasiveness could lighten and dissolve difficult conflicts. No one, not even Gandhi, escaped her incisive wit and sharply satirical humour. After Independence she was first Governor of Uttar Pradesh.


SAROJINI
NAIDU
(1873-1949)



Bhandaru Acchamamba
(1874-1905)

"ఆప్తులైన పురుషులచే గృహమున నిర్బంధింపబడు స్త్రీలు రక్షితురాండ్రు కారు. ఏ స్త్రీలు తమ యాత్మను తామే కాపాడుకొందురో వారే సురక్షితురాండ్రు".

భండారు అచ్చమాంబ తెలుగులో మొదటి కథ రాశారు. తెలుగులో మొదటిగా స్త్రీల చరిత్ర రాసినది కూడా అచ్చమాంబే. ఆమె కృష్ణాజిల్లా నందిగామలో పుట్టారు. ఆమె తలిదండ్రులు గంగమాంబ, కొమఱ్ఱాజు వెంకటప్పయ్య. అచ్చమాంబ స్వయంకృషితో సంస్కృత కావ్యాలనూ, శాస్త్రాలనూ, వేద పురాణాలనూ చదివారు. మరాఠీ, ఇంగ్లీషు భాషలలో కూడా ప్రావీణ్యం సంపాదించారు. అచ్చమాంబకు స్త్రీ విద్య, స్త్రీల అభివృద్ధి అంటే అమితమైన శ్రద్ధాసక్తులు ఉన్నాయి. స్త్రీలు విద్య నేర్చుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే కోరికతో ఆమె రచనలు చేశారు. ఆంధ్రదేశమంతా తిరిగి ఉపన్యాసాలు ఇచ్చారు. అనేక పత్రికలలో వ్యాసాలు రాశారు. మహిళా సంఘాలు స్థాపించారు. 1902వ సంవత్సరంలో బందరులో 'బృందావన స్త్రీ సమాజం' అనే పేరుతో మొదటి మహిళా సంఘాన్ని స్థాపించారు. ఆరకంగా ఆంధ్రదేశంలో మహిళా ఉద్యమానికి కృషిచేసిన మొదటి వ్యక్తి భండారు అచ్చమాంబ. "అబలా సచ్చరిత్ర రత్నమాల" అనే పేరుతో ఆమె రాసిన పుస్తకంలో అనేక చారిత్రక దశలలో ప్రసిద్ధికెక్కిన స్త్రీల జీవిత విశేషాలు ఉన్నాయి. 'హిందూ సుందరి' పత్రికలో కొన్ని వ్యాసాలు రాశారు.

తెలుగులో మొదటి కథ రాసింది గురజాడ అని మొన్నమొన్నటి వరకూ అనుకునేవారు. అచ్చమాంబ కథ మొదటి కథగా స్త్రీ వాదులు చెప్పినపుడు ఆమె గ్రాంధిక భాషలో రాశారనీ, గురజాడ వ్యవహారిక భాషలో రాయటం వల్ల ఆధునిక కథగా గురజాడ కథనే చెప్పాలనీ కొందరు వాదిస్తున్నారు. అచ్చమాంబ వాడిన భాష సరళంగా, పాఠకులకు అర్థమవుతూ ఆసక్తిని కలిగిస్తుందేగాని, భాషాడంబరంతో కొరకుడు పడకుండా ఉండదు. గ్రాంధీకం నుండి పూర్తి వ్యవహారికంలోకి వచ్చేవరకూ భాష ఎన్ని దశలలోనో ఎన్నో విధాలుగా మార్పుచెందింది. అచ్చమాంబ తన కథకు వస్తువుగా తీసుకున్న ఇతివృత్తం ఆధునికమే. అచ్చమాంబా, గురజాడా ఇద్దరూ తమ కథలకు ఇతివృత్తంగా స్త్రీ విద్యనే ఎంచుకున్నారు. కథా రచనలో కూడా అచ్చమాంబ నేర్పుచూపారు. కథలో కొన్ని సన్నివేశాలను స్క్రీన్‌ప్లే రాసినట్లు రాశారు. జీవితంలో సున్నిత పార్శ్వాల చిత్రణలో ఈమె సిద్ధహస్తురాలని ఆమె రచనలు చదివినపుడు అనిపిస్తుంది. ఆమె స్త్రీ విద్యను ఒక ఉద్యమంలా తీసుకుందనటానికి ఆమె రాసిన విధానం ఒక ఉదాహరణ. సాహిత్యాన్ని సమాజ సంస్కరణకు ఉపయోగించిన మొదటి రచయిత్రిగా భండారు అచ్చమాంబను చెప్పుకోవచ్చు. 1904వ సంవత్సరంలో ఆమె రాసిన "బీద కుటుంబము" అన్న కథలో కూడా ఆనాటి పరిస్థితులను వాస్తవికంగా చిత్రించారు. భండారు అచ్చమాంబ మధ్యప్రదేశ్‌లోని భిలాస్‌పూర్‌లో మరణించారు.

"*Women confined at home by men who are close to them are not protected. It is those women who can protect themselves who are secure*".

Bhandaru Acchamamba has the distinction of being the first story writer in Telugu and the first women's historian in Telugu. Born in Nandigama in Krishna District, her parents were Gangamamba and Komarraju Venkatappayya. Acchamamba studied Sanskrit poetry, the shastras and the vedapuranas on her own. She also learnt Marathi and English.

Keenly interested in promoting women's education and progress, much of her writing was to further women's education. She travelled all over Andhra giving speeches, writing in several journals and set up mahila sanghams. She established the first mahila sangham in Bandar in 1902 and called it *Brindavana Stree Samajam*. Acchamamba was one of the first women to prepare the ground for a women's movement in Andhra. Her history of women called **Abala Sacharitra Ratnamala** tells us the story of different women who achieved distinction in various periods of history.

Till recently Gurajada was considered the first story writer in Telugu. When feminist scholars pointed out that Acchamamba's story was written earlier, critics contended that Acchamamba's style was archaic, whereas Gurajada wrote in spoken language. In fact it is Acchamamba's language which, far from being ornate and difficult to grasp, is simple, smooth and easily accessible to the ordinary reader. The subject matter of Acchamamba's story also makes it modern.

While both Gurajada and Acchamamba chose to write about women's education, Acchamamba's narration displays considerable skill which unfolds the scene of a wife who has just learnt to write, writing a letter to her husband and his response on reading it. Her writing displays her skill at depicting the gentle aspects of daily life. Acchamamba was the first to use literature for a social purpose and women's education was her priority. Her **Beeda Kutumbam** written in 1904 is a realistic portrayal of the social conditions of her time.

She tended students stricken by the Plague during the Bombay Congress and fell ill as a result. She died in Bilaspur in Madhya Pradesh.

బెంగుళూరు నాగరత్నమ్మ. తిరువాయూరులో త్యాగరాజ సమాధి నిర్మాణం జరిగి, ప్రతిఏటా ఎంతో వైభవంగా ఆరాధనోత్సవాలు జరుగుతున్నాయంటే అది బెంగుళూరి నాగరత్నమ్మ చలవ వల్లనే. మధుర గాయని, నర్తకి, రచయిత్రీ, పండితురాలు బెంగుళూరు నాగరత్నమ్మ మైసూరులో వకీలు సుబ్బారావు, పుత్తులక్ష్మిలకు జన్మించారు. చిన్నతనంలో సంస్కృతాన్నీ, సంగీతాన్నీ గిరిపట్ట తిమ్మయ్య వద్ద నేర్చుకున్నారు. వకీలు సుబ్బారావు, గిరిపట్ట తిమ్మయ్య, ఇద్దరూ తనను వదిలివేయటంతో పుత్తులక్ష్మి నాగరత్నమ్మను విద్వాంసురాలిగా, సకల కళా ప్రవీణగా చేయటానికి ఎంతో కష్టపడ్డారు. నాగరత్నమ్మ మునుస్వామి అప్ప వద్ద వయొలిన్, బెంగుళూరు కిట్టన్న దగ్గర భరతనాట్యం, మద్రాస్ తిరువెంకటాచారియన్ వద్ద అభినయం నేర్చుకున్నారు. తన పదిహేనవ ఏట వీణ శేషన్న ఇంట్లో మొదటి కచేరీ చేశారు. అనాటినుంచీ భారతదేశంలో, శ్రీలంకలో బెంగుళూరి నాగరత్నమ్మ పేరు ప్రసిద్ధి కెక్కింది. ఆమె 1905-1934 సంవత్సరాల మధ్యకాలంలో పన్నెండువందల ముప్పై అయిదు కచేరీలు చేశారు. ఆమె కంఠం "గంభీరం". ఆ కంఠస్వర మాధుర్యానికి శ్రోతలు పరవశులయ్యేవారు.

నాగరత్నమ్మ జీవితమంతా త్యాగరాజ ఆరాధనలోనే గడిచింది. ఆమె తన సర్వస్వాన్నీ త్యాగరాజుకే సమర్పించారు. ఆస్తులన్నీ అమ్మి, తన ఆదాయంతో జతచేసి కావేరీనదీ తీరాన త్యాగరాజ సమాధి నిర్మాణానికి 1921 అక్టోబర్ ఒకటవ తేదీన శంఖుస్థాపన చేశారు. 1925వ సంవత్సరం జనవరి 7వ తారీఖున కుంభాభిషేకం జరిపారు. 1949లో విల్లురాస్తూ ఆమె ఆస్తులను త్యాగరాజ సమాధికీ, త్యాగరాజ కీర్తనల ప్రచారానికి తిరువాయూరులో ఒక గురుకులం నిర్మించటానికీ ఇచ్చారు. త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించే సంప్రదాయాన్ని మొదలుపెట్టారు. ఆమె తన చివరి సంవత్సరాలను త్యాగబ్రహ్మ నిలయంలో శిష్యులకు త్యాగరాజ కృతులు నేర్పుతూ గడిపారు. ఆమె సమాధి త్యాగరాజ సమాధి సమీపంలోనే నిర్మించటంతో ఆమె చివరికోరిక తీరినట్లయింది.

ఆమె తెలుగులో 'మద్యపానము' అనే పుస్తకాన్ని రచించారు. "శ్రీత్యాగరాజ అష్టోత్తర నామావళి"ని సంస్కృతంలోనూ, "పంచీకరణ బౌధిక"ను తమిళంలోనూ రచించారు. తెలుగు సాహిత్యానికి ఆమె ఇచ్చిన అపురూపమైన కానుక "రాధికాసాంత్వనము". ముద్దు పళని 17వ శతాబ్దంలో రచించిన ఈ కావ్యాన్ని చదువుతూ, ఆ పాఠము సరిగా లేదని, వ్రాతప్రతిని తెప్పించి, పోల్చి, పరిష్కరించి, ఒక ప్రతిని తయారు చేసి, స్వయంగా రాసి, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారిచేత ప్రచురింపజేశారు. ఆ కావ్యానికి ఈమె రాసిన ముందుమాటలో కందుకూరి వీరేశలింగం చూపిన పురుషాధిక్యతను విమర్శించారు. 'ముద్దు పళని వేశ్య గాబట్టి శృంగారం పచ్చిగా రాసింద'నే వీరేశలింగం వాదనను తోసిపుచ్చి, 'పురుష కవులు శృంగారాన్ని ఎంత పచ్చిగా రాసినా ఫరవాలేదా' అని సూటిగా ప్రశ్నించారు. వీరేశలింగం ముద్దు పళని గురించి "ఇది జారత్వమే కులవృత్తిగా గల వేశ్య యగుటచే" అని రాసిన మాటలకు అభ్యంతరం చెబుతూ "అగ్నిసాక్షికముగా నొక మగనిం గట్టుకొని రెండవమగనితోఁబోవుట జారత్వ మనిపించుకొనును గాని వేశ్య జారిణి యనిపించుకోదు. బ్రహ్మసృష్టి నాఁటి నుండియు వచ్చుచున్న మా జాతికిఁగులవృత్తి యెట్టిదో ఆ సంగతి యంతయు వాత్స్యాయన కామసూత్రములఁజూచువారికి యదార్థముగోచరించును" అని ఎంతో ఆత్మగౌరవాన్ని ప్రకటించారు. రాధికా సాంత్వన కావ్యాన్ని అప్పటి బ్రిటీష ప్రభుత్వం నిషేధించింది. 1947లోగాని ఆ నిషేధాన్ని రద్దు చెయ్యలేదు.

బెంగుళూరి నాగరత్నమ్మ గారికి 1949వ సంవత్సరంలో భారత రాష్ట్రపతి 'త్యాగసేవాసక్తి' అనే బిరుదునిచ్చారు. పురాణం సూర్యనారాయణ తీర్థులు ఆమెకు "విద్యాసుందరి" బిరుదునిచ్చారు. కవిరాజ కృష్ణమూర్తి శాస్త్రి నాగరత్నమ్మను 'గానకళా విశారద' బిరుదుతో సత్కరించారు. ఎన్ని సత్కారాలందుకున్నా నాదోపాసనలోనే నిరంతరం జీవించిన నాగరత్నమ్మకు నిజమైన గౌరవం తిరువాయూరులో ఏటేటా జరిగే త్యాగరాజస్వామి ఆరాధనలే.

Bangalore Nagaratnamu. The Annual Tiruvayyaru Festival celebrating the life of Tyagaraja and paying homage to the saint-composer is an event that no devotee of music would miss. The construction of the Tyagaraja Samadhi on the banks of the Cauvery and the annual Tyagaraja Aradhana owe their existence to the determination of Bangalore Nagaratnamma.

Nagaratnamma, a gifted singer, dancer, writer and scholar was born in Mysore to Puttulakshmi and Vakil Subba Rao. Her mother struggled alone to train her daughter in the arts and make a scholar of her. Nagaratnamma learned music and Sanskrit for a short while as a child from Giripatta Thimayya. She learnt to play the violin from Munuswami Appa, Bharatanatyam from Bangalore Kittanna and abhinaya from Thiruvenkatachariar. After her first concert at the age of fifteen in Veena Seshanna's house, she soon grew famous in India and Srilanka. She sang at one thousand two hundred and thirty five concerts between 1905 and 1934, her powerful voice sending her audience into raptures.

Nagaratnamma spent her life in the worship of Tyagaraja. She poured her wealth and energy into building his Samadhi and establishing the festival. The foundation stone was laid on 1 October 1921 and the consecration was performed on 7 January 1925. She willed her entire property to the Samadhi, for the propagation of his music and set up a gurukul in Tiruvayyaru. Nagaratnamma instituted the tradition of a grand Tyagaraja Aradhana and spent her last years teaching at the gurukul. Her last wish to rest near Tyagaraja was fulfilled.

She wrote **Madyapanam** in Telugu, **Sri Tyagaraja Ashtothra Namavali** in Sanskrit and **Panchi Karana Baudhika** in Tamil. Her great contribution to Telugu literature was the publishing of **Radhika Santwanam,** a poem written by Muddupalani in the seventeenth century. Dissatisfied with the text available she traced the manuscript and prepared a fresh text, which was published by Vavilala Ramaswami Sastrulu and sons.

In the introduction to the volume she criticises the patriarchal assumptions of Kandukuri Veeresalingam who dismissed the work and the sringara rasa as obscene because Muddupalani was a courtesan. Further she argues with dignity and passion that to understand the true nature of their profession which is as old as creation one should study Vatsayana's **Kamasutra.** The British banned **Radhika Santwanam** published in 1910 and the ban was lifted in 1947.

The President of India conferred on her the title "Tyagasevasakta" in 1949. The Puranam Suryanarayanam Tirtha gave her the title "Vidyasundari". Kaviraj Krishnamurthi Sastri gave her the title of "Gana Kala Visharad". For Nagaratnamma who lived and breathed music, the living tribute to her memory is the annual Tyagaraja Aradhana at Tiruvayyaru.

Bangalore Nagaratnamu
(1878-1952)




MARGARET COUSINS
(1878-1954)

మార్గరెట్ కజిన్స్. ఐర్లండ్‌లో జన్మించిన మార్గరెట్ తన జీవితంలో ప్రధాన భాగం దక్షిణ భారతదేశంలో, ఆంధ్ర ప్రాంతాలలో గడిపారు. భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. భారత స్త్రీలలో ఒకరైపోయి మహిళోద్యమ నిర్మాణంలో భాగమయ్యారు. మార్గరెట్ ఐర్లాండ్‌లోని రాయల్ ఐరిష్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్‌లో చదువుకున్నారు. రాయల్ యూనివర్సిటీ నుంచి సంగీతంలో పట్టభద్రురాలయ్యారు. 1906వ సంవత్సరంలో ఐరిష్ స్త్రీల ఓటు హక్కు కోసం ఒక సంఘాన్ని (ఐరిష్ విమెన్ ఫ్రాంచైస్ లీగు) యేర్పరిచి ఏడేళ్ళపాటు పోరాడి, ఐర్లాండ్‌లో ఇంగ్లండ్‌లో జైలు జీవితం కూడా గడిపారు. 1915లో భర్త డాక్టర్ జేమ్స్ హెచ్. కజిన్స్‌తో కలిసి భారతదేశం వచ్చారు. మద్రాసులోని దివ్యజ్ఞాన సమాజంలో అనిబిసెంట్‌తో కలిసి పనిచేశారు. 1916 నుంచి 1921 వరకూ మదనపల్లెలోని థియొసాఫికల్ కళాశాలలో పనిచేశారు. ఆ కాలంలోనే విమెన్స్ ఇండియన్ అసోసియేషన్ అనే స్త్రీల సంఘాన్ని ప్రారంభించి 'స్త్రీధర్మ' అనే పత్రికకు సంపాదకురాలిగా ఉన్నారు.

1926లో అఖిలభారత మహిళా మహాసభను ప్రారంభించిన స్త్రీలలో మార్గరెట్ కజిన్స్ ఒకరు. జాతీయోద్యమంలో పాల్గొని విదేశీ వస్తు బహిష్కరణకు నాయకత్వం వహించి, ఆ వస్తువులమ్మే దుకాణాల దగ్గర పికెటింగులు చేశారు. శాసనోల్లంఘన ఉద్యమంలో బ్రిటీష్ ప్రభుత్వం పత్రికల మీద సెన్సారును తీవ్రం చేసింది. సభలలో నాయకులు ఇచ్చే ఉపన్యాసాలను కూడా నిషేధించి వాక్ స్వాతంత్ర్యాన్ని లేకుండా చేసింది. ఈరెండు విషయాల గురించీ మార్గరెట్ తన నిరసనను తెలియజేసి అరెస్టయ్యారు. సంవత్సరం పాటు మద్రాసులో, వెల్లూరులో జైలు జీవితం గడిపారు.

భారతదేశం స్వతంత్రమయ్యాక మార్గరెట్ కజిన్స్ తన కృషినీ, కార్యక్రమాలనూ స్త్రీల, పిల్లల సంక్షేమం కోసం కేంద్రీకరించారు. ఈమె 'ఎవేకెనింగ్ ఆఫ్ ఏసియన్ విమెన్‌హుడ్' 'ఇండియన్ విమెన్ హుడ్ టుడే' అనే పుస్తకాలు రాశారు. సరోజినీ నాయుడుకి ఈమె మంచి స్నేహితురాలు. సరోజినీ నాయుడు గురించి వ్యాసాలురాశారు. మద్రాసులోనే కాలధర్మం చెందారు.

Margaret Cousins. Born in Ireland, Margaret Cousins spent a major part of her life in South India and Andhra. She was part of the Freedom Struggle, and was instrumental in giving an initial momentum to the women's movement. Studying at the Royal Irish Academy of Music, she graduated in music from the Royal University. In 1906 she organised the *Irish Women's Franchise League*, struggled for seven years for women's right to vote and was jailed in England and Ireland. In 1915 she came with her husband James H. Cousins to India. She worked with Annie Besant in the *Theosophical Society* at Madras. From 1916-21 she worked at the Theosophical College at Madanapalle. It was during this time that she started the *Women's Indian Association* and edited the journal **Stri Dharma.**

One of the founder members of the *All India Women's Conference*, Margaret Cousins plunged into the Nationalist Movement and organised picketing of shops selling foreign cloth. The British Government's censorship of newspapers and speeches at public meetings and denial of freedom of expression was at its peak during the Civil Disobedience Movement. Margaret Cousins protested on these issues and courted arrest. She spent a year in Madras and Nellore jails and was responsible for raising issues of women's equality and suffrage during the Freedom Struggle.

After Independence, Margaret Cousins focussed on programmes of development for women and children. She wrote **Awakening of Asian Womanhood** and **Indian Womanhood Today**. A close friend of Sarojini Naidu, Margaret Cousins has written about her. She died at Madras in 1954.

దువ్వూరి సుబ్బమ్మ పదేళ్ల వయసు వచ్చీ రాకుండానే వివాహం, ఆ తర్వాత కొద్ది కాలానికే వైధవ్యం. ఇది 19వ శతాబ్దపు బ్రాహ్మణ స్త్రీలకు సర్వసాధారణంగా జరిగేదే. ఆ తర్వాత వాళ్ళ జీవితాలు ఇంటి చాకిరీకి అంకితమై అనామకంగానే గడిచిపోయేవి. కానీ గోదావరి జిల్లా దాక్షారామంలో పుట్టిన దువ్వూరి సుబ్బమ్మగారు పైన చెప్పిన దయనీయ స్థితిలో వున్న తన జీవితాన్ని అసాధారణంగా మలచుకున్నారు. భర్త చనిపోయి, పిల్లలు లేని ఆమెకు కుటుంబ జీవితం లేదని అందరూ బాధపడ్డారు. అందరికీ బాధ కలిగించే ఆ విషయాన్ని ఆమె తన రాజకీయ ఉద్యమ జీవితానికి వీలు కలిగించిన అంశంగా స్వీకరించారు.

1921వ సంవత్సరంలో కాకినాడలో జరిగిన రాజకీయ మహాసభకు హాజరై సంపూర్ణ స్వతంత్రాన్ని కోరుతూ ఆమె గొప్ప ఉపన్యాసం చేశారు. ఆ తరువాత సహాయ నిరాకరణోద్యమంలో పూర్తిగా లీనమయ్యారు. ఆ రోజులలో జాతీయోద్యమంలో అగ్రభాగాన నిలబడిన ఆమెను అరెస్టు చేస్తే అనవసరంగా ఆమె ప్రాధాన్యత పెరుగుతుందనే ఆలోచనతో పోలీసులు కొద్దికాలం ఆమెను అరెస్టు చేయలేదు. కానీ ఉద్యమ ప్రచారంలో ఆమె తీవ్రత చూసి, ఆమె దీక్షకు భయపడి, యిక నిర్బంధించకపోతే ప్రమాదమని అరెస్టు చేసి సంవత్సరంపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచారు.

జైలు నుంచి వచ్చాక ఖాదీ ఉద్యమం ఆమె ఊపిరై పోయింది. ఖద్దరు బట్టల మూటను నెత్తిమీద పెట్టుకుని ఊరూరా తిరిగి అమ్మేవారు. బాలికల కోసం రాజమండ్రిలో జాతీయ పాఠశాలను ప్రారంభించి నడిపించారు. ఉప్పు సత్యాగ్రహం చేసి అరెస్టయి సంవత్సరం పాటు రాయవెల్లూరు జైల్లో శిక్ష అనుభవించారు. ఆ నాటినుంచి జరిగిన జాతీయోద్యమ ప్రధాన ఘట్టాలన్నిటిలో ఆమె ముందు నిలిచి నాయకత్వం వహించారు. వ్యక్తి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో ఆమె మహిళలకు ఎంతో ఉత్సాహాన్నిచ్చారు. అరెస్టులు, జైలు శిక్షలు ఆమె జీవిత విధానంలో భాగమయ్యాయి.

ఆమె గొంతెత్తి పాడితే శ్రోతలందరూ కార్యకర్తలైపోయేవారు. సాహిత్య పరిచయం, పాండిత్య ప్రతిభా ఆమెను గొప్ప ఉపన్యాసకురాలిగా మలిచాయి. మైకులేని ఆ కాలంలో ఆమె గొంతెత్తి పాడినా, నినాదాలు చేసినా, ప్రసంగించినా ప్రజలు సమరోత్సాహంతో వుప్పొంగి పోయేవారు. గరిమెళ్ళ సత్యనారాయణ గారి పాట "మాకొద్దీ తెల్లదొరతనము" అమె పాడినట్లు మరెవరూ పాడలేకపోయేవారు. లాఠీలతో వచ్చే పోలీసులను అదిరించటం, బెదిరించటం ఆమెకూ, ఆమె చుట్టూతా ఉన్నవారికీ వినోద కార్యక్రమంగా ఉండేది. ఆమెను చూసి పోలీసులు భయపడేవారనటంలో అతిశయోక్తి లేదు. జైళ్లలో కూడా స్త్రీలకు సరైన సౌకర్యాలు లేవనే ఆందోళన చేసి ఆమె జైలు అధికారులను భయపెట్టి కావలసిన సదుపాయాలు పొందారు. తన జీవితాన్నే ఉద్యమంగా మలుచుకున్న దువ్వూరి సుబ్బమ్మ తన ఆస్తినంతా ఉద్యమానికే ధారపోశారు. దేశ బాంధవి అన్న పిలుపుకు అన్ని విధాలా ఆమె అర్హురాలు.


Duvvuri Subbamma. Marriage at ten and widowhood soon after followed by an anonymous existence of grinding household labour was a routine life for most Brahmin women in the nineteenth century. "Desabandhavi" Duvvuri Subbamma, born in Daksharamam in Godavari District, was a woman who was able to transform her life from this pitiable condition into one of significance. While everyone around her mourned the fact that her husband was dead and she had no children or family life she turned this to an advantage in dedicating her energy to a political life and donating all her property to the movement.


A widely respected freedom fighter, she spoke powerfully on total freedom as early as 1921, at the Political Conference in Kakinada. As soon as she raised her voice in song her listeners were transformed. She used to sing with a passion that thrilled her audience. Her knowledge of literature combined with her scholarship made her a powerful speaker.

A leader of the Civil Disobedience Movement and the Quit India Movement, who propagated ideas of freedom and self-rule with intensity and commitment, she was arrested and jailed in Rajamundry for a year and later at Rayavellore Jail for a year for her part in the Salt Satyagraha. Arrests and jail sentences became an integral part of her life. She and her companions confronted and reprimanded the police who came with lathis, so severely that they were afraid of her. She agitated in jail for amenities and forced the authorities to provide them.

Coming out of jail she poured her energy into the Khadi Movement. An organiser of the Ladies' Congress Committee formed in 1922, she directed the energies of the Committee to the organisation of the use and production of khaddar. She went from village to village with a bundle of khaddar on her head. She started a Nationalist School for girls in Rajahmundry.

For Duvvuri Subbamma the struggle was her life.


SUBBAMMA
1880-1964


UNNAVA
LAKSHMI BAI
(1882-1956)

ఉన్నవ లక్ష్మీబాయి. చాలాకాలం క్రితం విజయవాడలో జరిగిన ఒక సాహిత్యసభలో ప్రసిద్ధ కవి ఒకరు, కవి, గాయక, పండిత శిల్పులను ప్రస్తుతిస్తూ ఉపన్యాసం చేసి ముగించాక లక్ష్మీబాయమ్మ పట్టరాని కోపంతో ఊగిపోతూ "ఏమి ఉపన్యాసమయ్యా ఇది? ఒక్క స్త్రీ పేరైనా చెప్పావుకాదేం? తెనుగు స్త్రీలలో పండితులు లేరా? చిత్రకారిణులు లేరా? ఆంధ్రనారీలోకం అంత గొడ్డుపోయి లేదు. ఆ స్త్రీలలో ఒక్కరి పేరైనా చెప్పావు కాదేమరి" అని అడిగి, "ఈతెలుగు జనాభాలో చెరిసగంగా ఉన్న స్త్రీలను గురించి ఒక్క ముక్కయినా చెప్పకపోతే ఇది తెలుగువారి సమగ్ర సభ ఎట్లా ఔతుందని" అధ్యక్షుని మందలించి, "స్త్రీలనింత చిన్నచూపు చూసిన ఈ సభలో పాల్గొనటం మాకు మర్యాద కాదని" సభ నుంచి బైటికి వచ్చేశారట.

లక్ష్మీబాయమ్మ గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకాలోని అమీనాబాద్ అనే గ్రామంలో జన్మించారు. పదేళ్ళ వయసులోనే ఉన్నవ లక్ష్మీనారాయణగారితో వివాహం జరిగింది. ఈ దంపతులు గుంటూరు జిల్లాలో వితంతు వివాహాలు జరిపించటంలో చొరవ తీసుకున్నారు. ఊరంతా వెలివేసినా, పుట్టింటి వారు ఒత్తిడి తెచ్చినా లక్ష్మీబాయమ్మ భయపడలేదు. ఎంతో మంది బాలవితంతువులు వీరింటికి వచ్చేవారు. లక్ష్మీబాయమ్మ వారిని ఆదరించి, రవికెలు తొడిగి, పెళ్ళి ప్రయత్నాలు చేసి, వివాహాలు జరిపించేవారు. క్రమంగా జాతీయోద్యమం వీరిని ఆకర్షించింది. సహాయ నిరాకరణోద్యమం, విదేశీ వస్తు బహిష్కారం, ఖాదీ ఉద్యమం – అన్నింటిలోనూ ముందు నిలబడ్డారు. పల్నాడు సీమలో పన్నులు కట్టకుండా రైతాంగాన్ని కూడగట్టినందుకు పోలీసులు లక్ష్మీనారాయణగారిని అరెస్టు చేసి జైలులో నిర్బంధించారు. లక్ష్మీబాయమ్మ సహాయ నిరాకరణోద్యమ బాధ్యతంతా తన భుజాల మీద వేసుకుని ఇల్లూ, వాకిలీ వదిలి, పల్లెపల్లెకూ తిరుగుతూ కాంగ్రెస్ ప్రచారాన్నీ, జాతీయోద్యమ ప్రచారాన్నీ చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌కు మహిళా వాలంటీర్లను తయారుచేసి వారిచేత జాతీయోద్యమ గీతాలు పాడిస్తూ ప్రచారం చేశారు.

లక్ష్మీనారాయణ గారు జైలు నుండి బైటకు రాగానే ఇద్దరూ కలిసి బాలికల కోసం శారదానికేతన్ అనే గురుకుల పాఠశాలను గుంటూరులో ప్రారంభించారు. విదేశీ పాలన వల్ల ప్రజలలో పాతుకుపోయిన పాశ్చాత్య భాషా వ్యామోహాన్నీ, పాశ్చాత్యులను గుడ్డిగా అనుకరించే తత్వాన్నీ పోగొట్టటం ఈ పాఠశాల లక్ష్యాలలో ఒకటి. మామూలు చదువుతో పాటు జీవనోపాధికి పనికివచ్చే వృత్తులు, కళలు నేర్పేవారు. సంగీతం, చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, జరీ నగిషీ పనులు, నూలు వడకటం, నేతపని, నవారు నేయటం, బుట్టల అల్లిక మొదలైనవి నేర్పేవారు. ప్రభుత్వ సహాయం లేకపోయినా ప్రజల ఆదరణ వల్ల శారదానికేతన్ వేగంగా అభివృద్ధి చెందింది. లక్ష్మీబాయమ్మ పూర్తిగా ఈ పాఠశాల పనులలో మునిగిపోయారు. పిల్లల చదువు, ప్రవర్తన, పనితనం అన్నిటినీ ఆమె స్వయంగా చూసుకునేవారు. ఈ బాలికలను శిక్షణ పూర్తి కాగానే ప్రభుత్వ పరీక్షలకు పంపేవారు. స్త్రీలు ఒకరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా బ్రతకగలగాలని లక్ష్మీబాయమ్మ ఆశించేవారు. వితంతు వివాహాలు, విద్యాబోధన, అనాథ బాలికలకు ఆశ్రయం, వీటన్నిటితో విశ్రాంతి లేకుండా పనిచేస్తూ కూడా లక్ష్మీబాయమ్మ స్వతంత్ర పోరాటానికి దూరం కాలేదు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో అరెస్టయి జైలుకి వెళ్లారు.

ఈమె "గృహలక్ష్మి స్వర్ణకంకణాన్ని" గ్రహించారు. జాతీయోద్యమంలో పాల్గొనే సమయంలో బంగారు నగలు ధరించనని ప్రమాణం చేసిన ఆమె స్వర్ణ కంకణం తీసుకునేటపుడు అది తాను ధరించనని చెప్పి మరీ తీసుకున్నారు. శారదా నికేతన్ రజతోత్సవ సమయంలో ఆమె అనారోగ్యంగా వున్నా, ఆ సంస్థవల్ల జీవితాలను మార్చుకోగలిగిన స్త్రీలందరినీ మళ్ళీ చూడగలిగానని సంతోషించారు. తర్వాత కొద్ది కాలానికే ఆమె మరణించారు.

lecture on literature, poetry and music, a woman sprang up after the talk, outraged and roared, "*Why is it there is not a single woman you have mentioned? Are there no poets, pandits and artists among Telugu women? In the whole of Andhra history did you not find a single woman worth mentioning?*" And she stormed out of the meeting claiming that to ignore their contribution was an insult to women who constitute fifty percent of the population. This was Lakshmibayamma, an early feminist of Andhra.

Born in Aminabad, a village in Sattenapalli Taluk of Guntur District, Lakshmi Bai was married to Unnava Lakshminarayana, one of the leading figures of the Social Reform Movement in Andhra at the age of ten. When Unnava Lakshminarayana was excommunicated by his village for performing the first widow remarriage in Guntur district, Lakshmibayamma also suffered ill treatment at her parent's home and left to join the Social Reform Movement. Many child widows came to their home. Lakshmibayamma supported them, cared for them and attempted to get them married.

Gradually the Nationalist Movement drew this couple into its fold. They worked actively in the Non-Cooperation movement, Khadi movement and Boycott of Foreign Goods. When Lakshminarayana was arrested during the No Tax Campaign of Palnadu in 1921, Lakshmibayamma said, "The white man has punished only half this body. The other half is outside and I will carry on the struggle". She then plunged into the Non-Cooperation Movement and leaving home travelled from village to village spreading news of the Congress and the Nationalist Movement. She was arrested during the Salt Satyagraha.

She organised women volunteers for the Congress to sing nationalist songs and raise public awareness. As soon as Lakshminarayana came out of jail they set up *Sarada Niketan* a gurukula pathasala for girls in Guntur. One of the objectives of the school was to wean the public away from western influence, language and blind imitation that years of colonial rule had brought among the people. They taught Telugu, Sanskrit, Hindi and English. They also taught music, art, sewing, knitting, zari embroidery, spinning yarn, weaving cloth and tapes for cots, and basket making among other crafts. Although there was no government support, public support helped *Sarada Niketan* to grow rapidly.

Lakshmibayamma was completely occupied in the work of the school. She monitored the children's education, conduct and skills closely and was always surrounded by girls. She drew women who were in disgrace, grief or pain close to her. She worked steadily and without respite in the area of widow marriage, education, shelter of orphans. Lakshmibayamma was independent by nature and firmly believed that women should be able to stand alone without depending on anyone.

When she was awarded the "Grihalakshmi Swarnakankanam", she accepted the honour but refused to wear the ornament as she had given up wearing gold during the Freedom Struggle. Although she was ill during the Silver Jubilee of *Sarada Niketan* she worked to make it a success, meeting for the last time all the women who had passed through its doors. Her end came soon after.

Sugra Humayun Mirza
(1882-1958)



"నేను వెళ్ళిపోయాక నా సమాధిని చూసేందుకు ఎవరు వస్తారు?
నేను వెళ్ళిపోయాక సమాధిపై గాలి దుమ్మును మాత్రమే రేపుతూ వీస్తుంది
నేను జీవించినపుడు నా విలువ ఎవరూ తెలుసుకోలేదు
నేను వెళ్ళిపోయాక నాకోసం ఎవరూ కన్నీరు నింపరు
నా ప్రజలు నన్ను అలక్ష్యం చేశారనే ఆవేదనే మిగులుతుంది
కానీ నేను వెళ్ళిపోయాక
నా సమాధినుంచి ఒక ధిక్కార స్వరం మాత్రం పైకి లేస్తుంది."

సుగ్రా హుమయూన్ మీర్జా. ముస్లిం స్త్రీల విద్య కోసం సాంస్కృతికాభివృద్ధి కోసం జీవితమంతా వెచ్చించిన బేగం సుగ్రా హుమయున్ మీర్జా మంచి కవి, రచయిత్రి. ఈమె హైదరాబాదులో జన్మించారు. సూఫీ మతానికీ, టర్కీ జాతికి చెందిన ఆమె తండ్రి నిజాం సైన్యంలో వైద్యునిగా పనిచేసేవారు. సుగ్రా చిన్నతనంలో ఇంట్లోనే పర్షియన్, ఉర్దూ భాషలు నేర్చుకున్నారు. పద్ధెనిమిదేళ్ళ వయసులో సయ్యద్ హుమయూన్ మీర్జాతో ఆమెకు వివాహమైంది.పన్నెండేళ్ళ వయసునుంచే ఆమె జాతీయభావాలవైపు ఆకర్షితురాలయ్యారు. హైదరాబాదులో మొదటి మహిళా కార్యకర్తగా ఈమెను చెప్పుకోవచ్చు. ఆమె తనకు ఎంత వ్యతిరేకత, ఎన్ని ఆటంకాలూ ఎదురైనా నిలబడి, స్త్రీల హక్కుల కోసం, స్త్రీలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో బతికే పరిస్థితులు కల్పించటం కోసం పనిచేశారు. తాయబా బేగం ప్రారంభించిన 'అంజుమన్-ఏ-ఖవాతీన్'కు కార్యదర్శిగా పనిచేశారు. ఇది అఖిల భారత ముస్లిం మహిళా సంఘం. తర్వాత ఆమె 'అంజుమన్-ఎ-ఖవాతీన్ ఎ దక్కన్' అనే సంస్థ ప్రారంభించి మూడు సంవత్సరాలు కార్యదర్శిగా పనిచేశారు. ఈ సంస్థ ఎందరో ఉపన్యాసకులనూ, సంఘసేవకులనూ పిలిపించి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఏర్పాటు చేసింది. బేగం సుగ్రా ఇటువంటి సంస్థలను మద్రాసు, ఢిల్లీ, ఔరంగాబాదులలో కూడా ప్రారంభించారు. ఈ సంస్థలో మహిళలకు వృత్తి విద్యలను నేర్పేవారు. 1919లో ఈమె బాలికలకోసం రెండు పాఠశాలలను నెలకొల్పారు. ఆ సంవత్సరంలోనే హిందూ స్త్రీలు ఏర్పాటు చేసుకున్న సంఘంలో, ఒకే ఒక హిందూయేతర స్త్రీగా సుగ్రా ఉన్నారు.

ఆమె తన విదేశీ పర్యటనానుభవాలను ఆరు పుస్తకాలుగా ప్రచురించారు. ఐదు నవలలు కూడా రాశారు. ముషీర్ - ఏ-నిశ్వాన్ (స్త్రీల మార్గదర్శి) అల్‌నిసా (స్త్రీ) జేబున్నిసా (స్త్రీరత్నం) అనే పత్రికలకు సంపాదకురాలిగా ఉన్నారు. ఆమె 'హయ' అనే కలంపేరుతో కవిత్వం రాసేవారు. ఆమె తన రచనల్లో హిందూ ముస్లిం ఐక్యతను, స్వదేశీ వస్తువులు వాడాలనే ప్రచారాన్నీ, పర్దా వ్యతిరేకత, జాతీయ విశ్వవిద్యాలయాల స్థాపన, మాతృభాషలో విద్యాబోధన వంటి విషయాలను ఎక్కువగా ప్రస్తావించేవారు. ఆమె సాహిత్యకృషికి హైదరాబాదులోని ప్రముఖులందరూ కలిసి బంగారు పతకాన్ని బహూకరించారు. ఆమె హైదరాబాద్ టెక్స్ట్‌బుక్ కమిటీలో గౌరవ సభ్యులుగా, రాయల్ ఏసియాటిక్ సొసైటీ సభ్యులుగా ఉన్నారు. ఆలిఘర్ ముస్లిం కళాశాల స్థాపన కోసం విరాళాలు వసూలు చేశారు.

ఆమె తన ఆస్తిలో ఎక్కువ భాగం తాను నెలకొల్పిన 'మద్రాసా-ఎ-సఫాదారియా' అనే బాలికల పాఠశాలకు ఇచ్చారు. అది ప్రస్తుతం ప్రభుత్వ సహాయంతో నడిచే ఉర్దూ పాఠశాలగా ఉంది. దానిలో 1400 మంది బీద బాలికలు చదువుకుంటున్నారు. మూసీనది వరదల సందర్భంగా ఆమె ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపట్టి వరదబాధితులను ఆదుకున్నారు. ఆమె తన జీవితకాలంలో ప్రపంచంలోని సుప్రసిద్ధ వ్యక్తులెందరితోనో స్నేహం చేశారు. లండన్ వెళ్ళినపుడు బ్రిటిష్ రాణిని కలుసుకుని రాయల్ గార్డెన్ పార్టీకి హాజరయ్యారు. స్విట్జర్లాండ్ వెళ్ళినపుడు పదవికోల్పోయిన టర్కీ సుల్తాన్ రెండవ అబ్దుల్ మజీద్‌కు అతిథిగా ఉన్నారు. రవీంద్రనాథ టాగూర్, సరోజినీ నాయుడు వంటి స్నేహితులు హైదరాబాదులో సుగ్రా ఆతిథ్యం స్వీకరించారు. బేగం సుగ్రా ఆగాఖాన్ ప్యాలెస్‌కు వెళ్ళి గాంధీనీ, కస్తూర్బానూ సందర్శించారు. రాష్ట్రంలో, దేశంలో, అంతర్జాతీయంగా తన పరిధి విస్తరించుకుంటూ స్త్రీల వికాసం కోసం కృషిచేసిన బేగం సుగ్రా హుమయున్ మీర్జా ఆంధ్రుల చరిత్రలో మరువలేని మనిషి.

Only the wind will raise its dust when I am gone
No one knew my worth while I was alive;
No one will shed tears for me when I am gone.
The regret remains that my people ignored me,
But a voice will rise in protest from my grave, when I am gone.

Sugra Humayun Mirza. A gifted poet and writer Begum Sugra Humayun Mirza, born in Hyderabad, devoted her whole life to the cause of the education of Muslim women and their cultural progress. Her father was a Sufi follower and a Turk who served as a doctor in the Nizam's army. Sugra learnt Persian and Urdu at home as a child and was inspired by nationalist ideals from the age of twelve. She was married at eighteen to Syed Humayun Mirza.

The first woman activist in Hyderabad, she stood firm in her resolve to work for women's rights, dignity and self-respect in spite of strong opposition. She was secretary of the *Anjuman-e-Khawateen,* an All India Organisation of Muslim Women established by Tayyeba Begum and established the *Anjuman-e-Khawateen-e-Deccan,* an organisation that invited discussion on social evils. Begum Sugra started similar organisations in Madras, Delhi and Aurangabad, which ran vocational training courses for women. She also opened two schools for girls in 1919. At this time Begum Sugra was the only non-Hindu member of the *Hindu Women's Association.*

Sugra Humayun Mirza used her creative writing to propagate her views on social reform. Experiences of her travels abroad are published in a series of six books. She has written five novels and edited magazines like **Musheer-e-Niswan, Al Nisa,** and **Zaib-un-Nisa.** She wrote under the pen name, "Haya". Writing about Hindu Muslim unity, using swadeshi goods, campaigning against purdah, setting up national universities and demanding education in the mother tongue, Begum Sugra's achievements set her apart as a trendsetter in her time. The leading intellectuals of Hyderabad honoured her for her contribution to literature.

An honorary member of the text book committee and a member of the Royal Asiatic Society, she collected funds to establish the Aligarh Muslim University. She donated a large part of her property to the *Madrassa-e-Safdariya,* which she established. This is now an Urdu school run by the government with around fourteen hundred poor students.

Her relief work after the Musi River flood and help for the flood afflicted was exemplary.

A woman with a tremendous reputation, Begum Sugra was invited to the Royal Garden Party when she visited the Queen in London. She visited Switzerland as guest of the deposed Turkish Calif Sultan Abdul Majeed the Second. Sarojini Naidu and Rabindranath Tagore were her frequent visitors and she went to the Aga Khan's palace to meet Gandhiji and Kasturba.

Begum Sugra Humayun Mirza was a woman who widened her horizons, working tirelessly for women's progress in the state and across the country.


VINJAMURI
VENKATARATNAMMA
(1888-1951)

వింజమూరి వెంకటరత్నమ్మ. తెలుగులో తొలి మహిళా సంపాదకులలో వింజమూరి వెంకటరత్నమ్మ ఒకరు. ఆమె 1916లో "అనసూయ" అనే పత్రిక ప్రారంభించి తన సంపాదకత్వంలో 40వ దశాబ్దం వరకూ నడిపారు. ఆ రోజులలో ప్రముఖ కవుల, రచయితల రచనలు ఎన్నో మొదటిసారిగా "అనసూయ" పత్రికలో ప్రచురించబడ్డాయి.

వెంకటరత్నమ్మ పండితురాలు, రచయిత్రి, సంఘసంస్కరణలో ఆసక్తివున్న వ్యక్తి. ఆమె పిఠాపురంలో జన్మించారు. తండ్రి పిఠాపురం సంస్థానంలో విద్వన్మహాకవిగా ప్రసిద్ధుడైన దేవులపల్లి తమ్మన్న శాస్త్రి. వెంకటరత్నమ్మకు చిన్నతనం నుంచీ సాహిత్యమంటే ఎంతో ఆసక్తి, అభిమానం. తెలుగుభాష మీద మంచి అధికారం సంపాదించారు. తెలుగు సాహిత్యాన్ని ఆసక్తిగా అధ్యయనం చేశారు. ఆ రోజుల్లో నరసాపురంలో ఆంధ్రదేశపు స్త్రీలకు భాషా సాహిత్య విషయాలలో పోటీ పరీక్షలు నిర్వహించేవారు. 1911లో జరిపిన అఖిలాంధ్ర స్త్రీల పోటీలో వింజమూరి వెంకటరత్నమ్మ మొదటి స్థానాన్ని సంపాదించారు. విజ్ఞాన చంద్రిక మండలివారు నిర్వహించిన (1913) పోటీ పరీక్షలలో కూడా వెంకటరత్నమ్మ ప్రథమురాలిగా ఉత్తీర్ణురాలయ్యారు.

ఆ రోజులలో స్త్రీల గురించి కొత్త ఆలోచనలనూ, సంస్కరణలనూ ప్రచారం చేయాలనే ఉత్సాహం ఆమెకెంతగానో ఉండేది. ఆ ప్రచారానికి ఒక పత్రిక అవసరమనే ఉద్దేశంతోనే ఆమె "అనసూయ" పత్రికను ప్రారంభించారు. కనుపర్తి వరలక్ష్మమ్మగారి మొదటి రచనలు అనసూయ పత్రికలో ప్రచురితమయ్యాయి. ఆ పత్రికలో తమ రచన ప్రచురించబడిందని చెప్పుకోవటానికి రచయితలు గర్వపడేవారు. వెంకటరత్నమ్మ తన రచనలను కేవలం తన పత్రికలో అచ్చువేసుకోవటం కాకుండా "సావిత్రి" "హిందూ సుందరి" "గృహలక్ష్మి" మొదలైన పత్రికలకు పంపేవారు. తన ఆధునిక ఆలోచనలు ఎంత ఎక్కువ ప్రచారమైతే అంత మంచిదని ఆమె తలచేవారు. వ్యాసాలు, కథలతో పాటు పద్యరచనలో కూడా వెంకటరత్నమ్మకు ప్రవేశం ఉంది. సంఘ సంస్కరణోద్యమంలో కేవలం రచయిత్రిగానే కాక కార్యకర్తగా కూడా ఆమె పాల్గొన్నారు. సభలలో మాట్లాడటం, మహిళా సంఘాలలో ఉపన్యసించటం, సంస్కర్తలు చేస్తున్న ఉద్యమాలలో పాల్గొని సహాయపడటం చేశారు.

జాతీయోద్యమం కూడా ఆమెను కదిలించింది. ఆ ఉద్యమంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి ఖద్దరు ధరించాలనే ప్రచారాన్ని దీక్షతో చేశారు వెంకటరత్నమ్మ. సంస్కరణోద్యమం, జాతీయోద్యమాలలో చాలామంది స్త్రీలు పాల్గొన్నారుగానీ సాహిత్యోద్యమంలో పాల్గొన్న స్త్రీలు తక్కువ. వారిలో వెంకటరత్నమ్మ ఒకరు. నవ్యసాహితీ సమితి 20,30 దశాబ్దాలలో ఆంధ్రదేశంలో సాహిత్య వ్యాప్తికోసం, అభివృద్ధి కోసం కృషిచేసింది. ఆ నవ్య సాహితీ సమితిలో ఒకే ఒక్క మహిళా సభ్యురాలు వింజమూరి వెంకటరత్నమ్మ. సమితి కార్యకలాపాలకు తన పత్రిక ద్వారా మరింత ప్రచారం ఇచ్చేవారు. వ్యక్తిగతంగా ఆ సభలలో పాల్గొనేవారు. ఆంధ్రదేశంలో జానపద సంగీతానికి గౌరవం సంపాదించటంలో కూడా ఈమె పాత్ర ఉంది. తన కుమార్తెలు అనసూయ, సీతల చేత సభలలో పదాలు, జానపద పాటలూ పాడించేవారు. పండితులు తమ విమర్శను పదేళ్ళ ఆ పిల్లల చేత పాడించిన వెంకటరత్నమ్మగారి మీదకే ఎక్కుపెట్టేవారు. పిల్లలచేత ఈ పిచ్చిపాటలు పాడించటం తల్లి చేయదగిన పనేనా అని సభలో నిలదీసేవారు. ఆ పాటలలోని భావాలనూ, ఉద్దేశాలనూ విశదీకరిస్తూ, సంస్కృత కావ్యాలలో, శాస్త్రీయ సంగీత కీర్తనలలో అలాంటి భావాలు కొల్లలుగా ఉన్నాయని తన పాండిత్యంతో వివరించి, జానపద సంగీతానికి సభాగౌరవం తీసుకొచ్చేందుకు సాహసించిన స్త్రీ వింజమూరి వెంకటరత్నమ్మ.

Vinjamuri Venkataratnamma. A scholar, writer and activist in social reform, Venkataratnamma was born in Pithapuram to the famous Devulapalli Thammana Sastri, the Vidwan Mahakavi of the Pithapuram Samsthanam. She loved literature from a tender age and developed a command over Telugu when she was very young. In that period competitions in Telugu language and literature were organised for the women of Andhra and Vinjamuri Venkataratnamma won the first place in the All Andhra Competition. She also stood first in the competitions conducted by Vignan Chandrika in 1913. Full of enthusiasm, she was eager to propagate new ideas and reforms for women. Recognising the need for a vehicle to propagate these ideas, she started the magazine Anasuya in 1916 and continued to edit it till the forties.

Kanuparthi Varalakshmi's work was first published in **Anasuya**. Many leading poets and writers in those days considered it important and an honour to publish their work first in **Anasuya**. Venkataratnamma while publishing her own work in **Anasuya** also sent it to other magazines like **Savithri, Hindu Sundari** and **Grihalakshmi**. A prolific writer, she wanted to disseminate her ideas for change as widely as possible through her essays, stories and poems. Vinjamuri Venkatratnamma was the sole woman member of the *Navya Sahiti Samiti*, which worked for the progress and propagation of Telugu literature in the twenties and thirties. She used her magazine to publicise the programme of the Samiti.

A socially committed writer, she was active in the Social Reform Movement. She would speak at conferences, women's meetings and participate in the protests and movements organised for social reform. Inspired by the Nationalist Movement, she worked for Boycott of Foreign Goods and the Khadi Movement with zeal. While many women took part in the Nationalist Movement the women who straddled the literary and nationalist movements were few and Venkataratnamma was one of them.

She had a significant role to play in bringing respectability to folk music. She made her daughters Anasuya and Seeta sing folk songs in concerts, arguing with orthodox critics that the content and emotion of folk songs were identical with those expressed in Sanskrit poetry or classical music. Thus using her scholarship to bring recognition and respectability to folk music, Venkataratnamma opened up yet another facet of Telugu culture.



ACHANTA RUKMINI
(1891-1951)

ఆచంట రుక్మిణి. దేశాభిమానంతో జాతీయోద్యమంలో పనిచేయటమే కాకుండా, రాజకీయాలంటే ఆసక్తి, పరిపాలనారంగంలో ప్రావీణ్యం వుండి దేశాభివృద్ధి కోసం కృషిచేసిన వ్యక్తి రుక్మిణి. ఉగ్గెళ్ళ చూడమ్మ, శ్రీనివాసరావులు ఈమె తలిదండ్రులు. చిన్నతనంలోనే వివాహం చేయాలని తలిదండ్రులు చేసిన ప్రయత్నాలకు రుక్మిణి అంగీకరించలేదు. చదువుకోవాలనే కోరికతో ఆమె ఎగ్మూరు ప్రెసిడెన్సీ ట్రైనింగు స్కూలులో చేరారు. మద్రాసులోని సంగీత విద్వాంసులలో ప్రముఖురాలైన వీణ ధనమ్మగారి దగ్గర వీణ నేర్చుకున్నారు. మెట్రిక్ పరీక్ష పాసయిన తర్వాత పెద్దలను ఎదిరించి డాక్టర్ ఆచంట లక్ష్మీపతిని ఆమె వివాహం చేసుకున్నారు.

1911లో ఆమె భారతీయ మహిళా మండలి మద్రాసు శాఖకు కార్యదర్శిగా ఉంటూ ఆ మహిళా మండలిని అనేక కార్యక్రమాలతో చైతన్యవంతం చేశారు. సభలు, ప్రదర్శనలు వంటి కార్యక్రమాలే కాకుండా మహిళా మండలి తరపున స్వదేశీ దుకాణాన్ని ప్రారంభించి స్వదేశీ ఉద్యమానికి ఊతంగా నిలబడ్డారు. జాతీయోద్యమంలో పనిచేస్తూనే రుక్మిణి బి.ఏ పాసయ్యారు.

1926లో పారిస్‌లో జరిగిన "ఇంటర్‌నేషనల్ సఫ్రేజ్ అలయన్స్ కాంగ్రెస్" పదవ సభకు భారతదేశ ప్రతినిధిగా వెళ్ళారు. అప్పటినుంచీ ఆమె స్వతంత్రోద్యమంతో పాటు పరిపాలనా రంగంలో కూడా చొరవ తీసుకుని పనిచేశారు. చెంగల్పట్టు జిల్లాబోర్డు సభ్యురాలిగా, మద్రాసు విశ్వవిద్యాలయం సెనెట్ సభ్యురాలిగా, మద్రాసు కార్పొరేషన్‌లో ఎగ్మూరు డివిజన్‌కు ప్రతినిధిగా, వర్క్స్ సబ్ కమిటీ అధ్యక్షురాలిగా రకరకాల విభాగాలలో పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని సంవత్సరం పాటు వెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. గాంధీ-ఇర్విన్ ఒప్పంద సమయంలో విడుదలయ్యారు. వ్యక్తి సత్యాగ్రహ సమయంలో మళ్లీ ఒక సంవత్సరం వెల్లూరు జైలులో గడిపారు. ఉప్పు సత్యాగ్రహంతో మొదలుపెట్టి క్విట్ ఇండియా ఉద్యమం వరకూ ఆమె ఒక కాలు జైలు, ఒక కాలు ఇల్లు అన్నట్లుగా స్వాతంత్రోద్యమంలో భాగమయ్యారు. ఇంకొకవైపు మద్రాసు ప్రావెన్షియల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా, కంపోజిట్ మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా, మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు.

భారతీయ మహిళా ఉద్యమంలో కూడా ఆచంట రుక్మిణి తన శక్తిని ఉపయోగించి పనిచేశారు. మహిళా ఉద్యమంలో మార్గరెట్ కజిన్స్, ముత్తులక్ష్మీరెడ్డి మొదలైనవారితో సన్నిహితంగా పనిచేశారు. అఖిల భారత మహిళా కాన్ఫరెన్సుకు మొదటి కార్యదర్శి రుక్మిణి. లాహోరులో జరిగిన మహిళా సభకు అధ్యక్షురాలిగా ఉన్నారు. 1946 వ సంవత్సరంలో ఏర్పడిన టంగుటూరు ప్రకాశం గారి మంత్రివర్గంలో ఆరోగ్యశాఖకు మంత్రిగా ఉన్నారు. గుంటూరులో వైద్య కళాశాల స్థాపించాలని పట్టుబట్టి కృషిచేసిన వ్యక్తి రుక్మిణి. మద్రాసులో ఉన్న ఇండియన్ మెడికల్ స్కూలును కళాశాల స్థాయికి తీసుకువచ్చినది కూడా రుక్మిణినే. దేశీయ వైద్యం పట్ల ఆమెకు ఆసక్తి ఎక్కువ. ఆ వైద్యాన్ని అభివృద్ధి చేయటానికి ఆమె ఎన్నో ప్రయత్నాలు చేశారు.

ఇన్ని పనులలో, ఉద్యమాలలో తీరిక లేని జీవితం గడుపుతున్నా, ఆమె సంగీతంలో తనకున్న అభిరుచిని పోగొట్టుకోలేదు. వీణావాదనను విడిచి పెట్టలేదు. విదేశాలకు వెళ్ళినపుడు అక్కడ వీణ వాయించి భారతీయ సంగీతాన్ని పరిచయం చేసేవారు.

Achanta Rukmini was a rare woman, freedom fighter, politician, and administrator, who took a keen interest in the progress of the nation. She rejected the attempts of her parents Ugella Chudamma and Srinivasa Rao to marry her off at an early age and joined the Egmore Presidency Training Institute. She learnt to play the Veena from the famous Vidwan Veena Dhanammal. Completing her matriculation, she married Dr. Achanta Lakshmipathi defying family opposition.

As Secretary of the Madras branch of *Bharatiya Mahila Mandali* in 1911 she took up many programmes to raise the awareness of its members. Apart from meetings and protests she opened a Swadeshi shop on behalf of the *Mahila Mandali* providing an impetus for the Swadeshi movement.

She was arrested for taking part in the Salt Satyagraha and spent a year in Vellore Jail. She was released during the Gandhi Irwin talks. She spent another year in Vellore Jail for taking part in the Civil Disobedience Movement. Starting with the Salt Satyagraha and going on to the Quit India Movement she had one foot in prison and one at home.

She was President of the Madras Provincial Congress, Member of the Composite Madras Legislative Council and Deputy Speaker of the Madras Legislative Assembly.

Rukmini was also active in the Indian Women's Movement working closely with Margaret Cousins and Muthulakshmi Reddy. She was the first Secretary of the *All India Women's Conference* and President of the first Women's Conference in Lahore. She secured a degree while she was still active in the movement and attended the Seventh Conference of the International Suffrage Alliance Congress in Paris as the Indian representative.

Rukmini soon began to demonstrate her ability in administration and governance along with her commitment to the Nationalist Movement. She was a member of the Chingalpattu Zilla Board, member of the University of Madras Senate, the Egmore Division representative in the Madras Corporation and President of the Works Committee, all positions which gave her valuable experience in administration.

She was Health Minister in Tanguturi Prakasam's cabinet in 1946. Keenly interested in improving medical education in the country, Rukmini was determined to set up a Medical College at Guntur and was responsible for upgrading the Indian Medical School at Madras.

Her involvement in movements and politics and her busy schedule did not reduce her interest in music. She continued to play the Veena, performing on her foreign trips and introducing Indian music to her listeners.


KANUPARTI
VARALAKSHMAMMA
(1896-1960)

కనుపర్తి వరలక్ష్మమ్మ. వరలక్ష్మమ్మకు పది సంవత్సరాల వయసులోనే కనుపర్తి హనుమంతరావు గారితో వివాహమయింది. ఆమె చదువు ఐదవతరగతి వరకే. ఆ చదువుతోనే పత్రికలనూ, అనేక పుస్తకాలనూ చదువుతూ, గ్రంథాలయ సహాయాన్ని తీసుకుని వరలక్ష్మమ్మ సాహిత్యంలో, భాషలో, జ్ఞానాన్నీ, పాండిత్యాన్నీ సంపాదించారు. వీరేశలింగంగారి వ్యాసాలు చదివి ప్రేరణ పొందేవారు.

ఈమెలో పుస్తకాలు చదివే అలవాటునీ, సంస్కరణ భావాలనూ ప్రోత్సహించి వెన్నుతట్టింది కొటికలపూడి సీతమ్మగారు. ఆ రోజుల్లో బాపట్లలో చోరగుడి సీతమ్మగారు యువతీ విద్యాలయం నడిపేవారు. కనుపర్తి వరలక్ష్మమ్మగారు మధ్యాహ్న సమయాలలో అక్కడికి వెళ్ళి చదువుకునే వారు. క్రమంగా చదవటం నుంచి రచన చేసే వరకూ ఎదిగారు. వింజమూరి వెంకటరత్నమ్మ సంపాదకురాలిగా ఉన్న 'అనసూయ' పత్రికలో వరలక్ష్మమ్మగారు కథలూ, వ్యాసాలు రాశారు. ఇంతలో 'గృహలక్ష్మి' పత్రిక ప్రారంభం కావటంతో ఆ పత్రికకు విరివిగా రాశారు. 'శారద లేఖలు' అనే రచనకు గృహలక్ష్మి స్వర్ణ కంకణాన్ని పొందారు.

'శారదలేఖలు' వర్తమాన సామాజిక రాజకీయ సమస్యలను చర్చించేవి. ఆలేఖలలో వరలక్ష్మమ్మగారు స్త్రీల అభివృద్ధికి వ్యతిరేకంగా ఉన్న సనాతనాచారాలనూ, మూఢాచారాలను, మూఢనమ్మకాలనూ కటువుగా విమర్శించేవారు. బాల వితంతువుల కష్టాలను వివరంగా వర్ణించి ఆ దురాచారంవల్ల కలిగే అనర్ధాలను రాసేవారు. పురుషాధిక్యత గురించీ, పురుషులు చేసే దౌర్జన్యాల గురించీ కనువిప్పు కలిగేలా రాసేవారు. విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్త్రధారణ, రాట్నం వడకటం మొదలైన విషయాల గురించి వరలక్ష్మమ్మ గారి రచనలు చదివి ఎందరో స్త్రీలు జాతీయోద్యమంలోకి ప్రవేశించారు. స్త్రీ సత్యాగ్రహుల సాహసాలు, వాళ్ళు జైళ్ళలో పురుళ్లు పోసుకున్న వైనాలూ వార్తలలో రాగానే వారిని అభినందిస్తూ, ప్రోత్సహిస్తూ శారదలేఖ వచ్చేది. ఆ లేఖ చదివిన వారంతా ఉద్వేగభరితులయ్యేవారు. వెంటనే మరికొంత మంది జాతీయోద్యమంలోకీ, జైలు జీవితంలోకీ నడిచేవారు.

కనుపర్తి వరలక్ష్మమ్మగారు 1931వ సంవత్సరంలో బాపట్లలో 'స్త్రీ హితైషిణీ మండలి' ఏర్పాటు చేశారు. భద్రాచలంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర మహిళా సభకు అధ్యక్షత వహించారు. జాతీయోద్యమంలో కాంగ్రెస్ కార్యక్రమాలకు మద్దతు నిస్తూ, హిందీ ప్రచారాన్ని నిర్వహిస్తూ స్త్రీలతో పనిచేశారు. వచనరచనలో విశేష కృషి చేసి దానికొక సమకాలీన గౌరవాన్ని సంపాదించిన సాహితీవేత్తలలో కనుపర్తి ఒకరు. ఆధునిక భావాలతో నడిచే 'ఓటు పురాణము' అనే బుర్రకథ రచించారు. ఈమె ఆకాశవాణి ప్రసంగ కార్యక్రమాలలో పాల్గొన్న మొదటి మహిళ. విజయవాడలో ఆకాశవాణి కేంద్రం ప్రారంభించిననాడు ప్రసంగించిన మొదటి స్త్రీ వరలక్ష్మమ్మ. ఆంధ్ర సచిత్ర వార పత్రికలో 'మాచెట్టునీడ ముచ్చటలు' అనే శీర్షిక నిర్వహించారు. తెలుగులో మొదటి మహిళా కాలమిస్టు ఆమె.

Kanuparti Varalakshmamma. Author of **Sarada Lekhalu** the first political column written by a woman in Telugu, Varalakshmamma's writings incited women to action and rebellion in the early part of the twentieth century.

Varalakshmamma was married to Kanuparti Hanumantha Rao when she was ten and studied up to the fifth class but continued her education through journals and books. She became a scholar of language and literature, through her regular use of the library. Veeresalingam's writings inspired her and she was encouraged by Kotikalapudi Sitamma to read and reflect on ideas of reform. Kanuparti Varalakshmamma used to attend Choragudi Sitamma's school for girls in Bapatla in the afternoons.

Gradually she began to write and sent her stories and essays to **Anasuya** and **Grihalakshmi**, both widely read women's journals of that time. She won the "Grihalakshmi Swarnakankanam" for her **Sarada Lekhalu**, which discussed current social and political issues. Blind faith, superstitions and orthodoxy, she said, were obstacles to the progress of women. She wrote about the unfortunate consequences of child marriages. She was an uncompromising critic of male domination and the injustice men inflicted on women. She was one of the few writers whose style was considered as elevating and bringing a new dignity to Telugu prose. She wrote a modern story, **Otula Puranamu**.

Writing about the boycott of foreign goods, wearing swadeshi cloth and spinning khaddar, she attracted scores of women to the Nationalist Movement. Every courageous act of Satyagraha, or the news of a woman delivering a child in jail would immediately bring forth a "Sarada Lekha". Women readers, immediately fired by revolutionary zeal, would pour into the Freedom Movement and fill the jails.

Varalakshmamma established the *Stree Hitaishini Mandali* in 1931 and presided over the Andhra State Women's Conference in Bhadrachalam. She worked for the Congress Party and its programmes during the Nationalist Movement, popularising Hindi and working with women.

The first woman to participate in Akashavani's discussion programmes, she was the first to speak on Vijayawada's first Akashavani broadcast. Contributing a column "Ma chettu needa mucchatlu" in an Andhra weekly magazine, Varalakshmamma is also the first woman columnist in Telugu.

రంగనాయకమ్మ. సమాజం స్త్రీల పట్ల ఎంత వివక్షను చూపించినా, తమ జీవితాలకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు వ్యతిరేక పరిస్థితులెన్ని ఉన్నా తట్టుకుని నిలబడిన స్త్రీలు చరిత్రలో ఎందరో ఉన్నారు. అలాంటి వారిలో డాక్టర్ రంగనాయకమ్మ ఒకరు. ఆమె కాకినాడలో పుట్టారు. తలిదండ్రులు సీతాయమ్మ, ఉప్పులూరి రామశేషయ్య. రంగనాయకమ్మ బాలవితంతువు. మామూలుగా అయితే ఆమె జీవితం ఇంటిచాకిరితో గడిచిపోవలసిందే. లేదా పునర్వివాహం చేసుకున్నా ఆమె జీవితం ఇల్లాలుగా, తల్లిగా పరిమితమై పోయేది. అట్లా కాకుండా చిన్నతనం నుంచీ రంగనాయకమ్మ తను డాక్టర్ కావాలనే లక్ష్యం పెట్టుకున్నారు. డాక్టర్ కావాలంటే ముందు చదువుకోవాలి. ఆరోజుల్లో అదే కష్టంగా ఉండేది. తన చదువుకు బంధువర్గాలలో ఎంత వ్యతిరేకత ఉన్నా రంగనాయకమ్మ లెక్కచెయ్యలేదు. మూడవ తరగతివరకూ బెజవాడలో చదివారు. ఆ తర్వాత కలకత్తాలో బ్రహ్మో బోర్డింగ్ స్కూలుకి వెళ్ళారు. కొంతకాలం రాజమండ్రి హైస్కూల్‌లో చదివి చివరకు మెద్రాస్ క్రిస్టియన్ బోర్డింగ్ స్కూలులో ఎస్.ఎస్.ఎల్.సి పూర్తిచేశారు. తన పట్టుదల, చలంగారి తోడూ తప్ప మరింకే అవకాశాలు లేని ఆమె 1926వ సంవత్సరానికి ఎల్.ఎమ్.పి పూర్తి చేశారు.

మొదటినుంచీ రంగనాయకమ్మకు స్వంతగా ప్రాక్టీసు చేయాలనే కోరిక ఉండేది. తెనాలిలో ప్రాక్టీసు మొదలు పెట్టారు గానీ ఎక్కువకాలం కొనసాగించలేకపోయారు. కరీంనగర్‌లో కొన్ని నెలలు ఉద్యోగం చేసి చివరకు 1929వ సంవత్సరంలో బెజవాడలో ప్రాక్టీసు పెట్టి పదకొండు సంవత్సరాలపాటు డాక్టరుగా, సంఘసేవకురాలిగా, జాతీయోద్యమ కార్యకర్తగా క్షణం తీరిక లేకుండా పనిచేశారు. డాక్టరుగా ప్రాక్టీసు మొదలుపెట్టక ముందే ఆమెకు స్త్రీల సమస్యల పట్ల అవగాహన ఉండేది. వారికోసం పనిచేయాలనే తపన ఉండేది. ఆర్థికంగా వెసులుబాటు దొరకగానే స్త్రీల కోసం 'రక్షణ మందిరం' స్థాపించారు. ఏ ఆధారమూ లేని స్త్రీలూ, వితంతువులూ రక్షణ మందిరానికి వచ్చేవారు. వాళ్ళకు చదువు చెప్పించి నర్సింగ్‌లో శిక్షణ ఇచ్చి బతుకుదెరువు చూపించేవారు. వితంతుస్త్రీలుగానీ, పెళ్ళి కాకుండా గర్భవతులైన స్త్రీలుగానీ రంగనాయకమ్మ దగ్గరకు వస్తే వారికి కాన్పులు చేసి, శిశువులను ప్రేమగా పెంచగలరనుకున్న వాళ్ళకు ఇచ్చేవారు. కొందరు రంగనాయకమ్మ ఇంట్లోనే పెరిగారు.

రంగనాయకమ్మ జాతీయోద్యమంలో గాంధీగారి సిద్ధాంతాలను అనుసరించేవారు. డాక్టరుగా తీరికలేకుండా పనిచేస్తున్నా ఎలాగో వీలుచేసుకుని రాట్నం ఒడికేవారు. తన బట్టలకు కావలసిన నూలు తనే వడికి చీరలు నేయించుకునేవారు. ఆమెకు వైద్యం తప్ప మరో అభిరుచీ, ఆసక్తీ లేదు. రోగుల బాధను తన పలకరింపుతో, సేవతో తుడిచివేయటంలోనే ఆమెకు ఆనందం. ఆ సేవలో విశ్రాంతి లేక ఆమె ఆరోగ్యం పాడయింది. అనారోగ్యంతో బాధపడుతూ కూడా వైద్యం మానలేదు. అంతశ్రమను తట్టుకోలేని ఆమె శరీరం శాశ్వతంగా విశ్రాంతిని కోరింది. చివరిరోజు వరకూ వైద్యం చేస్తూనే ఉన్నారామె. చలం జీవిత కథలో, ఉత్తరాలలో 'హొయ్యి' అనీ, 'డాక్టరుగార'నీ ప్రస్తావించినది డాక్టర్ రంగనాయకమ్మనే.

Ranganayakamma. History is full of women who firmly confront the discrimination they encounter and reach the goal they have set themselves scaling each hurdle with ease. Dr. Ranganayakamma is one such woman. Born in Kakinada to Sitayamma and Uppaluru Ramaseshayya, Ranganayakamma was a child widow. Ordinarily she would have spent her life in domestic labour or if she had remarried, confined her time to husband and family. But Ranganayakamma wanted to become a doctor. The first step to this was education, an idea violently opposed by family and kin. Stubbornly sticking to her decision she studied up to the third class in Bezwada, went to a Brahmo Boarding School in Calcutta, studied for a few years in Rajahmundry High School and finally finished her SSLC at Madras Christian Boarding School. It was her determination backed by Chalam's support that helped her finish an LME in 1926. Chalam's autobiography and his letters refer to her as "Doctorgaru".

Ranganayakamma always wanted to set up her own practice. She started a clinic in Tenali, after which she worked in Karimnagar for a few months before setting up practice in Bezwada in 1929.

For eleven years she was completely preoccupied with her work as a doctor, a social worker and a freedom fighter. As soon as she was economically stable she established a *Rakshana Mandiram* for women. Women who were destitute and widows came to the shelter. She educated them, trained them as nurses and equipped them to earn a living. When unmarried women or widows who were pregnant came to Ranganayakamma, she delivered their babies and gave the children away in adoption to people who would bring them up with affection. Some of the children grew up in her own house. A Gandhian, she would find the time to spin enough khaddar for her saris even with her busy practice. Medicine was for her a passion and commitment. Strenuous work and lack of rest took its toll on her health. Yet she did not give up her practice even when she was ill and continued to practice till her last day.

RANGANAYAKAMMA
(1898-1940)





Melly Zollinger
(1898-1965)

మెల్లీ సోలింగర్. స్విట్జర్‌లాండ్‌లోని జ్యూరిచ్ పట్టణంలోని సంపన్న కుటుంబంలో జన్మించిన మెల్లీ పట్టభద్రురాలయ్యేవరకూ అక్కడే చదివారు. స్త్రీలకు ఓటుహక్కు కోసం జరుగుతున్న ఉద్యమంలో విద్యార్థిగా ఉన్నపుడే పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లో కార్మికులు ఎనిమిది గంటల పనిదినం కోసం చేసిన ఆందోళనలో పనిచేశారు. 1924వ సంవత్సరంలో లెనిన్ మరణించిన రోజు జ్యూరిచ్ నగరంలో జరిగిన కార్మిక ప్రదర్శనలో పాల్గొన్నారు.

1929వ సంవత్సరంలో భారతదేశం వచ్చిన మెల్లీ భారత స్వతంత్రోద్యమం లో భాగమయ్యారు. లాహోరు కాంగ్రెస్ మహాసభలో పాల్గొని, ప్రతినిధులందరితో పాటూ 'రావీ' నది ఒడ్డున స్వాతంత్ర సాధన దీక్ష స్వీకరించారు. సబర్మతీ ఆశ్రమంలో సంవత్సరంపాటు జీవించి, ఆశ్రమంలో స్త్రీల హక్కుల కోసం సత్యాగ్రహం చేసి, స్త్రీలు కూడా రాత్రిపూట గస్తీ తిరిగి పాములను చంపవచ్చనే హక్కు సాధించారు. ఆ తరువాత శ్రీకాకుళంలో రెండేళ్ళకు పైగా నివసించి సన్ననూలు నాణ్యత గురించీ, దానిని ప్రమాణీకరించటానికీ పరిశోధనలు చేసి కొన్ని సూచనలు చేసి, వాటిని 'భారతి' పత్రికలో వ్యాసాలుగా ప్రచురించారు. విదేశీ వస్తు బహిష్కరణ పికెటింగులలో పాల్గొన్నారు. అప్పటి వరకూ వాడుకలో ఉన్న రాట్నంలో లోపాలను సవరించి, ఇరుసుకు రెండువైపులా బాల్ బేరింగులు అమర్చిన కొత్త రాట్నాన్ని రూపొందించి దానిని ప్రచారం చేస్తూ ఆంధ్రదేశమంతా తిరిగారు. ఆ పర్యటనలో ఉన్నవ లక్ష్మీబాయి, పొణకా కనకమ్మ, తల్లాప్రగడ విశ్వసుందరమ్మ మొదలైన నాయకులతో స్నేహం పెంచుకున్నారు.

1922వ సంవత్సరం నుండీ తనకు స్నేహితులైన ఉప్పల లక్ష్మణరావుగారిని 1937లో వివాహం చేసుకున్నారు. స్త్రీ పురుష సమానత్వం, విడాకులకు సమాన హక్కులూ గల సోవియట్ యూనియన్‌లో తన వివాహం జరగాలని మాస్కోలో సోవియట్ పద్ధతుల ప్రకారం వివాహం చేసుకున్నారు. 1938లో వ్యక్తి సత్యాగ్రహంలో అరస్టయి తొమ్మిది నెలలు వెల్లూరు జైలులో ఉన్నారు. జైలు నుండి విడుదలై మళ్ళీ సత్యాగ్రహం చేసి అరస్టయి సంవత్సరం జైలులో గడిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని విజయవాడ సబ్‌జైలులో రెండు నెలలు ఉన్నారు. అక్కడ స్త్రీలకు సరైన సదుపాయాల కోసం పోరాడారు. వెల్లూరు జైలులో రెండున్నర సంవత్సరాలు నిర్బంధాన్ని అనుభవించారు. గాంధీ హత్య జరిగినపుడు ఆమె తన తల్లి ఆరోగ్యం బాగోలేని కారణంగా జ్యూరిచ్ వెళ్ళారు. అక్కడ సోషలిస్టు పత్రికలో గాంధీ గురించీ, భారతీయ సత్యాగ్రహోద్యమం గురించీ వ్యాసాలు రాశారు.

కృష్ణాజిల్లా మహిళా సంఘానికి ఉపాధ్యక్షురాలిగా, విజయవాడ మహిళా సంఘానికి అధ్యక్షురాలిగా కొన్నాళ్ళు పనిచేశారు. డాక్టర్ అచ్చమాంబ గారితో కలిసి "కృష్ణాజిల్లా బాలనేరస్థుల పునరావాస సంఘం" స్థాపించి చాలాకాలం ఆ సంస్థకు ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. అనేక సంవత్సరాలపాటు ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి 1957లో భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నుంచి బైటికి వచ్చినా జీవితాంతం ఖద్దరు ధరించారు.

మెల్లీకి ఆటలంటే ఎంతో ఆసక్తి. పర్వతారోహణ, ఈత, ఆమెకు ప్రాణం. రాజోలు నుంచి నరసాపురానికి గోదావరిలో 15 మైళ్లు ఈదిన సంఘటనను ఆ ప్రాంత ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు. 1958లో లక్ష్మణరావుగారితో కలిసి మాస్కో వెళ్లారు. 1965వ సంవత్సరంలో మాస్కోలోనే ఒక రోడ్డు ప్రమాదంలో మరణించారు.

Melly Zollinger was born in a wealthy family in Zurich. Graduating from Zurich, she was fully involved in the struggle for women's suffrage in her student days. She joined Swiss workers in their struggle for an eight-hour day. She joined the workers' demonstrations in Zurich the day Lenin died.

Melly who came to India in 1929 soon became active in the Freedom Struggle here. Attending the Lahore Congress she joined the protest for freedom on the banks of the Ravi. She was at Sabarmati for a year, performed Satyagraha for women's rights and acquired the right for women to take turns to guard at night. She took part in the picketing of foreign goods. It was during this period that she came to know Unnava Lakshmibayamma, Ponaka Kanakamma, Tallapragada Vishvasundaramma and other women leaders of the movement.

In 1937 she married Uppala Lakshmana Rao an old friend she had known since 1922. Believing equality between men and women and equal rights to divorce to be a part of Soviet culture they got married at Moscow. She was arrested in 1938 during civil disobedience and sent to Vellore Jail for nine months. On being released from jail she promptly joined the Satyagraha was arrested again and jailed for a year. She was sent to the Vijayawada Sub Jail for participating in the Quit India Movement. In jail she went on hunger strike for a week demanding proper facilities for women and achieved her demand. She was then sent to Vellore Jail for three and a half years.

When Gandhi was assassinated she was away in Zurich tending her mother who was ill. There she wrote articles on Gandhi and Satyagraha in Socialist papers. She was Vice President of the Krishna District Mahila Sangham and President of the Vijayawada Mahila Sangham for some time. She set up the *Krishna District Juvenile Rehabilitation Society* with Dr. Acchamamba and was its Vice President for a long time. She was with the Indian Communist Party for a long time and became a member in 1957.

She lived in Srikakulam for a couple of years studying the quality of fine thread, the price regulation of thread and evolved a set of guidelines which she published as a series of articles in **Bharati**. She improved and redesigned the existing model of the Charka with two ball bearings and travelled all over Andhra popularising it. Although she left the Congress she continued to wear khaddar all her life.

She loved sports and mountaineering and swam the Godavari for fifteen miles from Rajolu to Narasapuram, a feat people remember to this day. Melly Zollinger was killed in a road accident in 1965.


Marceline Lima
(1899-1984)

మార్సెలిన్ లిమా. సికిందరాబాద్ ప్రాంతంలోని అమ్మమ్మలూ, జేజెమ్మలూ, ముత్తవ్వలూ తమనూ, తమ కడుపుపంటనూ, తన చేతి చలవతో కాపాడిన చల్లని తల్లిగా తల్చుకునే డాక్టర్ లిమా, ఒక మధ్య తరగతి సారస్వత్ బ్రాహ్మణ కుటుంబంలో పెద్దకూతురిగా పుట్టి ముగ్గురు తమ్ముల మధ్య అపురూపంగా పెరిగారు. మెట్రిక్యులేషన్ వరకూ చదివి టీచర్ ట్రైనింగ్ చేసి ధార్వార్‌లో కొంతకాలం టీచర్‌గా పనిచేశారు. ఆరోజుల్లో ఆమెకొక జర్మనీ మహిళతో స్నేహం కుదిరింది. ఆవిడ మార్సెలిన్ లిమాను వైద్యశాస్త్రం చదవమని ప్రోత్సహించింది. లిమాకు కూడా ఆమె సలహానచ్చి పూనా వైద్యకళాశాలలో చేరి లైసెన్స్‌డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఎల్.ఎమ్.పి) చదువు పూర్తిచేశారు. 1925లో కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరారు. అక్కడ ప్రసూతి విభాగంతో పాటు స్త్రీలకు వైద్యం చేసే అన్ని వార్డులకూ ఆమె బాధ్యత వహించి పనిచేశారు.

ప్రజలందరి తలలో నాలుకలా మెలగుతూ అందరి ప్రేమాభిమానాలనూ పొందిన డాక్టర్ లిమా ముప్పై, నలభై దశాబ్దాలలో ఎందరినో ఈ లోకంలోకి తన చేతుల మీదుగా తెచ్చారు. నగరంలోని మొదటి మహిళా డాక్టర్లలో ఒకరిగా డాక్టర్ లిమా పేరు ప్రతి ఇంట్లోనూ వినపడుతుండేది. డాక్టర్ లిమా వివాహం చేసుకోకుండా వృత్తినే ప్రధానంగా ఎంచుకున్నారు.

విశాలమైన ఆసుపత్రి ఆవరణలోనే ఆమెకు ఇల్లు ఇవ్వటంతో తలిదండ్రులనూ, తమ్ముళ్లనూ తన దగ్గరకే పిలిపించుకున్నారు. కుటుంబ పెద్దగా బాధ్యత నిర్వహించాల్సింది పురుషులేననే భావం బలంగా ఉన్న ఆరోజుల్లో, లిమా కుటుంబ బాధ్యతలను తను తీసుకున్నారు. తమ్ముళ్ళ చదువు, వివాహాలు, వాళ్ళకు స్థిరమైన కుటుంబ జీవితాలను కల్పించటం మొదలైన పనులన్నీ లిమా నెరవేర్చారు. ఆమెకు చదువంటే ప్రాణం. తమ్ముళ్లని చదివించటమే కాదు, మేనళ్ళులనూ, మేనకోడళ్ళనూ మొత్తం తన కుటుంబాన్నంతా విద్యాధికుల కుటుంబంలా మార్చాలని తాపత్రయపడ్డారు. స్వంతవాళ్లనే కాదు, ఆ ప్రాంతంలో సరైన ఆధారంలేని పిల్లలెందరికో స్కూలు జీతాలు కట్టీ, పుస్తకాలు కొనిచ్చీ చదివించారు.

దానధర్మాలు చేయటం ఆమె స్వాభావిక లక్షణం. తను సంపాదించే ప్రతి రూపాయిలో పదిపైసలు అవసరంలో ఉన్నవారిని ఆదుకునేందుకు పక్కన పెట్టేవారు. వృద్ధుల ఆశ్రమానికీ, వికలాంగుల సహాయ కేంద్రానికీ ఇంకా అనేక శరణాలయాలకూ ఆమె క్రమం తప్పకుండా నగదు రూపంలోనో, బట్టలు, మందులు మొదలైన వస్తురూపంలోనో, తన సహాయాన్ని అందజేసేవారు.

1958వ సంవత్సరంలో ఆమె ప్రభుత్వ సర్వీసు నుంచి పదవీ విరమణ చేసి స్వంతగా ప్రాక్టీసు ప్రారంభించారు. 1982వ సంవత్సరంలో తనకు 84 యేళ్ళ వయసొచ్చేంతవరకూ విశ్రాంతి లేకుండా వైద్యవృత్తిలో మునిగిపోయారు. లేడీ బర్టన్ క్లబ్ ప్రారంభకులలో ఒకరైన డాక్టర్ లిమాకు టెన్నిస్ ఆట అంటే ఇష్టం. దాదాపు రోజూ టెన్నిస్ ఆడేవారు. [illegible]య మహిళా సంవత్సర సందర్భంగా, 1975వ సంవత్సరంలో, ఆంధ్రప్ర[illegible]భుత్వం డాక్టర్ లిమాను సత్కరించింది.

Marceline Lima. Born in a middle class family of Saraswat Brahmins, Marceline Lima was an only daughter, the eldest of four children. On completing her matriculation she trained as a teacher and taught in a school in Dharwar. It was at this time that she met a German woman who encouraged her to study medicine instead. She promptly took her advice and completed the Licensed Medical Practitioner's Course in Pune. She was then posted as Lady Medical Officer in the King Edward's Memorial Hospital in 1925. Here she was in charge of the maternity wing as well as the female wards.

Living in the spacious hospital quarters she brought her mother and later her father and brother to live with her. She then educated all her younger brothers and supported them through life performing their marriages and building houses for them. Choosing to remain single she dedicated herself to her profession placing her patients first. She would actively seek out and treat patients suffering from the Plague during the epidemics that regularly ravaged Secunderabad in the early 1930s.

Her love for education was evident in the personal interest she took in teaching her nephews and nieces. She educated many orphans and paid their school fees. A devout Catholic, she seriously practiced tithing and put away a tenth of every rupee earned for charity. She scrupulously sent her donations in cash or kind to the Home for the Aged, Home for the Disabled and several orphanages.

One of the first women doctors to practice in Secunderabad, Dr. Lima was a household name in the city. Popular, respected and loved, Dr. Lima helped to bring many women of the thirties and forties generation into the world. Many grandmothers and great grandmothers of Secunderabad had a safe birthing because of her professional skills.

Retiring in 1958, she ran a private hospital till 1982. A founder member of the Lady Barton Club, Dr. Lima was a keen tennis player. She was honoured during the International Women's Year in 1975 and died in 1984.

కాన్‌స్టన్స్ గిబ్స్ ఉస్మానియా విశ్వవిద్యాలయపు స్త్రీల కళాశాల వ్యవస్థాపక సభ్యులలో, నిర్మాతలలో ఒకరైన గిబ్స్ హైదరాబాదులో స్త్రీల విద్య కోసం ఎంతో కృషిచేశారు. గిబ్స్ బెంగుళూరులో మహారాణి కళాశాలలో, ఆక్స్‌ఫర్డ్‌లోని హ్యూస్ కళాశాలలోనూ చదివారు. రాజ్యాంగ చరిత్రను అధ్యయనం చేయటంలో ఆమెకు అర్నాల్డ్ టాన్‌బీ మార్గదర్శిగా ఉన్నాడు.

హైదరాబాదులో స్త్రీ విద్యను అభివృద్ధి చేయటానికి దక్షిణాది రాష్ట్రాల నుండి డిగ్రీ చేసిన మహిళలను నిజాం ఆహ్వానించేవాడు. ఆ విధంగా కాన్‌స్టన్స్ గిబ్స్ హైదరాబాదు ఎడ్యుకేషన్ సర్వీస్‌లో చేరారు. అక్కడ పనిచేస్తూ హైదరాబాదులో ఇంటింటికీ తిరిగి ఆ కుటుంబాలలో ఆడపిల్లలను పర్దాలో ఉంచకుండా చదువుకోవటానికి కళాశాలకు పంపమని అడిగేవారు. ఒత్తిడి చేసేవారు. రవీంద్రనాథ టాగూర్ ఆమెను శాంతినికేతనానికి ఆహ్వానించినప్పటికీ గిబ్స్ తన జీవితాన్ని హైదరాబాదులో స్త్రీ విద్యావ్యాప్తికే అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు.

40 సంవత్సరాలకు పైగా ఆమె లేడీ హైదరీక్లబ్‌కు కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేశారు. ఆమె క్రిస్మస్ రోజున సెయింట్ జార్జస్ చర్చి సి.ఎమ్.ఎస్ హిందూస్తానీ చర్చి వంటి అనేక చర్చీల గాయకబృందాలను కలిపి క్రైస్తవగీతాలాపనలను ఏర్పాటుచేసేవారు. హైదరాబాదు పొయిట్రీ సొసైటీలో ఆమె చురుకుగా పనిచేసేవారు. ప్రతిభావంతురాలైన విద్యావేత్తగా, ఉపన్యాసకురాలిగా, పరిపాలనా దక్షురాలిగా ఆమె ఆ కాలపు హైదరాబాదు వాసులకు పరిచితురాలు. బెంగుళూరు మ్యూజిక్ ఎకాడమీ గుర్తింపు పొందిన పియానిస్టు. బహుముఖ ప్రజ్ఞావంతురాలు.

ఆమె తన ఇంటి పరిసరప్రాంతాలలో పిల్లలకు చదువు చెప్పటానికి చేసిన ప్రయత్నంలో అక్కడ స్త్రీలకు కూడా భాగమిచ్చి, వారిచేత ఆ బడికి సంబంధించిన పనులు కొన్ని చేయిస్తూ పిల్లలలో, పెద్దలలో చదువుమీద ఆసక్తిని కలిగించారు. చిన్నగా ఆమె ఇంటి ఆవరణలో మొదలైన ఆ పాఠశాల ప్రజాదరణ పొంది రెండు కొత్త భవనాలతో 'కరుణ గార్డెన్ స్కూల్'గా రూపొందింది. ఆ ప్రాంతంలో అందరి ఇళ్ళకూ వెళ్ళి, విద్యార్థుల గురించి మాట్లాడి వాళ్ళను ప్రోత్సహించే గిబ్స్‌ను అక్కడ వారంతా "అమ్మ" అని పిలిచేవారు. ఆమె ఎక్కడికి వెళితే అక్కడ ఇంగ్లీషులో మాట్లాడటంలో శిక్షణ ఇచ్చేవారు. అనేకమంది విద్యార్థులకు పాఠాలు చెప్పేవాళ్ళు. తాను జ్ఞానంపై, విద్యపై, ప్రేమను ప్రచారం చేస్తున్నట్లుగా చెప్పుకునేవారు.

ఒక పర్షియన్ కవి

"నువ్వు వినేదీ నేను వినేదీ ఒకటికాదు
నువ్వు తలుపులు మూసుకునే చప్పుడు వింటున్నావు
నేనేమో తలుపులు తెరుచుకునే సవ్వడిని ఆలకిస్తున్నా!" అంటాడు

ఈ కవితా పాదాలు చదివితే కాన్‌స్టన్స్ గిబ్స్ గుర్తొస్తారు. ఆమె జీవిత ధ్యేయం ప్రపంచంలోకి విస్తరించుకుపోవటం.

Constance Gibbs studied in Maharani College, Bangalore and St. Hughes, Oxford where Arnold Toynbee guided her in her study of constitutional history.

When the Nizam's state invited graduates from the South to advance the cause of women's education in Hyderabad, Constance Gibbs joined the Hyderabad Education Service and was one of the founder members and architects of the Osmania University College for Women. Retiring as the Vice Principal of Women's College, she was a member of the University Senate.

During her service she used to visit homes and families in Hyderabad persuading people to send their girls to college instead of keeping them in purdah. Rejecting an invitation from Rabindranath Tagore to work in Shanti Niketan, Constance Gibbs chose to devote herself to the cause of women's education in Hyderabad.

She was Secretary and Treasurer of the Lady Hydari Club for over 40 years. She organised Christmas Carol singing by augmented choirs from St. George's Church and the CMS Hindustani Church. She was an active member of the Hyderabad Poetry Society, a distinguished academician, an orator and administrator. A pianist affiliated to the Bangalore Music Academy, she was a multifaceted person and a woman of rare skills.

She conceived a plan to educate the children of the locality persuading housewives to join in the effort. The small time project became so popular that two new buildings were raised in the compound of her house complex and Karuna Garden School came into existence.

She visited the homes in the locality, discussed the welfare of the pupils, encouraging them and was affectionately called "Mother". Wherever she went she conducted classes in spoken English, taught and tutored several pupils, addressing herself to spread the love of learning and education.

"What you and I hear are different
You hear the sound of closing doors
But I hear of doors that open"

Constance Gibbs' mission in life was to reach out, opening women's doors to education and progress.

Constance Gibbs
(1900–1984)




PADMAJA
NAIDU
(1900-1975)

పద్మజా నాయుడు. సరోజినీ నాయుడు కుమార్తె పద్మజా నాయుడు. ఆమె సాంఘిక చారిత్రక శాస్త్రాలనూ, సాహిత్యాన్నీ ఇంట్లోనే చదువుకున్నారు. జాతీయోద్యమపు ఉద్రిక్త వాతావరణంలో పెరిగిన పద్మజ చిన్నతనంలోనే గాంధీ బోధనలతో ప్రభావితులయ్యారు. భారత జాతీయ కాంగ్రెసు హైదరాబాదు శాఖ స్థాపకులలో పద్మజ ఒకరు.

ఆమె జాతీయోద్యమ రాజకీయాలపట్ల తన అంకిత భావాన్ని, సాంఘిక సేవలో తనకున్న ఆసక్తితో జతచేసి రెండు రంగాలలోనూ కృషిచేశారు. 1941వ సంవత్సరంలో గాంధీ జయంతి రోజున నిజాం విధించిన నిషేధాలను ధిక్కరించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి అరెస్టయ్యారు. 1942లో ప్లేగు నివారణ, సహాయ సంఘాన్ని స్థాపించి ఈ శతాబ్ది మొదటి భాగంలో జంట నగరాల మీద విరుచుకు పడిన ప్లేగు వ్యాధి మీద యుద్ధం చేశారు. 1947వ సంవత్సరంలో అక్కిరాజు పల్లి అనే గ్రామంలో రజాకార్లు దాడి చేసి అనేక మంది స్త్రీల మీద లైంగిక అత్యాచారాలు జరిపారు. గాంధీ వాటిని పత్రికలలో చదివి చలించిపోయి, ఆ సంఘటన ప్రాంతానికి వెళ్ళి జరిగిన వాస్తవాలనూ, వివరాలను సేకరించి రిపోర్టు రాసి పంపమని పద్మజను కోరాడు. ఆమె ఆ గ్రామం వెళ్ళి చెప్పటానికి సందేహిస్తున్న స్త్రీలతో "నేను కూడా మీ వంటి స్త్రీనే. మీ బాధను అర్థం చేసుకోగలుగుతానని" వాళ్ళకు ధైర్యమిచ్చి ఆ రిపోర్టు తయారు చేసి గాంధీజీకి పంపారు.

ఆమె సాంఘిక సేవా సదస్సు హైదరాబాదు శాఖను కూడా ప్రారంభించారు. ఆమె కొంతకాలం ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్ సభ్యులుగా ఉన్నారు. 1950 నుంచి 52 వరకూ ప్రావెన్షియల్ పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. నెహ్రూ మెమోరియల్ మ్యూజియంకూ, గ్రంథాలయానికీ అధ్యక్షురాలిగా, జవహర్‌లాల్ స్మారక నిధికి ఉపాధ్యక్షులుగా ఉండేవారు. 1956వ సంవత్సరం నుండీ 1967 వరకూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌నుండి మొదటి మహిళా గవర్నరు పద్మజా నాయుడే. 1962వ సంవత్సరంలో ఆమెను 'పద్మవిభూషణ్' బిరుదుతో భారత ప్రభుత్వం గౌరవించింది. ధైర్య సాహసాలూ, అంకితభావమూ మూర్తీభవించిన పద్మజ చివరివరకూ సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో మరణించారు.

Padmaja Naidu. The illustrious daughter of Govindarajulu and Sarojini Naidu, Padmaja studied Humanities at home. Growing in an environment that was dense with the struggle for Independence, Padmaja was influenced by Mahatma Gandhi early in life.

One of the founders of the Hyderabad Branch of the Indian National Congress she combined her political commitment to freedom with her interest in social work. She defied the Nizam's ban on Gandhi Jayanthi celebrations and courted arrest. She founded the *Plague Relief Association* in 1942 to fight the epidemic that ravaged the twin cities in the early part of the century.

At Gandhi's specific request she toured the Telangana districts of Hyderabad and prepared a detailed report on the atrocities and mass rape perpetrated on rural women by the Razakars in 1947 and 1948.

She also started the Hyderabad Branch of the Indian Conference of Social Work. She was a member of the Senate, Osmania University for some time and a member of the Provisional Parliament from 1950 to 1952. She was chair of the Nehru Memorial Museum and Library, New Delhi and Vice-Chair of the Jawaharlal Nehru Memorial Fund. The Governor of West Bengal from 1956-1967, she was awarded the Padma Vibhushan in 1962. A woman of courage and commitment she died in Delhi in 1975.


SHANTA BAI
KIRLOSKAR
(1901-1986)

శాంతాబాయి కిర్లోస్కర్. శాంతాబాయి తలిదండ్రులు కాశీబాయి, డాక్టర్ జి.కె. కిర్లోస్కర్‌లు. డాక్టర్ కిర్లోస్కర్ 1907వ సంవత్సరంలో హైదరాబాదుకి వచ్చి ప్రాక్టీసు ప్రారంభించారు. హైదరాబాదులో అప్పుడు విద్యాబోధన ఉర్దూ మాధ్యమంలో జరిగేది కాబట్టి శాంతాబాయి మెట్రిక్ వరకూ పూనాలోని హుజుర్‌పాగా అనే హిందూ బాలికా పాఠశాలలో చదివారు. శలవలు మాత్రం హైదరాబాదులో గడిపేవారు. ఫెర్గుసన్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నపుడు శాంతాబాయి తాను డాక్టర్ కావాలని నిర్ణయించుకున్నారు. కుటుంబంలో తల్లితప్ప మిగిలినవారందరూ శాంతాబాయి నిర్ణయాన్ని వ్యతిరేకించారు. చదివిన చదువు చాలనీ, పెళ్ళిచేసుకోమనీ బలవంతపెట్టారు. తల్లి కాశీబాయి మాత్రం కూతురు చదువుకుని తీరాల్సిందేనని గట్టిగా పట్టుబట్టింది. శాంతాబాయినే కాదు మిగిలిన నలుగురు కూతుళ్ళూ, ఇద్దరు కొడుకులూ కూడా పెద్ద చదువులు చదివేలా కాశీబాయి ప్రోత్సహించింది.

శాంతాబాయి ఢిల్లీలో లాహోర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న లేడీ హార్డింజ్ కాలేజీలో ఎమ్.బి.బి.యస్ పూర్తిచేశారు. వెంటనే నైజాం రాజ్యంలో బీదర్ రాష్ట్రంలో రెండు సంవత్సరాల పాటు మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసి ఆ తర్వాత ఏడేళ్లపాటు (1929-36) సికిందరాబాద్‌లోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేశారు. 1936లో కింగ్ కోఠీ రోడ్డులో ఒక ప్రసూతి వైద్యశాలను ప్రారంభించారు. నగరంలో అలాంటి ఆసుపత్రి అంతకుముందు లేదు. ఎడ్వర్డ్ మెమోరియల్ ఆస్పత్రిలో తనతోపాటు పనిచేసిన నమ్మకమైన ఉద్యోగులను తీసుకుని ఆత్మవిశ్వాసంతో శాంతాబాయి ఆ ప్రసూతి వైద్యశాలను ప్రారంభించారు. 1929లో డాక్టర్ ఎస్.డి. సత్వలేకర్‌ను వివాహం చేసుకున్నారు. 1938వ సంవత్సరంలో తన కూతుళ్లను పెద్దవాళ్ళ సంరక్షణలో ఒదిలి డబ్లిన్ వెళ్ళి వైద్య శాస్త్రంలో మరింత ఉన్నత విద్యను అభ్యసించి వచ్చారు.

శాంతాబాయి తన జీవితమంతా మంచి డాక్టర్‌గా ప్రజల గౌరవాన్నీ, ప్రేమాభిమానాలనూ పొందారు. హైదరాబాదులో తొలి తరపు మహిళా డాక్టర్లలో ఒకరిగా, వృత్తిలో తిరుగులేని సామర్థ్యం, స్త్రీల ఆరోగ్యం పట్ల అంకితభావం ఉన్న శాంతాబాయి తన కాలంలో మరపురాని మనిషి అనిపించుకున్నారు. ఆమె తన వృత్తికి సంబంధించిన సంఘాలలో పనిచేయటమే కాకుండా, ఇతర సాంఘిక, సాంస్కృతిక సంఘాలలో కూడా ఆసక్తితో పనిచేసేవారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జైలు నుంచి విడుదలైన ఖైదీల సహాయ సంస్థ, స్త్రీశిశు సంక్షేమ సంఘం, మహారాష్ట్ర మండలి మొదలైన సంఘాలలో శాంతాబాయి సభ్యులుగా ఉండి వాటి అభివృద్ధికి కృషి చేశారు. క్రీడాకారిణి అని చెప్పేంతగా ఆమెకు ఆటలలో ఆసక్తి ఉంది. అరవైయేళ్ళొచ్చేంతవరకూ ఆమె టెన్నిస్ ఆడారు. ఈత అంటే ఎంతో ఇష్టం. డెబ్బై అయిదేళ్ళ వయసులో కూడా ఈత కొట్టేవారు. హైదరాబాద్ ఖోఖో, కబాడీ అసోసియేషన్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ ప్రాంతాలకూ, విదేశాలకూ ప్రయాణం చేయటమంటే ఆమెకు ఇష్టం. ఇన్ని రంగాలలో ఇంత ఆసక్తిగా పనిచేసే శాంతాబాయికి వంట చేయటం మరింత ఇష్టం. తన వైద్యం నుంచీ, సాంఘిక కార్యక్రమాలనుంచీ, ఆటలనుంచీ ఖాళీ దొరికినప్పుడల్లా వంటచేసి వేడివేడిగా వడ్డించి, ఇష్టంగా తినేవారిని చూడటం ఆమెకు మరీ మరీ ఇష్టం.

Shanta Bai Kirloskar was the daughter of Kashi Bai and Dr. G.K. Kirloskar who moved to Hyderabad in 1907 to set up a medical practice. As the medium of instruction in the Hyderabad State was Urdu, Shanta Bai and her two younger sisters were placed in Huzurpaga, a school for Indian girls in Pune. Travelling from Hyderabad to Pune escorted by an elder of the family, Shanta Bai completed her metric from Pune.

While she was studying her first year Science in Ferguson College, Shanta Bai decided to become a doctor. There was considerable opposition from the family and pressure to get her married but her mother Kashi Bai was determined to see her five daughters and two sons well educated. Shanta Bai completed her MBBS from Lady Hardinge College, New Delhi, which was then affiliated to Lahore University.

Shanta Bai worked as a medical officer in the Berar Province of Nizam State, for a couple of years and then worked as a Civil Assistant Surgeon in King Edward's Memorial Hospital, Secunderabad from 1929 to 1936. In 1936 she opened a private maternity hospital in King Kothi Road, one of the first of its kind, with a trusted staff of ten people who had worked with her earlier at King Edward Memorial. Shanta Bai was a loved and highly respected doctor throughout her life. Her professional competence and her commitment to women's health made her a legend in her lifetime.

She married Dr. S.D. Satwalekar in 1929 and went to Dublin in 1938 for further studies leaving her daughters in the care of her family.

She was actively involved in several organisations - professional, social and cultural. She was associated with the Indian Medical Association, Discharged Prisoner's Aid Society, Society of Women and Child Welfare and the Maharashtra Mandal.

Dr. Shanta Bai Kirloskar was a keen sportswoman and played tennis and swam even when she was past sixty. She was President of the Hyderabad Kho-Kho and Kabbadi Association. A mother of two sons and two daughters, Shanta Bai loved travelling, enjoyed cooking and serving hot meals occasionally, when she was free from her varied professional and social activities.

మాసుమా బేగం. మాసుమా బేగం హైదరాబాదులో జన్మించారు. ఈమె తల్లి తయ్యబా బేగం బిల్‌గ్రామి. ఆమె సంఘ సేవకురాలు. నైజాం రాజ్యంలో గ్రాడ్యుయేట్ అయిన మొదటి ముస్లిం మహిళ. 1908లో హైదరాబాదులో వచ్చిన మూసీ వరదలలో ప్రజలను ఎంతో ఆదుకున్నారు. అంజుమన్-ఏ-ఖవాతీన్‌ను స్థాపించి బీద పిల్లల కోసం హైదరాబాదు నగరంలో ఏడు పాఠశాలలు స్థాపించారు.

మాసుమా బేగం మహబూబియా కళాశాలలో ఉర్దూ బాషలో ప్రావీణ్యానికి బంగారు పతకం పొందారు. తర్వాత లండన్‌లో రాయల్ డ్రాయింగ్ సొసైటీ సర్టిఫికెట్ పొంది, ట్రినిటీ కాలేజీ ఆఫ్ మ్యూజిక్‌లో పియానో అభ్యసించారు. ఫ్రెంచ్, హిందీ, తెలుగు, పర్షియన్ భాషలు నేర్చుకున్నారు.

మాసుమా బేగం హైదరాబాదులో ఎన్నో సంస్థలలో సభ్యురాలిగా వుండి ఆ సంస్థల నిర్వహణలో తోడ్పడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యురాలిగా పదిసంవత్సరాలు పనిచేశారు. లేడీ హైదరీ క్లబ్బుకు అనేక సంవత్సరాలు అధ్యక్షులుగా ఉన్నారు. 1962-64 మధ్యకాలంలో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్సుకు అధ్యక్షులుగా ఉన్నారు. అంతర్జాతీయ మహిళా సమావేశాలకు హాజరయ్యారు.

1952వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హైదరాబాదు నుంచి అసెంబ్లీకి నిలబడి గెలిచారు. అప్పటినుంచి 11 సంవత్సరాలు హైదరాబాదు నియోజకవర్గ శాసన సభ్యులుగా పనిచేశారు. అన్ని సంవత్సరాలు ఒక మహిళ ఒకే నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించటం ఇప్పటికీ అరుదుగానే జరుగుతుంది. శాసన సభ్యురాలిగా తన నియోజకవర్గ సమస్యలను మాసుమా బేగం అసెంబ్లీలో తరచు చర్చకు పెట్టేవారు. రాజకీయ పరిణితితో చర్చలలో పాల్గొనేవారు. 1960లో ఆమె సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రి అయ్యారు. హైదరాబాదునుంచి మంత్రి పదవి పొందిన మొదటి మహిళ మాసుమా బేగం. 1967లో న్యూఢిల్లీలో భారత ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బోర్డుకు అధ్యక్షులుగా ఒకటిన్నర సంవత్సరాలు పనిచేశారు. అంజుమన్-ఏ-ఖవాతీన్ అధ్యక్షులుగా, కరస్పాండెంట్‌గా చాలా సంవత్సరాలు పనిచేశారు.

ఆమె గోల్నాకాలో తన తల్లి ప్రారంభించిన అంజుమన్ బాలికా ప్రైమరీ పాఠశాలను సమర్థంగా నడిపారు. ఈ పనిలో ఆమె భర్త ప్రొఫెసర్ హోసియన్ ఆలిఖాన్ ఎంతో తోడ్పడ్డారు. ఈ స్కూల్లో పిల్లలకు ఉచిత విద్య దొరికేది. ఉర్దూ భాషలో విద్యాబోధన జరిగేది. మాసుమా బేగం గైడ్స్ శిక్షణలోనూ, రెడ్‌క్రాస్‌తోనూ సన్నిహితంగా కలిసి పనిచేశారు. యాభై సంవత్సరాల ఆమె సాంఘిక సేవను గుర్తించి ఆమెకు భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదును ఇచ్చింది. ఆమెకు ఇస్లాం మతంలో విశ్వాసం ఉంది. ఇతర మతాల పట్ల ఎంతో గౌరవం ఉంది. మతపరమైన ఈ సామరస్య భావన తనకు తలిదండ్రుల నుంచి సంక్రమించిందని మాసుమా బేగం చెబుతారు.

Masuma Begum was born in Hyderabad. Her mother Tayyeba Begum Bilgrami, a contemporary of Sugra Humayun Mirza, was a social worker, the first Muslim woman in the Nizam's Dominion to graduate, and founder of the *Anjuman-e-Khawateen.*

With this distinguished lineage it is not surprising that Masuma Begum won a gold medal in *Mahbubia College* for her proficiency in Urdu, a certificate from the *Royal Drawing Society* in London and learnt the piano at the *Trinity College of Music.* She learnt French, Hindi, Telugu and Persian.

Masuma Begum was a member of several organisations in Hyderabad and was President of Lady Hydari Club for many years. From 1962-64 she was President of the *All India Women's Conference* and attended several International Women's Conferences. She was on the Osmania University Board of Studies for ten years. In 1952 she contested and won the elections as the Congress candidate for Hyderabad a constituency she represented for eleven years.

She represented her constituency with commitment in the Assembly, participated in debates with political maturity and skill and was appointed Minister for Social Welfare in 1960. She was chairperson of the Central Social Welfare Board in 1966.

She worked for many years as President and correspondent of the *Anjuman-e-Khawateen*, managed the Anjuman Primary School for Girls and ensured that the school provided good education. Masuma was also involved in Girl Guides and Red Cross. She was awarded the "Padmasri" in recognition of fifty years of social service.

A devout Muslim, Masuma learnt religious tolerance and liberal beliefs from her parents.

Masuma Begum
(1901-1990)




DASARI
RAMATILAKAM
(1905-1952)

దాసరి రామతిలకం సంగీతం, నటన రెండింటిలోనూ ప్రవేశం ప్రావీణ్యం ఉన్నవారిలో రామతిలకం ఒకరు. ఆమె బెజవాడలో జన్మించారు. పాటలు పాడేందుకు అనువైన కంఠస్వరం ఉండటంతో చిన్నప్పటినుంచీ తనంతట తాను పాడుకుంటూ, కొత్తపాటలు, ఎవరో పాడగా విన్న పాటలు, మళ్ళీ మళ్ళీ పాడుకుంటూ సంగీతంలో ఒక స్థాయి సంపాదించారు. ఒక గురువు వద్ద ప్రత్యేకమైన శిక్షణ లేకపోయినా స్వయం కృషితో మంచి గాయనిగా ఎదిగారు. కచేరీలు చేయటానికి పనికిరాని తన సంగీతం నాటకరంగంలో బాగా రాణిస్తుందనే ఆలోచనలతో నాటకాలలో ప్రవేశించారు. ఆమె రూపం, వాచకం, అభినయ కౌశలం కూడా నాటకాలకు అనువైనవే కావటంతో కొద్ది కాలంలోనే మంచి నటిగా రామతిలకం గుర్తింపు తెచ్చుకోగలిగారు.

మొదటిగా రామతిలకం కాళ్ళకూరి నారాయణరావు రచించిన 'చింతామణి' నాటకంలో చింతామణిగా నటించారు. ఆ రోజుల్లో తెలుగు నాటకాభిమానులు 'చింతామణి' నాటకం ఇష్టపడటానికీ, ఆ నాటకాన్ని నాటక సమాజాలవారు పదే పదే ఆడటానికీ రామతిలకం నటన కూడా ఒక కారణమని చెబుతారు. 'శ్రీకృష్ణ తులాభారం' లో సత్యభామగా, 'శ్రీ కృష్ణ లీలలు'లో యశోదగా 'సతీ సక్కుబాయి' లో సక్కుబాయిగా రామతిలకం నటించారు. ఆ నాటకాలు ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలలో ప్రదర్శించబడ్డాయి. రామతిలకం పేరు ఇంటింటా చెప్పుకునే పేరయింది.

సినిమాలు రావటంతో నాటకరంగంలో ప్రతిభావంతులందరూ నాటక రంగాన్ని వదిలి సినిమాలవైపు మళ్ళారు. సహజంగానే సినిమా నిర్మాతలనూ, దర్శకులనూ రామతిలకం ప్రతిభ ఆకర్షించింది. ముఖ్యంగా 'చింతామణి' నాటకాన్ని సినిమాగా రూపొందించాలనుకున్నపుడు రామతిలకం తప్ప మరొకరు గుర్తురారు. 1933వ సంవత్సరంలో మదన్ థియేటర్స్ వారు కాళ్ళకూరి సదాశివరావు దర్శకత్వంలో కలకత్తాలో నిర్మించిన చింతామణి సినిమాలో రామతిలకం కథానాయికగా నటించారు. తర్వాత ఆమె ఈస్ట్ ఇండియా వారి 'సావిత్రి' లో సరస్వతీ టాకీస్ వారి 'ద్రౌపదీ వస్త్రాపహరణం'లో, నేషనల్ మూవీ టోన్ వారి 'మోహినీ రుక్మాంగద'లో, వేల్ పిక్చర్స్ వారి 'శ్రీకృష్ణ లీలలు" లో ప్రధాన పాత్రలలో నటించారు. 'శ్రీకృష్ణ లీలలు' సినిమాలో యశోదగా నటిస్తూ రామతిలకం పాడిన " కలయో వైష్ణవ మాయయో" అనే పోతన గారి పద్యం వినటానికి ప్రేక్షకులు మళ్ళీ మళ్ళీ ఆ సినిమా చూశారు. రామతిలకం పాడిన పాటలన్నీ హెచ్.ఎం.వి కంపెనీవారు గ్రామఫోను రికార్డులుగా విడుదల చేశారు. ఇళ్ళలో, కాఫీ హోటళ్ళలో, పందిళ్ళలో ఆ రోజుల్లో రామతిలకం పాటలు మారుమోగుతుండేవి.

క్రమంగా సినిమాలలో నటులు ఎవరికి వారు పాడుకోవాల్సిన అవసరం లేకపోయింది. నేపథ్యగానం ప్రవేశించింది. దానితో పాటలు బాగా పాడే నటుల ప్రాధాన్యత తగ్గిపోయింది. ఈ పరిస్థితులలో రామతిలకం సినిమా రంగానికి దూరం కాక తప్పలేదు. యాభై సంవత్సరాలు నిండక ముందే రామతిలకం మరణించారు. ప్రసిద్ధ సినీనటి గిరిజ రామతిలకం కుమార్తె.

Dasari Ramatilakam was one of those rare individuals equally proficient in music and dance. Born in Bezwada she had a melodious voice and sang constantly to herself even as a child. Picking up with ease any new songs that she heard, she made a place for herself in the field of music. Without any formal training in music under a guru, Ramatilakam was self-taught. Realising that it would not suffice to perform in concerts she turned to the stage where she hoped to use her talent. Her graceful form, her clear enunciation and fluid gestures combined to win her the reputation of a fine actress in a very short time.

Her first role as "Chintamani" in Kallakuri Narayan Rao's production of **Chintamani,** made it an instant hit. Among the other roles she played, "Satyabhama" in **Sri Krishna Tulabharam,** "Yashoda" in **Sri Krishna Leelalu** and "Sakku Bai" in **Sati Sakku Bai** are particularly well known, and made Ramatilakam a household name in Andhra.

The entry of cinema drew all the talented stage artistes into films. Ramatilakam was much sought after by film directors. When **Chintamani** was made into a film there was no question of considering any other actress. In 1933, the Madan Theatres production **Chintamani,** directed by Kallakuri Sadasiva Rao, featured Ramatilakam as the heroine. She then played the lead in **Savitri** produced by East India Films, in **Draupadi Vastrapaharanam** produced by Saraswati Talkies, in **Mohini Rukmangada** produced by National Movietone and **Sri Krishna Leelalu** produced by Vale Pictures. Her exquisite rendering of songs drew audiences to her performances repeatedly. A favourite in those days was a song based on Pothana's poem "Kalayo Vaishnava Mayo". All Ramatilakam's songs have been recorded by *His Master's Voice.* With the introduction of playback singing, the singing actress faded into oblivion. Ramatilakam died before she was fifty.



Komarraju Acchamamba
(1906-1964)

"The index of a nation's wealth, civilisation and culture is the health, happiness and comfort of its people. The health of mother and child is fundamental to a nation's progress".

Komarraju Acchamamba pointed out that health was a political issue at the beginning of the century. Her father Komarraju Lakshmana Rao was an eminent historian.

Born in Guntur, Acchamamba studied in the Egmore Presidency Training Institute and Queen Mary's College, Madras. Studying medicine at the Madras Medical College she was involved in the Freedom Struggle. She assumed leadership of protests like the Boycott of the Simon Commission, Boycott of Foreign Goods, Salt Satyagraha. She set up a hospital to take care of volunteers who fell unconscious under police lathis. Acchamamba who was a member of the *Youth League* named her house "Revolt". She studied Gynaecology and Obstetrics in Dublin Medical College in 1935, acquired the RCP and LIM degrees there and returned to set up a practice in Vijayawada. Her services as a doctor to the women of Krishna District were noteworthy. She conducted a course at the Women's Training Camp held in 1946 in Vijayawada on delivery, childcare, anatomy, health care and the condition of women in society. Her book on delivery and childcare is one of the first of its kind.

Acchamamba became a member of the Communist Party in 1940 and worked hard to spread the communist philosophy in Andhra. Her marriage with her long time friend Vajhala Venkatarama Sastri defying Hindu rituals was a cause for consternation in those times.

Acchamamba is one of the first leaders of the women's movement in Andhra. She was elected President in the *State Mahila Sabha* held in Chiluvuru. After this the Sabha demanded that women's Property Rights and Inheritance Rights should be codified. It was under Acchamamba's leadership that the movement collected ten thousand signatures from Andhra demanding that Parliament enact a law based on the Rao Committee report.

She contested the elections in 1946 from the Eluru Assembly constituency and lost. In 1948 she defied ban orders and organised a women's rally, was arrested and jailed for six months in Rayavellore. She then resigned from the Communist party and moved away from politics for some time. Later she contested from Vijayawada Parliamentary Constituency as a Congress candidate and won. She worked hard to introduce the Dowry Prohibition Act in the Lok Sabha. She worked as Secretary of the *All India Rural Women's Association*, and President of the Vijayawada Medical Association. She was Lok Sabha representative at the All India Institute of Medical Sciences.

Komarraju Acchamamba remains a synonym for integrity and selfless service to this day.

"దేశ సౌభాగ్యానికి, నాగరికతకూ, సంస్కృతికీ ఆ దేశములోని ప్రజాసామాన్యము యొక్క ఆరోగ్య. సంతోష, సుఖ జీవితమే నిదర్శనము. అందులోనూ మాతా శిశువుల ఆరోగ్యము దేశ పురోభివృద్ధికి మూలము"

కొమర్రాజు అచ్చమాంబ ఆరోగ్యాన్ని, మరీ ముఖ్యంగా స్త్రీల ఆరోగ్యాన్ని రాజకీయ విషయంగా గుర్తించిన డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబ గుంటూరులో జన్మించారు. తండ్రి కొమర్రాజు లక్ష్మణరావుగారు ప్రసిద్ధ చరిత్రకారుడు. అచ్చమాంబ మద్రాసులో ఎగ్మూరులోని ప్రెసిడెన్సీ ట్రైనింగు పాఠశాలలో, క్వీన్ మేరీస్ కళాశాలలో చదివారు. మద్రాసు వైద్య కళాశాలలో యం.బి.బి.యస్. చేశారు.

విద్యార్థిగా ఉన్నప్పటి నుంచీ ఆమె ఉద్యమాలలో పనిచేశారు. సైమన్ కమిషన్ బహిష్కరణ, విదేశీ వస్తు బహిష్కారం, ఉప్పుసత్యాగ్రహం మొదలైన స్వాతంత్రోద్యమ ఘట్టాలలో నాయకత్వం వహించారు. లాఠీదెబ్బలు తిని గాయపడి స్పృహతప్పిన వలంటీర్ల కోసం ఒక ఆసుపత్రి నిర్వహించారు. యువజన సమితి (యూత్‌లీగ్)లో సభ్యురాలిగా ఉన్న అచ్చమాంబ తను నివసించే ఇంటికి "తిరుగుబాటు" (రివోల్ట్) అని పేరు పెట్టుకున్నారు. 1935లో ప్రసూతి వైద్యంలో శిక్షణ కోసం ఇంగ్లండు వెళ్ళి ఎడింబరోలో, డబ్లిన్ మెడికల్ కాలేజీలో చదివి, ఎల్.ఆర్.సి.పి., ఎల్.ఐ.ఎమ్. డిగ్రీలతో తిరిగి వచ్చారు. 1937లో బెజవాడలో ప్రాక్టీసు పెట్టారు.

డాక్టరుగా ఆమె కృష్ణాజిల్లా స్త్రీలకు చేసిన సేవ మర్చిపోలేనిది. ఆమె 1940లో కమ్యునిస్టు పార్టీ సభ్యురాలై ఎనిమిది సంవత్సరాల పాటు ఆంధ్రదేశంలో కమ్యునిస్టు భావాల వ్యాప్తికి కృషి చేశారు. చదువుకునే రోజుల నుండీ ఆమెకు ఆత్మీయ స్నేహితుడైన వఝుల వెంకటరామ శాస్త్రితో హిందూ పద్ధతికి భిన్నంగా కమ్యునిస్టు నాయకుల సమక్షంలో జరిగిన వివాహ ఒప్పందం ఆరోజుల్లో సంచలనాన్ని కలిగించింది. ఆంధ్రదేశంలో వామపక్ష మహిళోద్యమ నాయకులలో మొదటి వారు అచ్చమాంబ. 1942లో విజయవాడలో జరిగిన మహిళా కార్యకర్తల శిక్షణా శిబిరంలో ఆమె ప్రసూతి, శిశుపోషణ, శారీరక శాస్త్రము, ఆరోగ్య సూత్రాలు, సమాజంలో స్త్రీల స్థితీ మొదలైన విషలయాలలో శిక్షణ ఇచ్చారు. ఆమె రాసిన 'ప్రసూతి – శిశుపోషణ' గ్రంథం అటువంటి పుస్తకాలలో మొదటిది.

1946లో చిలువూరులో జరిగిన రాష్ట్ర మహిళా సభలో ఆమె అధ్యక్షురాలిగా ఎన్ని కయ్యారు. ఈ సభ తర్వాత స్త్రీల ఆస్తి హక్కు కోసం, వారసత్వ హక్కు కోసం హిందూ న్యాయశాస్త్రాన్ని క్రోడీకరించాలని మహిళా సంఘాలు ఆందోళన చేశాయి. రావు కమిటీ నివేదిక ఆధారంగా చట్టం చేయాలని ఆంధ్రదేశం నుంచి పదివేల సంతకాలు సేకరించి పార్లమెంటుకి సమర్పించిన ఆ ఉద్యమంలో అచ్చమాంబ నాయకత్వం వహించి పనిచేశారు. 1946వ సంవత్సరంలో ఏలూరు నియోజక వర్గం నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 1948లో విజయవాడలో నిషేధాజ్ఞలు ధిక్కరించి మహిళా ప్రదర్శన చేసి అరస్టయ్యి ఆరునెలలు రాయవెల్లూరు జైలులో ఉన్నారు.

ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉన్న అచ్చమాంబ 1957 పార్లమెంటు ఎన్నికలలో విజయవాడ నియెజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. లోక్‌సభ సభ్యురాలిగా వరకట్న నిషేధ చట్టం ప్రవేశపెట్టేందుకు కృషి చేశారు. భారతీయ గ్రామీణ మహిళా సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు. విజయవాడ వైద్య సంఘ అధ్యక్షురాలిగా, అఖిలభారత వైద్య శాస్త్ర సమ్మేళనానికి (ఎ.ఐ.యమ్.ఎస్.) లోక్‌సభ తరఫున ప్రతినిధిగా పనిచేశారు. నిజాయితీకీ, నిస్వార్థసేవకూ ఇప్పటికీ ప్రజలు డాక్టర్ అచ్చమాంబను తల్చుకుంటారు.



Satyavani
1907-1992

దామెర్ల సత్యవాణి. మైసూర్ పాలస్‌లోని ఆర్ట్ గ్యాలరీలో చిత్రకళాభిమానులను ఆనందింపజేసే "సిద్దార్థ జ్ఞానోదయం" చిత్రాన్ని వేసిన సత్యవాణికి లాండ్‌స్కేప్స్ వేయటమంటే ఎక్కువ ఇష్టం. బుద్ధుని చిత్రాలను రకరకాల దశలలో వేయటం ఇంకా ఇష్టం. అరవై ఏళ్ళ వయసులో ఆమె " సిద్ధార్థుని పుట్టుక" ను తన కుంచెతో సృష్టించారు. సత్యవాణికి చదువంటే పెద్ద ఆసక్తి ఎప్పుడూ లేదు. ఐదో ఏటనుంచీ బొమ్మలు వేసేవారు. పదకొండోయేట ఆమె పెళ్ళి ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావుతో జరిగింది. భార్యగా ఆయనకు రంగులు కలిపి అందించే పని చేసినా చిత్రకారిణిగా ఆమె బొమ్మలు వేయాలని తహతహలాడుతుండేవారు. కానీ స్టూడియోలో బోర్డులేవీ ఆమె బొమ్మలు వేసేందుకు ఖాళీగా దొరికేవి కావు. ఇక లాభం లేదని సత్యవాణి ఇంట్లోంచి ఒక పీట తెచ్చుకుని, దానికి కాగితం అంటించి బోర్డుగా తయారుచేసుకుని, బొమ్మలు వేయాలనిపించినపుడల్లా వేసేవారు.

దామెర్ల రామారావుగారి చిత్రాలలో చాలా వాటికి సత్యవాణి మోడల్‌గా ఉన్నారు. రామారావుగారు నగ్నచిత్రాలు వేయటానికి నూకాలు అనే అమ్మాయిని నెలకు పదిరూపాయలిచ్చి నిలబెట్టేవారు. ఆ విషయం గురించి బంధువర్గంలో రేగిన అలజడిని తట్టుకుని నిలబడ్డారు సత్యవాణి.

సత్యవాణి పదిహేనోఏట వేసిన చిత్రానికి మద్రాసు ఎగ్జిబిషన్‌లో పిఠాపురం రాజాగారు బహుమతి ఇచ్చారు. పూర్తిగా ఊహ మీదే ఆధారపడి వేయకుండా సత్యవాణి పుస్తకాలు చదివేవారు, రంగులు కలపటంలోని మెలకువలూ, తప్పొప్పులూ అధ్యయనం చేసేవారు. రామారావుగారి సలహాలుండేవి. కానీ ఆయన జీవించి ఉన్న రోజులలో సత్యవాణి వేసిన చిత్రాలు తక్కువే. గృహిణిగా బాధ్యతలూ, చిన్న వయసులోనే ఒక కొడుకు పుట్టి పోవటం, వీటితో ఆమెకు చిత్రాలు వేసే తీరిక సమయం దొరకటం కష్టంగా ఉండేది.

1925వ సంవత్సరంలో సత్యవాణి పదహారో ఏట రామారావుగారు మరణించారు. ఎప్పుడూ నవ్వుతూ ఉండటం ఇష్టపడే సత్యవాణికి ఇది పెద్ద కష్టం. "అయితే నాకు, అంటే నా స్వభావానికి ఏడుపురాదు. మూడోరోజు నుంచీ ఎవర్నీ దగ్గరకు రానిచ్చేదాన్ని కాను. బోర్డు, బొమ్మలు అదేపని"అన్నారామె.

తర్వాత సత్యవాణి విరివిగా బొమ్మలు వేయటం ప్రారంభించారు. బొమ్మలు అమ్మగా వచ్చిన డబ్బుతో రంగులు ఇతర సామగ్రి కొనుక్కునే వారు. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు సంపాదకులుగా ఉన్న 'ఆంధ్ర పత్రిక'లో కథలకు సత్యవాణి బొమ్మలు వేసేవారు. బొమ్మకు ఐదునుండి పదిరూపాయల వరకూ పారితోషికం లభించేది. లాండ్ స్కేప్ ఇష్టంగా వేసే సత్యవాణి ప్రకృతిని పరిశీలనగా చూసి అర్థం చేసుకోవటానికి, బండికట్టుకుని, తల్లిని తోడుగా తీసుకుని, రాజమండ్రి సరిహద్దు ప్రాంతాలలోని అద్భుతమైన ప్రకృతి వద్దకు వెళ్ళి స్కెచెస్ వేసుకునేవారు. రోజంతా ఆమె బొమ్మలు గీసుకుంటుంటే తల్లి పువ్వులు ఏరుకుంటూ కాలం గడిపేవారు.

అలా బొమ్మలు వేసుకుంటున్న రోజుల్లో రాజమండ్రిలో స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న 'మిసెస్‌బ్లేక్' అనే ఆవిడ పరిచయమై సత్యవాణి చేత డ్రాయింగ్ డిప్లొమా పూర్తి చేయించి, బాలికా పాఠశాలలో డ్రాయింగ్ టీచరుగా ఉద్యోగం ఇప్పించింది. ఇరవై ఏడేళ్ళకు ఉద్యోగంలో చేరి, పదవీ విరమణ చేసేంతవరకూ అక్కడే కొనసాగారు. రాజమండ్రిలో ఆర్ట్ స్కూలు ప్రారంభించి సత్యవాణీ, వరదా వెంకటరత్నం గారూ చిత్రకళ నేర్పేవారు. భర్త వైపు బంధువులు కల్పించిన ఆటంకాలన్నీ అధిగమించి, కోర్టుకి వెళ్ళి, రామారావు గారి చిత్రాలపై హక్కులు పొంది, ట్రస్టు ఏర్పాటు చేసి, బొమ్మలన్నీ ట్రస్టుకి అప్పజెప్పారు. "ఆయన బొమ్మలు నన్నే ఉంచుకోమని కొంతమంది చెప్పారు గానీ వదలిపెట్టకపోతే గౌరవంగా చూసుకునే జాగా ఉండదని నేనే వాళ్ళతో అనేదాన్ని" అన్న సత్యవాణి వేసిన వందకు పైగా చిత్రాలు అమ్ముడు పోయాయి. ఆర్ట్ గ్యాలరీలో నాలుగైదు బొమ్మలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ వారి దగ్గర కొన్ని చిత్రాలున్నాయి. ఆమె చిత్రాలకు ఎన్నో బహుమతులు, మెడల్స్ వచ్చాయి. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సత్యవాణిని ఆ సభలకు పిల్చి సత్కరించారు.

"నా బొమ్మలకు ఫొటోలు కూడా ఎప్పుడూ తీయించలేదు. డబ్బులు ఖర్చు, పైగా సిగ్గుగాఉండేది" అనే సత్యవాణి చిత్రకళారంగంలో తెలుగువారు గర్వించదగిన వ్యక్తి.

Damerla Satyavani, **Siddhartha Gnanodayam**, a painting which hangs in the Mysore Art Gallery delighting its viewers is the work of Damerla Satyavani, who loved painting Buddha in different stages. At sixty, she produced **Siddhartha's Birth** with her brush. Never interested in studies, Satyavani a landscape painter, began to draw when she was five. At eleven she was married to Damerla Rama Rao, the well-known artist.

As part of her wifely duties, she faithfully mixed and handed him his colours although as an artist she wanted to paint. Searching for an easel she found that every single one in the studio was in use covered by her husband's unfinished sketches. So she picked up a wooden seat from the house and stuck a sheet of paper on it when she wanted to paint.

Satyavani was also the model for many of Rama Rao's paintings. Rama Rao used a model called Nukalu for his nudes paying her ten rupees a month. There was an uproar in the family circles about this and it was Satyavani who had to face the worst of it.

Satyavani won a prize awarded by the Raja of Pithapuram for a painting she had done at fifteen. She used to study books and experiment mixing colours, and often took Rama Rao's advice. But the number of her drawings during his lifetime was very small.

Her responsibilities as a housewife and the loss of a son born when she was very young gave her little leisure to devote to painting. For Satyavani, to whom it was natural to smile all the time, widowhood at sixteen came as a shock. "*But my nature would not let me weep. From the third day I did not allow anyone to approach me. My brush and paintings were my only companions*".

Satyavani then began to paint steadily. Since she did not need to depend on the money from the sale of her paintings to survive, she used the money instead to buy paints and other material. Her pictures were sold at five or ten rupees each. She travelled with her mother in a bullock cart around Rajahmundry studying nature and sketching her landscapes. While she was busy sketching her mother would gather flowers.

During that time, she came across a school inspector called Blake who made her take a diploma in drawing and got her a job as a drawing teacher. She and Varada Venkatratnam started an art school in Rajahmundry where she taught from the age of twenty-seven till she retired.

Fighting objections from her husband's family, Satyavani went to court, secured her rights over Rama Rao's paintings, set up a trust and gave the paintings to the trust. Although she was advised to keep the paintings, Satyavani chose to part with them with dignity.

Almost a hundred paintings by Satyavani have been sold, five of which are in the Art Gallery, and some in the Andhra Pradesh Lalita Kala Academy. She has won several medals and prizes for her paintings, and was honoured at the First World Telugu Conference.

Satyavani who has chosen never to have her work photographed partly because of modesty and partly the cost involved, is one of the first women painters of Andhra.



Surabhi Kamala Bai
(1908-1971)

సురభి కమలాబాయి. కమలాబాయి 'సురభి' కళాకారుల కుటుంబానికి చెందినవారు. కమలాబాయి తల్లి వెంకూబాయి కూడా మంచి నటి. కమలాబాయి పుట్టుక కూడా రంగస్థలం మీదే కావడం ఒక విశేషంగా చెప్పుకుంటారు. వెంకూబాయి నిండు గర్భవతిగా వుండి అలాంటి పాత్రనే రంగస్థలం మీద అభినయిస్తుండగా ఆమెకు కాన్పు వచ్చింది. పాట పాడుతూ ఆమె నొప్పులు పడటం, తెరదించటం, బిడ్డను ప్రసవించటం ఇదంతా నాటకంలో భాగమనుకుంటున్న ప్రేక్షకులు, వాస్తవంగా జరిగిన విషయం తెలుసుకుని ఆశ్చర్యానందాలతో స్టేజీ మీదకు డబ్బులు వెదజల్లారు.

చిన్నతనంలో రంగస్థలం మీద బాల కృష్ణుడు, ప్రహ్లాదుడు, లవుడు మొదలైన పాత్రలలో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసేవారు. ఒకే ప్రొజెక్టరుతో నడిచే ఆ కాలపు సినిమా థియేటర్లలో, రీలుకీ రీలుకీ నడుమ కొంతసేపు సినిమా ఆగిపోయేది. ఆ విరామ సమయంలో కమలాబాయి రంగస్థలం మీద నృత్యం చేస్తూ ప్రేక్షకుల దృష్టి రంగస్థలం మీదనే నిలిపేవారు. తర్వాత సురభి వారి నాటకాలన్నిటిలో కథానాయికగా నటించారు.

కమలాబాయి సురభి నాటక కంపెనీ వారి నాటకాలు వేస్తున్న సమయంలో, హెచ్.యమ్. రెడ్డిగారు తెలుగులో మొదటిగా టాకీ చిత్రాన్ని నిర్మించాలని నిర్ణయించుకుని నాయిక పాత్ర కోసం కమలాబాయిని ఎన్నుకున్నారు. తెలుగులో తొలిటాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద'లో సురభి కమలాబాయి లీలావతి పాత్ర ధరించారు. కమలాబాయి రెండవ చిత్రం 'శకుంతల'. ఈ రెండు చిత్రాలు ఆంధ్ర దేశమంతా విజయవంతంగా ప్రదర్శించబడ్డాయి. తెలుగులో వచ్చిన మొదటి మూడు టాకీలలో ఆవిడే కథానాయిక. ఆ తర్వాత కమలాబాయి 'పాదుకాపట్టాభిషేకం', 'తుకారాం', 'కీచకవధ' మొదలైన నూటయాభై చిత్రాలలో నటించారు.

కమలాబాయి తొలి సినిమాలన్నింటిలో తన పాటలు తనే పాడుకునేవారు. హార్మోనియం, సారంగి, వయొలిన్ వాయిద్యాలలో ఈమెకు మంచి ప్రావీణ్యం ఉంది. బొంబాయిలో పరశురాం బుద్ధ వద్ద హిందూస్తానీ సంగీతాన్ని నేర్చుకుని గాయనిగా బాలగంధర్వ నుంచి ప్రశంసలు పొందారు. మంచి కంఠం, స్వరజ్ఞానం, సంగీత ప్రావీణ్యం, స్పష్టమైన ఉచ్చారణ, వీటన్నిటితో ఆమె తరువాతి తరపు కథానాయికలకు మార్గదర్శకంగా నిలిచారు. "కీచక వధ" షూటింగ్ కలకత్తాలో జరుగుతున్నప్పుడు ద్రౌపదిగా నటిస్తూ పాట పాడుతూ, దు:ఖం అభినయిస్తూ, కీచకుడ్ని కోపంతో తిడుతూ, ప్రతి రసాన్నీ ఒప్పిస్తున్న కమలాబాయి నటనను స్టూడియోలో ఉన్న సైగల్ వంటి ప్రముఖులందరూ అద్భుతమని ప్రశంసించి, ఆమెను అభినందించి వెళ్ళిన సంఘటనను విశేషంగా చెప్పుకునేవారు. అలాంటి సంఘటనలు ఆమె జీవితంలో ఎన్నో ఉన్నాయి.

కొత్తతరం వారికి కమలాబాయి 'పాతాళభైరవి'లో తోటరాముడి తల్లిగా, 'దేవదాసు'లో పార్వతి నాయనమ్మగా మరపురాని పాత్రలలో పరిచయమయ్యారు. 1957లో మద్రాసులో జరిగిన భారతీయ చలన చిత్రోత్సవంలో దక్షిణ భారత నటీనట సమాఖ్య సురభి కమలాబాయికి గొప్ప సన్మానం చేసింది. అది తెలుగు చలన చిత్ర రంగానికి గర్వకారణమయింది.

కమలాబాయి చివరిరోజులు ఏలూరులో గడిచాయి.

Surabhi Kamala Bai of the "Surabhi" family was literally born for the stage. *Surabhi*, a theatre group comprised of a few select families that had committed themselves entirely to the stage for several generations. Her mother Venku Bai was a good actress and gave birth to Kamala Bai on the stage while playing the part of a pregnant woman. As she was singing a song, she went into labour, the curtain went down and the baby was born. The audience thought it was all part of the performance and when they heard the truth they showered money on the stage. As a child she enchanted her audiences with her performances of "Krishna", "Prahlada" and "Lava".

At the time that Kamala Bai was performing with the Surabhi Drama Company, H.M. Reddy chose Kamala to play "Leelavathi" in the first Telugu talkie **Bhakta Prahlada**. Her next film was **Shakuntala.** These two films were hits all over Andhra. She played the lead role in the first three talkies. In her earlier films Kamala Bai sang all her songs herself. She could play instruments like the harmonium, violin and sarangi and had learnt Hindustani music from Parasuram Buddha, earning the praise of Bal Gandharva. In the days of a single projector there would be an interval between reels and Kamala would dance on the stage keeping the audience focussed on the stage. After this Kamala Bai acted in a hundred and forty films including **Paduka Pattabhishekam**, **Tukaram** and **Kichakavadha** and was the heroine of all *Surabhi* performances

Her good voice, knowledge of music, virtuosity, and clear pronunciation made her a role model for the actresses who followed. When **Kichakavada** was being shot in Calcutta with Kamala Bai playing "Draupadi", singing out her grief and anger, Saigal commended her for the range of emotions she could portray. This praise was a matter of great pride. Kamala Bai as mother in **Pathala Bhairavi** and as Parvathi's grandmother in **Devadas** are unforgettable.

In 1957 at the Indian Film Festival in Madras the South Indian Film Artistes' Federation honoured Kamala Bai for her contribution to films. Her last days were spent in Eluru.

కొమ్మూరి పద్మావతీ దేవి. తెలుగు నాటకాలలో చాలాకాలంపాటు స్త్రీల పాత్రలను కూడా పురుషులే ధరిస్తుండేవారు. దేవదాసీల నాట్యాన్నే నిషేధించిన వాతావరణంలో అగ్రకుల స్త్రీలకు నాటక ప్రవేశం అసలే లేకుండా పోయింది. ఆ సమయంలో స్త్రీ పాత్రలను స్త్రీలే ధరించాలనీ, అన్ని కులాలకు చెందిన స్త్రీలూ నాటకరంగంలోకి రావాలనీ, బళ్ళారి రాఘువ వంటివారు ప్రచారం ప్రారంభించారు. ఆ భావాలతో ప్రభావితమై కొమ్మూరి పద్మావతి కుటుంబ కట్టుబాట్లనూ, సంప్రదాయాలనూ ధిక్కరించి నాటకరంగంలో ప్రవేశించారు.

పద్మావతీదేవి మద్రాసులో జన్మించారు. తలిదండ్రులిద్దరికీ సంస్కరణోద్యమం పట్ల గౌరవం ఉండటంతో పద్మావతీ దేవి చదువుకోగలిగారు. ఆమె వివాహం స్త్రీల గురించి ఆధునిక భావాలతో రచనలు చేసిన చలం తమ్ముడు వెంకట్రామయ్యతో జరిగింది. చలం ప్రభావం కొమ్మూరి పద్మావతి మీద ఉంది.

నాటకరంగంలో తక్కువ కాలంలోనే మంచినటిగా పేరు తెచ్చుకున్నారు. 'ప్రహ్లాద' నాటకంలో పద్మావతి లీలావతిగా, బళ్లారి రాఘువ హిరణ్యకశిపుడుగా నటించేవారు. "రామదాసు", "చంద్రగుప్త", "తప్పెవరిది" వంటి అనేక నాటకాలలో నటిస్తూ ఆమె ఆంధ్రదేశమంతా తిరిగేవారు. భర్త, పిల్లలు అనే బంధాలు లేకుండా జీవించటం చాలా కష్టమైన ఆ రోజులలో, రోజుల తరబడి నాటకాల కోసం పనిచేయటం వల్ల పద్మావతీ దేవి ఎన్నో క్లిష్ట పరిస్థితులనూ, సందర్భాలనూ ఎదుర్కొన్నారు. ఆమె ప్రతిభకూ, సౌందర్యానికీ ముగ్ధులైన ఆంధ్రదేశపు కవులు, రచయితలు, చిత్రకారులూ, నటులూ ఆమెను కీర్తిస్తూనే, ఎన్నో సంక్లిష్ట సందర్భాలను ఆమె జీవితంలోకి తెచ్చిపెట్టారు. క్రమంగా సినిమా ప్రభావం పెరగటంతో పద్మావతి సినిమాలలో నటించారు. 'ద్రౌపదీ మాన సంరక్షణ', 'రైతుబిడ్డ', 'సుమతి', 'పెద్దమనుషులు' చిత్రాలలో ఆమె నటించారు. స్త్రీ సమస్యల గురించి రేడియోలో ఎన్నో సార్లు మాట్లాడారు.

కళ, కుటుంబం, కొత్తభావాలు, పాత సంప్రదాయాలూ వీటిమధ్యన నలిగి కళా జీవితాన్నే ప్రధానం చేసుకుని తర్వాతి తరపు స్త్రీలకు మార్గాన్నీ, ధైర్యాన్ని చూపిన స్త్రీగా కొమ్మూరి పద్మావతీదేవి గుర్తుంటారు.

Kommuri Padmavati Devi. Men traditionally played women characters on the Telugu stage. At a time when there was a movement to prevent even devadasis from dancing, the chances of ordinary women entering the stage grew even more remote. It was at this point actors like Bellary Raghava began to insist that only women should play women's roles, and further that women from all castes should enter the stage. Inspired by these views, Kommuri Padmavati defied family, community and tradition to enter theatre. Born in Madras to parents who believed in the Social Reform Movement, Padmavati managed to get educated and married Venkataramayya, Chalam's brother. Chalam was an important influence on her life.

In a short time Padmavati won acclaim as an actress. In **Prahlada** she played "Kalavathi" opposite Bellary Raghava's "Hiranyakashapa". She acted in '**Ramadasu**', '**Chandragupta**' and '**Tappevaridhi**' touring all over Andhra Pradesh. In those times travelling all over Andhra Pradesh leaving husband and children behind, brought its attendant difficulties. Poets, writers, artists and actors, fascinated by her talent and beauty, further complicated her life with their admiration and praise. Gradually with the growth of cinema, Padmavati began to act in films like **Draupadi Mana Samrakshanam, Raithubidda Sumathi** and **Peddamanushulu**.

Pulled apart by the conflicting claims of art, family, tradition and new ideas she boldly chose to prioritise her art. Kommuri Padmavati Devi stands out as an example of courage, artistic commitment and professional skill to future generations of women.


Kommuri
Padmavati Devi
(1908-1970)

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్. రాజమండ్రిలో పుట్టి కాకినాడలో పెరిగిన దుర్గాబాయి చిన్నతనంలోనే జాతీయోద్యమానికి దగ్గరయ్యారు. 12 ఏళ్ళ వయసులో తన ఇంట్లోనే బడి తెరిచి తెలుగు, హిందీ పాఠాలతో పాటు పిల్లలకు ఆటపాటలుండేలా చూశారు. గాంధీ రాజమండ్రి వచ్చినపుడు (1919) దుర్గాబాయి గాంధీనిధికి డబ్బు వసూలు చేసి దానితో బాటు తనచేతి బంగారు గాజులు కూడా ఇచ్చారు. తన ఇంట్లోని విదేశీ వస్త్రాలన్నీ తగలబెట్టి ఖద్దరు ధరించటం ప్రారంభించారు.

కాకినాడలో జరిగిన నేషనల్ కాంగ్రెస్ మహాసభకు ఆరువందల మంది వాలంటీర్లను తన బడిలో తయారు చేసి 15 సంవత్సరాల వయసు లేని కారణంగా తాను వాలంటీర్‌గా వెళ్లలేకపోయారు. 1926లో గాంధీ కాకినాడ వచ్చిన సందర్భంగా, మహిళా సభలో గాంధీ ఐదు నిముషాలు మాట్లాడే అనుమతి సంపాదించి, ఆయన ఉపన్యాసాన్ని తానే అనువదించారు. ఐదు నిముషాలనుకున్న ఉపన్యాసం గంటకు పైగా సాగింది. స్త్రీలు తమ ఆభరణాలన్నీ గాంధీకి ఇచ్చారు. అప్పటి నుండీ గాంధీ ఆంధ్రదేశ పర్యటనలో దుర్గాబాయ్ ఆయన అనువాదకురాలు.

ఉప్పు సత్యాగ్రహ సమయంలో, మద్రాసులో ఉన్న దుర్గాబాయి, అక్కడ సత్యాగ్రహంలో పాల్గొని, పోలీసుల అరెస్టును తప్పించుకుంటూ మద్రాసు పరిసరాలలో ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను సత్యాగ్రహం వైపు మళ్ళించారు. రాయవెల్లూరు జైలులో పదినెలలుండి విడుదలై కరాచీ కాంగ్రెస్‌కు హాజరయ్యారు. తర్వాత మళ్ళీ రాయవెల్లూరులో, మదురైలో కఠిన జైలు జీవితం గడిపారు. ఈమె జైలు జీవితం కారణంగా భర్త మరో వివాహం చేసుకున్నాడు.

ఉప్పు సత్యాగ్రహం తర్వాత దుర్గాబాయి చదువు మీద దృష్టికేంద్రీకరించారు. బెనారస్ మెట్రిస్ పాసై, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్ పూర్తిచేసి, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి రాజనీతి శాస్త్రంలో బి.ఎ. ఆనర్స్ చేశారు. మద్రాసులో లా చదివి, అక్కడే ఆంధ్ర మహిళా సభ ఏర్పాటు చేశారు. కాన్‌స్టిట్యూషన్ అసెంబ్లీలో హిందూకోడ్ బిల్లు మీద ఆమె చేసిన ఉపన్యాసం చాలా కీలకమైంది. స్వాతంత్ర్యానంతరం ఆమె రకరకాల సాంఘిక రాజకీయ సేవా కార్యక్రమాలలో భాగమయ్యారు.

1952లో దుర్గాబాయి ప్లానింగ్ కమీషన్ సభ్యురాలవటంతో ఆమెకు ఆర్థికమంత్రి చింతామణీ దేశ్‌ముఖ్‌తో పరిచయమై, 1953లో వారి వివాహం జరిగింది. ప్లానింగ్ కమిషన్ పని తర్వాత, సాంఘిక సంక్షేమశాఖ అధ్యక్షురాలిగా పది సంవత్సరాలపాటు పనిచేశారు. 1958లో భారత ప్రభుత్వం ఏర్పరిచిన జాతీయ మహిళా విద్యా సమాఖ్యకు అధ్యక్షురాలై, విలువైన రిపోర్టు తయారు చేశారు. ఆ నివేదిక ఆధారంగా స్త్రీలకు విద్యా శిక్షణావకాశాలు మరింత మెరుగయ్యాయి. కామన్‌వెల్త్, ఐక్యరాజ్యసమితులలో విద్యాభివృద్ధి విభాగాలలో, వాటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. 1965లో టెహరాన్‌లో జరిగిన అంతర్జాతీయ నిరక్షరాస్య నిర్మూలనా సమావేశంలో పాల్గొని, పారిస్ సమావేశ ప్రణాళిక తయారుచేసి, దేశంలో సాక్షరతా కార్యక్రమాలకు ఒక రూపం కల్పించారు.

ఈమెకు 1963వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌నిచ్చి గౌరవించింది. 1971లో భారత ప్రభుత్వం 'నెహ్రూ లిటరరీ అవార్డు' నిచ్చింది. 1975లో భారత ప్రభుత్వం దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ని 'పద్మ విభూషణ్'తో గౌరవించింది.

Durgabai Deshmukh. Born in Rajahmundry and growing up in Kakinada, Durgabai was drawn to the Nationalist Movement at an early age. At twelve she opened a school in her house teaching Telugu and Hindi as well as games to children. When Gandhi visited Rajahmundry in 1919 Durgabai collected funds for him and gave away the gold bangles on her wrists. Setting fire to the foreign cloth in her house she took to wearing khaddar. She trained nearly six hundred volunteers for the Congress National Conference in Kakinada in her school but could not attend because she was under fifteen. In 1926 when Gandhi visited Kakinada she made him agree to speak for five minutes and personally translated his speech. The five-minute speech stretched to over an hour. Women gave away all their ornaments to Gandhi. From that day, whenever Gandhi spoke in Andhra, Durgabai was his translator.

During the Salt Satyagraha Durgabai was in Madras. She participated in the protest there, escaped arrest and travelled around the surrounding areas speaking and drawing people into the Satyagraha. She was kept in Rayavellore Jail for ten months and when released she left for the Karachi Congress. Later she was imprisoned again in Rayavellore and Madurai jails under very difficult conditions. Because she was in prison for long spells her husband married again.

After the Salt Satyagraha, Durgabai's interest turned to education. She passed the matriculation and Intermediate Examinations from Benaras Hindu University, secured an Honours in Political Science from Andhra University and studied law at Madras. Her speech to the Constituent Assembly on the Hindu Code Bill was significant.

After Independence she took up a variety of social and political programmes. In 1952 Durgabai was made member of the Planning Commission where she met Chintamani Deshmukh the Finance Minister and married him in 1953.

She worked as President of the Social Welfare Department for nearly 10 years. In 1958 she was President of the *National Women's Education Federation* and prepared a valuable report instrumental in increasing the educational opportunities of women. She was involved in development and educational work in Commonwealth and United Nations Programmes. In 1965 she participated in the International Campaign to Eradicate Illiteracy at Teheran, prepared a plan document for the Paris Conference and gave shape to the literacy movement in the country.

She set up the *Andhra Mahila Sabha* in Madras, in 1987, a premier institution for the welfare and development of women. She was awarded an Honorary Doctorate by the Andhra University in 1963. In 1971 the Indian Government chose her for the "Nehru Literary Award." In 1975 Durgabai Deshmukh was awarded the "Padma Vibhushan."


DURGABAI DESHMUKH
(1909-1981)



ప్రేమా మాసిలామణి నాయుడు. రెండేళ్ళ వయసులోనే ప్రేమ తాను పెద్దయ్యాక డాక్టరు కావాలని నిర్ణయించుకున్నారు. క్రైస్తవ మతం స్వీకరించిన తాత, తండ్రుల ప్రభావం ప్రేమ మీద ఉంది. తాను చదివే బోర్డింగు పాఠశాలలో స్కాట్లండ్‌కు చెందిన మిషనరీ టీచర్లనుండి ఆమె వృత్తిపట్ల ఏకాగ్రతనూ, అంకిత భావాన్నీ అలవర్చుకున్నారు. మద్రాసు వైద్య కళాశాల నుంచి 1932లో పట్టాతీసుకున్న ప్రేమ, స్నాతకోత్సవ సమయంలో తన ప్రతిభకు ఆరు బంగారు పతకాలు తీసుకున్నపుడు అక్కడున్నవారంతా ఆనందంతో, గౌరవంతో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. రెండు దశాబ్దాలపాటు మద్రాసు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా ఉన్న డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ ఆమెకు ఆదర్శం, మార్గదర్శకం.

మేజర్ గోవింద రాజులు నాయుడి సూచనతో ప్రేమ 1926లో హైదరాబాదు వచ్చి నిజాం మెడికల్ సర్వీసులో చేరారు. అక్కడే వివాహం చేసుకున్నారు. ఒక కూతుర్ని కన్నారు. నలభై సంవత్సరాల వయసులో ఎడింబరో నుంచి ఎఫ్.ఆర్.సి.యస్, ఎమ్.ఆర్.సి.వో.జి డిగ్రీలను తీసుకున్నారు. విక్టోరియా జెనానా ఆసుపత్రికి అధికారిగా, గైనకాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు.

ఆరోజుల్లో విక్టోరియా జెనానా ఆసుపత్రి మురికిగా, గందరగోళంగా, కిక్కిరిసిన రోగులతో, చాలని సదుపాయాలతో దారుణమైన స్థితిలో ఉండేది. ప్రసవవేదనలో ఉన్న స్త్రీలు పడకలు లేక, మంచాల మధ్యా, కిందా, పిల్లల మధ్య పడుకోవాల్సి వచ్చేది. ప్రేమ తన అంతులేని శక్తితో ఆ పరిస్థితిని మార్చి, ఆసుపత్రిని చక్కదిద్దారు. దూరదృష్టితో ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇందిరా గాంధీ దానిని ఆవిష్కరించారు. ఆ కేంద్రాన్ని స్థాపించటంతో యువ వైద్యులు, పాత హైదరాబాదులో మెల్లిగా నత్తనడకలుగా సాగే ఫ్యూడల్ పని విధానం నుంచి బైటపడి, ఇరవయ్యవ శతాబ్దపు వైద్యవిధానానికి కావలసిన చురుకైన పని పద్ధతులలోకి వచ్చే అవకాశం కలిగింది. ఆమె బాధ్యతాయుత వైఖరీ, సమర్థత, ఏకాగ్రత లేని వారిని సహించలేని ధోరణీ, ఆమెను విద్యార్థుల, ఉద్యోగుల దృష్టిలో 'నిప్పులు కక్కే రాక్షసిగా' చేశాయి.

నిపుణురాలైన సర్జన్‌గా, గొప్ప ఉపాధ్యాయురాలిగా పేరుపొందిన ప్రేమ, ఉస్మానియా వైద్య కళాశాలలో గైనకాలజీ విభాగంలో ఎమిరిటస్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

Masilamani Naidu

1909-1995



ఆకాలపు భూస్వామ్య, పురుష ప్రపంచంలో స్వయంకృషితో తన లక్ష్యాన్ని సాధించి వృత్తిలో గౌరవాన్ని పొందిన ప్రేమ అందరూ గుర్తుంచుకోవాల్సిన వ్యక్తి. తన వృత్తిలో అసమానంగా ముందుకెళ్ళిన దశలో, అరవైయేళ్ళ వయసులో, ప్రేమకు ఒక అవాంతరం వచ్చింది. రెండు కళ్ళలో రెటీనా విడిపోవటంతో ఆమె కంటి చూపు పోయింది. తెలివితో, అధికారంతో ప్రకాశించే ఆమె కళ్ళు ఉబ్బిన ఎర్రటి గోలీల్లా తయారై కాంతిహీనమయ్యాయి. కానీ ఆమె ధైర్యం మాత్రం సడలలేదు. స్ట్రెచర్ మీద లండన్ వెళ్ళి ఆపరేషన్ చేయించుకున్నారు. ఎడమ కంటికి కొంత వరకూ చూపు వచ్చింది. మందపాటి అద్దాలతో, కొంత దూరం వరకే చూడగలిగే స్థితి వచ్చింది. ఐనా ఆమె ఆ తర్వాత పదిహేను సంవత్సరాలు పనిచేసి, 80వ ఏట తన జీవితస్మృతులను "జీవితంతో ప్రేమలో పడ్డాను" (ఇన్‌లవ్ విత్ లైఫ్) అనే పేరుతో ఆత్మకథగా రాశారు. ఎనభయ్యారవ ఏట నిద్రను ప్రశాంతంగా శాశ్వత నిద్ర చేసుకున్నారు.

Prema Masilamani Naidu. Born in 1909, Prema Masilamani Naidu decided at the age of two that she would be a doctor. Greatly influenced by her father and grandfather who had converted to Christianity she picked up a single-minded devotion and sense of vocation from the Scottish women missionaries who taught her at boarding school. She graduated from Madras Medical College in 1932 and received a standing ovation during the convocation as she collected six gold medals for outstanding proficiency. Her mentor and guide was Dr. A. Lakshmanaswami Mudaliar who was later Vice Chancellor of Madras University for two decades.

Moving to Hyderabad in 1936 at the instance of Major M.G. Naidu (the husband of Sarojini Naidu) she entered the Nizam's Medical Service, married and had a daughter. By the age of forty she had taken the FRCS at Edinburgh and the MRCOG examinations successfully. She became Professor, Obstetrics and Gynaecology and Head of the Victoria Zenana Hospital.

The Victoria Zenana was in a shocking state then, dirty, disorganised, overcrowded and ill equipped. Women in labour lay between and under the beds sharing the space with cats and their litters. Prema's phenomenal energy and capability transformed and updated the hospital. With her vision she planned a Post Graduate Institute which was inaugurated by Indira Gandhi. The establishment of the Institute catapulted young medical graduates from the relaxed slow feudal pace of old Hyderabad into the work ethic of twentieth century medicine. Her responsibility grew immense and her impatience with ineptitude and inefficiency turned her into a fire-breathing dragon in the eyes of her subordinates and students.

A skilled surgeon and excellent teacher, she was Professor Emeritus of Obstetrics and Gynaecology, Osmania University. A self made woman, she stood her ground and established her professional excellence in a feudal environment and a man's world. At the peak of her career when she was sixty she lost her vision due to retinal detachment in both eyes. The famous eyes that flashed with intelligence and authority were dulled into bloodshot swollen splits. But her spirit was unbowed and she travelled on a stretcher to London for surgery. She recovered partial vision in her left eye, which she had to shield with heavy lenses to narrow the visual field. Yet she continued to work for another fifteen years professionally and wrote her memoirs, **In Love with Life** at the age of 80. She died peacefully in her sleep at 86.

Saride Manikyamma
(1910)



సరిదె మాణిక్యమ్మ. తొంభై సంవత్సరాల క్రితం పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి దగ్గర బలిపాడు గ్రామంలో జన్మించారు సరిదె మాణిక్యమ్మ. ఆ గ్రామంలో 17వ శతాబ్దంలో నిర్మించిన మదనగోపాలస్వామి దేవాలయంలో చిన్నతనంనుంచే దేవదాసిగా నాట్యానికి అంకితమైపోయారామె. ఆ ఆలయంలో ఆమె తల్లి దేవదాసిగా ఉండేది. ఆమె మధ్యలో ఆ వృత్తి మానేసి సంసార జీవితం సాగించటంతో మరో ఊరి నుంచి మహాలక్ష్మమ్మ అనే దేవదాసి వచ్చి మాణిక్యమ్మకు నృత్యశిక్షణ ఇచ్చారు. ఐదవ ఏటనుంచీ నాట్యాన్నే జీవితంగా చేసుకున్న మాణిక్యమ్మ తొమ్మిదవయేట రంగపూజ చేసి దేవాలయంలో సంప్రదాయ విధులను నిర్వర్తించటానికి సిద్ధమయ్యారు.

'భరతావర్ణం', 'అభినయ దర్పణం', రెండింటినీ కాచి వడపోసిన మాణిక్యమ్మ నలభై సంవత్సరాల పాటు మదనగోపాలస్వామి ఆలయంలో నృత్యపూజ జరిపారు. ఉదయ, సాయంత్ర సమయాలలో అలరింపు, కౌతం, శబ్దం, వర్ణం, పదం జావళీలను ప్రదర్శించేవారు. రాత్రివేళ ఆలయాన్ని అష్టదిక్పాలకులకు అప్పగించే నృత్యం చేసి తలుపులు మూసేవారు. ఆమె మంచి గాయని కావటంతో తన నృత్యానికి తనే పాడుకునేవారు.

ఆమెకు ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలంటే అమితమైన ఇష్టం. పురుసెళ్ళ సుబ్బారాయుడిగారి వద్ద ఆ కీర్తనలు నేర్చుకుని వాటికి అభినయాన్ని తానే స్వయంగా సమకూర్చుకున్నారు. 104 కీర్తనలను ఆమె అభినయించి రామాయణ గాధనంతా ప్రేక్షకుల కళ్లకు కట్టించేవారు.

ఆధ్యాత్మిక లోకంలో, నృత్యగానాలను ఊపిరిగా చేసుకున్న మాణిక్యమ్మ జీవితంలోకి, రాజ్యం దేవాదాయ చట్టం రూపంలో ప్రవేశించింది. దేవాలయ మాన్యాలను రద్దు చేయటంతో వంశపారంపర్యంగా అనుభవిస్తూ వస్తున్న ఇరవై ఎకరాల మాగాణీ భూమి ప్రభుత్వ పరమైపోయింది. దేవాలయంలో నృత్యాన్ని కూడా నిషేధించటంతో, వృత్తికీ ప్రవృత్తికీ దూరమై, దరిద్రం వెంటాడుతుంటే ఎన్నో బాధలు పడ్డారు. దేవాలయంలో చోటు లేదు. నృత్యం ఎక్కడ చేయాలో తెలియదు. పాటలు పాడి ఎవరిని మెప్పించాలో తెలియని పరిస్థితిలో 'దువ్వ' గ్రామంలో తలదాచుకుని ఒక్కో వస్తువునీ అమ్ముకుని జీవనం సాగించారు. అలా చాలా ఏళ్ళు గడిచాక 1972వ సంవత్సరంలో రాజమండ్రిలో జరిగిన అభినయ సదస్సులో మాణిక్యమ్మ స్వయంగా పాడుతూ అభినయించటం చూసి కళాప్రపూర్ణ అన్నాబత్తుల బులి వెంకటరత్నమ్మ, నటరాజ రామకృష్ణలు ముగ్ధులయ్యారు. అప్పుడు మాణిక్యమ్మ వయసు అరవై సంవత్సరాల పై చిలుకు.

నటరాజ రామకృష్ణ చొరవతో 1974వ సంవత్సరంలో సంగీత నాటక ఎకాడమీ వారి ఆహ్వానం పై అభినయ తరగతులు నిర్వహించేందుకు మాణిక్యమ్మ హైదరాబాదు వచ్చారు. మునిపల్లె సుబ్రహ్మణ్య కవి రాసిన ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు శిష్యులకు నేర్పించి, తన జీవనాధారమైన నృత్యకళలో గురువుగా మన్ననలందుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లలో నృత్యకళానికేతన్‌ను కొన్ని సంవత్సరాలపాటు నిర్వహించి, ఆ ప్రాంతంలో శాస్త్రీయ సంగీత నృత్య కళలను పరిచయం చేసి అభివృద్ధి చేసేందుకు కృషిచేశారు. 1984వ సంవత్సరం నుంచీ హైదరాబాదులో పేరిణి ఇంటర్నేషనల్‌లో నటరాజ రామకృష్ణతో పాటు ఆంధ్రనాట్యాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పాటునందించారు. 1982వ సంవత్సరంలో రాష్ట్ర నృత్య అకాడమీ సిలబస్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. 1990వ సంవత్సరంలో సరోజినీ నాయుడు ఫెర్ ఫార్మింగ్ ఆర్ట్స్ స్కూలులో అతిథి అధ్యాపకులుగా విద్యార్థులకు ఆధ్యాత్మిక రామాయణ కీర్తనల అభినయం నేర్పారు. 1995వ సంవత్సరం వరకూ హైదరాబాదులో నృత్య శిక్షణలోనే గడిపారు.

1990వ సంవత్సరంలో 'కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు' మాణిక్యమ్మకు లభించింది. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం వారూ, జాతీయ సంగీత నాటక అకాడమీవారూ మాణిక్యమ్మ ఆధ్యాత్మిక రామాయణ అభినయాన్ని వీడియోగా తీసి భద్రపరిచారు. సంగీత నృత్యాలకే తన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన సరిదె మాణిక్యమ్మ సంప్రదాయ, వర్తమాన కళారూపాలను కాపాడి, అభివృద్ధి చేసి భవిష్యత్ తరాలకు అందించారు.

Saride Manikyamma. Born ninety years ago in a village called Balipadu in West Godavari District Manikyamma was a devadasi dedicated to the worship of Madanagopalaswami in a seventeenth century temple in the village. Her mother was the temple devadasi earlier but gave up her profession for a family life. Manikyamma was trained in the art of dancing by Mahalakshmamma a devadasi from a neighbouring village. Dancing being her life from the age of five, Manikyamma performed the Ranga puja at nine and was ready to take on the traditional rituals of the temple.

Manikyamma danced in worship of Madhava Gopalaswami for forty years in a style that exquisitely blended the essence of Bharatavarnam and Abhinayadarpanam. At dawn and dusk her feet sparkled out in Alarippu, Kautham, Sabdam, Varnam, Padam and Javali. At night she would dance calling on the Ashtadikpalakas to guard the temple. Then she closed the doors.

A good singer she sang as she danced. She had a great fondness for the kirtanas of the **Adyatmika Ramayanam**. She learnt the kirtanas from Purusella Subbarayudu and choreographed them. She choreographed a hundred and four songs and performed them bringing the Ramayana vividly alive to her audience.

Into this spiritual life in which music and dance provided the living breath the State entered rudely with its Endowments Act. Abolishing Temple properties meant the twenty acres of land that Manikyamma had enjoyed as her traditional inheritance became government property. With the abolition of temple dancing Manikyamma was deprived of vocation and avocation. Suddenly surrounded by poverty and despair, not knowing who she could dance or sing to, Manikyamma took refuge in a village called Duvva and survived selling off her belongings one by one.

After many years in this condition she went to a conference on Abhinaya in Rajahmundry in 1972. Seeing Manikyamma perform abhinaya and hearing her sing, Kalaprapurna Annabathula Buli Venkataratamma and Nataraja Ramakrishna were wonder struck. Nataraja Ramakrishna's initiative brought Manikyamma an invitation from the Sangeet Natak Academy in 1974, to take classes in Abhinaya at Hyderabad. She taught the Adhyatmika Ramayana written by Munipalle Subramanya finally becoming a guru of the art that was her life.

She took the responsibility of introducing the art of classical music and dance and developing it in Mahabubnagar through the *Nrityakala Niketan* in Jadcharla. She was a member of the State Dance Academy Syllabus Committee in 1982. From 1984 she worked with Nataraja Ramakrishna in *Perini International* to develop Andhra dance. She was guest faculty at the Sarojini Naidu School of Performing Arts from 1990 teaching students to perform the **Adhyathmika Ramayanam**. She was in Hyderabad till 1995 teaching dance.

The Dance Academy honoured Manikyamma with an award in 1990 and the Central University and the Dance Academy have documented her rendering of the **Adhyatmika Ramayanam** in detail. Saride Manikyamma has had the rare opportunity of straddling the traditional and the contemporary in the performing arts. Rooted in the belief that music and dance is worship, she has transmitted an important part of that legacy to future generations.


SANGAM
LAKSHMI BAI
(1910-1979)

సంగం లక్ష్మీబాయి. ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు ప్రారంభించిన శారదానికేతన్‌లో చదువుకుని, సాంఘిక రాజకీయ రంగాలలో కృషి చేసిన స్త్రీలలో సంగం లక్ష్మీబాయమ్మ చెప్పుకోవలసిన వ్యక్తి. శారదానికేతన్‌లో ఆమె విద్వాన్ పరీక్ష పాసయ్యారు. ఆ సమయంలో దేశమంతా ఉప్పుసత్యాగ్రహ సమరంలో ఉద్రిక్తంగా ఉంది. లక్ష్మీబాయమ్మ దుర్గాబాయితో కలిసి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. పోలీసులు ఆమెను అరెస్టు చేసి రాయవెల్లూరు జైలులో నిర్బంధించారు. ఆ సమయంలో రాయవెల్లూరు జైలు జాతీయోద్యమంలో పాల్గొన్న స్త్రీలకు రాజకీయ పాఠశాల అని చెప్పొచ్చు. లక్ష్మీబాయమ్మ అక్కడి మహిళలందరి సహవాసంతో తన రాజకీయ సాంఘిక చైతన్యానికి పదును పెట్టుకున్నారు. జైలు నుంచి విడుదలయ్యాక మళ్ళీ చదువు కొనసాగించారు. మద్రాసులో చిత్రకళలో డిప్లొమా చేశారు. హిందీ భాషలో 'సాహితి' 'విదుషి' పరీక్షలు పాసయ్యారు. కర్వే యూనివర్సిటీలో డిగ్రీ చేశారు.

హైదరాబాదులో నారాయణగూడా బాలికోన్నత పాఠశాలలో బాలికల హాస్టల్‌కు వార్డెన్‌గా, నార్మల్ స్కూల్‌లో టీచరుగా పనిచేశాక లక్ష్మీబాయమ్మ రాజకీయ జీవితాన్ని ప్రధానంగా ఎంచుకుని ఆ రంగంలో కృషి ప్రారంభించారు. 1950లో హైదరాబాదు రాష్ట్రంలో శాసన సభ్యురాలుగా ఎన్నికై, బూర్గుల రామకృష్ణరావు మంత్రివర్గంలో విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ఒకవైపు శాసన సభ్యురాలిగా ఉంటూనే, మలక్‌పేటలో తన ఇంట్లోనే నిరాశ్రయులైన స్త్రీలకూ, పిల్లలకూ ఉచిత భోజన వసతి కల్పించి, రక్షణ ఇచ్చి, ప్రాథమిక విద్య, చేతిపనులు నేర్పి వాళ్ళు తమకాళ్ళమీద తాము నిలబడేలా చేసేవారు. ఆ పాఠశాల క్రమంగా 'ఇందిరా సేవాసదనం'గా మారింది. తరువాత దానితో మాసెట్టి హనుమంతగుప్త బాలబాలికల ఉన్నత పాఠశాల తోడై అభివృద్ధి చెందింది. ఇందిరా సేవా సదనంలో బాలికలకు వృత్తి శిక్షణ, సంగీత, నృత్య శిక్షణతోపాటు వ్యవసాయ క్షేత్రం, పాల ఉత్పత్తి కేంద్రం, మొదలైనవన్నీ ఉన్నాయి.

Sangam Lakshmi Bai studied at Sarada Niketan in Guntur, a time when the Salt Satyagraha was at its peak. Set up by Unnava Lakshmibayamma, Sarada Niketan nurtured nationalist sentiment and a commitment to freedom in its students. After passing her Vidwan examination, Sangam Lakshmi Bai entered serious social and political work, taking active part in the Satyagraha along with Durgabai and courting arrest. She was imprisoned in Rayavellore jail, at that time a political school for the women who took part in the Nationalist Movement. Lakshmi Bai participated in discussions on political issues with the women in jail sharpening her own political consciousness.

After her release, she continued her studies getting a diploma in art from Madras, Sahiti and Vidushi degrees in Hindi, and a degree from Karve University. She was hostel warden of the Girls High School, Narayanguda and teacher at the day school for some time. She then decided to return to politics.

She was elected to the Legislative Assembly in Hyderabad in 1950 and was appointed Minister of State for Education in Burugula Ramakrishna Rao's Cabinet. While she was a member of the Legislative Assembly she ran a shelter for women and children in her home in Malakpet, where she provided food, shelter, primary education and vocational training to help women to stand on their own feet. Gradually that school became the *Indira Seva Sadan*. Soon the *Masetti Hanumantha Gupta Seva Sadan* also came under Lakshmi Bai's management and the two institutes developed together rapidly. Through its emphasis on vocational training alongside formal education, *Indira Seva Sadan* has provided vital support to young women from poor backgrounds.

జనంపల్లి కుముదినీ దేవి వరంగల్ జిల్లాలో వడ్డేపల్లి గ్రామంలో జన్మించారు. కుముదిని తలిదండ్రులు, పింగళి చూడామణీ, వెంకటరామ రెడ్డీ పిల్లల్ని చదివించాలనే ఉద్దేశంతో, కుముదినికి ఐదేళ్ళ వయసులో, హైదరాబాదు వచ్చారు. ఇరవయ్యవ శతాబ్దపు తొలిరోజుల్లో పర్దాను నియమంగా పాటించే జమిందారీ కుటుంబంలోంచి వచ్చిన రాణీ కుముదిని సెయింట్ జార్జి గ్రామర్ స్కూల్లో సీనియర్ కేంబ్రిడ్జి చదివారు. చదువుతో పాటు గుర్రపుస్వారీ, కారు నడపటం, తుపాకీ గురిచూసి పేల్చటం మొదలైన విద్యలన్నీ నేర్చుకున్నారు. పదిహేడేళ్ళ వయసులో వనపర్తి జమిందారు రాజా రామదేవ్ రావుని వివాహం చేసుకున్నారు. వివాహమయ్యాక పర్దా వదిలి సాంఘిక సేవ చేయటానికి బైటి ప్రపంచంలోకి రావటంతో ఆమె చాలా విమర్శలు ఎదుర్కొన్నారు.

ఆధ్యాత్మిక భావనలు బలంగావున్న కుముదినీ దేవి స్వామి శివానంద శిష్యురాలు. ఆయన ప్రభావంతోనే ఆమె సంఘసేవ లోకి వచ్చారు. 1958వ సంవత్సరంలో హైదరాబాదు నగరశివార్లలో ఉండే కుకట్‌పల్లిలో ఆమె 51 ఎకరాల భూమి కొని శివానంద పునరావాస ఆశ్రమం స్థాపించారు. అపుడందులో యాభైమంది కుష్ఠు వ్యాధిగ్రస్తులు ఉండేవారు. వారికి ఆశ్రయం, ఆహారం, వైద్యం అన్నీ ఆశ్రమంలోనే దొరికేవి. ఇవాళ ఆ ఆశ్రమం కుష్ఠు వ్యాధి నిరోధం, చికిత్స, వ్యాధిగ్రస్తుల పునరావాసం ఇట్లా అన్నింటి గురించీ పనిచేసే సంపూర్ణమైన సంస్థలాగా పనిచేస్తోంది. ఇందులో ఆరువందలమంది ఉంటున్నారు. రెండువందలమంది ఉండి వైద్యం చేయించుకుని వెళ్ళేందుకు కావలసిన సదుపాయాలతో ఆసుపత్రి కూడా ఉంది.

1958వ సంవత్సరంలోనే స్థాపించబడిన 'సేవాసమాజ బాలికా నిలయం' వ్యవస్థాపక సభ్యులలో కుముదిని ఒకరు. ముగ్గురు బాలికలతో మొదలైన బాలికా నిలయం ఇపుడు అరవైమంది బాలికలతో నడుస్తోంది. వాళ్ళక్కడ చదువుకుంటూ, వృత్తి విద్యలు నేర్చుకుంటారు. వారి వివాహ విషయంలో కూడా సంస్థ సహాయ పడుతుంది. కుముదిని అనాథ శిశువులను పెంచి, దత్తత కోరే వారికి ఇచ్చేందుకు ఒక సంస్థనూ, తన తల్లి పేరుతో చూడామణీ వృద్ధ ఆశ్రమాన్నీ నెలకొల్పారు. నిజామియా హైదరాబాద్ అసోసియేషన్ ట్రస్ట్ యొక్క వ్యవస్థాపక ట్రస్టీగా రాణీ కుముదిని హైదరాబాదు పాతనగరంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల స్త్రీలకు అర్థవంతమైన చదువు నేర్పేందుకు చురుకుగా పనిచేస్తున్నారు.

1962వ సంవత్సరంలో కుముదినీ దేవి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కౌన్సిలర్‌గా, మేయరుగా పనిచేశారు. కుముదిని మేయర్ అయిన సంవత్సరమే హైదరాబాదులో వరదలొచ్చాయి. ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలకు నిలవనీడ లేకుండా పోయింది. ఆమె రాత్రింబవళ్ళూ బాధితులను పరామర్శించి, వారికోసం నిధులు సేకరించి, స్వయంగా సహాయాన్ని అందించారు. ఆమె 1962–72 సంవత్సరాలలో రెండుసార్లు వనపర్తి నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. ముఠా రాజకీయాలకు దూరంగా వుంటూ తన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. తన ఆత్మతృప్తి కోసం ఆమె సంఘసేవను ఎంచుకున్నారే గాని రాజకీయాలను కాదు. ఆమె లేపాక్షి హస్తకళల కేంద్రానికి అధ్యక్షులుగా ఉన్నారు. మాతా శిశు సంఘానికి, సేవా సమాజం బాలికా నిలయానికీ అధ్యక్షులుగా ఉన్నారు. 89 సంవత్సరాల వయసులో ఈనాటికీ కుముదినీదేవి తను సాధించినవాటితో సంతృప్తిపడకుండా, అలుపెరగకుండా సేవా కార్యక్రమాలలో భాగమైపోయారు.

ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులూ, గౌరవాలు ఆమెకు దొరికాయి. వాటిలో 1994వ సంవత్సరంలో సాంఘిక సేవకు యిచ్చే 'యుధ్‌వీర్ అవార్డు' చాలా ముఖ్యమైనది. సమాజంలో అవకాశాలులేని, దొరకని, వ్యాధిగ్రస్తుల, వృద్ధుల, వికలాంగుల జీవితాలలో వెలుగు తీసుకురావటానికి చేసిన కృషికి గుర్తింపుగా, రాణి కుముదినికి 1977వ సంవత్సరంలో 'మెహదీజంగ్ సెంటినరీ హ్యూమన్ రైట్స్ అవార్డు' ఇచ్చి గౌరవించారు.

Janampalli Kumudini Devi. The only daughter of Pingali Venkata Rama Reddy and Pingali Chudamani, Kumudini Devi was born in Wadapalli in Warangal District. When she was five her father brought her and her three brothers to Hyderabad so that they could be educated. Coming from a Zamindari family which observed strict purdah during the early twentieth century, Kumudini was fortunate to be sent to St. George's Grammar School where she studied up to Senior Cambridge. She learned to ride, fence, shoot, and drive a car just like her brothers. She was married to Raja Ramdev Rao of Wanaparthy at seventeen and faced a lot of criticism after marriage when she left purdah and moved out to do social work.

Deeply religious Rani Kumudini Devi is a disciple of Swami Sivananda who inspired her to take up social service. Buying fifty one acres of land in Kukatpally she founded the *Sivananda Rehabilitation Home* in 1958 with fifty members who were provided food, accomodation and medical treatment. Today it is a full-fledged institution catering to the preventive, curative and rehabilitation aspects of leprosy with six hundred members and a two hundred-bed referral hospital.

Kumudini Devi is a founder member of the *Seva Samajam Balika Nilayam* set up in 1958. Starting with three girls the Balika Nilayam now caters to 60 girls who are educated, provided vocational training, and help to get married. She has set up an adoption unit for orphans and the *Chudamani Vruddha Ashram* in her mother's memory. A founder trustee of the *Nizamia Hyderabad Women's Association Trust*, Rani Kumudini Devi was actively involved in providing meaningful education to women from economically deprived sections in the old city.

Kumudini Devi has been a Municipal Councilor and in 1962 was Mayor of the Municipal Corporation of Hyderabad. Hyderabad was flooded with incessant rains leaving families homeless soon after Kumudini took over as Mayor and she worked round the clock visiting the afflicted, raising funds and distributing relief personally. Elected a Member of the Legislative Assembly for two terms from 1962-1972 from Wanaparthy, she worked for the development of her constituency but did not influence people in authority for individual favours or enter the factional politics of the time. She looked to social service not political power for satisfaction.

She has been Chairperson of Lepakshi Handicrafts, Mother and Child Society, and Seva Samajam Balika Nilayam. At eighty-nine, Kumudini Devi continues to work tirelessly for her cause not pausing to think about her achievement.

She has received several awards and honours for her work, the most significant among them being the "Yudhvir Award for Social Service" in 1994. She also received the "Mehdi Jung Centenary Human Rights Award" in 1997 for significant contribution to improvement in the life of the disadvantaged including the sick, the aged and the handicapped.

Janampalli Kumudini Devi
(1911)




PASUPULETI
KANNAMBA
(1912-1964)

పసుపులేటి కన్నాంబ. "కృష్ణం భజ రాధా" అనే గ్రామఫోను రికార్డు పాటతో ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించిన గాయనీ, నటీ పసుపులేటి కన్నాంబ. ఆమె ఏలూరులో జన్మించారు. ఆమె నటనా జీవితం కూడా అక్కడే ప్రారంభమయింది. నావెల్ నాటక సంఘం ప్రదర్శించే నాటకాల్లో బాలనటిగా నటించేవారు. క్రమంగా విభిన్న పాత్రలను పోషిస్తూ, తన గంభీరమైన కంఠంతో సంభాషణలను పాత్రోచితంగా పలుకుతూ, అగ్రశ్రేణినటిగా నాటకరంగంలో ఉన్నత స్థానాన్ని సంపాదించుకున్నారు. 'రంగూన్‌రౌడి' 'సావిత్రి' 'అనసూయ' 'సత్యహరిశ్చంద్ర' మొదలైన నాటకాలలో ఆమె సుప్రసిద్ధ నటులందరితో నటించారు. ఆ తర్వాత కొద్ది కాలానికే రాజరాజేశ్వరి నాట్య మండలిని స్థాపించి ఆంధ్రదేశంలోని అన్ని పట్టణాలలో ప్రదర్శనలు ఇచ్చారు.

1935వ సంవత్సరంలో స్టార్ కంబైన్స్ సంస్థ నిర్మించిన 'హరిశ్చంద్ర' అనే సినిమాలో చంద్రమతిగా నటించారు. చంద్రమతి పాత్రను అద్భుతంగా పోషించి మొదటి సినిమాతోనే సినిమారంగంలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు. 1936వ సంవత్సరంలో కొల్హాపూర్‌లో సరస్వతీ టాకీసువారు నాటకరంగంలో ప్రసిద్ధులైనవారితో నిర్మించిన 'ద్రౌపదీ వస్త్రాపహరణం' కన్నాంబ నటించిన రెండవ చిత్రం. 1940వ సంవత్సరంలో కన్నాంబ 'చండిక' చిత్రంలో నటించారు. ఆ చిత్రంలో ఆమె చిరుతపులులతో నటించాలి. దానికోసం కన్నాంబ ప్రతిరోజూ చిరుతపులులకు ఆహారం, నీళ్ళూ ఇస్తూ మచ్చిక చేసుకున్నారట. అంతటి సాహసం కన్నాంబది. చండిక సినిమాలో 'నేనె రాణినైతే' పాటలో ఆమె అభినయం అద్వితీయమని ప్రేక్షకులు ప్రశంసించారు. ఆమె 'కృష్ణన్‌తూదు' అనే తమిళ చిత్రంతో తమిళ సినిమా రంగంలో కూడా స్థిరపడిపోయారు. "పల్నాటి యుద్ధం", "గృహలక్ష్మి", "సౌదామిని", "మనోహర", "తోడికోడళ్ళు", "ఆత్మబంధువు" మొదలైన తెలుగు చిత్రాలు కన్నాంబకు మంచిపేరు తెచ్చిపెట్టాయి.

ఇరవై ఎనిమిదేళ్ళ సినిమా జీవితంలో నూటయాభై తెలుగు చిత్రాలలో, అనేక తమిళ చిత్రాలలో నటించారు. భక్తి, కరుణ, రౌద్ర, వీర రసాలను సమాన ప్రతిభతో పోషించగలనటి. ఆమె రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ స్థాపించి తెలుగు, తమిళ, కన్నడ భాషలలో ముప్పైచిత్రాలను నిర్మించారు. ఆ సంస్థ నిర్మించిన 'నవజీవనం' అనే చిత్రాన్ని ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం ఉత్తమ చిత్రంగా నిర్ణయించి కన్నాంబను సత్కరించారు. 1963లో వచ్చిన "వివాహబంధం" చిత్రం కన్నాంబ చివరి చిత్రం.

Pasupuleti Kannamba. Born in Eluru, Kannamba was a popular actress whose songs and unforgettable dialogues haunted her audience for days on end.

Her record "Krishnam Baja Radha" had the whole of Andhra swaying to its music. She made her debut as an actress playing Chandramati in the Star Combines production **Harishchandra** in 1935. Her second film was **Draupadi Vastrapaharanam** produced by Saraswati Talkies in Kolhapur with leading actors. In **Chandika** (1940) she was required to play with leopards. Kannamba used to feed and water the leopards everyday so that she could play the role effectively. This was followed by a succession of popular films in which her unique acting and delivery of dialogue, and the dignity she brought to her characters irrespective of their social location, endeared her to Tamil and Telugu audiences making her an idol. Whether it was heroism or motherhood, Kannamba brought rare grace to her performance. This resulted in a radical change in the way women were depicted in cinema. In 1941, Kannamba and her husband Kadaru Nagabhushanam started a film production company called Raja Rajeshwari Films, which produced over thirty films in Telugu, Tamil and Kannada with the leading artistes of the time. Their production **Sahajeevanam** won the Best Picture Award.

Kannamba's acting, spanning four decades and one hundred and fifty films, began when she was thirteen with child roles for the *Novel Nataka Samajam* and ended in 1963 with **Vivahabandham**, her last film.

సరస్వతీ గోరా. ఈమె విజయనగరంలో జన్మించారు. పదవ యేటనే ఆమె వివాహం గోపరాజు రామచంద్రరావు (గోరా)తో జరిగింది. సరస్వతీ గోరా మూఢాచారాలనూ అంధ విశ్వాసాలనూ యెదిరిస్తూ జీవించారు. 1928లో కొలంబోలో వున్నపుడు గర్భవతిగా వుండి హిందూమతాచారాన్ని ధిక్కరించి గ్రహణాన్ని చూశారు. సంఘ సంస్కరణోద్యమంతో పాటు, వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడు వంటి సంస్కర్తలూ ఆమెను ప్రభావితం చేశారు.

జాతీయోద్యమం ఆమె జీవితంలో చాలా మార్పు తీసుకొచ్చింది. వితంతు పునర్వివాహాలు చేయించి, కుల కట్టుబాట్లనూ, సాంఘిక ఆచారాలనూ అధిగమించారు. హిందూ మతాచారాన్ని పాటించనందున ఇంటా, బైటా వెలి అయ్యారు. నాస్తికులమని చెప్పుకోవటంతో సమాజంలో అన్ని వైపుల నుంచీ వ్యతిరేకత ఎదురయ్యింది.

1940 సంవత్సరంలో కృష్ణాజిల్లా ముదునూరులో గోరాతో కలిసి నాస్తిక కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ సంవత్సరమే ప్రజలలో మూఢ నమ్మకాలను పోగొట్టేందుకు నిప్పులమీద నడిచి అందులో మహత్యమేదీ లేదని నిరూపించారు. దేవదాసీ ఆచారాల్ని రూపుమాపాలని వారికి వివాహాలు చేశారు. కులనిర్మూలననూ వుద్యమంలా నిర్వహించారు.

1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని సత్యాగ్రహం చేసి జైలుకి వెళ్ళారు. నెల్లూరు జైలు నుంచి వచ్చాక అస్పృశ్యతా ఉద్యమం తీవ్రం చేసి గాంధీ ఆహ్వానంపై సేవాగ్రాం వెళ్ళారు. స్వతంత్రం వచ్చాక ఆమె పార్టీ రహితంగా, సెక్యులర్ దృష్టితో రాజకీయ, సాంఘిక కార్యక్రమాలు చేపట్టారు. ఆర్థిక సమతా ఉద్యమాన్ని ప్రారంభించి శాసన సభ్యులలో మంత్రులలో నైతిక దృష్టినీ, నిరాడంబరతనూ పెంచే కార్యక్రమాలు చేపట్టారు. మంత్రుల ఆడంబర జీవితానికి వ్యతిరేకంగా సత్యాగ్రహాలు నిర్వహించారు. ఆహార కొరత తీవ్రంగా ఉన్న రోజులలో పూలబదులు కూరగాయలు పండించాలని సత్యాగ్రహాలు చేశారు. ఈనాం భూములను రైతులకు యివ్వాలని సత్యాగ్రహం చేస్తూ కర్నూలు జిల్లా కరివెన గ్రామంలో స్త్రీలకు నాయకత్వం వహించి అరెస్టయి ఆరునెలల జైలుజీవితం గడిపారు. వినోబా బావే సర్వోదయ ఉద్యమంలో సరస్వతీ గోరా దేశవ్యాపితంగా పర్యటించారు.

స్త్రీలకు కుటుంబంలో సమస్యలు వచ్చినపుడు, వారు ఇంటి నుండి బైటికి వచ్చి గౌరవంగా జీవించటానికీ, వారికి రక్షణ కల్పించటానికీ సరస్వతీ గోరా విజయవాడ నాస్తిక కేంద్రంలో "గోరా అభయనివాస్" ని నడుపుతున్నారు. ఆ తాత్కాలిక వసతిగృహం ఎందరో స్త్రీలకు ఆపదలలో ఆశ్రయమిచ్చి ఆదరిస్తోంది. సరస్వతీ గోరా నిరాడంబరంగా ఉండటమే కాకుండా మతాచార చిహ్నాలైన నగలు, బొట్టు, మంగళసూత్రం, గాజులు వంటి వాటిని తీసేసి మతాతీత వ్యక్తిగా కనిపిస్తారు. గోరా మరణించినపుడు కూడా ఆమె ఏ మత సంప్రదాయాన్నీ పాటించలేదు.

Saraswati Gora. An atheist and social reformer Saraswati Gora spent her life fighting superstitions and blind faith. Born in Vijayanagaram, Saraswati was married to Goparaju Ramachandra Rao ("Gora") when she was ten years old. In 1928, she came outdoors during an eclipse when she was pregnant, defying Hindu superstition that this would permanently damage an unborn child.

The Social Reform Movement and reformers like Veeresalingam and Raghupathi Venkataratnam Naidu were major influences on her. The Nationalist Movement brought about a great change in her life and she began to work for widow remarriage, breaking caste and other social barriers. Her refusal to practice Hinduism and her atheism led to social ostracism in the family and community.

In 1940 she set up the *Nastika Kendra* in Mudunuru, Krishna District, along with Gora. It was this year that she walked on red-hot coals to demonstrate that there was no miraculous power involved. In an attempt to change the Devadasi tradition she began to arrange and perform marriages for girls from devadasi families. She worked intensely and campaigned for abolition of caste.

She performed Satyagraha during the Quit India movement and went to jail in 1942. On coming out of Vellore jail she intensified the struggle against untouchability and was invited to Sevagram by Gandhi. After Independence she did not join any political party but took up social and political programmes with a secular approach. She started a movement for economic equality and demanded through Satyagraha that Ministers and Members of Parliament pledge themselves to a moral vision and a commitment to simple living. She urged farmers to grow vegetables instead of flowers in times of food shortage. She fought for Inam lands to be distributed to the poor, and went to jail for six months for leading women on the land issue in Kurnool District.

She travelled across the country as part of Vinobha Bhave's Sarvodaya movement. Saraswati wanted to provide shelter and dignity to women who faced problems in the family. She ran the *Gora Abhaya Nivas* in the *Nastika Kendra* providing temporary relief to countless women in distress. As an atheist she rejected all symbols of her religion and community removing bangles, bottu, jewels and mangalasutra and refused to perform any religious rituals after Gora's death.

SARASWATI GORA (1912)



JAMALUNISSA
BAJI
1913

జమాలున్నిసా బాజి. నిజామాబాద్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో తొమ్మిది మంది సంతానంలో ఒకరిగా పుట్టిన జమాలున్నిసా బడికి వెళ్ళి చదువుకోలేదు. ఐతే ఇంట్లోనే చదువుకుని ఏడేళ్ళ వయసులోనే ఖురాన్ చదవటం నేర్చుకున్నారు. ఇరవై ఏళ్ళ వయసులో ఒక సంప్రదాయ కుటుంబానికి కోడలుగా వెళ్ళారు. 1945వ సంవత్సరంలో బి.ఏ తో సమానమైన మున్షీఫజిల్ పరీక్ష పాసయ్యారు. "నిగార్" అనే పత్రికవల్ల ప్రభావితురాలైన జమాలున్నిసా విప్లవకారులైన స్నేహితులను తన ఇంటికి ఆహ్వానించేవారు. మక్దుం మొహియుద్దీన్, హస్‌రత్ మొహాని, జాకిర్ హుస్సేన్, రజీ అబ్దుల్ గఫార్ వంటి కవులు, రచయితలు, ఆమె ఇంటికి తరచు వచ్చేవారు. మక్దుం రాసిన "అంధేర" అన్న కవిత చదివి ఆ ప్రేరణతో, స్వతంత్రోద్యమంలో చురుకుగా పనిచేయసాగారు.

1945వ సంవత్సరంలో జరిగిన అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘ సభలకు బాజి పర్దా లేకుండా వెళ్ళి పాల్గొన్నారు. 1946వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలిగా చేరి రాజకీయోద్యమంలో పాల్గొనటంతో కొత్త జీవితం ప్రారంభించారు. ప్రమీలా తాయితో కలిసి 1946వ సంవత్సరంలో రైతు మహాసభలను, దాని తర్వాత విద్యార్థి మహాసభలను ఏర్పాటు చేసే ప్రయత్నంలో భాగమయ్యారు. 1946వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం విధించటంతో, ఎంతోమంది కామ్రేడ్లు అరెస్టయ్యారు. తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నల్ల జండాలతో ప్రదర్శన జరపమని జిన్నా పిలుపు యిచ్చినపుడు, బాజి కుటుంబం అందులో పాల్గొనటానికి నిరాకరించి నల్లజండా బదులుగా ఎర్రజండా పట్టుకున్నారు. బాజి ఇల్లు ఆయుధాలను దాచిపెట్టటానికి ఉపయోగపడింది. పోరాటంలో పోలీసులనుండి తప్పించుకున్న వారినీ, జబ్బు పడిన వారినీ బాజీ దగ్గరకు పంపేవారు. వారికి ఆశ్రయమిచ్చిన ఇంట్లో బాజీ అవసరమైన పనులన్నీ నిర్వహించేవారు. ఆమె తెలుగు టైపు చేయటం నేర్చుకున్నారు. పార్టీకి నిధులు వసూలు చేసేవారు. .


1949వ సంవత్సరంలో భర్తను కోల్పోయిన బాజీ పూర్తికాలం పనిచేసే కార్యకర్తగా పార్టీపనిలో మునిగిపోయారు. పార్టీలో మహిళలను సమీకరించే ప్రయత్నాలు చురుకుగా చేశారు. పోలీస్ యాక్షన్ తర్వాత, ఆమె కుటుంబం మీద విప్లవకారులకు ఆయుధాలు సరఫరా చేస్తుందనే అనుమానం రావటంతో, ఆమె అజ్ఞాతవాసానికి వెళ్ళారు. పోలీసులు ఆమె ఇంటిమీద దాడిచేసి, ఏమీ దొరకక పోవటంతో, ఆమె సోదరులనూ, చెల్లెలినీ అరెస్టు చేశారు. వాళ్ళు రజాకార్లకు వ్యతిరేకంగా 'పాయం' అనే పత్రిక తీసుకొచ్చేవారు. రజాకార్లను విమర్శిస్తున్నందుకుగాను బాజీకీ, 'మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్' నాయకుల నుంచి అపాయం జరుగుతుందనే భయం ఉండేది. సాయుధ పోరాట విరమణ చేసిన సందర్భంలో, కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన అభిప్రాయబేధాల గురించి చర్చించటానికి ఎ.కె. గోపాలన్, జ్యోతిబసు, ముజఫర్ అహమద్‌లతో కూడిన ప్రతినిధి వర్గం బాజీ ఇంటికి వచ్చింది. బాజీ కుటుంబమే వారుండటానికి కావలసిన వసతిని ఏర్పాటు చేసింది.

ధైర్యంతో, అంకిత భావంతో, ఇప్పటికీ తను నమ్మిన విలువల కోసం నిలబడి, సంప్రదాయాన్నీ, సాంఘిక అడ్డంకులనూ దాటి, స్త్రీలను రాజకీయాలలోకి తీసుకు రావటానికి ప్రయత్నిస్తున్న బాజీ ఆదర్శప్రాయంగా నిలుస్తారు.

Jamalunissa Baji. Born in Nizamabad in a family of nine children Jamalunissa did not go to any formal school. She studied at home and learnt to read the Quran when she was just seven. She married into a conservative family when she was twenty. She passed the Munshi Fazil, a graduate degree, in 1945.

She was inspired by the magazine **Nigar** and invited her revolutionary friends to their house. Poets and writers like Maqdoom Mohiuddin, Hasrath Mohani, Zakir Hussain and Razi Abdul Ghaffar were frequent visitors. She moved actively into the freedom struggle inspired by Maqdoom's poem "Andhera".

She attended the All India Progressive Writers' Conference in 1945 without purdah. In 1946 she became a member of the Communist Party and began to participate in political movements. She was active in organising a Peasants



Conference in 1946 with Pramila Tai. This was followed by a conference for students.

In 1946 the Communist Party was banned and several comrades arrested. Baji's house was used to store weapons. When Jinnah called for a Black flag demonstration against the interim government, Baji's family refused to take part and put up a red flag instead. All the comrades who escaped or were ill were brought to Baji's house for shelter. She learnt Telugu and typing and worked to collect funds for the party.

In 1949 Baji lost her husband and plunged full time into party work. Baji was organising women's groups where women in purdah could gather to listen to stories and discuss many matters. Although women were illiterate they asked questions and learnt about issues. Baji worked to bring women into mainstream political action. When there were differences in the party on calling off the Armed Struggle, a national delegation consisting of Gopalan, Jyothi Basu and Muzaffar Ahmed came to discuss the matter and Baji's family arranged their stay.

After Police Action her family had to go underground as they were suspected of supplying guns to the revolutionaries. The police raided the house found nothing but arrested her brothers and sister. Baji was under threat from the Majilis Ithehadul Muslemeen for bringing out a paper Payam against the Razakar Movement.

Venerated for her courage and commitment to this day, Jamalunissa Baji stands out as an example of a woman who overcame tradition and social constraints to do the work she believed in.

"ఎనభై ఐదు సంవత్సరాల వయసులో ఇప్పుడు కూడా నా శక్తి మేరకు ఏ ఉద్యమంలోనైనా పనిచేయాలనే అనుకుంటున్నా. చేయలేని రోజుల్లో గతకాలపు అపురూపమైన ఉద్యమ చరిత్ర జ్ఞాపకాలను అందరికీ పంచిపెడతాను".

సూర్యదేవర రాజ్యలక్ష్మి కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరులపాడులో పుట్టారు. చిన్నతనంలో తెలుగు కావ్యాలూ పురాణాలూ చదివి పాండిత్యం సంపాదించిన రాజ్యలక్ష్మి, జాతీయోద్యమ ప్రభావంతో హిందీ చదవటం మొదలుపెట్టి విశారద పూర్తి చేశారు. 1932లో తమ గ్రామమైన చేబ్రోలులో తానూ, మరి యిద్దరు స్త్రీలూ కలిసి సత్యాగ్రహం చేయబోతున్నట్లు పత్రికలో ప్రకటించారు. రాజ్యలక్ష్మి కుటుంబమూ, ఆ కులానికి చెందిన వ్యవసాయ కుటుంబాలవారూ, ఆ రోజుల్లో పరదా పాటించేవారు. పరదాను దాటివచ్చి స్త్రీలు సత్యాగ్రహం చేయబోతున్నారనే వార్త ఆ చుట్టుపక్కల గ్రామాలలో పెద్ద సంచలనం కలిగించింది. వేలాది ప్రజలు చూసేందుకు వచ్చారు. పోలీసులు ప్రజలపై లాఠీచార్జి చేసి రాజ్యలక్ష్మిని, ఆమె స్నేహితురాళ్ళనూ అరెస్టుచేశారు. పదిహేడేళ్ళ వయసులో గడిపిన పద్నాలుగునెలల జైలు జీవితం, ఆమె వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసింది.

1936లో చేబ్రోలులో హిందీ పాఠశాలను ప్రారంభించి అన్ని కులాల స్త్రీలకూ హిందీ బోధించటం మొదలుపెట్టారు. ఆ పాఠశాలలోనే జాతీయోద్యమ నాయకుల ప్రసంగాలు, రాజకీయ తరగతులూ నడిపారు. స్త్రీల కోసం గ్రంథాలయం ప్రారంభించారు.

1940లో జరిగిన వ్యక్తి సత్యాగ్రహంలో అరెస్టయ్యి జైలుకి వెళ్ళారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. తాను జైలుకి వెళ్ళటమే కాకుండా యెందరో స్త్రీలను జైలుకి వెళ్ళేందుకు ఒప్పించేవారు. అజ్ఞాతంలో ఉంటూ ఈ పనిచేశారు. దేశం స్వతంత్రమయ్యాక పదవుల కోసం తాపత్రయ పడకుండా హిందీ బోధన, ఖాదీ ప్రచారాలను నిర్వహించారు.

ఆంధ్ర రాష్ట్రోద్యమం మొదలైనపుడు ఆ ఉద్యమ ప్రచారం చేస్తూ విజయవాడ నుంచి "తెలుగుదేశం" అన్న పత్రిక నడిపారు. నిజాం నిరంకుశ పాలనని, వ్యతిరేకిస్తూ ఆ ఉద్యమంకోసం నిధులు పోగుచేసారు. ఆ ఉద్యమానికి ఊతమిచ్చేందుకు తెలుగుదేశం పత్రిక కార్యాలయాన్ని హైదరాబాదుకి మార్చారు. సూర్యదేవర రాజ్యలక్ష్మి లేకుండా ప్రజా ఉద్యమాలు నడిచిన దాఖలాలు లేవు. 1992లో జరిగిన సారా వ్యతిరేక పోరాటంలో కూడా ఆమె ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలతోనూ కలిసి పనిచేశారు.

"At eighty-five I would like to contribute to a movement to the extent I can. When that is no longer possible I will share my memories of the history of rare struggles with those around me".

Suryadevara Rajyalakshmi was born in Veerulapadu of Nandigama Taluk, Krishna District. As a child she studied poetry and the puranas and became a scholar. The influence of the Nationalist Movement impelled her to study Hindi and take the Visharad examination.

In 1932 she announced to the press from her village Chebrolu, that she and two other women would offer Satyagraha. The women of Rajyalakshmi's family and her caste practised purdah in those days. The news that women were going to violate purdah and offer Satyagraha caused a storm in the surrounding villages and thousands of people flocked to witness the spectacle. The police used lathis to disperse the crowd and arrested Rajyalakshmi and her friends. Life in jail for fourteen months at the age of seventeen changed her.

She set up a Hindi school in Chebrolu in 1936 where she taught Hindi to girls of all castes. The school also provided the space for the speeches by nationalist leaders and for political classes. Rajyalakshmi ran a library for women as well.

In 1940 she was arrested again for Civil Disobedience. She was part of the Quit India Movement. Not only did she go to jail, she also persuaded many other women to court arrest while she was underground.

After Independence, she did not seek public position or titles but devoted her time to the teaching of Hindi and the propagation of khaddar. When the movement for the State of Andhra began, she worked to popularise the movement, published a magazine **Telugu Desam** from Vijayawada, and raised funds for the movement that opposed the Nizam's rule. Rajyalakshmi shifted the **Telugu Desam** to Hyderabad to provide support to the movement. She participated actively in the Anti Arrack movement in 1992. There is no popular movement today, which Suryadevara Rajyalakshmi is not a part of.


RAJYALAKSHMI
1914



ఈశ్వరీబాయి. భారత రాజకీయాలలో, తాత్త్విక ఆలోచనలో అంబేద్కర్ ప్రత్యేకతను గుర్తించి, ఆ ప్రభావంతో రాజకీయాలలోకి వచ్చారు ఈశ్వరీబాయి. అంబేద్కర్ రచనలు శ్రద్ధగా అధ్యయనం చేసి, ఆయన సిద్ధాంతాలతో ఆశయాలతో దళితుల జీవితాలు బాగుపడతాయని నమ్మి పనిచేసిన తొలితరం మహిళ ఈశ్వరీబాయి. చిన్నతనం నుంచీ, అంబేద్కర్ నాయకత్వంలో పనిచేసే ప్రజాసంఘాలు జంటనగరాలలో ఏ సభ ఏర్పాటు చేసినా, ఈశ్వరీబాయి తప్పక హాజరయ్యేవారు. తన చుట్టూ సమాజంలో పేద ప్రజలు, కింది కులాల ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు చూస్తూ, అగ్రవర్ణాలు చూపే ఆధిక్యత, బడుగువర్గాలపై జరిగే అత్యాచారాలు, దౌర్జన్యాలూ చూసి, ఆమె స్పందించి, న్యాయం కోసం పోరాడాలనుకునేవారు.

ఈశ్వరీబాయి సికింద్రాబాదులో నివసించే సామాన్య హరిజన కుటుంబంలో పుట్టారు. తండ్రి బల్లెపు బలరామస్వామి. తల్లి రాములమ్మ. కీస్ హైస్కూలులో చదువుకున్నారు. పదమూడేళ్ళకే పూనాకు చెందిన డాక్టర్ లక్ష్మీనారాయణతో వివాహం జరిగింది. ఐతే వైవాహిక జీవితంలో కలతలు రావడంతో సికిందరాబాద్‌కి తిరిగివచ్చి తన ఆత్మాభిమానాన్నీ, ధైర్యసాహసాలనూ నమ్ముకుని జీవితం ప్రారంభించారు. సికిందరాబాద్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా కొంత కాలం పనిచేశారు.

1951లో హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో పురపాలక సంఘ ఎన్నికలు మొదటిసారిగా ప్రజాస్వామ్యరీతిలో, వయోజన ఓటింగ్ పద్ధతిపై జరిగాయి. ఆ ఎన్నికలలో ఈశ్వరీబాయి చిలకలగూడా వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమెకు అంగబలం, అర్థబలం లేకపోయినా, రాజకీయాలకు కొత్తయినా, విజయం సాధించారు. అధికారంలో ఉన్నకాలంలో మురికి వాడల్లో మంచినీటి పంపులు, వీధి దీపాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయించి, మొదటిసారి ఆ వాడలలోకి అభివృద్ధి కార్యక్రమాలను తీసికెళ్ళారు. హైదరాబాదుకు పొట్టచేతబట్టుకుని వచ్చిన వందలాది గ్రామీణ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇప్పించారు.

1960లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల ఫెడరేషన్‌కు ఈశ్వరీబాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1967లో ఆమె నిజామాబాద్ జిల్లా యల్లారెడ్డి నియోజక వర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచారు. రిపబ్లికన్ పార్టీలో చీలిక వచ్చినపుడు మొదట కాంబ్లేవర్గం (అంబేద్కరైట్) లో, తర్వాత కోబర్‌గడ్ వర్గంలో చేరి పనిచేశారు.



శాసనసభలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎంతో బాధ్యతతో పనిచేశారు. ఆనాటి శాసనసభలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, జి.శివయ్య వంటివారితో సమానంగా ఆమె ప్రభుత్వాన్ని ప్రతి విషయం లోనూ ప్రశ్నించేవారు. నిలదీసేవారు. ప్రతి చిన్న సమస్యనూ ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేవారు. తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల గురించి, ఆమె ఎన్నోసార్లు శాసనసభలో ఉదాహరణ సహితంగా పేర్కొన్నారు. హరిజనుల నివాస స్థలాల గురించి ఆందోళన చేశారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో పనిచేసి తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. తెలంగాణా ఉద్యమం ఆగిన సందర్భంలో ఇందిరాగాంధీ చేసిన రాజీ ప్రతిపాదనను ఈశ్వరీబాయి అంగీకరించలేదు. తన ఆలోచనలతో ఏకీభవించే మరికొందరు నాయకులతో కలిసి సంపూర్ణ ప్రజాసమితి ఏర్పాటు చేసి అందులో ముఖ్యపాత్రను నిర్వహించారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాఫల్యానికి ఎనలేని కృషిచేసిన రాజకీయ నాయకురాలిగా ఈశ్వరీబాయి చరిత్రలో నిలుస్తారు.

J. Eshwari Bai. Born on 1 December 1918 in an ordinary Harijan family, Eshwari Bai's father was Ballepu Balaramaswami and her mother Ramulamma. She studied at the Keyes High School for Girls. At thirteen she was married to one Dr. Lakshminarayana from Pune but as her marriage grew troubled she returned to Secunderabad to start life afresh armed with nothing but self confidence and courage. Teaching in a private school for a living, she observed the suffering of the poor around her, the dominance of the upper castes and the atrocities on oppressed groups and began to react. Deeply influenced by Ambedkar whose writings she had studied, she decided to fight for justice. She attended every single meeting organised by any group influenced by Ambedkar's thought.

In 1951, the first democratic Municipal Elections were held for the first time in Hyderabad and Secunderabad. The only established parties in the state were the Congress and Socialist Parties. The Socialist Party decided to boycott elections that year. Eshwari Bai contested as an independent candidate from Chilakalguda ward. New to the election process, with no physical, economic or political strength she contested and won. During her term, she introduced water taps, streetlights and public lavatories in slums, and hundreds of migrant labourers from the villages were given house sites.

She worked for the *United Scheduled Castes Forum* and after the merger of the Andhra and Telengana Scheduled Caste Federations in 1960, Eshwari Bai became General Secretary. In 1967 she was elected to the Legislative Assembly from Nizamabad as a Republican Party Candidate. When the Republican Party split she worked with the Kamble faction and then later with the Kobargade faction. The Congress formed the Government and Eshwari Bai sat in the opposition holding her own with stalwarts like Puchalapalli Sundarayya, Tarimella Nagi Reddy, Vavilala Gopalakrishnayya and G. Sivayya.

She brought every issue to the notice of the government and often raised examples of injustice in the Telengana region. She was actively involved in the right to housing for Harijans. Active in the Telangana Movement and a member of the executive of the *Telangana Praja Samiti*, Eshwari Bai opposed the reconciliation measures proposed by Indira Gandhi when the agitation was called off. She organised and played a leading role in a broader Praja Samiti along with other leaders.

An ardent follower of Ambedkar, she worked hard to fulfil his vision. A woman of integrity, she died in February 1991.

జ్ఞానకుమారి హెడా. జ్ఞానకుమారి ఉత్తర ప్రదేశ్‌లోని ఖుర్జా జిల్లాలోని బులంద్ షహర్‌లో జన్మించారు. పది పన్నెండేళ్ళ వయసు నుంచే ఆమె జాతీయోద్యమంలో భాగమయ్యారు. సైమన్ కమిటీ బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, మద్యనిషేధం, విదేశీ వస్తు బహిష్కరణ వంటి అన్ని ఉద్యమాలలో తోటి పిల్లలను సమీకరించి ధర్నాలూ, ప్రదర్శనలూ నిర్వహించేవారు. జైలు జీవితం రుచి చూశారు. 1936లో హైదరాబాదుకు చెందిన హరీష్ చంద్ర హెడాతో వివాహం కావటంతో ఆమె హైదరాబాద్ వచ్చారు. హైదరాబాదులో ఆమె కార్యక్రమాలు పెరిగాయేగాని తరగలేదు. హైదరాబాదులో సాంఘిక రాజకీయ చైతన్యం పెరగటానికి పనిచేసిన తొలితరం మహిళ జ్ఞానకుమారి హెడా. 1946 నుండీ 49 వరకూ స్టేట్ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ సభ్యులలో ఒకే ఒక మహిళ జ్ఞానకుమారి.

1942వ సంవత్సరంలో నిజాం హుకుమ్‌నామాను ధిక్కరించి అక్టోబర్ 2 న గాంధీ జయంతి జరిపి అరెస్టయ్యారు. 1947లో ఇండియన్ యూనియన్‌లో నైజాం రాజ్యం భాగం కావాలంటూ జరిగిన ఉద్యమంలో పాల్గొని అరెస్టయ్యారు. నాలుగు నెలల కారాగారవాసం తర్వాత విడుదలై మళ్ళీ ఉద్యమంలో పాల్గొన్నారు. నైజాం రాజ్యం భారతదేశంలో విలీనమయ్యాక జ్ఞానకుమారి తెలంగాణా గ్రామాలన్నీ పర్యటించారు. రజాకార్ల బీభత్స కాండలో బాధలుపడిన ప్రజలను పలకరించి వారి గాయాలను మాన్పే ప్రయత్నం చేశారు. పోలీస్ యాక్షన్ తర్వాత తెలంగాణా రైతాంగానికి మళ్ళీ ధైర్యాన్నిచ్చే కార్యక్రమాలు రూపొందించారు.

హైదరాబాదులోని కస్తూర్బా ట్రస్టు రూపురేఖలను తీర్చిదిద్దారు జ్ఞానకుమారి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ తర్వాత గాంధీజీకి ఇచ్చిన మాట ప్రకారం క్రియాశీలక రాజకీయాల నుండి తప్పుకున్నారు. సంఘ సంస్కరణ, సాంఘిక సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్ అనే స్వచ్ఛంద సంస్థలో యిప్పటికీ పనిచేస్తున్నారు. 1953 – 60 ల మధ్య కాలంలో స్త్రీల పొదుపు ఉద్యమం గురించిన కేంద్రీయ సలహా సంఘ సభ్యురాలిగా పనిచేశారు.

"స్త్రీలు రాజకీయాలలోనూ, సాంఘిక కార్యక్రమాలలోనూ పాల్గొని తీరాలి. ఐతే వాళ్ళు ఆపని నిజాయితీతో ఉదాత్తంగా చేయాలి. పురుషుల వలే స్త్రీలు కూడా పదవీ కాంక్షాపరులైతే ఇక అంతా కుళ్ళిపోయినట్లే". అంటారు జ్ఞానకుమారి.

Gyan Kumari Heda. Born in Bulandshahr in Khurja District of Uttar Pradesh, Gyan Kumari plunged into the Nationalist Movement from the early age of ten. She collected children of her age to participate in the Simon Commission Boycott, the Salt Satyagraha, the Anti Liquor Campaign and the Boycott of Foreign Goods. She went to prison early in life. In 1936 she married Harish Chandra Heda and moved to Hyderabad where her activities increased.

In 1942 she celebrated Gandhi Jayanthi and was arrested for defying the Nizam's prohibitory orders. She was arrested again in 1947 for participating in the movement demanding the merger of the Nizam's dominions with the Indian Union. After four months of jail she was released and promptly returned to work in the movement. After Police Action the Indian Military Administration put her in charge of relief and peace work among the rural poor of Telangana, ravaged by Razakar violence.

Gyan Kumari the only woman member on the State Congress Standing Committee from 1946-1949 was one of the first generation of women who worked to bring a social and political consciousness in Hyderabad. She was the chief architect of the work of the *Kasturba National Trust* in Hyderabad. To fulfil her promise to Gandhi she stepped aside from active politics and devoted her time to social work and social reform. A member of the Indian Council of Child Welfare and the Central Advisory Board on Women's Thrift she says, *"Women must take part in political and social activity. But they must do so with sincerity and sobriety. If women too become ambitious like men then nothing but rot will set in".*

Gyan Kumari Heda
(1918)



"ఆనాడు జోడెన్‌ఘాట్‌లో నా భర్తను కాల్చి చంపిన నైజాం పోలీసులు ఆ వెంటనే మా భూములన్నీ జప్తు చేసుకున్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రజాప్రభువులు కూడా మాకేమీ న్యాయం చేయలేదు.... దీనికి తోడు దినదినం అడవులు మాయం అవుతున్నాయి. అడవి సంపద తరిగిపోతోంది. గిరిజనులు తమ బతుకు దెరువు కోసం ఏం పని చేయాలన్నా చట్టాలు, నిర్బంధం అడ్డు వస్తున్నాయి. ఇంక ఏం జేసి మమ్మల్ని ఇంతకంటె మంచిగ బతక మంటావ్? గోండోడు గడకకు గింజలు అడిగితే... ఆకాశంలో సూర్యున్ని అడిగినంత నేరమా?"

కొమురం సోంబాయి. ఒక జర్నలిస్టు కిచ్చిన ఇంటర్వ్యూలో అడిగిన పై మాటలు సోంబాయి మనసులోని కోపాన్నీ బాధనూ చెబుతాయి.

భారతదేశంలోని ఆదివాసులలో గోండు జాతి ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లోని అదిలాబాద్ ప్రాంతాల్లో నివసించే గోండుల నాయకుడు కొమురం భీం భార్య సోంబాయి. ఈమె కొమురం భీంతో పాటు గిరిజనులకు భూమి మీద హక్కు కావాలని నిజాం నవాబుతో యుద్ధం చేశారు. అడవిబిడ్డలైన గోండు ప్రజలమీదా, వారి భూమిమీదా అధికారం కోసం బ్రిటీష్ సైన్యాలు, నైజాం సైన్యాలూ దాడి చేసేవి. వాళ్ల గూడాలను తగులబెట్టేవారు. వాళ్ళమీద కేసులు పెట్టేవారు.

కొమురం భీం తన వారితో కలిసి అరవై ఎకరాల అడవిభూమి సాగులోకి తెచ్చి జోడెన్‌ఘాట్, పట్నాపూర్ మొదలైన పన్నెండు గ్రామాలుగా ఏర్పరిచాడు. ఆ గ్రామాలూ, మిగిలిన గోండు గ్రామాలూ తన ఆధీనంలోకి రావాలని నిజాం మిలటరీని పంపాడు. గోండులకూ నిజాం పోలీసులకూ జరిగిన యుద్ధాలలో చాలాసార్లు కొమురం భీం నాయకత్వంలో గోండులు నిజాం సైన్యాన్ని తిప్పికొట్టారు.

1940లో జోడెన్‌ఘాట్‌ని తుపాకులతో చుట్టుముట్టిన సైనికులు భీంనీ, అతని సహచరులనూ పట్టాలిస్తామని పిలిచి కాల్పులు మొదలుపెట్టారు. గిరిజనులు కూడా యుద్ధం చేశారుగానీ తుపాకుల ముందు బరిసెలు, బాణాలూ ఆగలేదు. సోంబాయి ఆసమయంలో బాలెంతరాలు. నెలవయసున్న కొడుకుని నడుముకి బిగించి కట్టుకుని యుద్ధంలోకి దిగి ఆయుధాలు అందిస్తూ పోరాటంలో భాగమయ్యారు. కొమురం భీం కాల్పుల్లో మరణించాక గోండులు సోంబాయిని అక్కడ నుంచి అడవి లోపలికి తప్పించారు.

"*నా భర్త శరీరం ఎక్కడ మళ్ళీ జీవం పోసుకుంటుందోనన్న భయంతో నిజాం పోలీసులు మరీ మరీ కాల్చారు. పది బండ్ల కర్రతో తగలబెట్టారు. కానీ... నా భర్త మరో రూపంలో కత్తికంటే కొచ్చెగా, పలుగు కంటె పదునుగా, బల్లెం కంటే బలంగా అడవినంతా ఆక్రమించుకుంటాడన్న సంగతిని వాళ్ళు పసిగట్టలేకపోయారు*" అనే సోంబాయి మాటలు అతిశయోక్తి కాదు. ఇప్పటికీ అదిలాబాద్ ఆదివాసులు భీం తమతో ఉన్నట్టే భావిస్తారు.

ఆ యుద్ధం ముగిసిన ఇన్ని సంవత్సరాలకు కూడా గిరిజనులకు ఒరిగిందేమీ లేదంటారు సోంబాయి. అప్పటి నిజాం ప్రభువు జోడెన్‌ఘాట్ మొదలైన పన్నెండు గ్రామాలను కొమురం భీముకి ఇచ్చేస్తానన్నాడనీ, కానీ మొత్తం గిరిజన తెగలకు స్వేచ్ఛ కావాలని భీం కోరటంతో యుద్ధం తప్పలేదనీ, తన భర్త కోరిక నిజాం నవాబు కొంతవరకైనా మన్నించాడు గానీ ఈ ప్రజా ప్రభుత్వాలు గిరిజనులకు చేసినదేమీ లేదన్న సోంబాయి గిరిజన స్త్రీల పోరాట స్ఫూర్తికి నిదర్శనం.


"The day they shot my husband dead in Jodenghat, the Nizam's police appropriated our lands. Then the people's rulers who followed did not do us any justice either. The forests are vanishing day by day. The forest resources are fast disappearing. Girijans in search of a livelihood are faced with unjust laws and repression. What do you want us to do to live better? When Girijans ask for a handful of grain for gruel is it a crime? Are we asking for the sun?" This was Som Bai in 1992 speaking to a journalist, her anger and pain reflecting the violence on her people.

Komuram Som Bai, the wife of Komuram Bhim a legend and a leader of the Gonds in Adilabad, fought beside Bhim demanding the tribal's right to land from the Nizam. The British army and the Nizam's army waged war on the Gonds of Adilabad to gain control of their land and people. They set fire to their villages and filed cases against them. Komuram Bhim brought his people together to cultivate sixty acres of forest and established villages like Jodenghat and Patnapur. The Nizam's army, which came to conquer these villages was beaten back by the Gonds led by Komuram Bhim.

In 1940 the Nizam's army "surrendered" Jodenghat and called Bhim and his companions assuring them title to the land. The ploy worked and although the Gonds fought back, their spears and arrows were no match for the Nizam's guns. Som Bai had just delivered a child. She bound her infant to her waist and plunged into battle handing out weapons and fighting. When Komuram Bhim was killed the Gonds helped Som Bai to escape into the forest.

"*Fearing that my husband would rise again the Nizam's police riddled his body with bullets and then burnt it with ten cartloads of wood. But little did they imagine that my husband would return keener than a sword, sharper than a spear, stronger than a crowbar, to defend the forest*". For Som Bai and the Gonds of Adilabad, Bhim is alive and in their midst even today.

The Nizam had offered twelve villages to Komuram Bhim but he insisted on the freedom of the tribals and war was inevitable. Som Bai feels that the Nizam had at least, acknowledged the justice of her husband's claim, while people's governments have done nothing for the tribals. Som Bai symbolises the struggles of girijan women for their rights, to survival and self-determination.


Som Bai
1918-1994

K Sugunamani
(1919)



కె. సుగుణమణి. ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో సంఘసేవా రంగంలో సుగుణమణి పేరు విననివారుండరు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌కు ఆత్మీయ సహచరురాలిగా ఆమె చేసిన సేవ అందరికీ పరిచితమే. నిరాడంబరత, నిజాయితీ, సహానుభూతులకు ఒక రూపం ఇస్తే సుగుణమణి ఔతుంది. ఈమె జన్మస్థలం సంఘ సంస్కరణలకూ సంస్కర్తలకూ పేరుపడ్డ కాకినాడ. ఈమె తండ్రి వెంకటస్వామి, తన జీవితమంతా హరిజనుల, అనాథల సేవలో గడిపారు. సుగుణమణి పి.ఆర్. కళాశాలలో చదువు పూర్తిచేసి భర్త ఉద్యోగరీత్యా 1943లో మద్రాసు వెళ్ళారు. 1937లో మొలకెత్తిన ఆంధ్ర మహిళా సభ అప్పటికి తీగసాగింది. సుగుణమణి ఆంధ్రమహిళా సభకు తన శక్తినీ సమయాన్నీ వినియోగిస్తాననగానే దుర్గాబాయమ్మ ఆనందంగా అక్కున చేర్చుకున్నారు. ఆరోజు నుంచీ సుగుణమణి జీవితంలో మహిళా సభతో, దుర్గాబాయమ్మతో విడదీయరాని బాంధవ్యం కుదిరిపోయింది.

ఆంధ్ర మహిళా సభలో పనిచేస్తూ ఆ సంఘం నడిపే 'ఆంధ్ర మహిళ' పత్రికకు సంపాదకురాలిగా ఉన్నారు. "గృహలక్ష్మి","భారతి" వంటి పత్రికలలో వ్యాసాలు రాసేవారు. 1953-58 సంవత్సరాలలో స్టేట్ సోషల్ అడ్వయిజరీ బోర్డులో సభ్యులుగా ఉన్నారు. 1958-68 వరకూ రేడియో మహిళా మండలి కార్యదర్శిగా పనిచేశారు. హస్తకళల సలహా సంఘంలో సభ్యులుగా ఉన్నారు. గాంధీ కస్తూర్బా సేవా సంఘం మహిళా కమిటి సెక్రటరీగా (1968-70) పనిచేశారు. 1972 నుంచీ ఆంధ్ర బాలానంద సంఘపు ప్రెసిడెంటుగా ఉన్నారు. సుగుణమణి ప్రధానంగా పనిచేసిన మరోరంగం గిరిజనాభివృద్ధి. ఆమె అరకులోయలో నివసించే రోజులలో అక్కడి గిరిజన జీవితాలను చూసి బాధపడి, వాళ్లపట్ల నాగరికుల అమానుష ప్రవర్తనను ఏవగించుకుని, వాళ్ళకోసం పనిచేయాలనుకున్నారు. ఆకలి, అనారోగ్యంతో పీడించబడే వారికి ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను పరిచయం చేసి, అక్షర జ్ఞానాన్నిచ్చే కార్యక్రమాలు చేపట్టారు. స్త్రీ సంక్షేమ శాఖాధికారులపై ఒత్తిడి తెచ్చి గిరిజన ప్రాంతాలలో సాంఘిక అభివృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేసి గిరిజన స్త్రీలకు సహాయ పడ్డారు.

1990-95 సంవత్సరాల కాలంలో సుగుణమణి ఆంధ్రమహిళా సభకు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. అప్పటికి ఆంధ్రమహిళా సభ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బాగా విస్తరించి ఆస్పత్రులు, కాలేజీలు, హైస్కూళ్ళు, శిశు విహారాలు, లా కళాశాలా, యిట్లా యెన్నో విభాగాలుగా అత్యంత ఆధునిక సదుపాయాలతో నడుస్తోంది. అంగవికలురకూ, మానసిక ఎదుగుదల లేనివారికీ వృత్తివిద్యా శిక్షణనిచ్చి పునరావాసం కల్పిస్తోంది. వృద్ధుల సహాయ కేంద్రం, వృద్ధాశ్రమం, గాంధి శతాబ్దిభవన్ వంటివెన్నో ఆంధ్రమహిళా సభ నిర్వహణలో ఉన్నాయి. వాటినన్నిటినీ సమర్థంగా నడిపించటంలో సుగుణమణి ఎంతో కృషి చేశారు. సంస్థలలో పరిపాలనా సంబంధమైన బలహీనతలు చోటు చేసుకునే కాలంలో ఆంధ్రమహిళా సభ బలంగా నిలబడటానికి కారణం సుగుణమణి అని చెప్పక తప్పదు. ఆంధ్ర మహిళా సభకే ఆమె సేవలు పరిమితం కాలేదు. సంఘసేవ చేస్తూ సహాయమడిగిన ప్రతి సంస్థకూ, సంఘానికీ ఆమె ఎంతోకొంత సేవచేశారు.

సుగుణమణిగారికి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అవార్డు లభించింది. బాలల సంక్షేమం గురించి పనిచేసిన వారి కోసం ఇచ్చే కేంద్ర ప్రభుత్వ అవార్డు సుగుణమణికి ఇచ్చారు. ఆమె ఇన్ని పనులూ ప్రతిఫలాపేక్ష లేకుండా చేశారన్నది మరొక విశేషం.

K. Sugunamani. Sugunamani is a name familiar to anyone acquainted with social service in Andhra Pradesh or Tamil Nadu. A close associate of Durgabai Deshmukh, her contribution to the cause of women is significant. A woman of integrity and simplicity, Sugunamani was born in Kakinada, the home of stalwarts of social reform. Her father Venkataswami spent a lifetime working for the underprivileged.

Sugunamani studied at P.R. College. In 1943, her husband moved to work in Madras. The *Andhra Mahila Sabha* established in 1937 was just beginning to grow and Sugunamani after meeting Durgabai began to work for the *Andhra Mahila Sabha*. From that day onwards, Sugunamani was inseparable from both the Andhra Mahila Sabha and Durgabai Deshmukh. She edited the **Andhra Mahila** during this period and also wrote for magazines like **Bharathi** and **Grihalakshmi**.

From 1953 to 1958 Sugunamani was a Member of the State Social Advisory Board in Madras, Secretary of the *Radio Mahila Mandali* in Cuddapah from 1958-68, and member of the Advisory Board of Handicrafts from 1961 to 1964 and 1972 to 1975. Between 1968 and 1970, she was the Secretary of the Mahila Committee of the *Gandhi Kasturba Seva Samiti*. From 1972 she was the President of the *Andhra Balanandam*.

Sugunamani was the President of *Andhra Mahila Sabha* from 1990-95. By this time Andhra Mahila Sabha had expanded considerably and was running several institutions in Andhra Pradesh and Tamil Nadu, hospitals, colleges, high schools, sisu vihars, and women's hostels with modern amenities. There were also centres for training physically and mentally disabled people to lead a dignified existence, training schools and courses for nurses and midwives, and centres and shelters for senior citizens.

Sugunamani worked hard at administering all this and was in fact a pillar of strength to the institution. Her service extended beyond the *Andhra Mahila Sabha* to any other individual or institution that needed help. Yet another area she worked in was tribal welfare. During her days in Araku valley she developed an interest in working for the welfare of tribals and improving their living conditions. She started some primary health education and health care and literacy for the tribals and approached the women's development section to set up welfare centres for tribal women.

Sugunamani is a recipient of the "Durgabai Deshmukh Award" and the "National Award for Child Welfare". Her work over these years has been completely voluntary and she is an outstanding example of women of her generation who spent their lives in building institutions that would fuel and sustain the progress women had achieved.



Chityala Ailamma
(1919-1985)

"నా మొగనిదేం లేదు. నా కొడుకులదేం లేదు. నాదెపేరు నిల్సింది. యేడపోయిన ఎప్పటికి వొత్తనే ఉంటరు సంగపోల్లు. అందరు జెప్పుకుంటరట. అయిలమ్మలాగ జెయ్యాల అని".

చిట్యాల ఐలమ్మ. తెలంగాణా రైతాంగ పోరాటంలో కీలక ఘట్టాన్ని ప్రారంభించిన స్త్రీగా ఐలమ్మపేరు చరిత్రలో నిల్చిపోయింది. పాలకుర్తి గ్రామంలో చాకలి కులానికి చెందిన ఐలమ్మ భూమి కోసం ఆ ఊరిలో చేసిన పోరాటం తెలంగాణా రైతాంగానికి ఎంతో ఉత్తేజాన్నిచ్చింది. ఆ పోరాటంలో ఐలమ్మ ఎన్నో కష్టాలనూ నిర్బంధాలనూ సహించి నిలబడ్డారు. కమ్యూనిస్టు పార్టీకీ, ఆపార్టీ నడిపిన విప్లవ పోరాటాలకూ సహాయపడ్డారు. కమ్యూనిస్టు కార్యకర్తలు నెలల తరబడి పాలకుర్తిలో ఉండి ఐలమ్మ చేసిన భూపోరాటంలో పాల్గొన్నారు.

పంట వేసుకుని కాపాడుకుని, దానిని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న ఐలమ్మ ఇంటికి భూస్వాములు నిప్పుపెట్టారు. ధాన్యం, పెసలు, నువ్వులు తీసుకుని పోయారు. ఆమె పిల్లలను కొట్టి కూతురిమీద అత్యాచారం చేశారు. ఇంత జరిగినా ఐలమ్మ ఆ భూమి వదలలేదు. "దొరోడు ఏం పీకుతడో జూస్త" అనే సాహసం ఐలమ్మది. దొరలు పాడుచేసిన భూమిని మళ్ళీ బాగుచేసి విత్తనాలు చల్లారు. నాట్లు వేసే సమయంలో భూస్వామి గుండాలు ఒచ్చి ఆపేశారు. అపుడు ఐలమ్మ హైదరాబాదులో ఉన్న దొర దగ్గరకు వచ్చీ, కోర్టులకు తిరిగీ తన భూమిమీది హక్కు సాధించుకుని వచ్చి, మళ్ళీ పంట వేశారు.

బాగా పండి కోతకొచ్చిన వరిచేనును మళ్ళీ దొర గూండాలు వచ్చి నాశనం చేసి పంట కోసుకు పోయారు. అప్పుడు సంఘం పెద్ద పోరాటం చేసింది. నిజాం పోలీసులూ గూండాలూ ఐలమ్మ భర్తనూ, కొడుకులనూ చిత్రహింసలు పెట్టారు. ఆయనను అరెస్టు చేసి జనగాం జైల్లో పెట్టి ఆసనంలో కారంపోసి, మూత్రం తాగించి విపరీతంగా కొట్టారు. ఐలమ్మ సద్ది కట్టుకుని హైద్రాబాద్ వచ్చి రావి నారాయణరెడ్డిని కలుసుకుని, పెద్దవాళ్ళందరికీ ఈ విషయం చెప్పి, పేపర్లలో ఈ వార్త ప్రముఖంగా వచ్చేలా చేశారు. అధికారులకు పిటిషన్లు పెట్టారు. కమ్యూనిస్టు కార్యకర్తలను పోలీసు స్టేషన్ దగ్గరకు తీసుకెళ్ళి ఆ హింసల గురించి ప్రశ్నించేలా చేశారు. చివరకు బెయిల్ మీద భర్తను విడుదల చేయించుకుని వెళ్ళారు. అంత పట్టుదల ఐలమ్మది.

ఇంత చేసిన తర్వాత ఐలమ్మ మీద కూడా నిర్బంధం పెరిగింది. దానిని ఎదుర్కొంటూ పోలీసులను తప్పించుకునేందుకు వూరూరా తిరుగుతూ, కమ్యూనిస్టు పార్టీ సమావేశాలకు హాజరవుతూ, కార్యకర్తలకు సహాయ పడుతూ, పోరాటంలో పూర్తిగా మునిగిపోయారు. జనగాం సభకు, నల్గొండ సభకూ హాజరై ఆ సభలలో జరిగిన హింసాకాండను తట్టుకుని నిలబడ్డారు. సంఘం కార్యకర్తలెంతమంది వచ్చినా అన్నం ఒండిపెట్టేవారు.

"There is nothing of my husband. Nothing of my son. It is my name that has stood. Wherever I go the Sangham folk come and say, 'one should be like Ailamma'".

Chityala Ailamma's name is engraved in history as the woman who started off the most critical event in the Telangana Peasant Struggle. Coming from the Chakali caste in Palakurti village Ailamma's struggle for land provided an inspiring example to the Telangana peasants. Suffering great hardship and oppression in the course of this struggle she was immensely useful to the Communist Party. The party workers stayed for months in the village to support her struggle for land, and Ailamma fed all of them.

Ailamma sowed and harvested her land and was determined to keep the harvest. The landlords of the village set fire to her house. They took away grain, green gram and sesame, yet she did not give up. She said, "*Let me see what the fellows will take*". She ploughed the land that the landlords had laid waste and sowed the grain again. When it was time to plant, the landlord's henchmen came again and stopped her.

Ailamma then went to Hyderabad, moved the court and won her right to her own land. She came back and planted a crop. When the field was ripe for harvest the landlord's men came, destroyed the field and left with the grain. There was a big struggle. The Nizam's police and hired ruffians caught Ailamma's husband and sons and tortured them. They were arrested and taken to Jangaon Jail. They tortured Ailamma throwing chilli powder on her private parts, forcing her to drink urine and beat her brutally.

Ailamma went to Hyderabad met Ravi Narayan Reddy and other leaders to tell them the story. She ensured that all the papers covered the story prominently. She petitioned the authorities, took the Communist Party workers with her to the police station to demand an explanation of that torture, and secured her husband's release on bail.

The determination Ailamma showed was exemplary. As the repression on her grew, she became totally involved in the struggle, travelling from village to village to escape the police, attending Communist Party meetings. She attended conferences in Jangaon and Nalgonda and withstood the violence unleashed on her and her family. Her struggle, determination and courage make Ailamma a legend of the Telangana Peasant Struggle.

"నా చిన్నతనంలో తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం, కాకినాడ పరిసర ప్రాంతాలలో రెండెడ్ల బండిమీద షికారు చేస్తూ చుట్టూ వరిచేలల్లో పనిచేసే వాళ్ళు పాడే నాట్ల పాటలు, కలుపుల పాటలు, కోతల పాటలు, ఉప్పుటేరు దగ్గర పడవల వాళ్ళు పడవలు లాగుతూ పాడే పాటలూ అన్నీ ఎంతో యిష్టంగా చెవులు విప్పి వినేదాన్ని. వినీ వినీ వాటిని పాడుకునేదాన్ని"

అనసూయాదేవి. తనకు తాను పాడుకోవటంతో తృప్తి పడని పదేళ్ళ అనసూయ ఆ జానపదుల సంగీతాన్ని ఆంధ్రులందరికీ అందించాలని నిశ్చయించుకుంది. ఈమె తల్లి వింజమూరి వెంకటరత్నమ్మ 'అనసూయ' అనే సాహితీ సాంస్కృతిక మాసపత్రికకు సంపాదకురాలు. తండ్రి వి.వి.యల్. నర్సింహారావు కవీ, నాటకకర్త, సంఘ సంస్కర్త.

అనసూయాదేవి ఐదవయేటనుంచే శాస్త్రీయ సంగీతాన్ని నేర్చుకున్నా మొదటగా పాడి రికార్డు చేసింది మాత్రం జానపదుల పాటనే. తన యెనిమిదోయేట హెచ్.ఎమ్.వి కంపెనీ కోసం 'అయ్యో కొయ్యోడ' అనేపాటపాడారు. ఆంధ్రదేశంలో కవితాపరంగా, భావ విప్లవ పరంగా కొత్త పోకడలు పోయిన 1930వ దశాబ్దంలో ఆనాటి ఆధునిక తెలుగు కవులలో ప్రసిద్ధులందరి గీతాలనూ ఆలపించారు. నిజానికి ఆ రోజులలో జానపద సంగీతాన్ని సభాముఖంగా పాడే సంప్రదాయంలేదు. ఆ పాటలకు ప్రజామోదం యెంతగా వున్నా పండితామోదం లేదు. ఆ వ్యతిరేక వాతావరణాన్ని యెదుర్కొని జానపద సంగీతానికి సభా గౌరవాన్ని తెచ్చారు అనసూయాదేవి.

30,40 దశాబ్దాలలో ఎక్కడ ఏ సభ జరిగినా అనసూయ, ఆమె సోదరి సీత పాడవలసిందే. 1938 వ సంవత్సరంలో ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో జానపద సంగీతాన్ని పరిచయం చేశారు. కచేరీలు, గ్రామఫోను రికార్డులు, క్యాసెట్లతో ఈమె జానపద గీతాలు దేశంలో ఇంటింటా పరిచయమయ్యాయి. దేశపు యెల్లలు దాటి బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా దేశాలకు సహితం ఆమె పాట ఎగిరి వెళ్ళింది.

ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో సంగీత నిర్దేశకురాలిగా, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ సభ్యురాలిగా, ఆంధ్ర విశ్వవిద్యాలయ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో థియేటర్ ఆర్ట్స్ విభాగపు సభ్యురాలిగా, అనేక సంస్థలకు ఈమె తన సేవలందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళాప్రపూర్ణ బిరుదునూ, గౌరవ డాక్టరేట్‌నూ పొందారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ నుంచి కళాసరస్వతి బిరుదు పొందారు. గృహలక్ష్మి స్వర్ణకంకణం పొందారు. పారిస్ సంగీత సభలో జానపద సంగీతపు రాణిగా బిరుదు పొందారు. 'భావగీతాలు', 'జానపదగేయాలు', 'పెళ్ళిపాటలు', 'సంప్రదాయపు పాటలు', 'పండుగల పాటలు' మొదలైన పుస్తకాలను కర్ణాటక సంగీత స్వరాలతో సహా కూర్చి ప్రచురించారు. "మహాత్మా కబీర్" అనే కన్నడ సినిమాకూ, "బొమ్మలాట" అనే తెలుగు సినిమాకూ సంగీత దర్శకత్వం వహించారు.

"కళా జీవితానికీ సంసార జీవితానికీ సమన్వయం కష్టం. పిల్లల్ని చూసుకోవాలి. అందుకు నాకు నలుగురు ముసలమ్మలున్నారు. అలాగని పిల్లల్ని నిర్లక్ష్యం చేయలేదు. నాకు వంటరాదు. అటువైపు వెళ్ళలేదు. పిల్లల కోసం కొంత త్యాగం చేశాను. రత్నపాప కోసం కొన్నేళ్ళు అన్నీ మానేశాను. కానీ నా ప్రధాన జీవితం సంగీతమే. నా సంగీతానికి 70 యేళ్ల వయసు" అంటున్నారు అనసూయాదేవి.

Anasuya Devi. *"Travelling as a child through Pithapuram and Kakinada in East Godavari in a bullock cart I used to hear people sing at work in the surrounding fields. They sang while planting, weeding and harvesting. I heard the boat songs near Upputeru. I listened eagerly and sang them to myself. Over and over again".*

Not only did ten year old Anasuya sing these songs to herself she decided that the whole of Andhra should hear this music. Daughter of Vijamuri Venkataratnamma and V.V.L. Narasimha Rao, Anasuya Devi learnt classical music from the age of five, and switched very early to folk music encouraged by her mother. She sang "Ayyo Koyyoda" for His Master's Voice record she was just eight years old.

She sang the songs of all the leading poets of the 1930s, poets who were setting new revolutionary trends in Telugu poetry both in style and content. There was no accepted tradition of rendering folk songs at concerts. Folk music, which had wide spread popularity had no legitimacy in the eyes of the classic music pandits. It is to Anasuya Devi's singular credit that she brought respectability and acceptance to folk music in a hostile environment. Very soon no concert was complete without a piece by Anasuya and her sister Sita.

In 1938, she introduced folk music to Akashavani, Madras. Through her performances, records and cassettes, every home in Andhra reverberated with this music. Her music flew across the borders of the country pouring over Britain, France and the United States.

Anasuya Devi served as music director in Akashavani, Madras, member, Sangeet Natak Academy and was a member of the Theatre Arts Section of the Board of Studies of Andhra University. She was awarded the title of "Kalaprapurna" and an honorary doctorate by the Andhra University. Anasuya Devi was awarded the "Kala Saraswati" by the Andhra Pradesh Sangeet Natak Academy and the "Grihalakshmi Swarnakankanam". She also was awarded the title "Queen of Folk Music" at a concert in Paris.

She has written and published a series of books on folk songs, wedding songs, traditional songs and festival songs, which she has set to music. She was music director for the films **Mahatma Kabir** (Kannada) and **Bommalaata** (Telugu). *"It is difficult to balance a life of art and family life. But music is the meaning of my life. My music is seventy years".*

ANASUYA DEVI
(1920)





బ్రిజ్‌రాణీ గౌడ్. నిజాం పరిపాలనకు ఎదురునిల్చి పోరాడిన తెలంగాణా వీరవనితలలో బ్రిజ్‌రాణీ గౌడ్ ఒకరు. సంపన్న కుటుంబంలో జన్మించినా సంపదలు ఆమెనాకర్షించలేదు. అసూర్యంపశ్యలా జీవితం గడిపేందుకు ఆమె మనస్సంగీకరించలేదు. ఇంటి గోడలు దాటి దేశ స్వాతంత్ర సమరంలోకి నడిచారు. హైదరాబాదులో పుట్టిన బ్రిజ్‌రాణీ మీద ఆమె చిన్నాన్న తుల్జాప్రసాద్ శ్రీ వాత్సవ ప్రభావం ఉంది. ఆయన ఆర్యసమాజంలో పనిచేసేవారు. ఐతే బ్రిజ్‌రాణీ ఆయన ఆధ్యాత్మిక మార్గంతోకూడా తృప్తిపడక దేశసేవ తన జీవితాశయంగా ఎంచుకుంది. నవజీవన్ మహిళా మండలి బ్రిజ్‌రాణీ దేశసేవా కార్యక్రమాలకు తలుపులు తెరిచింది. అక్కడ ఆమెకు ప్రేమలతా మహేందర్, యశోదాబెన్ వంటి వామపక్ష భావాలుగల స్త్రీలతో స్నేహం కలిసింది. నవజీవన్ మహిళామండలిలోని సేవా కార్యక్రమాలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగమయ్యారు.

ఆరోజుల్లోనే ప్రముఖ కమ్యూనిస్టు నాయకురాలు అరుణ అసఫాలి ప్రసంగం విని ఉత్తేజితురాలై కమ్యూనిస్టు ఉద్యమంలో కాలుమోపారు. భువనగిరిలో, ఖమ్మంలో జరిగిన ఆంధ్ర మహిళా సభ సమావేశాలలో ఆమెలో కమ్యూనిస్టు భావాలు స్థిరపడ్డాయి. నలభయ్యవ దశాబ్దంలో బ్రిటిష్ సైన్యాలొకపక్కా, నిజాం సైన్యాలు మరొకపక్కా తెలంగాణా ప్రాంతమంతా మారణకాండ సాగిస్తున్న రోజులలో ప్రజలు తిరుగుబాటు చేశారు. తిరగబడ్డ ప్రజలను సైన్యాలు పైశాచికంగా హింసిస్తుంటే పెద్దయెత్తున హైదరాబాదుకు తరలివచ్చారు. వారికి సేవచేసి కావలసిన సదుపాయాలు కల్పించి వసతి చూపించే బాధ్యత బ్రిజ్‌రాణి స్వీకరించారు.

దేశం స్వతంత్రమయ్యాక నైజాంను భారతదేశంలో విలీనం చేయటానికి నిజాం తిరస్కరించాడు. రజాకార్ సైన్యాలు తెలంగాణాలో విచ్చలవిడిగా మారణకాండ సాగిస్తున్నాయి. కమ్యూనిస్టుపార్టీ రైతాంగాన్ని కూడగట్టి సాయుధ పోరాటానికి సిద్ధమయింది. అలాంటి నిర్బంధ పూరిత వాతావరణంలో 1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన బ్రిజ్‌రాణి భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసులకు దొరకకుండా తప్పించుకున్నారు. పోలీసులు చిన్నాన్న తుల్జాప్రసాద్‌ను అరెస్టు చేసి బ్రిజ్‌రాణి ఎక్కడుందో చెప్పమని చిత్రహింసలు పెట్టారు. రెండు రోజులలోనే బ్రిజ్‌రాణి నగరంలోని ధూల్‌పేటలో మళ్ళీ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ధూల్‌పేట, బేగంబజార్లు "స్వతంత్రభారత్‌కి జై" అంటూ స్త్రీలు చేసిన నినాదాలతో మారుమోగాయి. స్త్రీలు బ్రిజ్‌రాణి నాయకత్వంలో జాతీయ పతాకాలతో ఊరేగింపుగా బేగం బజారు వచ్చి, అక్కడ అడ్డుపడిన పోలీసులతో తలపడ్డారు. పోలీసులు బ్రిజ్‌రాణిని విపరీతంగా కొట్టి జైల్లో పెట్టారు. తెలంగాణా

GOUR
1920



పోరాటకాలంలో జైలుశిక్ష అనుభవించిన తొలిమహిళ బ్రిజ్‌రాణి.

జైలునుంచి విడుదలయ్యాక కమ్యూనిస్టు పార్టీ ఆదేశంతో ఆమె అజ్ఞాతవాసానికి వెళ్ళారు. అక్కడ, రాజ్ బహదూర్‌గౌడ్, మక్దుం మొహియుద్దీన్ మొదలైన నాయకులతో కలిసి పనిచేశారు. పార్టీ ఆదేశం మేరకు రాజ్‌బహదూర్ గౌడ్‌ని వివాహం చేసుకున్నారు. ఉద్యమంలో పూర్తికాలం పనిచేశారు.

విశాలాంధ్ర ఏర్పడ్డాక, కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాట విరమణ చేసిన తర్వాత బ్రిజ్‌రాణి తన ఉత్సాహాన్ని, కార్యదక్షతనూ నీరసింపజేసుకోకుండా స్వచ్ఛంద సేవలోకి వచ్చారు. గుడిసెవాసుల సంక్షేమ సంఘాలు స్థాపించి పేదలకు ఇళ్ళ స్థలాలు సాధించటంలో ముందు నిలబడి పని చేశారు. స్త్రీలకు వృత్తివిద్యలలో శిక్షణ ఇప్పించారు. 1972లో ఆంధ్రమహిళా సమాఖ్యలో భాగమై, 1975లో జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో జరిగిన ప్రజాతంత్ర మహిళా సమాఖ్య అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. రష్యా, బల్గేరియా, మంగోలియా దేశ ప్రభుత్వాల ఆహ్వానంతో ఆయా దేశాలకు వెళ్ళారు. 1980-82 సంవత్సరాలలో ఆంధ్రమహిళా సమాఖ్యకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రస్తుతం సూర్యనగర్ హవుసింగ్ కోపరేటివ్ సొసైటీని నడిపిస్తూ ఇప్పటికీ సమాజంతో ఒక సజీవ సంబంధంతోనే ఉన్నారు.

Brijrani Gour is one of the heroines of Telangana who fought against the Nizam's rule. Although she came from a wealthy family, she was unwilling to live in seclusion and crossed her threshold to plunge into the Freedom Struggle. She was influenced by her uncle Tulja Prasad Srivastav an Arya Samaj member. Brijrani however was not satisfied with his spiritual path and chose to devote herself to serving her country. She knew Premalatha Mahendra and Yashoda Ben, both leftists. She became part of the social service and cultural programmes of the *Navjeevan Mahila Mandal*. It was during this period that she heard the Communist leader Aruna Asaf Ali speak.

Inspired by Aruna she joined the Communist Movement. With the Bhongir and Khammam Conferences her Communist leanings grew stronger. When people, crushed between the British army on one side and the Nizam's army on the other, fled in large numbers to Hyderabad, Brijrani tended and cared for them.

After Independence with the Nizam's refusal to join the Indian Union and the Police Action that ravaged the Telangana countryside, the Communist Party organised the peasantry for armed struggle. At a time when repression was high, Brijrani hoisted the Indian National Flag on 15 August 1947 and escaped being caught by the police. The police arrested her Uncle Tulja Prasad and tortured him to find out where Brijrani was. Within two days Brijrani hoisted the flag again in Dhoolpet and the whole of Dhoolpet and Begum Bazar echoed with the women shouting the slogan, "Swatantra Bharat Ki Jai". Brijrani was beaten brutally and put in jail. Brijrani was the first woman to be arrested during the Telangana Struggle.

On her release she went underground on the advice of the Communist Party. There she worked with Raj Bahadur Gour and Maqdoom Mohiuddin. She married Raj Bahadur Gour on the instructions of the party and worked full time in the movement.

After Visalandhra was formed and the Communist Party withdrew its armed struggle, Brijrani did not lose her enthusiasm or energy but turned it to voluntary work. She set up welfare sanghas in the slums and secured house sites for the poor. She set up vocational training centres for women, became a member of the *Andhra Mahila Samakhya* in 1972 and attended the International Conference of the Democratic Women's Association held in the German Democratic Republic. She visited the Soviet Union, Bulgaria and Mongolia at the invitation of those governments. She was President of *Andhra Mahila Samakhya* from 1980 to 1982. She is currently running the Suryanagar Housing Society and likes to keeps in touch with current issues.

కొండపల్లి కోటేశ్వరమ్మ చిన్నతనంలో జాతీయోద్యమం వైపు ఆకర్షితురాలైన కొండపల్లి కోటేశ్వరమ్మ బాలవితంతువు. కృష్ణాజిల్లా పామర్రు గ్రామంలోని రైతు కుటుంబానికి చెందినవారు. అరుమళ్ళ అంజమ్మ, సుబ్బారెడ్డి తల్లిదండ్రులు.

ఆంధ్రదేశ పర్యటనలో పామర్రు గ్రామానికొచ్చిన గాంధీజీకి తన వంటి మీద నగలు తీసివ్వటంతో మొదలుపెట్టి, తనూ, తన కుటుంబమూ కమ్యూనిస్టు ఉద్యమంలో భాగమయ్యేంత వరకూ కోటేశ్వరమ్మగారి జీవితయాత్ర సాగింది. జాతీయోద్యమంలో భాగంగా ఖద్దరు ప్రచారం, విదేశీ వస్తు బహిష్కరణ, కల్లుమానమనే ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు.

1938లో కమ్యూనిస్టు పార్టీ చొరవతో ఆ ఆశయాలు గల కొండపల్లి సీతారామయ్యతోఆమె వివాహం జరిగింది. 1939-42 మధ్య కమ్యూనిస్టు పార్టీ రహస్యంగా నడుపుతున్న "స్వతంత్ర భారతి" పత్రిక సైక్లోస్టయిల్ కాపీలు తీసివ్వటం నుంచి, గ్రామాలలోకి వెళ్ళి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేవరకూ ఎన్నో కార్యక్రమాలలో భాగమయ్యారు. కృష్ణ కాలువ తవ్వకాలలో భాగమై వేలాదిగా వచ్చిన రైతుకూలీలను ఉత్సాహపరుస్తూ పాటలు పాడారు. "కన్యాశుల్కం" నాటకంలో బుచ్చమ్మగా నటించి ప్రశంసలు పొందారు. బెంగాల్ కరువు సమయంలో కరువు బాధితుల సహాయార్థం నాటకాలు వేశారు. తెలంగాణా రైతాంగ పోరాట కాలంలో అజ్ఞాత జీవితం గడిపి, పార్టీ నిర్దేశించిన పనులన్నీ చేశారు. "రహస్యోద్యమానికి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అవసరమైనారు. వీరుండటంవల్ల డెన్ను కుటుంబాలున్న ఇళ్ళుగా కనిపించి రహస్యోద్యమకారులకు రక్షణకవచంలా ఉపయోగపడ్డాయి. మా కుటుంబాన్ని ఆ విధంగా పని చేయటానికి పార్టీ తీసుకెళ్ళింది. రాష్ట్రేతర ప్రాంతాల్లో మా అమ్మగారినీ పిల్లలను ఒక డెన్‌లోనూ, నన్ను వేరే డెన్‌లోనూ వుంచారు. నేనూ, మా అమ్మగారూ డెన్‌లోని వారికి వండిపెట్టటమేకాక, బంగారాన్ని అమ్మి సొమ్ముగా మార్చటానికీ, ఆరోగ్యం చెడినవారికి సేవలు చేయటానికి, ఆయుధాలను చేరవేయటానికీ సహాయపడ్డాము. రహస్యోద్యమంలో పనిచేసే స్త్రీలకు పసిపిల్లలుంటే ప్రతిబంధకమని నన్ను గర్భస్రావం చేయించుకోమంటే డాక్టరు, వైద్యసౌకర్యం బొత్తిగా లేనిచోట నాటుమందులతో గర్భస్రావం చేయించుకుని అనారోగ్యానికి గురయ్యాను." అన్నారు కోటేశ్వరమ్మ.

కమ్యూనిస్టుపార్టీ సాయుధ పోరాటాన్ని విరమించిన తర్వాత ఆమె మహిళా సంఘంలో పనిచేశారు. వివాహజీవితంలో రేగిన కలతలవల్ల ఆర్థికంగా స్వతంత్రురాలు కావాలనుకుని ఆంధ్రమహిళా సభలో చేరి చదువుకున్నారు. కాకినాడ మహిళా పాలిటెక్నిక్ కళాశాల హాస్టలులో పనిచేస్తూ కథలు, కవితలూ రాశారు. "మా అమ్మగారిచ్చిన గుండె నిబ్బరం, పుచ్చలపల్లి సుందరయ్యగారి మాటలూ నా చూపులను మలిచాయి. అమరుల త్యాగాలు నా మొదటి రచనకు ప్రేరణ అయ్యాయి" అనే కోటేశ్వరమ్మ ప్రస్తుతం హైదరాబాదులో చంద్ర రాజేశ్వరరావు పేరుమీద నిర్మించబడ్డ వృద్ధాశ్రమంలో ఉన్నారు.

Kondapalli Koteswaramma drawn to the Freedom Struggle at an early age, was a child widow. She hailed from a farmer's family in Pamarru village in Krishna District, her parents being Arumalla Anjamma and Subba Reddy.

Beginning with her giving away her jewels to Gandhiji when he visited Pamarru, Koteswaramma's political journey took her into the communist movement. As part of the Nationalist Movement, she campaigned to popularise khaddar, boycott foreign goods and ban liquor.

In 1938, her interest in the ideals of the Communist Party led her into marriage with Kondapalli Seetharamaiah a member of the Party. From 1939 to 1942 she was busy with cyclostyling and circulating **Swatantra Bharathi**, the underground journal of the Community Party and carrying cultural programmes to villages to raise awareness among the rural poor.

She was part of the construction of the Krishna Canal, gladdening the hearts of thousands of peasants who flocked to dig while she sang her songs. She played the role of "Buchamma" in **Kanyasulkam** and won considerable acclaim for her performance. She raised funds for relief after the Bengal Famine by staging many plays.

She went underground during the Telangana Peasant Struggle and carried out the duties assigned to her by the party. *"Women, children and old people were important to an underground struggle. Their presence made the den appear like a family thus providing protection and cover to underground members. Our family was useful to the party in this. My mother and children were sent to one den and I was sent to another. Not only did we cook for the members of the den, we had to sell gold and convert it to cash, tend the sick, collect and distribute weapons. The Party believed that children were an obstacle to women working in dens. I was told to get an abortion and I had one without a doctor or any medical facility using some local medicines. My health suffered as a result".*

After the Communist Party called off the armed struggle she continued to work with mahila sanghas. As her marriage ran into trouble soon she decided to seek economic independence and studied in the *Andhra Mahila Sabha*, worked in the Kakinada Women's Polytechnic and supported herself.

She then turned to writing and she began to write stories and poetry. She feels that her mother's courage and Pucchalapalli Sundarayya's words helped her to see things clearly. The countless young martyrs in the movement provided the inspiration for her first writing.

Kondapalli Koteswaramma has now retired and lives quietly in a Senior Citizens' Home set up in Hyderabad in memory of her old friend and comrade Chandra Rajeshwar Rao.

KONDAPALLI KOTESWARAMMA
1920





గ్లాడిస్ లోబో బర్మాదేశస్థురాలు. ఆమె రంగూన్‌లో జన్మించారు. రంగూన్ మెడికల్ కాలేజీలో చదువుతున్నపుడు రెండవ ప్రపంచ యుద్ధం వచ్చింది. ఆ యుద్ధంలో జపాన్ దేశం బర్మామీద దాడిచేసింది. ఆ క్లిష్ట సమయంలో అనేకమంది బర్మాప్రజలు శరణార్థులుగా భారతదేశం వచ్చారు. వారిలో గ్లాడిస్ లోబో ఒకరు. మామూలుగా అయితే అది చదువు ఆగిపోవాల్సిన పరిస్థితే. కానీ లోబో ప్రతిభను, వైద్యవృత్తి పట్ల ఆమెకున్న ఆసక్తినీ, అంకిత భావాన్నీ గమనించిన బర్మాప్రభుత్వం ఆమెకు స్కాలర్‌షిప్ ఇచ్చి సహాయపడింది.

లోబో బొంబేలోని జి.యస్. మెడికల్ కాలేజీలో చదువు పూర్తి చేయ గలిగారు. స్కాలర్‌షిప్ తీసుకుని చదువుకుంటే, కనీసం ఐదు సంవత్సరాలు బర్మాలో పనిచెయ్యాలనే నిబంధన ఉండటంతో డాక్టర్ లోబో బర్మా వెళ్ళిపోయారు. కొద్దికాలంలో రెండవ ప్రపంచయుద్ధం ఆగిపోయింది. 1950వ సంవత్సరంలో బర్మా ప్రభుత్వంతో చేసిన ఒప్పందం తీరిపోవటంతో డాక్టర్ లోబో బొంబాయి వచ్చారు. అక్కడ గైనకాలజి అండ్ ఆబ్‌స్టెట్రిక్స్‌లో యమ్.డి. చేశారు. ఆ తర్వాత ఆరునెలలపాటు బళ్ళారి మిషనరీ హాస్పిటల్‌లో పనిచేశారు.

గుంటూరులో జీసస్ మేరీ జోసఫ్ సొసైటీ వారిచేత నిర్వహించబడుతున్న సెయింట్ జోసఫ్స్ ఆసుపత్రిలో పనిచేసి పదవీ విరమణ చేయబోతున్న మేరీగ్లోరీ, డాక్టర్ లోబోను అక్కడ పూర్తికాలపు గైనకాలజీ కన్సల్టెంట్‌గా పనిచేయమని కోరారు. 1956వ సంవత్సరంలో గుంటూరు సెయింట్ జోసెఫ్స్ ఆసుపత్రిలో చేరిన డాక్టర్ లోబో ఇప్పుడు కూడా ఆ ఆసుపత్రిలోనే పనిచేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలపాటు తన వృత్తిలో మహిళలకు సేవ చేయటం తప్ప ఆమె మరి దేనినీ పట్టించుకోలేదు. ఆస్పత్రే సర్వస్వంగా ఆమె ఆ వృత్తికి అంకితమయ్యారు. నలభైఐదు మంది మహిళా డాక్టర్లకు పూర్తి శిక్షణ ఇచ్చారు. ఆ డాక్టర్లు కూడా స్త్రీలకూ పిల్లలకూ సేవచేస్తూ



GLADYS LOBO (1921)

ఉన్నారన్న సంతోషమే తనకు అన్నిటికన్నా విలువైనదని అంటారు డాక్టర్ లోబో.

స్త్రీలకు ప్రసవసమయంలో కావలసిన వైద్యం అందించటం, తల్లీ పిల్లలు సురక్షితంగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవటం, వీటిలో ఎంతో ఆనందం, తృప్తీ వుంటాయనీ వాటిని ఎంతోకాలం పొందాననీ అంటున్న లోబో "నిజానికి ఇప్పుడు నాకంత సంతోషం లేదు. గుంటూరు పరిస్థితి మారిపోయింది. కొత్త శిశువు పుట్టినపుడు నాకనిపిస్తోంది మరో గూండాను సమాజంలోకి తెస్తున్నామని. అందులో గర్వపడ వలసిందేమీ లేదని" కూడా అనటంతో ఆమెకు గుంటూరు సాంఘిక రాజకీయ పరిస్థితుల మీద ఉన్న అవగాహన, గుంటూరు పట్టణం మీదున్న అభిమానం తెలుస్తున్నాయి.

తన దేశం కాదు, తను చదివిన ప్రదేశం కాదు, తనకు బొత్తిగా పరిచయం లేని సమాజంలోకి వచ్చి, వైద్యవృత్తిని పూర్తిగా సేవకే అంకితం చేసి, నిస్వార్థ జీవితం గడుపుతున్న వ్యక్తి డాక్టర్ లోబో.

Gladys Lobo was born in Rangoon. When Burma was attacked by Japan during the Second World War, Gladys, a medical student in Rangoon, came to India as a refugee with several of her compatriots. Normally that would have been the end of her medical education but, , impressed by her merit and commitment to medicine, the Burmese Government gave her a scholarship. Gladys completed her medicine in G. S. Medical College, Bombay and returned to Burma to serve for five years, fulfilling the precondition for the scholarship. In 1950, after her contract with the Burmese Government ended, Gladys Lobo returned to Bombay to do her M D in Obstetrics and Gynecology. She worked for six months in the Bellary Mission Hospital and moved to Guntur.

The consultant gynaecologist Dr. Mary Glory of St. Joseph's Hospital who was about to retire requested Dr. Lobo to take over as full time gynaecology consultant there. Dr. Lobo who joined the St. Joseph's Hospital in 1956 continues to work there. Beyond tending and healing the women who come to her she has no other interest. Totally dedicated to her work as a doctor she has trained forty-five women doctors and is proud of the fact that they are all serving the needs of women and children today.

Dr. Lobo derives satisfaction from caring for women and children, especially providing medical care to women during childbirth. Coming to an alien country and society Dr. Lobo has devoted herself to the service of the people and leads a life of sacrifice and dedication.



KANCHANAMALA
1921-1981

కాంచనమాల. చిత్తజల్లు కాంచనమాల తెనాలిలో పుట్టారు. ముప్ఫయ్యవ దశాబ్దంలో మద్రాసు వెళ్ళి సినిమాలలో నటించే ప్రయత్నాలు చేశారు. సి. పుల్లయ్యగారు తీసిన శ్రీ కృష్ణ తులాభారంలో చెలికత్తె వేషంతో నట జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత "విప్రనారాయణ", "మాలపిల్ల", "గృహలక్ష్మి", "వందేమాతరం", "మళ్ళీపెళ్ళి", "బాలనాగమ్మ" మొదలైన సినిమాలలో కథా నాయిక పాత్రలు ధరించారు.

ఆ రోజుల్లో గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న మొదటి నటి కాంచనమాల. ప్రముఖ కవులందరూ ఆమెను తమ కవితలలో ప్రస్తావించేవారు. శ్రీశ్రీ 'మహాప్రస్థానం'లో 'సంధ్యా సమస్యలు' అనే కవితలో 'రాక్సీలో నార్మాషేరర్, బ్రాడ్వేలో కాంచనమాలా' అంటూ రాశారు. 'ఖడ్గసృష్టి' లో 'మెడకు కాంచనమాలా' అంటూ అధివాస్తవికతా కవితలోనూ ప్రస్తావించారు. ఆరోజుల్లో కాలెండర్ల మీద ఆమె ఫోటో ముద్రిస్తే, జనం విరగబడి కొనేవారు. సినిమా తారలమీద మోజు అనేది ఆంధ్రదేశంలో కాంచనమాలతోనే ప్రారంభమైంది. కాంచనమాల కట్టిన చీరల డిజైన్‌ను 'కాంచనమాల చీరల'నే పేరుతో మార్కెట్‌లో పిలిచేవారు.

కాంచనమాల చిత్రాలన్నింటిలోనూ చెప్పుకోదగిన చిత్రం "మాలపిల్ల". గూడవల్లి రామబ్రహ్మంగారి దర్శకత్వంలో, చలంగారి సంభాషణలతో, వచ్చిన ఈ చిత్రంలో కాంచనమాల 'మాలపిల్ల'గా నటించారు. ఆ రోజులలో దేశమంతటా సాగుతున్న హరిజనోద్యమం, వర్ణాంతర వివాహోద్యమాల నేపధ్యంలో ఈ చిత్రం సాంఘిక ప్రయోజనం గల చిత్రంగా ప్రశంసలు పొందింది. మాలపిల్లగా కాంచనమాల మంచి నటన ప్రదర్శించారు.

డ్రీమ్‌గర్ల్‌గా, ఆంధ్రా గ్రెటాగార్బోగా పేరున్న కాంచనమాల స్వంత వ్యక్తిత్వం కూడా వున్న మనిషవటంతో ఆ రంగంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. వాసన్ అనే నిర్మాత కాంచనమాల నుంచి, ఆయన సినిమాలలో నటించే సమయంలో ఆమె ఇతర నిర్మాణ సంస్థలలో నటించ కూడదనే ఒప్పందాన్ని చేసుకున్నాడు. ఆయన నిర్మించిన 'బాలనాగమ్మ' సినిమా వూహించని విజయాన్ని పొందేసరికి కాంచనమాల మీద ఇతర నిర్మాతల ఒత్తిడి పెరిగింది. ఆ ఒప్పందం రద్దుకు వాసన్ అంగీకరించక పోవటంతో కాంచనమాల అతని మీద కోర్టులో కేసు పెట్టారు. నిర్మాత మీద కేసు పెట్టటమనేది సినిమారంగంలో ఎవరూ సాహసించని విషయం. ఇతర నిర్మాతలకూ నచ్చని విషయం. కోర్టులో కేసు నడుస్తుండగా జరిగిన సంఘటనలతో ఆమె మానసిక స్థిమితాన్ని కోల్పోయారు. దానితో ఆమె సినిమా జీవితానికి తెరపడింది. చాలా సంవత్సరాల తర్వాత 'నర్తనశాల' చిత్రంలో ఒక చిన్న పాత్రలో కనిపించారు. శారీరక మానసిక అనారోగ్యాలతో మద్రాసులో మరణించారు.

Kanchanamala. Chittajallu Kanchanamala was born in Tenali and grew up there. In the 1930s she went to Madras to try and get into films. She began her film career with the role of a maid in Pulla Reddy's **Sri Krishna Tulabharam.** This was followed by a series of roles as heroine in films like **Vipra Narayana, Mala Pilla, Grihalakshmi, Vandemataram, Malli Pelli** and **Balanagamma** to name a few.

Kanchanamala was the first actress to be called glamourous. Leading poets referred to her in their poems. Sri Sri began one of his poems "Sandhya Samasyalu" in **Maha Prasthanam** saying "Roxy Lo Norma Shearer Broadway Lo Kanchanamala" [Norma Shearer in Roxy, Kanchanamala in Broadway]. He also refers to her in his anthology **Khadgasrushti.** Her picture on calenders was the rage in Madras. The saris she wore bore the trademark Kanchanamala Saris.

Her most remarkable role was as heroine in **Mala Pilla** directed by Gudavalli Ramabrahmam with dialogues by Chalam. At a time when movements against untouchability and movements for intercaste marriages were sweeping the country this film was acclaimed as one of great social relevance.

With the success of **Mala Pilla**, however, the dream girl of Telugu cinema, the Greta Garbo of Indian films faced a crisis, professionally. The producer S.S. Vasan, made her sign a contract that she would not act in other productions while she was acting in his films. When **Balanagamma** became an unprecedented hit, and other producers began to pursue Kanchanamala, she sought to terminate her contract with Vasan, by taking him to court. The legal action and the outrage it generated in the film world took its toll on her mentally and physically, drawing a curtain on her acting career. After many years she made a brief appearance in **Narthanasala.** She never recovered from the trauma, finally succumbing to it in 1981.

Srirajyam Sinha

(1923)



శ్రీరాజ్యం సిన్హా. ఈమె కృష్ణాజిల్లాకు చెందినవారు. చిన్నతనంలోనే వామపక్ష భావాలవైపు ఆకర్షితురాలయ్యారు. స్టేట్ స్టూడెంట్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికై అందులో తలమునకలుగా పనిచేయటంతో, తలిదండ్రులు ఆందోళన పడి, ఆమెను ఆంధ్రదేశం నుంచి దూరంగా పంపటమొక్కటే మార్గమనుకున్నారు. వెంటనే ఆమెను శాంతినికేతన్ పంపారు. రవీంద్రనాధ టాగూర్ గురుత్వంలో నడిచిన ఆ విద్యాలయం నుంచి ఆమె పట్టభద్రురాలయ్యారు.

1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో రాజ్యంసిన్హా పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో పనిచేసిన వారిలో కొందరు సోషలిస్టు సిద్ధాంతాలతో ఆకర్షితులయ్యారు. శ్రీ రాజ్యం కూడా ఆ కోవలోకే వస్తారు. జయప్రకాష్ నారాయణ నాయకత్వంలో పనిచేశారామె. అప్పటినుంచీ స్త్రీలను ఉద్యమాలలోకి సమీకరించటం, స్త్రీల కోసం పనిచేయటం శ్రీ రాజ్యం రోజు వారీ కార్యక్రమాలయ్యాయి. 1946వ సంవత్సరంలో మద్రాసులో, ఆంధ్ర కాంగ్రెస్ మహిళల రాజకీయ పాఠశాలను ఏర్పరచి కార్యదర్శిగా పనిచేశారు. "నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్" ఆంధ్ర శాఖకు అధ్యక్షురాలిగా అనేక సంవత్సరాలు పనిచేశారు.

రాజ్యం సిన్హాకు చిన్నతనం నుంచీ రచన చేయటంలో ఆసక్తి ఉంది. అనేక విషయాల గురించి ఎన్నో విశ్లేషణాత్మక వ్యాసాలు రాశారు. ఆకాశవాణి మద్రాసు, విజయవాడ కేంద్రాలు ఆమె ప్రసంగాల నెన్నింటినో ప్రసారం చేశాయి. మద్రాసు నుంచి ప్రచురించబడే 'మాతృభూమి' పత్రికకు రాజ్యం సిన్హా కొంత కాలం సహాయ సంపాదకురాలిగా పనిచేశారు. ఆ తర్వాత సంపాదకురాలయ్యారు. ఆమె సంపాదకత్వంలో తయారైన ప్రత్యేక సంచికలో, క్విట్ ఇండియా ఉద్యమం గురించి తెలుగులో ఆమె రాసిన వ్యాసం, జాతీయోద్యమం గురించి తెలుగులో వచ్చిన వ్యాసాలలో ఎన్నదగినది.

1949వ సంవత్సరంలో "ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్" కృష్ణాజిల్లా శాఖకు అధ్యక్షురాలుగా పనిచేశారు. ఆమె మంచి ఉపన్యాసకురాలు కూడా. 1952 సాధారణ ఎన్నికలలో విజయవాడ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆమె క్రియాశీలక రాజకీయాల జోలికి పోకుండా ప్రభుత్వోద్యోగిగా స్థిరపడ్డారు.

1955లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ప్లాన్ అండ్ పబ్లిసిటీ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టరుగా మొదలుపెట్టి సమాచార పౌర సంబంధాల శాఖకు డైరెక్టర్ వరకూ పదోన్నతి పొందారు. భారతదేశంలో సమాచార శాఖకు డైరెక్టరుగా ఉన్న మొదటి మహిళ శ్రీరాజ్యం సిన్హా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో స్త్రీ సంక్షేమ శాఖ డైరెక్టరుగానూ, చలనచిత్ర అభివృద్ధి సంస్థకు మానేజింగ్ డైరెక్టర్‌గానూ పనిచేశారు. భారత ప్రభుత్వంలో ఆమె ఆకాశవాణి న్యూస్ ఎడిటర్‌గానూ, పబ్లికేషన్స్ డివిజన్‌లో ఎడిటర్‌గానూ, సమాచార ప్రసారశాఖలోనూ పనిచేశారు. 1978వ సంవత్సరం వరకూ అనేక శాఖలలో బాధ్యతాయుతమైన స్థానాలలో పనిచేసి పదవీ విరమణ చేశారు.

ఆమె రష్యా, జర్మనీ, మంగోలియా దేశాలలో పర్యటించి, అక్కడి సంస్కృతి గురించీ, స్త్రీల గురించీ పుస్తకాలు రాసి ప్రచురించారు. "సోవియట్ స్త్రీలు" "జి.డి.ఆర్ లో నవతరం స్త్రీలు" "మంగోలియాలో స్త్రీలు – పిల్లలు" అనేవి రాజ్యంసిన్హా విదేశీ పర్యటన అనుభవాలతో కూడిన రచనలు. ఈమె తన భర్త విజయకుమార్ సిన్హా జీవితం గురించి "విజయకుమార్ సిన్హా ఎ రెవల్యూషనరీ క్రెస్ట్ ఫర్ శాక్రిఫైజ్" అనే పుస్తకం రాశారు. 1993లో ఈ పుస్తకాన్ని భారతీయ విద్యాభవన్, బొంబాయి వారు ప్రచురించారు.

Srirajyam Sinha hails from Krishna District. Drawn to left politics at an early age she worked hard as Secretary of the State Student Congress. Alarmed at her political activity her parents decided to send her away to Shanti Niketan far from Andhra from where she graduated.

In 1942 Srirajyam Sinha joined the Quit India Movement. Like many others she was drawn to Socialist thought and worked with Jayaprakash Narayan. Srirajyam's daily work was to mobilise women for the movement and work on women's issues. In 1946 she was Secretary of the *Andhra Congress Women's Political College* in Madras. She worked as President of the Andhra Chapter of *National Federation of Indian Women*. In 1949 she was President of the Krishna District Chapter of the *All India Women's Conference*. A good speaker she contested the General Election as a Congress candidate in 1952 and was defeated.

With that she retired from active politics and chose government service. In 1955 she joined the Andhra Pradesh Plan and Publicity Division as Assistant Director and rose to the position of Director of Information and Public Relations. Srirajyam Sinha is the first woman in India to reach the position of a Director of Information. She was Director of the Andhra Pradesh Women's Welfare Department, Managing Director of Film Development Corporation, News Editor for Akashavani and Editor of the Publications Division of the Government of India. Her talks were broadcast frequently by in Akashavani, Madras and Vijayawada stations. She retired in 1978.

Srirajyam Sinha likes writing and has written several analytical essays on current issues. She was assistant editor of **Matrubhumi** a magazine published from Madras for many years before she became editor. Her article on the Quit India Movement published in the special edition of **Matrubhumi** is one of the finest pieces of writing, in Telugu, on the Nationalist Movement. She toured the Soviet Union, Germany and Mongolia and published books on the status of women in those countries. She has also written the biography of her late husband, Bijoy Kumar Sinha.

SEETA DEVI

1924



"ఆ రోజుల్లో మేం పాడుతుంటే ఎంత జనం వచ్చేవారో. మేం పాడని వూరులేదు. సభలేదు. మీటింగు లేదు."

వింజమూరి సీతాదేవి ఐదవయేటనే అక్కయ్య అనసూయతో కలిసి 'అయ్యో కొయ్యోద' పాట గ్రామఫోను రికార్డు కోసం పాడారు. శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నా ఆమె మనసంతా జానపదం వైపే వుండేది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సంగీతంలో పట్టభద్రురాలవుతూ, ఆంధ్రదేశమంతా జానపద గీతాలనూ, భావగీతాలనూ పాడుతుండేవారు. 'ఆంధ్రదేశంలో జానపద సంగీతం' అనే అంశాన్ని తీసుకుని మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి సంగీత కళానిధి ప్రొఫెసర్ సాంబమూర్తిగారి వద్ద పరిశోధన ప్రారంభించి 1952వ సంవత్సరానికి యమ్.లిట్ చేశారు. ఈమె గురువు సంగీత సామ్రాట్ మునుగంటి వెంకటరావు. 1938 నుంచీ రేడియోలో పాడుతున్నా వుద్యోగినిగా 1963లో మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో చేరారు. దక్షిణభారతదేశంలో జానపద సంగీతానికి సంబంధించిన తొలిమహిళా ప్రొడ్యూసర్ వింజమూరి సీతాదేవి. 1965లో ఆకాశవాణి హైదరాబాదు కేంద్రానికి వచ్చి పదవీ విరమణ వరకూ వున్నారు.

పరిశోధనలో, ఉద్యోగంలో భాగంగా ఆంధ్రదేశమంతా తిరిగి అమూల్యమైన జానపద పాటలు సేకరించి, పదిలపరచి, పాడి, ప్రచారం చేశారు. జానపద పాటలలోని యాస యేమాత్రం పోకుండా పాడేవారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతపు జానపద పాటలను శ్రద్ధగా వెతికి, అర్థంకాని మాటలను సాహితీ మిత్రులను అడిగి తెలుసుకుని పాడేవారు. ఆ రకంగా తెలంగాణా జానపద పాటలకు గౌరవం తీసుకొచ్చారీమె. ఆ గీతాలపై పట్టు వుండటం వల్లనే తెలంగాణా రైతాంగ పోరాట నేపథ్యంలో నిర్మించిన 'మాభూమి' చిత్రానికి సంగీత దర్శకులుగా వున్నారు. బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ తెలుగులో దర్శకత్వం వహించిన 'ఒకవూరి కథ' చిత్రానికి కూడా ఈమె జానపద బాణీలను సమకూర్చారు.

వింజమూరి సీతాదేవికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి 'సంగీత కళాప్రపూర్ణ' బిరుదు నిచ్చారు. గృహలక్ష్మి స్వర్ణకంకణం అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లలిత కళల విభాగంలో కమిటీ సభ్యులుగా, జానపద సాహిత్య పరిషత్ సభ్యులుగా వున్నారు.

ప్రాంతీయ జానపద సాహిత్యం గురించి జాతీయ కార్యక్రమాలు తయారు చేశారు. 'ఆంధ్రప్రదేశ్‌లో జానపద సంగీతం' అనే పరిశోధనా గ్రంథాన్ని రాశారు. ఆంగ్లంలో రాసిన ఈ పుస్తకాన్ని సంగీత నాటక ఎకాడమి ప్రచురించింది. 'లాలీ-తాలి', 'పండుగలు-పబ్బాలు', 'భక్తి-ముక్తి', 'ప్రేమ-విరహం', 'కర్షక-కార్మిక', 'హాస్యం-వినోదం', 'కదంబమాల' అనే పాటల పుస్తకాలు ప్రచురించారు. ఈ పుస్తకాల నుంచి యెంచుకున్న పాటలు పాడి క్యాసెట్లు విడుదల చేశారు. సీతాదేవికి నాటకానుభవం కూడా వుంది. డబ్బింగ్, ప్లేబాక్‌లతోనూ ఔత్సాహిక పరిచయం వుంది.

Vinjamuri Seeta Devi who recorded her first song "Ayyo Koyyoda" at the age of five along with her sister Anasuya Devi remembers how people flocked to hear them sing at meetings and concerts in every town. Although she was trained in classical music her heart was drawn to folk music.

A post graduate in Music from Andhra University, she toured Andhra singing folk songs and lyrics. She worked under Professor Sambamurthi and did extensive research on the folk music of Andhra and was awarded an M.Litt. in 1952. Her guru was Sangeet Samrat Munuganti Venkat Rao. Singing as a radio artiste since 1938, she joined Akashavani, Madras as an employee in 1963. Vinjamuri Seeta Devi has the distinction of being the first music woman producer in All India Radio from the South. She moved to Akashavani, Hyderabad in 1965 and worked there till her retirement.

As part of her research Seeta Devi travelled across the whole of Andhra Pradesh collecting folk songs, systematically documenting and preserving them before singing them and rousing popular interest in them. She was scrupulous about capturing the dialect and meaning accurately. She brought recognition to the folk music of Telangana through her painstaking efforts.

It was this expertise that made her the music director for the film **Ma Bhoomi** which is set during the Telangana Peasant Struggle. She composed some of the folk tunes for Mrinal Sen's Telugu film **Oka Oori Katha.**

The Andhra Pradesh Sangeet Natak Academy and the Andhra Pradesh State Government together conferred on Seeta Devi the title of "Sangeeta Kalaprapurna". She also received the "Grihalakshmi Swarnakankanam".

A member of the Osmania University Performing Fine Arts Department and Janapada Sahitya Parishad, she has organised national events on regional folk music and literature. Her research work **Folk Music of Andhra** was published in English by the Sangeet Natak Academy. She has published several anthologies of songs for various occasions and has also released cassettes of selections of songs from these books. A woman of considerable capacity, Seeta Devi has also some experience in acting and has taken an active interest in the techniques of playback and dubbing.



MALLADI
SUBBAMMA
(1924)

మల్లాది సుబ్బమ్మ. వర్తమాన సమాజంలో స్త్రీల హక్కుల గురించీ, స్త్రీ స్వేచ్ఛ గురించీ మాట్లాడేటపుడు మల్లాది సుబ్బమ్మ పేరు గుర్తురానివారుండరు. మల్లాది సుబ్బమ్మ ఒక సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి తన పదవయేట మరొక సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి కోడలుగా వెళ్ళారు.

"మా చిన్నతనంలో స్త్రీలంటే కేవలం యింటికి, పిల్లలకూ, భర్తకూ సేవచేసేవారని నమ్మి ఆమెను అలా తీర్చిదిద్దేవారు. ఆ భావదాస్యంతో పెరిగిన నేను ముప్పైఆరు యేళ్ళదాకా కుటుంబభారం, పిల్లలపెంపకం, అత్తమామల సేవ, పూజలు, వ్రతాలతో టైమంతా వేస్టు చేసుకున్నాను. ఆ తర్వాత యేం పోగొట్టుకున్నానో గ్రహించిన నేను వ్యవస్థతో యెదురు తిరిగి మళ్ళీ చదువు ప్రారంభించి బి.ఏ దాకా చదివాను. స్త్రీలకు స్వేచ్ఛా సమానత్వాలు కావాలని గ్రహించి ఆ లక్ష్య సాధనకోసం మహిళోద్యమానికీ, స్త్రీ విమోచనకూ నా జీవితాన్ని అంకితం చేశాను." అంటున్న మల్లాది సుబ్బమ్మ దాదాపు నలభై సంవత్సరాలుగా పత్రికా సంపాదకురాలిగా, మహిళోద్యమ నాయకురాలిగా, సమాజంలోని మూఢాచారాలను వ్యతిరేకించే హేతువాదిగా అనేక రంగాలలో కృషి చేశారు.

1980లో ఆమె మహిళాభ్యుదయ సంస్థను స్థాపించారు. సభలు, సమావేశాలు, అధ్యయన శిబిరాలూ నిర్వహించి స్త్రీలలో చైతన్యం కలిగించటం, కుటుంబ హింసను వెలికితీసి దానిపై స్త్రీలలో ఒక అవగాహన కలిగించటం, దోషులను శిక్షింపజేయటం మొదలైనవి ఆ సంస్థ ప్రధానంగా చేసే పనులు. అభ్యుదయ వివాహ వేదిక స్థాపించి వితంతు వివాహాలూ, వర్ణాంతర వివాహాలూ మత ప్రమేయం లేకుండా జరిపిస్తున్నారు. కుటుంబ సలహా కేంద్రం నడుపుతూ భార్యాభర్తల మధ్య వచ్చే తగవులను రాజీ ద్వారానో, విడాకుల ద్వారానో పరిష్కరిస్తున్నారు. విడాకులు పొందిన స్త్రీలకు వృత్తివిద్య నేర్పడం, వుపాధి కల్పించటం వంటి పనులు కూడా ఈ సంస్థ చేస్తుంది. మహిళాభ్యుదయ సంస్థను ప్రభుత్వం వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూట్‌గా గుర్తించి, వరకట్న మరణాల గురించి ఈ సంస్థ చేసే ఆరోపణలకు ప్రాధాన్యతనిస్తూ ఆర్డరు జారీ చేసింది.

పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పి.యు.సి.యల్) ఆంధ్రప్రదేశ్ శాఖకు ఆమె అధ్యక్షురాలిగా పనిచేశారు. సంపూర్ణ మద్య నిషేధ సమితి ప్రారంభించి మద్యానికి వ్యతిరేకంగా మూడు సంవత్సరాల పాటు పోరాడారు. ఆమె రచయిత్రి కూడా. యాభైకి పైగా పుస్తకాలు రాశారు. స్త్రీల మీద మతాలు విధించే కట్టడుల గురించి రాసిన పుస్తకాలు బహుళ ప్రచారం పొందాయి. "పాతివ్రత్యం నుండి ఫెమినిజం దాకా" అనే పేరుతో తన ఆత్మకథను రాశారు. 1996వ సంవత్సరంలో 'నేషనల్ హ్యూమన్‌రైట్స్ అవార్డు' పొందారు. 'ఢిల్లీ తెలుగు అకాడమీ నేషనల్ అవార్డు', 'దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అవార్డు', 'త్రిపురనేని రామస్వామి అవార్డు', 'అంబేద్కరు అవార్డు' ఇట్లా అనేక పురస్కారాలూ, సన్మానాలూ పొందారు.

1980వ సంవత్సరంలో మల్లాది సుబ్బమ్మ ట్రస్టును స్థాపించి తన యావదాస్తినీ, ఇంటినీ, బంగారాన్నీ ఆ ట్రస్టుపేర రిజిష్టరు చేశారు. 2000 సంవత్సరంలో ఆమె తన పేరుమీద బాలికల కోసం వృత్తి విద్యా కళాశాలను ప్రారంభించారు.

"నేను చేసింది ఆవగింజంత. నా కొచ్చిన గౌరవాలు గుమ్మడికాయంత. అందువల్ల నేను సమాజానికి ఎంతో రుణపడి ఉన్నాను" అంటారామె.

Malladi Subbamma. A vociferous fighter for women's rights today, Malladi Subbamma was born in an orthodox brahmin family and married into another. "*When I was young we were moulded into believing that a woman's life was for the service of home, husband and children. Enslaved by that ideology I bore the burden of caring for my family, rearing my children, serving my parents- in- law, performing devotions and rituals wasting my time for thirty six years. Realising what I had lost I turned against this system and began to study again and graduated. I then dedicated myself to the movement for women's liberation working for women's freedom and equality*".

For forty years now Malladi Subbamma has been many things, editor of a magazine, a leader of the women's movement and a rationalist fighting the blind superstitions in society. In 1980 she created a Trust donating all her jewellery and property to it. The *Mahila Abhyudaya Samstha*, the institution she set up, raises awareness among women through meetings, conferences and seminars and to work on the issue of family violence. Subbamma established a *Progressive Marriage Forum*, which performs intercaste and inter religious marriages in a secular ceremony and set up a *Family Counselling Centre*, which helps couples to settle their dispute mutually or divorce as required. The centre provides vocational training and work for divorced women. The *Mahila Abhyudaya Samstha* has been recognised as a State Welfare Institute. In 2000, she set up a Vocational Training Institute for girls in her name. Malladi Subbamma has been the President of the Andhra Pradesh State Unit of the Peoples Union for Civil Liberties. She fought for three years for complete prohibition on the *Total Prohibition Committee*.

A prolific writer, she has written more than fifty books that deal with the way women are oppressed by religion. She has published her autobiography **Pativratyam Nundi Feminism Daka**. She has been given the "M.A. Thomas Human Rights Award" in 1996, the "Delhi Telugu Academy National Award", "Durgabai Deshmukh Award", "Tripuraneni Ramaswami Award" and the "Ambedkar Award. She muses, *"What I have done is equal to a grain of mustard but, the honours I have received are the size of a pumpkin. I am indebted to society"*.



జీనత్ సాజిదా. దక్కనీ సాహిత్యంలో విశేష కృషి చేసిన జీనత్ సాజిదా మెహఫిల్-ఎ-ఖవాతీన్ సభ్యులలో ముఖ్యులు. స్త్రీలను సృజనాత్మక రచనలు చేసేలా ప్రోత్సహించటం, ఆకట్టుకునే తన ఉపన్యాసాలతో యువతరాన్ని అభ్యుదయ భావాలవైపు నడిపించటం జీనత్‌కు ఇష్టమైన పనులు. ఆమె మక్దూం మొహియుద్దీన్‌తోనూ, హుస్సెయినీ షహిద్‌తోనూ కలిసి పనిచేశారు. స్త్రీల హక్కుల కోసం పోరాడాలనే ఆలోచన జీనత్ సాజిదాను నడిపించింది. ఆమె బురఖాను తీసివేసి ఉర్దూహాలులో స్త్రీపురుషులిద్దరూ శ్రోతలుగా ఉన్న సభలలో మాట్లాడారు. కేవలం లిఖిత సాహిత్యం కంటే, సంగీతం, నృత్యం కలిసినపుడు సాహిత్యం ప్రజల మనసులలో గాఢమైన ముద్రవేస్తుందనే ఆలోచనతో గజల్స్‌కి అనుగుణంగా ఆడపిల్లలతో నృత్యం చేయించేవారు. భూస్వామ్య సమాజపు అణచివేతను తీవ్రంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది జీనత్ సాజిదా.

జీనత్ సాజిదా రాయచూర్‌లోని పండిత కుటుంబంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ భాషా సాహిత్యాలలో ఎమ్.ఎ. చేశారు. ఆమె కథలు 'జలతరంగ్' అనే పేరుతో ప్రచురించబడ్డాయి. 1948లో ఉస్మానియా యూనివర్సిటీ ఉర్దూ విభాగంలో లెక్చరర్‌గా చేరారు. ఉర్దూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ హుస్సెయినీ షహిద్‌ని వివాహం చేసుకున్నారు. ఆమె ఉర్దూ, తెలుగు భాషలలో విశేషమైన కృషి, అధ్యయనమూ చేశారు. హైదరాబాదులో యాభై, అరవై దశాబ్దాలలో ఆమె ఉర్దూ ఉత్సవాల నిర్వహణలో పాలుపంచుకుంటూ, 'షామ్ ఏ గజల్' కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ, కవి సమ్మేళనాలు, ఉపన్యాసాలూ వంటి సాంస్కృతిక కార్యక్రమాలన్నిటికీ కేంద్రంగా నిలిచారు.

"తెలుగు ఆదాబ్‌కి తారీక్" అనే పేరుతో తెలుగు సాహిత్య చరిత్రను రాశారు. ఉర్దూ పాఠకుల తెలుగు సాహిత్య అధ్యయనానికి ఆ పుస్తకం ఒక మార్గాన్ని చూపింది. ఈ పుస్తక రచనలో ఆమె దేవులపల్లి రామానుజరావు సహాయం తీసుకున్నారు. దక్కనీ సాహిత్యం గురించి "కులియత్-ఏ-షాహి" "ఆలి అదిల్‌షా" అనే పుస్తకాలు రాశారు. ఈ పుస్తకాలు ప్రాచీన ఉర్దూ సాహిత్యాన్ని అర్థం చేసుకోవటానికి కావలసిన అవగాహనను కలిగిస్తాయి. "హైదరాబాద్‌కి అదీబే" అనే పేరుతో హైదరాబాదులోని



కవుల, రచయితల సాహిత్య కృషిని, రెండు సంపుటాలుగా తీసుకొచ్చారు. బాధ్యతతో ఎంతో పరిశ్రమ చేసి, భవిష్యత్ తరాల కోసం ఆమె చేసిన ఈ పని, ఉర్దూ సాహిత్య పరిశోధనకు ఎంతగానో ఉపకరిస్తుంది.

జీనత్ సాజిదా సృజనాత్మక రచయిత్రి, సాహితీ విమర్శకురాలు, మంచి అనువాదకురాలు. తెలుగు నవలలను ఉర్దూలోకి అనువాదం చేశారు. ఆమె కథలలో సామాన్య స్త్రీలు, తమ రాగద్వేషాలతో, మంచి చెడ్డలతో, జీవిత వాస్తవాలను పరిచయం చేస్తారు. ఆమె కథలు రాయటం మొదలుపెట్టినపుడు తోటి పురుష రచయితలు "ఆమె వంటింటిని ఒదిలేసి ఈ కాల్పనిక సాహిత్య రచనలోకి ఎందుకొచ్చింది?" అనుకునేవారు. తర్వాత వారంతా ఆమె సాహిత్యాన్ని అభిమానించారు. రేడియో కార్యక్రమాలలో ఆమె ఉర్దూకు చోటు సంపాదించారు. ఇప్పుడు కూడా బాలికల విద్యకోసం జీనత్ సాజిదా కృషి చేస్తూనే ఉన్నారు. మొజంజాహి బాలికా పాఠశాలకు ఆమె కార్యనిర్వాహక సభ్యులుగా ఉన్నారు.

Zeenat Sajida, an important member of the *Mehfil-e-Khawateen*, has done intensive work on Deccani literature. A progressive who strongly opposed feudal oppression, Zeenat Sajida encouraged women to turn to creative writing and directed the minds of youth towards progressive ideas. She has worked closely with writers like Maqdoom Mohiuddin and Hussaini Shaheed. Her firm belief that women should fight for their rights led her to remove her burqa and address a mixed audience in Urdu Hall. Believing that music and dance would create a stronger impression than written literature, Zeenat Sajida trained young girls to dance to ghazals.

Born in a scholar's family in Raichur, she took her Master's degree in Urdu literature from Osmania University. She started teaching in the Urdu department of Osmania University from 1948 and married Dr. Hussaini Shaheed the Principal of Urdu Arts College.

She has done considerable research in Urdu and Telugu. In the fifties and sixties she organised Urdu festivals, Sham-e-Ghazals, mushairas and lectures. She has earned a place for Urdu in radio programmes. Equally committed to the preservation of Urdu language and culture and the development of women and girls, Zeenat spends her time working for girls education and is actively involved in the Moazzamjahi Girls School.

She wrote a history of Telugu literature, **Telugu Adab ki Tariq**, which was the first of its kind in Urdu. She took the help of Devulapalli Ramanuja Rao for this work. On Deccani literature she wrote **Kuliath-e-Shahi** and **Ali Adil Shah**. These books are extremely useful for understanding ancient Urdu literature. She compiled a two-volume history of poets and writers in Urdu called **Hyderabad ki Adeebe**, a valuable resource for future generations that undertake research in Urdu literature.

Zeenat Sajida is a creative writer, literary critic and translator. She has translated Telugu novels into Urdu. Her stories deal with the everyday reality of women's lives and were published in a collection, **Jal Tarang**. When she first began to write, her male fellow writers commented, 'why has she given up her kitchen and entered this field of creative writing?' Gradually her perseverance and commitment won her critics over.

"నేను చిన్నప్పట్నుంచీ ఆడదాన్ననే ఫీలింగ్ లేకుండా పెరిగాను. అందుకే ఆ పద్దె అప్పజెప్పే వాళ్ళు. వాళ్ళకి కావలసినటువంటి టెక్నికల్ సామాన్లు కావాలన్నా చేసేదాన్ని. వాళ్ళు ఏ పని చెబితే ఆ పని ఒక సైనికురాలిగా చేసేదాన్ని. నాకు చిన్నప్పటి నుంచీ ఆడవాళ్ళు వేసుకునే జాకెట్లు అలవాటు లేదు. షర్టులు వేసుకునేదాన్ని. సాక్సులు, బూట్లు లేకుండా నడిచేదాన్ని కాదు. నాతస్యేటి కాదు. మహిళా సంఘంలో అట్లాగే వెళ్ళేదాన్ని. అప్పటియున్న శక్తి ఇప్పుడు లేదు. ఇప్పుడు ఏదైనా చెప్తే తెలుసుకోవాలని ఉంటుంది. కానీ అప్పుడు ఫలానాది చెప్పారంటే కళ్ళుమూసుకుని సాధించుకు రావటమే. కమ్యూనిస్టుల లక్షణమే అది."

మోటూరి ఉదయం చిన్నతనంనుంచీ ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి. కమ్యూనిస్టు పార్టీలో, తెలంగాణా రైతాంగ పోరాటంలో పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్న రోజులలో రకరకాల పనులుచేసి పార్టీకి తోడ్పడ్డారు. తెలంగాణానుంచి అజ్ఞాతవాసం కోసం వచ్చిన కామ్రేడ్లకు రక్షణగా వుండటం, అడవులలో దళాలకు కావలసిన మందులు యేర్పాటు చేయటం, మీటింగులు పెట్టి పార్టీకి విరాళాలు వసూలు చేయటం, పార్టీ కుటుంబాలకు అవసరమైన సహాయాలు చేయటం, వంటి పనులను ఒక చైతన్య ప్రవాహంలా కదిలి చేస్తుండేవారు. ఆంధ్ర మహిళా సంఘానికి జాయింట్ సెక్రటరిగా పనిచేసేవారు. ఆ సంఘం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలను చైతన్యపరిచే కార్యక్రమాలను తీసుకునేది. గ్రామీణ స్త్రీలకు చదువు నేర్పటం, పాటలు నేర్పటం, పోషక విలువలతో ఆహారాన్ని తినాలని చెప్పటం, స్త్రీలందరినీ కలిపి మీటింగు పెట్టటం, ఆటలు ఆడటం - ఒకటేమిటి గ్రామీణ స్త్రీల జీవితంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చేవారు.

ఆంధ్ర మహిళా సంఘం రాష్ట్ర కాన్ఫరెన్సు పెద్ద యెత్తున జరపాలనుకున్నప్పుడు ప్రభుత్వం దానిని నిషేధిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆ ఆర్డినెన్స్‌ను ధిక్కరించి ఐదువేలమంది కార్యకర్తలు ఆ సభకు తరలివచ్చేలా ప్రచారం నిర్వహించటంలో అగ్రశ్రేణి నాయకత్వం ఉదయానిదే. ఆ సందర్భంగా 144వ సెక్షన్ ధిక్కరించి టియర్ గ్యాస్‌నూ, లాఠీ దెబ్బలనూ ఎదుర్కొని అరెస్టయ్యారు. జైలులో కూడా ఉదయం ఎప్పుడూ ఏదో ఒక సంచలనం సృష్టిస్తూ, జైలు అధికారులనూ గార్డులనూ చికాకు పెడుతుండేవారు. ఆమె స్వభావం లోంచి అనివార్యంగా వచ్చే ఉత్సాహం, తోటి ఖైదీలకు అంటుకుని జైలు జీవితంలోని ఒంటరితనాన్నీ, బాధనూ తగ్గించేది.

ఈమె గొంతుకు ఖంగున మోగే శక్తి ఉండటంతో పాటలు పాడి ప్రచారాలు నిర్వహించేవారు. ఆమె తన గొంతు గురించి "ఉదయం నీవు పాడుతుంటే మైకెందుకే, ఎన్ని లక్షలమందున్నా అనేవారు, అంత గొంతుండేది." అని చెప్పారు. నాజర్ వద్ద బుర్రకథను నేర్చుకుని దళంగా ఏర్పడ్డారు. తెనాలిలో అఖిల భారత మహిళా సభ జరిపినపుడు ఉదయం, పార్వతి, చింత కోటేశ్వరమ్మ కలిసి చెప్పిన బుర్రకథ ఎన్నో లక్షలమందిని ఆకర్షించింది. స్త్రీలు ఎటువంటి అనారోగ్య పరిస్థితులలో పిల్లల్ని కంటూ చచ్చిపోతున్నారో చెప్పే నాటకం ప్రదర్శించేవారు. బాలసంఘాలు పెట్టి బాలలకు ఫాసిస్టు వ్యతిరేక గీతాలు నేర్పించేవారు.

దేశంలో పిల్లల చదువు, ఆర్థిక స్థాయీ గురించి సమాచారం సేకరించి 'బాలభారతం' అనే పుస్తకం రాశారు. మహిళా ఉద్యమాన్ని గురించి 'ఆదర్శదీపాలు' అనే పుస్తకం రాశారు. కమ్యూనిస్టు పార్టీలో, మహిళా ఉద్యమంలో ఇంతగా భాగమైన ఉదయం, మెడికల్ రిప్రెజెంటెటీవ్‌గా ఉద్యోగం చేసేవారు. ఉదయం భారతదేశంలో మొదటి మహిళా మెడికల్ రిప్రజెంటెటివ్. ఇన్ని పనులనూ అలసట లేకుండా అలవోకగా చేయటం ఆమె ప్రత్యేకత. చైనాయుద్ధం వచ్చినపుడు కమ్యూనిస్టు నాయకులందరినీ అరెస్టు చేశారు. ఆ పార్టీ పత్రిక ప్రజాశక్తి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో ఉదయం కొందరు మిత్రులతో కలిసి జోలెకట్టి డబ్బులు వసూలు చేసి పదిహేను వేలు తెచ్చి పేపరు వచ్చేలా చేశారు. ఆ రోజులలో ముప్పై నలభై వేలు పోగుచేసి పార్టీకిచ్చారు. పార్టీ, ఉద్యమం, సభ, ఇల్లు, ఎక్కడైనా ఉదయం పనితీరు ప్రత్యేకంగా ఉంటుంది.

Moturi Udayam. Udayam was always a courageous person. She has been active in the Communist Party particularly during the Telangana Peasant Struggle, and shouldered a range of responsibilities for the Party during periods of repression from arranging shelter for the underground comrades from Telangana, organising medical treatment for comrades wounded in the forest areas, sending medicines for the dalams in the forests and fixing meetings to myriad other chores for the party. She was known as a competent and reliable comrade who would ensure that things would be done. Defying the Government Ordinance she organised a state conference of the Andhra Mahila Sangham with five thousand representatives participating and was arrested for defying Section 144.

She was joint secretary of *Andhra Mahila Sangham*, which was responsible for organising rural women and politicising them. They organised literacy classes for women, taught them songs, nutrition, and played games. She organised Bala Sanghas and taught children anti-fascist songs.

She was the first woman medical representative in the whole of India. She worked at her job and worked for the party as well.

When it seemed as if the paper **Prajashakti** would come to a stop, Udayam and some friends went around raising funds and brought fifteen thousand rupees to release the paper. She collected around thirty to forty thousand rupees for the party in those days. One of the editors of the magazine **Andhra Vanita**, Udayam wrote a book **Bala Bharatam** based on data she collected on children's education and their economic condition, and **Adarsha Deepalu** about the women's movement. She organised a Burrakatha troupe, trained with Nazar and used to tell Burrakathas. During the All India Women's Conference at Tenali – Udayam, Parvathi and Chintala Koteswaramma performed a Burrakatha, which was acclaimed. They staged a play on the problem of maternal mortality.

Udayam's voice was so strong and clear that she didn't need a mike to sing even to lakhs of people. She grew up without feeling that she was a woman. She did not wear a ladies blouse even when she was young, but preferred shirts. She never walked without socks and shoes. The party gave her difficult jobs including technicial ones which she did to their satisfaction. She worked like a soldier. Now she feels, *"I don't have that strength anymore. Then I blindly obeyed orders. That is the sign of a communist".*

UDAYAM
1924





బాను తాహెరా సయీద్ ఈమె ప్రముఖ ఉర్దూ కవయిత్రి. హైదరాబాదులో ఆమెను ఒక వ్యక్తిగా కాక సంస్థగా చూస్తారు. ఆమె ప్రస్తావన లేకుండా హైదరాబాదులో ఏ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమంకూడా పరిపూర్ణం కాదు.

బాను తాహెరా ఆగ్రాలో జన్మించారు. లక్నో విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ తీసుకున్నారు. కాలేజీ రోజుల నుంచీ నాటకాలు, ఉపన్యాసాలు, చర్చాకార్యక్రమాలతో ఆమె జీవితం ఉత్సాహభరితంగా సాగింది. ప్రాచ్య పాశ్చాత్య దేశాలన్నీ తిరిగారు. చాలాకాలం పాటు ఇరాన్ దేశంలో ఉండి టెహరాన్‌లో చదువుకున్నారు. టెహరాన్ రేడియోలో ఉర్దూ విభాగానికి అధికారిగా పనిచేశారు. ఆమె 1945లో మేజర్ సయీద్‌ని వివాహం చేసుకున్నారు. మేజర్ సయీద్ హైదరాబాద్ నివాసి కావటంతో ఆమెకూడా హైదరాబాదు వచ్చి స్థిరపడిపోయారు.

బాను తాహెరా ఉర్దూ, ఇంగ్లీషు, పర్షియన్ భాషలలో రచనలు చేస్తారు. ఉర్దూలో ఆమె మూడు కథాసంకలనాలనూ అనేక కవితా సంకలనాలనూ ప్రచురించారు. ఆమె కవితలు తెలుగులోకి కూడా అనువదించబడ్డాయి. ఆమె ప్రకృతిని ఆరాధిస్తారు. స్త్రీల సమస్యలకు చలించి ఆలోచిస్తారు. మతాతీతమైన దృష్టితో మానవత్వాన్ని ప్రేమిస్తారు. హైదరాబాదులో అనేక సాహితీ సాంస్కృతిక సంస్థలకూ, గ్రంథాలయాలకూ వ్యవస్థాపక సభ్యురాలిగా ఉన్నారు. ఆమె కవితలు ఆకాశవాణిలో, దూరదర్శన్‌లో కూడా ప్రసారమయ్యాయి.

ఆమె రచనలకు ఎన్నో అవార్డులు లభించాయి. ప్రముఖ ఉర్దూ ఏకాడమీలన్నీ ఆమెను గౌరవించాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉర్దూ ఏకాడమీ ఆమె జీవితకాల కృషికి అవార్డునిచ్చింది. ఆమె వరల్డ్ యూనివర్సిటీ అరిజోనా నుంచీ, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచీ గౌరవ డాక్టరేట్‌లను పొందారు. ప్రముఖులైన ప్రపంచ ఆంగ్ల కవులలో ఆమెను కూడా పేర్కొంటారు.

1959వ సంవత్సరంలో ఆమె తన ఉర్దూ రచనలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఏకాడమీ నుంచి అవార్డు స్వీకరించారు. 1962వ సంవత్సరంలో ఆమె కవితా సంకలనం 'బర్గే సబ్జ్' కు అఖిల భారత ఉత్తర ప్రదేశ్ ఉర్దూ ఏకాడమీ అవార్డు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆమెను సన్మానించింది. ఆమె కవిత్వానికి జానకి ప్రసాద్ ఫౌండేషన్ వారూ, బీహార్ ఉర్దూ ఏకాడమీ వారూ అవార్డులు ఇచ్చారు. ఆమె రాసిన బాల సాహిత్యం 'సాత్‌దోస్త్',కు పశ్చిమ బెంగాల్ ఉర్దూ ఏకాడమీ అవార్డు లభించింది. 1982లో ఆమెకు మక్దూం శాంతి బహుమతి ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ కళా సరస్వతి ఎవార్డు (1984) ప్రపంచ ఉర్దూ సదస్సు ఎవార్డు (1989) ఇందిరాగాంధీ అవార్డు (1995) ఆమె సాహిత్య కృషికి పొందారు. ఆమె కథల సంకలనం "పంఛీ బావ్‌ర" కు లక్నో నుంచి ఇమ్‌తియాజె మీర్ అవార్డు వచ్చింది. 1999లో తెలుగు ఫోరం ఆమెకు 'గజల్ సుందరి' అనే బిరుదునిచ్చింది.

మెహఫిల్ ఎ కవాతీన్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన బాను తాహెరా, రాయగలిగిన శక్తివుండి రకరకాల కారణాల వల్ల రచనా వ్యాసంగం చేయలేక పోయిన అనేకమంది స్త్రీలను ప్రోత్సహించి రచయిత్రులుగా చేశారు. ఆమె ఇంటిని ముషాయిరా నిలయంగా పిలుచుకోవచ్చు.

Bano Tahira Sayeed is a well-known poet and an institution in Hyderabad. No cultural or literary event in the city is complete without her presence or a mention of her name. A founder member of *Mehfil-e-Khawateen*, Bano Tahira was personally responsible for encouraging and supporting talented women who hesitated to write. Her house was the venue for the mushairas of the day and echoed the sound of music and poetry. Bano Tahira loves nature, cherishes humanitarian values and is sensitive to the problems of women.

Born in Agra, Bano Tahira Sayeed graduated from Lucknow University and won many prizes for dramatics, public speaking and debates. She has travelled widely, was in Iran for a long time and studied in Teheran. She was in charge of the Urdu-section of Teheran Radio. Married in 1945 to Major Sayeed

BANO TAHIRA SAYEED
1924



in Teheran who retired later as Brigadier General of the Indian Army, Bano Tahira moved to Hyderabad. She is also a founder member of several libraries and societies in Hyderabad.

Bano Tahira writes in three languages Urdu, English and Persian. She has published two collections of English Poetry. In Urdu she has published three collections of stories and several collections of Urdu poems. She read many of them on radio and television. Her poems have also been translated into Telugu.

Almost all Urdu Academies of importance have honoured her. Recently the Andhra Pradesh Urdu Academy awarded her a "Lifetime Achievement Award". She has received an Honorary Doctorate from the World University, Arizona, and from Cambridge, and has been included in the World English Poets of Repute. She received the "Andhra Pradesh Sahitya Academy Award" for Urdu prose and poetry in 1959, the "All India Uttar Pradesh Urdu Academy Award" for her book of poems **Barge Sabz** in 1962, and was honoured by the Andhra Pradesh Ministry for Cultural Affairs in 1966 for her poetry. She has also received awards from the Janki Prashad Foundation, the Bihar Urdu Academy, the Andhra Pradesh Urdu Academy, the West Bengal Urdu Academy [for **Sat Dost**] and the Nizam Urdu Trust for short story writing in 1981. The "Makhdoom Award for Peace" in 1982, the "Andhra Pradesh Kala Saraswati Award" in 1984, the "World Urdu Conference Award" in 1989, the "Indira Gandhi Award" in 1995, the "Imtiyaz-e-mir Award" for her short stories **Panchi Bawara** in 1997 and the "Ghazal Sundari Award" by the Telugu Forum in 1999, speak of her achievement.

సూర్యకాంతం గడిచిన నలభైయేళ్ళుగానూ, రాబోయే మరో నలభై ఏళ్ళపాటూ 'సూర్యకాంతం' అనే పేరును ఆంధ్రదేశం నుంచి దాదాపూ నిషేధించిన నటి సూర్యకాంతం. ఆమె కాకినాడలోని వెంకటకృష్ణరాయపురంలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు వెంకటరత్నమ్మ, అనంతరామయ్యలకు ఈమె పద్నాల్గవ సంతానం. సూర్యకాంతం నటించిన మొదటి సినిమా 'నారద నారది' (1946).

మొదట అన్ని రకాల పాత్రలలోనూ నటించిన సూర్యకాంతం 'గయ్యాళి' పాత్రలకు పేరుపడిపోయారు. సరళ స్వభావం, మంచితనం ఉన్న పాత్రలను సూర్యకాంతం చెయ్యలేరనీ కాదు, చెయ్యలేదనీ కాదు. 'మాయాబజార్' సినిమాలో ఘటోత్కచుని తల్లి 'హిడింబి'గా మంచితనాన్ని ప్రదర్శిస్తూ 'సుపుత్రా నీకిది తగదంటిని కదరా' అని కొడుక్కి నచ్చజెప్పుకునే తల్లిగా మరుపురాని నటన ప్రదర్శించారు. అలాగే 'భార్యాభర్తలు', 'చదువుకున్న అమ్మాయిలు', 'లవకుశ', 'ఇద్దరు మిత్రులు' ఇలా ఎన్నో సినిమాలలో హాస్య పాత్రలనూ, అమాయకపు పాత్రలనూ పోషించి ప్రేక్షకుల మెప్పు పొందారు. ఆ పాత్రలను రక్తి కట్టించారు. కానీ ఈర్ష్యనూ, అసూయనూ, గయ్యాళితనాన్నీ సూర్యకాంతం నటించే స్థాయిలో మరెవరూ నటించలేక పోవటంతో, ఆమెను గయ్యాళి అత్తగారుగా, ఓర్వలేని ఆడపడ్డగా, అసూయపడే తోడికోడలుగా చూసి, నిత్యజీవితంలో తటస్థపడే అటువంటి వ్యక్తులను సూర్యకాంతంతో పోల్చి చూసుకోవటం తెలుగువారికి అలవాటయింది. ఒక మనిషిని గయ్యాళి అనిగానీ, అసూయపరురాలనిగానీ చెప్పాల్సివస్తే ఆ విశేషణాలేవీ వాడకుండా "సూర్యకాంతం అనుకో" అని చెప్పటం మామూలయిపోయింది. ఇంతగా పాత్రల స్వభావాన్ని తమ వ్యక్తిత్వాలకు ఆపాదించుకున్న నటులు అరుదనే చెప్పాలి. ఎంత దుర్మార్గమైన పాత్రలు వేసినా ఆంధ్రులందరికీ సూర్యకాంతం అంటే ఎంతో ఇష్టం. ఒక దశలో ఆమె లేని సినిమా ఉండేదికాదు.

'తోడికోడళ్ళు', 'వెలుగునీడలు', 'రక్తసంబంధం' మొదలైన సినిమాలు ఆమెను ప్రేక్షకుల హృదయాల్లో చిరంజీవిని చేశాయి. సాధారణంగా సినిమాలకు కథానాయకుల పేర్లుండటం రివాజు. అలాంటి సమయంలో, ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్వీ రంగారావుల్లాంటి మేటినటులున్న సినిమాలో సూర్యకాంతం నటించిన పాత్ర పేరుతో "గుండమ్మ కథ" సినిమా వచ్చి అఖండ విజయం సాధించింది.

సంభాషణలు పలకటంలో ఆమెది ప్రత్యేకమైన తీరు. గొంతులో ఓర్వలేనితనాన్నీ, కసినీ, లేని దుఃఖాన్నీ పలికించటంలో అసాధారణ ప్రతిభ చూపిస్తారు. ఎడమచేతిని తిప్పుతూ ఆమె చేసే అభినయం ఎక్కడా మితిమీరకుండా ప్రేక్షకుల మెప్పు పొందుతుంది. ఆమె నటన చూస్తుంటే మానవ స్వభావంలోని కొన్ని లోతులను ఆమె అంతగా ఎట్లా ఆకళింపు చేసుకున్నారా అని ఆశ్చర్యం కలుగుతుంది.

అరవయ్యో వ దశాబ్దంలో అనేక సినిమాలకు నిజమైన హీరో సూర్యకాంతం. ఆమె లేకపోతే ఆ చిత్రాలు విజయం సాధించేవేనా అనిపించేంత ప్రధాన పాత్రలలో నటించారు. సూర్యకాంతం లేకపోతే తెలుగు సినిమా ప్రపంచం సూర్యకాంతి లేక వెలవెలబోయే ఆకాశంలా ఉండేదనటంలో సందేహం లేదు.

ఆమె సినిమాలలో ఎంత గయ్యాళో నిజ జీవితంలో అంత సరళ స్వభావురాలు. అత్తపాత్రలకు ప్రసిద్ధి చెందిన ఆమె నిజజీవితంలో అందరూ 'అమ్మ' అని పిలిచేంత ఆత్మీయంగా మెలిగేవారు. సినిమాలలో అందర్నీ కాల్చుకు తినే సూర్యకాంతం నిజ జీవితంలో తను చేసిన వంటలను చుట్టూవున్న వారికి తినిపించటంలో ఆనందం పొందేవారు.

Suryakantham is an actress who has erased the name Suryakantham from popular use for the last four decades and the next four to come. Born in Venkatakrishnarayapuram in Kakinada, she was the fourteenth child of Venkata Venkataratnamma and Anantharamayya.

Her first film was **Narada Naradi** (1946). Starting with a variety of roles Suryakantham grew to be gradually identified with the character of a shrew. It was not that she did not play sweet gentle characters. Her gentle Hidimba, Ghatotkaja's mother in **Mayabazar** is an unforgettable character. She has played a variety of humorous and, innocent characters elevating them and delighting her audience. **Bharyabhartalu**, **Chaduvukunna Ammayilu**, **Lavakusa** and **Iddaru Mithrulu** are a few of such films.

But her portrayal of a jealous wife, an envious sister in law or a wicked mother in law was unmatched by any other actress of the time. Gradually Suryakantham became a synonym for a termagant in popular perception. No other actor has been so totally identified with the role played. And yet ironically, the more horrible the character she played, the more she endeared herself to the hearts of the people. There was a time when there was no film without Suryakantham. **Thodi Kodallu**, **Velugu Nidalu**, **Rakta Sambandam** are films which engraved her name in the list of cinema greats. **Gundamma Katha** in which she played the title role was a spectacular success.

Suryakantham had a unique style of delivering her lines and she could use her voice to convey jealousy, vengefulness and false grief with superb control. Her eloquent use of her left hand was a delight to her audience. Her capacity to understand and portray human foibles was unparalleled. Suryakantham was the real hero of the films in the sixties. The success of a film without her was often doubtful. Telugu Cinema would have been bleak indeed without Suryakantham.

Gentle and lovable Suryakantham was "Amma" to everyone. She loved cooking and feeding people around her, generous in her affection and hospitality.


SURYAKANTHAM
(1924-1996)



భానుమతీ రామకృష్ణ. స్త్రీలు నటులుగా సినిమారంగంలో ప్రవేశించటానికి సందేహిస్తున్న కాలంలో తన మేధతో, సౌందర్యంతో, సంగీతంతో తెలుగు ప్రేక్షకులను సమ్మోహనపరుస్తూ భానుమతి సినీరంగ ప్రవేశం చేశారు. భానుమతి తండ్రి బొమ్మరాజు వెంకటసుబ్బయ్య సంగీత ప్రియుడు. భానుమతి పాటంటే ఆయనకు ప్రాణం, ఆయన స్నేహితుడు, సినీ నిర్మాత దర్శకుడు సి. పుల్లయ్యగారు భానుమతిని పదమూడవ ఏటనే సినిమాకు పరిచయం చేశారు. 'వరవిక్రయం' అనే సినిమా భానుమతికి తొలి చిత్రం. అప్పటినుంచీ ఇప్పటివరకూ వివిధ భాషలలో ఆమె నటించిన చిత్రాలు వందకు పైగానే ఉన్నాయి.

భానుమతి ప్రతిభ నటనతోనే ఆగిపోలేదు. ఆమె గాత్రం, సంగీతం దక్షిణ భారతదేశ సినిమా ప్రియులందరినీ అలరించాయి. 'స్వర్గసీమ' చిత్రంలో "ఓహోహో పావురమా" అంటూ భానుమతి పాడిన పాటతో తెలుగు సినిమా సంగీతం కొత్త దారిలో నడిచింది. తెలుగు సినిమా సంగీతాన్ని, ఆ పాటకు ముందు, తర్వాత అని కొందరు చెబుతుంటారు. పాటలు పాడే నటిగా మాత్రమే భానుమతి ప్రత్యేకతను చెబితే సరిపోదు. ఆమె పాట, సంభాషణలు చెప్పేతీరు, నటన అన్నీ ఆమె ధరించే పాత్రను మరపురానీయకుండా చేస్తాయి. సాహిత్యాన్ని స్పష్టంగా, భావయుక్తంగా పలుకుతూ, పాటలో నృత్యానికీ అభినయానికీ అనుకూలంగా వున్న తాళాన్ని, తన స్వరమాధుర్యంలో సమంగా ఒదిగిస్తూ పాడతారు భానుమతి. అందుకే అతి తక్కువ పాటలు పాడినా ఆమె పాటలకున్నంతమంది అభిమానులు మరొకరికుండరు. 'మల్లీశ్వరి' చిత్రంలో నటన, గానం రెండూ ప్రేక్షకులను నిలువునా కరిగింపజేస్తాయి.

ఆమె నటిగానే కాకుండా దర్శకురాలిగా, సంగీత దర్శకురాలిగా, నిర్మాతగా బహుముఖ ప్రజ్ఞను కనపరిచారు. 'చండీరాణి' సినిమాతో స్వంత స్టూడియోకి అధినేతగా, దర్శకురాలిగా విజయం సాధించారు. సినిమా రంగంలో ఏ నటికీ లేనంతటి గౌరవాన్నీ, కీర్తినీ పొందారు. ఆమె ఆత్మగౌరవానికీ, ప్రతిభకు, తెలితేటలకూ అందరూ తలలు వంచి నమస్కరించేవారే!

ఆమె భర్త పి. రామకృష్ణ కూడా సినీ దర్శకులు, ఎడిటర్, నిర్మాత. వారిద్దరి సహజీవనంలో తెలుగువారికి ఎన్నో మంచి చిత్రాలను అందించారు. భరణీ సంస్థ చిత్రాలన్నీ క్లాసిక్స్ అని చెప్పాలి. 'లైలా మజ్ను', 'చండీరాణి', 'విప్రనారాయణ', 'బాటసారి' వంటి సినిమాలు భారతీయ సినిమాలలోనే ఎన్నదగినవి.

ఇప్పటికీ సినీ నిర్మాణంలో నటనలో నిర్విరామంగా పనిచేస్తున్న భానుమతి అందుకున్న అవార్డులకు లెక్కలేదు. ఉత్తమనటిగా మూడుసార్లు జాతీయ అవార్డులు పొందారు. రెండు తమిళ చిత్రాలకూ, 'పల్నాటి యుద్ధం'లో ఆమె విలక్షణ నటనకూ ఈ



అవార్డులు వచ్చాయి.'నటనా వ్యాకరణ'మని అన్నాదురై ఆమెను సత్కరించారు. భానుమతిని తమిళ అభిమానులు అష్టావధానిగా పిల్చుకుంటారు. 1966వ సంవత్సరంలో ఈమెను భారతప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదుతోనూ, 2001 లో "పద్మభూషణ్" తోనూ గౌరవించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భానుమతికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. "భక్తధృవ మార్కండేయ" అనే బాలల చిత్రాన్ని తన దర్శకత్వంలో నిర్మించి బాలల చిత్ర నిర్మాత అయి, 1965–70 సంవత్సరాల మధ్య చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ సభ్యురాలిగా వున్నారు.

భానుమతికి సినీ జీవితం నుంచి విడిగా, ఆమె చాలా యిష్టపడే మరొక జీవిత పార్శ్వం ఉంది. అది సాహిత్యరంగం. కథా రచయిత్రిగా కూడా భానుమతిని తెలుగు పాఠకులు అభిమానిస్తారు. రచయిత్రులలో హాస్యం రాసేవారు లేని కొరతను భానుమతీ రామకృష్ణ తీర్చారు. 'అత్తగారి కథలు' 'భానుమతి కథలు' అన్నీ హాస్యరసంతో తొణికిసలాడేవే. అత్తగారంటే భయపడే ఆడపిల్లలకు, కోడల్ని ప్రేమించి, సేవలు చేసే మంచి అత్తగారిని కానుకగా ఇచ్చారు. భానుమతి తన ఆత్మకథను 'నాలోనేను' అనే పేరుతో రాసి ప్రచురించారు. సినిమా రంగం గురించి రాసిన గ్రంథాలకు ఇచ్చే జాతీయ అవార్డును 'నాలోనేను' గెలుచుకుంది. అసాధారణ ప్రతిభా వంతురాలిగా ఆంధ్రులు మర్చిపోలేని మనిషి భానుమతి.

Bhanumathi Ramakrishna. At a period when women still hesitated to venture into the field of cinema, Bhanumathi entered, charming Telugu audiences with her vivacity, beauty and the timbre of her voice. Bhanumathi's father Bommaraju Venkatasubbayya was a lover of music. He encouraged his daughter to sing and his friend, the producer-director, C. Pullayya introduced Bhanumathi to films in her thirteenth year.

Her first film was **Varavikrayam**. She has since acted in over a hundred films in various languages. Bhanumathi's talent was not confined to acting. Her voice and her songs thrilled audiences all over the South. Her song "Oho Oho Pavuram" in **Swarga Seema** marked a turning point in Telugu film music, which is periodised as before and after "Oho Oho Pavuram". Her distinctive style both of singing and delivering her lines made her characters unforgettable. Not only did she capture the literary quality of the words but had the capacity to skillfully weave laya, tala and abhinaya producing creations of pure delight. Although she has sung only a few songs she has many admirers. Her brilliant performance in **Malleswari** has melted hearts through the ages making her an icon.

Bhanumathi has also demonstrated her mettle as a director, music director and producer. With **Chandirani** she achieved the distinction of directing a film in her own studio and earned a degree of respect equalled by few in the film world. Her husband P. Ramakrishna was a producer, director and editor of films. Together they produced a series of classics under the banner *Bharani*. She directed the children's film **Bhakta Dhruva Markandeya** and was a member of the Children's Film Society from 1965-1970.

She won national awards for Best Actress thrice — two Tamil films and **Palnati Yuddham** in Telugu. C.N. Annadurai called her the grammar of acting. Her Tamil fans call her an "Ashtavadhani". The Government honoured her with the Padmasri in 1966 and the "Padma Bhusan" in 2001. She has received honorary doctorates from Andhra University and the Sri Venkateshwara University.

Bhanumathi is also a popular writer of short stories and displays a fine sense of humour. Her **Athagari Kathalu** and **Bhanumathi Kathalu** sparkle with wit and won her the Andhra Pradesh Sahitya Academy prize. Bhanumathi's autobiography **Nalo Nenu** won the National Award for books on the world of cinema.



శాంతా రామేశ్వరరావు విద్యాబోధన ఆమె ఊపిరి. తనచుట్టూ పిల్లలు లేకపోతే ఆమెకు ఊపిరాడదు. ఆమె హైదరాబాదులో పిల్లలను వేధించే మామూలు పాఠశాలకు భిన్నంగా విద్యారణ్య పాఠశాలను ప్రారంభించిన శాంత.

శాంత కర్నాటకలో ప్రముఖ కవి పంజె మంగేష్‌రావు కుమార్తె. చిన్నతనంలో ఉదార భావాలతో, కవిత్వం, నాటకం, సంగీతాలతో ప్రతిధ్వనించే కుటుంబ వాతావరణంలో పెరిగారు. ఆమె చిన్న బుర్రలో మెదలిన ప్రతి ఆలోచననూ, సందేహాన్ని పైకి చెప్పి చర్చించమని తలిదండ్రులు ప్రోత్సహించేవారు. ఈ వాతావరణం నుంచి శాంత తలిదండ్రులు బీహారు వెళ్ళాల్సి వచ్చింది. అక్కడి నుంచి హైదరాబాదు వచ్చారు. ఈ రెండుచోట్లా శాంతకు డబ్బును బట్టి మనుషులకు విలువ దొరుకుతుందని అర్థమైంది. అబ్బాయిలకూ, అమ్మాయిలకూ నీతులూ నియమాలూ వేరువేరుగా ఉంటాయని కూడా అర్థమైంది. రోజరీ కాన్వెంటులో, నిజాం కాలేజీలో చదివిన శాంత లక్నో కాలేజీలో పట్టభద్రురాలయ్యారు. శాంతకు చిన్నతనం నుంచీ సంగీతమంటే ప్రాణం. ఆధ్యాత్మిక ఆలోచనలూ ఎక్కువే. జిద్దు కృష్ణమూర్తి ప్రభావం ఆమె మీద ఉంది. ముఖ్యంగా విద్యకు సంబంధించిన విషయాలలో ఆయన ఆలోచనలు శాంతను ప్రభావితం చేశాయి.

శాంతకు విద్యాబోధన మీద మొదటినుంచీ ఆసక్తి ఉంది. మంచి విద్య ఆత్మీకమైన స్వేచ్ఛను ఇస్తుందని నమ్మేవారు. బొంబాయిలో కొన్ని సంవత్సరాలు రెండు పాఠశాలల్లో పనిచేశారు. అశాంతిమయమైన వివాహజీవితం నుండి తెగదెంపులు చేసుకుని హైదరాబాదు వచ్చి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. కాలేజీలో సహాధ్యాయుడైన రాజా రామేశ్వరరావుతో వివాహమయ్యాక ఒక జమిందారీ కుటుంబపు కోడలుగా తను ఎక్కడంటే అక్కడ టీచరుగా పనిచేయటం కుదరదని తెలిసి నివ్వెరపోయారు. చదువు చెప్పకుండా, పిల్లల స్నేహం లేకుండా బతకలేని శాంతకు తనే ఒక పాఠశాల ప్రారంభించటం తప్ప మరో మార్గంలేదు. దానితో 1961లో విద్యారణ్య స్కూలు హైదరాబాదులో ప్రారంభించారు. విద్యారణ్యను భిన్నమైన స్కూలుగా తీర్చి, కొన్ని కొత్త ప్రయోగాలనూ, విద్య గురించి తన ఆలోచనలనూ, విశ్వాసాలనూ ఆచరణలో పెట్టారు శాంత. విద్యారణ్యలో పిల్లలకు సృజనాత్మక ప్రయోగాలకు స్వేచ్ఛనిచ్చే వాతావరణం ఉంటుంది. విద్యార్థులలో పోటీతత్వాన్ని నిరుత్సాహ పరిచే ధోరణి ఉంటుంది. పిల్లల ఎదుగుదలనూ, చదువులో వారి స్థాయినీ అంచనా వేయటానికి పరీక్షలు అవసరం లేదనే భావనతో స్కూలు నడుస్తుంది.

సమాజం తనను ఎలా చూడాలనుకుందో ఆ భావనకు లోబడకుండా, న్యాయాన్ని గురించిన నైతిక విలువతో తను నమ్మినదానిని ఆచరించే ధైర్యాన్ని జతచేసిన అసాధారణ వ్యక్తి శాంతా రామేశ్వర్.

శాంత మంచి రచయిత్రి కూడా. ముఖ్యంగా పిల్లల కోసం ఎన్నో పుస్తకాలు రాశారు. మహాభారతాన్నీ, పురాణ కథలనూ పిల్లల కోసం రాశారు. వాటిలో "మత్స్య", "మోహినీ భస్మాసుర" అనే వాటిని నేషనల్ బుక్‌ట్రస్ట్ వారు ప్రచురించారు. "సేతు" అనే నవలను పిల్లల కోసం రాశారు. ఆమె రాసిన 'సావిత్రి' 'అస్తిక' అనే పుస్తకాలను ఓరియంట్ లాంగ్‌మెన్ వారు ప్రచురించారు. ఆమె 'శివారాధనలో' అనే కథల పుస్తకం రాశారు. చిన్నపిల్లలకోసం 'ప్రాచీన భారత కథలు', 'బుల్ బుల్ ముక్కుపుడక' అనే పుస్తకాలు రాశారు. హరిజనుల సమస్యల గురించి 'చిల్డ్రన్ ఆఫ్ గాడ్' అనే పుస్తకాన్ని రచించారు. ఆమె టైమ్స్ ఆఫ్ ఇండియాలో కాలమిస్టు. ప్రాంతీయ భాషా పాఠశాలల విద్యార్థుల కోసం ఆమె ఇంగ్లీషు భాషా కోర్సును తయారు చేస్తున్నారు.

తను ప్రారంభించిన విద్యారణ్య స్కూలుతో, సాహిత్య కృషితో శాంతా రామేశ్వర్ అనేక తరాలను ప్రభావితం చేశారు.

Shanta Rameshwar Rao. The daughter of Panje Mangesh Rao a well-known poet in Karnataka, Shanta grew up in a liberal environment alive with the sound of poetry, drama and music. As a child Shanta was encouraged to question and debate every thought or doubt that crossed her young mind. From these congenial surroundings Shanta's family moved to Bihar after the Bihar Earthquake to stay with her brother. Growing up in Bihar and then Hyderabad opened Shanta's eyes to the fact that riches made a difference to the way you were perceived, that a different set of norms operated for girls and for boys. She saw the restrictions that girls faced. She studied at Rosary Convent and then at Nizam College and graduated from Lucknow. A great lover of music, Shanta was deeply religious in outlook.

Jiddu Krishnamurthi was a significant influence on Shanta, particularly with regard to her views on education. Shanta has always loved teaching and believes that good education should bring about an inner freedom. She taught for a few years in a couple of schools



in Bombay. Breaking out of an unhappy marriage Shanta returned to Hyderabad and started life again. Marrying Raja Rameshwar Rao an old college friend Shanta discovered to her astonishment that as a member of an old Samsthanam she could not just go off and teach anywhere.

For Shanta to whom teaching and being with children was like breathing, the only option was to start her own school. And so she set up Vidyaranya in 1961. Vidyaranya has been a different school where Shanta has experimented and put into practice her ideas and convictions about what education is about. Vidyaranya provides an environment where children are free to experiment, to be creative, where competitiveness is discouraged and examinations are not needed to evaluate a child's growth and learning.

Active in the Dowry Death Investigation Committee and is a President of *Anveshi Research Centre for Women's Studies*, Shanta's refusal to mould herself to the popular perception of what she should be, combined with a strong moral sense of justice and the courage of conviction make her an unusual woman.

A gifted and prolific writer who specialises in writing for children, Shanta has written several books for children. These include **Mahabharata**, **Seethu**, a novel for children, **Matsya, the Beautiful Fish** and **Mohini and the Demon** all mythological stories for children from a secular perspective published by the National Book Trust and **Savithri**, **Astika**, **Kacha and Devayani**, **Markandeya and Ruru**, published by Orient Longman. In addition to a collection of stories **In Worship of Shiva**, she has also written stories for small children, which include **Tales of Ancient India**, **Bulbul's Nose Ring** and a novel **Children of God**. She is currently preparing a graded English language course for regional language schools.

The school ,Vidyaranya, and her considerable literary output together combine to make Shanta one of the most significant influences on several generations of children.


KAMALA DEVI
1925

అబ్బూరి కమలాదేవి. తెలుగు నాటకరంగపు తొలి రోజులలో స్త్రీ పాత్రలను కూడా పురుషులే ధరించాల్సిన పరిస్థితులు ఉండేవి. స్త్రీలు నాటకాలలో నటించేందుకు ముందుకు వచ్చే వాతావరణం ఉండేది కాదు. ఆ పని చేయటానికి ఎంతో సాహసం కావాల్సి వచ్చేది. క్రమంగా ఆ పరిస్థితి మారి పురుష పాత్రలను కూడా స్త్రీలు ధరించటం మొదలయింది. పురుష పాత్రధారణలో పేరుతెచ్చుకున్న నటి అబ్బూరి కమలాదేవి. ఆమె కృష్ణాజిల్లా పెదన గ్రామంలో పుట్టారు.

చదువుకునే రోజుల నుంచీ ఆమెకు నాటకరంగమంటే మక్కువ. విద్యార్థినిగా ఆమె తొలి నాటకంలో పురుషపాత్రను పోషించారు. 'సావిత్రి' నాటకంలో సత్యవంతుడిగా ఆమె నటన పెద్దల ప్రశంసలను పొందింది. ఆ తర్వాత "తులసీదాసు" నాటకంలో మమత పాత్రను రక్తికట్టించటంతో మంచినటిగా గుర్తింపు వచ్చింది. దానితో కమలాదేవి నటిగా స్థిరపడాలనే నిర్ణయం తీసుకున్నారు. కొన్నాళ్ళపాటు ఆమె నటించినవన్నీ స్త్రీ పాత్రలే. 'హరిశ్చంద్ర' నాటకంలో చంద్రమతి పాత్ర ఆమెకెంతో పేరు తెచ్చిపెట్టింది. బందా కనక లింగేశ్వరరావు, నండూరి సుబ్బారావుగార్లతో కలిసి 'కంఠాభరణం' నాటకంలో ప్రముఖ పాత్ర ధరించి, ఆ నాటకాన్ని అంధ్రదేశమంతటా ప్రదర్శించారు. చింతామణి, ద్రౌపది పాత్రలలో కమలాదేవి ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నారు.

విడి విడి నాటకాలలో నటించటం కాకుండా ఒక నాటక సమాజంలో భాగమై నటించటం మంచిదనే ఉద్దేశంతో అబ్బూరి నాటక సమాజంలో చేరారు. ఆ సమాజంలో ఎన్నో నాటకాలలో నటించటం, ఆ నాటకాలకు విశేష ప్రేక్షకాదరణ రావటంతో నాటక సమాజం పేరుని కమలాదేవి ఇంటిపేరుగా చేశారు ప్రేక్షకులు. అప్పటినుంచీ ఆమె 'తోట కమలాదేవి'గా కాక 'అబ్బూరి కమలాదేవి'గా ప్రసిద్ధి చెందారు.

1952వ సంవత్సరంలో అబ్బూరి కమలాదేవి తన పేరుమీద 'కమలా నాట్యమండలి' ని స్థాపించి, కొంతమంది కళాకారులకు నెలజీతాలిచ్చి, అనేక సంవత్సరాలపాటు ఆంధ్రదేశమంతటా నాటకాలు ప్రదర్శించారు. ఏ ఆధారంలేని బాలబాలికలను చేరదీసి, వారికి నటనలో శిక్షణ యిచ్చి, వారిచేత నాటక ప్రదర్శనలు ఇప్పించి వారి జీవితాలకొక ఆధారాన్నీ, గమ్యాన్నీ చూపించారు. 1961 వ సంవత్సరంలో కమలాదేవి తన నాటక సమాజం కమలా నాట్యమండలి పేరు మార్చి 'నేషనల్ మహిళా నాట్యమండలి'గా రిజిస్ట్రేషన్ చేయించారు. ఆమె శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, హరిశ్చంద్రుడు, బిల్వమంగళుడు, అర్జునుడు, దుర్యోధనుడు వంటి నాయక, ప్రతినాయక పాత్రలను ధరించారు. కమలాదేవి పురుష పాత్రలను ధరించి నిర్వహించే తీరు ప్రేక్షకులనేగాక ఆయా పాత్రలలో నటించే పురుషులను కూడా అబ్బుర పరచేది. అనేక సాంస్కృతిక సంస్థలు కమలాదేవికి సన్మానాలు చేశాయి. స్వర్ణ కంకణాలను తొడిగాయి. అభిమానులు ఆమెకు కనకాభిషేకం చేశారు. కమలాదేవి కొన్ని సంవత్సరాలపాటు నేషనల్ మహిళా నాట్యమండలి వార్షికోత్సవం జరిపి కవులనూ, కళాకారులనూ సన్మానించారు. అంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలివారు కమలాదేవిని 'హంస' అవార్డుతో సత్కరించారు.

Abburi Kamala Devi. In the early days of Telugu theatre, it was customary for men to play women's parts. There was no space for women to legitimately enter the stage. For women to even attempt this entry required extraordinary courage. Gradually there was a change and women began not only to act but to act male parts as well. Abburi Kamala Devi earned a reputation for playing male characters.

Born in Pedana, a village in the Krishna District, she loved the stage even in her school days. As a student her first part was a male character. She played "Satyavan" in **Savitri** winning the approval of senior theatre experts. She then played "Mamatha" in **Tulasidas** with such power that she earned recognition as a good actress. She then decided to concentrate on the stage. She played a succession of female characters for some time. Her "Chandramati" in **Harishchandra** brought much fame. Then she played the lead role in **Kantabharanam** with Banda Kanakalingeshwar Rao and Nanduru Subba Rao. That play was performed all over Andhra. As "Chintamani" and "Draupadi" she delighted her audiences.

Deciding that it was better to work with a single theatre company she joined the *Abburi Nataka Samajam*. Acting in a multitude of roles in the plays produced by the Samajam, and winning special acclaim from audiences for those plays, Kamala Devi came to be known as Abburi Kamala Devi. Soon her professional name was Abburi Kamala Devi.

In 1952 she established her own *Kamala Devi Natya Mandali* hiring actors on a monthly salary. The Mandali toured Andhra for several years performing a series of plays. She recruited youngsters who had no support or means of livelihood and trained them to act, made them perform and provided a sense of direction in their lives. In 1961 she registered *the Kamala Devi Natya Mandali* as the *National Mahila Natya Mandali*. She played the role of several heroes and villain such as Srikrishna, Harishchandra, Bilvamangala, Arjuna and Duryodhana. Kamala Devi's portrayal of heroes left an indelible impression on the minds of her audience.

Cultural organisations showered titles and honours on her, gave her Swarnakankanams while fans performed Kanakabhishekams for her. For many years Kamala Devi celebrated the Annual Day of the Society inviting poets and artists to the celebration and honouring them. The Pradesh Samskrithika Mandali honoured her with the "Hamsa Award".



IYENGAR
1926-1999

వనజా అయ్యంగార్. హైదరాబాదులో జన్మించిన వనజా అయ్యంగార్ ఉస్మానియా యూనివర్సిటీలో, కేంబ్రిడ్జి యూనివర్సిటీలో గణిత శాస్త్రం చదివారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి 'ఐన్‌స్టీన్ థీరి ఆఫ్ రెలిటివిటీ' గురించి పరిశోధన చేశారు. రోమ్‌లో అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మాథమెటిక్స్‌లో ఒక సంవత్సరంపాటు పరిశోధన విద్యార్థిగా ఉన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో గణితశాస్త్ర ఆచార్యులుగా పనిచేశారు. ఆ తర్వాత యూనివర్సిటీ కాలేజ్ ఫర్ విమెన్‌కు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ, తిరుపతిలో కొత్తగా ప్రారంభిస్తున్న పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయానికి స్పెషల్ ఆఫీసర్‌గా వెళ్ళి, అదే విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు.

చదువుకునే రోజుల్లో వనజకు సాహిత్యం, గణితం రెండూ అభిమాన విషయాలుగానే ఉండేవి. సరోజినీ నాయుడుతో ఉన్న వ్యక్తిగత పరిచయం ఎంతో ఉత్తేజాన్నిచ్చింది. తన అభిమాన రచయిత బెర్నార్డ్ షా రాసిన 'ఇంటెలిజెన్స్ విమెన్స్ గైడ్ టు సోషలిజం' పుస్తకాన్ని యిష్టపడే వనజ మేధా వికాసానికి సోషలిస్టు భావాలూ, మార్క్సిస్టు ఆలోచనా దోహదం చేశాయి. కేంబ్రిడ్జి విద్య ఆమె పరిధినీ, ఆలోచననూ విస్తృతపరిచింది.

విద్యార్థి దశలో సినిమాలు, సంగీతం, నృత్యనాటకాలు, చర్చలు, ఆటలు అన్నింటిలో చురుగ్గా పాల్గొనేవారు. ఇంగ్లండ్, స్కాట్లండ్, వేల్సు దేశాలలో ప్రతి వేసవిలో హైకింగ్ చేస్తూ ప్రయాణాలు చేశారు. వామపక్ష సంఘమైన అంతర్జాతీయ విద్యార్థి సంఘంలో చేరి తూర్పు యూరప్ దేశాలైన యుగోస్లావియా, చెకొస్లవేకియా, హంగరీలకు వెళ్ళారు. యుగోస్లావియాలో బెల్‌గ్రేడ్ నుంచి జాగ్‌రెబ్ వరకూ వేసిన రైలు రోడ్డు నిర్మాణంలో పనిచేశారు. యూరప్‌లోనే ఆమె తన భర్త మొహిత్‌సేన్‌ని మొదటిగా కలుసుకున్నారు.

హైదరాబాదు తిరిగివచ్చిన తర్వాత హైదరాబాద్ బోట్స్‌క్లబ్‌లో బుధవారం గ్రూపుని ప్రారంభించి, ప్రతి బుధవారం రాజకీయాల గురించీ, సైన్సు, సాహిత్యం, సినిమాల గురించీ ఉపన్యాసాలు ఏర్పాటుచేసేవారు. కోఠీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆ కళాశాలను ఎంతో అభివృద్ధి చేశారు. స్వయం ప్రతిపత్తి కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు రాసి తెప్పించే ప్రయత్నం చేశారు.

పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలో అకడమిక్ ప్రోగ్రాం అంతా వైస్‌ఛాన్సలర్‌గా వనజా అయ్యంగారే రూపకల్పన చేశారు. మిగిలిన విశ్వ విద్యాలయాలకూ, మహిళా విశ్వవిద్యాలయాలకీ తేడా ఉండాలనే ఉద్దేశంతో అనేక ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టారు. మహిళా విశ్వవిద్యాలయం తప్పనిసరిగా స్త్రీవిద్యకూ, వారి శక్తి సామర్థ్యాల పెంపుకూ కొంత అదనపు శిక్షణనూ, వనరులనూ అందించాలని వనజా అయ్యంగార్ అభిప్రాయం. స్త్రీలకు తొందరగా ఉపాధి దొరికే కోర్సులూ, లేదా తామే ఉపాధి కల్పించుకోగల కోర్సులూ కావాలని గట్టి ప్రయత్నం చేశారు. స్త్రీల విద్య అంటే ఏదో వాళ్ళు ఇల్లు దిద్దుకునేందుకు కావాల్సిన చదువులు అనే అభిప్రాయాన్ని మహిళా విశ్వవిద్యాలయం ఎంతమాత్రం కలిగించ కూడదని గట్టి ప్రయత్నం చేశారు. విశ్వవిద్యాలయంలో విద్యతో బాటు ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలు ప్రారంభించి సాంఘిక మార్పుకి దోహదపడే కార్యక్రమాలు రూపొందించారు.

వనజా అయ్యంగార్ ఆంధ్ర మహిళా సభకు జీవిత ట్రస్టీగా ఉన్నారు. వైస్ ఛాన్సలర్‌గా పదవీ విరమణ చేశాక ఆంధ్ర మహిళా సభకు ఉపాధ్యక్షురాలై 1994లో అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1998లో ఆంధ్ర మహిళా సభ వజ్రోత్సవాలను నిర్వహించారు. కాలేజీలలో కొత్త కోర్సులు పెట్టేందుకు, ఆసుపత్రిలో కాన్సర్‌వార్డు, ఫిజియోథెరపీ కాలేజీ ప్రారంభించేందుకూ చొరవ తీసుకుని పనిచేశారు. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ కమిషనర్‌గా కొంత కాలం పనిచేశారు. కొంతకాలం ఉస్మానియా యూనిర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు.

గణితశాస్త్రం, పరిపాలన - రెండు రంగాలలో వనజా అయ్యంగార్ తన ముద్ర వేశారు.

Vanaja Iyengar. Born in Hyderabad. Vanaja studied mathematics at Osmania University and Cambridge. She worked on Einstein's Theory of Relativity at the Delhi University and was a Fellow at the Advanced Institute for Mathematics in Rome. She taught mathematics at the Osmania University and then took over as Principal. University College for Women. She was Special Officer for the newly set up Padmavathi Women's University and then became the Vice Chancellor of the University.

Sarojini Naidu's daughter Leelamani Naidu taught her English Literature beautifully inculcating a love of literature in her. her close association with Sarojini Naidu was a source of inspiration and Socialist and Marxist beliefs broadened her perspective. Bernard Shaw was her favourite author and his **Intelligent Woman's Guide to Socialism** a constant companion.

Her days at Cambridge widened her interests to include films, music, and political discussions. It was here that she met Mohit Sen whom she married later. She loved to go hiking through England, Scotland and Wales in the summer. As a member of the International Students' Union, a leftist group, she toured the Eastern European Countries, Yugoslavia, Hungary and Czechoslavakia and worked during the construction of a railroad from Belgrade to Zagreb.

On her return to Hyderabad she organised regular Wednesday meetings at the Boat Club where discussions on politics, science, literature and films were held. The University Women's College developed rapidly under her administration and soon became autonomous.

As Special Officer she designed the Academic Programme for Padmavathi University and set up special courses that would distinguish the Women's University from other Universities. She believed that more intellectual and financial resources should be provided to increase the intellectual capacity of young women. Many self-employment courses for women were also introduced. In days when computer courses were still rare, Vanaja Iyengar had already introduced them in Padmavathi University. She was determined to ensure that the Women's University did not slide into a domestic science college merely equipping girls for family life.

Believing that the academic community should be an instrument of social change, Vanaja introduced extension activities to move teachers from the classroom into the community. She was awarded a D.Litt. for her contribution to the University.

Returning to Hyderabad she was made a Life Trustee of *Andhra Mahila Sabha* in 1985. A Vice President of *Andhra Mahila Sabha* and Commission of State under the Consumer Protection Act, she took over as Vice-Chancellor of Osmania University for a short period. As President of *Andhra Mahila Sabha* in 1994, she was active during its Diamond Jubilee Celebrations in 1998. She was instrumental in introducing new courses into the Andhra Mahila College, a cancer ward in the hospital and a physiotherapy training college.

A brilliant mathematician and an excellent administrator, Vanaja passed away after a brief illness in 1999.



అంజలీదేవి. చిన్నతనం నుంచీ నృత్య నాటకాలలో అభిరుచి ఉన్న అంజలీదేవి అసలు పేరు అంజనీ కుమారి. గోదావరి జిల్లా పెద్దాపురంలో జన్మించారు. ఆమె తన ఎనిమిదవ ఏటనే రంగస్థలం మీద ప్రదర్శనలిచ్చారు. హరిశ్చంద్ర నాటకంలో లోహితాస్యుడిగా నటించారు. ఆ రోజులలో కాకినాడలో 'యంగ్‌మెన్స్ హ్యాపీ క్లబ్' అనే సంస్థ ఉండేది. ఆ సంస్థ ఆధ్వర్యంలో నాటకాలు వేసేవారు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవి. ఆ సంస్థలోనే అంజలీదేవి నటనాజీవితం ప్రారంభమైంది. ఆ రోజుల్లో అంజలి కథానాయికగా నటించిన "కాలేజ్‌గర్ల్" నాటకం విశేషంగా ప్రేక్షకాదరణ పొందింది. అనేక ప్రాంతాలలో ఆ నాటకాన్ని ప్రదర్శించారు.

1947వ సంవత్సరంలో సినీరంగ ప్రవేశం చేసిన అంజలీదేవి నటించిన మొదటి చిత్రం శోభనాచల పతాకం కింద మీర్జాపురం రాజా నిర్మించిన 'గొల్లభామ'. ఆ చిత్రంలో మోహిని పాత్రగానీ, ఆ తర్వాత మాయలమారి, కీలుగుర్రం, మొదలైన సినిమాలలో పాత్రలుగానీ, కథానాయిక పాత్రలు కావు. ఒక రకంగా క్రూరమైన రాక్షసత్వపు పాత్రలు. అంజలి ఇక ఆ రకమైన పాత్రలలోనే స్థిరపడుతుందా అని అందరూ అనుకుంటున్న సమయంలో "పల్లెటూరి పిల్ల" లో మంచి వేషం దొరికింది. ఇక అప్పటి నుంచీ సీత, అనసూయ వంటి పౌరాణిక పాత్రలకూ, సక్కుబాయి, అనార్కలీ వంటి చారిత్రక పాత్రలకూ, సాధు స్వభావం, మంచితనం, ఓర్పు సహనం గల పాత్రలకూ అంజలినే నిర్మాతలు తీసుకునేవారు. ప్రేక్షకులూ ఇష్టపడేవారు. మొదటిసినిమాలో రాక్షసిగా నటించిన అంజలి లవకుశలో సీతగా నటించి ప్రేక్షకుల చేత కంట తడి పెట్టించటం విశేషం. 'శ్రీ లక్ష్మమ్మ కథ', 'అనార్కలి', 'సువర్ణసుందరి', 'చరణదాసి', 'చెంచులక్ష్మి', 'ఇలవేల్పు', 'లవకుశ', 'బడిపంతులు' మొదలైన ఎన్నో సినిమాలలో నటించారు. తమిళ, హిందీ భాషా చిత్రాలలోనూ నటించారు. నటనలో ఈమె ఎవరినీ అనుకరించలేదు. ఎవరి ప్రభావమూ ఈమెపైన లేదు. తనదైన శైలినీ ముద్రనూ ఏర్పరచుకున్నారు.

అంజలి నటిగానే కాకుండా నిర్మాతగా కూడా సినిమారంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందారు. 'అంజలీ పిక్చర్స్' పతాకం కింద ఆమె నిర్మించిన చిత్రాలన్నీ ఘన విజయాల్ని సాధించాయి. సంగీతపరంగా అంజలీ పిక్చర్స్ చిత్రాలు అద్వితీయమైన పనిపించుకున్నాయి.

DEVI
1927



ఈమె 1960వ సంవత్సరంలో భారతచలన చిత్ర వాణిజ్య మండలికి ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. చలన చిత్ర వాణిజ్య మండలిలో అంత బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మొదటి మహిళ అంజలీదేవి. ఈమె నటనకు ఎన్నో అవార్డులు, గౌరవ పురస్కారాలు, సన్మానాలూ జరిగాయి. 1995వ సంవత్సరంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'రఘుపతి వెంకయ్య నాయుడు' అవార్డుతో ప్రభుత్వం ఆమెను గౌరవించింది.

"హీరో డామినేషన్ బాగా పెరిగింది. హీరోయిన్‌ను ఒక బొమ్మగా చూపిస్తూ ఎంత ఉపయోగించుకోవాలో అంతగా ఉపయోగించుకుంటున్నారు. రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన "భక్త తుకారాం" సినిమాలో నాగభూషణం పాత్రకు చేయి తెగితే రక్తం కనిపిస్తుంది. రక్తం కనిపించడాన్ని అప్పట్లో సెన్సార్ అంగీకరించలేదు. ఇపుడు కత్తితో పొడవటం, చిత్రవధ చేయటం, ముఖంపై రక్తం చిమ్మడం, ఇపుడు సెన్సార్‌లేదా?" అంటూ ఒక నిర్మాతగా ఇప్పటి చలన చిత్రాలలో పెరిగిన హింస, స్త్రీలపై చిన్నచూపులను గురించి బాధపడుతున్నారు అంజలీదేవి.

Anjali Devi was born Anjani Kumari in Peddapuram in Krishna District. Interested in dance and acting from a young age she made her debut at the age of eight. Acting as a child **"Lohitasudu"** in Harischandra she grew to act as **"Balatara"** and **"Chandramati"** in the same play. Anjali's acting career started with the cultural activities of the Young Men's Happy Club in Kakinada. As the heroine in College Girl, Anjali Devi brought a lot of popular appreciation for the play, which ran to several performances in other places.

Anjali Devi made her film debut in 1947 in **Gollabhama** produced by the Mirzapuram Raja. The roles she played here as "Mohini" or her parts in **Mayalamari** or **Keelugurram** were not as heroines but unpleasant characters. Just when it seemed as if she might get permanently cast in these roles she was offered a lead role in **Palleturipilla**. With this Anjali became the director's choice for epic heroines like "Sita" and "Anasuya" or historic roles like "Sakkubai" and "Anarkali". She seemed to symbolise gentleness, patience, and chastity. She could play a demon delighting her audience and then move them to tears with her performance of "Sita".

She has acted in a series of films like **Srilakshmamma Katha**, **Anarkali**, **Suvarna Sundari**, **Charanadasi**, **Chenchulakshmi**, **Ilavelpu**, **Lavakusa** and **Badipanthulu**. She has also acted in Tamil and Hindi films. She has a distinct style of her own free of the influence of other actresses.

Anjali Devi also established her reputation as a producer and the films she produced under the banner of *Anjali Pictures* have been successes, unparalleled as musical hits. She was Vice President of the Indian Film Chamber of Commerce in 1960. The first woman to assume a position of such responsibility in the Films Division, she has won several awards and honours for her acting. She received the prestigious "Raghupathi Venkayya Naidu Award" in 1995 from the Andhra Pradesh government.

The heroine, according to Anjali Devi has always been used as a doll, subjugated by heroes. Commenting on the stark violence in Telugu cinema today, she recalls that two decades ago the censors refused to allow a scene in **Bhakta Tukaram** in which Nagabhushanam's hand was shown bleeding. *"Where are the censors today?"*, she asks.



సరోజినీ రేగాని. ఆంధ్రప్రదేశ్‌లోని మహిళా చరిత్రకారులలో మొదట పేర్కొనదగిన వారు సరోజిని రేగాని. భారతదేశ చరిత్రలోని ఉజ్వల ఘట్టాలను అక్షరబద్ధం చేసే పనిలో అర్ధశతాబ్దం పాటు అలుపులేకుండా పరిశ్రమించారు సరోజిని.

ఈమె సికింద్రాబాద్‌లోని సిక్‌విలేజ్‌లో ఒక యాదవ కుటుంబంలో జన్మించారు. ఈమె తల్లి రత్నమ్మ తండ్రి రేగాని రామచంద్రరావు. తాత ముత్తాతలందరూ మిలటరీలో పనిచేశారు. సరోజిని ప్రాథమిక విద్య సికిందరాబాద్‌లోని కీస్ హైస్కూల్‌లో, హైస్కూలు విద్య రాజమండ్రిలో అభ్యసించారు. నాగపూర్ విశ్వవిద్యాలయంలో చరిత్ర ప్రధానాంశంగా ఎమ్.ఏ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హిస్టరీ లెక్చరర్‌గా చేరి, అప్పటి నుంచి చరిత్ర పరిశోధనలో, చరిత్ర రచనలో తలమునకలుగా పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ అయిన 'స్టేట్ ఆర్కైవ్స్' డైరెక్టరుగా ఉండి ఆ సంస్థ అభివృద్ధికి కృషిచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్రోద్యమ చరిత్రను సంకలన పరిచేందుకు ఏర్పాటైన రాష్ట్ర కమిటీకి కన్వీనర్‌గానూ, పరిశోధనా అధికారిగానూ పనిచేశారు. ఈ పని 1966 నుండి 1983 వరకూ సాగింది. ఇంత పెద్ద పరిశోధనలో భాగంగా ఉంటూనే, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చి (న్యూఢిల్లీ) లో సభ్యులుగా, స్వాతంత్ర సమరయోధుల సంక్షేమ సంఘపు సలహా కమిటీ సభ్యులుగా, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సాంఘిక శాస్త్రాల విభాగానికి డీన్‌గా, బాధ్యతాయుతమైన స్థానాలలో ఉన్నారు. ఎన్.సి.ఇ.ఆర్.టి నుంచి చరిత్ర పుస్తకాల రచనకై ఏర్పడిన జాతీయ కార్యనిర్వాహక కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాల మేరకు రుమేనియాలో పర్యటించి అక్కడ బుఖారెస్ట్, జెస్సి విశ్వవిద్యాలయాల్లోనూ, ప్రాగ్‌లోని ఓరియంటల్ రిసెర్చ్ కేంద్రంలోనూ భారత జాతీయోద్యమం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. ఆమె రాసిన పరిశోధన వ్యాసానికి బల్గేరియా ప్రభుత్వం నుండి 'జార్జిడిమిత్రోవ్' స్వర్ణ పతకాన్ని బహుమతిగా పొందారు. ఆర్కైవల్ కీపింగ్ మీద మాస్కోలో 1972వ సంవత్సరంలో జరిగిన అంతర్జాతీయ సమావేశానికి భారత ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు.

చరిత్ర గురించి ఈమె రాసిన పుస్తకాలు, సంపాదకత్వం వహించిన



సంపుటాలు, సంకలనాలూ అనేకం. నిజాం-బ్రిటీష్ రిలేషన్స్ (1724-1857) అనే పుస్తకాన్ని రచించారు. భారత స్వాతంత్రోద్యమపు ఉద్వేగభరిత క్షణాలకు అక్షరరూపం ఇచ్చి శాశ్వతం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నవారి వివరాలతో వెలువడిన మూడు గ్రంథాలకు సంపాదక బాధ్యత వహించారు. భారత జాతీయ కాంగ్రెసు చరిత్ర మూడవ సంపుటంలో "దేశ విభజన రోజు భారతదేశం" అనే విభాగాన్ని రాశారు. 'ఉస్మానియా జర్నల్ ఆఫ్ హిస్టారికల్ స్టడీస్' కు వ్యవస్థాపక సంపాదకురాలు. స్టేట్ ఆర్కైవ్స్ వారు ప్రచురించే 'ఇతిహాస్' అనే పరిశోధనా పత్రికకు కూడా వ్యవస్థాపక సంపాదకురాలు. పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎకడమిక్ కమిటీలలో సభ్యులుగా ఉండి, ఆ విద్యాలయాల చరిత్ర విభాగ అభివృద్ధికి విలువైన సూచన లిచ్చి విశేష కృషి చేశారు. తెలుగు విజ్ఞాన సర్వస్వాన్ని పునర్నిర్మించే పనికోసం నియమించిన సంపాదకవర్గంలో సరోజినీ రేగాని ఉన్నారు. 'ఆంధ్రప్రదేశ్ సంక్షిప్త చరిత్ర' గ్రంథానికి సంపాదకురాలు. భారత మధ్య ప్రాచ్య సాంస్కృతిక అధ్యయన సంస్థకు కొంతకాలం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

Sarojini Regani, one of the first women historians of Andhra Pradesh, was born in a Yadav family in Secunderabad to Regani Ramachander Rao and Rathnamma. She studied at Keyes High School and then at Rajahmundry Secondary School.

After securing an M.A. in History from Nagpur University, she began to teach history at Osmania University and has devoted herself to historical research. She was Director of the Andhra Pradesh State Archives. She was research officer and convenor of the State Committee set up to write the History of the Freedom Struggle in Andhra Pradesh from 1966 to 1983.

She has been a member of the Indian Council of Historical Research, New Delhi, on the Advisory Committee of the Freedom Fighters' Welfare Association, on the National Steering Committee for History Text Books of NCERT and Dean of Social Sciences, Osmania University.

She was awarded the Georgi Dimitrov Gold Medal by the People's Republic of Bulgaria for a paper on the Indian National Movement which she presented during her tour of Bucharest, Jessy and Romania, and Prague at the instance of the University Grants Commission. She was the official Indian Representative for an International Seminar on "Archival Keeping" at Moscow.

Sarojini has written several books, which include **Nizam-British Relations (1724-1857)**, **Highlights of the Freedom Movement in Andhra Pradesh**, and has edited three volumes of **Who is Who of the Freedom Struggle in Andhra Pradesh**. She has contributed to the **History of the Indian National Congress Centenary Volumes**.

A founder editor of **Itihas** a research journal published by the state archives, she is General Editor for a proposed project on the "Comprehensive History of Andhra Pradesh". Her painstaking research and documentation provide valuable information on the history of Andhra Pradesh and the Freedom Struggle.



IGNATIUS
1928

ఏరువ ఇగ్నేషియస్. క్రైస్తవ మిషనరీలు ఆంధ్రదేశంలో విద్యావ్యాప్తికి, ముఖ్యంగా బాలికల, దళితుల విద్యకోసం కృషి చేశారనే విషయం అందరికీ తెలిసిందే. అలాంటి మిషనరీలలో పనిచేసిన క్రైస్తవ మహిళ సిస్టర్ ఇగ్నేషియస్. ఆమె గుంటూరు జిల్లా పాటిబండ గ్రామంలో జన్మించారు. తలిదండ్రులు కాథలిక్ మతంలో ప్రగాఢ విశ్వాసం గలవారు. ఇగ్నేషియస్‌ని కూడా ఆ విశ్వాసాల ప్రకారమే పెంచారు. ఆమె తన జీవితాన్ని మానవసేవకే అంకితం చేయాలన్న నిర్ణయంతో జీసస్ మేరీ జోసెఫ్ సొసైటీలో సన్యాసినిగా చేరి, తన జీవిత మార్గాన్ని ఎంచుకున్నారు. తెలుగు సాహిత్యంలో ఎమ్.ఎ. పూర్తిచేసి ఉపాధ్యాయినిగా తన వృత్తిని కూడా ఎంచుకున్నారు. ఉపాధ్యాయినిగా, ప్రధానోపాధ్యాయినిగా, ప్రిన్స్‌పాల్‌గా, జీసస్ మేరీ జోసఫ్ సొసైటీకి చెందిన అనేక సంస్థలలో పనిచేశారు.

బాలికలను పౌరులుగా తీర్చిదిద్దటంలో ఆమెకున్న శ్రద్ధ, ఆసక్తి ఎన్నదగినవి. విద్యార్థినులలో ఆధ్యాత్మిక, నైతిక విలువలను ఇనుమడింపజేస్తూ, అదే సమయంలో వారు ఈ ఆధునిక ప్రపంచంలో సమర్థులైన, బాధ్యతగలిగిన పౌరులుగా తయారయ్యేందుకు అవసరమైన శిక్షణనిస్తూ, ఇగ్నేషియస్ ఉపాధ్యాయ వృత్తిలో కొత్త ఒరవడి సృష్టించారు. క్రైస్తవ మతంలోని సేవాభావాన్నీ, ప్రేమతత్త్వాన్నీ నరనరానా ఇంకించుకున్న సిస్టర్ ఇగ్నేషియస్, తన ప్రేమాస్పద సేవలను ఎలాంటి అవధులూ, పరిమితులూ లేకుండా బీదవారికి అందించారు. సమాజంలో నిర్లక్ష్యం చేయబడిన, వెలివేయబడిన బాలికలకు తన ప్రేమలో ఆశ్రయమిచ్చారు. ఆమె బాలికల పట్ల ఎంత ప్రేమ జూపిస్తారో అంతగా వారినుంచి క్రమశిక్షణను కోరతారు. చదువులో, సమయపాలనలో, ఆహార విషయాలలో క్రమశిక్షణ లేని బాలికలను తన మాటలతో ఓపికగా ఒకదారికి తేవటం ఆమె ప్రత్యేకత. ప్రధానోపాధ్యాయినిగా, బాలికలలో దాగివున్న తెలివితేటలనూ, ప్రతిభా విశేషాలనూ గుర్తించి వాటిని వెలికి తీసుకు రావటానికి కావలసిన అవకాశాలను కల్పించేవారు. అందువల్లనే బాలికలకు ప్రీతిపాత్రమైన స్నేహితురాలు కాగలిగారు. బాలికలకు పలు లక్ష్యాలను పరిచయం చేయటం, వారి స్వభావానికీ, ప్రతిభకూ తగిన లక్ష్యాన్ని అందుకోవాలనే పట్టుదల కలిగించటం, దానికోసం మార్గాలను అన్వేషించే పద్ధతులు సూచించటం, అవకాశాలను అందించటం వీటిని ఒక తపస్సుగా సిస్టర్ ఇగ్నేషియస్ చేశారు. ఆమె కృషి ఫలించిందని చెప్పటానికి ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర దేశాలలోనూ, అనేక రంగాలలో పనిచేస్తూ సామాజిక అభ్యున్నతికి పాటుపడే ఆమె శిష్యులే మంచి ఉదాహరణలు.

జీసెస్ మేరీ జోసఫ్ విద్యా సంస్థలకు పెద్దగా వ్యవహరిస్తూనే, ఆమె బైబిల్ గ్రంథాన్ని తెలుగులోకి అనువాదం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆపని తలపెట్టిన ఆంధ్రప్రాంతపు క్యాథలిక్ బైబిల్ అనువాద కమిటీలో ఆమె సభ్యురాలిగా, కార్యదర్శిగా పనిచేశారు. బైబిల్ అనువాదపు పని గురించి ఇగ్నేషియస్ "నా జీవితంలో ఇది పెద్ద విజయమనుకుంటాను" అంటారు.

ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఇగ్నేషియస్ సేవా కార్యక్రమాలు మరింత పెరిగాయి. ప్రార్థనలు, బైబిల్ పఠనం, మానవసేవ, వీటితో పాటు వర్తమాన సమాజంలో వస్తున్న ఆధునిక మార్పులనూ, రీతులనూ ఎప్పటికప్పుడు పుస్తకపఠనం ద్వారా తెలుసుకుంటూ, ఆ జ్ఞానంతో, తన దగ్గరకు సలహాల కోసం వచ్చేవారికి సహాయ పడుతున్నారు.

"సామాజికాభివృద్ధికి నావంతు కృషి నేను చేశానని తృప్తిగా, ఆనందంగా ఉన్నాను" అంటారు సిస్టర్ ఇగ్నేషియస్.

Yeruva Ignatius. The contribution of Christian missionaries to the cause of education and their commitment to educating women and dalits is well known. Sister Ignatius is one of many such missionaries. Born in a family of devout Catholics from Patibanda in Guntur District she decided to dedicate her life to the service of humanity. Joining the Jesus Mary Joseph Society as a nun, she took a Masters degree in Telugu Literature. Starting as a teacher, she moved on to become Headmistress and then Principal, in the various institutions run by the Jesus Mary Joseph Society.

Committed to making young women worthy citizens, she instilled spiritual and moral values in them while preparing them to take their rightful places efficiently and capably in the modern world. She provided a new direction for teachers. A true Christian, she served the poor and weak ceaselessly. She took care of destitute children and taught them the value of discipline, constantly advising them on matters concerning their study, their time and their food. This was her distinction.

As headmistress and a cherished friend of all students, she nurtured their talent and intelligence and helped them blossom. Sister Ignatius opened up new avenues to her students, helped them identify the one most suited to their capacity and gave them the determination to reach the goal. Her success is visible in the number of her students scattered across the country and abroad working in various fields.

While heading the institution, Sister Ignatius began to translate the Bible into Telugu. She was Secretary and Member of the Catholic Bible Translation Committee. She considers her work on the Bible the achievement of her life. Her activity has increased after retirement. Bible Readings, Prayer Meetings and serving people in need. She likes to study the changes that modernisation brings so that she is equipped to help those who approach her for guidance. Satisfied that she has done her bit for society, Yeruva Ignatius is a person at peace with herself.



T.N. Sadalakshmi
(1928)

టి.ఎన్. సదాలక్ష్మి. గత యాభై సంవత్సరాలుగా మాదిగ ప్రజల అభివృద్ధికీ, ఇతర బలహీన వర్గాల, దళితుల అభివృద్ధికీ అవిశ్రాంతంగా కృషి చేస్తున్న రాజకీయ నాయకురాలు తక్కెళ్ళ సదాలక్ష్మి. ఆమె హైదరాబాదులో బొలారంలోని పెన్షన్‌పురాలో జన్మించారు. ఆమె తలిదండ్రులు కర్రా గోపమ్మ, కొండయ్యల ప్రోత్సాహంతో, గాంధేయవాది పులి నరసింహులు గారి శిష్యురాలుగా సామాజిక రాజకీయ విషయాలలో ఆసక్తి పెంచుకున్నారు. సంఘ సంస్కర్త అరిగే రామస్వామి ప్రభావం కూడా ఈమె మీద ఉంది. కీస్ హైస్కూల్ నుంచి అత్యుత్తమ విద్యార్థిగా బైటికి వచ్చారు.

విద్యార్థి దశలోనే జీరా కాంపౌండ్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ ఉపన్యాసం విని, రాజకీయ రంగంలో ప్రవేశించాలనే నిర్ణయం తీసుకున్నారు. వైద్యం చదువుకోవాలని మద్రాసు వెళ్ళి మధ్యలో ఆ చదువు ఆపి తిరిగివచ్చి, 1952 పార్లమెంటు ఎన్నికలలో పెద్దపల్లి నియోజక వర్గం నుండి రిజర్వుడు స్థానానికి పోటీ చేసి గెలిచారు. అప్పటినుంచీ ఆమె రాజకీయ జీవితంలోనే పూర్తిగా మునిగిపోయారు. 1957వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కామారెడ్డి నియోజక వర్గం నుంచి రిజర్వుడ్ అభ్యర్థిగా విజయం సాధించి, అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఆమె వాక్చాతుర్యంతో, ప్రతిభతో ఆ పదవిని ఎంతో సమర్థంగా నిర్వహించారు.

సదాలక్ష్మి దేవాదాయ శాఖామంత్రిగా (1963 - 64) ఆ శాఖలో ఎన్నో మంచి మార్పులు తీసుకొచ్చారు. దేవాలయాలకు దళితులనూ, స్త్రీలనూ ట్రస్టు సభ్యులుగా నియమించటం సదాలక్ష్మిగారే ప్రారంభించారు. షెడ్యూల్ కులాల వారిని అర్చకులుగా నియమించాలనే నిర్ణయం ఆమె తీసుకున్నారు. ఆ రోజులలో ఆ నిర్ణయం చాలా సాహసోపేతమని దేశవ్యాప్తంగా స్పందన వచ్చింది. షెడ్యూల్ కులాల వారికి అర్చకులుగా శిక్షణ ఇవ్వటానికి యాదగిరి గుట్టలో ఒక శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పారు. దేవాలయ భూములను వేలంపాట ద్వారా కాకుండా, పేద షెడ్యూల్ కులాల వారికి లీజుకి ఇచ్చే విధానం ఆమె మంత్రిగా ఉన్నరోజులలోనే ప్రవేశపెట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానపు పాలనా సామర్థ్యం మెరుగు పడటానికి ఒక ఐ.ఏ.ఎస్ అధికారిని నియమించాలని ఆమె తీసుకున్న నిర్ణయం నేటికీ కొనసాగుతోంది.

ఆమె సాంఘిక సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలకు కూడా మంత్రిగా ఉండి వాటిలో ఎన్నో మార్పులు చేశారు. షెడ్యూల్ కులాలకు ఫైనాన్స్ కార్పొరేషన్ నెలకొల్పి, దానిద్వారా ఆయా కులాలవారికి పక్కా ఇళ్ళు నిర్మించి ఇచ్చారు. ప్రభుత్వ హాస్టళ్ళ పనితీరును సంస్కరించి సరిదిద్దారు. గుడిసెవాసుల సంఘానికీ, బలహీన వర్గాల సహకార సంఘానికీ ఆమె ఎంతో సేవచేశారు. బూర్గుల రామకృష్ణరావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో, ప్రస్తుతం ఉన్న గౌలిగూడా బస్‌స్టేషన్ నిర్మించటానికి, అక్కడ తరతరాల నుంచీ ఉంటున్న వాల్మీకి దేవాలయాన్ని తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. సదాలక్ష్మి ప్రభుత్వ నిర్ణయాన్ని ఎదిరించి ఆ దేవాలయాన్ని నిలబెట్టారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో నాయకురాలిగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారు. బాబు జగ్‌జీవన్‌రాం ట్రస్టును నెలకొల్పి సలహాదారుగా ఉన్నారు. అరుంధతి మహాసభకు కార్యదర్శిగా, వెనుకబడిన వర్గాల ఫెడరేషన్ కోశాధికారిగా, వాల్మీకి మహాసభకు అధ్యక్షులుగా ఉన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ గురించి సదాలక్ష్మి 1972లోనే మాట్లాడారు. 1982లో సదాలక్ష్మిగారు తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీకి ఉపాధ్యక్షులయ్యారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. 1994లో జరిగిన అరుంధతీ మహాసభలో సదాలక్ష్మి ప్రసంగ స్ఫూర్తితోనే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. ఆ సమితికి ఆమె ముఖ్య సలహాదారుగా ఉన్నారు.

రాజకీయ రంగంలో ఇలాంటి కీలక పాత్ర పోషించిన సదాలక్ష్మిగారికి వంట చేయటం, అతిథులకు తన చేతులతో వడ్డించి కొసరి కొసరి తినిపించటం చాలా ఇష్టం. వ్యవసాయం ఆమె వృత్తి. షంషాబాద్ దగ్గర ఉన్న పొలంలో తాను మంత్రిగా ఉన్న రోజులలో కూడా వ్యవసాయం చేస్తూ, ఆ సంపాదనతో నిజాయితీగా జీవించారు. "నిజాయితీగా పనిచేయటం వల్లనే ఈ వయసులో కూడా నిద్రమాత్రలతోగానీ, మద్యపానంతోగానీ పనిలేకుండా హాయిగా నిద్రపోగలుగుతున్నా" నన్నారు సదాలక్ష్మి.

[illegible] Born in Pensionpura, Secunderabad, Takkella Sadalakshmi has worked tirelessly for the last fifty years for the development of Madigas, dalits and other marginalised groups. With encouragement from her parents Karra Gopamma and Kondayya, she became a disciple of the Gandhian Puli Narasimhulu, broadening her knowledge and understanding of social and political issues. The social reformer Arige Ramaswami also influenced her. She passed out of Keyes High School as a meritorious student.

When she was still a student, hearing Baba Saheb Ambedkar speak at a meeting in Jeera compound made Sadalakshmi decide to enter politics. She went to Madras to study medicine but gave it up and returned to contest from the reserved constituency of Peddapalli in the Parliamentary Elections in 1952. After winning that election she was completely absorbed in politics. In 1957, contesting as the reserved candidate from Kamareddy she won and was elected Deputy Speaker. Her eloquence, capacity and efficiency earned her the respect of her peers.

Sadalakshmi was Minister of Endowments and brought many positive measures into the department. She had dalits and women nominated as members of the Trust. She brought in a resolution that persons belonging to the Scheduled Castes should be appointed as priests. A controversial and bold resolution in those days, this evoked nationwide response. She set up a training school in Yadagirigutta for scheduled caste individuals who wanted to become priests. She ushered in the practice of leasing temple land to poor dalits instead of auctioning them off to the highest bidder. She initiated the practice of appointing an IAS officer to oversee the affairs of the Tirumala Tirupathi Devasthanam.

She was also Minister of Social Welfare and Women and Child Development introducing many positive changes. She set up the Scheduled Caste Finance Corporation and provided proper housing through the Corporation. She checked and improved the functioning of government hostels, and worked for the Associations of Hut Dwellers and Weaker Sections. Burugula Ramakrishna Rao, during his tenure as Chief Minister wanted to demolish the age-old Valmiki Temple to construct the Gowliguda Bus Stand. Sadalakshmi opposed this move and preserved the temple. She led the struggle for a separate Telangana. She is an Advisor to the *Babu Jagjivan Ram Trust*, which she set up, and is also Secretary of the *Arundathi Mahasabha*, Treasurer of *Backward Classes Federation* and President of the *Valmiki Mahasabha*.

As early as 1972 she raised the issue of classifying the Scheduled Castes. The Madiga Reservation Porata Committee was set up as a consequence of her speech at the Arundathi Mahasabha in 1994. Sadalakshmi joined the Telugu Desam Party in 1982 and was its Vice President. She was member of the Legislative Council for two terms.

Sadalakshmi the politician is a farmer and a woman who loves cooking and serving food. Even as a minister she farmed her land in Shamshabad and was known for her integrity. This integrity ensures that she needs no security guards, sleeping pills or liquor to sleep peacefully at night.

SNEHALATH
BHOOPAL
(1928)

స్నేహలతా భూపాల్. ఇంట్లో పాడి చేసేది స్త్రీలైనా వ్యవసాయపు పనులన్నీ స్త్రీలు చేసినా అది ఒక పరిశ్రమగా, వ్యాపారంగా చేసేటప్పుడు వాటి నిర్వాహణాధికారులుగా గుర్తింపు పొందే స్త్రీలు అరుదు. అందులో స్త్రీలకు నైపుణ్యం లేదనే మాట వెంటనే వినపడుతుంది. ఐతే మనకు వినబడే మాటలకూ, వాస్తవాలకూ చాలాసార్లు పొంతన కుదరదు. పాడి పరిశ్రమ నిర్వాహణలో స్త్రీల నైపుణ్యానికి ఉదాహరణ స్నేహలతా భూపాల్. ఆమె దక్షిణాసియాలో పశువుల పెంపకం చేపట్టిన మహిళలలో మొదటి వ్యక్తి.


స్నేహలత హైదరాబాదులో ఒక భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. ఆమె తండ్రి నిజాం వద్ద ఆఫీసరుగా ఉండేవారు. ఇంటి వాతావరణమంతా భూస్వామ్య విలువలతో, అహం కారాలతో స్త్రీలను అణచివేసే నిరంకుశత్వంతో నిండి ఉండేది. స్నేహలత స్కూలు జీవితం కూడా అనేక కట్టుబాట్ల మధ్యా, నిర్బంధాల మధ్యా సాగింది. స్కూలు చదువు పూర్తికాగానే పై చదువులు చదవాలని ఆశపడితే, ఆ అవకాశం లేకుండా బలవంతపు వివాహం జరిగింది. ఆ జీవితం ఆమెను చాలా అశాంతి పెట్టింది. జాతీయోద్యమం వైపునుంచి ఎంతగా స్నేహలతను ఆకర్షిస్తున్నా నిజాంకు సన్నిహితమైన కుటుంబం కావడం వల్ల ఆమె మనోభావాలన్నీ అణచివేసుకోవాల్సి వచ్చింది. మామగారి ఇంట్లో కూడా స్త్రీల అణచివేతే. నైజాం రాజ్యం భారతదేశంలో కలిసిపోవటం, ఇతర చిన్న సంస్థానాలు కూడా స్వతంత్రభారతదేశంలో విలీనం కావటం స్నేహలతలో జీవితంపై ఆశను రేకెత్తించాయి. ఆ సమయంలో స్నేహలత, స్త్రీల బతుకులను ఇళ్లకు కట్టివేసే ఫ్యూడల్ సంకేతాలుగా తాను భావించే మంగళసూత్రాన్నీ, మెట్టెలను తీసిపారేసి తన పద్ధతిలో స్వేచ్ఛా ప్రకటన చేశారు. అప్పటి నుంచీ ఇప్పటివరకూ ఆమె తన కిష్టమైన వృత్తులనూ, ప్రవృత్తులనూ చేసుకుంటూ, ఆచరిస్తూ పోతున్నారు.

1950-69 సంవత్సరాల మధ్య కాలంలో భారతీయ సైన్యానికి వైజ్ఞానిక కార్యక్రమాలు, వికలాంగులకు కుటీర పరిశ్రమలూ, జాతీయ పొదుపు కార్యక్రమాలూ నిర్వహించారు. రాష్ట్రంలో మొదటి బాడ్మింటన్ (షటిల్) అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేశారు. బాలల సంక్షేమ సంస్థకూ, జంతువుల సంక్షేమ సంఘానికీ (ఎస్.పి.సి.ఎ) ఉపాధ్యక్షులుగా పనిచేశారు. వ్యవసాయం, పశుపోషణ ఆమెకు చిన్నతనం నుంచీ ఇష్టమైన పనులు. 1969లో ద్రాక్షతోటలువేసి ద్రాక్ష పండించి తానే అమ్మకాలను కూడా నిర్వహించారు. సూపర్ బజార్‌లో ప్రథమంగా ఉత్పత్తిదారుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. విదేశాలకు కూడా ద్రాక్ష పండ్లను ఎగుమతి చేశారు.

1970వ సంవత్సరంలో కామధేను డైరీఫారం పెట్టి పాడి పరిశ్రమలో ప్రవేశించారు. దానికోసం ఆమె బెంగుళూరులోని జాతీయ పాడి పరిశోధనా సంస్థ ఫారంలో శిక్షణ పొందారు. ఆధునిక పద్ధతులలో, పశువులకు గాలి బాగా ప్రసరించే షెడ్లు, హాయిగా పశువులు సంచరించేందుకు విశాలమైన దొడ్లు నిర్మించి డైరీ నడిపారు. దూడల పెంపకంలో ఎంతో శ్రద్ధ పెట్టేవారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పాడిపరిశ్రమ రంగంలో స్నేహలత కృషిని ప్రశంసించింది. ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి వారి నుంచీ, తిమ్మారెడ్డి ఫౌండేషన్ నుంచీ పశువుల పెంపకంలో స్నేహలత చూపిన పనితనానికి పురస్కారాలు లభించాయి.

చిన్నతనంలో అణచివేతకు గురి అవటంతో స్నేహలతకు స్త్రీ స్వేచ్ఛ గురించీ, స్త్రీల హక్కుల గురించీ ఎంతో ఆర్తి. తనకు అవకాశమున్నప్పుడల్లా మహిళాభివృద్ధికోసం పనిచేస్తున్నారు. 1988వ సంవత్సరంలో హైదరాబాదులో వారం రోజులపాటు స్త్రీ మేళాను నిర్వహించి స్త్రీల సమస్యలు చర్చించారు. స్త్రీల కళలనూ, చేతివృత్తులనూ ప్రోత్సహించారు. స్త్రీలకు, అసెంబ్లీలలో, పార్లమెంటులో 33% రిజర్వేషన్ ఉండాలనే ప్రతిపాదన వచ్చినప్పటినుండీ, దానిని సాధించేందుకు స్నేహలత రకరకాల కార్యక్రమాలు చేపట్టారు. మహిళా రాజకీయ అధికార వేదికను ఏర్పరచి పనిచేస్తున్నారు.

Snehalatha Bhoopal. Although women routinely mind livestock and agricultural work as part of their daily duties it is rare for women to achieve recognition as cattle breeders or farmers. Snehalatha hails from a feudal Samsthanam in Hyderabad. Her father being an officer with the Nizam, the environment at home was feudal, oppressive and authoritarian. There were many controls during her schooling and as soon as she finished school she was forced to marry without any option to study further. Snehalatha hated this. Although during her school days she was influenced by the Freedom Struggle, the environment at home was not conducive to her participation. Her father-in-law's household was no different and her mother-in-law also suffered great oppression. When the Nizam's Dominions and other princely states joined the Indian Union, Snehalatha's hopes soared. She promptly cast off the mangalsutra and mettelu, which



she considered symbols of women's feudal oppression.

Since 1950 Snehalatha has taken up activities of her choice. From 1950 to 1969 she worked on several issues like scientific programmes for the armed forces, cottage industries for disabled persons and national savings programmes. She was Secretary of the first badminton association in the state. She worked for the *Children's Welfare Trust* and *the Society for Prevention of Cruelty against Animals. A* lover of farming and animal husbandry, she planted vineyards and marketed the produce herself in 1969. She set up outlets for farmers' produce in superbazars and exported grapes during this period.

In 1970 she established the *Kamadhenu Dairy Farm* undergoing training at the National Institute of Cattle Research of Bangalore. Her Dairy Farm was modern with airy sheds and open space for the cattle to roam freely and paid special attention to rearing calves. Snehalatha's work in the area of cattle breeding has been recognised and honoured by the Andhra Pradesh Agricultural University, The Andhra Pradesh Animal Husbandry Development Corporation and the Thimma Reddy Foundation. One of the finest cattle breeders in South Asia, Snehalatha has firmly believed in women's freedom and equal rights from her youth.

From 1988 to 1992 Snehalatha organised three *Streemelas* to focus women's development, exhibit their crafts and enable them to market their products. A firm believer in political participation, she supports 33% political reservation for women and has organised campaigns around this demand. She was instrumental in setting up *Mahila Rajakiya Adhikara Vedika*, a forum to demand political representation for women.

రావు బాలసరస్వతి దేవి. రావు బాల సరస్వతి పాట శ్రోతలను అందమైన కలల ప్రపంచంలోకీ, ఊహాలోకాల్లోకీ ప్రయాణం చేయించగలిగేనంత మధురమైనది. "ఆ తోటలో నొకటి ఆరాధనాలయము, ఆలయములోని అందగాడెవరె" అన్న ఆమె పాట అప్పటినుంచీ ఇప్పటివరకూ ఆంధ్రదేశంలోని సంగీతాభిమానుల హృదయాలలో మృదు సంగీత పరిమళాలను వెదజల్లుతూనే ఉంది.

నాలుగేళ్ళ వయసులో స్టేజీ ఎక్కి ఒంకూ గొంకూ లేకుండా, రాగం తప్పకుండా, అపస్వరం రానీయకుండా, పాడిన బాలసరస్వతి ఆరేళ్ళ వయసులో గ్రామఫోను రికార్డు కోసం పాడారు. హెచ్.ఎమ్.వి కంపెనీవారి కుచేల, ప్రహ్లాద నాటకాల కోసం ఆమె పాడారు. 'పరమ పురుష పరంధామ' పాటని సోలో రికార్డుగా విడుదల చేశారు. ఏడేళ్ల వయసులో సినిమాలో నటించి పాటలు కూడా పాడారు. సతీ అనసూయ సినిమాలో నటిస్తున్న ఏడేళ్ళ చిన్నారి బాలసరస్వతి పాటవిని. కె.ఎల్.సైగల్, కె.సి.డే వంటి సుప్రసిద్ధ గాయకులు పైమరచి పోయేవారు. ఆమె 'బాలయోగిని', 'తుకారాం', 'ఇల్లాలు' సినిమాలలో నటించారు. పదిహేనేళ్ళ వయసొచ్చేసరికి పదమూడు సినిమాలలో నటించారు. రేడియోలో మొదటిగా లలితగీతాలు పాడిన వారిలో బాలసరస్వతి ఒకరు.

చిన్నతనంలో అలత్తూరు సుబ్బయ్యగారి దగ్గర మూడు సంవత్సరాల పాటు కర్ణాటక సంగీతం నేర్చుకున్నా బాలసరస్వతి ఎక్కువగా పాడినవి హిందూస్తానీ రాగాలే. ఈమెకు పాశ్చాత్య సంగీతంలోనూ ప్రవేశం ఉంది. పియానో నేర్చుకున్నారు. తెలుగు సినిమాలలో మొట్టమొదటి నేపథ్యగాయని బాలసరస్వతీదేవి. చిత్తూరు నాగయ్య తీసిన 'భాగ్యలక్ష్మి' సినిమాలో ఆమె కమలా కోట్నీస్‌కు నేపథ్యగానం చేశారు. సి.ఆర్. సుబ్బరామన్, వేణు, రమేష్ నాయుడు, పెండ్యాల నాగేశ్వరరావు వంటి సంగీత దర్శకులందరి దగ్గరా ఆమె పాటలు పాడారు. సాలూరు రాజేశ్వరరావు గారితో కలిసి ప్రైవేట్ రికార్డులుగా ఆమె పాడిన "పొదరింటిలో నుండి" "రావే రావే కోకిలా" "పాట పాడుమా కృష్ణా" మొదలైన పాటలు ఆంధ్ర దేశంలో ఇంటింటా మారుమోగాయి. బాలసరస్వతి పాటలు సంగీత సాహిత్య సరస సమ్మేళనాలు. తెలుగు సాహిత్యంలో పేరుపడిన కవులందరి పాటలూ ఆమె పాడారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి "రెల్లుపూల పానుపుపైన" "మల్లెపూలు, మల్లెపూలు" బసవరాజు అప్పారావు "తలుపుతీయు నంతలో తత్తరమది ఏలరా" ఆరుద్ర "చలిగాలి వీచింది తెలవారబోతోంది" దాశరథి "నిండు పున్నమి పండువెన్నెల" సి. నారాయణరెడ్డిగారు తెలుగులో అనువదించిన "మీరా భజనలు", ఇలా ఎందరి కవుల పాటలకో తన గొంతుతో జీవం నింపారు. 1948వ సంవత్సరంలో విజయవాడలో రేడియో కేంద్రం ప్రారంభించినపుడు మొదట పాడిన బాలసరస్వతి మళ్ళీ ఆ కేంద్రపు స్వర్ణోత్సవాలలోనూ పాడారు.

ఎంతో మంచి గాత్రం, గాయనిగా రాణించేందుకు కావలసిన ప్రతిభ వ్యుత్పత్తులన్నీ ఉన్న బాలసరస్వతి కేవలం రెండున్నరవేల పాటలు మాత్రమే పాడటం దురదృష్టమని చెప్పాలి. పెళ్ళయిన తర్వాత ఆమె పాటలు పాడటం క్రమంగా తగ్గించి, చివరకు పూర్తిగా మానేశారు. జమిందారీ కుటుంబంలోకి కోడలుగా వెళ్ళిన ఆమె ఆ కుటుంబపు మర్యాదలకూ, కట్టుబాట్లకూ లోబడి సినిమాలలో పాటలు పాడటం మానేయవలసి వచ్చింది. చాలాఏళ్ళపాటు ఆంధ్రదేశానికి దూరంగా మైసూరులో నివసించిన బాలసరస్వతి ప్రస్తుతం హైదరాబాదులో ఉన్నారు.

"నచ్చనిదేదైనా ఉంటే మార్చడానికి వీలుంటేనే పాడేదాన్ని. పాట విషయంలో గాయనికి అంత స్వేచ్ఛ ఆ రోజుల్లో ఉండేది."

వృత్తిలో అంత స్వేచ్ఛను కోరుకుని, సాధించిన బాలసరస్వతి, వివాహంతో ఆ స్వేచ్ఛను కోల్పోవలసి రావటం కళాకారులుగా స్త్రీల పరిస్థితిని తెలుపుతుంది.

Ravu Balasaraswati Devi's voice can send her listeners into ecstasies. Her song "Aa thotalo" fills the heart of music lovers with delight to this day. Balasaraswati who went on stage and sang without a tremor at the age of four, sang at the age of six for a gramaphone recording of **Prahlada** and **Kuchela**. She also released a solo record. At seven she acted in a few films and sang in them. By the time she was fifteen she had acted in thirteen films. She was among the first few vocalists to sing light music on the radio.

Although she learnt Carnatic music for two years from Allathuru Subbayya, Balasaraswati sang mostly Hindustani ragas. She is also familiar with western music and has learnt to play the piano. The first playback singer in Telugu cinema, Balasaraswati sang for Kamala Kotnis in Chittoor Nagaiah's film **Bhagyalakshmi**. She has sung for music directors like C.R. Subbaraman, Venu, Ramesh Naidu, Pendyala Nageshwar Rao and others and has recorded several duets with Saluru Rajeswar Rao which are heard in every home in Andhra Pradesh.

Balasaraswati's songs are a feast in which literature and music converge. Her vibrant voice has brought to life the work of major poets like Devulapalli Krishnasastri, Arudra, Dasaradhi and C. Narayan Reddi's Telugu Mira Bhajans to name a few. Balasaraswati who sang in 1948 at the inauguration of the Vijayawada Station of AIR sang again at its Golden Jubilee. In spite of a superb voice and considerable talent, Balasaraswati sang only about 2500 songs. Marrying into a Zamindari family Balasaraswati was bound by its dignity and its code of conduct to desist from singing in films or in public. She gradually stopped singing altogether after marriage. For many years she lived in Mysore far away from Andhra Pradesh moving recently to Hyderabad.

"I would agree to sing only if I had the right to alter a lyric I did not like. A singer could exercise that freedom in those days". That a singer who was in great demand and insisted on such freedom in her profession had to abdicate it so totally in marriage speaks eloquently of women's absence in history.

Balasaraswati Devi
1929





కె. అమరేశ్వరి. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా న్యాయమూర్తులలో మొదటి వ్యక్తి అమరేశ్వరి. ఒక చిన్న గ్రామంలో బాలికల విద్యను పెద్దగా పట్టించుకోని, ప్రోత్సహించని వ్యవసాయ కుటుంబంలో పుట్టి, న్యాయవాద వృత్తిలోని లోతుపాతులను పూర్తిగా ఆకళింపు చేసుకున్న మొదటి మహిళా జడ్జి అమరేశ్వరి. ఈమె గుంటూరుజిల్లా అప్పికట్ల గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టారు. పుట్టిన పల్లెటూరులో ఐదవతరగతి వరకూ చదివాక, హైస్కూలు చదువుకోసం ఊరుదాటి వెళ్లటానికి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఐనా అమరేశ్వరి తన పట్టు వదలకుండా చిన్నాన్న తోడ్పాటుని సంపాదించుకుని గుంటూరు వెళ్ళి హైస్కూల్ చదువు పూర్తిచేశారు. ఆ తర్వాత వివాహం జరిగినా చదువు మానకుండా విశాఖపట్నంలో ఆనర్స్‌చేసి, న్యాయశాస్త్రం చదివారు. ప్రాక్టీసు కోసం మద్రాసు వెళ్ళి అక్కడ ముని కన్నయ్య అనే ప్రసిద్ధ న్యాయవాది వద్ద అప్రంటిస్ చేసి బార్ కౌన్సిల్‌లో చేరారు సంవత్సరం పైగా మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు చేసి ఆంధ్రరాష్ట్రం వచ్చాక గుంటూరులో హైకోర్టు ఏర్పడటంతో అక్కడికి మారారు.

"ఆ ప్రారంభ దినాలలో నలుగురైదుగురు మహిళా న్యాయవాదులు మాత్రమే ఉండేవారు. ఆ రోజులలో పురుషుల వృత్తిగా ఉన్న న్యాయవాద వృత్తిలో స్థిరపడి పేరు తెచ్చుకోవటానికి నేను చాలా కష్టపడాల్సి వచ్చింది." అంటారు అమరేశ్వరి.

1956వ సంవత్సరంలో హైదరాబాదు వచ్చి హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించటంతో న్యాయవాద వృత్తిలో ఆమె ఎదుగుదలకు ఇంకెక్కడా ఆటంకం కలగలేదు. "నాకు గృహ సంబంధమైన సహజమైన ఆటంకాలు ఉన్నప్పటికీ నా వృత్తిలో ఎక్కడా ఆగలేదు", అంటారామె. 1961 లో బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై ఆ తర్వాత

AMARESWARI
1929




ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్‌కు ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. 1974లో ప్రభుత్వ న్యాయవాదిగా నియమించబడి ఆ తర్వాత మూడు సంవత్సరాలకు హైకోర్టు జడ్జీ అయ్యారు. పదమూడున్నర సంవత్సరాలు పనిచేశాక 1990వ సంవత్సరంలో సీనియర్ ప్యూనీ జడ్జిగా పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ తర్వాత కూడా న్యాయవాద వృత్తిని ఒదలకుండా సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు.

న్యాయవాదిగా పాతికేళ్ళ అనుభవం, హైకోర్టు జడ్జీగా పధ్నాలుగేళ్ళ పరిణితి, సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాద వృత్తి, ఇట్లా న్యాయశాస్త్రంలోని అన్ని విభాగాలనూ కరతలామలకం చేసుకున్నారు. ఇంత బాధ్యతాయుతమైన పనులు చేస్తూ కూడా "నా జీవితం కుటుంబానికి కూడా సమానంగా పంచాను. నా పనిభారం నా గృహ జీవితాన్ని ఎప్పుడూ ఆటంక పరచలేదు" అని చెప్పగలిగారు.

K. Amareswari. The first woman judge of the Andhra Pradesh High Court, Amareswari comes from a middle class agricultural family in Appikatla village in Guntur. After early schooling in her village she was encouraged by her uncle to move to Guntur to continue her education, much against the wishes of her parents. After her marriage she continued to study finishing her Honours and proceeding to study law. She then moved to Madras to apprentice with a leading lawyer before joining the Bar in 1952, where she practiced for a year and a half in the Madras High Court. With the formation of the state of Andhra Pradesh she moved to practice at the Guntur High Court.

In the days when there were only four or five women advocates, Amareswari had to struggle to establish herself in the legal profession, a male bastion. Although she suffered the usual obstacles on the domestic front she never halted in her profession. She moved in 1956 to Hyderabad to practice in the High Court.

She was elected Member of the Bar Council in 1961 and Vice President of the Andhra Pradesh High Court Bar Association. In 1974 she was appointed Government Pleader, and was elevated to the Bench as Judge of the High Court of Andhra Pradesh, being directly recruited from the Bar retiring as Senior Puisne Judge. After retirement she practices at the Supreme Court.



MALATI CHANDUR
1930

మాలతీ చందూర్. "నేను సమాజాన్ని మార్చాలనీ, మార్చగలననీ అనుకొని రచనలు చేయలేదు. నాకు రాయటం కంటే చదవటమే ఇష్టం".

మాలతీ చందూర్ ఆంధ్రదేశంలో అక్షరజ్ఞానం ఉన్న ప్రతి ఇంటికీ పరిచితులే. నలభై ఎనిమిది సంవత్సరాలపాటు ప్రతి వారం ఆంధ్రప్రభ పాఠకులు మాలతీ చందూర్ రాసే విషయాలనూ, తమ సందేహాలకు ఆమె యిచ్చే సమాధానాలనూ చదివారు. "ప్రమదావనం" అనే శీర్షిక కింద ఈమె ఆంధ్రప్రభ కాలమిస్ట్‌గా పరిచయమై స్థిరపడిపోయారు. మాలతీ చందూర్ నలభై ఏళ్ళ క్రితం రాసిన 'వంటలు - పిండివంటలు' పుస్తకం ఎంతో ప్రాచుర్యాన్ని పొందింది. తమాషా ఏమిటంటే అప్పటికి ఆమెకు వంటతో పరిచయం లేదు.

కృష్ణాజిల్లా నూజివీడులో పుట్టిన మాలతీ చందూర్ నూజివీడు, ఏలూరులలో హైస్కూల్ చదువు పూర్తిచేశారు. కాలేజీకి వెళ్ళి చదివే అవకాశం కలగలేదు. "నేను కాలేజీలో చేరి ఏ బి.ఏ. నో చదివి వున్నట్లయితే టీచర్‌గానో, గుమస్తాగానో బతికేదాన్ని. కాలేజీ చదువుదక్కలేదు గాబట్టే రచయిత్రినయ్యాను" అనే మాలతీ చందూర్ ఆంధ్ర, భారతీయ, ఆంగ్ల సాహిత్యాలను బాగా చదివారు.

ప్రమదావనంలో వంటల గురించి రాసినపుడు యే ప్రాంతపు వంటకాన్ని పరిచయం చేస్తే, ఆ ప్రాంతపు సాహిత్యాన్ని ఉదహరిస్తూ, ఈ వంటకం ఆ సాహిత్యంలో భాగమైన విధానాన్ని వర్ణిస్తూ, ఒకే సమయంలో భోజన ప్రియులనూ, సాహిత్య ప్రియులనూ సంతోషపెట్టేవారు. కేవలం వంట, కుట్లు వంటి గృహ విషయాలు మాత్రమే చెప్పటం తనకే నచ్చక తాను చదువుతున్న ఆంగ్లసాహిత్యాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేయటం ప్రారంభించారు. జేన్ ఆస్టిన్, ఛార్లెస్ డికెన్స్, సోమర్ సెట్‌మామ్, పెరెల్ ఎస్ బక్ వంటి రచయితలను ఒక తరపు ఆంధ్రదేశపు పాఠకులకు పరిచయం చేసి ఆంగ్ల సాహిత్యంలో ఆసక్తి కలిగించారు.

ఇంతేకాక మాలతీ చందూర్ సృజనాత్మక రచయిత్రి. 'రవ్వల దుద్దులు' అనే కథతో మొదలుపెట్టి అనేక నవలలు రాశారు. ఆమె తొలినవల 'చంపకం - చెద పురుగులు', 'ఆలోచించు', 'సద్యోగం', 'భూమిపుత్రి' వంటి నవలలూ, యాభయ్యవ దశాబ్దం లో పుట్టి పెరిగిన కొత్త తరపు అమ్మాయిల ఆలోచనలనూ, ఆత్మగౌరవాలనూ, ఆకాంక్షలనూ, పరిచయం చేస్తాయి.

ఆమె 'భూమిపుత్రి' నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడెమీ అవార్డు వచ్చింది. 'హృదయనేత్రి' నవల కేంద్ర సాహిత్య ఎకాడమీ అవార్డు పొందింది. ఈ నవల కర్ణాటక నుంచి 'అతేమబ్బె' అవార్డును, కలకత్తా నుంచి 'భారతీయ భాషా పరిషత్' అవార్డునూ పొందింది. గత యాభై సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన మార్పులపై మాలతీచందూర్ ప్రభావం వుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

Malati Chandur. *"As a writer my purpose was not to change society. Nor did I have any illusions that I could do so. As a matter of fact I prefer reading to writing".* Despite this modest disclaimer Malati Chandur is a familiar name in every household in Andhra Pradesh. For nearly half a century the readers of **Andhra Prabha** have faithfully read Malati Chandur's weekly column and sought her advice on various questions that troubled them. She was very popular and well known as the columnist of **Pramadavanam**. Her cookery book published nearly forty years ago was also very popular although ironically enough Malati Chandur wryly admits that she is no great cook!

Born in Nuzhividu in Krishna District, she went to school in Nuzhividu and Eluru. She could not go to college. She says she became a writer because she could not go to college.

A voracious reader of Telugu, Indian and English Literature, when she wrote about the cuisine of a region in **Pramadavanam** she also spoke of the literature of the region weaving literature and food together delighting all classes of readers whether they were interested in literature or cooking. Impatient with restricting herself to writing about cooking and sewing in her column she gradually began to introduce English literature that fascinated her Telugu readers. She was instrumental in introducing the work of writers like Charles Dickens, Jane Austen and Pearl Buck to the women of Andhra and creating an interest in English Literature.

Also a creative writer Malati Chandur began with a story "Ravvala Duddulu" and proceeded to write several novels. Her first novel was **Champakam Cheda Purugulu**. Her novels including **Alochinchu**, **Sadyogam** and **Bhumiputri** play out the desires, aspirations and needs of women born after the fifties.

She was awarded the "Andhra Pradesh Sahitya Academy Award" for her novel **Bhumiputri**. Her **Hrudayanetri** won the "National Sahitya Academy Award", the "Athe Mabbe Award" and the "Bharatiya Bhasha Parishad Award".

One can claim without exaggeration that many of the changes in everyday social and domestic life of Andhra Pradesh carry the mark of this remarkable and prolific writer.

[illegible]

మల్లు స్వరాజ్యం. ఆంధ్రప్రదేశ్‌లో వామపక్ష రాజకీయాలలో పూర్తిగా భాగమైపోయిన మహిళలలో మల్లు స్వరాజ్యం ఒకరు. తెలంగాణాలోని ఒక భూస్వామ్య కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే గుర్రపుస్వారీ, కత్తియుద్ధం నేర్చుకున్నారు. ఆంధ్రమహాసభ గురించి అన్న ద్వారా తెలుసుకుని ప్రభావితురాలయ్యారు. ఆంధ్రమహాసభ పరదాకు, ఘోషాకు వ్యతిరేకంగా ఉండటం ఆమెకు ఆసక్తి కలిగించింది. ఆ రోజుల్లో నైజాం రాజ్యంలో స్త్రీల పరిస్థితి ఘోరంగా ఉండేది. ఆ పరిస్థితి మార్చాలనే కోరిక చిన్నతనం నుంచీ స్వరాజ్యానికి ఉండేది. స్వరాజ్యం పన్నెండేళ్ళ వయసులోనే విజయవాడలో జరిగిన కమ్యూనిస్టు పాఠశాలకు హాజరయ్యారు. ఆ పాఠశాలలో రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టులను ఓడించాలనే ఉద్దేశంతో, స్త్రీలకు కూడా ఆత్మరక్షణా పద్ధతులూ, గెరిల్లా యుద్ధ పద్ధతులూ నేర్పారు. గోర్కీ రాసిన 'అమ్మ' నవల స్వరాజ్యంపై చెరగనిముద్ర వేసింది.

పన్నెండేళ్ళ వయసులో, కూలిరేటు పెంచాలనే పోరాటంలో, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన ప్రచారంలో, భాగమై, కూలీలను పనికిపోకుండా ఆపే బాధ్యత తీసుకుని సమ్మెను జయప్రదం చేయించారు. భూస్వాములకు వ్యతిరేకంగా రైతుకూలీలు చేసే భూపోరాటం కోసం ఉద్యమపాటలు పాడుతూ దేవరుప్పుల, కడివెండి, సిద్ధనాపురం, పాలకుర్తి వంటి ఊళ్ళన్నీ తిరిగి ప్రచారం చేశారు. పాటల తర్వాతి దశ ఉపన్యాసాలు. ఉపన్యాసాలు ఇవ్వటంలో స్వరాజ్యానికి ఎంతో ప్రతిభ ఉంది. పొలాల్లో పనిచేసుకునే స్త్రీల దగ్గరకు వెళ్ళి సమస్యల గురించి వివరించేవారు. తెలంగాణా రైతాంగపోరాటంలోకి ప్రజలను సమీకరించటం, నిధులు పోగుచేయటంలో స్వరాజ్యం పనిచేశారు. నాల్గవ తరగతివరకే చదివిన పదిహేనేళ్ళ స్వరాజ్యం ఉపన్యాసాలిస్తుంటే ప్రజలు బి.ఏ చదివిన విద్యాధికురాలు మాట్లాడుతుందనుకునేవారు. ఉపన్యాసం ఇస్తున్న ఆమె మీదకు డబ్బులు వెదజల్లేవారు. కాసులు వర్షంలా కురిసేవి. స్వరాజ్యం ఉపన్యాసం ఉందంటే ప్రజలు విపరీతంగా వచ్చేవారు.

కమ్యూనిస్టు పార్టీ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి, వారిని తరిమికొట్టి గ్రామరాజ్యాలేర్పరుస్తున్న దశలో ఆ గ్రామ రాజ్యాల నిర్వహణ కోసం పార్టీ స్వరాజ్యాన్ని నియమించింది. గ్రామ పరిపాలన, సాంఘిక సమస్యల పరిష్కారం, వైద్య సౌకర్యాలు కల్పించటం, లెవీధాన్యం చెల్లించ నిరాకరించటం, ఈ పనులన్నీ స్వరాజ్యం చూసుకునేవారు. గెరిల్లా దళాలను రిక్రూట్ చేసుకోవటం, ఆర్గనైజు చేయటం, వాలంటీర్స్‌ని, ముఖ్యంగా మహిళా వాలంటీర్లను తయారు చేయటం ప్రధాన బాధ్యతగా పనిచేశారు. ముప్పై గ్రామాలలో పెద్ద సంఘాలు నిర్మించారు. ఏరియా కమాండర్‌గా పోరాటంలో పాల్గొన్నారు. పార్టీలోపల స్త్రీల సమస్యలకు న్యాయం జరగటం లేదనిపించినప్పుడల్లా ప్రశ్నించి చర్చపెట్టేవారు.

తెలంగాణా రైతాంగ పోరాట విరమణ చేయాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత ఉద్యమంలో పాల్గొన్న స్త్రీలందరి వలే స్వరాజ్యం కూడా ఇంటికి వెళ్ళక తప్పలేదు. ఇంటికి వెళ్ళి వ్యవసాయం చేయటం మొదలుపెట్టారు. ఐనా ఏ ఉద్యమం వచ్చినా ఉపన్యాసాలిచ్చేందుకు పార్టీ స్వరాజ్యాన్ని పిలిచేది. "నేను స్పీకర్‌ని గద, అది పెద్ద ఆయుధం నాకు. గెరిల్లాకి తుపాకీ ఎంత ఆయుధం అయ్యిందో ఇదినాకు అంత ఆయుధం", అంటారామె.

పార్టీ మహాసభలలో స్వరాజ్యం తన అభిప్రాయాలు కచ్చితంగా చెప్ప గలగటంతో, మాకినేని బసవపున్నయ్య, పుచ్చలపల్లి సుందరయ్య వంటి నాయకులు వచ్చి అనేక విషయాలమీద స్వరాజ్యం అభిప్రాయమేమిటని అడిగి ఆమె ఆలోచనలకు విలువ ఇచ్చేవారు. చైనా యుద్ధ సమయంలో నాయకులందరూ అరెస్టయినప్పుడు స్వరాజ్యం పౌరహక్కుల ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. 1978 లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీచేసి గెలిచారు. శాసన సభ్యురాలిగా స్త్రీలకు సంబంధించిన సమస్యలమీద శాసనసభలో చర్చలేవదీశారు. ఇప్పటికీ వామపక్ష ఉద్యమాలలో, మహిళా ఉద్యమాలలో విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారు.

"If I have survived in politics so long that is only one half of me, not the whole. I could not rise to my fullest ability. Who would take on the family responsibilities?"

Mallu Swarajyam. One of the many women completely drawn into the left politics of Andhra Pradesh, Mallu Swarajyam was born in a feudal family in Telangana and learnt to ride and fence as a girl. Hearing of the Andhra Maha Sabha from her brother she was impressed particularly by the fact that the Sabha opposed purdah. The condition of women in her time was oppressive and Swarajyam was filled with the urge to change this from her youth. She attended the Communist Political School at Vijayawada when she was just twelve. During those classes the party decided that to defeat fascist forces in the Second World War, women had to be trained in self defence and guerilla warfare. This and Gorky's Mother left an indelible impression on Swarajyam's mind.

Soon Swarajyam was involved in a struggle for higher wages, and the abolition of bonded labour. As part of that campaign Swarajyam organised a successful strike of agricultural labourers. As part of the land struggle she travelled across the villages of Devuruppa, Kadivendi, Siddhanapuram and Palakurti singing songs and making speeches. Swarajyam was an eloquent speaker. She would go to women working in the fields and explain the issues at stake. A key figure in mobilising people, collecting funds for the struggle, and a crowd puller, the fifteen year old Swarajyam who had barely studied up to the fourth class spoke at meetings giving the impression that she was a graduate. She was showered with money at her meetings.

When the Communist Party was fighting against the Razakars and driving them back to set up local village governments, Swarajyam was in charge of setting up the grama rajyas. She trained people on village self rule, solving social issues, creating health facilities and refusing to pay the levy on grain. Her responsibilities included recruiting guerilla squads, training them, organising volunteers especially women for the struggle. She organised large sanghas in thirty villages. As an area commander during the struggle, whenever Swarajyam felt that women's issues were not being dealt with properly she raised the issue in the party.

The Communist Party decided to withdraw the struggle and Swarajam like other women in the struggle had to go home. She went back to work on her land. But whenever there was any movement, the party was forced to call on her to speak. She says, "*My capacity to speak was my weapon. A great weapon. As important to me as a gun to a guerilla*". Swarajyam's capacity to state her opinion frankly and unequivocally at conferences drew leaders like Basavapunnaya and Sundarayya to seek her advice on several issues. When most of the party leaders were arrested during the Indo-China war she was active in the civil liberties movement.

Contesting the Assembly elections in 1978, she was elected to the Andhra Pradesh Legislative Assembly where she raised women's issues. To this day she works tirelessly for the left movement and the women's movement.


Mallu
Swarajyam
(1930)

TENNETI HEMALATHA
(1931-1997)

తెన్నేటి హేమలత. 'లత సాహిత్యం' అని పేరు వచ్చేంత విరివిగా రచనలు చేసిన రచయిత్రి తెన్నేటి హేమలత. లత నవలల్లో ప్రధాన ఇతివృత్తం స్త్రీ పురుష సంబంధాలు. స్త్రీ పురుష సంబంధాలలోని సంక్లిష్ట సందర్భాలనూ, వైరుధ్యాలనూ సాహసంతో చిత్రించిన మొదటి రచయిత్రిగా కూడా లతను చెబుతారు. వివాహం విధించిన ఆంక్షలను ధిక్కరించి జీవితంలో అపజయం పాలయ్యారనుకునే స్త్రీల పట్ల సానుభూతిని కలిగిస్తాయి లత రచనలు. ఆధునిక కాలంలో కొత్తగా దొరికిన కొన్ని అవకాశాలనే స్వేచ్ఛగా భ్రమపడి, దానితో ఏం చెయ్యాలో, తమ జీవిత లక్ష్యం ఏమిటో తెల్చుకోలేక సంఘర్షణ పడే స్త్రీ పాత్రలను లత సృష్టించారు. సభ్య సమాజం పతితలని చీదరించుకునే స్త్రీలలో ఉండే మానవత్వాన్ని చిత్రించారు.

"గాలి పడగలు - నీటి బుడగలు" "సప్త స్వరాలు" "మిగిలిందేమిటి" "రక్తపంకం" "పథవిహీన" "మహానగరంలో స్త్రీ" మొదలైన నవలలు వందకు పైగా రాసిన లత కృష్ణాజిల్లా నిమ్మకూరులో జన్మించారు. వారిది జాతీయోద్యమ ప్రభావం ఉన్న కుటుంబం కావటం వల్ల లత ఇంగ్లీషు మీడియం స్కూలు చదువు మానేసి ఇంట్లోనే చదవాల్సివచ్చింది. సంస్కృతం, ఇంగ్లీషు, తెలుగు భాషలలో మంచి పాండిత్యం సంపాదించిన లత తన పద్దెనిమిదవయేట "శిలా హృదయం" అనే నాటిక రాశారు. అది 1953వ సంవత్సరంలో హైదరాబాదు దక్కన్ రేడియో నుంచి ప్రసారమైంది. 1956వ సంవత్సరం నుంచీ కొన్నేళ్ళ పాటు లత ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో "ఊహాగానం" అనే పేరుతో కాలమ్ రాశారు. ఆ రోజులలో అది సాహితీ విలువలతో కూడిన శీర్షికగా ప్రసిద్ధి పొందింది.

ఊహాగానం రాస్తున్న రోజులలోనే ఆమె ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో ఎనౌన్సర్‌గా, స్క్రిప్టు రైటర్‌గా ఉద్యోగంలో చేరారు. పది సంవత్సరాల ఆ ఉద్యోగంలో ఆరువందల రేడియో నాటికలు రాశారు. వందకుపైగా నవలలు, నాలుగు నాటకాలు, వంద కథలు, ఐదు సంపుటుల సాహిత్య వ్యాసాలూ రాశారు. ఆమె రాసిన 'మోహనవంశి' సాహిత్య పరంగా ఎంతో విలువైనదని విమర్శకుల అభిప్రాయం.

సాహిత్య సృజన మాత్రమే కాక లత ఆంధ్రప్రదేశ్‌లోని సాహిత్య వాతావరణాన్ని కూడా ప్రభావితం చేశారు. 1964లో ఆమె సాహిత్య ఎకాడమీ సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు. ఆ తర్వాత ఎన్నికలలో పాల్గొని గెలిచారు. ఎన్నికల ద్వారా సాహిత్య ఎకాడెమీ సభ్యులైన మొదటి రచయిత్రి లత. మూడుసార్లు ఆ విధంగా సభ్యురాలయ్యారు. కార్యవర్గ సభ్యురాలిగా, ఉపాధ్యక్షురాలిగా సాహిత్య ఎకాడమీకి తన సేవలందించారు.

ఆమె సాహిత్య కృషికి గుర్తింపుగా 'గృహలక్ష్మి స్వర్ణ కంకణం' ప్రదానంచేశారు. 1977వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆమెను 'కళాప్రపూర్ణ' బిరుదుతో గౌరవించింది. 'సుశీలా నారాయణ రెడ్డి' అవార్డు, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి 'ఉత్తమ రచయిత్రి' అవార్డు పొందారు. ఆమె కొంతకాలం 'జ్ఞానపీఠ్' ఎవార్డు నిర్ణాయక కమిటీలో సభ్యురాలిగా ఉన్నారు.

Tenneti Hemalatha was a prolific writer whose extensive writing has created a genre, **Lata Sahityam** in Telugu literature. Latha was one of the first women writers to focus on the complex and contradictory nature of man-woman relations. Women who rejected the compulsions of marriage and experienced failure; women who looked to opportunities for illusory freedom that modern life offers, but found no way to resolve the contradictions and confusions that beset them; women in prostitution — their condition and the contradictions that confronted them. These were Lata's heroines.

Born in Nimmakuru in Krishna District, Latha's family was influenced by the freedom struggle and Latha had to withdraw from school and study at home. Achieving a command over Sanskrit, Telugu and English, Latha wrote a play **Seela Hridayam** when she was eighteen, which was broadcast over Deccan Radio in 1953. From 1956 Latha contributed a column **Ooha Ganam** to the **Andhra Prabha** illustrated weekly. She joined the Akashavani, Vijayawada at this time as an announcer and script-writer.

In her ten years with Akashavani she wrote around six hundred plays for broadcast. Her prolific output includes over a hundred novels, four plays, a hundred stories and five collections of literary essays. **Gali Padagalu—Neeti Budagalu, Sapta Swaralu, Migilindemiti, Mahanagaramlo Stree, Padhaviheena** are some of her novels. Critics acclaim her **Mohanavamsi** for its literary excellence.

Latha was a significant influence on the literary environment of Andhra Pradesh. She was nominated member of the Andhra Pradesh Sahitya Academy in 1964. She later contested the election and became the first woman writer to be elected to the Sahitya Academy. She served as Vice President, for three terms.

She received the "Grihalakshmi Swarnakankanam", the Susheela Narayan Reddy Award and the Best Writer Award from the Potti Sriramulu Telugu University for her literary work. Andhra University conferred the title of "Kala Prapurna" on her. Latha was also for some time a member of the Selection Committee of the Gyanpith Award.

మాలతి పద్మనాభరావు. ఈమె మద్రాసులో జన్మించారు. ఈమె తండ్రి సంగీత కళానిధి టి.వి. సుబ్బారావు. వారి కుటుంబంలో ఏడు తరాలుగా ఆడపిల్లలు లేని లోటు మాలతి పుట్టుకతో తీరిపోయింది. తల్లి ప్రోత్సాహంతో మాలతి ఐదవ ఏటనుంచే సంగీతం నేర్చుకోవటం మొదలుపెట్టారు. 1941వ సంవత్సరంలో తొమ్మిదేళ్ళ మాలతి మొదటిసారి కచేరీ చేసి తంబురను బహుమతిగా పొందారు. అంత చిన్న వయసులో ఎంతో ప్రావీణ్యం చూపించిన మొదటి తెలుగు బాలికగా మద్రాసులోని సంగీతాభిమానులు మాలతిని ప్రశంసించారు. మద్రాసు సంగీత కళాశాల నుంచి కర్ణాటక సంగీతంలో డిప్లొమా తీసుకున్నారు. చోడవరపు సుబ్బారావు, ఎమ్. ఎల్. వసంతకుమారి, డి.కె. పట్టమ్మాళ్ వంటి సంగీత విద్వాంసుల వద్ద శిక్షణ పొందారు. ఆమె సంగీతం ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుంచీ, హైదరాబాదు దక్కన్ రేడియో నుంచీ శ్రోతలు నిత్యం వినేవారు.

ఆమె ఎన్నో చోట్ల సంగీత కచేరీలు చేశారు. తిరువాయూరులో త్యాగరాజ ఆరాధనోత్సవాలలో పాడారు. మద్రాసు మ్యూజిక్ ఎకాడమి, కృష్ణగానసభ, బెంగుళూరులో చౌడయ్య హాలు, న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవన్, హైదరాబాద్ సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్, సికిందరాబాద్‌లో కళాసాగరం మొదలైన చోట్ల జరిగిన కచేరీలలో ఆమె గాత్రం శ్రోతలను ఆకట్టుకుంది. హైదరాబాదు దూరదర్శన్‌లో కూడా మాలతి తరచుగా పాడతారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాల సాంస్కృతిక శాఖల ఆహ్వానం మేరకు మాలతి ఎన్నో కచేరీలు చేశారు.

మాలతి అనేకమంది శిష్యులకు సంగీత శిక్షణ యిచ్చారు. వాళ్ళు రెండు దశాబ్దాలుగా భారతదేశంలోనూ, విదేశాలలోనూ సంగీత కచేరీలు చేస్తున్నారు. అనేక కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలో జరిగిన సంగీత పోటీలకు ఈమె న్యాయనిర్ణేతగా ఉన్నారు.

ఈమె అనేకమంది పీఠాధిపతుల చేతా, జగద్గురువులచేతా సన్మానాలందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని త్యాగరాయ గానసభ, తన్మయి, విశాఖ మ్యూజిక్ ఎకాడమీ, సరస్వతీ గానసభ వంటి అనేక సంగీత, సాంస్కృతిక సంస్థలు ఈమె ప్రతిభను గుర్తించి గౌరవించాయి. ఈమెను ఆంధ్రా ఎమ్.ఎల్. వసంతకుమారి అని పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ ఆమెకు 'కళా ప్రవీణ' బిరుదునిచ్చి గౌరవించింది. 'గాన కోకిల', 'గాన సరస్వతి' అనే బిరుదులతో కూడా మాలతి ప్రసిద్ధి చెందారు. మాలతి కర్ణాటక సంగీతంలో ఆంధ్రదేశం గర్వించదగ్గ గాయని.

Malathi Padmanabha Rao. Born in Madras, Malathi is the only daughter of Sangeeta Kalanidhi T. V. Subba Rao, the first girl to be born after seven generations in the family. Encouraged by her mother she began to learn music at the age of five. At the age of nine she gave her first concert in Madras in 1941 and was awarded a *Tambura*, the first Andhra girl to achieve this distinction.

She completed her diploma in Carnatic music from the Government College of Music, Madras and trained under Chodavarapu Subba Rao, M. L. Vasantha Kumari and D. K. Pattammal. She has performed regularly for television and radio. She has performed at prestigious concerts like the Tyagaraja Aradhana at Tiruvayyaru, The Music Academy, Madras, Krishna Gana Sabha, Madras, Chowdaiah Hall, Bangalore, A P Bhavan, New Delhi, South Indian Cultural Association, Hyderabad and Kalasagaram, Secunderabad.

Malathi has trained students who are now performing in India and abroad for two decades and is an examiner at various music competitions in colleges and universities.

She has been felicitated by several Jagadgurus and Peethadhipathis as well as by organisations like the Tyagaraja Gana Sabha, Tanmayi, Vishaka Music Academy, Saraswati Gana Sabha and several others in Andhra Pradesh. Known as the M. L. Vasantha Kumari of Andhra Pradesh, Malathi has been awarded the titles of "Kala Praveena" by the Andhra Pradesh Sangeet Academy and "Ganakokila" and "Ganasaraswati". Malathi Padmanabha Rao has achieved distinction as a singer and exponent of Carnatic Music that Andhra Pradesh can be justly proud of.

MALATHI
PADMANABHARAO
1932



"I was ten years old. I was told to sit at home. I wanted to go to the middle school across the street and I was not allowed to cross the street."

Vasireddy Seetha Devi learnt Hindi at the Hindi School in Chebrolu run by Suryadevara Rajyalakshmi, a nationalist leader. She managed to find a Hindi Teacher's post in Madras and left home all alone for the big city to pursue her future. In Madras she worked, wrote and studied further simultaneously.

Beginning her career as a teacher of Hindi at thirty rupees a month she retired as the Director of Jawahar Bal Bhavan. She has a Masters degree from Nagpur University. She appeared for the Dakshin Bharat Hindi Prachar Sabha examination and secured the Sahitya Ratna degree.

Seetha Devi then worked as a Superintendent in the Women's Welfare Department, proceeded to become Regional Assistant Director, and then joined the Youth Welfare Services Department as Deputy Director. As Director, she was largely responsible for the progress of the Bal Bhavan and the Children's Academy.

As a progressive writer with a strong sense of social responsibility and a scientific perspective, her writings reflect the political economy of daily life with a clarity that is admirable. A short story writer starting with her story "Sambayya Pelli", Seeta Devi achieved a position as a novelist, which is difficult to surpass. Her novel **Samata** raised a storm in political circles of that period shaking up political leaders, administrators and men who lobby for benefits. **Vaitharani** speaks about property rights for girls. In her magnum opus **Matti Manishi**, Seetha Devi portrays the conflict between ossified feudal values and an alienating capitalist culture in which human beings are trapped with a stark realism and skill that enhances the dignity of Telugu literature. This novel has been translated into all Indian languages. The Andhra Pradesh High Court struck down a governement ban on her **Mareechika**. At a period when the trend was to fill Telugu literature with evil spirits, ghosts, magic and black magic, Seetha Devi wrote a novel **Maro Dayyam Katha** to counter the trend.

The awards and honours showered on Seetha Devi are countless. She won the "Best Writer Award" from the Andhra Pradesh Sahitya Academy five times. She also received the "Grihalakshmi Swarnakankanam", the "Gopichand Award", "Madireddy Sulochana Gold Medal" and a special honour from the Telugu University. She was awarded a "Doctor of Letters" by two universities.

Seetha Devi has been a member of the Regional Censor Board, Regional Advisor to the Central Sahitya Academy, President of the Tripuraneni Ramaswamy Trust and Member Doordarshan Advisory Board. She was on the General Body of the Andhra Pradesh Sahitya Academy for five years, on the Sahitya Academy Women Writers Advisory Board as Member for twenty years and Secretary for five years. She was on the Andhra Pradesh Textbook Committee and was Honorary Editor of **Vanita Jyoti**, the monthly magazine.

[illegible]

వాసిరెడ్డి సీతాదేవి, ఆ పరిస్థితిని అధిగమించి ఉన్న ఊరు చేబ్రోలులో జాతీయోద్యమ నాయకురాలు సూర్యదేవర రాజ్యలక్ష్మి నడిపే హిందీ పాఠశాలలో హిందీ నేర్చుకున్నారు. వచ్చిన హిందీ భాషతో ఆ ఇంట్లో కూర్చుని ఏం చెయ్యాలి? ఆ పల్లెటూరు దాటి ప్రపంచాన్ని ఎట్లా చూడాలి? అన్న ఆలోచనలు ఆమెను నిలవనీయలేదు. మద్రాసులో హిందీ టీచర్ ఉద్యోగం సంపాదించి ఒంటరిగా ఒక్కతే మద్రాసు మహానగరానికి వెళ్ళి, అక్కడ రచనా వ్యాసంగం, ఉద్యోగం, ఉన్నత విద్య మూడింటినీ సాధించారు. హిందీ టీచర్‌గా నెలకు ముప్ఫై రూపాయల జీతంతో జీవితం ప్రారంభించి, జవహర్ బాల భవన్ డైరెక్టరుగా పదవీ విరమణ చేశారు. పట్టుదలతో చదువు సాగించిన ఆమె నాగపూర్ యూనివర్సిటీ నుంచి ఎమ్.ఏ పట్టా పొందారు. హిందీలో ఆమె దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఉన్నత పరీక్షలో ఉత్తీర్ణురాలై "సాహిత్యరత్న" డిగ్రీ అందుకున్నారు. స్త్రీ సంక్షేమ శాఖలో సూపరింటెండెంట్‌గా, రీజనల్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసి, ఆ తర్వాత యువజన సేవల శాఖలో డిప్యూటీ డైరెక్టరుగా ఉన్నారు. జవహర్ బాలభవన్ డైరెక్టర్‌గా, బాలల అకాడమీ డైరెక్టర్‌గా ఆ సంస్థల అభివృద్ధికి విశేష కృషి చేశారు.

విద్యలో, ఉద్యోగంలో అభివృద్ధి పొందుతూనే సాహిత్యంలో తనకొక విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు. నిబద్ధత కలిగిన అభ్యుదయ రచయిత్రిగా, శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ, సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులను వాస్తవికంగా తన రచనలలో ప్రతిఫలింపజేస్తారు. 'సాంబయ్యపెళ్ళి' అనే కథతో రచనావ్యాసంగం ప్రారంభించిన సీతాదేవి నవలా రచయిత్రిగా తెలుగు సాహిత్యంలో తిరుగులేని స్థానాన్ని పొందారు.

ఆమె రాసిన 'సమత' నవల ఆనాటి రాష్ట్ర రాజకీయాలలో పెద్ద దుమారం రేపి, రాజకీయ నాయకులనూ, పైరవీకారులనూ, అధికారులనూ ఉలిక్కిపడేలా చేసింది. అధికార రాజకీయాలు ఉన్నత ఆదర్శాలున్న వ్యక్తులను కూడా ఎలా దిగజారుస్తాయో, రాజకీయరంగం ఎలా కలుషితమై పోతోందో 'సమత' నవల చిత్రించింది. ఆడపిల్లలకు ఆస్తిహక్కు ఎంతముఖ్యమో చెబుతుంది 'వైతరణి' నవల. సీతాదేవిగారి మాగ్నమ్ ఓపస్ "మట్టిమనిషి" నవల. శిథిలమవుతున్నట్లు కనిపిస్తూ మనుషులను వదలని ఫ్యూడల్ విలువలనూ, మన జీవన విధానంతో అవసరాలతో సంబంధం లేకుండా వచ్చిపడిన పెట్టుబడిదారి సంస్కృతినీ, ఆ రెండింటి సహజీవన సంఘర్షణనూ యదార్థ చిత్రణ చేసి తెలుగు సాహిత్య గౌరవాన్ని పెంచారు సీతాదేవి. "మట్టిమనిషి" నవల అన్ని భారతీయ భాషలలోకి అనువాదమైంది. సీతాదేవి రాసిన 'మరీచిక' నవలను రాష్ట్రప్రభుత్వం నిషేధించింది. తర్వాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆ నిషేధాన్ని తొలగిస్తూ తీర్పు నిచ్చింది.

ఒకానొక సమయంలో తెలుగు సాహిత్యం దయ్యాల, భూతాల మంత్రతంత్రాలతో ప్రేతభూమిగా మారుతుంటే దానిని గట్టిగా ఎదిరిస్తూ 'మరో దెయ్యం కథ' అనే నవల రాశారు. పంచాయితీరాజ్ వ్యవస్థ గురించి 'రాబందులూ - రామచిలుకలు' నవల రాశారు.

సీతాదేవికి జరిగిన గౌరవ పురస్కారాలకూ, ఆమె అందుకున్న అవార్డులకూ లెక్కలేదు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నుంచి ఐదు సార్లు ఉత్తమ రచయిత్రి అవార్డు అందుకున్నారు. గృహలక్ష్మి 'స్వర్ణ కంకణం', 'గోపీచంద్ అవార్డు', 'మాదిరెడ్డి సులోచన బంగారు పతకం', 'తెలుగు విశ్వవిద్యాలయ విశిష్ట పురస్కారం' మొదలైన సాహితీ సత్కారాలు పొందారు. రెండు ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల నుండి "డాక్టర్ ఆఫ్ లెటర్స్" గౌరవాన్ని పొందారు.

రీజనల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా, కేంద్ర సాహిత్య ఎకాడమీ రీజనల్ ఎడ్వయిజరీ బోర్డు సభ్యురాలిగా, త్రిపురనేని రామస్వామి చౌదరి ట్రస్టు ప్రెసిడెంట్‌గా, దూరదర్శన్ సలహా సంఘ సభ్యులుగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జనరల్ బాడి సభ్యులుగా ఐదేళ్ళు, సాహిత్య అకాడమీ ఉమెన్ రైటర్స్ ఎడ్వయిజరీ బోర్డులో సభ్యులుగా ఇరవై సంవత్సరాలు, కార్యదర్శిగా ఐదు సంవత్సరాలూ పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ టెక్స్ట్‌బుక్ కమిటీ సభ్యులుగా (83-86) పనిచేశారు. వనితాజ్యోతి మాసపత్రికకు గౌరవ సంపాదకులుగా ఉన్నారు.



SEETHA DEVI
1932



ABBURI CHAYA DEVI (1933)

"సాహిత్యానికి ఒక ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా ఆ సాహిత్యం వాస్తవిక జీవితం మీద ఆధారపడిన సృజనాత్మక సాహిత్యం అయినపుడు వ్యక్తులపైన దాని ప్రభావం ఉంటుంది. నా కుటుంబంలో నా సమస్యల గురించి రాసినపుడు అవి కుటుంబ సభ్యులను కొద్దిగానైనా ప్రభావితం చేయగలిగినపుడు, సామాజిక సమస్యల్ని తీసుకుని కథలూ, వ్యాసాలూ రాస్తే సమాజంలోని వ్యక్తుల్ని కొందరినైనా ప్రభావితం చేయవచ్చునని అర్థం చేసుకున్నాను".

అబ్బూరి ఛాయాదేవి. తన కథల ద్వారా స్త్రీల అణిచివేతనూ, వారి పట్ల ఉండే వివక్షనూ సున్నితంగా, హాస్యవ్యంగ్య ధోరణిలో నవ్విస్తూ చెప్పిన రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి. ఆమె రాజమండ్రిలో జన్మించారు. 'ఛాందస కుటుంబం'లో జన్మించినా ఉన్నత విద్యను అభ్యసించారు. హైదరాబాదు నిజం కళాశాలలో ఎం.ఏ చేశారు. విద్యార్థిగా ఉన్నప్పటినుంచే రేడియో నాటకాల్లో, రేడియో ప్రసంగాలలో, నాటకాల పోటీల్లో, ఉత్సాహంగా పాల్గొన్నారు. అబ్బూరి వరద రాజేశ్వరరావుతో వివాహం జరిగింది.

గృహిణిగా ఇంటికే పరిమితమయ్యే జీవితం నచ్చక, తన అభిరుచికీ, ఆశయాలకూ తగిన పని చేయాలని ఆలోచించి యువతీ మండలి తరపున 'వనిత' అనే మాస పత్రిక ప్రారంభించి ఏడాదిపాటు నిర్వహించారు. ఆ పత్రికలో స్త్రీల చైతన్యాన్ని పెంచే కథలూ, కవితలూ, వ్యాసాలూ ప్రచురించేవారు. శిశు పోషణ నుంచి రాజకీయాల వరకూ అన్ని రంగాలకు సంబంధించిన విషయాలకూ ఆ పత్రికలో చోటుండేది. ఆ తర్వాత 'కవిత' అనే కవిత్వ పత్రికను ప్రారంభించి రెండు సంచికలు తీసుకువచ్చారు. అది తెలుగులో మొదటి కవిత్వ పత్రిక.మోడర్న్ తెలుగు పొయిట్రీ అనే అనువాద కవితా సంకలనానికి (తెలుగు నుంచి ఇంగ్లీషు లోకి) సంపాదకత్వం వహించి ప్రచురించారు.

లైబ్రరీ సైన్సు కోర్సు చేసి ఒకటి రెండేళ్ళు డిఫెన్స్ సర్వీసెస్ వారికి చెందిన లైబ్రరీలో, ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ గ్రంథాలయంలోనూ పనిచేశారు. చాలా సంవత్సరాలు ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయపు లైబ్రరీలో డిప్యూటీ లైబ్రేరియన్‌గా పనిచేసి స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. ఉద్యోగం చేసే కాలంలోనే డాక్యుమెంటేషన్ అధ్యయనం కోసం ఫ్రాన్సు వెళ్ళారు.

"ఉద్యోగ జీవితంలో పురుషాధిక్యతనీ, స్త్రీల పట్ల కొందరు పురుషుల ప్రవర్తననీ అర్థం చేసుకునే అవకాశాలు కలిగాయి. అవే నా కథలకు స్ఫూర్తినిచ్చాయి" అని చెప్పే ఛాయాదేవిగారు స్త్రీ పురుష సంబంధాలలో స్త్రీల రెండో స్థానం గురించి తాను రాసిన కథలను 'ఛాయాదేవి కథలు' అనే పేరుతో సంకలనంగా తీసుకొచ్చారు. స్త్రీల పెంపకాన్ని బోన్‌సాయ్ మొక్కల పెంపకంతో పోలుస్తూ ఛాయాదేవి రాసిన కథ తెలుగు కథా సాహిత్యంలో విశిష్టమైనది. తన జీవితకాలంలో నిద్రాసుఖానికి కూడా నోచుకోని గృహిణి గురించి రాసిన 'సుఖాంతం' కథ కూడా చిరకాలం నిలిచిపోతుంది.

1989-90 సంవత్సరాల కాలంలో 'ఉదయం' వారపత్రికలో 'ఉదయిని' అనే మహిళా శీర్షికను నిర్వహించి, అన్ని రంగాలలోని స్త్రీలనూ, అన్ని వయసుల స్త్రీలనూ వారి జీవితాలనూ, ఆలోచనలనూ, వెలుగులోకి తీసుకొచ్చారు. ఛాయాదేవిగారు 1998 నుంచీ కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులుగా వుండి 20వ శతాబ్దంలో వివిధ ప్రక్రియలలో తెలుగు రచయిత్రులు చేసిన కృషిని ఒక సంకలనంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. 'మృత్యుంజయ' 'వ్యాస చిత్రాలు', 'బొమ్మలు చేయటం' మొదలైన గ్రంథాలు రచించారు. 'వరదస్మృతి' పేరుతో అబ్బూరి వరద రాజేశ్వరరావు జీవిత విశేషాలను తన సంపాదకత్వంలో సంకలనంగా తీసుకొచ్చారు. జిడ్డు కృష్ణమూర్తి గ్రంథాలను తెలుగులోకి అనువాదం చేశారు. ఈమె కథలు ఆంగ్ల, స్పానిష్ భాషలలోకి, ఇతర భారతీయ భాషలలోకీ అనువాదమయ్యాయి. ఈమెకు 'వాసిరెడ్డి రంగనాయకమ్మ సాహితీ పురస్కారం' (1993) 'సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం' లభించాయి.

Abburi Chaya Devi has, in her writing, depicted the oppression and discrimination women face with delicate irony and a sense of humour. Born in Rajahmundry in an orthodox family, she still managed to go to college. She graduated from Nizam College taking a Masters degree in Economics. Even as a student, she eagerly took part in radio plays and discussions.

She married Abburi Varada Rajeshwara Rao and impatient with the cloistered life of a housewife she began to edit the monthly magazine **Vanita** for Yuvathi Mandali and published it for a year. This was satisfying work, which absorbed her interests and energies. She published articles and short stories that would increase the awareness of women. The journal covered a range of issues from politics to child rearing. Then she edited a free verse magazine, **Kavita** for a year and edited and published an English translation of **Modern Telugu Poetry**.

Chaya Devi took a course in Library Science and worked for the Defence Services Library for two years and the Indian School of International Studies. She was Deputy Librarian at Jawaharlal Nehru University for many years before she took voluntary retirement. She went to France for research on documentation during this period.

Chaya Devi Kathalu speaks of man-woman relations and women's second class status in society, drawing on her own experiences as a working woman. One story, which compares a woman's growth to Bonsai has a special place in Telugu literature. Her "Sukhantham" which tells the story of a housewife who never had the luxury of sleep is yet another classic. She contributed a column "Udayini" to the **Udayam** weekly in which she described women's lives and thoughts. Chaya Devi feels that realism in creative writing is bound to have an impact on people and believes that writers have a responsibility to fulfil.

A Member of the Sahitya Academy, Chaya Devi is in the process of editing a collection of the various literary forms used by Telugu writers in the twentieth century. She has also edited **Mrityunjaya, Vyasa Chitralu** and other volumes. She edited Abburi Varada Rajeshwara Rao's writings under the title **Varada Smruti** and has translated Jiddu Krishnamurthi's work into Telugu. Her stories have been translated into English and Spanish. She received the "Vasireddy Ranganayakamma Award" in 1993 and the "Susheela Narayan Reddy Award".



CHINDU YELLAMMA (1933)

"నేను యెప్పుడు ఆటపాటల మీదుంటిని. ఆటపాటలకు వురుకుతుంటిని. మాచెల్లె యింట్ల పనిపాటు చూస్తుండె".

చిందు ఎల్లమ్మ. చిందు భాగవతం అనే జానపద కళారూపాన్ని తల్చుకోగానే గుర్తువచ్చే పేరు ఎల్లమ్మ. ఈమె మాదిగ కులంలోజన్మించారు. చిందు భాగవతులు ఎన్ని కథలు చెప్పినా చివరిగా ఎల్లమ్మ కథ చెబుతారు. గ్రామాలలో కరువు కాటకాలు రాకుండా కాపాడే ఎల్లమ్మ పాత్రను కన్యలే వేయాలన్న నియమం వుంది. తన పన్నెండవ యేటనుంచీ ఈ చిందు భాగవతానికి అంకితమై యాభై సంవత్సరాలకు పైగా ఈ వేషాన్ని ధరిస్తున్న ఎల్లమ్మ అసలుపేరు సరస్వతి. ఆమెకు చిన్నతనంలో వివాహమైంది గానీ వైవాహిక జీవితం లేదు.

ఎల్లమ్మది నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలంలో ఆమేదాపూర్ గ్రామం. అంటరాని తనం, కులపరమైన అవమానాలు, బీదరికం ఇవన్నీ ఎల్లమ్మను వేధించాయి. ఎల్లమ్మ చిందు భాగవత ప్రదర్శనలివ్వటానికి గ్రామం నుంచి గ్రామానికి తిరుగుతుంటారు. నిరక్షరాస్యులైన భాగవత కళాకారులు భారత, భాగవత, రామాయణాలలోని పురాణ కథలను యక్షగాన రూపంలో ప్రదర్శనకు అనువుగా రూపొందించుకుంటారు. 'భక్త ప్రహ్లాద', 'సత్యహరిశ్చంద్ర', 'సతీసావిత్రి', 'గుణసుందరి,' 'ప్రభావతీ విలాసం', 'సుందరకాండ', 'మైరావణ', 'చెంచులక్ష్మి', 'సుగ్రీవ విజయం', 'సారంగధర', 'బబ్రువాహన', 'రుక్మాంగద' మొదలైన కథలు ఎల్లమ్మ చెబుతుంటారు. భాగవత కళాకారులందరూ తమ పాట తామే పాడుకుంటారు. ఖంగున మోగే ఎల్లమ్మ గొంతు వల్ల ఆమె ఏ పాత్ర ధరించినా దానికి న్యాయం చేస్తారు. భాగవత ప్రదర్శన వల్ల వచ్చే ఆదాయం, అంతంత మాత్రమే. గ్రామస్తులు తమంత తాము కోరుకుని ప్రదర్శనలు యేర్పాటు చేసుకుంటే రెండు మూడు వందలిస్తారు. వీళ్ళంత వీళ్ళే ప్రదర్శిస్తే యింటింటికీ తిరిగి వాళ్ళిచ్చే బియ్యము, బట్టలు, ఇతర వస్తువులతో తృప్తి పడాలి. ఒకసారి వెళ్ళిన గ్రామానికి మళ్ళీ ఐదేళ్ల వరకూ వెళ్ళకూడదనే సంప్రదాయం వున్న చిందు భాగవత మేళంలో, ఎల్లమ్మ, వచ్చిన ఆదాయాన్ని అందరికీ సమంగా పంచుతారు. నిజామాబాద్ జిల్లాలో గ్రామగ్రామానికీ తిరిగి కథ చెప్పుకుంటున్న ఎల్లమ్మ ప్రతిభను నృత్య ఎకాడమీ అధ్యక్షుడుగా వున్న నటరాజ రామకృష్ణ గుర్తించి ఆమె ప్రదర్శనను హైదరాబాదులో యేర్పాటు చేశారు. తరువాత ఆమె ఢిల్లీలో కూడా ప్రదర్శన యిచ్చారు. 1998 వ సంవత్సరంలో ఆమెకు రాష్ట్ర సాంస్కృతిక మండలి, కళా సాంస్కృతిక రంగాలలో అత్యుత్తమ సేవలందించిన వారికి ప్రదానం చేసే 'హంస' అవార్డును యిచ్చి గౌరవించింది. కళ్ళు మిరుమిట్లు గొలిపే వేషధారణతో గొంతెత్తి పాడుతూ చెంచు నరసింహమూర్తి వేషం అభినయించే ఎల్లమ్మ ఆంధ్రుల జానపద కళా నైపుణ్యానికి సజీవ సాక్ష్యం.

"My mind was always on performances. I used to run off to watch them. My sister did all the work at home".

Chindu Yellamma. The very mention of **Chindu Bhagavatham** brings to mind the name Chindu Yellamma. The Chindu Bhagavathas tell many stories but they always end with the story of Chindu Yellamma. Yellamma the goddess who protects the village from famine, flood or pox is by tradition played only by a virgin. Yellamma whose real name is Saraswati, belongs to the Madiga community and hails from Amedapur village in Bodhan, Nizamabad District. Although married as a child, she dedicated herself to **Chindu Bhagavatham** more than fifty years ago.

Untouchability, caste oppression and poverty have been part of her life experience. Mostly non-literate, Bhagavatha artistes adapt stories from the Mahabharata, Ramayana and Bhagavatha for performance in the Yakshagana style. Travelling from village to village performing the **Chindu Bhagavatham**, Yellamma tells several stories, **Bhakta Prahlad**, **Satya Harischandra**, **Sati Savitri**, **Guna Sundari**, **Prabhavathi Vilasam**, **Sundarakandam**, **Mairavana**, **Chenchulakshmi**, **Rukmangada** to name a few. The Bhagavatha artistes traditionally sing their own parts. Yellamma's resonant voice vividly brings to life any part she plays. The income she earns from these performances is modest. If the village arranges a performance they pay two to three hundred rupees. If the artistes perform uninvited, they have to be satisfied with whatever they collect from house to house - grain, clothes or other payment in kind. There is a time-honoured tradition that a troupe cannot go back to the same village for at least five years. So Yellamma's income is shared equally with all the other artistes.

Nataraja Ramakrishna, Chairman of the Dance Academy, recognising the brilliance of Yellamma's performance in Nizamabad, arranged a performance for her in Hyderabad. Later she was invited to perform in Delhi. In 1998 she was awarded the "Hamsa" by the State Cultural Division in recognition of her signal service to the field of art. Yellamma in her brilliantly striking costume and resonant voice playing Chenchu Narasimha Murthy to her rural audience is the living symbol of the vibrancy and vitality of Andhra folk art.



Reddy

1934

వినోదినీ రెడ్డి. ప్రపంచ ప్రసిద్ధి పొందిన వైద్యశాస్త్రవేత్తగా వినోదినీ రెడ్డి అనేక గౌరవాలనూ, గుర్తింపులనూ, అవార్డులనూ పొందారు. తెలంగాణ ప్రాంతంలో ముఖ్య పరిశోధనా కేంద్రంగా ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్.ఐ.ఎన్) కు డైరెక్టర్‌గా పనిచేసిన మొదటి మహిళ వినోదిని. యాభయ్యవ దశాబ్దంలో డాక్టర్ పట్టా తీసుకున్న, తెలంగాణ రెడ్డి కులానికి చెందిన మొదటి మహిళ వినోదిని. పిల్లల పోషకాహార శాస్త్రవేత్తగా వినోదిని ప్రోటీన్ ఎనర్జీ లోపాన్ని గురించీ, మైక్రో న్యూట్రియంట్ లోపాన్ని గురించి చాలా ముఖ్యమైన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు.

విటమిన్ ఏ గురించి ఆమె చేసిన అధ్యయనం, పరిశోధన, పిల్లలలో పోషకాహారలోపం వల్ల సంభవించే అంధత్వాన్ని నిరోధించేందుకు అవసరమైన జాతీయ కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు కారణమైంది. శరీరంలో ఇనుము లోపంవల్ల వచ్చే రక్త హీనతను ఎదుర్కోవటానికి వినోదిని ఇనుముతో కూడిన ఉప్పుని పెద్ద ఎత్తున పరిశ్రమగా తయారు చేయటానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరిశోధన శాలనుండి పరిశ్రమస్థాయికి తరలించేందుకు కృషిచేశారు. స్థానికంగా దొరికే పోషకాహార విలువలున్న పదార్థాలతో పిల్లల ఆహారాన్ని తయారు చేయటంలో కృషిచేశారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ (ఐసిడియస్) కార్యక్రమం క్రింద ఆమె ఈ కృషిచేశారు. ఈ పరిశోధనా కార్యక్రమాలన్నీ పోషకాహారానికి సంబంధించిన జాతీయ కార్యక్రమాల అభివృద్ధికి తోడ్పడ్డాయి.

వినోదినిరెడ్డి సైన్సుకి, ఆరోగ్యానికీ సంబంధించిన అనేక కమిటీలలో సభ్యులుగా ఉన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చి మొదలైన జాతీయ కమిటీలలో సభ్యులై వాటికి తన సేవలందించారు. ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ సంఘం (ఎఫ్.ఎ.ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) యునిసెఫ్ వంటి అంతర్జాతీయ కమిటీలలో ఆమె పనిచేశారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ న్యూట్రిషన్ సైన్సెస్ సంస్థకు రెండుసార్లు ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆహారం, పోషక విలువల సమస్యల గురించిన శాస్త్రీయ అధ్యయనంలో అంతర్జాతీయ సహకారాన్ని అభివృద్ధి చేసేందుకు వినోదిని ఎంతో బాధ్యతతో కృషి చేశారు. ఇండియన్ ఎకాడమి ఆఫ్ పీడియాట్రిక్స్‌లో గౌరవ సభ్యులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లోనూ, నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లోనూ, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీలోనూ గౌరవ సభ్యులుగా ఉన్న వినోదినీ రెడ్డి ప్రస్తుతం ఎన్.ఐ.ఎన్‌లో ఎమిరిటస్ సైంటిస్టుగా ఉన్నారు.

ఆమె అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. విటమిన్ ఏ లోపం గురించి చేసిన పరిశోధనకు పి.యన్.రాజు అవార్డును పొందారు. ఆమె నెదర్లాండ్స్ దేశపు ఫ్రీజ్‌లాండ్ బహుమతినీ, ఆస్ట్రేలియా నుంచి కాట్టేస్ జనరల్ ఫుడ్ ఓరేషన్ అవార్డునూ పొందారు.

Vinodini Reddy is an outstanding medical scientist with several awards and honours to her credit. She has the distinction of being the first woman to head the National Institute of Nutrition, a premier research institute in the region. She is also the first Telengana Reddy woman to become a doctor in the fifties.

A pediatric nutritionist, Vinodini has done significant work in understanding protein energy deficiency and micro nutrient deficiency. Her studies on vitamin A have led to the development of national programmes for prevention of nutritional blindness in children. She has contributed to the transference of technology for salt fortification from laboratory to industry for large scale production of iron fortified salt to combat iron deficiency anemia. She has also contributed to the development of recipes based on locally available nutritious foods later used for supplementary feeding of children in the Integrated Child Development Scheme (ICDS).

Vinodini Reddy has served on committees like the Directorate General of Health Services, Indian Council of Medical Research and Indian Council of Agricultural Research. She has served on international committees of the FAO, WHO and UNICEF and has been elected Vice President of the International Union of Nutrition Sciences for two consecutive terms. She is responsible for promoting international cooperation in scientific studies of food and nutritional problems.

She has received several national awards for her work including the "P N Raju Award" for research on vitamin A deficiency, the "Freisland Prize" and "Cottee's General Foods Oration Award". An Honorary Fellow of the Indian Academy of Pediatrics, Andhra Pradesh Academy of Sciences, National Academy of Sciences and Indian National Science Academy, Vinodini is currently Emeritus Scientist at the National Institute of Nutrition.


V.S.
RAMA DEVI
(1934)

వి.యస్. రమాదేవి. ప్రభుత్వోద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి గవర్నర్ స్థాయికి ఎదిగారు రమాదేవి. ఈమె గుంటూరు జిల్లా చేబ్రోలులో జన్మించారు. విద్యాభ్యాసమంతా ఏలూరు, హైదరాబాద్‌లలో సాగింది. చదువులో చిన్నతనం నుంచీ రాణించిన రమాదేవి ఎల్.ఎల్.ఎమ్ పరీక్షలో హిందూ లా లో ఎక్కువ మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారు. న్యాయవాదిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నమోదు చేయించుకున్నా ఆ వృత్తిని చేపట్టకుండా కేంద్రప్రభుత్వ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించారు. క్లాస్ వన్ ఉద్యోగిగా, ముఖ్యంగా ఇండియన్ లీగల్ సర్వీస్ మెంబర్‌గా, లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంటులో రకరకాల పదవులలో పనిచేశారు. లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేక కార్యదర్శిగా, లా కమీషన్ కార్యదర్శిగా, భారత ప్రభుత్వ కార్యదర్శిగా, లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్‌లో భారత ప్రభుత్వ కార్యదర్శిగా, లా కమీషన్ సభ్యురాలిగా, కార్యదర్శిగా పనిచేశారు. కొద్దికాలం చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గా కూడా పదవీ బాధ్యతలు నిర్వహించారు. నేషనల్ కమీషన్ ఫర్ విమెన్‌కు గౌరవ సలహాదారుగా ఉన్నారు. 1993వ సంవత్సరం నుంచీ 97 వరకూ రాజ్యసభకు సెక్రటరీ జనరల్‌గా నియమితులై పనిచేశారు.

లండన్‌లో (1968-69) కొలంబో ప్లాన్ కింద లెజిస్లేటివ్ అండ్ ట్రీటీ డ్రాఫ్టింగ్‌లోనూ, ఇంటర్నేషనల్ లా అధ్యయనాల్లోనూ శిక్షణ పొందారు. సెడిషన్, డిఫమేషన్, కంటెమ్ట్ ఆఫ్ కోర్టు, కాపీరైటు విషయాల గురించి 1980లో కౌలాలంపూర్‌లో జరిగిన సదస్సుకు భారతీయ బృంద నాయకురాలిగా వెళ్ళారు. 1986లో జమైకాలో జరిగిన కామన్‌వెల్త్ లా రిఫార్మర్స్ బాడీస్ కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. 1986లో విమెన్ అండ్ లా అనే అంశంపై జరిగిన సార్క్ సదస్సులో భారతబృందానికి నాయకురాలిగా వెళ్ళారు. కామన్‌వెల్త్ చీఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కాన్ఫరెన్సు, న్యూజీలాండ్‌లోని ఆక్‌లాండ్‌లో (1990) జరిగినపుడు అందులో పాల్గొన్నారు. కామన్‌వెల్త్ అసోసియేషన్ ఆఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ (సి.ఎ.ఎల్.సి) ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మొదటి ఆసియావాసి, మొదటి మహిళ. ఆ పదవికి ఆమె రెండుసార్లు ఎన్నికై ఎనిమిదేళ్ళపాటు కొనసాగారు. రీహేబిలిటేషన్ ఇంటర్నేషనల్ ఆసియా పసిఫిక్ రీజినల్ కాన్ఫరెన్సు బీజింగులో జరిగినపుడు భారత బృందానికి నాయకత్వం వహించారు. వికలాంగుల పునరావాసం కోసం ఆసియా పసిఫిక్ ప్రాంతానికి సంబంధించి ఏర్పడిన రీజినల్ సోషల్ కమీషన్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఇంటర్ పార్లమెంటరీ కాన్ఫరెన్సులకు ఆస్ట్రేలియా, ఫ్రాన్సు, డెన్మార్క్ రుమేనియా, టర్కీ, చైనా దేశాలకు వెళ్ళి పాల్గొన్నారు.

రమాదేవి రచయిత్రి కూడా. తెలుగులో కథలు, నవలలు, నాటికలు, వ్యాసాలు రాశారు. 'రాజ్యసభ ఎట్ వర్క్' అనే పుస్తకానికి సహ రచయితగా ఉన్నారు. అఖిల భారత రచయిత్రుల సదస్సులో తెలుగు రచయిత్రిగా గౌరవాన్నందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో అత్యున్నత పదవిని చేపట్టిన మొదటి మహిళగా 'ఢిల్లీ ఆంధ్ర సంఘం' వారు సన్మానించారు. పాలనా రంగంలో రమాదేవి చేసిన కృషికి 'సుంకర సత్యనారాయణ ప్రగతి చారిటబుల్ ట్రస్టు' వారు సత్కరించారు. దక్షిణ కొరియాలో 'యుంగ్‌హి విశ్వవిద్యాలయం' ఆమెకు అత్యున్నత పతకాన్ని ప్రదానం చేసి గౌరవించింది. ప్రజలలో, ముఖ్యంగా స్త్రీలలో, బలహీన వర్గాలలో చట్టపరమైన, న్యాయపరమైన చైతన్యం కలిగించటంలో ఆమెకు ఆసక్తి. శారీరకలోపాలున్న వారికోసం పనిచేయటంలో కూడా ఆసక్తి ఉంది. జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను నిరంతరం అధ్యయనం చేస్తారు. పుస్తకాలు చదవటం, ప్రకృతిలో కాలం గడపటం ఈమె అభిరుచులు. వి.యస్. రమాదేవి 1997వ సంవత్సరంలో హిమాచల్‌ప్రదేశ్ గవర్నరుగా పదవీ స్వీకారం చేశారు. 1999లో ఆమె కర్ణాటక రాష్ట్రానికి గవర్నర్‌గా నియమితులయ్యారు.

V.S. Rama Devi. Starting life as a government employee Rama Devi rose to the position of Governor. Born in Chebrolu in Guntur District, she studied in Eluru and Hyderabad. Having completed her Masters in Law, she joined Central Government Service as a Class One Officer and a member of the Indian Legal Services. She held various positions in the Legislative Department and then became Special Secretary. She was also Secretary to the Law Commission, Chief Election Commissioner, Honorary Advisor to the National Law Commission, and Secretary to the Rajya Sabha from 1993 to1997.

She trained in London from 1968 to1969 under the Colombo Plan in Legislative and Treaty Drafting and International Law. She headed the Indian Delegation to the Conference on "Sedition, Defamation, Contempt of Court and Copyright Laws" held in Kuala Lumpur in 1980. She participated in the Conference of the Commonwealth Law Reform Bodies in Jamaica in 1986. She led the Indian Delegation to the SAARC Conference on Women and Law in1986, and participated in the Commonwealth Chief Legislative Councils Conference in Auckland. The first Asian, and the first woman to be elected President of the Commonwealth Association of Legislative Councils, she was elected twice and held this position for eight years. She led the Indian Delegation to the Rehabilitation International Regional Asia Pacific Conference in Beijing and was elected President of the Regional Social Commission set up for the rehabilitation of the disabled in the Asia Pacific Region. She participated in Inter Parliamentary Conference in Australia, France, Denmark, Romania, Turkey, China and other countries.

Rama Devi is also a writer, writing stories, novels and essays in Telugu. She is co-author of the book **Rajyasabha at Work**. The Yong Hi University in South Korea offered her its highest honour. Raising awareness among women and weaker sections on legal issues, and working for persons with physical disability are some of her interests. She enjoys reading and is a lover of nature. She was appointed Governor of Himachal Pradesh in 1997 and then Governor of Karnataka in 1999.



Mahtab S. Bamji
(1934)

మెహతాబ్ ఎస్. బామ్‌జీ. డాక్టర్ బామ్‌జీ బొంబాయిలో జన్మించి, బొంబే విశ్వవిద్యాలయంలో బయోకెమిస్ట్రీలో ఎమ్మెస్సీ చేసి ఆ విశ్వవిద్యాలయం నుంచే పిహెచ్‌డి పట్టాను పొందారు. అమెరికాలోని బోస్టన్‌లో టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచీ, బాల్టిమోర్‌లో జాన్స్‌హాప్‌కిన్స్ విశ్వవిద్యాలయం నుంచీ పోస్ట్ డాక్టరల్ డిగ్రీ చేసి, 1965 లో హైదరాబాదులో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో చేరారు. ఆనాటి నుంచి 1994లో పదవీ విరమణ చేసేంతవరకూ ఆసంస్థలోనే రకరకాల పదవులలో పనిచేశారు.

న్యూట్రిషనల్ బయోకెమిస్ట్రీకి డాక్టర్ బామ్‌జీ ఎంతో ప్రాముఖ్యతగల విషయాలనే చేర్చారు. ప్రత్యేకంగా విటమిన్ 'బి' లోపించినపుడు రోగమూలాన్ని (ఈటియాలజీని) అర్థం చేసుకోవటం, ప్రజలలో విటమిన్లు ఉన్న పోషకాహారం ఎంతమంది ఏ స్థాయిలో తీసుకుంటున్నారో అంచనావేసే పరీక్షలను అభివృద్ధి చేయటం, బి మిటమిన్ లోపించినపుడు కలిగే శారీరక మార్పులకు ఉండే బయోకెమికల్ ఆధారాలూ, పోషక విలువలకూ, సంతాన నిరోధక మాత్రల వంటి మందులకూ మధ్య జరిగే పరస్పర చర్యలు, కార్బిటెన్‌ని విటమిన్‌గా గుర్తించటం వంటి కీలక విషయాలనెన్నింటినో బామ్‌జీ గుర్తించి ప్రపంచానికి తెలియజేశారు. ఈ సమస్యల పరిష్కారానికి మానవుల మీదా జంతువుల మీదా ప్రయోగాలు జరిపారు. నగరాల్లో గ్రామాల్లో నివసించే స్త్రీల, పిల్లల పోషకాహార స్థాయిని అంచనా వేయటానికి కొన్ని పద్ధతులు రూపొందించి వాటిని ఉపయోగించి రక్తహీనత (ఎనీమియ), విటమిన్ ఏ లోపాలకు తోడు, రిబోఫ్లెవిన్ లోపం ఉందని నిరూపించారు.

డాక్టర్ బామ్‌జీ వందకు పైగా పరిశోధనా వ్యాసాలు రాసి ప్రచురించారు. అమెరికానుంచి ప్రచురించబడే న్యూట్రిషన్ రివ్యూస్ జర్నల్‌కు సంపాదకులుగా 20 సంవత్సరాలపాటు పనిచేశారు. ప్రస్తుతం ఒక జాతీయ పత్రికకూ, ఒక అంతర్జాతీయ పత్రికకూ సంపాదకవర్గ సభ్యులుగా ఉన్నారు. అనేక జాతీయ, అంతర్జాతీయ కమిటీలలో పనిచేశారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సభ్యులుగా ఉన్నారు. జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో పొందారు. పదిమంది విద్యార్థులకు పిహెచ్.డిలో గైడెన్సు అందించారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నుంచి పదవీ విరమణ చేశాక, డాక్టర్ మెహతాబ్ బామ్‌జీ డంగోరియా చారిటబుల్ ట్రస్టులో ఎమిరిటస్ మెడికల్ సైంటిస్టుగా చేరారు. సైన్సును సామాన్య ప్రజలలో ప్రచారం చేయటం, ఆమెకు చాలా ఆసక్తికరమైన పని. మెదక్ జిల్లాలో గ్రామీణ పేదల ఆరోగ్యం, పోషకాహారాలకు సంబంధించిన కార్యక్రమాలను అభివృద్ధి చేస్తున్నారు. తమ కార్యక్రమాలలో స్త్రీలూ పిల్లలూ భాగం తీసుకునేలా ప్రయత్నిస్తున్నారు. కమ్యూనిటీ ఆరోగ్యం, పోషకాహార సంబంధమైన పనిలో భాగంగా "గ్రామీణ స్త్రీల పనిభారం, దానివల్ల తల్లీ పిల్లల ఆరోగ్య పోషక విలువల స్థాయి" అనే ప్రాజెక్టుని రూపొందించారు. ప్రస్తుతం గ్రామీణ స్త్రీలకు, ఆరోగ్య, పోషక విలువల గురించి శిక్షణ ఇస్తున్నారు.

Mahtab S. Bamji was born in a Parsi family in Bombay. After graduating in Biochemistry from Bombay University, she secured a Ph.D. in Biochemistry from the same university in 1961, while doing research at the Indian Institute of Science, Bangalore. After three years of post-doctoral experience at the Tufts University, Boston and Johns Hopkins University, Baltimore, she joined the National Institution of Nutrition, Hyderabad in October 1965, and served this Institute in various capacities and was Director when she retired in 1994.

Mahtab Bamji has made significant contributions in the field of Nutritional Biochemistry, particularly towards the understanding of the aetiology of B-vitamins deficiencies (the role of respiratory infections), development of tests for assessing vitamin nutrition status in the community, understanding the biochemical basis of clinical manifestations of B-vitamins deficiencies, interactions between nutrition and drugs such as oral contraceptives, and identification of carotine as a vitamin.

Since her retirement from the National Institute of Nutrition, in October 1994, Mahtab Bamji has joined a voluntary organisation – Dangoria Charitable Trust as Emeritus Medical Scientist, and is involved in science and social work. She is attempting to promote programmes related to health and nutritional well being of the rural poor in Medak District through community participation. She is associated with technologies for the nutritional improvement of the rural poor, and training women as health and nutrition entrepreneurs.

Mahtab Bamji has published over 100 papers, and guided several doctoral students. She is a Fellow of the Indian National Science Academy, National Academy of Agricultural Sciences and National Academy of Medical Sciences and has received several national and international awards, like the "Shakuntala Devi Amir Chand Prize" of ICMR in 1971, the "Patwardhan Prize" in 1973 and the "Amrut Mody Award" in 1985, to name a few.

A contributing editor of the prestigious international journal **Nutrition Reviews** for 20 years, Mahtab Bamji has also served on numerous national and international committees. Keenly interested in the popularisation of science, she is a member of several professional societies as well as organisations involved in the popularisation of science, creation of scientific temper and environmental protection. Next to science her passion is for all forms of classical music.


SHARADA
SRINIVASAN
(1935)

శారదా శ్రీనివాసన్ "విజ్ఞానాన్ని కొందరు కళాశాలల్లో పుస్తకాల ద్వారా నేర్చుకుంటారు. నాకు అలా చదువుకునే అవకాశం లేదని బాధపడుతున్నపుడు అయాచితంగా దొరికిన అవకాశం రేడియో మాధ్యమం. టెలివిజన్, సినిమాల ప్రభావం ఎక్కువగా లేని ఆరోజుల్లో కొన్ని వందల నాటకాల్లో నటించి, ఆ పాత్రల ద్వారా ప్రభావితమై నా భావాలను గొంతెత్తి స్వేచ్ఛగా చెప్పగలిగాను. ఆ నాటకాలు విని స్పందించి శ్రోతలు రాసిన ఉత్తరాలు నాకెంతో ఉత్సాహాన్నీ, ఉత్తేజాన్నీ ఇచ్చాయి."

దాదాపు నలభై సంవత్సరాలపాటు ఆంధ్రదేశంలో రేడియో శ్రోతలందరినీ మంత్రముగ్ధులను చేసిన గొంతు శారదా శ్రీనివాసన్‌ది. కృష్ణాజిల్లా అవనిగడ్డలో పుట్టిన శారద ఇరవై సంవత్సరాల వయసులోనే ప్రముఖ సాహితీ మూర్తుల శిక్షణలో రేడియో నాటికలలో, నాటకాలలో పాల్గొన్నారు.

చలంగారు రాసిన 'పురూరవ' నాటకంలో ఊర్వశి మాటలను శారద కంఠస్వరం లోంచి వినటం తెలుగువారికి ఒక అపూర్వ అనుభవం. ఊర్వశిగా ఆమె మాట, నవ్వు, ఊర్వశి గురించి శ్రోతల ఊహలను పెంచుతాయే గాని దించవు. డా॥ శ్రీదేవి 'కాలాతీత వ్యక్తులు' నవలలో ఇందిర పాత్రను శారద గొంతులో విని ఎంతోమంది యువతులు తమ జీవిత సమస్యలను ఎదుర్కొన్నారు. తిలక్ రాసిన 'సుప్తశిల' లోని అహల్య పాత్రను శారద రక్తికట్టించారు. యూరిపిడిస్ రాసిన 'మెదియా' నాటకంలో మెదియా పాత్ర శారద పోషించిన మరో సంక్లిష్ట పాత్ర. మెదియా వ్యక్తిత్వంలో వచ్చే మార్పులను అర్థం చేసుకుని వాటిని గొంతులో పలికించటం ద్వారా ఆ పాత్ర మీద శ్రోతలకు అవగాహన కలిగించగలిగారు. "ఇటువంటి క్లిష్టమైన నాటకాలలో ఆనాటక నేపథ్యం, పాత్రలు అలా మారటానికి కారణాలు క్షుణ్ణంగా నాకు అర్థమైతే తప్ప నేను ఆ పాత్రకు న్యాయం చేకూర్చలేనుగదా. అలా అర్థం చేసుకోవటానికి నేను పడిన తాపత్రయమే నాకు ఒక కళాకారిణిగా మెచ్యూరిటీ రావడానికి సహాయం చేసింది" అంటారు శారదా శ్రీనివాసన్.

ఈమె సంగీత నాటకాలలో కూడా ముఖ్యపాత్రలు ధరించారు. గోపీచంద్ గారి 'మేఘసందేశం', కృష్ణశాస్త్రిగారి 'శర్మిష్ట' నాటకాలలో పాటలు పాడి శ్రోతలను మెప్పించారు. కొన్ని మంచి తెలుగు నవలల్ని రేడియోలో చదివి తన కంఠ మాధుర్యంతో ఆ నవలా సాహిత్యాన్ని తెలుగువారికి పరిచయం చేశారు. చదువురాని వారికి ఈ నవలా పఠనం వల్ల ఎంతో ప్రయోజనం కలిగింది. ఈమె తన ప్రతిభకు ఎన్నో అవార్డులు పొందారు.

Sharada Srinivasan whose voice has enchanted listeners in Andhra Pradesh for over forty years lacked the opportunity to go to college and read books. The radio provided her with the medium to express herself in hundreds of plays broadcast on air.

Born in Avanigadda, in Krishna District, Sharada began to take part in radio plays when she was twenty and was trained by the finest literary figures of the time. Sharada's voice speaking the lines of Chalam's "Urvashi" is a unique aesthetic experience. Her lines and her laughter as Urvashi etched the character in the imagination of her listeners. Many young people drew the courage to confront their problems after listening to Sharada's rendering of "Indira" in Sridevi's **Kalathitha Vyakthulu**. She poured life into Tilak's "Azalea" in **Suptasila** and as Euripides' "Medea". A fine actress, she would delight and enlarge her listener's understanding with her rendering.

Sharada feels that to do justice to the role a thorough grasp of the complexity of the play, its context, and the reasons for the character's actions are necessary. And the labour involved in this process brought her maturity as an artist.

She played leading roles in musical plays including Gopichand's **Meghasandesam** and Krishnasastri's **Sarmishta** delighting her listeners with her songs. She also did readings of Telugu novels introducing them to her radio audiences, reaching even those who were not literate. Sharada Srinivasan has won several awards in recognition of her outstanding merit.

ద్వారం మంగతాయారు. మంగతాయారు కర్ణాటక సంగీత సంప్రదాయంలో వయొలిన్ విద్వాంసురాలు. ఆమె తండ్రి ద్వారం వెంకటస్వామి నాయుడు సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసులు. ఆయన మంగతాయారుకి వయొలిన్‌లో అభిరుచి ఏర్పడాలని ఆరునెలల వయసున్న మంగతాయారు ప్రక్కన కూర్చుని వయొలిన్ వాయించేవారు. మంగతాయారుకి కొంచెం జ్ఞానం వచ్చి వయొలిన్ మీద అభిరుచి కలిగే సరికి, నేర్పాలనే ఆసక్తి తండ్రికి లేకుండా పోయింది. మంగతాయారు, ఆమె తల్లీ ఎంతగా అడిగినా ఆయన అంగీకరించలేదు. తన శిష్యుల దగ్గర నేర్చుకోమన్నారు. మంగతాయారు అతి స్వల్ప కాలంలో శిష్యుల దగ్గర నేర్చుకోగలిగినంతా నేర్చుకున్నారు. విజయనగరం సంగీత కళాశాలలోనూ నేర్చుకున్నారు. పల్లవి వాయించటం తండ్రి నేర్పకపోవటంతో వరహూర్ ముత్తుస్వామి అయ్యర్ వద్ద నేర్చుకున్నారు.

1954వ సంవత్సరం నుండీ మంగతాయారు తండ్రితో కలిసి కచేరీలు చేస్తుండేవారు. రేడియోలో చేరి అక్కడ జరిగే కార్యక్రమాలలో వయొలిన్ వాయించేవారు. 1956వ సంవత్సరంలో తండ్రి తనకు వయొలిన్ నేర్పుతాననటంతో, ఆకాశవాణిలో 'బి'గ్రేడ్ ఆర్టిస్టుగా అప్పటికే పేరు తెచ్చుకున్న మంగతాయారు, మళ్ళీ సరళీస్వరాల దగ్గర నుండీ మొదలు పెట్టారు. అప్పుడామె వయసు ఇరవై ఒక్క సంవత్సరాలు. చూపు కనపడని తండ్రి తన చేతి కదలికలు సరిదిద్ద లేకపోయినా, తండ్రి చేతి కదలికలను పట్టి ఆ మెలకువలన్నీ నేర్చుకున్నారామె. చాలాకాలం తండ్రితో కలిసి కచేరీలు చేసిన ఆమె, ఆయన చనిపోవటంతో ఆయన శిష్యుడు చక్రవర్తి మహాలింగం ప్రోత్సాహంతో, ఆయనతో కలిసి అనేక కచేరీలలో పాల్గొన్నారు. విద్వాన్ చెంబై వైద్యనాథ భాగవతార్‌తో కలిసి మూడు నాలుగు కచేరీలలో పాల్గొన్నారు. తలిదండ్రుల కంటే ఎక్కువగా తనను ప్రోత్సహించినది సావిత్రి రాజన్ అని చెప్తారామె. ఆ తరువాత ఫ్లూట్ కేశి కూడా తనను ప్రోత్సహించారంటారు. డి.కె. పట్టమ్మాళ్, ఎమ్.ఎల్. వసంతకుమారి, మణికృష్ణ వేదవల్లి, ఎమ్.ఎస్. సుబ్బలక్ష్మి, బాలమురళీకృష్ణ, వంటి ప్రసిద్ధులందరి కచేరీలలో మంగతాయారు వయొలిన్ వాయించారు.

మంగతాయారు తన కట్టు బొట్టుల గురించి శ్రద్ధ చూపకపోవటంతో చాలామంది ఆమెను వింతగా చూసేవారు. ఆమె ప్రతిభను తక్కువ అంచనా వేసేవారు. "నాలాగా ఒక పురుషుడు ప్రవర్తిస్తే, అతన్ని జీనియస్ అంటారు. ఆడదాన్ని గాబట్టి నాతో కాస్త మంచిగా తయారై కనపడమని చెప్పే సాహసం చేస్తారు." అనే మంగతాయారు వాయులీనం మన మనసులకు ప్రశాంతత చేకూర్చేంత మాధుర్యం గలిగినది. శ్రీపాద పినాకపాణి ఒకచోట ద్వారం వెంకటస్వామి నాయుడు గురించి రాస్తూ, ఆయన తర్వాత ఆ మెలకువలలో కొన్నింటిని మంగతాయారు వయొలిన్ వాదనలో చూడవచ్చునని రాశారు.

Dwaram Mangathayaru is an excellent violinist in the Carnatic music tradition. Daughter of the famous Dwaram Venkataswami Naidu the finest violin vidwan from South India, she developed an interest in the violin because her father played to her from the time she was six months old. But when Mangathayaru's knowledge grew and she was ready to learn in earnest her father's interest disappeared. He refused to accede to her pleas or her mother's and told her to learn from his pupils. She learnt from them in a very short time and then went to the Vizianagaram Music College. She learnt to improvise the pallavi from Varahur Muthuswami Iyer.

She began to accompany her father in her concerts from 1954. She joined *Akashwani* and played on their programmes. In 1956, when she was already a B grade artist in *Akashwani*, her father agreed to teach her and she started all over again from the basics. She was twenty one then. Although her father could not correct her finger movements with his failing vision, she watched his fingers carefully picking up each nuance. Mangathayaru who had accompanied her father at concerts so often in his lifetime began to play with Chakravarthi Mahalingam her father's pupil. She has accompanied the Vidwan Chembai Vaidyanatha Bhagavathar in a few concerts, and has also accompanied singers like D.K. Pattammal, M.L. Vasantha Kumari, Manikrishna Vedavalli, M.S. Subbalakshmi and Balamurali Krishna. Mangathayaru's casual appearance disguises her virtuosity. "*If a man looked like me they would call him a genius. Because I am a woman they tell me to dress properly*", she says.

Mangathayaru's violin melodies pour peace into the hearts of her listeners. Sripada Pinakapani the music scholar writes that after Dwaram one can hear those delicate nuances from Mangathayaru's violin strings.



MANGATHAYARU
1935

SUSHEELA
1936



పి. సుశీల. సుమారు ముప్ఫయ్ సంవత్సరాలపాటు తన ప్రతిభతో, కంఠ మాధుర్యంతో నేపథ్యగాయనిగా తెలుగువారిమీద పి. సుశీల తిరుగులేని ముద్రను వేశారు. ఆమె విజయనగరంలో పుట్టారు. అక్కడే విద్యాభ్యాసం సాగించారు. విజయనగరంలోని మహారాజా సంగీత కళాశాలలో కర్ణాటక సంగీతం నేర్చుకున్నారు. ఆమె చదువుకునే రోజుల్లో ఆ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడు ఉండేవారు. సుశీల గాత్రసంగీతంలో డిప్లొమా, ప్రథమశ్రేణిలో పొందారు. మద్రాసు మ్యూజిక్ ఎకాడమీకి సంగీతంలో మరింత ఉన్నతస్థాయి శిక్షణకోసం వచ్చారు. ముసిరి సుబ్రమణ్య అయ్యర్ ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆ ఎకాడమీలో మూడునెలలు అధ్యయనం సాగించారు. ఆ తర్వాత ఆమెకు సినిమా సంగీతం పట్ల ఆసక్తి కలిగింది. సినిమాలలో పాడటానికి ముందు శాస్త్రీయ సంగీత కచేరీలు చేశారు. మద్రాసు, విజయవాడ, బెంగుళూరు, హైదరాబాదు కేంద్రాల నుంచి ఆకాశవాణిలో పాడారు.

సుశీల మొదటిగా పాడిన తెలుగు సినిమా "కన్నతల్లి" తమిళచిత్రం "పెత్రథాయ్" రెండు సినిమాలకూ పెండ్యాల నాగేశ్వరరావుగారు సంగీత దర్శకులు. క్రమంగా సుశీల పాడని తెలుగు సినిమా లేకుండా పోయింది. కథానాయికకు సుశీల నేపథ్యగానం చేయటమనేది అనేక సంవత్సరాలపాటు ఒక సంప్రదాయమన్నట్టు కొనసాగింది. 'దొంగరాముడు' సినిమాలో 'అనురాగము విరిసేనా', 'మాంగల్యబలం' లో 'తెలియని ఆనందం' 'మాయాబజార్'లో 'అహ నా పెళ్ళంట' ఇట్లా ఒకటేమిటి వందల పాటలను సంగీత జ్ఞానం ఉన్న ప్రతివారూ పాడుకునేలా చేసిన ప్రతిభాశాలి పి.సుశీల. సుశీల ఉచ్చారణలోని నిర్దుష్టతా, సులువుగా పాడే తీరు శ్రోతలను పాటలో తేలికగా లీనం చేయటానికి సహాయ పడతాయి. ఎంత కష్టమైన రాగాన్నయినా చాలా తొందరగా పాడేయగలదనీ, రాగం విషయంలో రాజీపడని మనిషనీ, పి.సుశీల గురించి సంగీత దర్శకులు చెబుతారు. తెలుగులో పాడిన కొద్దికాలానికే ఆమె దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ పాడటం మొదలు పెట్టారు. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, సింహళ భాషల్లో, దాదాపు పాతికేళ్ళపాటు సుశీల పాడని సినిమా లేదు. ఆ పాతికేళ్ళూ తెలుగు సినిమాలలో ఉత్తమ సంగీతం, పాటలూ వచ్చాయి. ప్రతిభావంతులైన దర్శకులతో, సంగీత దర్శకులతో, సినిమా రంగానికి స్వర్ణయుగం అనిపించుకున్న కాలం అది.

సుశీలను ఉత్తమ గాయనిగా అనేకసార్లు ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సాంస్కృతిక సంస్థలు గుర్తించి గౌరవించాయి. 1969లో మొదటిసారి ఉత్తమ గాయనిగా ఆమె జాతీయ అవార్డు పొందారు. ఆ తర్వాత వరసగా 1971, 77, 83, 84 సంవత్సరాలకు గాను ఉత్తమ గాయనిగా పి. సుశీలకే జాతీయ అవార్డు దొరికింది. తమిళనాడు ప్రభుత్వం నుంచి మూడుసార్లు ఉత్తమ గాయని అవార్డు పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 1977, 78, 82, 84, 89 సంవత్సరాలలో ఉత్తమ గాయనిగా అవార్డు పొందారు. తమిళనాడు ప్రభుత్వం సుశీలను 'కలైమామణి' బిరుదుతో సత్కరించింది. ఇండో-పాక్ యుద్ధ సమయంలో సుశీల దేశ సరిహద్దు ప్రాంతాలకు వెళ్ళి, జవాన్ల కోసం పాడి వారిని సంతోష పరిచారు. నార్త్ అమెరికన్ అలుమ్‌ని అసోసియేషన్ వారు, సంగీతంలో ఆమె చేసిన సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆమెను గౌరవ డాక్టరేట్ యిచ్చి గౌరవించింది. అన్ని భాషలలో, అనేక సందర్భాలలో, పలు సంఘాలు, పత్రికలు ఆమెను అవార్డులతో, సత్కారాలతో ముంచెత్తాయి, ఇప్పటికి 45 సంవత్సరాలుగా సుశీల పాడుతూనే ఉన్నారు.

P. Susheela was born in Vijayanagaram, where her father P. Mukunda Rama Rao was a famous criminal lawyer. She learnt Carnatic music at the Maharaja College of Music, at the time when Dwaram Venkataswami Naidu, the famous violinist and scholar, was Principal of the college. Acquiring a first class Diploma in Music, Susheela moved to Madras to pursue her study further at the Madras Music Academy, where Musiri Subramanya Iyer was the Principal.

Although she used to perform at classical music concerts, gradually her interest turned to film music. Her first film was **Kanna Talli** in Telugu and **Petra Tai** in Tamil. Pendyala Nageshwar Rao directed the music for these films. Very soon there was no Telugu film in which Susheela hadn't sung. Her pure voice, clear pronunciation and easy style carried her listeners away effortlessly. Music directors describe how swiftly and accurately Susheela picked up a raga. She also began singing for all South Indian films — Telugu, Tamil, Kannada, Malayalam – and Sinhala films. Susheela has broadcast from All India Radio, Madras, Hyderabad, Vijayawada and Bangalore stations.

In 1969 she won the "National Award for the Best Singer" for the first time. After that she won it again in 1971, 1977, 1983 and 1984. She won the "Tamil Nadu State Government Award" thrice. The Tamil Nadu Government conferred the title "Kalaimamani" on her. The North American Alumni Association and the Andhra University conferred Honorary Doctorates on her for her contribution to music. Several Language Associations and magazines have honoured her from time to time.

Susheela has been singing for forty-five years now and continues to sing.

JANAKI RANI
1936

తురగా జానకీరాణి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బి.ఏ. చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అర్థికశాస్త్రంలో యమ్.ఏ. చేశారు. భరతనాట్యం నేర్చుకున్నారు. లలిత సంగీతం పాడతారు. రచయిత్రిగా సంఘసేవకురాలిగా అనేక రంగాలలో పనిచేస్తున్నారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో రేడియో నాటక కళాకారిణిగా ప్రారంభించి, హైదరాబాదు కేంద్రంలో ప్రొడ్యూసర్‌గా చేరి, ఆ కేంద్రం అసిస్టెంట్ స్టేషన్ డైరక్టర్‌గా పదవీ విరమణ చేశారు. మూగ, చెవిటి వారి గురించీ, వృద్ధుల గురించీ ఆమె చేసిన రేడియో డాక్యుమెంటరీలు రెండింటికి జాతీయ అవార్డులు వచ్చాయి. బాలల గీత రచనకు కూడా రెండు జాతీయ బహుమతులు పొందారు. హైదరాబాదు నుంచి ప్రత్యేక ఆహ్వానితులైన ప్రేక్షకుల కార్యక్రమాన్ని అత్యధిక సంఖ్యలో ఏర్పాటు చేసి నిపుణులైన స్త్రీలనూ, పిల్లలనూ, తెలంగాణా ప్రాంతంలో కొత్తగా అక్షరాస్యులైన వారినీ ప్రోత్సహించేవారు.

'అందరికీ చదువు' అనే కార్యక్రమాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం, యునిసెఫ్, రాష్ట్ర విద్యాశాఖల సహకారంతో నిర్వహించారు. అదొక కొత్త ప్రయోగంగా ప్రశంసలనందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని 6500 మంది మహిళా సర్పంచుల కోసం 'నవయుగం' అనే పేరుతో పాఠాలను రూపొందించి పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్, యునిసెఫ్‌ల సహకారంతో యోజన పత్రిక ద్వారా 21000 పంచాయితీలకు పంపించారు. యోజన పత్రికలో డ్వాక్రా గ్రూపుల కోసం ఆమె ప్రత్యేక అనుబంధానికి రూపకల్పన చేశారు.

తురగా జానకీరాణి సృజనాత్మక సాహిత్యంలో కూడా విశేష కృషిచేశారు. ఆమె కథా సంకలనానికి 1990వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం లభించింది. నేషనల్ బుక్‌ట్రస్టు వారికి పిల్లల కథల పుస్తకాలు రాశారు. రేడియో కోసం నలభై నాటకాలు రాశారు. మూడు నవలలు రాశారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో దేవయాని పేరుతో టెలివిజన్ కార్యక్రమాలను సమీక్షిస్తున్నారు.

1960-75 సంవత్సరాల మధ్య కాలంలో ఈమె సోషల్‌వెల్ఫేర్ బోర్డులో వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆకాలంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభావంతో రాష్ట్రంలోని జిల్లాలన్నీ తిరిగి గిరిజన ప్రాంతాలలో, వెనకబడ్డ ప్రాంతాలలో, అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆంధ్ర మహిళా సభ ట్రస్టు బోర్డులో సభ్యులుగా ఉన్నారు. శ్రామిక విద్యాపీఠం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకరిగా, గాంధీ కస్తూర్బా సేవాసంఘం ట్రస్టీగా, మహిళా మండలుల ఫెడరేషన్‌కు సలహాదారుగా ఆమె తన ప్రతిభను సేవాకార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. తురగా జానకీరాణి 'గృహలక్ష్మి స్వర్ణకంకణం' పొందారు. 'సుశీలా నారాయణరెడ్డి అవార్డు', 'చింతా దీక్షితుల అవార్డు', 'మాదిరెడ్డి సులోచన అవార్డు' ఆమె సాహిత్య కృషికీ, 'బాలబంధు' బిరుదును పిల్లలకోసం చేసిన కృషికీ గుర్తింపుగా పొందారు.



Turaga Janaki Rani graduated from Andhra University and took her Masters in Economics from Osmania University. She sang light music and learnt Bharata Natyam. She has worked in various fields and has been a writer, a social worker and Broadcasting Officer in Akashavani.

She started off as a radio artiste in Vijayawada and joined the Hyderabad station as Producer, retiring as the Assistant Station Director. Her radio documentaries on hearing and speech impaired people and senior citizens won her national awards. She has conceived several programmes with special invitees and has encouraged talented women, children and neo literate people from the Telangana region.

The programme **Andariki Chaduvu** supported by



Osmania University, Unicef and the State Education Department and widely recognised as a novel experiment was organised by her. She composed a collection of songs called "Navayugam" for the 6500 women sarpanches in Andhra Pradesh and sent it through the journal **Yojana** to 21000 panchayats with the support of the Department of Panchayati Raj and Unicef. She also brought out a special issue of **Yojana** for DWCRA groups. She has won national prizes for composing children's songs.

Janaki Rani was Welfare Officer of the Social Welfare Board from 1960 to 1975. Inspired by Durgabai Deshmukh she travelled across the state visiting tribal communities, taking up development projects in socially backward areas and is a member of the Andhra Mahila Trust. She is on the Board of Directors of the Shramik Vidyapeeth, trustee of the *Gandhi Kasturba Seva Sangham* and advisor to the *Mahila Mandalam Sangham Federation*.

Turaga Janaki Rani, a creative writer, has written children's stories for the National Book Trust, about forty plays for the radio and three novels. She was awarded the "Grihalakshmi Swarnakankanam", the "Susheela Narayana Reddi Award", the "Chinta Deekshitulu Award", "Madireddi Sulochana Award" for her literary work and the "Potti Sriramulu Telugu University Award" for her short stories in 1990. She also won the "Balabandhu Award" for her extraordinary contribution to children's literature and programmes.

Bano
1936



జిలానీ బాను. ప్రముఖ ఉర్దూ రచయిత్రి. తన కథలతో, నవలలతో ఉర్దూభాషను సుసంపన్నం చేసిన జిలానీ బాను, మధ్యతరగతికి చెందిన సంప్రదాయ ముస్లిం కుటుంబంలో పుట్టారు. తండ్రి అల్లమాహైరత్ బదాయూనీ ఉర్దూ, పర్షియన్ భాషలలో ప్రసిద్ధి చెందిన కవి, పండితుడు. ఆమె ఇంట్లో తరచు జరిగే సాహిత్య గోష్ఠులలో జ్యోష్ మలియాబాది, జిగర్ మురాదాబాది, మక్దుం మొహియుద్దీన్, సజ్జాద్ జహీర్ వంటి కవులు పాల్గొనేవారు. కుటుంబంలోని సాహిత్య వాతావరణ ప్రభావంతో, జిలానీబాను తన పదహారవ యేటనుంచే రచనా వ్యాసంగాన్ని తన జీవిత లక్ష్యం చేసుకున్నారు. ఆమె తొలి రచనలపై కిషన్ చందర్, రాజేందర్ సింగ్ బేడి, మంటో, ఇస్మత్ చుగ్తాయి వంటి రచయితల ప్రభావం ఉన్నా, వారి ముద్రనుండీ, ఆలోచనా ధోరణుల నుండీ కొద్దికాలంలోనే బైటపడ్డారు.

ఆమె మొదటి కథా సంకలనం " రోషనీ కె మినార్" 1958వ సంవత్సరంలో ప్రచురితమైంది. "నిర్వాన్" అనే కథా సంకలనం 1953లో వెలువడింది. క్రమంగా జిలానీబాను కథలతో పాటు నవలికలు రాయటం మొదలుపెట్టి ఆ తర్వాత నవలలు రాశారు. మూడు నవలికలను 'జుగ్నూ ఔర్ సితారా' పేరుతో ప్రచురించారు. జిలానీ బాను తన ప్రాపంచిక దృక్పథం తన చుట్టూ ఉన్న సమాజం, దాని నిత్య గమనంతో పాటు, తన మానసిక, నైతిక, ఆధ్యాత్మిక అనుభవాలనుండి వచ్చినదే నంటారు. ఆమె రచనలలో, కఠిన జీవిత వాస్తవాలు, మానవ స్వభావంలోని అగాధాలు, గ్రామీణ పేదల బాధామయ జీవనం, భారతీయ స్త్రీల పోరాటాలూ కథా వస్తువులుగా ఉంటాయి.

ఆమె రాసిన "అయివాన్-ఏ-గజల్", "బారిష్-ఎ-సంగ్" అనే నవలలు నిజాం పాలనలో హైదరాబాద్ స్టేట్‌లో జరిగిన స్వతంత్రోద్యమ ఫలితంగా, సాంఘిక సాంస్కృతిక రంగాలలో, మానవ సంబంధాలలో వచ్చిన మార్పులను ప్రతిఫలిస్తాయి. ఆమె తన కథలలో అణచివేతకు గురైన స్త్రీల బలాలు, బలహీనతలు, వారి చుట్టూ ఆవరించిఉన్న ఒంటరితనం, వీటిని చిత్రించి పాఠకుల మనసులమీద చెరగని ముద్ర వేస్తారు.

ఆమె కథలు, హిందీ, తెలుగు మొదలైన పద్నాలుగు భారతీయ భాషలలోకి అనువాదమయ్యాయి. మత, సాంస్కృతిక సామరస్యం గురించీ, ఆధునిక స్త్రీల ఆలోచనల గురించీ టెలివిజన్ కార్యక్రమాల కోసం నాటికలూ, కథలూ సమకూర్చారు. అనేక రేడియో నాటకాలు రాశారు. దక్కనీ సంస్కృతి, సంప్రదాయాలు, ఉర్దూ భాషలోని దక్కనీ మాండలీకం, జానపద గీతాలు ఆమె సాహిత్యంలో దొరికే అమూల్యమైన నిధులు. రాబోయే తరాలకు దక్కనీ మాండలీకపు వ్యవహారిక రూపాన్ని పదిలపరిచి అందించటం కోసం, జిలానీబాను హైదరాబాదులో, తెలంగాణాలో, ఆ భాష మాట్లాడగల వివిధ వర్గాల ప్రజలచేత మాట్లాడించి పదమూడు క్యాసెట్లు తయారుచేశారు. సాహిత్య కృషీ, భాషాసేవలతో పాటు జిలానీబాను మతపరమైన ఘర్షణలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో, స్త్రీల ఉద్యమాలలో పాల్గొన్నారు.

ఆమె ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ సభ్యురాలిగా (1973-84) పనిచేశారు. కేంద్ర సాహిత్య ఎకాడమీలో ఉర్దూ సలహా సంఘ సభ్యులుగా ఉన్నారు. తన సాహిత్య కృషికి ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఢిల్లీ నుంచి గాలిబ్ అవార్డు (1978) పాకిస్తాన్ నుంచి "దోషిజా రైటర్స్ అవార్డు" (1983) "సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు" (1985) "మహారాష్ట్ర ఉర్దూ అకాడెమీ అవార్డు" (1988) హర్యానా ఉర్దూ అకాడమీ నుంచి "ఆల్ ఇండియా క్వామిహాలి అవార్డు" (1989) లాహోర్ నుంచి "నఖూష్ అవార్డు" (1991) "అలామీ ఫ్రోగ్-ఎ ఉర్దూ అదాబీ అవార్డు" (1998) మొదలైనవి కొన్ని ప్రముఖమైనవి. ఆమె ఉర్దూ భాషాభివృద్ధికోసం ఏర్పడిన నేషనల్ కౌన్సిల్ (ఢిల్లీ)లో సభ్యులుగా ఉన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఉర్దూ సలహా సంఘ సభ్యులు. ఉత్తమ ఉర్దూ రచయిత్రిగా 'మజ్లిస్-ఎ-ఫరోఘ్-ఎ-ఉర్దూ అదబ్ అవార్డు' తీసుకున్నారు. 2001 లో భారత ప్రభుత్వం "పద్మశ్రీ" తో ఈమెను గౌరవించింది.

Jeelani Bano. Urdu short story writer and novelist Jeelani Bano was born in 1936 in an orthodox Muslim middle class family of four brothers and three sisters. Encouraged by her father, Jeelani Bano started writing from the age of sixteen. The literary atmosphere at home and frequent visits of eminent poets like Josh Malihabadi, Jigar Muradabad, Maqdoom Mohiuddin and Sajjed Zaheer inspired and fuelled her creative writing.

Jeelani Bano's world-view evolved out of her experiences of day-to-day life and her encounters with the hard realities of life. She has so far published two novels, two collections of novelettes and nine collections of short stories in India and Pakistan. Her two novels, **Aiwan-e-Ghazal** and **Baarish-e-Sang**, deal with revolutionary changes in the social, cultural and human relationships during the Independence struggle in the Nizam's Dominions. Her first novel **Aiwan-e-Ghazal**, already translated into Hindi and Gujarati, is now being brought out in fourteen Indian languages by the National Book Trust of India. Almost all her stories have been translated into all major languages of India. Some stories have also appeared in English and foreign languages like German, Russian, and Norwegian. She has written and produced skits and stories on communal harmony, cultural integration and the new woman in India for television. She has also written several radio plays.

In order to preserve for the new generation the rich flavour of spoken Deccani, Jeelani Bano has made recordings of thirteen audiocassettes of Deccani as spoken by a cross-section of the people of Hyderabad and the Telengana region.

She is an active campaigner for peace and has been an integral part of anti-communal and women's movements in the state.

She has received several prestigious literary awards including the "Soviet Land Nehru Award", "Ghalib Award" and "Nuqoosh Magazine Award" of Lahore. She has also been awarded the "Majlis-e-Farogh-e-Urdu Adab" for best Urdu Writer. Jeelani Bano is a member of the Urdu Advisory Boards of the *Sahitya Academy* and *National Book Trust*.

She was honoured with a "Padmasri" in 2001.



HEMALATHA LAVANAM (1937)

హేమలతా లవణం. ఈమె 30వ దశాబ్దంలో గుంటూరుజిల్లా వినుకొండలో జన్మించారు. సుప్రసిద్ధ తెలుగుకవి గుర్రం జాషువా గారి ఆఖరి కుమార్తె హేమలత. అందువల్ల తెలుగు సాహిత్య వాతావరణం, సాంఘిక విషయాలలో ఘర్షణపడే నేపధ్యం హేమలతకు చిన్నతనం నుంచీ పరిచయమయ్యాయి. ఈమె మద్రాసు క్వీన్స్ కాలేజీలో బి.ఏ చేశారు. ప్రముఖ నాస్తికవాది, సంఘ సంస్కర్త అయిన గోరా కుమారుడు లవణంతో హేమలతకు వివాహం జరిగింది. వర్ణబేధాలను అతిక్రమించి జరిగిన ఈ వివాహం ఆనాటి ఆంధ్రదేశంలో సంచలనం కలిగించింది.

హేమలత సాంఘికోద్యమంలో పాల్గొనాలని నిర్ణయించుకుని, చంబల్ లోయలోని బందిపోట్లలో మానసిక పరివర్తన తెచ్చేందుకు వినోబాబావే చేసిన చంబల్ యాత్రకు తానూ వెళ్ళారు. ఆ పాదయాత్రతో ప్రేరణపొంది నేరస్తజాతుల సంస్కరణకు పూనుకున్నారు. నేరస్తులను మనుషులుగా గౌరవించి వారి జీవితాలలో మార్పు తెచ్చేందుకు హేమలత 'సంస్కార్'ని స్థాపించారు. సీతానగరం, కప్పరాళ్ళ తిప్పలలో అనేకమంది కరడు గట్టిన నేరస్తులు హేమలత కృషి వలన ఆ వృత్తినుంచి బైటికి వచ్చారు. ఆ తర్వాత ఆమె జోగిని ఆచారాన్ని రూపుమాపేందుకు పూనుకుని, నిజామాబాద్ జిల్లాలోకి సంస్కార్‌ని తీసుకెళ్ళారు. ఆ జిల్లాలో రెండువేలమందికి పైగా జోగినులుగా బతుకుతున్నారు. వాళ్ళ జీవితాలలో సంస్కార్ మార్పు తెచ్చింది. ఆంధ్రదేశంలో అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా ఆమె ఉద్యమం చేపట్టి, బాణామతికి వ్యతిరేకంగా ప్రచారం చేసి, బాణామతిని ఆరోగ్య సమస్యగా గుర్తింపజేసేందుకు కృషి చేశారు. ఆంధ్రదేశాన్ని తుఫానులు ముంచెత్తినపుడూ, రాజకీయ కల్లోలాలు జనజీవితాన్ని అస్తవ్యస్తం చేసినపుడూ, పరిస్థితిని చక్కదిద్దటానికి హేమలత ముందుండేవారు.

ఆమె జాషువా ఫౌండేషన్‌ను స్థాపించి, భారతీయ భాషలలో ప్రముఖులైన సాహితీవేత్తలకు లక్షరూపాయల నగదు బహుమతినిస్తూ, తన తండ్రిగారి సాహిత్యతత్వాన్ని భారతదేశమంతా పరిచయం చేస్తున్నారు.

హేమలతా లవణం స్వయంగా రచయిత్రి. నవలలు రాశారు. తన అనుభవాలనూ, జ్ఞాపకాలనూ పుస్తకరూపంలో పదిలపరిచారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆమె రాసిన 'జీవన ప్రభాతం' నవలను సాహితీ పురస్కారానికి ఎంపిక చేసింది. ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. ప్రస్తుతం నాగార్జునా విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా ఉన్నారు. 1998వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమెను 'ఆత్మగౌరవ పురస్కారం'తో గౌరవించింది. సంస్కార్ సంస్థద్వారా నిజామాబాద్ జిల్లాలోని 70 గ్రామాలలో ప్లాన్ ఇంటర్నేషనల్ సంస్థ సహాయంతో, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు .

Hemalatha Lavanam. Hemalatha was born during the thirties in Vinukonda in Guntur District. The youngest daughter of the famous poet Gurram Joshua, her childhood was full of the sounds of literature and discussions of social issues. Graduating from Queen Mary's College, Madras she married Lavanam, the son of the well-known social reformer and atheist Gora. This marriage created a furore in Andhra for violating caste norms.

Feeling the need to work for social change Hemalatha went with Vinoba Bhave on his Chambal Valley Yatra to bring change among the dacoits who lived there. That padayatra inspired Hemalatha to work for the development of Notified Tribes. She established *Samskar* to bring dignity and change in the lives of these tribals. She worked with tribals from Sitanagaram and Kappuralla Tippa bringing them into the mainstream. She then decided to reform the Jogini tradition and took *Samskar* to Nizamabad where nearly two thousand Joginis' lives were transformed. She worked steadily to eliminate superstition and establish that Banamati was actually a health issue and not witchcraft.

Hemalatha was in the forefront providing relief and helping the people whenever the state was ravaged by cyclone or during political upheaval.

She established the *Joshua Foundation* which awards a cash prize of one lakh to distinguished writers in any Indian language. She has thus succeeded in reaching her father's literature and philosophy to different parts of the country.

Hemalatha has written novels and published her memories and experiences. The Telugu University selected her novel **Jeevanaprabhatam** for the "Sahiti Puraskaram". She is a member of the Syndicate of the Andhra University and Syndicate of the Nagarjuna University. In 1998, the Andhra Pradesh Government gave her the "Atma Gaurava Puraskaram".


SAVITRI
(1937-1981)

సావిత్రి కృష్ణాజిల్లా బెజవాడలో జన్మించారు. నాటకరంగంలో కొంత అనుభవం వచ్చాక సినిమాలలో నటిగా స్థిరపడాలనే నిర్ణయంతో మద్రాసులో జీవితం ప్రారంభించారు. 1949, 50 సంవత్సరాలలో ఎంత ప్రయత్నించినా సావిత్రి ప్రతిభకు తగిన అవకాశాలు రాలేదు. పెద్ద సంస్థలలో దొరికిన చిన్న పాత్రలతోనే తృప్తిపడాల్సి వచ్చింది. 1951లో "పాతాళభైరవి"లో నర్తకిగా, 52లో 'పెళ్ళిచేసిచూడు'లో కొంత ప్రాధాన్యత వున్న పాత్రలో నటించారు.

1953వ సంవత్సరంలో 'దేవదాసు' సినిమాలో పార్వతిగా ఆమె నటించటంతో సావిత్రి ప్రతిభను ఆంధ్రదేశమంతా గుర్తించింది. ఆ తర్వాత "మిస్సమ్మ", "మాయాబజారు", "అర్ధాంగి", "తోడికోడళ్ళు" వరసగా సావిత్రి తప్ప మరొకరు చేయలేరనిపించే పాత్రలలో ఆమె నటించారు. నటనలో తనదంటూ ఒక శైలిని సృష్టించుకున్నారు. ఏ భావాన్నయినా పలికించగల విశాల నేత్రాలు ఆమెవి. విషాదంతో ప్రేక్షకులను వెక్కిళ్ళు పెట్టి ఏడ్పించగల శక్తి ('దేవదాసు','చివరకు మిగిలేది', 'రక్త సంబంధం'), హాస్యంతో కడుపుబ్బ నవ్వించగల చాతుర్యం ('కన్యాశుల్కం', 'మాయాబజారు') ఆమెకు ఉన్నాయి. అందవికారమైన పాత్రలోనూ ('నాదీ ఆడజన్మ') నటనతో రాణించిన కథానాయిక. 'నమ్మినబంటు', 'వెలుగు నీడలు', 'మాంగల్యబలం', 'మూగమనసులు', 'డాక్టర్ చక్రవర్తి', 'నర్తనశాల', ఒకటేమిటి తాను నటించిన ప్రతి సినిమాతో ప్రేక్షకుల హృదయాలలో సున్నిత సంస్కార భావాలను పెంపొందించగలిగారు సావిత్రి.

ఒక సన్నివేశంలో నటిస్తుంటే అందులో లీనమై పోవటం, గంటల తరబడి ఆ 'మూడ్'లో వుండిపోవటం ఆమె లక్షణంగా చెబుతారు. ఆమె నటిస్తున్నప్పుడు చుట్టూవున్నవారు కూడా కంటతడి పెట్టేవారని చెబుతారు. 'కళ్ళెత్తితే చాలు కనకాభిషేకాలు' అనిపించే కళ్ళతో, పెదవుల కదలికతో ఎన్ని భావాలనో అద్భుతంగా పలికించే వారు. సంభాషణలు చెప్పటంలో భావానికి రెట్టింపు బలాన్ని కల్పించే శక్తి వుండేది సావిత్రికి.

1968లో స్త్రీలే అన్ని సాంకేతిక శాఖలూ నిర్వహించేలా ప్లాన్‌చేసి తన దర్శకత్వంలో 'చిన్నారి పాపలు' అనే చిత్రాన్ని నిర్మించారు. 'మాతృదేవత', 'వింత సంసారం' చిత్రాలకు దర్శకులుగా పనిచేశారు.

మహానటిగా ఆమె యెన్నో బిరుదులు, సన్మానాలు, అవార్డులు అందుకొన్నారు. మళ్ళీ అంత హుందాతో, ఠీవితో, సౌందర్యాన్ని వెండితెర చూడదనే అభిప్రాయం ఆంధ్రప్రేక్షకులకు ఉంది. కథానాయకులకు మించిన ప్రాధాన్యత ఉన్న పాత్రలూ, సావిత్రి కోసమే సృష్టించబడ్డాయా అనే పాత్రలు ఆమె పోషించారు. చిత్ర విజయపు కీర్తి హీరోలకు వెళ్ళే రివాజు వున్నా, హీరోల విజయానికి ఆ సినిమాలలో సావిత్రి నటనా కౌశలం ప్రధాన కారణంగా వుండేది. తమిళ భాషలో కూడా ఆమె ఎన్నో చిత్రాలలో నటించారు.

ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ వివాహ జీవితంలో ఎదురైన చేదు అనుభవాలు ఆమె జీవితాన్ని నాశనం చేశాయి. అంతులేని నిరాశతో, బాధతో ఆరోగ్యం పూర్తిగా పాడై ఆమె మరణించారు.

Savitri was born in Bezawada in Krishna District. After gaining a little experience on the stage she moved to Madras to become a film star. For a couple of years between 1949 and 1952 she did small parts in big studios, and found little opportunity to demonstrate her talent.

With her performance in **Devadas** in 1953 she won recognition from the whole of Andhra. She then acted in a series of films **Missamma**, **Maya Bazar**, **Thodi Kodallu**, which strengthened her position as a leading star.

She developed a distinctive style of her own and her large liquid eyes could express every emotion. She could dissolve her audience in grief or send them into peals of laughter with equal felicity, getting completely absorbed in the character she was playing for hours on end. With the capacity to impress even in an unattractive part Savitri's genius captured the imagination of her audience and moved them deeply. She was acknowledged as a great actress winning several awards and titles. Such beauty and dignity will not be seen on the silver screen in Andhra for a very long time to come. She acted her roles with a passion that surpassed the hero and was a bigger draw than the hero in all her films. She has also acted in a number of Tamil films.

In 1968 she made a film **Chinnari Papalu**, an all woman production with women doing all the technical work. She also directed **Matru Devata** and **Vinta Samsaram**. She married for love, suffered deeply was stricken by disease and desperation and died in absolute poverty.

యస్. జానకి. "నేను కర్ణాటక సంగీతం నేర్చుకుని సినిమాలలో పాడటానికి రాలేదు. నాకా సంగీతం కొంత కఠోరంగా అనిపిస్తుంది. చిన్నతనంలో మా అమ్మ నేర్చుకొమ్మని గురువుగారి దగ్గరకు పంపినా సరిగా పోలేదు. కానీ లత పాటలు విని అవి పాడుకుంటూ ఉండేదాన్ని. మెత్తగా మృదువుగా చెవులకింపుగా ఉండే ఆ పాటలే నన్ను గాయకురాలిని చేశాయి."

యస్. జానకి గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా పల్లపట్ల గ్రామంలో పుట్టారు.జానకి చిన్నతనం నుంచీ లలిత సంగీతం బాగా పాడేవారు. 1956వ సంవత్సరంలో ఆకాశవాణి వారు నిర్వహించిన పాటల పోటీలో ద్వితీయ స్థానం సంపాదించి, అప్పటి భారతదేశాధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నుంచి బహుమతి తీసుకున్నారు. ఆ తర్వాత సంవత్సరం ఎ.వి.యమ్. స్టూడియోలో స్టాఫ్ ఆర్టిస్టుగా చేరారు. ఆమె మొదట పాడింది తమిళ చిత్రంలో. టి. చలపతిరావు సంగీత దర్శకత్వంలో పాడారు. సంవత్సరం తిరిగే లోగా సింహళ భాషతో సహా, ఆరు భాషా చిత్రాలలో వంద పాటలు పాడారు. అప్పటి నుంచి జానకి వెనక్కు తిరగలేదు. తెలుగులో ఆమె పాడిన మొదటిపాట "నీ ఆశ, అడియాస. చేయి జారే మణిపూస. లంబాడోళ్ళ రాముదాస" ఇప్పటికీ శ్రమ జీవుల ఆశానిరాశలను పరిచయం చేస్తూ నిత్యనూతనంగా తెలుగువారి ఇళ్ళలో వినపడుతూనే ఉంటుంది.

దక్షిణ భారతదేశంలో జానకి పాటకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవాభిమానాలు దొరికాయి. ఇంతవరకూ 15 భాషలలో 15,000 పాటలు పాడిన జానకి తన పాటలలో ఎన్నో ప్రయోగాలు చేశారు. అలాంటి ప్రయోగాలలో మొదటిది, ఈనాటికీ అందరూ ఆశ్చర్యానందాలతో వినేది 'కొంజుమ్ సలంగై' అనే తమిళ చిత్రంలో "శృంగారవేలన్‌దేవ" అనేపాట. ఆ పాటలో ఆమె శ్రీ కరైకురుచి అరుణాచలం వాయించే నాదస్వరంతో పోటీపడి పాడారు. ఆ చిత్రం తెలుగు అనువాదం 'మురిపించే మువ్వలు' లో 'నీ లీల పాడెదదేవా' అనేపాట సినీ సంగీత ప్రియులకు జానకి ప్రసాదించిన వరం. ఎంత శ్రుతిలోనైనా పాడగల శక్తి ఉండటంతో జానకి పాడిన కొన్ని పాటలు అనితరసాధ్యాలనిపిస్తాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సింహలీస్, బెంగాలీ, సంస్కృత, ఒరియా, ఇంగ్లీషు, కొంకణి, తుళు, సౌరాష్ట్ర, జర్మనీ వంటి భాషలెన్నిటిలో పాడినా, ఆభాషా నుడికారాన్ని కాపాడుతూ, ప్రాంతీయ పరిమళాలను విరజిమ్ముతూ పాడటం జానకి ప్రత్యేకత. భావాన్ని పలకటంలో, శృతిని పెంచటంలో, తియ్యని స్వరాన్ని ఆలపించటంలో ఆమె చూపే మెలకువలు అపూర్వమనిపిస్తాయి.

ఆమె మూడేళ్ళ పసిపాప గొంతుతో పాడిన తమిళ పాట అందరినీ అబ్బురపరిచింది. అప్పటినుంచీ అన్ని భాషలలోనూ చిన్నపిల్లల పాటలు జానకితో పాడించటం మొదలు పెట్టారు. పదహారేళ్ళ అబ్బాయికి పాడినా, శాస్త్రీయ సంగీత కీర్తనలు పాడినా, జానపద గీతాలు ఆలపించినా, జావళీలు పాడినా ఆమె గొంతు ఆయా రీతులలో అందంగా ఒదుగుతుంది.

ఆమె అందుకున్న పురస్కారాలకూ, గౌరవాలకూ అంతేలేదు. ఉత్తమ నేపథ్య గాయనిగా నాలుగుసార్లు జాతీయ అవార్డును అందుకున్నారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరెన్నో సార్లు ఉత్తమ గాయనిగా అవార్డులందుకున్నారు. 'కలైమామణి' అవార్డు, 'భారతీదాసన్' అవార్డు పొందారు. 'మౌనపోరాటం' చిత్రానికి సంగీత దర్శకత్వం నిర్వహించారు. సూరదాస్, తులసీదాస్, మీరా, కబీర్‌దాస్ భజనలను తన సంగీత దర్శకత్వంలో పాడారు. తెలుగు తమిళ భాషలలో ఎన్నో పాటలు రాశారామె. ఆమె పాడిన మూడు శాస్త్రీయ సంగీతపు క్యాసెట్లు విడుదలయ్యాయి.

S. Janaki. Unlike other singers of light music, Janaki did not move from Carnatic music to become a playback singer. Classical music sounded harsh to her while Lata's songs sounded soft and melodious to her ear and were instrumental in making a singer of her. S. Janaki was born on the 23 April 1938 in the village Palapatla in Bapatla taluk of Guntur District.

Winning the second prize in an All India Radio Music Competition in 1956, she received the prize from the President Rajendra Prasad and joined AVM Studio as a staff artiste in the next year. She first sang for Tamil films under the music director T.Chalapathi Rao. The same year she sang a hundred songs in six languages including Sinhala. She never looked back after that and her rendering of "Ni asha adiyasa" and "Ni lila padedha deva" are all time favourites in Telugu homes giving expression to the hopes and fears of ordinary people.

She rose to be one of the leading playback singers of the south with a total of about fifteen thousand songs. She has sung in fifteen languages including Telugu, Tamil, Kannada, Malayalam, Sinhala, Hindi, Bengali, Sanskrit, Oriya, English, Konkani, Tulu, Sourashtra and German. She masters the rhythms and nuances of each language before recording a song, so that the rendition is perfect. She has also sung bhajans of Surdas, Tulsi Das, Kabir and Meera and has written several lyrics in Tamil and Telugu.

The range, emotion and melody of her voice make her a very special singer, one who is able to adapt herself effortlessly and skilfully to classical music, folk music or Javalis. She has experimented with her music and her masterpiece is a Tamil song, which she sings to Karai Kuruchi Arunachalam's Nadaswaram.

There is no limit to the awards, citations and honours showered on Janaki. She won the "National Award for Best Playback Singer" four times. She has also received several awards from the State Government of Tamil Nadu, Andhra Pradesh and Orissa and won the "Kalaimamani Award" and "Bharatidasan Award". Janaki is one of the most popular singers of the south.


S. JANAKI
(1938)



శ్రీరంగం గోపాలరత్నం. కర్ణాటక సంగీతంలో జాతీయ, అంతర్జాతీయ కీర్తి సంపాదించిన శ్రీరంగం గోపాలరత్నం విజయనగరం జిల్లా పుష్పగిరిలో జన్మించారు. తలిదండ్రులు, ఎస్.వి. వరదాచార్యులు, సుభద్రమ్మలు కూడా సంగీత కళాకారులే. గోపాలరత్నం తొమ్మిదేళ్ళ వయసునుంచీ సంగీతాభ్యాసం చేశారు. ఆమె ప్రథమ గురువు వైణిక విద్వాన్ కవి రాయుని జోగారావు. ఆ తరువాత ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి శిష్యురాలిగా సంగీత సాధన చేసి గాయనిగా ఒక స్థాయిని సంపాదించుకున్నారు. గురుశిక్షణలో నేర్చుకున్న సంగీత శాస్త్రాంశాలనూ, సూత్రాలనూ కాపాడుకుంటూ సొంతబాణిని పెంపొందించుకోవటం ఆమె విశిష్టతగా సంగీతకారులు చెబుతారు.

1956వ సంవత్సరంలోనే బాలాంత్రపు రజనీకాంతరావుగారితో కలిసి 'మేఘ సందేశం' వంటి సంగీత రూపకాలలో పాడారు. 1957వ సంవత్సరంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో స్టాఫ్ ఆర్టిస్టుగా చేరారు. ఆకాశవాణిలో మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్.సి. హెచ్. జగన్నాథాచార్యులు మొదలైన వారితో కలిసి, ఆకాశవాణి జాతీయ ప్రసారాల కోసం ఎన్నో మంచి సంగీత కార్యక్రమాలను తయారుచేశారు. విజయవాడ కేంద్రంలో మధురగాయనిగా, స్వరకర్తగా, సంగీత దర్శకులుగా ప్రసిద్ధి పొందారు. రేడియోలో సంగీత పాఠాలు చెప్పే కార్యక్రమాలు నిర్వహించారు. అన్నమాచార్య కీర్తనలకు విశేష ప్రాచుర్యం కలిగించిన ఘనత ఆమెకే దక్కుతుంది. అలాగే కూచిపూడి యక్షగానాలకు ప్రజలలో ప్రాచుర్యం కలిగించటంలో ఎంతో కృషి చేశారు.

ఆకాశవాణిలో ఉదయాన్నే ప్రసారమయ్యే 'భక్తిరంజని' కార్యక్రమ రూపకల్పనలో గోపాలరత్నం పాత్ర ప్రముఖంగా కనిపిస్తుంది. ఆమె కర్ణాటక శాస్త్రీయ సంగీతమే కాక, లలిత సంగీతం, జానపద సంగీతాలను కూడా మధురంగా పాడేవారు. ఇరవై సంవత్సరాలు ఆకాశవాణిలో పనిచేసిన తరువాత ఆమె సికిందరాబాదులోని 'భక్తరామదాసు ప్రభుత్వ సంగీత కళాశాల'కు ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. 1988-90 సంవత్సరాలలో పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంగీత విభాగంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా పనిచేశారు. ఆ తర్వాత హైదరాబాదులోని త్యాగరాజ ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు.



SRIRANGAM GOPALARATNAM
1939-1993



పరిపాలనా దక్షత, కార్యనిర్వహణ సామర్థ్యం వున్న వ్యక్తి శ్రీరంగం గోపాలరత్నం. సంగీతంలో ఆమెకెందరో శిష్యులున్నారు. అనేకమందికి ఉచితంగా సంగీతాన్ని నేర్పి, వారి జీవితాలకు ఒకదారి చూపారు. వివిధ విశ్వవిద్యాలయాలకూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకూ, ఆకాశవాణి, దూరదర్శన్‌లకూ సంబంధించిన వివిధ సంఘాలలో సభ్యురాలిగా, సలహాదారుగా వ్యవహరించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ, మద్రాసులోనూ ఉన్న ప్రముఖ సంగీత సంస్థలు ఆమెను 'మధుర గాయని', 'గంధర్వ కళానిధి', 'గాన సరస్వతి', 'సంగీత చూడామణి', 'కళా సరస్వతి', 'సంగీత సామ్రాజ్ఞి' మొదలైన బిరుదులతో గౌరవించాయి. భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' అవార్డుతో ఆమె కర్ణాటక సంగీతానికి చేసిన కృషిని గౌరవించింది. సంగీతానికే జీవితాన్ని అంకితం చేసిన ఆమె అవివాహితగా జీవించారు. కొన్ని సినిమాలలో పాడినా దానిని కొనసాగించలేదు. 70వ దశాబ్దంలో శ్రీరంగం గోపాలరత్నం పాడిన కీర్తనలు ఎల్.పి. రికార్డులుగా విడుదలయ్యాయి.

Srirangam Gopalaratnam. Among the noted exponents of Carnatic classical music, Srirangam Gopalaratnam is known for her distinctive style in India and abroad. Born in Pushpagiri in Vijayanagaram District, her parents S. V. Varadacharyulu and Subhadramma were both musicians. Gopalaratnam learnt music from her ninth year, her first teacher being the Veena Vidwan Kavi Rayuni Joga Rao. Then she trained under Padmabhushan Dr. S. Pinakapani until she established herself as a vocalist. While preserving and absorbing the principles she had learnt from her guru she evolved a style which was individual and original. Remaining single she dedicated all her energy and passion to music. She has sung with Balantrapu Rajani Kantha Rao in musical plays like **Meghasandesam** in 1956.

Joining the Akashavani, Vijayawada Station as a staff artiste in 1957 she worked with Mangalampalli Balamurali Krishna and H. Jagannatha Charyulu to organise National Akashavani programmes and earned a name for herself as a gifted singer and a talented director. Recognising the popular need for good music teachers she began to broadcast music lessons on air. She was also instrumental in designing the "Bhaktiranjani" programme which is broadcast in the mornings and is a familiar sound from most Telugu homes. She was an excellent singer equally good at light music and folk music.

She has earned the distinction of popularising Annamacharya's compositions and worked hard to popularise Kuchipudi and Yakshagana. She also sang in a few films and records of her songs were released in the seventies.

After twenty years in Akashavani she was appointed Principal of the Government Bhakta Ramdas College of Music and Dance in Secunderabad. From 1988-1990 she worked as Professor and Dean of the Music Department of the Potti Sriramulu Telugu University and then as Principal of the Tyagaraja Government College of Music and Dance in Hyderabad. Srirangam Gopalaratnam was an artiste who combined musical excellence with administrative competence and organisational ability. A good teacher, she gave a sense of direction to many of her pupils.

Well-known organisations in Andhra Pradesh and Madras showered her with titles like "Madhura Gayani", "Gandharva Kalanidhi", "Ganasaraswati", "Sangeeta Chudamani", "Kala Saraswati" and "Sangeeta Samrajini". The Indian government awarded her the "Padmasri" in recognition of her service to music.

రమా మెల్కోటే. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ ఏరియా స్టడీస్ డైరెక్టరుగా పదవీ విరమణ చేసిన రమామేల్కోటే. వామపక్ష భావాలతో 60,70 దశాబ్దాలలోని సాంఘిక రాజకీయ ఉద్యమాలలో చురుకుగా పనిచేస్తూ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అనేకమంది విద్యార్థులను వామపక్ష రాజకీయోద్యమాలలో ప్రవేశించేలా ప్రభావితం చేసిన వ్యక్తి .

ఆమె హైదరాబాదులో బూర్గుల కుటుంబంలో జన్మించారు. బూర్గుల కుటుంబంలో పలువురు జాతీయోద్యమ ప్రేరణతో, వామపక్షభావాలతో పనిచేసేవారు.

రమ చదువుకునే రోజులనుండే వామపక్ష భావాలతో, ఆ రాజకీయాలతో ప్రభావితులయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ చేశారు. రెడ్డి కళాశాలలో కొద్ది రోజులు పనిచేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా చేరారు. స్త్రీల సమస్యల గురించిన ఆసక్తితో "అభ్యుదయ మహిళా సంఘం" తో సన్నిహితంగా పనిచేశారు. ఎమర్జెన్సీ రోజులలో అజ్ఞాతంలో ఉన్న రాజకీయ ఉద్యమాలకూ, నాయకులకూ తన పరిధిలో సహాయంగా నిల్చారు. ఎమర్జెన్సీ తర్వాత 'స్త్రీశక్తి సంఘటన' ప్రారంభకులలో ఒకరిగా ఉండి వరకట్నం, రేప్, అధిక ధరలు వంటి సమస్యల గురించి ఆందోళన చేశారు. వీధి నాటకాలలో పాల్గొని స్త్రీలపై జరుగుతున్న హింస గురించి ప్రజలను చైతన్య పరిచారు. స్త్రీశక్తి సంఘటన, తెలంగాణా రైతాంగ పోరాటంలో పాల్గొన్న స్త్రీల చరిత్రను, ఆ స్త్రీలను ఇంటర్వ్యూ చేసి మౌఖిక చరిత్రగా ప్రచురించింది. ఆ ప్రయత్నంలో, పనిలో రమామేల్కోటే కూడా భాగస్వామి.

రాజకీయాలలో మతాతీత భావనను ప్రవేశపెట్టేందుకు కృషిచేసిన 'హైదరాబాద్ ఏక్తా'లో రమ చురుకుగా పనిచేశారు. హైదరాబాదు నగరంలో మతపరమైన ఘర్షణలు జరిగి జనజీవితం కల్లోలమైనపుడు, శాంతి నెలకొల్పే కార్యక్రమాలలో రమ పాల్గొన్నారు. 70, 80 దశాబ్దాలలో రమ ఇల్లు రాజకీయ పరమైన, మేధాపరమైన కార్యక్రమాలకు నిలయంగా రాజకీయ నాయకుల సమావేశాలకూ, కళాకారుల. జర్నలిస్టుల, మేధావుల సమావేశాలకూ కేంద్రంగా ఉండేది.

80వ దశాబ్దంలో 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా చాప్టర్'కు రెండుసార్లు కార్యదర్శిగా ఉన్న రమ మానవ హక్కుల గురించి జరిగిన కృషిలో భాగమయ్యారు. కొంతకాలం 'అన్వేషి రిసెర్చి సెంటర్ ఫర్ విమెన్స్ స్టడీస్'కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆమె రచనల్లో 'రీజినల్ ఆర్గనైజేషన్స్ – ఎ థర్డ్ వరల్డ్ పర్‌స్పెక్టివ్', 'పొలిటికల్ ఎకానమి ఆఫ్ ఫారిన్ పాలసి : ఎ స్టడీ ఆన్ ఫారిన్ పాలసీ ఆఫ్ మెడగాస్కర్' ముఖ్యమైనవి. 'ఇండియన్ ఓషన్ : ఇష్యూస్ ఫర్ పీస్', 'థర్డ్ వరల్డ్ సిటీ' అనే పుస్తకాలకు సంపాదకత్వం వహించారు.

Rama Melkote. Belonging to the Burugula family from Telangana which has produced a Chief Minister and left intellectuals and activists, Rama has been committed to left and progressive ideas from her youth. Her home was the hub of political and intellectual activity during the late seventies and eighties and has hosted many meetings of political leaders, artists, journalists and intellectuals. After her post graduation in Political Science from Osmania University, Rama took her doctorate in International Law and Relations from Paris in 1967.

Rama's active interest in left politics was inspiration to many of her students entering political movements. A Secretary of the Indian Chapter of *Amnesty International* for two terms in the early eighties, Rama has been closely involved with human rights issues.

Her involvement with women's issues goes back to her association with the first *Progressive Organisation of Women* and *Stree Shakti Sanghatana*. In *Stree Shakti Sanghatana*, Rama was involved with interviewing and preparing the history of the women in the Telangana Peasant Movement which was published in English as **We Were Making History**. She was also closely involved with the campaigns around rape, dowry deaths and violence that *Stree Shakti Sanghatana* took up.

Rama has worked in *Hyderabad Ekta*, a forum for secularising politics and was active in peace work during the communal riots.

The Director of *Centre for Area Studies*, Osmania University from 1990 to 1996 and President of *Anveshi Research Centre for Women's Studies* till 1997, Rama was a Professor of Political Science in the Osmania University until her retirement in 2000.

Her many publications include, **We Were Making History: Women and the Telangana Uprising** (1989), **Regional Organisations: A Third World Perspective** and **Political Economy of Foreign Policy: A Study of Foreign Policy of Madagascar** (1994). She has edited **Indian Ocean: Issues for Peace** and **Third World City.**

Rama is also a lover of music and art. Rama's activism in anti-caste movements and movements against communalism together with her commitment to progressive politics make her an unusual academic and an inspiring teacher.

S. Melkote
1940



M. DE REBELLO
1941



దాఫ్ని ఎమ్. డి రెబెల్లో. ఈమె మద్రాసులో జన్మించారు. ఆమె హైస్కూలు చదువంతా సికిందరాబాద్‌లోని సెయింట్ ఆన్స్ కాన్వెంట్‌లో జరిగింది. ఐదుగురు సంతానాన్ని కన్న కాథలిక్ దంపతుల పెద్ద కూతురు దాఫ్ని. సైన్యంలో డాక్టర్‌గా పనిచేస్తున్న దాఫ్ని తండ్రి పిల్లల చదువులను బాగా ప్రోత్సహించేవాడు. ఆమె ఆంగ్ల సాహిత్యంలో ఎమ్.ఏ చేసి ఒక సంవత్సరం లెక్చరర్‌గా పనిచేసి 1964వ సంవత్సరంలో ఐ.ఎ.ఎస్ (ఆంధ్రానుంచి) గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరారు. ఆమె ఆంధ్రప్రదేశ్‌లో మొదటి మహిళా ఐ.ఎ.ఎస్ ఆఫీసర్.

ఆమె అనేక బాధ్యతా యుతమైన పదవులలో పనిచేశారు. విద్యాశాఖలో జాయింట్ సెక్రటరీగా, ఆర్థిక, ప్రణాళికా శాఖా కార్యదర్శిగా, పరిశ్రమలు, వాణిజ్యశాఖల కార్యదర్శిగా, విద్యాశాఖ కార్యదర్శిగా పనిచేశారు. అంతర్జాతీయ తులనాత్మక విద్య గురించి ఈమె పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ తీసుకున్నారు. లండన్‌లోని ట్రినిటి మ్యూజిక్ కాలేజీలో ఆమె సర్టిఫికెట్ తీసుకున్నారు. ఆమె తను చేసిన కృషికి ఎన్నో అవార్డులు పొందారు. 'ఫార్మల్ స్కూల్స్ అండ్ పర్సనల్ ఎఫికసి' (1979) 'ది పార్టిసిపేషన్ ఆఫ్ విమెన్ ఇన్ గవర్నమెంట్, డజ్ ఇట్ మేక్ ఎ డిఫరెన్స్' అనే రెండు పుస్తకాలను ప్రచురించారు.

1993వ సంవత్సరం నుంచీ దాఫ్నీ యునెస్కోలో పనిచేస్తున్నారు. పదవీ విరమణ చేసిన తర్వాత హైదరాబాదు తిరిగివచ్చి తన శక్తులన్నింటిని ప్రజలకోసం వినియోగించాలనుకుంటున్నారు. ఐ.ఎ.ఎస్‌లో ఉండటం వల్ల ప్రజాసేవలో అనేక అవకాశాలనూ, అనుభవాలనూ పొందవచ్చని ఆమె అభిప్రాయం.

Daphne M. de Rebello. The first woman to join the Indian Administrative Service from Andhra Pradesh, Daphne M. de Rebello was born in Madras and went to school in Secunderabad at St. Ann's High School. The eldest of five children, Daphne hails from a devout Catholic family. Her father was a doctor in the Army Medical Corps and encouraged his children to study. After an M.A. in English Literature she taught for a year before joining the AP cadre of the Administrative Service in 1964.



The senior-most woman IAS Officer in the State, Daphne has held several important positions including Joint Secretary, Department of Education, Secretary, Finance and Planning Department, Industries and Commerce Department, and Secretary, Department of Education.

Daphne has a Ph.D in International Comparative Education and is a Licentiate of the Trinity College of Music, London. She has received several awards and has published two books **Formal Schools and Personal Efficacy** (1979), **The Participation of Women in Government, Does it Make a Difference** (1997).

Since 1993 Daphne has been working with UNESCO. She hopes to return to Hyderabad after retirement and contribute her considerable skills acquired in the course of her work for the people. She feels that the Administrative Service is a good profession offering a variety of opportunities and experiences to serve the people provided one is not hankering only after power or personal advancement.

మాలినీ రాజూర్కర్. మాలిని అజ్మీర్‌లో జన్మించారు. ఆమె కుటుంబంలో అందరూ సంగీత ప్రియులే. శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, నాట్య సంగీతం అన్నింటితో అప్పటి కుటుంబ వాతావరణం నిండింది. ఆమె తల్లి గురువు దగ్గర సంగీతం నేర్చుకోకపోయినా, హార్మోనియం వాయించేవారు. మంచి స్వరజ్ఞానం ఉండేదామెకు. మాలిని అన్నయ్యలు సంగీతం నేర్చుకున్నారు గానీ దానినొక వృత్తిగా చేసుకోలేకపోయారు. 1947వ సంవత్సరంలో జరిగిన దేశవిభజన వారి సంగీత సాధనకు ఆటంకమయింది.

మాలినికి పదిహేడేళ్ళ వయసు వచ్చినపుడు అజ్మీర్ సంగీత కళాశాలలో చేరమని తల్లిదండ్రులు ప్రోత్సహించారు. కళాశాలలో సంగీతాన్ని అధ్యయనం చేస్తూ, అదే సమయంలో పండిత గోవిందరావు రాజూర్కర్ (గ్వాలియర్ ఘరానాకు చెందిన పండిత రాజాభయ్యా పూంఛ్‌వాలే శిష్యుడు) వద్ద సంగీతం నేర్చుకున్నారు. కళాశాలలో చదువుతున్నప్పుడే 'సంగీత నిపుణ' అవార్డు సాధించారు. రాజస్థాన్ సంగీత నాటక ఎకాడమీ ఇచ్చిన స్కాలర్‌షిప్‌తో ఆమె గ్వాలియర్‌లో చదువు కొనసాగించారు. గ్వాలియర్‌లో ఆమె గురువులందరూ, గోవిందరావు రాజూర్కర్ శిష్యులు గాబట్టి ఆమె సంగీత సాధన నిరాటంకంగా సాగిపోయింది.

1965వ సంవత్సరంలో మాలిని హైదరాబాదుకు వచ్చినపుడు ఆమెకు పాతికేళ్ళు. అక్కడి సంగీత ప్రపంచం ఆమెకు పూర్తిగా అపరిచితం. ఆమె కుటుంబమంతా రాజస్థాన్‌లోనూ మధ్యప్రదేశ్‌లోనూ ఉంది. అప్పటికే మాలిని సంగీత కచేరీలు ఇచ్చింది. 1966లో సవై గంధర్వ ఫెస్టివల్‌లో తనను పాడమని పండిట్ భీమ్‌సేన్ జోషీ ఆహ్వానించటం గురించి ఆమె చాలా గర్వావేశంతో చెబుతారు. సంగీత ప్రపంచంలో అప్పుడప్పుడే పైకి వస్తున్న మాలిని పాటను విన్న గంగూబాయి హంగల్, భీమ్‌సేన్ జోషీతో మాలినికి ఆహ్వానం పంపమని చెప్పారు. తన సంగీత జీవితపు తొలిరోజులలో, తన గురువునుంచీ, తన కంటే ముందున్న సంగీత విద్వాంసులనుంచీ, స్నేహితులనుంచీ, కుటుంబ సభ్యులనుంచీ ఇలాంటి సహకారాన్నీ, ప్రేమనూ పొందిన సందర్భాలెన్నో ఉన్నాయంటారు మాలిని. సంగీతంలో తను సాధించిన విజయాల గురించి చెబుతూ తాను సంగీతాన్ని వృత్తిగా తీసుకోలేదనీ, తానొక కళాకారిణినని కూడా అనుకోవటం లేదనీ అంటారు. మానవ సంబంధాలకు, మనుషులకు, దైవ ప్రసాదితమైన సంగీతానికీ తనను తాను అంకితం చేసుకున్నానంటారు.

తొలి కచేరీలలో తనకు లభించిన ప్రశంసలు తనమీద బాధ్యతనుంచాయనీ, తన శ్రోతలను ఎప్పుడు నిరాశ పరచకూడదనీ, వాళ్ళాశించినంత బాగా పాడాలనీ అనుకుని, మరింత శ్రమపడి సంగీత సాధన చేసేవారామె. ఆమె అనంతరం ఎవరు అన్న ప్రశ్నకు వస్తే తరాల మీద తానేమీ శాశ్వత ముద్ర వేయాలనుకోవటం లేదని అంటారు. తన బాధ్యత ఇక్కడే, ఇప్పుడే ఉందనీ, సంగీతాన్ని ప్రేమిస్తూ పాడగలిగినంత కాలం పాడటం తప్ప మరేదీ ఆశించనంటారు మాలిని. మాలిని వసంతరావ్ రాజూర్కర్‌ని వివాహం చేసుకున్నారు. ఆయన హైదరాబాదు సంగీత కళాశాల ప్రిన్స్‌పాల్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు.

మాలిని ఎన్ని సంగీత కచేరీలో చేశారు. భారతదేశంలోనూ, విదేశాలలోనూ వ్యాపారపరమైన కచేరీలూ, ధర్మ కచేరీలూ చేశారు. ఆమె ఆల్ ఇండియా రేడియోలో ఉన్నత శ్రేణి కళాకారిణి. రేడియో సంగీత సమ్మేళనాలలో పాడారు. శాస్త్రీయ సంగీతంలోంచి, మరాఠీ నాట్య సంగీతంలోంచీ ఎంచుకున్న పాటలు పాడి రికార్డు చేసి, క్యాసెట్లుగా, ఎల్‌పీలుగా విడుదల చేశారు.

Malini Rajurkar. Born in Ajmer, Malini Rajurkar comes from a family that loved music — classical, light classical and natya sangeet. Her mother although not formally trained, used to play the harmonium and had a keen musical sense. Her older brothers used to take lessons, but could not pursue music as a vocation, as their training was interrupted due to the disturbances caused by Partition in 1947.

When Malini was seventeen years old, her parents encouraged her to enrol in the Music College in Ajmer, since none of their other children had been able to study music. While she was studying music, she was also training under her Guru, Pandit Govind Rao Rajurkar, noted disciple of Pandit Rajabhaiyya Poonchwale of the Gwalior Gharana.

Having won the "Sangeet Nipun Award", while at the Music College in Ajmer, she was offered a scholarship by the Sangeet Natak Academy of Rajasthan and continued her education in music in Gwalior. Her training in the Gwalior Gharana was uninterrupted, because her teachers in Gwalior had trained under her Guru.

When Malini moved to Hyderabad in 1965, she was young and did not know too many people here, since her entire family was in Rajasthan and Madhya Pradesh, but she had already been giving music performances. Malini speaks with emotion and pride about Pandit Bhimsen Joshi's invitation to her to sing at the Sawai Gandharva Festival in 1966. She was an upcoming artist, not very well known, but Pandita Gangubai Hangal had heard her and asked Pandit Bhimsen Joshi to invite her.

She speaks of several instances like this where she has received support and affection from her guru, senior musicians, friends and family, early in her life as a singer, and feels that it is this support which has made her what she is today.

Speaking of her achievements, Malini did not take to music as a career, nor does she see herself as an artist. She sees herself as a person committed to relationships, to people, to family and to music as a gift of god. The appreciation she received in her early performances created in her a sense of responsibility, - the feeling that she must not let down her audience that she must live up to their expectations and this pushed her to work harder at her music.

About posterity, she says she has no desire to leave a permanent imprint for the coming generations. She has a responsibility here and now, her love for music and her capacity to sing for as long as she can. Married to Vasanth Rao Rajurkar who was the Principal of Music College, Hyderabad, Malini has two daughters.

Malini Rajurkar has given several performances — commercial and charity — in India and abroad since 1964 and is a top class artiste of the All India Radio, broadcasting regularly on radio and television, including the National Programme and Radio Sangeet Sammelan. She has recorded selections of classical music and Marathi Natya Sangeet and released several Long Playing records and cassettes.



RAJURKAR
1941



ఉజ్రా బిల్‌గ్రామి. తన పనిద్వారా తప్ప మరేరకంగానూ గుర్తింపుకు ఇష్టపడని అరుదైన వ్యక్తిత్వం ఉజ్రమ్మది. ఆమెపేరు ఉజ్రాబిల్‌గ్రామి. ఐతే ఆంధ్రదేశపు మారుమూల గ్రామాలనుంచి వచ్చే అసంఖ్యాకమైన నేతపని వారికీ, అద్దకపు పనివారికీ ఆమె ఉజ్రమ్మ. ఆమె కుటుంబమంతా జాతీయ భావాలతో, అభ్యుదయ భావాలతో నిండివుంది. ఆ ప్రభావం ఉజ్రమ్మ మీద పడింది. ఆమె బాంబే యూనివర్సిటీలో ఇంగ్లీషు ఆనర్స్ పాసయ్యారు. వివాహానంతరం ఇంగ్లండ్ వెళ్ళినపుడు ఆ ప్రవాస జీవితం ఆమెకు బాధాకరమైన అనుభవం. ఐతే ఆమె ఆ బాధలోంచే ఎదిగారు. లండన్‌లోని 'సిటీ ఆఫ్ లండన్ పాలిటెక్నిక్' నుంచి బంగారు, వెండి నగలు చేయటం, వాటిమీద నగిషీలు చెక్కడం, లితోప్రింట్లు వేయటం నేర్చుకున్నారు. ఆ పనిలో చేతికీ, కంటికీ, మెదడుకీ మధ్య కావాల్సిన సమన్వయాన్ని అర్థం చేసుకోవటం వల్లనే తాను హస్తకళాకారులనూ, చేతిపనివారినీ అర్థం చేసుకోగలిగానని ఆమె అంటారు.

1988వ సంవత్సరంలో ఉజ్రమ్మ 'దస్తకార్ ఆంధ్ర'ను ప్రారంభించారు. ఆసంస్థ మొదట 'దస్తకార్ ఇండియా'కు ఆంధ్రప్రదేశ్ అనుబంధ విభాగంగా మొదలై, కొన్నేళ్ళ తర్వాత స్వతంత్రంగా పనిచేస్తూ అభివృద్ధి చెందుతోంది. దస్తకార్ ముఖ్యంగా మూడు ప్రాంతాలలోని నేతపనివాళ్ళతో పనిచేయటంతో మొదలుపెట్టింది. అదిలాబాద్ జిల్లా చిన్నూరులోని నూలు పనివారితో, ఏలూరులోని తివాసీ నేతపని వారితో, చిత్తూరుజిల్లా కాళహస్తిలోని కలంకారీ చిత్రకారులతో కలిసి పనిచేయటంతో ప్రారంభించింది. చిన్నూరులో ఆరు చేనేత కుటుంబాలతో కలిసి సహజమైన రంగులకోసం వెతికే పని కూడా చేపట్టింది.







దస్తకార్ చేసే పనులలో రెండు ప్రధాన ఉద్దేశాలు ఇమిడి ఉన్నాయి. హస్తకళలను ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉండేలా ఎంత వరకూ చేయగలరో, ఆ అవకాశాలనన్నింటినీ వినియోగించుకోవటం, అదే సమయంలో ఆ కళలను, కళాకారుల నైపుణ్యం నుంచీ, సంప్రదాయ వనరుల నుంచీ వేరు చేయకుండా ఉండటం. ప్రపంచమంతటా హస్తకళలు మ్యూజియంలలోకి తరలిపోతున్న సమయంలో భారతదేశం మాత్రం ఆటుపోట్లను తట్టుకుని నిలబడుతుందంటే, అది ఈ కళాకారుల జీవన విధానం వల్లనే సాధ్యమయిందంటారు ఉజ్రమ్మ. ఈమె ఆంధ్రప్రదేశ్ హాండీ క్రాఫ్ట్స్‌కి డిజైన్ కన్సల్టెంట్‌గా (1988-91) ఉన్నారు. రాయలసీమ సిల్కుచీరలు, నిర్మల్, కొండపల్లి చెక్క వస్తువులు, ఏటికొప్పాక లక్క వస్తువులకూ ఉజ్రమ్మ డిజైన్ కన్సల్టెంటుగా ఉన్నారు. 1996 నుంచీ చేనేత కార్యక్రమాలకు కో ఆర్డినేటర్‌గా ఉన్నారు.

Uzra Bilgrami. Uzramma as she is popularly known is one of those who needs no identification other than her work. Uzra Bilgrami comes from a distinguished family deeply involved in the Freedom Struggle and in Progressive Movements. Uzramma did her B.A. (Hons) in English from Bombay University and went to England after she was married. Her sense of isolation and alienation when she was in England brought her a sense of discipline and clarity. Joining a London Polytechnic she learnt to craft gold and silver jewellery, carving and engraving them. Lithoprinting and engraving helped her to appreciate the critical importance of the coordination between hand and eye. This was the beginning of her work with artisans and handicraft persons.

In Andhra Pradesh, Uzramma began to work with cotton weavers in Chinnoor, Adilabad, with carpet weavers of Eluru, and with the Kalamkari artists of Kalahasti in Chittoor District. She began to work intensively with six families in Chinnur to explore and develop natural dyes. It was in 1988 that Uzramma started Dastakar, Andhra. Starting as a branch of Dastakar, India, it has an independent standing now. Dastakar has two objectives: one is to make handicrafts as economically viable as possible and to ensure that the crafts and craftspersons remain linked to their traditional resource base and skills. Uzramma feels that at a moment when crafts have been relegated to museums it is to the credit of our artisans' integrity and adaptability that they have survived and stood their ground. It is also because crafts are an integral part of their daily life.

Uzramma is a consultant with the Andhra Pradesh Handicrafts Division, she is a design consultant for Rayalseema Silks, Nirmal and Kondapalli wood carvings and lac work. She has been Coordinator of Handlooms since 1996. To countless weavers and artisans she is simply Uzramma.

కొలకలూరి స్వరూపరాణి ఈమె గుంటూరుజిల్లా తెనాలి దగ్గర గోవాడ గ్రామంలో జన్మించారు. తల్లి ఇంటూరి మరియమ్మ. తండ్రి నడకుర్తి వెంకటరత్నకవి. ఆయన పద్యకావ్యాలూ, నాటకాలతో సహా యాభైకి పైగా పుస్తకాలు రచించారు. తల్లి మరియమ్మ మంచి గాయని. ఆమెకు శాస్త్రీయ సంగీతంతోకూడా పరిచయం ఉంది. స్వరూపరాణి గుంటూరులో ఉన్నవ లక్ష్మీబాయమ్మ గారు స్థాపించిన శారదానికేతన్‌లో భాషా ప్రవీణ చదువుతూ మధ్యలో ఆపేసి. టీచర్ ట్రైనింగ్‌లో చేరి దానిని పూర్తిచేసి, ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు.

చిన్నతనం నుంచీ ఇంట్లో సంగీత సాహిత్యాల వాతావరణం ఉండటంతో, సాహిత్య పఠనం, కావ్య రచనలు ఆ ఇంట్లో నిత్యకృత్యాలైపోవటంతో, స్వరూపరాణిలో కూడా సాహిత్యాభిమానం, అభిరుచీ కలిగాయి. స్కూల్లో చదివే రోజుల్లోనే ఆమె స్కౌట్లు, గైడ్లు – వీళ్ళ గురించి కవితరాశారు.ఆ కవిత 'స్కౌట్' పత్రికలో ప్రచురింపబడింది. అప్పటి నుంచీ ఆమె పద్య కావ్యాలు, వచన కవితలూ, వ్యాసాలు, సాహిత్య విమర్శ గ్రంథాలు రాశారు.

ఆమె రచనలలో "గంగావతరణ శివతాండవం" అనేది ద్విపద కావ్యం. "చంద్ర గ్రహణం" పద్య కావ్యమైనా ఇతివృత్తం ఆధునికమైనది. "ప్రబోధం" గేయ సంపుటి. 'నన్నయ మహిళ' అనే పరిశోధనా వ్యాసాన్ని రాశారీమె. "సంపెంగ మనుష్యు" అనే వ్యంగ ప్రధానమైన పద్యకావ్యాన్ని కూడా రాశారు. 'చంద్రగ్రహణం' అన్న పద్య కావ్యంలో ఆమె భారతీయ కవి సంప్రదాయానికి విరుద్ధంగా చంద్రుని స్త్రీగా వర్ణించారు. రాహువుని చంద్రునికి భర్తగా చేశారు. భార్య వ్యక్తిత్వాన్ని భంగపరచి తన పురుషాధిక్యత ప్రదర్శించే దుర్మార్గుడైన భర్త నియంతృత్వాన్ని ఆమె గ్రహణంగా భావించి, ఈ ఆధునిక భావాలతో ఆ పద్యకావ్యాన్ని రచించారు. వర్ణనలో కొత్త పోకడలకు చోటివ్వటంతో ఈమె కవిత్వం ఆసక్తికరంగా సాగుతుంది.

ఆధునిక ఉపమానాలు వాడి తనకున్న సామాజిక చైతన్యాన్ని తెలియపరుస్తారు స్వరూపరాణి. స్త్రీ సమస్యలకు తన వర్ణనల్లో కూడా చోటివ్వటం ఆమెకు ఆ విషయం పట్ల ఉన్న ఆర్తిని తెలియజేస్తుంది. సూర్యాస్తమయ వర్ణన సంప్రదాయ కావ్య పద్ధతి ప్రకారం తన కావ్యంలో ఉంచుతారు. ఐతే అస్తమిస్తున్న సూర్యుడిని, కట్నం ఒకేసారి ఇవ్వలేదనే కోపంతో పెళ్ళి పీటల మీద నుంచి వెళ్ళిపోతున్న వరుడితో పోల్చటంతో ఆధునికతను చూపుతారు.

స్వరూపరాణిని హిందూపూర్ వరల్డ్ ఇవాంజలికల్ మిషనరీ సంస్థ వారు "కవయిత్రీ తిలక" అనే బిరుదుతో సత్కరించారు. 1986 లో రాష్ట్రావతరణ రోజున రవీంద్రభారతిలో, ముఖ్యమంత్రితో సన్మానాన్ని అందుకున్నారు.

Kolakaluri Swarupa Rani was born in Govada village in Guntur District. Her mother Inturi Mariamma was a good singer with training in classical music. Her father Nadakurthi Venkataratna Kavi has written several plays and poems and has published more than fifty books. Swaruparani finished her schooling at Bandlamudi Hanumayamma's Hindu School in Guntur. She joined Unnava Lakshmi Bayamma's *Sarada Niketan* and did her Bhasha Praveen. Interrupting this to take a teachers training she then settled down to a teacher's profession.

Growing up in an environment that was full of music, literature and poetry as daily activity Swaruparani developed a taste for literature. Even at the school she had written a poem on Scouts and Guides, which was published by the **Scouts Magazine**. She continued to write poetry, stories, essays and literary criticism.


Her "Gangavatharana Sivatandavam" is written in couplets. "Chandragrahanam" is a poem with a modern content while "Sampenga Manusu" is satirical verse. In "Chandragrahanam" contrary to Indian tradition she refers to the moon as female and makes Rahu her husband. The poem uses the eclipse as a metaphor for marriage with the husband eclipsing his wife's individuality and demonstrating his patriarchal character. She has an anthology of songs called **Prabodham**.

Her poetry creates interest because of its novelty and the way she uses modern imagery to convey her social concerns. To illustrate this, having described the sunset using traditional imagery, she likens the setting sun to a bridegroom leaving his wedding seat because he hasn't received his dowry.

She was awarded the title of "Kavaitri Tilaka" by the Hindupur Evangelical Missionary Society. The Chief Minister felicitated her in 1986 on the Andhra Pradesh State Formation Day.




KOLAKALURI SWARUPA RANI
(1943)



Vemana Vasanthalakshmi

(1953)

"ఎడిటింగ్ నాకు ఎంతగా అలవాటుగా మారిపోయిందంటే ఏ రాతప్రతి చదివేటపుడయినా చెయ్యి ఆటోమేటిగ్గా పెన్ కోసం వెతుక్కుంటుంది. బ్యాడ్లీ ఎడిటెడ్ పుస్తకాన్ని గానీ, వ్యాసాన్ని గానీ చదవలేనసలు. ఇరవై రెండేళ్ళుగా దేన్నో ఒకదాన్ని ఎడిట్ చేయటం వృత్తీ, ప్రవృత్తీ అయిపోయింది."

వేమన వసంతలక్ష్మి. భారతదేశంలో వార్తా పత్రికల జర్నలిజంలో న్యూస్ ఎడిటర్ స్థాయికీ, ఎడిటర్ ఇన్‌ఛార్జి స్థాయికీ ఎదిగిన మహిళలను వేళ్ళమీద లెక్కబెట్టవచ్చు. ఇక ఆంధ్రదేశంలో ఇంతవరకూ వేమన వసంతలక్ష్మి తప్ప మరొకరు లేరు. ఆమె కృష్ణాజిల్లా ఉయ్యూరులో పుట్టి నెల్లూరులో పెరిగారు. మద్రాసు చిల్డ్రన్ గార్డెన్ స్కూలులోనూ, క్వీన్‌మేరీస్ కాలేజీలోనూ చదువుకున్నారు. రాజకీయ శాస్త్రంలో ఎమ్.ఏ చేశారు.

1978 వ సంవత్సరంలో ఆంధ్రప్రభ బెంగుళూరు ఎడిషన్‌లో జర్నలిస్టుగా జీవితం ప్రారంభించారు. బెంగుళూరు, విజయవాడలలో ఆరేళ్లపాటు ఆంధ్రప్రభలో పనిచేసి 1984లో ప్రారంభమైన 'ఉదయం' దినపత్రికలో ఛీఫ్ సబ్ ఎడిటర్‌గా చేరారు. ఉదయంలో విజయవాడ ఎడిషన్‌కు ఇన్‌ఛార్జి ఎడిటర్‌గా ఉన్నారు. రాత్రిడ్యూటీ చేసిన తొలి మహిళా జర్నలిస్టుగా, న్యూస్‌డెస్క్‌లో పనిచేసిన తొలి మహిళా ఛీఫ్ సబ్ ఎడిటర్‌గా, మొదటి మహిళా న్యూస్ ఎడిటర్‌గా, ఎడిషన్ ఇన్‌ఛార్జిగా, వేమన వసంతలక్ష్మి, మహిళలు పత్రికారంగంలోకి వచ్చి తమ ప్రతిభ నిరూపించుకునేందుకు మార్గాన్ని ఏర్పరిచారు. ఉదయం దినపత్రికలో పనిచేస్తున్నపుడు స్త్రీలకోసం 'మానవి' పేజీని సంవత్సరం పైగా నిర్వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ ప్రారంభించి, రెండేళ్ళకు పైగా ఆ సంఘపు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. వసంతలక్ష్మి నాయకత్వంలో, ఆ పత్రిక ఉద్యోగులు చేసిన ఆందోళన వల్ల, బచావత్ అవార్డుని అమలు చేయించుకున్న తొలిపత్రిక ఉదయం అయింది.

జర్నలిజం వృత్తి అయితే వసంతలక్ష్మికి ఆసక్తి ఉన్న రంగం మానవహక్కులు. 1983 వ సంవత్సరంలో పౌరహక్కుల ఉద్యమంలో చేరి, పౌరహక్కుల కార్యకర్తగా పనిచేయటం మొదలుపెట్టారు. అనేక నిజనిర్ధారణ కమిటీలలో పాల్గొన్నారు. పౌరహక్కుల సంఘం పత్రిక 'స్వేచ్ఛ' ఎడిటింగ్‌లో, ప్రచురణలో వసంతలక్ష్మి పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. పౌరహక్కుల సంఘంలో మహిళల అణచివేత గురించీ, హక్కుల గురించీ, ఆలోచనను ప్రవేశపెట్టిన ఇద్దరిలో వసంతలక్ష్మి ఒకరు. స్త్రీలపై జరుగుతున్న హింస గురించి, విజయవాడలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సదస్సు జరిగినపుడు, దానికోసం వసంతలక్ష్మి రాసిన కరపత్రం, పౌరహక్కుల సంఘంలోనూ, విప్లవ శ్రేణుల లోనూ సంచలనాన్ని రేకెత్తించింది. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ల కంటే వరకట్న మరణాలే ఎక్కువ జరుగుతున్నాయనీ, విప్లవకారుల కంటే స్త్రీలే (భార్యలు) ఎక్కువ చనిపోతున్నారనీ, పోలీసులకంటే భర్తలే ఎక్కువ హత్యలు చేస్తున్నారనీ వివరించే ఆ కరపత్రం "రాజ్యహింసతోపాటు కుటుంబహింసనూ ఎదుర్కొందాం" అనే శీర్షికతో వచ్చింది. 1998వ సంవత్సరంలో వసంతలక్ష్మి 'ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం' నుంచి బైటికి వచ్చి 'మానవహక్కుల వేదిక'లో చేరారు. మానవహక్కుల బులిటన్‌కు సంపాదక బాధ్యతలు తీసుకున్నారు.

ఎలక్ట్రానిక్ మీడియాతో కూడా వసంతలక్ష్మికి పరిచయం ఉంది. ఈ.టీ.వీ.లో, జెమినీ టీ.వీలో కొంతకాలం పనిచేశారు. ప్రస్తుతం 'నీహార్ ఆన్‌లైన్ డాట్‌కామ్' తెలుగు ఎడిషన్‌కు సంపాదకురాలుగా ఉన్నారు. తెలుగులో మొదటి పోర్టల్‌కు మొదటి ఎడిటర్ వసంతలక్ష్మి కావటం మరో విశేషం. ఇంతకాలపు జర్నలిస్టు జీవితంలో ఉదయంలో పనిచేసిన ఆరు సంవత్సరాలు, జెమినీ టి.విలో చేసిన పత్రికా ప్రపంచం కార్యక్రమం, ఎక్కువ తృప్తినిచ్చాయంటారు వసంతలక్ష్మి. ఈమె ఇంగ్లీషు నుంచి కొన్ని కథలు తెలుగులోకి అనువాదం చేశారు. 'డిమిస్టిఫికేషన్ ఆఫ్ లా ఫర్ విమెన్' అనే పేరుతో నందితా హక్సర్ రాసిన పుస్తకాన్ని 'దుశ్శాసనాలు' అనే పేరుతో తెలుగులోకి అనువదించారు. 'మానవి' పేరుతో ప్రచురణ సంస్థ ప్రారంభించి 'దుశ్శాసనాలు', 'మిస్సింగ్', 'ప్రయోగం', 'రెక్కలు' అనే పుస్తకాలు ప్రచురించారు. విరసం ప్రచురించిన శ్రీశ్రీ సాహిత్య సర్వస్వంలో మొదటి పది పుస్తకాల కంపోజింగ్, ప్రింటింగ్ బాధ్యతలను వసంతలక్ష్మి నిర్వహించారు.

pen automatically whatever I'm reading. I can't read a badly edited piece or book. For twenty two years my vocation and avocation has been editing something."

Vemana Vasanthalakshmi. One can count the number of women in the field of journalism who have reached the position of news editor or editor in charge. In Andhra Pradesh Vemana Vasanthalakshmi is the solitary example. Born in Vuyyuru in Krishna district, Vasanthalakshmi grew up in Nellore. She studied at Madras Children's Garden School and Queen Mary's College. She did her Masters in Political Science, and joined the **Andhra Prabha**, Bangalore edition as a journalist in 1978. She worked in **Andhra Prabha** in Bangalore and Vijayawada for six years and then joined the newly set up daily **Udayam** as Chief Sub-editor. Then she took over as Editor in Charge of **Udayam**, in Vijayawada.

The first woman journalist to work on night shifts, the first woman to work as Chief Sub-editor of a News Desk, the first woman to be a News Editor and Editor-in-Charge, Vasanthalakshmi started the Women's Page "Manavi" in **Udayam** and was President of the Journalists Association for over two years. The struggle of journalists under the leadership of Vasanthalakshmi resulted in the Bachawat Award being implemented in **Udayam** in 1989, the first paper to take this measure.

Vasanthalakshmi has also worked with electronic media with brief stints in Eenadu Television and Gemini Television. Presently she edits the Telugu edition of **nihar online dot.com**. Being the first editor of the first portal in Telugu is yet another first to her credit. Vasanthalakshmi feels that in her whole career as a journalist her work at **Patrika Prapancham** for Gemini TV gave her the most satisfaction.

She translates from English to Telugu, and has published Nandita Haksar's **Demystification of Law for Women** in Telugu, **Dussasanalu**. She started a publishing house called *Manavi* and published **Dussasanalu, Prayogam, Rekkalu** and several other books. She took up the responsibility for composing and printing the first ten books of Sri Sri's **Complete Works** published by Virasam.

While journalism is her profession, and publishing her field of interest, Vasanthalakshmi's commitment is to the human rights movement. She joined the Civil Liberties movement in 1983 and took part in fact finding committees, prepared reports and edited **Sveccha** the journal of the *A P Civil Liberties Committee*. She and Vindhya were the two women primarily responsible for introducing women's issues and rights into the Civil Liberties movement in Andhra.

The pamphlet that Vasanthalakshmi prepared on Violence against Women for the *APCLC* State Conference on Violence against Women raised questions that had not till that point entered civil liberties discourse in Andhra. It pointed out that dowry deaths were greater in number than encounter deaths, that the number of women dying exceeded the number of revolutionaries dying and that husbands were killing on a larger scale than the police. She then called for a struggle to end family violence along with the struggle against state violence. In 1998 Vasanthalakshmi left the *APCLC* to join the Human Rights Forum.

కొండవీటి సత్యవతి. ఈమె నర్సాపురానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న సీతారామపురం అనే గ్రామంలో, ఓ రైతు కుటుంబంలో పుట్టారు. హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘం స్కూలులో ఓరియంటల్ పదో తరగతి పాసయ్యారు. ఆ తర్వాత బి.ఏ. చేశారు.

కాలేజీలో చదివే రోజులలో ఆమె నాస్తిక భావాలతో ప్రభావితమై తాను నాస్తికురాలినని చెప్పుకున్నారు. 1980లో విజయవాడలో జరిగిన నాస్తిక మహాసభలకు హాజరవటానికి వెళ్ళారు. దేశ విదేశాల నుంచి ఎందరో హాజరయిన ఆ మహాసభలో మూఢ విశ్వాసాలకూ, నమ్మకాలకూ వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు జరిగాయి. ఆ కార్యక్రమాలలో నిప్పుల మీద నడవటం కూడా ఒకటి. సత్యవతి కణకణమండే నిప్పుల మీద నడిచే సాహసం చేశారు. మల్లాది సుబ్బమ్మగారు నడిపే అభ్యుదయ వివాహ వేదికలో సత్యవతి వివాహం జరిగింది. ఈమె ప్రస్తుతం ఎ.పి.పి.యస్.సి.లో పనిచేస్తున్నారు.

గవర్నమెంటు ఉద్యోగంలో ఉన్న కారణంగా సత్యవతి ఉద్యోగినుల సమస్యల మీద పని చేసేవారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్జీవోల సంఘం కార్యకలాపాలలో పాల్గొనేవారు. 1985లో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు జరిపిన చారిత్రాత్మక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె జరిగే సమయంలో ఓ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగినిపై జరిగిన అత్యాచార యత్నానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టి నిందితులను అరెస్టు చేయించారు. ఆ కార్యాలయం ముందు పికెటింగ్ చేస్తూ అరస్టయ్యారు. 1990లో ఉద్యోగినుల సమస్యలపై జరిగిన సెమినార్‌లో ప్రధానంగా పనిచేశారు. సిటీ కన్వీనర్‌గా ఉంటూ ఎంతోమంది ఉద్యోగినుల సమస్యలను పరిష్కరించటంలో సహాయపడ్డారు.

స్త్రీల కోసం ఓ పత్రిక నడపాలని ఆమెకు చిరకాలం నుంచీ ఉన్న కోరిక స్త్రీవాద సాహితీ సమాఖ్య అవిర్భావంతో తీరిపోయింది. ఫెమినిజాన్ని మానవతా ఉద్యమమని చెబుతూ, ఆ ఉద్యమ లక్ష్య సాధనకోసం 'లోహిత' అనే స్త్రీవాద పత్రికకు సహ సంపాదకురాలిగా ఉన్నారు. 1989 జనవరిలో లోహిత మొదటి సంచిక వెలువడింది. సత్యవతి రాసిన మొదటి కథ 'ఊరేగింపు' లోహితలో ప్రచురితమైంది. సంవత్సరంపైగా నడిచాక లోహిత కారణాంతరాలవల్ల ఆగిపోయింది. అనేకమంది మిత్రులతో చర్చించి, అన్వేషి సహకారంతో ఒక స్త్రీవాద పత్రిక ప్రారంభించే ప్రయత్నాలలో భాగమయ్యారు. మిత్రులందరూ కలిసి 'భూమిక' పేరుతో త్రైమాసిక పత్రిక తీసుకురావాలనీ, సత్యవతి ఆ పత్రిక సంపాదకురాలిగా ఉండాలని నిర్ణయించారు. మొదటి సంచిక 1993 జనవరి – మార్చి సంచికగా ఫిబ్రవరిలో విడుదలయింది. అనేక కష్టనష్టాల తర్వాత భూమిక స్వయం పోషకంగా నిలదొక్కుకోగలిగింది. తెలుగులో ప్రస్తుతం వస్తున్న ఏకైక స్త్రీవాద పత్రిక 'భూమిక'.

సత్యవతి విజేత దినపత్రికలో కొన్ని నెలలు కాలమిస్టుగా ఉన్నారు. ప్రస్తుతం వార్త దినపత్రికలో 'ఒరవడి' అనే శీర్షిక కింద అనేక విషయాల గురించి రాస్తున్నారు.

"గత దశాబ్దంలో ఆంధ్రదేశంలో వచ్చిన స్త్రీవాద, దళిత, మైనారిటీ సాహిత్యోద్యమాలు నా జీవితాన్ని ఎంతో ప్రభావితం చేశాయి. ఎలాంటి వివక్షలూ లేని మానవీయమైన సమాజాన్ని నిర్మించడంలో స్త్రీలదే ప్రముఖపాత్ర అని నేను గాఢంగా విశ్వసిస్తాను" అంటారు సత్యవతి.

Kondaveeti Satyavathi was born in a village Sitaramapuram four kilometers from Narasapur, in an agricultural family. She passed the Oriental Tenth Class from a school run by the *Hindu Women's Remarriage Association*. As she went on to graduate she was influenced by atheist philosophy and considered herself an atheist. She attended the Atheist Conference in Vijayawada in 1980. At that conference attended by delegates from all over the world there were many programmes that countered blind superstitions and beliefs. One such programme was walking on red-hot coals and Satyavathi demonstrated that anyone could walk on hot coals. She was married at Malladi Subbamma's *Forum for Progressive Marriages*.

Satyavathi works at the Andhra Pradesh Public Service Commission. Working as a government employee, Satyavathi has been involved in the issues of women employees. She worked for the state non-gazetted employees association and was part of a massive strike by government employees in 1985, articulating women's rights within the association. She was arrested while picketing a government office. As City Convenor of the association she was instrumental in solving many women employee's problems. She worked to organise a seminar on working women's problems.

Her long-standing desire to run a magazine for women was fulfilled with the inauguration of the *Streevada Sahiti Samakhya*. Keen on popularising feminism as a human philosophy, she co-edited **Lohita** to spread the aims of feminist philosophy. **Lohita** was launched in January 1989 and was published for a year. Satyavathi's first story "Ooregimpu" was published in **Lohita**.

In 1980, Satyavathi was active in the *Dowry Death Investigation Committee*. In the early 1990s she began her efforts to run a feminist magazine. Discussing the idea with friends and with the active assistance of *Anveshi Research Centre for Women*, the first issue of **Bhumika** a quarterly journal with Satyavathi as the editor, was released in February 1993.

Satyavathi was a columnist for **Vijetha** a daily and now writes a column "Oravadi" in **Vartha** about various current issues.

"The feminist, dalit and minority movements of the last decade have influenced my life greatly. I firmly believe that women have a primary role in establishing a human society without any discrimination", she says.


KONDAVEETI
SATYAVATHI
(1954)

శోభానాయుడు. ఆంధ్రుల కూచిపూడి నాట్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే ధ్యేయంతో అలుపెరగకుండా కృషిచేస్తున్న శోభానాయుడు అనకాపల్లిలో జన్మించారు. ఆమె తలిదండ్రులు సరోజినీదేవి, వెంకన్న నాయుడు. శోభకు నృత్యమంటే అమితాసక్తి అనే విషయాన్ని అతి చిన్నవయసులోనే వారు గ్రహించారు. తండ్రి ఉద్యోగరీత్యా ఎన్నో ఊళ్ళు తిరిగినా నాలుగైదేళ్ళ వయసునుండీ శోభ నృత్యాభ్యాసం మొదలుపెట్టారు. ఆమె చిన్ననాటి నాట్యాచార్యుడు పి.యల్. రెడ్డిగారు. తర్వాత మద్రాసులో వెంపటి చినసత్యంగారి వద్ద కూచిపూడి నృత్యాన్ని అభ్యసించారు. 1969 వ సంవత్సరం నవంబర్ 29వ తారీకున మద్రాసులో రామారావు కళామండపంలో అరంగేట్రం జరిగింది. ఆనాటి ప్రదర్శనకు ముఖ్య అతిథిగా రుక్మిణీ అరండేల్ వచ్చి శోభానాయుడిని ప్రశంసించారు. రుక్మిణీ అరండేల్, బాల సరస్వతీ వీరిద్దరూ నృత్యంలో తనకు ప్రేరణగా నిలిచిన వ్యక్తులంటారు శోభానాయుడు.

జీవితంలో ఏ మాత్రం రాజీపడకుండా కూచిపూడి నాట్యానికి అంకితమయ్యారు శోభానాయుడు. కూచిపూడి నృత్యంలో, ఆమె అధికారాన్ని ప్రపంచమంతా గుర్తించింది. ఆమెకు పరిపూర్ణతపై పట్టు ఎక్కువ. నర్తకిగా, నృత్య దర్శకురాలిగా, నాట్యాచారిణిగా ఆమె ఎక్కడా ఏ లోపమూ లేని పరిపూర్ణతను సాధించటానికి నిరంతరం కృషి చేస్తారు. శోభానాయుడు 'భామా కలాపం' లోనూ, 'శ్రీ కృష్ణ పారిజాతం' లోనూ సత్యభామగా చూపిన అభినయ కౌశలం అనితర సాధ్యమని నాట్యాభిమానుల అభిప్రాయం. రవీంద్రనాధ టాగోర్ రాసిన 'చండాలిక' నృత్యనాటికలో చండాలికగా, 'విప్రనారాయణ' నృత్య రూపకంలో దేవదేవిగా ఆమె అభినయం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. స్వీయ నృత్యదర్శకత్వంలో రూపొందించిన 'కళ్యాణ శ్రీనివాసం' నృత్య రూపకాన్నీ, అందులో పద్మావతిగా ఆమె నటననూ, నాట్యాన్నీ ప్రేక్షకులు ఎప్పటికీ మర్చిపోలేరు. ఆమె 'శ్రీకృష్ణంశరణం మమ', 'విజయోస్తుతే నారీ', 'క్షీరసాగర మథనం', 'సర్వం శాయిమయం' మొదలైన నృత్య నాటకాలకు దర్శకత్వం వహించి నాట్యం చేశారు. 'శ్రీకృష్ణం శరణం మమ' రూపకంలో కృష్ణుడిగా అభినయించారు.

1980వ సంవత్సరంలో ఆమె 'కూచిపూడి ఆర్ట్ ఎకాడమీ ఆఫ్ హైదరాబాద్' ని స్థాపించి దానికి ప్రిన్సిపాల్‌గా, డైరెక్టరుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకూ వందమందికి పైగా నృత్యకళాకారులకు శిక్షణ ఇచ్చారు. వారిలో ఇరవైమందికి పైన కూచిపూడి నర్తకులుగా మంచిపేరు తెచ్చుకున్నారు. కూచిపూడి ఆర్ట్ ఎకాడమీ శాఖ నొకదానిని ఆమె రాజమండ్రిలో కూడా నెలకొల్పారు.

ప్రపంచవ్యాప్తంగా రెండువేల ఐదువందల ప్రదర్శనలు ఇచ్చిన శోభానాయుడు భారత ప్రభుత్వం తరపున సాంస్కృతిక బృందాలకు నాయకత్వం వహించి కెనడా, బ్రిటన్, మధ్య ప్రాచ్య దేశాలకూ, చైనా, జపాన్ వంటి దేశాలకూ వెళ్ళారు. 18 మంది సభ్యులు గల తన బృందంతో కలిసి ఆమె అమెరికా పర్యటించారు. సోవియట్ యూనియన్‌లో యాభైరోజుల పాటు జరిగిన ఆమె నృత్యప్రదర్శనలు అక్కడి నాట్యాభిమానులను ఆకట్టుకున్నాయి. ఇద్దరు రష్యా బాలికలు హైదరాబాదు వచ్చి శోభానాయుడి వద్ద కూచిపూడి నృత్యం నేర్చుకున్నారు.

మద్రాసు కృష్ణగానసభ వారు శోభానాయుడిని 'నృత్య చూడామణి' బిరుదుతో సత్కరించారు. 1991వ సంవత్సరంలో 'కేంద్ర సంగీత నాటక ఎకాడమీ' వారు ఆమెకు ప్రతిష్టాత్మకమైన తమ అవార్డునిచ్చి గౌరవించారు. బొంబాయిలోని శ్రీ శృంగార సంసద్ వారు 'నృత్య విహార' బిరుదుతో సన్మానించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారి పురస్కారాన్నీ, 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవార్డు'నూ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక మండలి వారు 'హంస' అవార్డుతో శోభానాయుడిని సన్మానించారు. 2001 వ సంవత్సరంలో భారతప్రభుత్వం ఈమెను 'పద్మశ్రీ' తో సత్కరించింది. కూచిపూడి నృత్యానికే అంకితమైపోయిన శోభానాయుడు ఎన్ని ఒత్తిడులు వచ్చినా, ప్రముఖ దర్శక నిర్మాతలు ఆహ్వానించినా సినిమారంగంలోకి వెళ్ళలేదు.



Sobha Naidu whose sole aim has been to introduce and popularise the Kuchipudi dance form of Andhra was born in Anakapalli. Working unceasingly at this task, she has been passionately interested in dancing from a very young age. Recognising this her parents arranged for her to learn dancing from the age of five inspite of the fact that her father's job entailed travelling. Her first tutor was P. L. Reddy. Then she trained in Madras under Guru Vempati Chinna Satyam. She performed her Arangetram at Rama Rao Kalamandala in 1969. Rukmini Arundale who was present praised her performance. Sobha Naidu considers Rukmini Arundale and Balasaraswati as sources of inspiration throughout her career.

Sobha Naidu dedicated herself to Kuchipudi uncompromisingly and her excellence and virtuosity as a Kuchipudi dancer has been accepted all over the world. She strives



to achieve excellence in every field as a dancer, choreographer and teacher. Her "Satyabhama" in **Bhamakalapam** and **Sri Krishna Parijatham** are unsurpassed. Her **Chandalika** based on Tagore's play and "Devadevi" in **Vipranarayana** have won accolades from her audience. Connoisseurs of dance will find it difficult to forget her "Padmavathi" in her production **Kalyana Srinivasam**. She has directed dance ballets like **Sri Krishna Saranam Mama, Vijayosthuthe Nari, Kshirasagara Madhanam, Sarvam Saimayam**.

The *Kuchipudi Art Academy* of Hyderabad was established by her in 1980 and she has since been its Principal and Director. She has trained more than hundred pupils and about twenty of them have achieved the reputation of being good Kuchipudi dancers. The Academy has a branch in Rajahmundry.

Sobha Naidu has given over 2500 performances and led government cultural delegations to several countries abroad. She has visited Canada, Britain, countries in the Middle East, China and Japan and toured the United States with her troupe of eighteen members. Her fifty-day tour of the Soviet Union won her the admiration of dance lovers there. As a result, two Russian women came to Hyderabad to learn Kuchipudi from Sobha Naidu.

The Krishna Gana Sabha, Madras awarded Sobha Naidu the title, "Nritya Chudamani". She won the prestigious "Sangeet Natak Academy Award" in 1991. The Sringar Sansad in Mumbai conferred on her the title "Nritya Vihara". Within the state she has been honoured several times by the government, Telugu University and the Andhra Pradesh Cultural Academy. Sobha Naidu was honoured with the "Padmasri" in 2001.



U. VINDHYA
(1955)

యు. వింధ్య. పౌరహక్కుల సంఘంలో పనిచేస్తూ, ఆ సంఘంలో స్త్రీల ఎజెండాను ముందుకు తీసుకురావాలని ప్రయత్నించిన వారిలో వింధ్య ఒకరు. విప్లవ రాజకీయాలలో, పార్టీలలో స్త్రీ పురుష సంబంధాల వల్ల స్త్రీలు ఎదుర్కొనే ప్రత్యేక పరిస్థితులనూ, స్త్రీల మనస్తత్వంలో వచ్చే మార్పులనూ శాస్త్రీయంగా అధ్యయనం చేయటానికి పూనుకున్న మొదటి వ్యక్తి, మనస్తత్వ శాస్త్రవేత్తా వింధ్య.

వింధ్య విశాఖపట్నంలో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్రంలో పిహెచ్.డి. చేశారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సైకాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఆమె స్త్రీల మానసిక ఆరోగ్యాన్ని గురించీ, కుటుంబ హింస గురించీ, రాడికల్ రాజకీయాలలోని స్త్రీల మనస్తత్వాన్ని గురించీ పరిశోధనలు చేశారు. ఈ విధమైన పరిశోధనలకు సంప్రదాయ మనస్తత్వ శాస్త్రంలో సామాన్యంగా చోటు దొరకదు. ఈ పరిశోధనలు స్త్రీ వాదానికీ, మనస్తత్వ శాస్త్రానికీ మధ్యన జరుగుతున్న వర్తమాన ప్రతిపాదనలలో చోటు చేసుకుంటాయి. ఈ విషయాల గురించి వింధ్య అనేక జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో వ్యాసాలు ప్రచురించారు. అనేక పరిశోధనా పత్ర సంకలనాలలో ఈమె వ్యాసాలు ప్రచురితమయ్యాయి.

వింధ్య విద్యార్థిగా ఉన్నప్పటి నుంచీ వామపక్ష భావాలతో ప్రభావితురాలై, 'విశాఖ పౌరహక్కుల సంఘం'లో భాగమై పనిచేశారు. దేశంలో అత్యవసర పరిస్థితిని తొలగించిన వెంటనే ఏర్పడి పనిచేసిన పౌరహక్కుల సంఘం ఇది. ఈ సంఘంలో వింధ్య సహకార్యదర్శిగా ఉంటూ విశాఖపట్నం సెంట్రల్ జైలులో విచారణలో ఉన్న ఖైదీల పరిస్థితి గురించి సర్వే చేశారు. ఆ సమయంలోనే 'అభ్యుదయ మహిళా సంఘం' అనే స్త్రీల సంఘాన్ని ఏర్పరిచారు. ఈ సంఘం వామపక్ష భావాలతో పనిచేసేది. విద్యార్థినులలో రాజకీయ చైతన్యాన్ని కలిగించే గ్రూపుగా పనిచేస్తూ విశ్వవిద్యాలయ కళాశాలల్లో, హాస్టళ్ళలో అనేక చర్చలనూ, ఉపన్యాసాలనూ ఏర్పాటు చేసి వర్తమాన రాజకీయ విషయాలను విద్యార్థులకు పరిచయం చేసేవారు. ఈ సంఘం ఏర్పడిన రోజే ఒక నాటకీయ సంఘటన జరిగింది. విశాఖపట్నంలోని ఓరియంటల్ స్కూలు టీచర్లు వారి ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం సమ్మె చేస్తున్నపుడు అభ్యుదయ మహిళా సంఘం సభ్యులు టీచర్లతో పాటు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సమ్మె చేస్తున్న టీచర్లలో ఒకామె మరణించటంతో, ఈ సంఘంలోని విద్యార్థినులు, స్త్రీలు పెద్ద ఊరేగింపుగా కలెక్టరేట్ వద్దకు వెళ్ళారు. ఇంతమందిని చూసి కలెక్టర్, ఆరోజే, ప్రభుత్వం టీచర్ల డిమాండ్‌ను అంగీకరిస్తున్నట్లు ఉత్తర్వులు తెప్పించారు. ఈ మహిళా సంఘం ఒక సంవత్సరం పనిచేసి, సభ్యులలో రాజకీయ అభిప్రాయబేధాలు రావటంతో చీలిపోయింది.

1985 వ సంవత్సరంలో విశాఖ పౌరహక్కుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘంలో కలిసిపోయింది. విశాఖజిల్లా యూనిట్ కార్యదర్శిగా వింధ్య బాధ్యతలు తీసుకున్నారు. 1991 వరకూ ఆ బాధ్యతలలో ఉన్నారు. రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడటమనేది ఎ.పి.సి.యల్.సి ప్రధాన కార్యక్రమం. ఐతే వింధ్య విశాఖజిల్లా యూనిట్‌లో చూపిన ఆసక్తి, చౌరవల వల్ల స్త్రీలపై హింస గురించీ, పర్యావరణ కాలుష్యం గురించీ సంస్థకున్న అవగాహన విస్తృతమయింది. విశాఖజిల్లాలో జరిగిన వరకట్న హత్యల గురించిన రెండు రిపోర్టుల ప్రచురణలో ప్రధాన బాధ్యత వింధ్యదే. 1989 లో స్త్రీలపై హింస గురించి పోస్టర్ ఎగ్జిబిషన్ నిర్వహించటంలో, 1991లో పౌరహక్కుల సంఘం మొదటిసారిగా స్త్రీలపై హింస గురించి రాష్ట్ర స్థాయి సదస్సు జరపటంలో వింధ్య కృషి ఎంతో ఉంది. విశాఖపట్నంలో పర్యావరణ కాలుష్యాన్ని గురించి జరిపిన సర్వే సహాయంతో ఒక రిపోర్టు తయారు చేశారు. ఆ రిపోర్టు వచ్చాక ఆ సమస్యమీద ఆందోళన జరిగింది.

వింధ్య ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రచురించే జర్నల్ ఆఫ్ ఇండియన్ సైకాలజీకి మానేజింగ్ డైరెక్టరుగా (1976-88) ఉన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో సౌత్ ఏషియన్ విజిటింగ్ స్కాలర్‌గా ఉన్నారు.

U. Vindhya. Born in Vishakapatnam, Vindhya acquired a Ph.D. from the Andhra University in Psychology. Influenced by left politics, Vindhya worked as a student with the civil liberties movement in Vishakapatnam when she conducted a survey of undertrial prisoners in Vishakapatnam jail.

During this period she worked to establish the Progressive Organisation of Women. This group worked to build a progressive political consciousness among students and arranged discussions and lectures on current issues in university colleges and hostels. This organisation began with a significant event. Members of the Progressive Organisation of Women joined a hunger strike to express their solidarity with teachers of oriental schools who were on protest demanding regularising of their jobs. One of the women on hunger strike died and the students of the Progressive Organisation of Women organised a huge protest march to the Collectorate. On seeing such a huge number of women the Collector ensured that government orders accepting the teacher's demands were issued. The organisation worked for a year and then split due to political differences.

Currently a Professor of Psychology in Andhra University, Vindhya has been a South Asian Visiting Scholar at the Oxford University. Her research has focussed largely on the mental health of women. Family violence and the emotional condition of women in radical movements are not concerns that would figure routinely in conventional Psychology. Vindhya has worked actively with the civil liberties movement and has steadily raised issues related to women within the movement. A professional psychologist, she has attempted to study the emotional trauma and changes in personality that women within revolutionary movements experience as a result of their relations with men in the movement. This research is a result of the convergence of feminist concerns and her study of psychology. Vindhya has published widely in national and international journals on this issue.

In 1985 the *Vishaka Civil Liberties Organisation* became part of the *Andhra Pradesh Civil Liberties Committee* and Vindhya was Secretary of the Vishaka District Unit till 1991. The *Andhra Pradesh Civil Liberties Committee* focussed primarily on state violence but the efforts of Vindhya in the Vishaka unit to include a focus on violence against women and environmental pollution broadened its approach. Two reports on dowry deaths in Vishaka were published as a result of Vindhya's initiative. Vindhya played a significant role in the *Andhra Pradesh Civil Liberties Committee* organising a poster exhibition on Violence against Women and holding a State Conference on Violence against Women in 1991. The survey and report on environmental pollution was responsible for sparking off a popular protest against increasing pollution.

Vindhya was Managing Director of the **Journal of Indian Psychology** published by Andhra University from 1976-1988.



"చుట్టలు చుట్టలుగా పడిపోతున్న
కాలపు ఇరుకు మలుపుల దారిలో
ఎక్కడికి పోతున్నావు?
తల్లిగర్భంలోకి ఎందుకలా వంగి వంగి చూస్తున్నావు
అక్కడ ఏం దొరుకుతుందని ఆశిస్తున్నావు?"

జమీలా నిషాత్ ఉర్దూ సాహిత్యంలో జమీలా నిషాత్ ప్రముఖ స్త్రీవాద కవయిత్రి. హైదరాబాదులోని సుల్తాన్ షాహీలో, సంప్రదాయాలను లెక్కచెయ్యని కుటుంబంలో జన్మించారు. తన చిత్రకళ కోసం మత కట్టుబాట్లను లెక్కచెయ్యని తండ్రి నుంచీ, తీవ్రమైన స్వేచ్ఛాకాంక్షతో జీవించిన తల్లినుంచీ, జమీలాకు అంకితభావంతో, పట్టుదలతో పనిచేసే స్వభావం అలవడింది. ఆమె నాంపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలోనూ, వనితా మహా విద్యాలయలోనూ చదువుకున్నారు. ఎమ్.ఏ.బి.ఇడి చేసిన జమీలా థియేటర్ ఆర్ట్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేశారు.

మక్దూం మొహియుద్దీన్, అజీజ్ క్వాసీ, కైఫీ ఆజ్మీ వంటి మేధావులు, కవులు, వచ్చిపోయే ఇల్లు కావటంతో కవిత్వం రాయటానికి తగిన వాతావరణం, ప్రేరణ, ప్రోత్సాహం చిన్నతనం నుండీ జమీలాకు దొరికాయి. 1972వ సంవత్సరంలోనే 'మక్దూం అవార్డు' పొందిన జమీలా ముషాయిరాలలోను, కీర్తి, ప్రచారాల వెల్లువలోను కొట్టుకు పోకూడదని నిశ్చయించుకున్నారు. ముషాయిరాలలో ప్రజలమెప్పుకోసం గజళ్ళు రాయటం ఆమెకు ఇష్టంలేదు. దానికి బదులు తన కవితలను రేడియోలో ప్రసారం చేయాలనీ, పత్రికలలో ప్రచురించాలనీ అనుకున్నారు. జమీలా కవిత్వంపై తొలిరోజులలో గాలిబ్ ప్రభావం, ఆ తర్వాత కిష్వర్ నహీద్, ఫెమిదా రియాజ్, పర్వీన్ షాకిర్ కవితల ప్రభావం ఉంది. దక్కనీ ఉర్దూలో రాయాలనీ, దక్కనీ సంస్కృతికి ప్రాచుర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఆమె ఆ పనిలో నిమగ్నమయ్యారు. జమీలా నలభైమంది ఉర్దూ కవయిత్రుల కవితలతో 'ఇన్‌కెషాఫ్' అనే కవితా సంకలనాన్ని ప్రచురించారు. 'లావా' అనే పేరుతో తన కవితా సంకలనాన్ని ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలలో ప్రచురించారు.

జమీలా ఇరవై సంవత్సరాలపాటు శారీరక మానసిక లోపాలున్న విద్యార్థుల పాఠశాలలో ఇంగ్లీషు టీచర్‌గా పనిచేశారు. కొద్దికాలం నుంచీ హైదరాబాద్

JAMEELA NISHAT
(1955)

Down the winding alley of time
Where do you go?
What do you seek stooping to peer
in your mother's tattered womb?
What do you hope to find?

Jameela Nishat is a feminist poet of considerable significance on the Urdu literary scene. She comes from an unconventional family with a father who was a painter pursuing his art, despite religious restriction on painting and a mother who fostered in her a fierce spirit of independence. Jameela combines passion with commitment in every field she enters.

Born in Sultan Shahi, Jameela went to the Government Girls School in Nampally and graduated from Vanita Maha Vidyalaya. Later Jameela took a Masters degree and went on to do a B.Ed. and a post graduate diploma in theatre arts. Growing in an environment where progressive poets and intellectuals like Maqdoom Mohinuddin, Aziz Quasi and Kaifi Azmi were early influences, Jameela began to write poetry early.

She won the "Maqdoom Award" in 1972 and decided to withdraw from mushairas and the glare of publicity. She did not like writing ghazals, which were the popular form in Mushairas and decided to write for the radio and journals instead. Literary influences on her poetry were initially Ghalib and then Kishwar Nahid, Fehmida Riaz and Parveen Shakir. Fehmida Riaz's frank style and her left politics made a strong impression on Jameela.

Jameela also chose to write in Deccani Urdu and work to preserve Deccani culture. Jameela has edited an anthology of Urdu poetry **Inkeshaf**, which includes poetry written by forty women poets. Her poetry has been published in a volume **Lava.**

Jameela spent twenty years teaching English and headed a school for disabled children briefly before moving to her work in the old city. Since 1992, Jameela, whose Muslim identity used to surface only during festivals like Ramzan and Bakrid, has had to come to terms with the public perception of her identity as a Muslim. She now works for communal harmony and particularly with Muslim women who are further marginalised and isolated by communal violence.

Jameela's work has been primarily with women of her own community and she has consistently attempted to bridge the gap between the educated intellectual in the Muslim community and the majority community. Committed to the cause of education as an instrument of social change, she believes that educating Muslim girls in the old city is the key to their liberation from the burden of tradition, patriarchy and ignorance. A member of the *Indian National Social Action Forum* and the *National Alliance of Women*, Jameela is part of *Asmita Resource Centre for Women* and combines her local work with a national and regional political perspective.



పాతనగరంలో పని చేస్తున్నారు. రంజాన్, బక్రీదు వంటి పండుగ సమయాలలో మాత్రమే తాను ముస్లింనని గుర్తుకు తెచ్చుకునే జమీలా, 1992వ సంవత్సరం నుంచీ, సమాజం తనను తన ముస్లిం అస్తిత్వంతోనే చూస్తుందనే విషయాన్ని అర్థం చేసుకుంటున్నారు మతకల్లోలాల్లో హింసకు గురై, సామాజిక జీవితానికి మరింత దూరంగా నెట్టివేయబడుతున్న ముస్లిం స్త్రీల గురించీ, మత సామరస్యం గురించీ పనిచేస్తున్నారు.

ప్రధానంగా ముస్లిం స్త్రీల గురించి పని చేసే జమీలా ముస్లిం మేధావులకూ, హిందూ మేధావులకూ మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. విద్య సాంఘిక మార్పుకు ఒక సాధనమని భావించే ఆమె, పాతనగరంలోని ముస్లిం బాలికలు, చదువుకున్నపుడు మాత్రమే, తమను అణిచివేసే సంప్రదాయ పితృస్వామ్య భారాలనుంచి విముక్తం కాగలరని విశ్వసిస్తారు. జమీలా అస్మిత,రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్స్ లోనూ, ఇండియన్ నేషనల్ సోషల్ యాక్షన్ ఫోరమ్ (ఇన్సాఫ్) లోనూ, నేషనల్ అలయన్స్ ఆఫ్ విమెన్ (నవో) లోనూ సభ్యులుగా ఉన్నారు.


PRATHIBHA BHARATHI
(1956)

ప్రతిభా భారతి స్త్రీల రాజకీయ భాగస్వామ్యానికై జరుగుతున్న ఉద్యమానికి ఎన్ని ఆటంకాలో ఎదురవుతున్న కాలంలో, స్వతంత్రోద్యమంలో అంకితభావంతో పనిచేసిన స్త్రీలెందరో, అధికార వ్యామోహం, ముఠా తగాదాలతో నిండిన రాజకీయాలలోకి రాకుండా, సాంఘిక సేవా రంగంలోకి వెళ్ళిన ఉదాహరణలున్న సందర్భంలో, ప్రతిభా భారతి రాజకీయ రంగంలో పనిచేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ శాసనసభకు అద్యక్షురాలిగా ఉన్న ప్రతిభాభారతి, శ్రీకాకుళం జిల్లాలోని కావలి గ్రామంలో జన్మించారు. తలిదండ్రులు లీలావతీ, కొత్తపల్లి పున్నయ్యలు ఆమెను ఉన్నత విద్యనభ్యసించమని ప్రోత్సహించారు. ప్రతిభాభారతి గుంటూరులోని నాగార్జునా విశ్వవిద్యాలయంలో ఎమ్.ఏ చదివారు. 1983వ సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా ఇచ్చర్ల నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 1983-84 సంవత్సరంలో ఆమె సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈశాఖలో షెడ్యూలు కులాలు, తెగలు, వికలాంగుల సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమం, గృహసదుపాయాలు కూడా కలిసి ఉండేవి. 1985 - 89 సంవత్సరాలలో ప్రతిభా భారతి శాసనసభకు ఎన్నికై, సాంఘిక సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమం, సాంస్కృతిక వ్యవహారాలూ, పర్యాటక రంగ శాఖలను తన మంత్రిత్వంలో నిర్వహించారు. తిరిగి 1989-94 సంవత్సరాలకు శాసన సభ్యురాలిగా ఎన్నికై వెనుకబడిన కులాల సంక్షేమ కమిటీ సభ్యులుగా ఉన్నారు. హామీల కమిటీలోనూ, అంచనాల కమిటీలోనూ సభ్యులుగా ఉన్నారు. 1994వ సంవత్సరంలో మరొకసారి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి పదవి స్వీకరించి, 1998వ సంవత్సరంలో ఉన్నత విద్యాశాఖాబాధ్యతలు కూడా నిర్వహించారు.

1999వ సంవత్సరంలో శాసన సభ్యురాలిగా ఎన్నికైన ప్రతిభా భారతి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖకు అధ్యక్షురాలిగా ఉన్నారు. బ్రిటన్, అమెరికా, సింగపూర్ దేశాలలో పర్యటించారు. ప్రజలతో ఆదరపూర్వకంగా వ్యవహరించే ప్రతిభా భారతి సరళ స్వభావురాలు. అధికార రాజకీయాలలో అరుదైన వ్యక్తి. రాజకీయ పలుకుబడినీ, పదవుల ప్రభావాన్నీ తన వ్యక్తిత్వం మీద పడనీయకుండా జాగ్రత్తపడుతూ వర్తమాన రాజకీయ రంగంలో ఆదర్శప్రాయులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యులైన ప్రతిభా భారతి, తన ప్రతిభా సామర్థ్యాలతో బాధ్యతలను శాంతంగా, స్థిమితంగా నిర్వహిస్తారు. 2000 సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరిగిన శాసన సభా సమావేశాలలో, ఒకరోజున, ఆమె పదమూడు గంటలపాటు నిర్విరామంగా శాసనసభను నిర్వహించి, రికార్డు సృష్టించారు.

Prathibha Bharathi. At a time when the movement for women's political participation faces many hurdles and in a social context where many women who were in the politics of the Freedom Movement opted for constructive social work rather than the factionalism and power brokering of politics, Prathibha Bharathi is a rare example of a woman who has chosen the field of active politics.

Prathibha Bharathi, currently Speaker of the Andhra Pradesh Legislative Assembly and a politician by career, was born in Kavali village in Srikakulam District. Her parents Leelavathi and Kothapalli Punnaiah encouraged her to study. Prathibha Bharathi took her Masters Degree in Commerce from Nagarjuna University in Guntur and got elected to the Legislative Assembly in 1983 from Etcherla, Srikakulam District and continued to as a legislator till 1998. She was Minister for Social Welfare from 1983-1984. This portfolio included Scheduled Tribes, Backward Classes, Physically Handicapped Welfare, Women and Child Welfare and Housing. From 1985-1989 Prathibha was Minister for Social Welfare, Women and Child Welfare, Cultural Affairs and Tourism, from 1989 to 1994 she served as Member of the Backward Class Welfare Committee, Committee on Assurances and Committee on Estimates, from 1994 she was again Minister for Social Welfare and took on the portfolio of Higher Education in 1998.

In 1999 Prathibha Bharathi was elected Speaker of the Andhra Pradesh Legislative Assembly. She is also President of the Andhra Pradesh Branch of Commonwealth Parliamentary Association and has travelled widely. Her affable manner and her courteous dealing with people she meets make Prathibha Bharathi an unusual politician. She seems unaffected by the power of the political position she has enjoyed and sets an example of dignified conduct in the current political environment. A member of the Telugu Desam Party, Prathibha Bharathi stands out because of her merit and her capacity to manage her responsibilities in a cool and collected manner.



GORRE SATYAVATHI (1956)

Gorre Satyavathi was born in Alampalli in Vikarabad, Rangareddy District in a large family of fourteen children. Her parents both dalit were employees in the Crawford Memorial Hospital run by the Methodist Mission. Satyavathi joined the *Indira Seva Sadan* run by Sangam Lakshmi Bai and studied there till sixth class. Resisting her father's insistence that she marry, she went to the Social Welfare Hostel at Sangareddy and studied up to Intermediate.

She started as a social worker with the *Association for Promoting Social Action* and worked in the slums of the twin cities, and later in a variety of rural and urban development organisations. Satyavathi graduated from the Open University. Dissatisfied with male dominance and sexual harrassment she found rampant in mixed NGOs she decided to set up her own organisation *Rural Awareness Development Society* in 1991.

As an all women's organisation in a backward region that was prone to violence and generally hostile to women, Satyavathi began to organise rural women particularly dalits into sanghas to take up issues of economic entitlement, domestic and caste violence and rights. Having established a presence in the area Satyavathi who began working in eighteen villages in the area now covers a hundred and eight villages in the district.

Matters of rape, elopement, caste violence and land issues are now brought to *RADS* for negotiating a solution. This has gradually disempowered the earlier caste and political groupings that controlled the village. While this poses an element of risk, Satyavathi's commitment to women's rights and dalit rights has strengthened in the face of adversity.

For a dalit woman without political backing to establish a presence in an area like Vikarabad is no easy task and Satyavathi is one of the few individuals who has achieved this. She was awarded the "Resourceful Women Merit Award" from the Shaler Adams Foundation in 1994.

గొర్రె సత్యవతి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ దగ్గర అలంపల్లిలో జన్మించారు. పధ్నాలుగుమంది అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ముల మధ్య పెరిగారు. తలిదండ్రులిద్దరూ దళితులు. మెథడిస్ట్ మిషన్ వారు నడిపే క్రాఫోర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో వాళ్ళిద్దరూ పనిచేసేవాళ్లు. సత్యవతి ఆరవతరగతి వరకూ సంగం లక్ష్మీబాయి నడిపిన ఇందిరా సేవాసదన్‌లో చదివారు. ఆ తర్వాత, తండ్రి, చదువు ఆపి పెళ్ళి చేసుకోమని ఒత్తిడి చేసినా వినకుండా, సంగారెడ్డిలోని సాంఘిక సంక్షేమ హాస్టలులో చేరి ఇంటర్ వరకూ చదివారు. తర్వాత ఓపెన్ యూనివర్సిటీ నుంచి బి.ఏ చేశారు. అసోసియేషన్ ఫర్ ప్రమోటింగ్ సోషల్ యాక్షన్ అనే సంస్థలో సాంఘిక సేవకురాలిగా చేరి, జంటనగరాలలోని మురికివాడల పరిస్థితులు మెరుగుపరిచేందుకు పనిచేశారు. అనేక గ్రామీణాభివృద్ధి సంస్థలలో, నగరాభివృద్ధి సంస్థలలో పనిచేసి సేవారంగంలో అనుభవం సంపాదించారు.

స్త్రీ పురుషులిద్దరూ కలిసి పనిచేసే స్వచ్ఛంద సంస్థలలో పురుషాధిపత్యమూ, లైంగిక వేధింపులూ తప్పక పోవటంతో 1991వ సంవత్సరంలో తానొక స్వచ్ఛంద సంస్థను, రూరల్ అవేర్‌నెస్ డెవలప్‌మెంట్ సొసైటి (రాడ్స్) అనే పేరుతో ప్రారంభించారు. వెనకబడిన ప్రాంతంగా ఉంటూ, స్త్రీలపై హింస, వివక్షలకు నిలయమని చెప్పదగిన వికారాబాద్ ప్రాంతంలో, సత్యవతి పూర్తిగా మహిళల చేత నడపబడే తన సంఘాన్ని ప్రారంభించారు. గ్రామీణ స్త్రీల, ముఖ్యంగా దళిత స్త్రీల ఆర్థిక హక్కుల కోసం పనిచేస్తూ, కుటుంబ హింసకూ, కులపరమైన హింసకూ వ్యతిరేకంగా మహిళలను సమీకరించారు. మానవ హక్కుల కోసం గ్రామీణ స్త్రీలను చైతన్య పరిచే కార్యక్రమాలను చేపట్టారు.

మొదట పద్ధెనిమిది గ్రామాలలో పని మొదలు పెట్టిన సత్యవతి, ప్రస్తుతం రంగారెడ్డిజిల్లాలోని నూట ఎనిమిది గ్రామాలకు రాడ్స్ కార్యకలాపాలను విస్తరించారు. స్త్రీలపై, బాలికలపై జరిగే దౌర్జన్యాలను, సాంఘిక, రాజకీయ అణిచివేతగా అందరి దృష్టికీ తీసుకు రావటానికి ప్రదర్శనలూ, బహిరంగ సభలూ నిర్వహిస్తూంటారు. ఎన్నికల సమయంలో ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించే సభలు యేర్పాటు చేయటం, మహిళలకు పంచాయితీ రాజ్ శిక్షణ ఇప్పించటం మొదలైన పనులు చేస్తున్నారు. ఇపుడు వికారాబాద్ మండలంలో స్త్రీలకు ఏ అన్యాయం జరిగినా, కులపరమైన హింసలు జరిగినా, భూమితగాదాలు జరిగినా, ఆ కేసులను పరిష్కారం కోసం, సంప్రదింపుల కోసం రాడ్స్ సంస్థ దగ్గరకు తీసుకువస్తారు. రాడ్స్‌కి ఈ రకమైన గుర్తింపు, విలువ రావటంతో ఇంతకుముందు గ్రామీణ జీవితాన్ని శాసించే కుల, రాజకీయ గ్రూపుల అధికారం క్రమంగా బలహీన పడుతోంది. దీనివల్ల సత్యవతి మీద అగ్రకుల పెత్తందార్లకు కసి పెరిగి, వారి నుంచి ఆమెకు అపాయం ఉన్నప్పటికీ, ఆ ప్రతికూల పరిస్థితులే సత్యవతికి మరింత శక్తినీ, బలాన్నీ ఇస్తున్నాయి. రాజకీయ పరమైన అండదండలేమీ లేకుండా వికారాబాద్ వంటి ప్రాంతంలో, ఇంతకాలం, ఇంత విస్తృతంగా పనిచేసి తన ముద్ర వేయటం సత్యవతి సామర్థ్యానికీ, అంకిత భావానికీ గుర్తు.


1994వ సంవత్సరంలో సత్యవతిని 'షలేర్ ఆడమ్స్ ఫౌండేషన్' 'రిసోర్స్ ఫుల్ విమెన్ మెరిట్ అవార్డు'తో గౌరవించింది.



అరుణ ఎమ్ బహుగుణ. గిబ్స్ కుటుంబంలో పుట్టిన అరుణ సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్ లో చదివి హైదరాబాదు నగరంలోనే మొదటి ర్యాంకు సంపాదించారు. మద్రాసులో విమెన్స్ క్రిస్టియన్ కాలేజీలో పట్టభద్రురాలైన అరుణ 1979లో భారత పోలీసు సర్వీసులో చేరారు. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి మహిళా ఐ.పి.యస్ ఆఫీసరు అరుణ.

మదనపల్లిలో అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా తన వుద్యోగ జీవితాన్ని ప్రారంభించిన అరుణ క్రమంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీసుగా, డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్‌గా పనిచేసి ప్రస్తుతం పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్‌కూ, మానవ హక్కుల సెల్‌కూ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నారు.

అరుణ నాయనమ్మ, తండ్రీ ఇద్దరూ ప్రభుత్వోద్యోగులు కావటంతో ఆమెకు స్థానిక సమస్యల గురించి సరైన ప్రాథమిక సమాచారం ఉంది. ఆ విషయాలలో అనుభవం కూడా ఉంది. అభివృద్ధి అనే భావన గురించి వాస్తవ పరిస్థితి కూడా అరుణకు తెలుసు. ఈ కారణం వల్లనే అరుణకు ప్రభుత్వోద్యోగంలో చేరాలనీ, తన సామర్థ్యాన్నంతా ఉపయోగించి పనిచేయాలనీ కోరిక కలిగింది. అనేక చోట్ల పోలీసు ఉద్యోగిగా పని చేస్తున్నపుడు ఆమెకు నేరమనేది పరిస్థితుల ప్రభావం వల్లనే జరుగుతుందని అర్థమయింది. నేరం జరగకుండా నిరోధించటం ఎంత ముఖ్యమో నేరస్తుల పునరావాసం కూడా అంత ముఖ్యమని కూడా అరుణకు అర్థమైంది. అరుణ తన తోటి పోలీసు ఆఫీసర్లను, అధికార ఆర్భాటం లేకుండా నడిచే అనాథ శరణాలయాలనూ, అసహాయులకు సహాయాన్నీ, ఆశ్రయాన్నీ అందించే సంస్థలనూ చూడమని ప్రోత్సహిస్తుంటారు. అలాంటి ప్రదేశాలు చూడటంవల్ల అనాథలకూ



అసహాయులకూ ప్రతిఫలాపేక్ష లేకుండా సేవచేయటంలోని ఉదాత్తతను అర్థం చేసుకోగలరని ఆమె ఉద్దేశం.

పురుషుల రంగంగా వున్న పోలీసు శాఖలో మహిళగా ఉన్న అరుణ తన వృత్తి వ్యవహారాలలో పారదర్శకత అవసరమనీ మొత్తం పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలనీ, అనుకుంటారు. అన్నిటికంటే ముఖ్యమైంది ఆమె తన తలమీది పోలీసుటోపీ తీసి పక్కన పెట్టగానే, తనలోని అధికారినీ, ఆ హోదాకు సంబంధించిన తత్త్వాన్నీ తీసి పక్కన పెట్టి సాదా సీదా మనిషిలా నవ్వుతుంటారు. పోలీసు శాఖలో ఇది చాలా అరుదుగా కనిపించే సుగుణం. అరుణకు పాశ్చాత్య శాస్త్రీయ సంగీతం అంటే ఇష్టం. ఆమె పియానో, గిటారు వాయిస్తారు.

Aruna M. Bahuguna. A daughter of the Gibbs family, Aruna studied at St. Georges Grammar School passing out with the first rank in Hyderabad city. Graduating from Women's Christian College, Madras, Aruna joined the Indian Police Service in 1979. She has the distinction of being the first woman IPS officer from Andhra Pradesh. Starting as Assistant Superintendent of Police in Madanapalle, Aruna gradually moved up to Joint Commissioner of Police and Deputy Inspector General of Police, Intelligence. At present she is Inspector General, Police Computer Services and Human Rights Cell.

Aruna's grandmother, Constance Gibbs and father were both in government service providing her with first hand experience of life in local areas and the ground realities of development. This instilled in her the desire to join the services and serve to the best of her capacity. Her postings as a police officer in various units revealed to her that crime is often a matter of compulsion and that rehabilitation is as important as prevention.

Aruna has tried to encourage officers to visit orphanages and places of shelter unobtrusively to learn the spirit of serving the underprivileged without expecting tangible rewards. She believes that as a woman in the police force, which is a male bastion it is important to be transparent in one's dealings and take decisions in the interests of the well being of the entire police force.

Aruna is interested in Western Classical Music and plays the piano and guitar. Most important, when she takes off her cap she lays aside her authority, a rare virtue to be treasured in the police force.

C. PUNYAVATHI (1957)

సి. పుణ్యవతి. ఈమె కృష్ణాజిల్లా దివితాలూకా పాపనాశనం గ్రామంలో జన్మించారు. బికాం.బి.యల్ చదివారు. 1975 డిసెంబరులో భారత విద్యార్థి ఫెడరేషన్‌లో చేరటంతో వామపక్ష వుద్యమాలలోకి ప్రవేశించారు. చదువుకునే రోజులలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. విద్యార్థి సమస్యల మీద పనిచేశారు. వామపక్షభావాలు గల విద్యార్థినులతో కలిసి యూనివర్సిటీలో స్త్రీల సమస్యలపై సదస్సు నిర్వహించారు. యూనిర్సిటీలో రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గింపు, హాస్టల్‌లో సౌకర్యాల పెంపుదల వంటి సమస్యలతో పాటు ప్రైవేటు బస్సులు జాతీయం చెయ్యాలనే ఆందోళనలో భాగస్వామి అయ్యారు. యూనివర్సిటీ ఆర్ట్సు కాలేజీ మహిళా ప్రతినిధిగా రెండుసార్లు ఎన్నికై విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషిచేశారు.

మహిళా వుద్యమ నిర్మాతల్లో ఒకరైన మానికొండ సూర్యావతిగారి ప్రేరణతో మహిళా ఉద్యమంలో చేరారు. విజయవాడలో మహిళా సంఘం సభ్యత్వ ప్రచారంలో పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఒకవైపు విద్యార్థి ఉద్యమంలో చురుకుగా ఉంటూనే మరోవైపు కార్మికపేటలలో మహిళా సంఘ నిర్మాణానికి ప్రయత్నించారు. ఆ రోజులలో విశాఖపట్నం మహిళా సంఘం, స్త్రీల సమస్యలు తీసుకుని పనిచేయటంతో బాటు కార్మికోద్యమానికి కూడా అండగా నిలబడింది.

పుణ్యవతి 1982 నుంచి 91 వరకూ ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం విశాఖజిల్లా కార్యదర్శిగా వున్నారు. కార్మిక సంఘాలలో పనిచేసిన అనుభవం పుణ్యవతికి వున్నది. ఆమె శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వున్నారు. విశాఖ ఐస్ అండ్ కోల్డ్ స్టోరేజీ యూనియన్ అధ్యక్షులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అంగన్‌వాడీ వర్కర్స్‌ని సమీకరించి సంఘటిత పరచటంలో పుణ్యవతి కీలక పాత్ర వహించారు. రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటించి యూనియన్ నిర్మాణానికి తన వంతు కృషిచేశారు. 1989లో అంగన్‌వాడీ వర్కర్స్ మరియు వెల్ఫేర్ యూనియన్ యేర్పడినపుడు పుణ్యవతి కార్యదర్శిగా ఉన్నారు. ఆరు సంవత్సరాల తర్వాత ఆ యూనియన్ గౌరవాధ్యక్షురాలై నాలుగేళ్ళ పాటు ఆ బాధ్యత నిర్వర్తించారు.

ఆంధ్రరాష్ట్రంలో సారా వ్యతిరేకోద్యమం ప్రారంభమైనపుడు పుణ్యవతి ఆ ఉద్యమంలో భాగమయ్యారు. సంపూర్ణ మద్యనిషేధం గురించి పనిచేశారు. అప్పుడామె ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా రేగిన ఉద్యమంలో కార్యదర్శిగా మహిళలను సమీకరిస్తూ, ఉద్యమానికి రూపకల్పనచేస్తూ, పోలీసు నిర్బంధాన్ని చవిచూస్తూ ఉన్నారు.

C. Punyavathi. Born in Papanasam in Krishna distict Punyavathi graduated in law and entered left politics when she joined the *Students' Federation of India* in December 1975. Through her college days she worked for the student movement in Andhra University and set up a conference on women's issues in the University along with a few left oriented students. She agitated for reducing University Registration Fees, providing better facilities in hostels and nationalisation of private bus services. She was elected Student Women's Representative twice and worked to solve women students' issues.


Inspired by Manikonda Suryavathi, one of the founders



of the women's movement, Punyavathi joined the women's movement. She worked to propagate women's sanghas in Vijayawada. In Visakhapatnam she was active in the student movement and also worked to set up women's sanghas in workers' areas.

The women's movement in Visakhapatnam worked solidly to support the workers' movement. She was Secretary of the *District Mahila Sangham* from 1982-1991. Punyavathi became State Convenor of the *Working Women's Committee (CITU)* because of her experience in labour issues. She was President of the Visakha Ice and Cold Storage Union. She played a key role in organising Anganwadi Workers of Andhra Pradesh around their rights, and toured the state extensively to set up the Union. In 1989 she was Secretary of the Anganwadi Worker's Welfare Union. After six years she took up the honorary presidentship and has fulfilled that responsibility for the last four years.

Punyavathi was active in the Anti Arrack Struggle in Andhra Pradesh and worked for total prohibition. She was then State Secretary of the *Andhra Pradesh Mahila Sangham*. She was involved in mobilising women, in the protest against the rise in electricity tariffs, providing direction to the protest and facing police repression.



కొండేపూడి నిర్మల. "హృదయానికి బహువచనం" "లేబర్‌రూం" కవితలతో తెలుగు కవితా వాతావరణంలో కొత్తగాలి వీచింది. స్త్రీలు తమ శరీరాల గురించీ, శరీర ధర్మాల గురించీ సూటిగా స్పష్టంగా మాట్లాడటం ఒక విశేషమైతే, కవితారంగంలో భావపరంగా, శిల్పపరంగా ఇంతకుముందు కంటే బలమైన, స్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవటం మరొక విశేషం. పై కవితలు రాసిన కొండేపూడి నిర్మల తమను తాము స్త్రీవాద రచయిత్రులుగా చెప్పుకోవటానికి సాహసించిన రచయిత్రులలో ఒకరు.

నిర్మల హైదరాబాదులో పుట్టినా బాల్యం, చదువు అంతా విజయవాడలో గడిచిపోయింది. చిన్నప్పటినుండీ రచనా వ్యాసంగం అంటే ఆసక్తి. పదిహేనేళ్ళ వయసులో 'నిత్యకల్యాణం – పచ్చతోరణం' అనే నవల వంటిది రాసి అందులో ప్రేమ సన్నివేశాలు ఇంట్లోవాళ్ళ కంటబడితే తిడతారని దాచేశారు. ఆ వయసులోనే చలాన్ని రహస్యంగా, శ్రీశ్రీని బహిరంగంగా చదివి వారి ప్రభావంతో వారిననుకరిస్తూ కవితలు రాసేవారు.

కాలేజీలో చదువుతుండగానే రేడియో వాళ్ళ ఆడిషన్ టెస్టుకి వెళ్ళి బాలానందం, యువవాణి కార్యక్రమాల ప్రకటనలు చదవటం, వ్యాఖ్యానించటం వంటి పనులు చేసేవారు. రేడియోలో వ్యాఖ్యాతగా పనిచేసి కాలేజీకి వెళ్ళటం అప్పట్లో తనకు చాలా గొప్పగా ఉండేదని చెబుతారు. ఆ పనిలో ప్రకటనలూ, వ్యాఖ్యానాలు అప్పటికప్పుడు తయారు చేసుకోవాలి కాబట్టి తన వచనరచనలో పదును, వేగం వచ్చాయంటారు నిర్మల. యువవాణి కవితల పోటీలో మొదటి స్థానం సంపాదించారు. డిగ్రీ పూర్తవగానే ఆంధ్రజ్యోతిలో జర్నలిస్టుగా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత కవిత్వ రచనను సీరియస్‌గా తీసుకుని వరసగా కవితలు రాశారు. కవితా సంపుటులు ప్రచురించారు.

1988వ సంవత్సరంలో 'సందిగ్ధ సంధ్య' కవితా సంపుటి ప్రచురించారు. 'ఈ సంప్రదాయం మాకొద్దు' అనే కవితకు రాజమండ్రి కళా దర్బార్ వారి బంగారు పతకాన్ని బహుమతిగా పొందారు. ఆ తర్వాత 'నడిచే గాయాలు' 'లేబర్ రూం' వంటి కవితలు నిర్మలకు కవిగా ఆంధ్రదేశమంతా గుర్తింపు తెచ్చిపెట్టాయి. "నడిచే గాయాలు" అనే కవితా సంపుటి 1990 వ సంవత్సరంలో వచ్చేనాటికి ఆంధ్రదేశంలో స్త్రీవాద కవిత్వం మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆ సంవత్సరం ఆ పుస్తకానికి ఎన్నో అవార్డులు వచ్చాయి. అందులో ప్రత్యేకంగా చెప్పుకోవలసింది కేరళ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన 'కుమరన్ ఆశాన్' అవార్డు.

స్త్రీవాద కవిత్వం మీద ప్రారంభమైన దాడి సహజంగానే నిర్మల కవిత్వం మీద కూడా ప్రారంభమైంది. 1993లో వచ్చిన 'నీలిమేఘాలు' కవితా సంకలనంలో ఈమె కవితలు ప్రముఖంగా చోటు చేసుకున్నాయి. 1994వ సంవత్సరంలో 'బాధాసప్తనది' కవితా సంకలనం ప్రచురించారు. ఆమె కవితలు హిందీ, ఇంగ్లీషు కన్నడ భాషలలోకి అనువాదమయ్యాయి. నిర్మల సాహిత్య సంబంధమైన అనేక జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. మైసూరు విశ్వవిద్యాలయం వారు నిర్మల కవితలను కొన్నిటిని తెలుగు సాహిత్యాన్ని ప్రత్యేకాంశంగా చదివే వారి కోసం సిలబస్‌లో భాగం చేశారు. నిర్మల కథలు కూడా రాస్తారు. 'శత్రుస్పర్శ' అనే కథల సంపుటిని ప్రచురించారు. జర్నలిజం ఆమె వృత్తి.

Kondepudi Nirmala. "Synonym for a Heart" and "Labour Room" are poems that brought a significant new trend into Telugu poetry. If women speaking about their bodies and bodily functions frankly and openly was something new, their strong and permanent presence in poetry both in terms of form and content was even more significant. The author of these two poems is one of the few poets who has the courage to call herself a feminist.

Nirmala was born in Hyderabad but grew up and studied at Vijayawada. She loved writing even as a child. When she was fifteen she wrote a romantic novelette, **Nitya Kalyanam, Paccha Toranam**. Even at that early age Nirmala read Chalam secretly and Sri Sri openly and was greatly influenced by their work.



As a college student Nirmala took an audition test and was selected to announce and comment on programmes like "Balanandam" and "Yuvavani" programmes. She enjoyed being a radio commentator and college student at the same time. Because her job required that she prepare and read announcements and commentaries immediately, Nirmala's reading and writing skills were honed to perfection. She won the first prize in the Yuvavani Poetry Competition.

Soon after graduation Nirmala joined **Andhra Jyothi** as a journalist. She then grew serious about her poetry, and wrote a series of poems, which she published in anthologies. In 1988 she published **Sandhigda Sandhya** a collection of poems. She won a gold medal from the Rajahmundry Kala Durbar for her poem "Ee Sampradayam Makoddu". Then poems like "Labour Room" and "Nadiche Gayalu" earned Nirmala the reputation of a poet all over Andhra Pradesh. When the collection titled **Nadiche Gayalu** was published in 1990 a heated discussion on feminist poetry was raging in Andhra. The book earned many awards that year, one of them being the "Kumaran Asan Award" from the Kerala State Government.

In the poetry anthology **Neeli Meghalu** Nirmala carved a prominent place for herself. In 1994 she published **Badha Saptapadi**, a collection of poems. Nirmala has attended several national seminars on literature. The Mysore University has included Nirmala's poems in its special course on Telugu Literature. Nirmala also writes stories and she has published an anthology of stories, **Shatrusparsha**.



శోభాలత. సినిమాలో మేకప్ ప్రధానమైన, ప్రత్యేకమైన కళ. ఆ కళ మొత్తంగా పురుషుల చేతిలోనే ఉంది. శోభాలత మొదటిసారిగా ఆ కళతో సినిమా రంగంలో ప్రవేశించి, అక్కడ ఎంతో వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆ రంగంలో ఉన్న వివక్షను ఎదిరించి పోరాడుతూ నిలబడ్డారు. సినీ మేకప్ కళాకారుల యూనియన్‌లో శోభాలతకు ఇంతవరకూ సభ్యత్వం దొరకలేదు.

శోభాలత కరీంనగర్ జిల్లాలోని బండలింగాపూర్‌లో జన్మించారు. అదిలాబాద్ జిల్లా రాజంపేట, కరీంనగర్, హైదరాబాదులలో ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. మేకప్‌లో శిక్షణ పొంది, 1980వ సంవత్సరం నుంచీ దూరదర్శన్‌లో మేకప్ అసిస్టెంట్‌గా ఏడేళ్ళపాటు పనిచేశారు. 1986-90 సంవత్సరాలలో సురేష్ ప్రొడక్షన్స్‌లో మేకప్ అసిస్టెంట్‌గా, హెయిర్ డ్రస్సెర్‌గా పనిచేశారు. తర్వాత క్రియేటివ్ కమర్షియల్ సంస్థలో ఛీఫ్ మేకప్ ఆర్టిస్టుగా చేరారు. 1992వ సంవత్సరంలో 'చంటి' అనే సినిమా మేకప్‌లో ఆమె చూపిన ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డు నిచ్చింది. ఆ సంవత్సరమే టెలివిజన్ సీరియల్ 'కాన్‌ఫ్లిక్ట్' లో ఆమె ప్రతిభకు మరొక 'నంది' అవార్డు లభించింది. దానితో మేకప్ రంగం స్త్రీలది కాదనీ, శోభాలత ఆపని మానేయాలనీ, అవార్డుని ఆమెకు యివ్వకూడదనీ, దక్షిణ భారత సినీ కళాకారుల ఫెడరేషన్ (ఫెఫ్సీ) ఆందోళన చేసి కోర్టుకు వెళ్ళింది. కోర్టు శోభాలతకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. తర్వాత ఆమె పనిచేసేచోటికి వచ్చి ఆటంకపరచటానికి కూడా ఫెఫ్సీ నాయకులు ప్రయత్నించారు. కానీ శోభాలత ధైర్యంగా నిలబడ్డారు. ఆంధ్రప్రదేశ్ సినీ కళాకారుల ఫెడరేషన్ శోభాలతకు తన పనిచేసుకునే హక్కుందని గుర్తించి సభ్యత్వమిచ్చింది. ఐతే సినీ మేకప్ కళాకారుల యూనియన్‌లో ఆమెకింకా



సభ్యత్వం దొరకలేదు. 1996వ సంవత్సరంలో చాణక్య టి.వి. సీరియల్ మేకప్‌లో ఆమె చూపిన నైపుణ్యానికి 'నంది' అవార్డు లభించింది. ప్రస్తుతం శోభాలత పది హిందీ సినిమాలలో, ఇరవై తెలుగు సినిమాలలో, యాభై టి.వి. సీరియల్స్‌లో మేకప్ విభాగాలను నిర్వహిస్తున్నారు. ఆమె ఆంధ్రప్రదేశ్ టి.వి. మేకప్ ఆర్టిస్టుల యూనియన్‌కు ట్రెజరర్‌గా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ టి.వి. ఛాంబర్స్‌కు ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు.

శోభాలత 1983వ సంవత్సరంలో ఛార్మ్స్ బ్యూటీపార్లర్ ప్రారంభించి స్త్రీలకు ఆ రంగంలో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందిన స్త్రీలు స్వంతంగా పనిచేసుకునేందుకు కొంత ఆర్థిక సహాయం కూడా చేస్తున్నారు.

Shobhalatha. The art of make up is an integral aspect of cinema and theatre but has remained a field firmly dominated by men. Shobalatha was the first woman to enter this arena in the face of opposition and resentment.

Born in Bandalingapur in Karimnagar District she studied in Adilabad, Karimnagar and Hyderabad upto her Intermediate. Training in makeup, she joined Doordarshan as makeup assistant for seven years. From 1986-1990 she worked as the makeup assistant and dresser in Suresh Productions. Then she joined the Creative Commercial Institute as Chief Makeup Artist. She won the State Government "Nandi Award" in 1992 for her excellent work in the film **Chanti**. The same year she collected yet another "Nandi Award" for her work on the television serial **Conflict**. She won yet another "Nandi Award" in 1996 for her work in the television serial **Chanakya**.

This sparked off protest from the *Cine Makeup Artists Union* that women should not enter the field of make up and further that they should not be given awards. *The Film Employees Federation of South India* went to court on this issue but the court decided in favour of Shobalatha. The *Federation* leaders went to her workplace and tried to disrupt her work. Shobalatha faced this attack with courage and stood her ground fighting the discrimination in the field.

Although the *Cine Artists Federation* has recognised Shobalatha's right to work and admitted her to membership, the *Cine Makeup Artists Union* has still not permitted her membership. Currently Shobalatha is in charge of the makeup division of ten Hindi films, twenty Telugu films and fifty television serials. She is treasurer of the Andhra Pradesh T.V. Makeup Artists Union and Vice President of the Andhra Pradesh TV Chamber.

Shobalatha established the *Charms Beauty Parlour* in 1983 where she trains women in the technique of makeup. She also provides some financial support to women who choose to work independently. By winning three "Nandi Awards" in a field that not only discriminates against women but also denies them entry, Shobalatha has opened up yet another avenue for women.

రంగవల్లి. శ్రీకాకుళోద్యమం తర్వాత భారతదేశ విముక్తి కోసం సాయుధ పోరాటంద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవం సాగించాలని పోరాడే రాజకీయ పార్టీలలో సి.పి.ఐ. (ఎం.ఎల్) జనశక్తి ఒకటి. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఖమ్మం, వరంగల్ అరణ్య ప్రాంతాల బాధ్యతలు తీసుకుని పనిచేస్తున్న రంగవల్లిని 1999 నవంబర్ పదకొండవ తారీకున పోలీసులు కాల్చి చంపారు.

రంగవల్లి నిజామాబాద్ జిల్లా వకీలుఫారం గ్రామంలో జన్మించారు. ఆమె విద్యార్థి దశనుంచే ప్రగతిశీల రాజకీయాలపట్ల ఆసక్తితో ఉన్నారు. ఇంటర్మీడియట్ చదివేరోజులలో తెలంగాణాలో నడుస్తున్న పోరాటాలనూ, విప్లవ రాజకీయాలనూ సీరియస్‌గా పరిశీలిస్తూ, విద్యార్థి ఉద్యమాలలో పాల్గొంటూ ఉండేవారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో బి.ఏ చదువుతున్నపుడు ప్రగతిశీల ప్రజాతంత్ర విద్యార్థి సంఘంలో చేరి, ఆ సంఘ కార్యక్రమాలన్నింటిలో చురుకుగా పాల్గొన్నారు. హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తత్త్వశాస్త్రంలో ఎమ్.ఏ చదివే సమయంలో ఆమె పూర్తికాలం విప్లవరాజకీయాలలో పనిచేసే నిర్ణయం తీసుకుని విప్లవోద్యమంలో అడుగుపెట్టారు. ప్రగతిశీల ప్రజాతంత్ర విద్యార్థి సంఘం మహాసభలు విశాఖపట్నంలో జరిగినపుడు రంగవల్లి కోశాధికారిగా ప్రధాన బాధ్యత తీసుకుని ఆ మహాసభలను విజయవంతం చేయటానికి తన శక్తులన్నీ పెట్టి పనిచేశారు. ఎంతో మంది విద్యార్థినులను ప్రభావితులను చేసి విప్లవ రాజకీయాల పట్ల వారిలో ఆసక్తిని పెంచారు. విద్యార్థి సంఘం నుంచి 'విజృంభణ' అనే పత్రిక తీసుకురావటంలో ఆ పత్రిక ముద్రణ, ప్రచురణల పని అంతా చేస్తూ రంగవల్లి ప్రధాన బాధ్యత నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘాన్ని రూపుదిద్దటంలో, దానిని ఒక మహిళోద్యమంగా మలచటంలో రంగవల్లి పాత్ర ఎంతో ఉంది.

1992 వ సంవత్సరంలో ఏడు కమ్యూనిస్టు విప్లవ సంఘాలు కలిసి సి.పి.ఐ (యంఎల్) జనశక్తి అనే ఒక పార్టీగా ఏర్పడినపుడు రంగవల్లి గుంటూరుజిల్లా కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో దేవాలయ భూముల గురించీ, అటవీ భూముల గురించీ ప్రజా పోరాటాలను నిర్మించి ఆ ప్రాంతంలో విప్లవ చైతన్యాన్ని కలిగించారు. 1997వ సంవత్సరంలో ఆమె పార్టీ ప్రోవిన్షియల్ కమిటీకి ఎన్నికయ్యారు. ఐతే విప్లవోద్యమంలో, నిర్మాణంలో సమస్యలు తలెత్తటంతో పార్టీలో చీలికలు వచ్చాయి. ఆ పరిస్థితులలో రంగవల్లి 1998 జూన్ నెలలో గోదావరీలోయ అరణ్యప్రాంత బాధ్యతలను స్వీకరించారు. తన అనారోగ్యాన్నీ, ఇబ్బందులనూ లెక్కచేయకుండా, పార్టీ విశ్రాంతి తీసుకోమని కోరినా, తాను దళాలకు భారమయ్యే పరిస్థితి వస్తే తప్ప అరణ్యప్రాంత ఉద్యమాన్ని ఒదిలి వెళ్ళనని చెప్పారు. గోదావరి లోయలో రంగవల్లి నాయకత్వం క్రింద ప్రజలు చైతన్యవంతులవుతున్న క్రమంలో ములుగు ప్రాంతంలోని జగ్గనగూడెం వద్ద అడవిలో రంగవల్లినీ మరికొందరు కార్యకర్తలనూ పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు. ఆమెతో పాటు 'అనిత' అనే పదిహేనేళ్ళ మహిళా కార్యకర్త కూడా చనిపోయారు.

విప్లవోద్యమంలో ఎంతగా మునిగిపోయినా రంగవల్లిలో చిన్నపిల్లల అమాయకత, ప్రకృతిని చూసి మైమరచిపోయే సౌందర్యదృష్టి ఉండేవి. చదువుకునే రోజులనాటి స్నేహితులను, వారి స్నేహాలనూ గుర్తుపెట్టుకుని కాపాడుకునే స్వభావం, మానవ సంబంధాలలో చాలా సున్నితంగా వ్యవహరించే తీరు, వీటితో రంగవల్లి విప్లవోద్యమంలో సహచరులందరికీ స్నేహానందాన్ని అందించారు. తన కుమారుడితో కూడా, ఆమె తల్లిగా కంటే స్నేహితురాలిగా ఎన్నో విషయాలు పంచుకునేవారు.

Rangavalli. The Marxist-Leninist group *Janashakti* is one of the parties that took up armed struggle as a means to achieve a new democratic revolution in India after the Srikakulam Movement. Rangavalli who was shot dead by the police on 11 November 1999 was a member of the Party State Committee and in charge of the Khammam and Warangal forest areas.

Born in Vakilupuram village in Nizamabad, Rangavalli was drawn to progressive movements from her student days. She observed the struggle and revolutionary politics closely and was involved in student struggles in Telangana as an Intermediate student. As a graduate student of Bodhan in Nizamabad District, she joined the *Progressive Democratic Students Union* and worked actively in its programmes.

As a student of M.A. Philosophy at the Osmania University she decided to join the revolutionary movement as a full time member. When the *Progressive Democratic Students Union* held its conference in Vishakapatnam, Rangavalli took the responsibility of Treasurer and put her energies into making the conference a success. She inspired many students to join the revolutionary movement and took the major responsibility of printing and publishing **Vijrumbhana** the journal of the Students Union. She was instrumental in giving direction to the Progressive Organisation of Women. When seven communist parties joined together to form *Janashakti*, Rangavalli was elected Secretary of the Guntur District. She mobilised people to struggle around temple lands and forest lands and brought a revolutionary consciousness to the people of that area.

In 1997 she was elected to the Party Provincial Committee. But with conflicts coming up in the movement the Party split. It was in June 1998 that Rangavalli took responsibility for the programmes in the Godavari forest area. She worked hard ignoring her ill health and physical difficulties, refusing to rest or leave the forest area. As her leadership inspired and drew large numbers of people in the Godavari Valley, she and her colleagues were surrounded in Jagganagudem in the Mulugu area and shot dead.


RANGAVALLI
(1959-1999)

ఫాతిమా బీ. పంచాయితీ ఎన్నికలలో స్త్రీలకు 33% రిజర్వేషన్లు ప్రకటించటంతో స్త్రీలు అధికారంలోకి రావటం మొదలైనపుడు, "ఈ ఆడవాళ్ళకేం తెలుస్తుంది, వెనుక భర్తలు ఉండి వాళ్ళిలా చేయమంటే అలా చేస్తార"నే విమర్శ అన్ని చోట్ల నుండీ వచ్చింది. ఐతే పంచాయితీలలో స్థానం సంపాదించిన కొద్ది రోజులలోనే స్త్రీలు పంచాయితీ పనితీరుని అర్థం చేసుకుని సమర్థంగా తమ అధికార విధులను నిర్వహించటం ప్రారంభించారు. 1998వ సంవత్సరంలో న్యూయార్క్ వెళ్ళి యు.ఎన్.డి.పి " బీదరికానికి వ్యతిరేకంగా వేసే ముందడుగు" పేరుతో ఇచ్చిన అవార్డును తీసుకున్న ఫాతిమాబీ రాజకీయరంగంలో స్త్రీల సామర్థ్యానికి ఒక మంచి ఉదాహరణ.

1995వ సంవత్సరంలో ఫాతిమా బీ కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని 'కాల్వ' గ్రామ సర్పంచ్ అయ్యారు. అసలు జరిగిన విషయం ఏమిటంటే – ఫాతిమాబీ భర్త సయ్యద్ మొహియుద్దీన్ భాషా సర్పంచ్ పదవికి నామినేషన్ వేశాడు. ఆయనకు భూములున్నాయి, వ్యాపారం ఉంది. తీరా ఆయన పోటీకి దిగే సరికి ఆ పదవి స్త్రీల కోసం రిజర్వ్ చేయబడిందని తెలిసింది. దాంతో ఆయన నామినేషన్ ఫారాలు ఇంటికి తెచ్చి, అంతవరకూ పర్దాలో ఉన్న ఫాతిమాబీకి కాగితాలిచ్చి సంతకం చేయమన్నాడు. సంతకం చేస్తున్నపుడు ఫాతిమా బీ కూడా వ్యవహారాలన్నీ భర్త చూసుకుంటాడనే అనుకున్నారు.

ఆ సమయంలోనే ఆ గ్రామంలో యు.ఎన్.డి.పి. ప్రారంభించిన రుణ సదుపాయం, పొదుపు కార్యక్రమాలలోకి వచ్చే స్త్రీల సంఖ్య బాగా పెరుగుతోంది. ఫాతిమాబీకి ఊరి పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ఒక సంవత్సరం పట్టింది. సంవత్సరంలో ఆ గ్రామంలోని పొదుపు సంఘాల స్త్రీలు ఫాతిమాబీని పనిలోకి దించారు. సర్పంచ్‌గా, ప్రజలకు కావల్సిన సదుపాయాలు చూడటం, గ్రామాభివృద్ధి పనులతో పాటు, యు.ఎన్.డి.పి. వారి ఆర్థిక సాంఘికాభివృద్ధి కార్యక్రమాలను కూడా జతచేసి, సంవత్సరంలో ఫాతిమాబీ, కాల్వ గ్రామ స్త్రీలూ, ఆ గ్రామాన్నీ తమ జీవితాలనూ మార్చుకున్నారు.

ఆ గ్రామంలోని స్త్రీలందరూ కలిసి నీళ్ళ ట్యాంకును మరమ్మత్తు చేయించుకున్నారు. రోడ్లు వేశారు. చెక్‌డ్యాంలు నిర్మించారు. పాఠశాల భవనాలు బాగుచేసుకున్నారు. చిన్న వ్యాపారాలకూ, దుకాణాలకూ అప్పులిచ్చారు. వ్యవసాయ కూలీల పిల్లల కోసం "అమ్మఒడి" పేరుతో క్రెష్ ఏర్పాటు చేసుకున్నారు. "జీవనజ్యోతి" పేరుతో ఏ ఆధారమూ లేకుండా ఒంటరిగా జీవించే స్త్రీలకు ఇళ్ళు కట్టించటం, జీవనోపాధి చూపించటం వంటి పనులు చేశారు. ఆ గ్రామంలోని ఐదువందల ఎకరాలకు నీళ్ళు వచ్చే కాలువను తవ్వారు. యు.ఎన్.డి.పి కార్యక్రమంలో భాగమైన స్వయం సహాయ సంఘాలు కూడా వేగంగా అభివృద్ధి చెందాయి. మూడు వందల మంది స్త్రీలు రెండు లక్షల రూపాయలు పొదుపు చేశారు.

ఈ స్త్రీల ఉత్సాహం చూసి యు.ఎన్.డి.పి కొత్త కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేయాలని తలపెట్టింది. పంచాయితీ సర్పంచ్ అయిన ఫాతిమా బీ నాయకత్వంలో గ్రామాభివృద్ధి సంఘం ఏర్పడి యు.ఎన్.డి.పి నుంచి పన్నెండు లక్షల సీడ్ క్యాపిటల్‌నూ, రాయలసీమ గ్రామీణ బ్యాంకు నుంచి ఐదు లక్షలనూ సంపాదించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేశారు. పంట కాలవ నిర్మాణం కోసం స్త్రీలందరూ కలిసి ముప్పైవేల రూపాయలు పోగుచేశారు. జన్మభూమి కార్యక్రమం కింద ప్రభుత్వ సహాయంతో ఆ పని పూర్తి చేశారు. ఈ పనులన్నిటి వల్లనే ఫాతిమాబీ యు.ఎన్.డి.పి అవార్డుని, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ నుండి అందుకున్నారు.

Fathima Bee. There is a widespread belief that when women come into Panchayat posts as part of the Seventy Third Amendment, it is their husbands who manage the show as they lack experience and ability. However women who come into authority begin to wield authority and power competently in a very short period. Fathima Bee a "purdahnashin" rural housewife suddenly hit world headlines and skyrocketed into fame when she was chosen for the United Nations "Race Against Poverty Award" in 1998.

Fathima Bee became sarpanch of Kalva in 1995. The story was like this. Her husband, Syed Mohiuddin Basha, a relatively well off trader and land owner in the village, filed his nomination for the post of Sarpanch and found the seat was declared reserved for women. So he promptly brought the papers home and asked his wife, Fathima Bee, who till then was strictly in purdah, to sign the nomination papers. Fathima Bee signed it with the implicit faith that her husband would manage the show for her.

Meanwhile, the UNDP credit and savings programme was steadily drawing more and more women into the programme. After a year of serving as a nominal sarpanch, Fathima Bee was drawn into the work of the village by women who were already part of the savings groups.

Combining the Sarpanch's portfolio to engage in public works and village development with the economic and social empowerment programme of the UNDP, Fathima Bee along with the women of Kalva transformed their village and lives in the short span of a year. They repaired the water tank, laid roads, built check dams, repaired school buildings, provided loans for small enterprises and petty shops, provided day care facilities for children of the village and housing for single women. They took up the task of digging an irrigation canal that would bring water to irrigate 500 acres of land.

Looking at the rapid progress made by the women of Kalva, the UNDP decided to experiment with a new programme. With Fathima Bee heading the Panchayat, a Village Development Organisation was formed which received Rs. 12 lakhs seed capital from the UNDP and Rs. 5 lakhs from the Rayalaseema Grameena Bank. The women collected Rs. 30,000 to build the irrigation canal and the government sanctioned the work as part of the "Janmabhoomi" programme.

The women's capacity to raise funds and move rapidly towards financial independence won for Kalva the "Race against Poverty Award" in 1998. Fathima Bee who had never travelled beyond the surrounding villages flew to New York. The elected leader of the village went to face the flashing bulbs and TV cameras surrounding her while she received the Award from Kofi Annan, the Secretary General of the United Nations.



Fathima Bee
(1960)



VIMALA
(1960)

"ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి. అయినా, చివరకు వంటింటి గిన్నెలన్నిటిపైనా మా నాన్నపేరే"

విమల స్త్రీలు చేసే ఇంటి చాకిరినీ, వాళ్లనుభవించే 'సౌందర్యాత్మక హింస'నూ కవితారూపంలో శక్తివంతంగా చెప్పిన విమల విప్లవ రచయిత్రి. ఆమె హైదరాబాదులో ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టారు. ఆమె తండ్రి తెలంగాణా రైతాంగ పోరాటంలో భాగమైన కారణంగా ఇంట్లో వాతావరణం ఉదారవాద భావాలతో వున్నట్లు కనిపించినా, తండ్రి ఆధిపత్యం కనిపించని రీతులలో పనిచేస్తూనే ఉండేది. కుటుంబ రాజకీయ నేపధ్య కారణంగా విమలకు సాహిత్యం, మార్క్సిజం చదవటానికి అవకాశాలు ఉండేవి. చిన్నతనంలోనే విమల ప్రజలు కమ్యూనిస్టు సిద్ధాంతాలను నమ్మితే సామాజిక సమస్యలన్నీ తీరిపోయి దోపిడీలేని మంచి సమాజం ఏర్పడుతుందని నమ్మేవారు. హైస్కూల్లో చదివే రోజుల నుండే విద్యార్థి సంఘాలలో పనిచేస్తూ, రాజకీయ సభలకు హాజరవుతూ ఉండేవారు. ఎమర్జెన్సీలో ఆ సభలనూ సమావేశాలను నిషేధించటంతో కొంతకాలం కార్యక్రమాలు ఆగిపోయాయి. 1977వ సంవత్సరంలో ఎమర్జెన్సీ తొలగించిన తర్వాత ప్రోగ్రసివ్ డెమోక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్‌లో (పి.డి.యస్.యు) పనిచేశారు. డిగ్రీ పూర్తయిన తర్వాత సాహిత్య రంగంలో పనిచేస్తూ విప్లవ రచయితల సంఘంలో సభ్యురాలయ్యారు. 1983 - 84 సంవత్సరాలలో విమల విప్లవ రచయితల సంఘం ఉపాధ్యక్షురాలిగా, సిటీ యూనిట్ కన్వీనర్‌గా, విమోచన పత్రికకు సంపాదకురాలిగా పనిచేశారు.

1986వ సంవత్సరంలో విమల ప్రగతిశీల మహిళా సంఘాన్ని చురుకుగా పనిచేయించేందుకు కృషిచేస్తూ, మహిళా ఆర్గనయిజింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు. అభ్యుదయ మహిళా సంఘం, మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాలకు లోబడి పనిచేసినా స్త్రీలు అనేక రూపాలలో ఉన్న పితృస్వామ్యంపై పోరాడాల్సిన అవసరాన్ని గుర్తించింది. విమల కార్యదర్శిగా పనిచేస్తున్న రోజులలో (1991) వరంగల్‌లో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఆంధ్రదేశ మంతటినుంచీ వచ్చిన నలభైవేలమంది స్త్రీలతో ఆ మహాసభలను విజయవంతంగా నడపటంలో విమల ప్రధాన బాధ్యత వహించారు. 1992వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో సారావ్యతిరేకోద్యమం ముమ్మరంగా సాగుతోంది. గ్రామీణ స్త్రీలు తమపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా రోజురోజుకీ పెరిగిపోతున్న దారిద్ర్యానికి వ్యతిరేకంగా సారాపై పోరాటం జరిపారు. ఆ పోరాటంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) తరఫున ప్రధానంగా పనిచేసిన మహిళలలో విమల ఒకరు. గ్రామాలలో మహిళా పంచాయితీలు ఏర్పాటు చేసి హింసను ఎదుర్కొనేలా ప్రోత్సహించారు. స్త్రీ విముక్తి పత్రిక బాధ్యతలు (1974 - 75) తీసుకున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) లో రెండు భిన్న ధోరణులు తలెత్తినపుడు విమల స్త్రీవాద ఉద్యమంలోని అనుకూల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలనే ధోరణిని అనుసరించారు. ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) రెండుగా చీలిపోయింది.

రాజకీయ సాంఘిక రంగాలలో పెరుగుతున్న సంక్షోభం సమాజంలో హింసను రోజురోజుకూ పెంచుతోందనీ, దాని నెదుర్కోవాలనీ అంటారు విమల. దళిత స్త్రీలతో పనిచేయటం చాల ముఖ్యమంటారు. విమల "అడవి ఉప్పొంగిన రాత్రి" అనే కవితా సంకలనాన్ని ప్రచురించారు. "దిగంబరుల ఊరేగింపు" వంటి విమల కవితలు రాజకీయ ఉద్యమాలలో లోతుగా పాతుకుపోయిన పితృస్వామిక హింస మీద పదునైన విమర్శ చేశాయి. మార్క్సిజం లెనినిజాన్ని గట్టిగా విశ్వసించే విమల రాసిన ఈ కవిత, అన్ని భావజాలాల్లోకి, ఉద్యమాలలోకి స్త్రీవాద దృక్కోణం ఎలా చొచ్చుకు పోయిందో చెప్పే ఉదాహరణ.

"My mother is empress of the kitchen. But the name engraved on the pots and pans is finally my father's".

Vimala is a revolutionary poet who has written about housework and the culture of beauty that oppresses women.

Vimala comes from a middle class family in Hyderabad with a liberal environment free from any overt patriarchal control, congenial to reading literature and marxist texts. Vimala reading as much as she could, was convinced that when the people as a whole believed in communism all social evils would end.

Vimala's father was active in the Telengana Struggle and right through High School, Vimala worked for Student Associations and attended political meetings until the Emergency when such meetings were banned. In 1977 after the Emergency was lifted she worked full time with the Progressive Democratic Students Union. After graduation she began to concentrate on writing.

Soon she joined the *Revolutionary Writers' Association*, *Virasam*, and began to work seriously for Andhra Pradesh. From 1983-84 she was Convenor of the City Unit, Vice President of *Virasam* and Editor of **Vimochana**. In 1986 she set to work to revive the *Progressive Organisation of Women* and set up Women's Organising Committees. Based on marxist-leninist principles the *Progressive Organisation of Women* recognised the need for a separate struggle against patriarchy in its various forms.

In 1991 as the General Secretary, Vimala organised a state level women's conference at Warangal. Nearly forty thousand women attended the conference and the success of the conference was largely a result of Vimala's hard work and commitment. In 1992 the Anti Arrack Movement grew as a result of the increasing violence and poverty that rural women faced in their daily lives. Vimala as a member of the *Progressive Organisation of Women* had to tour the villages, organise women's panchayats and support women in their struggle to confront violence in their lives. She faced extreme State repression during this period.

Vimala took the responsibility of running the journal **Stree Vimukthi** from 1974 to 1995. When the women's question threw up two conflicting trends in the *Progressive Organisation of Women* Vimala was of the opinion that positive trends in the feminist movement should be adopted and stayed with the section that accepted feminist principles when the organisation split.

She was deeply concerned at the increasing violence caused by political and social turmoil and the fact that identity politics and sectarianism are fast becoming the cause of more oppression. Vimala believes it is critical to work with dalit women. Vimala's poem "Digambarula Ooregimpu" (the procession of the naked) is a powerful indictment of the patriarchal violence that is as deeply embedded in political movements as in civil society. This poem, written by a firm marxist-leninist, is telling evidence of how feminist perspectives have penetrated all ideologies and movements.



BHAGYALAKSHMI
(1962-1992)

భాగ్యలక్ష్మి. వరంగల్‌లోని హన్మకొండలో ఒక పేద కుటుంబంలో పుట్టారు. ఈమెకు చిన్న వయసులోనే తండ్రి పెళ్ళిచేశాడు. ఐతే ఆ పెళ్ళి రద్దయి ఆమె అత్తవారింటికి వెళ్ళాల్సిన అవసరం కూడా కలగలేదు. కొన్నేళ్ళకు ఆమెను అక్క భర్తకే ఇచ్చి పెళ్ళిచేశారు. అతను పెట్టే చిత్రహింసలను భరించకుండా ఎదిరించి భాగ్యలక్ష్మి ఆ వివాహం నుంచి బైటపడ్డారు.

అప్పటినుంచీ స్త్రీల సమస్యల పరిష్కారం సాయుధ పోరాటంతోనే ముడిపడి ఉందన్న నమ్మకంతో విప్లవ పోరాటంలో అంకిత భావంతో పనిచేశారు. విద్యార్థి యువజన పోరాటాలలో తన కార్యాచరణతో ఎందరినో ప్రభావితుల్ని చేశారు. 1982 – 83 సంవత్సరాలలోనే విప్లవోద్యమంతో సంబంధాలేర్పరుచుకుని రహస్యంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించేవారు.

నర్సుగా శిక్షణ పొందక పోయినా, ప్రైవేట్ నర్సింగ్ హోంలలో పని సంపాదించుకుని, పని నేర్చుకుని, ఆపరేషన్ థియేటర్‌లో సహాయపడే నర్సు స్థాయికి చేరుకున్నారు. ఆ వృత్తిలో స్థిరపడి, వరంగల్‌లో ప్రైవేట్ ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులందరినీ సంఘటితపర్చి యూనియన్ ఏర్పరిచారు. ఆ యూనియన్ కార్యదర్శిగా వారి డిమాండ్ల సాధనకు జరిగిన పోరాటాలకు భాగ్యలక్ష్మి నాయకత్వం వహించారు.

నిర్బంధం ఎంతో తీవ్రంగా ఉన్న రోజులలో మహిళల ప్రచార దళాన్ని తయారుచేసి, ఆ దళాలకు నాయకత్వం వహించి పల్లెపల్లెకూ తిరిగి విప్లవోద్యమాన్ని గురించి ప్రచారం చేశారు. తోటి విప్లవ కార్యకర్త సుదర్శన్‌ను పోలీసులు అందరి కళ్ళ ఎదుటా కొడుతూ తీసుకువెళ్ళి చంపి, అసలతన్ని అరెస్టు చేయలేదని చెప్పినపుడు, సుదర్శన్‌ను పోలీసులు తీసుకెళ్ళటం చూసిన భాగ్యలక్ష్మి ఆవిషయాన్ని ధైర్యంగా కోర్టులో చెప్పి సంచలనాన్ని సృష్టించారు.

1985వ సంవత్సరంలో జరిగిన ఆల్ ఇండియా రాడికల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ మహాసభలలో భాగ్యలక్ష్మి చురుకుగా పనిచేశారు. కోర్టులో సాక్ష్యం చెప్పిన తరువాత భాగ్యలక్ష్మి మీద నిర్బంధం ఎక్కువైంది. దానితో ఆమె అజ్ఞాత జీవితంలోకి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఆ జీవితంలోనే తోటి విప్లవకారుడు పులి అంజయ్యను వివాహం చేసుకున్నారు. ఉత్తర తెలంగాణా రీజనల్ కమిటీ అప్పగించిన టెక్నికల్ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత రాష్ట్ర కమిటీ రహస్య పత్రాలు, నిధులూ, తూటాలూ కాపాడే టెక్నికల్ యంత్రాంగంలో పనిచేస్తూ అనేక కొత్త ప్రాంతాలు తిరిగారు. ఇంగ్లీషు, హిందీ, కన్నడ భాషలు కొద్ది కాలంలోనే నేర్చుకున్నారు. నర్సింగులో అనుభవం ఉండటం వల్ల సహచరులెందరికో ఆమె సేవచేశారు. 1990లో జరిగిన ఆంధ్ర మిలటరీ క్యాంపులో రోగాల బారిన పడిన విప్లవకారులెందరి ప్రాణాలనో భాగ్యలక్ష్మి రక్షించారు. అనేకమందిని మలేరియా బారినుంచి రక్షించారు. ఉత్తర తెలంగాణాలో రాజకీయ శిక్షణ కోసం వెళ్ళినపుడు కొంతకాలం దళంలో పనిచేశారు. పిల్లల్ని కంటే విప్లవోద్యమానికి పూర్తిగా అంకితమవటం కష్టమనుకుని పిల్లల్ని కనకూడదని నిర్ణయించుకున్నారు.

విప్లవంకోసం విశ్రాంతి లేకుండా పనిచేసిన భాగ్యలక్ష్మి పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు.

Bhagyalakshmi was born in a poor family in Hanamkonda, Warangal District. Her father got her married before she finished school but the marriage was annulled and she did not leave for her husband's home. Soon her father married her off again, this time to her sister's husband.

Unable to bear her husband's torture she walked out of the marriage and worked with commitment in the revolutionary movement, firmly convinced that women's liberation is rooted in armed struggle. Her work influenced many students and youth in the movement. Between 1982 and 1983 she carried out the progammes of the revolutionary party secretly.

Although Bhagyalakshmi had no formal training she worked as a nurse in a private nursing home and learnt enough to rise to the position of a theatre nurse. After establishing herself in the profession she began to organise the nurses to form a union. She assumed leadership of the struggle to achieve the nurses' demands.

When repression was heavy she set up a Women's Dalam to propagate revolutionary ideas. This Dalam travelled from village to village speaking about the revolution. When her comrade was arrested, publicly beaten up and killed by the police who then denied having arrested him, Bhagyalakshmi created a furore by fearlessly giving evidence in court, inviting even more severe repression forcing her to go underground. She worked earnestly during the conference of All India Radical Students Federation held in 1985.

It was then that she married a comrade, Puli Anjayya. She took up responsibility for the technical jobs in the northern Telangana Region like protecting secret documents, collecting funds and ammunition. She toured many regions and learnt English, Hindi and Kannada. Her experience as a nurse was useful in tending her wounded comrades. She saved the lives of many comrades who took ill during the Andhra Military Camp held in 1990.

She was also responsible for helping many comrades to survive malaria. Then she went to North Telangana for political education and worked for some time in a dalam. She took a conscious decision not to have children as that would come in the way of her revolutionary work. She worked tirelessly for the movement until she was killed in an encounter.



SUVARTHA
(1963)

మున్నంగి సువార్త. ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమ చరిత్రలో కారంచేడు సంఘటన ఒక ప్రధాన ఘట్టం. కారంచేడులో మాదిగలు చేసిన పోరాటానికి ముందు దళితుల చైతన్యం వేరు. తరువాతి చైతన్యం వేరు. దళితులుగా తమ స్థితి ఏమిటో కారంచేడు సంఘటనతో ఆంధ్రదేశంలోని దళితులందరికీ స్పష్టమైంది. 1985వ సంవత్సరం జులై పదహారవ తేదీన కారంచేడులో సువార్త అగ్రకులస్తుల అహంకారం మీద చేసిన చిన్న తిరుగుబాటు చర్య, ఆ గ్రామంలో దళితుల ఊచకోతకూ, ఆతర్వాత వారిలో పోరాట చైతన్యానికీ దారితీసింది. సువార్త గుంటూరుజిల్లాలోని వేలూరు గ్రామంలో పుట్టారు.

కారంచేడు ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఉంది. ధనికవర్గ కమ్మ కులస్తుల పెత్తనం కింద ఆ గ్రామంలోని దళితులు చాలాకాలంనుండీ అణిచివేతకు గురవుతున్నారు. ఆ గ్రామంలో రెండు చెరువులున్నాయి. ఒకటి అగ్రకులస్తులు వాడుకునేది. రెండవది కింది కులాలవాళ్ళు వాడుకునేది. అగ్రకులస్తులు వాడుకునే చెరువుకు రక్షిత మంచినీటి పథకం కింద పంపుసెట్లు పనిచేస్తున్నాయి. రెండవ చెరువుకు దిగుడుమెట్లు తప్ప మరేమీ లేవు. జులై పదహారవ తేదీ మధ్యాహ్నం అగ్రకులానికి చెందిన యువకుడు, ఆ చెరువు మెట్లమీద దున్నపోతులకు కుడితిపెట్టి, మిగిలిన కుడితిని మెట్లమీద పారబోసి, అక్కడే దున్నపోతులను కడగటం మొదలుపెట్టాడు. అది చూసిన దళిత పిల్లవాడు "కుడితి నీళ్ళూ, దున్నపోతులను కడిగిన నీళ్ళూ చెరువులోకి వస్తే నీళ్ళు మురికవ్వవా? ఇవి మేం తాగేనీళ్ళు కదా" అని అడిగాడు. దాంతో అగ్రకులస్తుడు ఆ పిల్లవాడిని కొట్టాడు. అపుడు సువార్త జోక్యం కలగజేసుకోక పోతే ఆ తగాదా అట్లాంటి ఎన్నో తగాదాలవలే సమసిపోయి ఉండేదేమో. కానీ సువార్త ఆ అగ్రకులస్తుడిని ఎదిరించారు. "ఆ పిల్లవాడన్న మాటల్లో తప్పేముంది? ఎందుకు కొట్టావని" ప్రశ్నించారు. మధ్యవర్తి వచ్చి ఇరువర్గాలకూ సర్ది చెప్పి పంపాడు. సువార్త ఇంటికి వెళ్ళిన ఒక గంటలో ఐదుగురు అగ్రకులస్తులు ఆమె ఇంటిమీదకు వచ్చి ఆమెను బూతులు తిడుతూ బైటికి లాగి కొట్టారు. సువార్త తన పొగరుబోతు తనానికి సమాధానం చెప్పుకోవాలని ఆమె కుటుంబానికంతకూ కబురు పంపారు. సువార్త తాను తప్పేమీ చేయలేదనీ, ఎవరికీ సంజాయిషీ చెప్పాల్సిన అవసరం లేదనీ గట్టిగా నిలబడ్డారు. మర్నాడు జులై పదిహేడవ తేదీన, కారంచేడు మాదిగల మీద కమ్మ కులస్తులు గొడ్డళ్ళతో, బరిశలతో దాడిచేశారు. ఆ దాడిలో ఏడుగురు వ్యక్తులు మరణించారు. ముగ్గురు మాదిగ స్త్రీల మీద లైంగిక అత్యాచారం జరిపారు. ఒక మహిళను తీవ్రంగా కొట్టి గాయపరిచారు.

కారంచేడు మాదిగలు తమ మీద జరిగిన హింసకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే గ్రామం వదిలి సమీప పట్టణమైన చీరాలకు వెళ్ళారు. చీరాల మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో తమకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పిందనే కసితో అగ్రకులస్తులు అలీసమ్మను చంపేశారు. గుంటూరు సెషన్స్ కోర్టులో నిందితులందరికీ శిక్షపడింది.కానీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి నేరం రుజువు కాలేదనే కారణంతో నిందితులందరినీ వదిలి వేసింది. ప్రస్తుతం ఆ కేసు సుప్రీంకోర్టులో ఉంది.

దోషులకు శిక్షపడలేదనీ తమకు న్యాయం జరగలేదనీ సువార్త బాధపడుతూనే ఉన్నారు. ఆమె ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఏమైనా కారంచేడు సంఘటనకు ముందు దళితులకు తమ అణచివేత గురించి ఉన్న అవగాహనకూ, తర్వాత వారిలో పెరిగిన అవగాహనకూ మధ్య గుణాత్మకమైన మార్పు ఉంది.

Suvartha. Karamchedu is a watershed in the history of the Dalit Movement in Andhra Pradesh. The level of consciousness among Madigas before the Karamchedu incident is radically different from their consciousness afterwards. The Karamchedu massacre opened the eyes of dalits to the reality of their condition. On 16 July, 1985, Suvartha's tiny protest against upper caste arrogance opened the floodgates to a massacre of dalits in the village and a storm of protest later.

Karamchedu is in Prakasam District. The wealthy Kamma landlords in the village have oppressed the dalits in the village for centuries. Of the two water tanks in the village, one for the upper castes the other for the lower castes, the upper caste tank had a pumpset under the protected drinking water supply scheme, while the other tank had a few steps leading down to the water. On the afternoon of 16 July, 1985 an upper caste youth began to feed his bullocks on the steps. He then threw the remaining feed on the steps and began to wash his bullocks there. A dalit boy seeing this asked him why he was spoiling their drinking water. The upper caste youth hit him for his impertinence. Suvartha interfered saying, "*Why do you hit him? What is wrong with his asking you this?*" The youth turned to hit Suvartha and she turned against him. Yet another man entered the scene to abuse Suvartha and she countered him and questioned him. Another man came and settled the quarrel sending each of them on their separate ways. But an hour after she reached home five upper caste men came to her door, pulled her out and beat her up while abusing her. They sent word to her family that she should explain her arrogance. Suvartha declared firmly that she had done no wrong and would offer no explanation or apology. The next day, 17th July, the Kamma landlords of Karamchedu attacked the Madigas with axes and knives. Seven people were killed in that attack. Three Madiga women were raped. One woman was beaten to death.

As they struggled against this violence unleashed on them, the Madigas in Karamchedu moved to the nearby town of Chirala. The upper caste landlords killed Alisamma for giving evidence against them. The Guntur Sessions Court convicted the accused while the High Court acquitted all of them on the ground that their guilt was not established.

Suvartha earns a livelihood working her land. She is still bitter that the guilty were not punished and that justice failed. Yet the Karamchedu incident marks a qualitative change in the perception and articulation of oppression in the Dalit Movement.



బోర్లం స్వరూప. 60వ దశాబ్దం చివరి భాగంలో ప్రారంభమైన శ్రీకాకుళ గిరిజనోద్యమం, ఎమర్జెన్సీ తర్వాత తెలంగాణాలో విస్తరించింది. ఆ ఉద్యమంలో పలు చీలికలు వచ్చాయి. అనేక గ్రూపులు ఏర్పడ్డాయి. ఆ విప్లవ గ్రూపులలోఒకటైన పీపుల్స్ వార్ పార్టీలో పేరుబడ్డ మహిళా నాయకురాలు బోర్లం స్వరూప. ఉద్యమంలో ఆమె పేరు జ్యోతి. తెలంగాణాలో విప్లవోద్యమ సానుభూతిపరులందరికీ ఆమె జ్యోతక్క. 80వ దశాబ్దంలో పీపుల్స్‌వార్ పార్టీలో, దళాలలో సభ్యులై, పూర్తికాలం ఆ పనులలో నిమగ్నమైన స్త్రీల సంఖ్య తక్కువనే చెప్పాలి. అందులో నాయకత్వ స్థానాలలోకి వచ్చిన స్త్రీలు మరీ అరుదు. ఆ పరిస్థితిలో స్వరూప దళ నాయకురాలిగా బాధ్యతలు తీసుకుని పోరాడారు.

స్వరూప నిజామాబాద్ జిల్లాలోని నల్లవెల్లి గ్రామంలో జన్మించారు. పదవ తరగతి చదువుతున్నపుడే రైతాంగ పోరాటాలను, విప్లవ రాజకీయాలను ఆసక్తిగా గమనిస్తూ రాడికల్ విద్యార్థి ఉద్యమంలో భాగమయ్యారు స్వరూప. విద్యార్థి సమస్యలపై పోరాడుతూ, రైతుల, స్త్రీల సమస్యల పట్ల అవగాహన పెంచుకున్నారు. తన గ్రామంలోని విప్లవ సంఘకార్యక్రమాలలో పాల్గొంటూనే గ్రామ మహిళా సంఘాన్ని నిర్మించటానికి ప్రయత్నం చేశారు.

1984వ సంవత్సరంలో సిర్నపల్లి ప్రాంతంలో సారాధర తగ్గించాలంటూ పీపుల్స్ వార్ ఇచ్చిన పిలుపుతో ఆ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే సంవత్సరం కామారెడ్డిలో జరిగిన చెరకు రైతు ప్రదర్శనను విజయవంతం చేయటానికి ఊరూరూ తిరుగుతూ ప్రచారం చేయటమే కాకుండా, రైతు మహాసభ మీద పోలీసులు లాఠీ ఛార్జి చేస్తుంటే స్వరూప తోటి మహిళలతో కలిసి పోలీసులను ప్రతిఘటించి నిలబడ్డారు. ఆల్ ఇండియా రాడికల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ మొదటి మహాసభల (1985) సందర్భంగా అరెస్టయ్యారు. ఇన్ని కార్యక్రమాలలో పాల్గొంటూనే నిజామాబాద్ మహిళా కళాశాలలో ఇంటర్ విద్యార్థిగా చేరి విద్యార్థినులలో విప్లవ రాజకీయ చైతన్యం కలిగించే ప్రయత్నాలు చేశారు.

స్వరూప కార్యక్రమాలు పెరగటంతో ఆమె మీద పోలీసుల నిర్బంధం కూడా పెరిగింది. ఆమెను అరెస్టు చేయడానికి పోలీసులు సిద్ధమవుతుండగా, స్వరూప పార్టీ ఆదేశంతో రహస్య జీవితానికి వెళ్ళిపోయారు. 1987వ సంవత్సరంలో మైదాన ప్రాంత

BORLAM SWARUPA
(1966–1992)

దళంలో పనిచేయడానికి హైదరాబాద్ వచ్చి అక్కడ ఆంధ్రో బిస్కట్ ఫ్యాక్టరీలో కార్మికురాలిగా చేరి, మహిళా కార్మికులను సంఘటిత పరిచారు. 1990వ సంవత్సరంలో మళ్ళీ సిర్నపల్లి దళంలో సభ్యురాలయ్యారు. ఒక్క సంవత్సరంలోనే ఆ ప్రాంత ప్రజల అభిమానాన్నీ, దళ సభ్యుల విశ్వాసాన్నీ సంపాదించి దళ కమాండర్ స్థాయికి ఎదిగారు. తీవ్రమైన నిర్బంధ కాలంలో, పోలీసు దాడులనుండి తప్పించుకుంటూ జ్యోతక్కగా ఆప్రాంత రైతాంగానికి నాయకురాలయ్యారు స్వరూప. 1991 ఆగష్టులో రామడుగు వద్ద జరిగిన పోరాటంలో స్వరూప పోలీసు దాడిని ఎదిరించి నిలిచారు. సిర్నపల్లి దళాన్ని ఎలాగైనా అంతం చేయాలనే లక్ష్యంతో పోలీసులు ప్రయత్నం చేసి ఆమ్రాబాద్ తండా వద్ద ఉన్న దళంపై కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో స్వరూప కాలికి తూటా తగిలినా, ఆ దెబ్బ లెక్కచేయకుండా పక్క గ్రామమైన మాదాపురంలోని జొన్నచేలో దాక్కున్నపుడు, పోలీసులు చుట్టుముట్టి అరెస్టు చేసి, ఆ రోజంతా చిత్రహింసలు పెట్టి ఫిబ్రవరి ఆరున కాల్చి చంపారు. భూస్వామ్య సమాజంలోని అణచివేతనూ, దోపిడీనీ ఎదిరించిన విప్లవకారిణిగా స్వరూపను తెలంగాణా రైతాంగం గుర్తుంచుకుంటుంది.

Borlam Swarupa. The Srikakulam Girijan Struggle, which began in the late sixties spread over Telengana after the Emergency. That movement split many times over into several revolutionary groups. Borlam Swarupa is a famous leader of the People's War Group. Her name in the movement was Jyothi, Jyothakka to sympathisers of the revolutionary movement in Telangana. In the eighties the number of women in the squads of the People's War Group who were totally involved in its work was few. The women who were actually able to rise to positions of leadership were even fewer. It was in such circumstances that Swarupa took on the responsibilities of a dalam leader in the struggle.

Born in a village called Nallavelli, in Nizamabad District, Swarupa was drawn to the peasant struggle and revolutionary politics when she was in the tenth class and became part of the radical student movement. As she worked on student issues her consciousness of peasant issues and women's issues grew. She participated in the programmes of the revolutionary sanghas in her village and attempted to organise a mahila sangham.

She took up the responsibility of publicising the programme of the People's War Group to reduce the price of arrack in Sirnapalli in 1984. The same year she went from village to village mobilising people for the sugarcane farmers rally. When the police attacked the farmers' meeting she and the other women fought back to stop the attack. She was arrested in 1985 during the All India Radical Students Federation Conference.

She joined the Nizamabad Women's College as an Intermediate Student and mobilised women students educating them in revolutionary politics and issues. As her involvement grew, police repression increased and as they were preparing to arrest her she went underground on the Party's instructions. In 1987 she came to Hyderabad to work with the Maidana Regional Dalam. She joined the Andhra Biscuit Factory as a worker and began to organise women workers. In 1990 she became a member of the Sirnapalli Dalam once again. Within a year, having earned the respect of the people in the area and the confidence of the dalam members, she became the Dalam Commander.

In a period of great repression Swarupa travelled around the region evading the police and assuming leadership of the peasantry. In 1991 she was able to face the police attack near Ramadugu successfully. Deciding that the Sirnapalli Dalam should be finished off at any cost, the police opened fire on the dalam which was near Amrabad Thanda. Swarupa received a bullet wound in her leg but escaped to a maize field in Madhapuram, the neighbouring village. The police surrounded the field, arrested and tortured her for a day before shooting her dead. The people of Telangana will always remember Swarupa as a revolutionary who fought against the exploitation they faced.

పాటిబండ్ల రజని

"పాలింకి పోవడానికున్నట్లు
మనసింకిపోవడానికీ మాత్రలుంటే ఎంత బాగుండు" అనే రెండు కవితా పంక్తులతో స్త్రీల ఆర్తినీ, ఆవేదననూ మరపురాని రీతిలో చెప్పిన పాటిబండ్ల రజని స్త్రీవాద కవయిత్రి.

"పొంగుతున్న కన్నీటికైనా, పొర్లుతున్న ఆనందానికైనా
పంచుకునేందుకెవరూ దొరకని ఏకాంత ద్వీపవాసంలో
పరిహాస మాడేదీ నేనే పగలబడినవ్వేదీ నేనే
వెక్కివెక్కి ఏడ్చేదీ నేనే వెన్ను తట్టుకునేదీ నేనే"

అని తన కవిత్వంలో రాసుకున్నట్టు ఏ మాత్రమూ సాహిత్య వాతావరణంలేని తిరువూరు అనే గ్రామంలో పుట్టి పెరిగారు రజని. ఆ ఒంటరితనంలో పుస్తకాలే ఊపిరిగా ఆహారంగా బతికిన రజనికి సాహిత్యమే సామాజిక చైతన్యాన్ని కలిగించింది. ఐతే ఆడపిల్లలు అడ్డమైన పుస్తకాలూ చదివితే చెడిపోతారనే వాతావరణంలో ఆ పుస్తక పఠనం కూడా రహస్యంగా కొనసాగించాల్సిన పరిస్థితి రజనిది. బంధువుల, స్నేహితుల వెక్కిరింతల మధ్య తొలిరోజుల రచనా వ్యాసంగమూ రహస్యమే అయింది. కుటుంబంలోనూ సమాజంలోనూ ప్రతిక్షణం అనుభూతి చెందుతున్న అణచివేత, వివక్ష, నిత్యం మనసును అశాంతిమయం చేస్తుంటే, వాటి నెదిరించాలనే తీవ్రమైన కాంక్ష రజనిని 'అపరిచిత అతిథి' అనే కథ రాసేలా ప్రేరేపించింది. ఆ మొదటి కథకు ప్రముఖ పత్రికలో ప్రథమ బహుమతి రావటం రజనీవాళ్ళ గ్రామంలో ఒక విచిత్రం. రజనికి ప్రపంచాన్ని గెలిచినంత సంబరం. ఆ సంతోషం కావాల్సినంత ధైర్యాన్నివ్వటంతో మరో కథ, మరో బహుమతి. ఇదంతా ఇరవై ఏళ్ళ లోపే.

కుటుంబాల్లో లైంగిక సంబంధాలు, గ్రామాల్లో వివిధ వర్ణాల, వర్గాల స్త్రీల మీద జరిగే దోపిడీ అణచివేతలు, అంతో ఇంతో చదువుకుని ఉద్యోగాలు చేసే స్త్రీల పైన మతం, శీలం, మాతృత్వం వంటి పడికట్టు రాళ్ళతో, మొలుస్తున్న రెక్కలను కత్తిరించాలని చూసే పురుష ఉద్యోగుల మనస్తత్వం, అన్నీ రజని కవితా వస్తువులయ్యాయి. రజని రాసిన "అబార్షన్ స్టేట్‌మెంట్" గురించి సాహిత్య లోకంలో చాలా చర్చలు జరిగాయి. అందులో ఉపయోగించిన " మీ మొహాల మీద ఉమ్మనీటితో ఉమ్మాలని ఉంది" అన్న అభివ్యక్తిని పలువురు విమర్శించారు. "ఆ కవితపై జరిగిన విస్తృతమైన చర్చ, రకరకాల దాడులు, ఆసమయంలో స్త్రీవాద రచయిత్రులను ఒకచోట చేర్చి, వారి మధ్య స్నేహభావాన్ని పెంచి, వారికి ధైర్యాన్నిచ్చి, ఒకరొక్కరుగా రాస్తున్న స్త్రీవాదులనొక ఉద్యమంలో భాగం చేసేందుకు "అస్మిత" ఏర్పాటు చేసిన సదస్సు, రచయిత్రిగా నేనొక స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరుచుకోవటానికి సహాయ పడింది" అంటారు రజని. ఆ దృక్పథంతో గ్రామీణ మధ్యతరగతి మనస్తత్వాల, జీవితాల నేపథ్యంలో కవిత్వమూ కథలూ రాశారు రజని.

"ఎర్రజాబిళ్ళ ఎరీనా" రజని మొదటి కవితా సంకలనం. ఆ సంకలనం మూడేళ్ళ కాల వ్యవధిలో (1996 – 98) ప్రచురించబడిన డెబ్భైఒక్క పద్య, వచన కావ్యాలతో పోటీపడి "కుమారి రచన సాహితీ పురస్కారాన్ని" పొందింది. "నూతలపాటి గంగాధరం సాహితీ పురస్కారాన్నీ", "తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాన్నీ" గెలుచుకుంది. రజని కవితలలో కొన్ని హిందీ, ఇంగ్లీషు, ఒరియా భాషలలోకి అనువదించబడ్డాయి.

1998 వ సంవత్సరంలో ప్రపంచ పుస్తక ప్రదర్శన వారి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ కవయిత్రుల సమ్మేళనంలో, ఒరిస్సాలో జరిగిన బహుభాషా యువకవుల సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొని, తెలుగు స్త్రీవాద కవిత్వంలోని పదునునీ, వస్తు విస్తృతినీ తెలిపే కవితలను వినిపించి, ఇతర భాషా కవులను విస్మయపరచటం తెలుగులో స్త్రీవాద కవిత్వపు విజయంగా భావిస్తున్నానంటారు రజని.

పూర్తి గ్రామీణ నేపథ్యంలోంచి రజని రాసిన "మామగారి కథలు" చాలా విలక్షణంగా ఉండి ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి.

కేవలం రచనకే పరిమితమై పోకుండా గ్రామీణ స్త్రీల అభివృద్ధి కోసం ఏదైనా చేయాలనే తపన తనకుందంటారు పాటిబండ్ల రజని.



"If only I had a pill to dry my heart as easily as it dries my milk".

Patibandla Rajani is a feminist poet who can capture agonies and anxieties of a modern woman in a couple of lines such as these:

Not a soul to share my
Rising sorrow or swelling joy
Mocking, laughing, sobbing, cheering myself
I am alone in this island
Lapped by waves of solitude.

Rajani was born and grew up in a small village Tiruvuru, which has no literary environment. Rajani, who turned to books to overcome that loneliness found that literature moulded her social consciousness. In an environment where the general belief was that books could spoil a girls' character, Rajani's reading was a secret pursuit. The ridicule of friends and family made her early writing also a secret activity. The growing oppression she faced from family and community troubled Rajani greatly and

Patibani Rajani
(1966)



strengthened her determination to fight it. Her story "Aparachita Athidhi" was born of that resolve. The story won the first prize in a leading magazine causing astonishment and wonder in her village. Rajani's excitement knew no bounds and she produced another story which fetched yet another prize and so on. All this before she was twenty.

Sexual relations within the family, the oppression and exploitation of women of different castes and classes in the village, the ideological use of religion, chastity and motherhood to clip the wings of the few women who had some education and a small job, the attitude of male employees are all the subject matter of Rajani's writing.

Rajani's poem "Abortion Statement" caused a turmoil in the Telugu literary world with its line,

"I want to spit in your faces
the waters from my womb"

The extensive discussion around that poem, the various attacks, the bringing together of feminist poets in a writers' conference organised by *Asmita*, building solidarity among them, bringing together isolated feminist writers into a movement helped Rajani clarify her perspective. It was with this perspective that Rajani wrote about the lives and feelings of rural middle class women. Rajani's first published collection of poems, **Erra Jabilla Arena**, won the "Kumari Rachana Sahiti Puraskar Award" competing with collections printed in prose and poetry writings over a three-year period from 1996 to 1998. She also received the "Nutalapati Gangadharam Literary Award" and the "Telugu University Literary Award" for her work.

Some of Rajani's poems have been translated into Hindi, English and Oriya. Rajani attended a national Kavi Sammelan in Orissa organised in connection with the World Book Fair. Reading out her poems and demonstrating the finesse and range of Telugu feminist poetry to other Indian poets is something Rajani is proud of.

Her series **Mamagari Kadhalu** set in a rural context has carved a niche for itself. Rajani would now like to move beyond writing into concrete work for the progress of rural women.


PURNIMA
RAU
(1967)

పూర్ణిమా రావు. ఆటల్లో రాణించి అగ్రశ్రేణి క్రీడాకారిణిగా ఎదగాలనే ఆశయంతో కృషిచేసే స్త్రీలు అరుదైన సమయంలో పూర్ణిమారావు క్రికెట్ ఆటలో ఎన్నో విజయాలు సాధించారు. "చిన్నప్పుడు మారేడ్‌పల్లిలో ఇరుగుపొరుగు పిల్లలతో టెన్నిస్‌బాల్‌తో క్రికెట్ ఆడేదాన్ని. కాలేజీలో చేరి ఆంధ్రప్రదేశ్ లీగు మ్యాచ్‌లకు మా కాలేజీ తరుపున ఆడేటపుడే ఆ ఆటమీద నాకు నిజమైన ఆసక్తి, సీరియెస్‌నెస్ ఏర్పడ్డాయి."అన్నారు పూర్ణిమ.

పూర్ణిమారావు హైదరాబాదులో జన్మించారు. తల్లి ప్రభావతి. తండ్రి సిహెచ్ జనార్ధనరావు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు సాహిత్యంలో ఎమ్.ఏ చేశారు. 1985లో లక్నోలో జరిగిన జాతీయ పోటీలో ఆంధ్రప్రదేశ్ పక్షాన ఆడి, జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన పోటీలో మొదటి సెంచరీ సాధించారు. నూటఐదు పరుగులతో ఔట్ కాకుండా అజేయంగా నిలబడిన పూర్ణిమ ఆనాటి నుంచీ క్రికెట్ ఆటలో స్థిరపడిపోయారు. 1987-89 సంవత్సరాలలో దక్షిణజోన్‌కు ప్రాతినిధ్యం వహించారు. రైల్వే ఉద్యోగంలో చేరిన కాలంలో (1990-96) ఆమె భారత రైల్వేలకు ప్రాతినిధ్యం వహించి క్రికెట్ ఆడారు. ఆ తర్వాత ఎయిర్ ఇండియాలో చేరి 1997 లో కలకత్తాలో జరిగిన జాతీయ పోటీలలో, ఐదారేళ్ళపాటు తన నేతృత్వంలో ఆడి, పదిసార్లు ఛాంపియన్ షిప్ సాధించిన భారతరైల్వే జట్టును ఓడించటంలో తానే ప్రధానపాత్ర వహించారు. 1989 నుంచీ తన కోచ్‌గా ఉన్న సంపత్‌కుమార్ శిక్షణ తన విజయాలకు కారణమంటారు పూర్ణిమ.

ఇంగ్లండ్‌లో జరిగిన ఐదవ ప్రపంచకప్ పోటీలలో ఆఫ్ స్పిన్నర్‌గా వెళ్ళి నూటపదకొండు పరుగులనూ, పదమూడు వికెట్లనూ సాధించారు. భారతీయ మహిళా క్రికెటర్లలో అత్యధిక వికెట్లు సాధించిన వారిలో పూర్ణిమారావు ఒకరు. 1994లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే క్రికెట్ పోటీలకు పూర్ణిమ భారత కెప్టెన్‌గా ఉన్నారు. ఆ పోటీలో భారతదేశం గెలిచింది. పూర్ణిమకు 'ఉమెన్ ఆఫ్ ది సిరీస్' అవార్డు వచ్చింది. 1995లో సెంటినరీ కప్ కోసం ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య న్యూజీలాండ్‌లో జరిగిన ముక్కోణపు పోటీలలో పూర్ణిమ ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గా ఉన్నారు. ఆ జట్టు కప్పును సాధించి భారతదేశానికి తీసుకొచ్చింది. విదేశీగడ్డ మీద భారతదేశం ఆస్ట్రేలియానూ, న్యూజీలాండ్‌నూ ఓడించటం, భారత మహిళా క్రికెట్ చరిత్రలో మొదటిసారి పూర్ణిమ సారథ్యంలోనే జరిగింది. 1995వ సంవత్సరంలోనే నవంబర్‌లో గౌహతీలో జరిగిన వన్డేలో పూర్ణిమ నేతృత్వంలో భారతజట్టు ఇంగ్లండ్‌ను ఓడించింది. రెండు దశాబ్దాల మహిళా క్రికెట్ చరిత్రలో ప్రపంచ విజేతలైన ఇంగ్లండ్‌ను భారత్ ఓడించటం కూడా మొదటిసారిగా పూర్ణిమ నాయకత్వంలోని జట్టే సాధించింది. ఇంగ్లండ్‌లో కౌంటీ సీజన్‌లో (1996లో మిడిలెసెక్స్) ఆడిన మహిళా క్రికెటర్ కూడా పూర్ణిమారావే. 1995లో చెన్నయ్‌లో జరిగిన వన్డేమ్యాచ్‌లో ఆమె స్టెల్లార్‌గా వ్యవహరించారు. జాతీయ క్రికెట్‌లో ఆడిన ప్రతిసారీ బెస్ట్ ఆల్‌రౌండర్‌గానో, బెస్ట్ బ్యాట్స్‌మన్‌గానో, బౌలర్‌గానో అవార్డులు సాధించటం పూర్ణిమకు పరిపాటి అయింది. భారతీయ క్రీడారంగంలో ఈమె అనితరసాధ్యమైన విజయాలు చవిచూశారు. సాధారణంగా క్రీడాకారులు ఏదో ఒక ఆటలోనే అంతర్జాతీయ ప్రమాణాలు సాధిస్తారు. పూర్ణిమ క్రికెట్‌తో పాటు సాఫ్ట్‌బాల్‌లో కూడా మొదటిశ్రేణి క్రీడాకారిణిగా ఉన్నారు. 1991లో జకార్తాలో జరిగిన ఐదవ ఆసియన్ సాఫ్ట్‌బాల్ పోటీలలో భారతజట్టుకు నేతృత్వం వహించారు.

1993లో స్క్వాడ్రన్ లీడర్ డబ్ల్యు.వి.ఎన్. రావుతో పూర్ణిమ వివాహం జరిగింది. 1995లో దురదృష్టవశాత్తూ ఆయన మరణించారు. ఆ వ్యక్తిగత విషాదాన్ని అధిగమించి ఆ సంవత్సరంలోనే ఆమె అనూహ్యమైన విజయాలను సాధించారు. ఆమె ధైర్యానికీ వ్యక్తిత్వానికీ పట్టుదలకూ జరిగిన ఆ పరీక్షలో ఆమె నెగ్గారు. ఆంధ్రప్రదేశ్‌కూ శ్రీలంకకూ మధ్య జరిగిన ఫ్రెండ్లీ వన్డే పోటీలలో పాల్గొని అన్ని ఆటలూ గెల్చి సిరీస్ సాధించారు. ఆరవ ప్రపంచ కప్ పోటీలలో (1997) అత్యధిక వికెట్లు తీసుకుని బెస్ట్ బౌలర్‌గా ప్రశంసలు పొందారు. దక్షిణాఫ్రికాతో ఆడినపుడు 'ఉమెన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎన్నికయ్యారు. 1997లో ఆమె కోచ్ మరణం ఆమె జీవితంలో మరో విషాద సంఘటన. అన్ని ప్రతికూల సంఘటనలకూ ఎదురునిల్చి తన రంగంలో మొదటి వ్యక్తిగా నిలబడ్డ పూర్ణిమ నుండి క్రీడారంగంలోని మహిళలు నేర్చుకోవలసింది ఎంతైనా ఉంది.

Purnima Rau. At a time when it is still rare to find women who train seriously to excel in sport and to reach the level of top class sportswomen, Purnima Rau's achievement in the exclusively male field of cricket is exceptional.

As a child in Marredpalli she used to play cricket with a tennis bat and gradually when she represented her college in league matches her interest and seriousness about cricket grew. The eldest of four children, Purnima was born to Prabhavathi and C. H. Janardhan Rao in Hyderabad. Studying in St. Ann's convent, Kasturba college and finally in the Osmania University, Purnima acquired the Masters Degree in English Literature.

Her debut in the Nationals at Lucknow with the distinction of scoring a century not out against Jammu & Kashmir ensured her place in cricket. Purnima then represented the South Zone from 1987 to1989. She represented the Indian Railways from 1990 to 1996, joined Air India and led them to victory in 1997. Purnima ascribes her skill to the efforts of her coach M. G. Sampath Kumar.

She emerged as an off spinner in the Fifth World Cup held in England in 1993 taking 13 wickets for 111 runs, achieving the second highest number of wickets for India. Purnima Rau was captain for the series of One-Day matches against Australia. India won the series and Purnima was declared "Woman of the Series". Another significant achievement was leading the Indian Team to victory for the centenary cup in the triangular series with Australia and New Zealand.

For the first time in the history of women's cricket India had beaten Australia and New Zealand on foreign soil. Again she led India to beat England in the One-Day match at Guwahati. Purnima Rao has played in the county season and is the first woman from India to do so. She played brilliantly in the one day match at Chennai in December, and won awards in every tournament in National Cricket, either as best batswoman, best all rounder or best bowler. She also led India in the Fifth Asian Softball Championship held at Jakarta in 1991.

She was married to Squadron leader WVN Rau in 1993, who died in 1995. Overcoming this personal tragedy Purnima Rau went on to achieve more successes. Winning the friendly One-Day series against Sri Lanka she went on to be acclaimed the best bowler in the Sixth World Cup. Declared "Woman of the Match" in the match against South Africa, Purnima Rau is a fighter who has risen above personal difficulties providing example for other young women to follow.


KARNAM
MALLESWAR
(1975)

కరణం మల్లీశ్వరి. కొత్త సహస్రాబ్దంలోకీ, శతాబ్దంలోకీ అడుగుపెడుతూనే కరణం మల్లీశ్వరి భారత స్త్రీల గుండెల నిండా కొత్త ఆశలనూ, విశ్వాసాలనూ నింపారు. కొండంత ఆత్మగౌరవాన్ని రెండు చేతులా ఎత్తి కోట్లాది భారతదేశ స్త్రీలకు పదిలంగా అందించారు.

మల్లీశ్వరి కడపజిల్లా నందబారు తాలూకాలో ఎర్రముక్కల గ్రామంలో పుట్టినా ఆమె స్వంత ఊరు చిత్తూరు జిల్లాలోని కట్టకిందిపల్లి. ఐతే మల్లీశ్వరి పెరిగి బరువులెత్తటం మొదలుపెట్టింది మాత్రం శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలసలో. తోటి పిల్లలు పుస్తకాల బరువే మోయలేమనుకునే పన్నెండేళ్ళ పసివయసులో మల్లీశ్వరి బరువులెత్తటమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు. అమ్మ శ్యామలమ్మ మల్లీశ్వరిని విజయాలు సాధించమని వెన్నుతట్టింది. రైల్వే పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తండ్రి మనోహర్ ఫుట్‌బాల్ ఆటగాడు. ఊసవానిపేటలో కోచ్ గురివినాయుడు, అక్క నరసమ్మ ఆమెకెంతో ప్రోత్సాహాన్నిచ్చారు. సంవత్సరం తిరగకుండా పదమూడేళ్ళ వయసులో విజయనగరంలో జరిగిన 4వ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో (1988) మల్లీశ్వరి తొలి విజయాన్ని చవి చూశారు.

వెయిట్ లిఫ్టింగ్ శిక్షణలో ప్రసిద్ధుడైన కోచ్ అప్పన్న వద్ద శిష్యరికం చేసి 1990లో తమిళనాడులో జరిగిన ఐదవ జాతీయ వెయిట్ లిఫ్టింగ్ (జూనియర్) పోటీలలో కాంస్య పతకాన్ని సాధించారు. ఆనాటి నుంచీ ఇప్పటి ఒలింపిక్స్ కాంస్యపతకం వరకూ ఆమె ఎన్ని పోటీలలోనో పాల్గొని విజయవిహారం చేశారు. చైనాలో (1990) జరిగిన మహిళా వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొనటంతో అంతర్జాతీయ విజయాలు మొదలయ్యాయి. ఇండొనేషియాలో (1991) జరిగిన ఆసియా మహిళల వెయిట్ లిఫ్టింగ్‌లో నాలుగవ స్థానంలో ఉన్నారు. అదే సంవత్సరం రాజస్తాన్‌లో జరిగిన జాతీయ జూనియర్ పోటీలలో స్వర్ణపతకాన్ని సాధించారు. జర్మనీలో జరిగిన పోటీలో ఐదవస్థానంలో నిలిచారు. థాయ్‌లాండ్‌లో (1992) జరిగిన 5వ ఆసియా మహిళా జూనియర్ వెయిట్ లిఫ్టింగ్‌లో రజిత పతకాన్ని సాధించి, ప్రపంచ పతకాల సాధనలో మొదటి అడుగువేశారు. బల్గేరియాలో జరిగిన పోటీలో మళ్ళీ ఐదవస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏలూరులో (1993) జరిగిన జాతీయ పోటీలలో జూనియర్ సీనియర్ విభాగాలు రెండింటిలో పాల్గొని స్వర్ణపతకాలు సాధించారు. చైనాలో జరిగిన ఆసియన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో, ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలలో కాంస్య పతకాలు సాధించారు.

1994 వ సంవత్సరంలో టర్కీలో జరిగిన ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్‌లో 54 కిలోల తరగతిలో, ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణపతకాన్ని సాధించారు. మల్లీశ్వరి పేరిట 'క్లీన్ అండ్ జర్క్' లో 110 కిలోల ప్రపంచ రికార్డు నమోదయింది. ఆ సంవత్సరమే హీరోషిమాలో జరిగిన ఆసియా క్రీడల్లో రజితపతకం సాధించారు. ఈ ఘనవిజయాలకు గానూ భారతప్రభుత్వం మల్లీశ్వరిని అర్జున్ అవార్డుతో (1994) సత్కరించింది. 1995 వ సంవత్సరంలో మల్లీశ్వరి మరొక ప్రపంచ రికార్డు స్థాపించారు. ఆ సంవత్సరం చైనాలో జరిగిన ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్‌లో 54 కిలోల టైటిల్‌తో పాటు క్లీన్ అండ్ జర్క్‌లో లాంగ్ యాపింగ్ అనే చైనాదేశపు ఛాంపియన్ పేరుమీద ఉన్న 112.5 కిలోల రికార్డును తుడిచిపెట్టి, 113 కిలోల బరువునెత్తి కొత్త రికార్డు నెలకొల్పారు.

ఆ తర్వాత సంవత్సరంపాటు పోటీలకు దూరంగా ఉండి 1997లో ఆసియా వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణాన్ని సాధించారు. 1998లో బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా క్రీడోత్సవాల్లో రజిత పతకాన్ని సాధించారు. ఆ పోటీలలో అది భారతదేశానికి తొలి పతకమయింది. ఒసాకాలో జరిగిన ఆసియా వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. 2000 సంవత్సరంలో ఏథెన్స్‌లో జరిగిన ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్‌లో 230 కిలోల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ అనే ప్రశంసా పత్రంతో నాలుగవ స్థానంలో నిలబడ్డారు.

2000 సంవత్సరం సెప్టెంబరు19వ తేదీని భారతదేశం మర్చిపోలేని రోజుగా చేసి మల్లీశ్వరి సిడ్నిలో ఒలింపిక్స్ పోటీలలో కాంస్య పతకాన్ని సాధించారు. స్త్రీలను వెన్నంటి వచ్చే విమర్శలు, చిన్న చూపు, నిర్లక్ష్యం వాటినేమాత్రం లెక్కచేయకుండా తన లక్ష్య సాధనలో ముందుకు వెళ్ళారు. ఒలింపిక్స్ పతకం అందుకున్న తొలి భారతీయ మహిళగా భారతదేశ చరిత్రలో తనపేరునూ, ఆంధ్రప్రదేశ్ పేరునూ శాశ్వతంగా నిలబెట్టారు.

Karnam Malleswari. Entering the new millennium, Karnam Malleswari has filled the hearts of Indian women with new hopes and aspirations. Heaving a mountain of glory with bare hands she has gladdened the hearts of her people.

A native of Katlakindipalli of Chittoor district, Malleswari was born in a village called Erramukkala in Nandaluru Taluk of Cuddapah district. She grew up and took to weight lifting in Amudalavalasa in Srikakulam district. When her friends were struggling under the weight of their school-books, twelve year old Malleswari decided that weight lifting was her goal. Her mother encouraged and supported her endeavour. Her father Manohar, a constable in the Railway Police, was a football player. Her coach Gurivinayudu and sister Narasamma were a source of constant encouragement. Before the year was out Malleswari, barely thirteen tasted her first victory in the Fourth State-level Weight Lifting Competition in 1988.

She then trained under the famous coach Appanna and won the Bronze medal in the National Weight Lifting Competition held in Tamil Nadu in 1990. From that moment till her winning the Olympic Bronze, Malleswari has moved from peak to peak. She entered the international arena in 1990 by competing in the women's weight lifting competition in China and stood fourth in the Asian Women's Weight Lifting Competition held in Indonesia in 1991. Malleswari won the gold medal in the National Weight Lifting Competition held in Rajasthan in the same year and stood fifth in the competitions held in Germany, and the Silver medal in the Fifth Asian Women's Weight Lifting event held in Thailand in 1992.

With this she took a step towards winning medals in the international arena. She stood fifth in the competition held in Bulgaria. In both the junior and senior national events held in Eluru in 1993 she won gold medals, and bronze medals in the Asian Championship held in China and the World Championship held in Australia.

In 1994 she won the Gold Medal in the World Weight Lifting Competition in 54 kilogram class. Malleswari had the world record for Clear and Jerk, lifting 110 kilos. She won the Silver Medal at the Hiroshima Asian Games the same year. The Indian government honoured Malleswari with the "Arjuna Award" for these achievements. She set a New World record by lifting 113 kilos in the Clear and Jerk in China that year breaking the record of Lang Yaping. For a year she stayed away from competitions and won the gold medal in the Asian Weight Lifting event in 1997. She then won a Silver medal in Bangkok during the Asian Games, the only medal won by India in that event. She won a bronze medal at Tokyo and stood a meritorious fourth, lifting 230 kilo at Athens.

In September 2000 Malleswari won the Bronze Medal in the Sydney Olympics. Ignoring the criticism, neglect and discrimination that follows women in every field, Malleswari forged ahead to achieve her goals. By becoming the first Indian woman to win an Olympic Medal, she has carved a permanent place in history for herself and for Andhra Pradesh.

Koneru Humpy (1987)



కోనేరు హంపి. చదరంగంలో ప్రపంచ ప్రసిద్ధులుగా పేరుపడ్డ గారీ కాస్పరోవ్, జడిత్ పోల్గార్‌ల సరసన నిలబడగల సత్తా వున్న బాలికగా అందరి ఆశలకూ కేంద్రమైన హంపి వయసు కేవలం పదమూడేళ్ళే. హంపి కృష్ణాజిల్లా గుడివాడలో జన్మించింది. లక్కపిడతలతో ఆడుకోవాల్సిన వయసులో హంపి చదరంగం బల్లమీదున్న ఏనుగులు, గుర్రాలు, రాజులు, మంత్రులతో ఎత్తులూ, పై ఎత్తులూ వేసే ఆటలో అక్షరాభ్యాసం చేసింది. ఆ చిన్నారిలో ఆ ఆసక్తి రేకెత్తించిన తండ్రి కోనేరు అశోక్ కూడా చదరంగంలో జాతీయ స్థాయికి చేరుకున్న ఆటగాడు.

పదేళ్ళ వయసులో (1997) జాతీయ "ఎ" ఛెస్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత పొందిన చిన్నారి బాలికగా రికార్డు నెలకొల్పింది. ఆ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో తాను ఆడిన అన్నిసార్లూ విజయాన్ని చవిచూసింది. పదేళ్ళలోపు బాలికలు పోటీపడే ప్రపంచ చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలు ఫ్రాన్స్‌లో జరిగినపుడు (1997) హంపి మొదటిసారి ప్రపంచ విజేతగా నిలిచింది. ఆ తర్వాతి సంవత్సరం స్పెయిన్‌లో (1998) 12 సంవత్సరాల లోపు వయసున్న బాలికలకు జరిగిన పోటీలలో కూడా హంపి ప్రపంచ ఛాంపియన్‌గా గెలిచి అందరి ప్రశంసలనూ పొందింది. ఆ మరుసటి సంవత్సరం అదే పోటీలో రెండవస్థానాన్ని సంపాదించుకుంది. జైపూర్‌లో జరిగిన (1999) ఆసియా జూనియర్ చదరంగపు పోటీలలో ఛాంపియన్ షిప్‌ను సాధించింది. లండన్‌లో జరిగిన (2000) బ్రిటీష్ లేడీస్ ఛెస్ ఛాంపియన్ షిప్‌ను సాధించిన అతి చిన్నవయసు బాలికగా రికార్డు స్థాపించింది హంపి. ఇంతకు ముందు ఈ ఛాంపియన్‌షిప్‌ను సహేరీ బారువా అనే ఆమె మాత్రమే గెలిచింది. ఇప్పుడు హంపి ఈ చిన్న వయసులో ఆ ఛాంపియన్‌షిప్ సాధించిన రెండవ భారతీయురాలిగా విజయ పతాకం ఎగరవేసింది. మెక్‌డొనాల్డ్ కార్పొరేషన్, వాల్ట్‌డిస్నీ సంస్థలు యునెస్కో సహకారంతో ఇస్తున్న 'మిలీనియం డ్రీమర్స్ అవార్డు'ను పొందిన హంపి తన వయసు బాలికలకు కొత్త కలలను, ఆశలనూ కల్పించి మార్గదర్శకురాలయింది. 12 సంవత్సరాల వయస్సులో 'ఇంటర్నేషనల్ విమెన్స్ మాస్టర్' (ఐ డబ్ల్యు ఎం) హోదాను పొందటం సామాన్యమైన విషయం కాదు. 2000 సంవత్సరంలో జరిగిన ఆసియా జూనియర్ ఛెస్‌లో కూడా హంపి తన ప్రతిభను, ఏకాగ్రతనూ, పట్టుదలనూ నిరూపించుకుని విజయం సాధించింది. 2000 సంవత్సరంలో స్పెయిన్‌లో జరిగిన ప్రపంచ జూనియర్ ఛెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో గెలవటంతో మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా హ్యాట్రిక్ సాధించిన ఘనత హంపీని వరించింది.

హంపి సాధించిన విజయాల వెనుక ఆమె కృషి ఎంతో ఉంది. రోజుకు ఏడెనిమిది గంటలు కదలకుండా చదరంగం బల్లముందు కూర్చోగల శక్తి హంపి ఆరేడేళ్ళ వయసులోనే సాధించింది. చదరంగంలో "పొజిషనల్ ప్లే" ఆడటంద్వారా ఎక్కువ సేపు ఆడగలగటం, చదరంగం బల్లమీదనే దృష్టిని కేంద్రీకరించే సాధన చేయటం, ఈ రెండు లక్షణాల వల్లా ఆమె చదరంగంలో విశ్వవిజేతగా నిలబడ గలుగుతుందని చదరంగ ప్రముఖుల అభిప్రాయం. హంపి ప్రస్తుతం గుంటూరులోని చలపతి రెసిడెన్షియల్ స్కూలులో ఎనిమిదవ తరగతి చదువుతోంది.

Koneru Humpy. At an age when most children played with toys, Humpy began to learn her alphabet with knights, rooks and bishops, moves and counter moves. A mere thirteen year old standing on par with World Chess Champions like Gary Kasparov and Judith Polgar, the hopes of a nation converge on Koneru Humpy. Born in Gudivada in Krishna District, her father Koneru Ashok who was responsible for her interest in chess is also a chess player at the national level.

Ten-year old Humpy set a record by qualifying for the National A Level Chess Championship in 1997. That year she won every match she played at the state or national level. At the World Chess Championship held in France in 1997 Humpy won the championship in the Under Ten age group. In 1998 she won the Under Twelve World Championship held at Spain earning a lot of admiration. The next year she stood second in the same competition. She won the championship at the Asian Junior Chess Championship held at Jaipur, and the British Ladies Chess Championship at London and set a record as the youngest to win it. Before that Saheli Barua was the only Indian woman to win it. So Humpy had the credit of being the second Indian woman to win this Championship. Winning the "Millennium Dreamer's Award" given by Macdonald Corporation and Walt Disney along with UNESCO, Humpy opened up new avenues of hopes and aspirations for girls of her age. It was no ordinary achievement for Humpy to become International Women's Master at the age of twelve. Winning the Asian Junior Chess in 2000 was a demonstration of Humpy's talent, determination and concentration. Humpy's hopes and the hopes of her countless fans were fulfilled with her winning the World Junior Chess Championship held at Spain. In winning the World Championship thrice Humpy has created a record.

Humpy's victories are backed up by an enormous amount of work. Humpy has developed the capacity to sit before a chessboard for six or seven hours in silence. Her practice at positional play has increased her concentration and her stamina and brought her world championships according to chess experts. Currently, Humpy is studying in the eighth class in the Guntur Residential School and has many miles to go.



VOLGA
(1950)

ఓల్గా. 80వ దశాబ్దంలో తెలుగు సాహిత్యంలో స్త్రీవాద భావాలనూ, సిద్ధాంతాలను ప్రవేశపెట్టిన రచయిత్రి ఓల్గా. స్త్రీవాద సిద్ధాంతాన్ని తెలుగులో పరిచయం చేసి ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణాన్ని ప్రభావితం చేసిన ఓల్గా గుంటూరులో జన్మించారు. గుంటూరులోని సెయింట్ జోసఫ్స్ స్కూలులోనూ, ఆంధ్రక్రైస్తవ కళాశాలలోనూ చదివిన ఓల్గా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి తెలుగు సాహిత్యంలో ఎమ్.ఏ చేశారు. పదకొండు సంవత్సరాలు తెలుగు లెక్చరర్‌గా తెనాలి వియస్ఆర్ కళాశాలలో చేశారు.

తండ్రి పోపూరి వెంకట సుబ్బారావు కమ్యూనిస్టు పార్టీలో పనిచేయటంతో చిన్నతనంలోనే ఆ సాహిత్యం, పత్రికలు చదివే అవకాశం కలిగింది. హైస్కూల్లో చదివే రోజులలో జరిగిన విశాఖ ఉక్కు ఉద్యమం నుంచీ ఎన్నో ప్రజా ఉద్యమాలలో పనిచేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్‌లో పనిచేస్తూ నక్సల్బరీ రాజకీయాలలో ఆసక్తి పెంచుకున్నారు. విప్లవ రచయితల సంఘం లో సభ్యులుగా చేరి నాలుగేళ్ళు పనిచేశారు. 70వ దశాబ్దపు తొలి సంవత్సరాలలో శ్రీకాకుళోద్యమం వల్ల పెరిగిన ప్రభుత్వ నిర్భంధాన్ని వ్యతిరేకిస్తూ పౌరహక్కుల ఉద్యమంలో భాగమయ్యారు. జనసాహితీ సాంస్కృతిక సంస్థ కార్యవర్గ సభ్యులుగా కొంతకాలం పనిచేశారు. విప్లవ రాజకీయ పార్టీలలోనూ తప్పని పిత్రుస్వామిక ధోరణులకు వ్యతిరేకంగా విమర్శపెట్టి ఆ రాజకీయాల నుండి ఫెమినిస్టు రాజకీయాలలోకి వచ్చారు.

ఓల్గా రాసిన **'స్వేచ్ఛ'** నవల **'భూమిపుత్రిక'** అనువాద నవల, 'కుటుంబవ్యవస్థ – మార్క్సిజం' అనే రాజకీయ విశ్లేషణ విప్లవ శ్రేణుల్లో ఎంతో చర్చను రేకెత్తించాయి. చతుర నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన 'స్వేచ్ఛ' నవల గురించి ఆంధ్రదేశమంతటా జరిగిన చర్చలు తెలుగు సాహిత్యంలో స్త్రీవాద భావాల ప్రచారానికి దోహదం చేశాయి. హైదరాబాదులో రెండేళ్ళపాటు 'ఫెమినిస్టు స్టడీ సర్కిల్' నిర్వహించిన ఓల్గా తెలుగులో మొదటి స్త్రీవాద సిద్ధాంత గ్రంథం **'మాకు గోడలు లేవు'** కి సంపాదకురాలు. అలెగ్జాండ్రా కొల్లంటాయ్ రాసిన **"మూడు తరాలు"** నవలికను తెలుగులోకి అనువదించి స్త్రీ పురుష సంబంధాల గురించి కొత్త చర్చను లేవదీశారు. ఓల్గా కథా సంకలనం **"రాజకీయ కథలు"** స్త్రీల శరీరాల మీద తరతరాలుగా జరుగుతున్న అణచివేతను విప్పి చెబుతాయి. తెలుగులో స్త్రీవాద కథలు విరివిగా రావటానికి 'రాజకీయ కథలు' ప్రేరణగా నిలిచాయి. యుద్ధంలో స్త్రీలకేం జరుగుతుందనే విషయం గురించి ఓల్గా రాసిన 'యుద్ధము–శాంతి' అనే కూచిపూడి నృత్యరూపకం, అస్మిత నిర్వహణలో ఆంధ్రదేశమంతా ప్రదర్శించబడింది.

1991లో ఏర్పడిన అస్మిత, రిసోర్స్ సెంటర్ పర్ విమెన్, వ్యవస్థాపక సభ్యులలో ఓల్గా ఒకరు. ప్రస్తుతం కార్యదర్శి. స్త్రీవాద కవిత్వంపై దాడి జరిగిన సందర్భంగా అస్మిత నుంచి రచయిత్రుల కోసం వర్క్‌షాపు నిర్వహించారు. **'నీలిమేఘాలు'** స్త్రీవాద కవితా సంకలనానికి ఓల్గా సంపాదకులు. చలం శతజయంతిని సంవత్సరంపాటు ఆంధ్ర దేశమంతా జరపటంలో భాగమై "నూరేళ్ళ చలం" పుస్తకానికి సంపాదకులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీవాద రాజకీయాలు కార్యాచరణల గురించి వచ్చిన **"సరిహద్దులు లేని సంధ్యలు"** అనే పుస్తకానికి సహసంపాదకులుగా ఉన్నారు. 1992–93 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు చేసిన సారా వ్యతిరేక పోరాటాన్ని అధ్యయనం చేశారు. **'సారాంశం'** అనే పుస్తకానికి సహ రచయితగా ఉన్నారు.

సినిమా మీడియం పట్ల ఉన్న ఆసక్తితో ఉషాకిరణ్ మూవీస్ కథా విభాగానికి పర్యవేక్షకులుగా పనిచేసి కొన్ని చిత్రాలకు కథలు సమకూర్చారు. 'భద్రం కొడుకో' సినీ నిర్మాతలలో ఒకరై ఆచిత్రానికి పాటలు రాశారు. నేషనల్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు నిర్మించిన 'తోడు' చిత్రానికి కథ, మాటలు రాసి సహదర్శకులుగా పని చేశారు. ఆ చిత్ర కథకు ఉత్తమ రచయిత్రిగా రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డు అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ చిత్రోత్సవాలలో పాల్గొని బహుమతులు, ప్రశంసలూ పొందిన "పాతనగరంలో పసివాడు" బాలల చిత్రానికి కథ, మాటలు సమకూర్చి, సహ దర్శకురాలిగా ఉన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని పొందారు. 1997లో సాంస్కృతిక స్నేహ సహకారాల కోసం భారతదేశం నుంచి చైనా వెళ్ళిన ఐదుగురు రచయితలలో ఓల్గా ఒకరు.

ఆమె ఇతర రచనలు **"సహజ"**, **"మానవి"**, **"కన్నీటి కెరటాల వెన్నెల"**, **"ఆకాశంలో సగం"**, **"గులాబీలు"** (నవలలు) **"ప్రయోగం"** (కథా సంకలనం) 'సాంస్కృతిక విప్లవం – మావో', 'సామాన్యుల సాహసం', 'పుట్టని బిడ్డకు తల్లి ఉత్తరం', 'మిస్సింగ్', 'ఉరికొయ్య అంచున', 'నేనూ.. సావిత్రీబాయ్'ని (అనువాదాలు). ఇవేగాక అనేక కవితలూ, ఆంధ్రజ్యోతిలో 'ఫెమినిజాలు' పేరుతో కాలం రాశారు. ప్రస్తుతం 'విజయ విహారం'లో 'ఓల్గాకాలం' పేరుతో ఓకాలం రాస్తున్నారు.

Volga. As a writer who has introduced a feminist perspective into the literary political discourse of Andhra Pradesh, Volga is one of the most significant figures in Telugu Literature today. Her novels opened the floodgates for a host of women writers to articulate the doubts and confusions they experienced as women. Her novel **Sveccha** which sold over fifty thousand copies marks a watershed in women's writing in Telugu and is now being published in all Indian languages by the National Book Trust of India.

Lalitha Kumari's father, Popuri Venkata Subba Rao, was active in the Communist Party and this paved the way for her interest and entry into left politics. Born in Guntur and studying at the Andhra Christian College, Volga took a Master's degree in Telugu literature from the Andhra University. Joining the Student's Federation of India she was drawn to the politics of the Naxalbari Movement. She became a member of Revolutionary Writers Association and worked for it for four years. As state repression grew with the Srikakulam movement she joined the Civil Liberties Movement in the early seventies. Working with *Jana Sahiti* the cultural organisation, she criticised the patriarchal attitudes in revolutionary parties and moved out to feminist politics. Her essay on "The Institution of the Family and Marxism" and her translation of **Daughter of the Earth and Three Generations**, raised heated discussions in revolutionary circles. Sveccha was instrumental in bringing feminist thought into Telugu literature. Volga organised the *Feminist Study Circle* in Hyderabad for two years and edited the first volume in feminist philosophy in Telugu – **Maku Godalu Levu**. Her anthology of stories titled **Rajakiya Kathalu** which looks at the oppression and control on a woman's body, has paved the way for more feminist stories in Telugu.

Presently Secretary and a founder member of *Asmita Resource Centre for Women*, Volga has edited the anthology of poems **Neeli Meghalu**. She has co-edited a volume **Sarihaddulu Leni Sandhyalu** which deals with feminist political praxis in Andhra Pradesh and co-authored the book **Saramsam** which documents the anti arrack struggle. Her interest in cinema led her to work for Usha Kiran Movies. She has written the story, script and codirected the film "Thodu" produced by the NFDC and received the Nandi Award for the Best Writer for the film. She has also written the story, script and codirected the children's film "Patha Nagaram lo Pasivadu" which has won prizes and acclaim at national and international film festivals. She received the Best Writer Award from the Potti Sriramulu Telugu University in 1999, and visited China as part of an Official Cultural Delegation. Her novels include **Manavi, Sahaja, Kanneeti Keratala Vennela, Akasham lo Sagam and Gulabilu. Prayogam** is an anthology of short stories. She has translated several important texts into Telugu. She wrote the lyrics for **War and Peace**, a Kuchipudi Dance Ballet on the effect of war on women produced by Asmita and staged all over Andhra Pradesh.

VASANTH KANNABIRAN
(1939)



వసంత కన్నబిరాన్ ఆంధ్రప్రదేశ్‌లోని ఫెమినిస్టు రచయితలలో, ఉపన్యాసకులలో వసంత కన్నబిరాన్ ప్రముఖులు. ప్రాథమికంగా టీచర్ అయిన వసంత బోధన మీద తనకున్న ఇష్టాన్ని, గ్రామీణ స్త్రీలకూ, అభివృద్ధి రంగంలో పనిచేసే కార్యకర్తలకూ శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంచటానికి వినియోగించారు. సంక్లిష్టమైన భావజాలాన్ని, సైద్ధాంతికమైన స్పష్టతతో, రోజువారీ జీవిత ఉదాహరణలతో చెప్పగలిగిన వసంత శక్తి సామర్ధ్యాలను పలువురు ప్రశంసిస్తారు. వారం వారం "ఆంధ్రజ్యోతి" "వార్త" దినపత్రికలలో "కఠోర షడ్జమాలు" "తీవ్ర మధ్యమం" అనే శీర్షికల క్రింద తాను రాసిన వ్యాసాలతో ఆమె తెలుగు పాఠకులకు ఫెమినిస్టు రాజకీయాలను పరిచయం చేశారు. ఆ వ్యాసాలను పాఠకులు ఎంతో ఆసక్తితో చదివారు. ఈ వ్యాసాలు వర్తమాన విషయాలను ఫెమినిస్టు దృక్పథంతో వ్యాఖ్యానించి సాంఘిక సంబంధాలలోని జండర్ కోణాలను సామాన్య పాఠకులు మరింత లోతుగా అర్థం చేసుకునేందుకు దోహదం చేశాయి.

సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లిలో జన్మించిన వసంత కీస్ హైస్కూల్‌లో చదివి మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో ఎమ్.ఏ చేశారు. "మార్క్సిజం-సాహిత్యం" అనే అంశం మీద సిఫిల్‌లో మాస్టర్ ఆఫ్ లిటరేచర్ చేశారు. మొదటి తరపు కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన వసంత అక్కడే ప్రశ్నించటమూ, ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా నిలబడటమూ నేర్చుకున్నారు. సాధారణ విద్యార్థిగా ఉండి, పుస్తకాలు విపరీతంగా చదివే వసంత, రెడ్డి మహిళా కళాశాలలో 1985వ సంవత్సరం వరకూ లెక్చరర్‌గా పనిచేశారు. సాధారణంగా కాలేజీ టీచర్ల జీవితాలలో ఉండే రాజకీయ విముఖత, సాంఘిక నిరాసక్తతల పట్ల అసంతృప్తితో ఆమె ఆ వృత్తిని వదిలేశారు. 1980వ దశాబ్దంలో స్త్రీశక్తి సంఘటనలో పనిచేయటం ఆమె జీవితాన్ని మౌలికంగా మార్చి వేసింది. వసంత తెలంగాణా అఫిలియేటెడ్ కాలేజీ టీచర్ల యూనియన్‌కి ప్రెసిడెంట్‌గా పనిచేసి అనేక ఆందోళనలు ప్రత్యక్ష కార్యాచరణ చేసి టీచర్లకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చటమేగాక వాళ్ళకొక గౌరవాన్నీ, గుర్తింపునీ తెచ్చారు. హైదరాబాద్ ఏక్తా వ్యవస్థాపక సభ్యులలో ఒకరిగా మత సామరస్యం, శాంతీ సాధించేందుకు పనిచేశారు. అన్వేషి రిసెర్చి సెంటర్ ఫర్ విమెన్స్ వ్యవస్థాపక సభ్యులలో వసంత ఒకరు. తర్వాత ఆమె అభివృద్ధి రంగంలో పనిచేయాలని నిశ్చయించుకున్నారు.

ససెక్స్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్‌లో, మెన్ విమెన్ అండ్ డెవలప్‌మెంట్ కోర్సుకు 1989లో ఆమె ట్యూటర్‌గా పనిచేశారు. తన ఫెమినిస్టు కార్యాచరణవల్లనే ఆమె అభివృద్ధి రంగంలోకి వెళ్ళగలిగారు. గత దశాబ్దంలో దక్షిణాసియాలో జండర్ అండ్ డెవలప్‌మెంట్ రంగంలోని అతికొద్ది మంది నిపుణులలో వసంత ఒకరు. కేంద్ర ప్రభుత్వం, బైలేటరల్, మల్టీలేటరల్ ఏజన్సీలు పాలసీలు రూపొందించటానికీ, బాగోగులు అంచనా వేయటానికీ వసంతను కన్సల్టెంట్‌గా ఆహ్వానిస్తాయి. జండర్ ట్రైనింగ్ గురించీ, మానవహక్కులు, బీదరికం గురించీ శిక్షణ కోసం పుస్తకాలు రాశారు. ప్రస్తుతం ఏసియన్ సౌత్ పసిఫిక్ బ్యూరో ఆఫ్ ఎడల్ట్ ఎడ్యుకేషన్ సంస్థలో మహిళా కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా ఉన్నారు. నేషనల్ అలయెన్స్ ఆఫ్ విమెన్ ఆంధ్రప్రదేశ్ శాఖకు బాధ్యురాలిగా ఉన్నారు. జండర్ అండ్ డెవలప్‌మెంట్ రంగంలో వసంత చేసిన కృషికి ప్రాంతీయమైన, జాతీయమైన గుర్తింపు ఉంది. అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరిగా ఉండి స్త్రీల ఉద్యమంలో రెండవ శ్రేణి నాయకత్వాన్ని తయారుచేసేందుకు కృషి చేస్తున్నారు. కల్పనతో కలిసి జండర్‌కున్న రాజకీయ కోణాల గురించి ఎన్నో రచనలు చేశారు. "సరిహద్దులు లేని సంధ్యలు" "సారాంశం" పుస్తకాలకు సహ రచయితగా, సహ సంపాదకురాలిగా ఉన్నారు. వసంత కవిత్వం రాస్తారు. ఇంగ్లీషులోకి అనువాదం చేస్తారు. రకరకాల రుచులను ఇష్టపడే వసంతకు వంట చేయటం ఇష్టం.

Vasanth Kannabiran figures prominently among the popular feminist writers and speakers in Andhra Pradesh today. Primarily a teacher, Vasanth has carried her experience and love of teaching into the task of training and building capacity among development workers and grassroots women. Admired for her conceptual clarity and capacity to translate complex ideological articulations into simple everyday illustrations Vasanth has been responsible for educating a large section of Telugu readership on the politics of feminism. Her weekly columns in the **Andhra Jyothi** and **Vartha** , **Katora Shadjamalu** and **Teevra Madhyamam** were read eagerly across the state and addressed current issues from a feminist perspective deepening the understanding of the average reader.

Born in Marredpalli, Secunderabad, Vasanth went to Keyes High School and then took her M A from Presidency College, Madras. She has an M.Litt. from the Central Institute of English and Foreign Languages for a study on Marxist Literary Criticism. Born in a family of first generation communists she was taught to question and assert herself boldly. An indifferent student and a voracious reader, Vasanth taught in Raja Bahadur Venkata Rama Reddy Women's College till 1985. Dissatisfied with the political apathy and social indifference that mark an average college teacher's life she decided to move to another area of work. As President of the *Telangana Affiliated College Teachers' Association* for one term, she led the protests and direct actions that secured not only teacher's service advantages but also their dignity and recognition.

Her involvement in *Stree Shakti Sanghatana* during the eighties was a critical period that shaped her politics and changed the direction of her life. One of the authors of **We Were Making History**, her work on this text laid the foundation for much of her work in the future. A founding member of *Hyderabad Ekta* she has worked on issues of communal harmony and peace. A founding member of *Anveshi Research Centre for Women's Studies* she moved on to work in the area of development and was tutor at the Institute of Development Studies in Sussex on the "Women, Men and Development" Course in 1989.

The involvement in development concerns arose as a result of her feminist praxis. She has been a consultant to the Government of India and bilateral agencies on gender and development. She has prepared studies on gender training, gender and human rights and gender and poverty. Currently the Coordinator of the Women's Program of the *Asian South Pacific Bureau of Adult Education* and the Andhra Pradesh Focal Point for the *National Alliance of Women*, Vasanth is recognized at the regional and national level for her work on gender and development. Co-founder of *Asmita Resource Centre for Women* she has striven consistently to build a second line leadership in the women's movement. She has co edited and co-authored **Sarihaddulu Leni Sandhyalu** and **Saramsam** and has written extensively on the political dimensions of gender with Kalpana. She writes some poetry and translates with pleasure. She loves good food and enjoys cooking.



KALPANA KANNABIRAN
(1961)

Kalpana Kannabiran. Bridging the gap between research and practice, Kalpana's entry into the movement is precisely at a moment when there was need for a generation to balance the two. The political perspective and the activism of her early feminist experience with *Stree Shakti Sanghatana* were deepened by her academic research in Women's Studies. From organising the National Conference on Women's Movements in Calicut in 1990, as an activist Kalpana moved on to organise the IX National Conference of the *Indian Association for Women's Studies* as its General Secretary in 2000, straddling both the roles of academic and activist effectively. Recognising the need to facilitate the emergence of a new generation of activists, Kalpana, as a founding member of Asmita, played a critical role in shaping Asmita into a centre of research and rights activism.

Born in Marredpalli, Secunderabad, Kalpana studied at St George's Grammar School, Nizam College and the University of Hyderabad, before obtaining a Ph.D from the Jawaharlal Nehru University. Kalpana also has an Advanced Diploma in Russian from CIEFL and a Bachelors Degree in Law from Osmania University. The significant influences in her intellectual and political growth have been A. R. Desai, Neera Desai and K. G. Kannabiran.

Awarded the "Rockefeller Humanist in Residence Fellowship" at the Women's Studies Program, Hunter College New York in 1992 she was the first Indian scholar to receive this award and has travelled widely, speaking and writing on the need for linkages between movements for human rights and women's rights. She has worked on issues of armed conflict and its impact on civilian populations, on issues of identity politics and human rights with various groups and networks in India and abroad, particularly in the South Asian region.

A consultant to the Gender and Youth Affairs Division, Commonwealth Secretariat, London, Kalpana is currently Chair Elect of *Research Committee 32: Women in Society, International Sociological Association*, having been its South Asian Representative earlier. She has been elected for two consecutive terms to the Executive Committee of the *Indian Association of Women's Studies* and was its General Secretary from 1998-2000.

Kalpana's interest in feminist pedagogy led her to design and carry out, in collaboration with Meera Velayudhan and S. Anandhi, a comprehensive Women's Studies programme for research scholars, the Summer School in Women's Studies. Kalpana co-edited **Sarihaddulu Leni Sandhyalu,** an important feminist text published by Asmita. She has written extensively and is currently working with Vasanth on a collection of essays on Culture, Politics and Feminism.

For Kalpana, the family has been an inclusive radical political space, a space where intellectual collaboration has been most productive. Raj Mohan, her husband, along with her mother Vasanth takes the major responsibility of looking after her two daughters, creates an enabling work environment, besides providing a range of highly skilled support at work. An ardent lover of classical music, Kalpana learnt Hindustani vocal music for over twelve years from Shri Vajendra Ashrit.

కల్పన కన్నబిరాన్ స్త్రీల ఉద్యమంలో అధ్యయనం - కార్యాచరణల గురించిన ప్రశ్న, చర్చ మొదటినుంచీ ఉన్నా 80వ దశాబ్దంలో ఆ ప్రశ్న మరింత స్పష్టంగా బైటికి వచ్చింది. రెండింటినీ సమానంగా బ్యాలెన్స్ చేయగల కొత్త తరం రావాల్సిన దశలో కల్పన ఆ అవసరాన్ని తీరుస్తూ స్త్రీల ఉద్యమంలోకి వచ్చారు. విద్యార్థి దశలో స్త్రీశక్తి సంఘటనతో పొందిన రాజకీయ చైతన్యానికీ, కార్యాచరణ దృష్టికీ ఆమె చేసిన అధ్యయనాలు మరింత లోతైన అవగాహనను ఇచ్చాయి. 1990 సంవత్సరంలో కాలీకట్‌లో జరిగిన విమెన్స్ మూవ్‌మెంట్ కాన్ఫరెన్సులో కార్యకర్తగా పనిచేసిన కల్పన 2000 సంవత్సరంలో హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఫర్ విమెన్ స్టడీస్ సదస్సుని కార్యదర్శిగా నిర్వహించటంతో రెండింటినీ సమతూకం చేసుకోగల శక్తి ఉందని నిరూపించుకున్నారు. స్త్రీల ఉద్యమంలో పనిచేయగల మరొక తరాన్ని తయారు చేయటం కోసం సంస్థలుగా ఏర్పడి పనిచేయటం అవసరమైన సమయంలో 'అస్మిత, రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్' ను ప్రారంభించిన వారిలో కల్పన ఒకరు. వ్యవస్థాపక కార్యదర్శిగా, ప్రస్తుతం అధ్యక్షురాలిగా అస్మితను రూపుదిద్దిన కల్పన సికిందరాబాద్‌లోని మారేడ్‌పల్లిలో జన్మించారు. సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్లో చదివారు. సెంట్రల్ యూనివర్సిటీ నుంచి ఎమ్.ఎ.ఎమ్.ఫిల్ చేసి ఢిల్లీలోని జవహర్‌లాల్ విశ్వ విద్యాలయం నుంచి పి.హెచ్.డి చేశారు. "దక్షిణ భారతదేశంలో దేవదాసీలు : రాజకీయ ఆర్థికం, సాంఘిక చరిత్రల గురించిన ఒక అధ్యయనం" అనేది ఆమె డాక్టరేట్ థీసిస్. రష్యన్ భాష లో డిప్లొమా తీసుకున్న కల్పన 'లా' కూడ చదివారు. మేధాపరంగా, రాజకీయంగా ఏ.ఆర్. దేశాయ్, నీరాదేశాయ్, కె.జి.కన్నబిరాన్‌ల ప్రభావం ఆమెపై ఉంది.

న్యూయార్క్ హంటర్ కాలేజీలోని స్త్రీల అధ్యయన కార్యక్రమం కింద రాక్‌ఫెల్లర్ హ్యూమనిస్ట్ రెసిడెన్స్ ఫెలోషిప్ రావటంతో, కల్పన సంవత్సరంపాటు అక్కడ పనిచేశారు. ఈ ఫెలోషిప్ పొందిన మొదటి భారతీయురాలీమె. మానవ హక్కులకూ స్త్రీల హక్కులకూ గల పరస్పర సంబంధం గురించి అమెరికాలో పలుచోట్ల ప్రసంగించారు. సాయుధ సంఘర్షణలు, పౌరజీవితంపై వాటి ప్రభావం, అస్తిత్వ రాజకీయాలు మానవహక్కులు అనే విషయాల గురించి భారతదేశంలోని, విదేశాలలోని ముఖ్యంగా దక్షిణాసియా ప్రాంతంలోని అనేక గ్రూపులతో, నెట్‌వర్కులతో కలసి పనిచేశారు.

లండన్‌లోని కామన్‌వెల్త్ సెక్రటేరియట్ లో యూత్ ఎఫైర్స్ డివిజన్ కన్సల్టెంట్‌గా ఉన్నారు. 'విమెన్ అండ్ సొసైటీ' కమిటీ ఇంటర్నేషనల్ సోషియలాజికల్ అసోసియేషన్‌లో ఆసియా ప్రతినిధిగా కొంతకాలం ఉండి ప్రస్తుతం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ విమెన్ స్టడీస్ కార్యవర్గ సభ్యులుగా రెండుసార్లు పనిచేసి, 1998-2000 సంవత్సరాలలో కార్యదర్శిగా ఉన్నారు. స్త్రీవాద బోధన గురించి ఉన్న ఆసక్తితో కల్పన, మీరా వేలాయుధన్, ఎస్.ఆనంధీలతో కలసి పరిశోధనా విద్యార్థుల కోసం విమెన్స్ స్టడీస్‌లో సమ్మర్ స్కూల్ నిర్వహించారు. 'సారాంశం' 'సరిహద్దులు లేని సంధ్యలు' పుస్తకాలకు సహ రచయితగా, సహ సంపాదకురాలిగా, ఉన్నారు. అనేక పత్రికలలో ఈమె రాసిన పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం సంస్కృతి, రాజకీయాలు, స్త్రీవాదం అనే విషయం గురించి వసంత కన్నబిరాన్‌తో కలిసి ఒక వ్యాససంకలనాన్ని రూపొందిస్తున్నారు. కల్పనకు తన కుటుంబమంటే రాడికల్ రాజకీయాలతో కూడిన చోటుకూడా. ఆమె ఇద్దరు కూతుళ్ళ బాధ్యతను వసంతతో కలసి రాజ్‌మోహన్ ప్రధానంగా తీసుకోవటంతో కల్పనకు పని చేసే వాతావరణం, పనిలో విలువైన సహాయం దొరుకుతోంది. కల్పనకు శాస్త్రీయ సంగీతం అంటే ఎంతో ఇష్టం. పన్నెండేళ్లపాటు వజేంద్ర ఆశ్రిత్ వద్ద హిందూస్తానీ సంగీతం నేర్చుకున్నారు.

1. కందుకూరి రాజ్యలక్ష్మి (1851-1910)
2. సరోజినీ నాయుడు (1873-1949)
3. భండారు అచ్చమాంబ (1874-1905)
4. బెంగుళూరు నాగరత్నము (1878-1952)
5. మార్గరేట్ కజిన్స్ (1878-1954)
6. దువ్వూరి సుబ్బమ్మ (1880-1964)
7. ఉన్నవ లక్ష్మీబాయమ్మ (1882-1956)
8. బేగం సుగ్రా హుమయూన్ మిర్జా (1882-1958)
9. వింజమూరి వెంకటరత్నమ్మ (1888-1951)
10. ఆచంట రుక్మిణి (1891-1951)
11. కనుపర్తి వరలక్ష్మమ్మ (1896-1960)
12. రంగనాయకమ్మ (1898-1940)
13. మెల్లీ సోలింగర్ (1898-1965)
14. మార్సిలిన్ లిమా (1899-1984)
15. కాన్‌స్టన్స్ గిబ్స్ (1900-1984)
16. పద్మజా నాయుడు (1900-1975)
17. శాంతాబాయి కిర్లోస్కర్ (1901-1986)
18. మాసుమా బేగం (1901-1990)
19. దాసరి రామతిలకం (1905-1952)
20. కొమర్రాజు అచ్చమాంబ (1906-1964)
21. దామెర్ల సత్యవాణి (1907-1992)
22. సురభి కమలాబాయి (1908-1971)
23. కొమ్మూరి పద్మావతిదేవి (1908-1970)
24. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ (1909-1981)
25. ప్రేమా మాసిలామణి నాయుడు (1909-1995)
26. సరిదె మాణిక్యమ్మ (1910)
27. సంగం లక్ష్మీ బాయమ్మ (1910-1979)
28. జనంపల్లి కుముదినీ దేవి (1911)
29. పసుపులేటి కన్నాంబ (1912-1964)
30. సరస్వతి గోరా (1912)
31. జమాలున్నీసా బాజి (1913)
32. సూర్యదేవర రాజ్యలక్ష్మి (1914)
33. జె. ఈశ్వరీబాయి (1918-1991)
34. జ్ఞానకుమారి హెడా (1918)
35. కొమురం సోంబాయి (1918-1994)
36. కె. సుగుణమణి (1919)
37. చిట్యాల ఐలమ్మ (1919-1985)
38. అనసూయాదేవి (1920)
39. బ్రిజ్‌రాణీ గౌడ్ (1920)
40. కొండపల్లి కోటేశ్వరమ్మ (1920)
41. గ్లాడిస్ లోబో (1921)
42. కాంచనమాల (1921-1981)
43. శ్రీ రాజ్యం సిన్హ (1923)
44. వింజమూరి సీతాదేవి (1924)
45. మల్లాది సుబ్బమ్మ (1924)
46. జీనత్ సాజిదా (1924)
47. మోటూరి ఉదయం (1924)
48. బాను తాహెరా సయీద్ (1924)
49. సూర్యకాంతం (1924-1996)
50. భానుమతీ రామకృష్ణ (1925)
51. శాంత రామేశ్వరరావు (1925)
52. అబ్బూరి కమలాదేవి (1925)
53. వనజా అయ్యంగార్ (1926-1999)
54. అంజలీదేవి (1927)
55. సరోజినీ రేగాని (1927)
56. ఏరువ ఇగ్నేషియస్ (1928)
57. టి.ఎన్. సదాలక్ష్మి (1928)
58. స్నేహలతా భూపాల్ (1928)
59. రావు బాలసరస్వతీ దేవి (1929)
60. కె. అమరేశ్వరి (1929)

1. Kandukuri Rajyalakshmi (1851-1910)
2. Sarojini Naidu (1873-1949)
3. Bhandaru Acchamamba (1874-1905)
4. Bangalore Nagaratnamu (1878-1952)
5. Margaret Cousins (1878-1954)
6. Duvvuri Subbamma (1880-1964)
7. Unnava Lakshmi Bai (1882-1956)
8. Sugra Humayun Mirza (1882-1958)
9. Vinjamuri Venkataratnamma (1888-1951)
10. Achanta Rukmini (1891-1951)
11. Kanuparti Varalakshmamma (1896-1960)
12. Ranganayakamma (1898-1940)
13. Melly Zollinger (1898-1965)
14. Marceline Lima (1899-1984)
15. Constance Gibbs (1900-1984)
16. Padmaja Naidu (1900-1975)
17. Shanta Bai Kirloskar (1901-1986)
18. Masuma Begum (1901-1990)
19. Dasari Ramatilakam (1905-1952)
20. Komarraju Acchamamba (1906-1964)
21. Damerla Satyavani (1907-1992)
22. Surabhi Kamala Bai (1908-1971)
23. Kommuri Padmavati Devi (1908-1970)
24. Durgabai Deshmukh (1909-1981)
25. Prema Masilamani Naidu (1909-1995)
26. Saride Manikyamma (1910)
27. Sangam Lakshmi Bai (1910-1979)
28. Janampalli Kumudini Devi (1911)
29. Pasupuleti Kannamba (1912-1964)
30. Saraswati Gora (1912)
31. Jamalunissa Baji (1913)
32. Suryadevara Rajyalakshmi (1914)
33. J. Eshwari Bai (1918-1991)
34. Gyan Kumari Heda (1918)
35. Komuram Som Bai (1918-1994)
36. K. Sugunamani (1919)
37. Chityala Ailamma (1919-1985)
38. Anasuya Devi (1920)
39. Brijrani Gour (1920)
40. Kondapalli Koteswaramma (1920)
41. Gladys Lobo (1921)
42. Kanchanamala (1921-1981)
43. Srirajyam Sinha (1923)
44. Vinjamuri Seeta Devi (1924)
45. Malladi Subbamma (1924)
46. Zeenat Sajida (1924)
47. Moturi Udayam (1924)
48. Bano Tahira Sayeed (1924)
49. Suryakantham (1924-1996)
50. Bhanumathi Ramakrishna (1925)
51. Shanta Rameshwar Rao (1925)
52. Abburi Kamala Devi (1925)
53. Vanaja Iyengar (1926-1999)
54. Anjali Devi (1927)
55. Sarojini Regani (1927)
56. Yeruva Ignatius (1928)
57. T. N. Sadalakshmi (1928)
58. Snehalatha Bhoopal (1928)
59. Ravu Balasaraswati Devi (1929)
60. K. Amareswari (1929)

61. మాలతీ చందూర్ (1930)
62. మల్లు స్వరాజ్యం (1930)
63. తెన్నేటి హేమలత (1931-1997)
64. మాలతీ పద్మనాభరావు (1932)
65. వాసిరెడ్డి సీతాదేవి (1932)
66. అబ్బూరి ఛాయాదేవి (1933)
67. చిందు ఎల్లమ్మ (1933)
68. వినోదినీ రెడ్డి (1934)
69. వి.యస్. రమాదేవి (1934)
70. మెహతాబ్ ఎస్ బామ్‌జీ (1934)
71. శారదా శ్రీనివాసన్ (1935)
72. ద్వారం మంగతాయారు (1935)
73. పి. సుశీల (1936)
74. తురగా జానకీరాణి (1936)
75. జిలానీ బాను (1936)
76. హేమలతా లవణం (1937)
77. సావిత్రి (1937-1981)
78. యస్. జానకి (1938)
79. శ్రీరంగం గోపాలరత్నం (1939-1993)
80. రమ ఎస్. మేల్కోటే (1940)
81. డాఫ్ని ఎమ్ డి రెబెల్లో (1941)
82. మాలినీ రాజూర్కర్ (1941)
83. ఉజ్రా బిల్‌గ్రామి (1943)
84. కొలకలూరి స్వరూపరాణి (1943)
85. సూజీ తారు (1943)
86. శారద (1945)
87. పంచాది నిర్మల (1947-1969)
88. చౌదరి సంపూర్ణమ్మ (1948)
89. లంక అన్నపూర్ణ (1950)
90. ఐ. రోశమ్మ (1950)
91. శాంత సిన్హా (1951)
92. పావలా శ్యామల (1951)
93. కామేశ్వరి జంధ్యాల (1951)
94. జస్‌బీర్ కౌర్ (1952)
95. కె. లలిత (1953)
96. గీతా రామస్వామి (1953)
97. ఉమాదేవి (1953)
98. వేమన వసంతలక్ష్మి (1953)
99. కొండవీటి సత్యవతి (1954)
100. శోభానాయుడు
101. యు. వింధ్య (1955)
102. జమీలా నిషాత్ (1955)
103. ప్రతిభా భారతి (1956)
104. గొర్రె సత్యవతి (1956)
105. అరుణ ఎమ్. బహుగుణ (1957)
106. సి. పుణ్యవతి (1957)
107. కొండేపూడి నిర్మల (1958)
108. శోభాలత (1958)
109. రంగవల్లి (1959-1999)
110. ఫాతిమా బీ (1960)
111. విమల (1960)
112. భాగ్యలక్ష్మి (1962-1992)
113. సువార్త (1963)
113. బోర్లం స్వరూప (1966-1992)
115. పాటిబండ్ల రజని (1966)
116. పూర్ణిమా రావు (1967)
117. కరణం మల్లీశ్వరి (1975)
118. కోనేరు హంపి (1987)

61. Malati Chandur (1930)
62. Mallu Swarajyam (1930)
63. Tenneti Hemalatha (1931-1997)
64. Malathi Padmanabha Rao (1932)
65. Vasireddy Seetha Devi (1932)
66. Abburi Chaya Devi (1933)
67. Chindu Yellamma (1933)
68. Vinodini Reddy (1934)
69. V.S. Rama Devi (1934)
70. Mahtab S. Bamji (1934)
71. Sharada Srinivasan (1935)
72. Dwaram Mangathayaru (1935)
73. P. Susheela (1936)
74. Turaga Janaki Rani (1936)
75. Jeelani Bano (1936)
76. Hemalatha Lavanam (1937)
77. Savitri (1937-1981)
78. S. Janaki (1938)
79. Srirangam Gopalaratnam (1939-1993)
80. Rama S. Melkote (1940)
81. Daphne M. de Rebello (1941)
82. Malini Rajurkar (1941)
83. Uzra Bilgrami (1943)
84. Kolakaluri Swarupa Rani (1943)
85. Susie Tharu (1943)
86. Sarada (1945)
87. Panchadi Nirmala (1947-1969)
88. Choudhary Sampurnamma (1948)
89. Lanka Annapurna Devi (1950)
90. Rosamma (1950)
91. Shantha Sinha (1951)
92. Pavala Syamala (1951)
93. Kameshwari Jandhyala (1951)
94. Jasbeer Kaur (1952)
95. K. Lalita (1953)
96. Gita Ramaswamy (1953)
97. Uma Devi (1953)
98. Vemana Vasanthalakshmi (1953)
99. Kondaveeti Satyavathi (1954)
100. Sobha Naidu
101. U. Vindhya (1955)
102. Jameela Nishat (1955)
103. Prathibha Bharathi (1956)
104. Gorre Satyavathi (1956)
105. Aruna M. Bahuguna (1957)
106. C. Punyavathi (1957)
107. Kondepudi Nirmala (1958)
108. Shobhalatha (1958)
109. Rangavalli (1959-1999)
110. Fathima Bee (1960)
111. Vimala (1960)
112. Bhagyalakshmi (1962-1992)
113. Suvartha (1963)
114. Borlam Swarupa (1966-1992)
115. Patibandla Rajani (1966)
116. Purnima Rau (1967)
117. Karnam Malleswari (1975)
118. Koneru Humpy (1987)

Glossary

Akshara Jyoti	Government sponsored adult literacy programme.
Anganwadi	Child care centre.
Anjuman-e-Khawateen	A national movement for education of muslim women that started in the 1920s.
Annadurai	Dravidian leader and first DMK Chief Minister of Tamilnadu.
Arjuna Award	Government award for excellence in sport.
Arrack	Liquor from sugarcane extracts.
Arya Samaj	Movement for revival of Vedic Dharma, founded by Dayananda Saraswati in the 19th century. Basic tenets contained in Satyarthaprakash.
Ashtavadhani	A scholar who demonstrates ability to answer eight questions at once, spontaneously and without prior preparation. A demonstration of literary prowess.
Atma Gaurava Puraskaram	Self Respect Award
Bachawat Award	4th Journalists' Wage Board, set up in 1985, submitted report in 1989.
Banamati	Witchcraft, generally believed to be with evil intent.
Banda Kanakalingeswar Rao	1907-1968, lawyer who became an actor, started a college of acting in 1938 and worked for the promotion of Kuchipudi dance.
Bellary Raghava	Renowned actor and theatre personality.
Bezawada	Now Vijayawada
Bottu/Mangalasutram	Symbol of marriage worn by women around the neck.
Burugula Ramakrishna Rao	The first Chief Minister of Andhra Pradesh.
Burra Katha	Folk narrative in song and verse.
Chakali	A caste, traditionally washerfolk.
Chindu Bhagavatam	A folk narrative ballet on the life of Krishna.
CITU	Congress of Indian Trade Unions.
D K Pattammal	Born 1919, renowned Carnatic vocalist.
Dakshin Bharat Hindi Prachar Sabha	Association for the propagation of Hindi in South India.
Dalam	Armed Squad
Dalit	Ambedkar's term for scheduled and backward castes.
Deccan Radio	First radio station in Hyderabad state, taken over by AIR in 1950.
Deccani	Dialect of Urdu spoken in the Deccan.
Den	A hideout of underground political activists.
Devadasi	A woman dedicated to service to God – traditionally dancers and performing artists.
Devarakonda Balgangadhar Tilak	Modern Telugu poet whose "Amrutam Kurisina Ratri" is considered a bridge between romantic and progressive poetry. Also author of "Suptasila" based on the story of Ahalya.
Devulapalli Krishna Sastri	Pioneer of modern romantic poetry in Telugu.
Doordarshan	State owned television in India.
Dowry	Marriage prestation from bride's family to bridegroom.
Dwaram Venkataswami Naidu	1893-1964, renowned Carnatic violinist.
DWCRA	Development of Women and Children in Rural Areas, a government programme.
Euripides	The last of the three great Greek tragedy poets, author of Medea.
Gangubai Hangal/Bhim Sen Joshi	Leading contemporary vocalists of Kirana gharana in the Hindustani tradition.
George Reddy	A radical student leader in Osmania University killed by rival students in 1975.
Gharana	Method/ school of embellishment and improvisation of classical ragas.
"Gora"	Goparaju Ramachandra Rao, 1902-1975, founder of the Atheist Movement in Andhra Pradesh and the Atheist Centre in Vijayawada.
Grihalakshmi Swarnakankanam	An annual award of the magazine *Grihalakshmi* to eminent poets, writers, musicians and artists.
Gurram Joshua	1895-1971, modern poet in Telugu, nationalist and humanist.
Gurukula Pathasala	A school based on the master-disciple tradition.
Gwalior Gharana	Formed by renowned musicians, Hassu Khan and Natthu Khan.
Hamsa	Award of the A.P. Cultural Academy to artists of eminence.
Harijan	Children of God. Gandhi's name for "untouchable" castes.
Hindu Sundari	Magazine started by Sattiraju Seetaramaiah in 1902 as an instrument of social reform.
Hitakarini Samajam	Set up by Kandukuri Veerasalingam in 1908 to maintain widow's houses, orphanages, school etc.
HMV	His Master's Voice, now the Gramophone Company of India.
Inam lands	Gifts of land/endowments by temple/king.
Jagadguru	A world teacher, spiritual leader.
Janapada Sahitya Parishad	Organisation for the promotion of folk literature and art.
Jogini	Woman dedicated to God, traditionally from most disadvantaged castes forced into prostitution.
Kalaimamani Award	Annual award given to performing artists by the Tamilnadu government.
Kalamkari	Handprinting of fabric using natural dyes, traditionally depicting mythological stories, native to Machilipatnam and Kalahasti regions of Andhra Pradesh.
Kalaprapurna	Honorary doctorate of Andhra University.
Kanyasulkam	Play on brideprice (1897) by Gurajada Appa Rao, 1861-1915, the father of modern Telugu Literature.

Khaddar	Handspun cotton, a symbol of Gandhian self-reliance.
King Edward's Memorial Hospital	Started in 1851, now Gandhi Hospital.
Keertan/a	Devotional song
Kondapalli	A small village near Vijayawada in Andhra Pradesh famous for its hand made wooden toys.
Laya	Rhythm, tempo in music.
M.L. Vasantha Kumari	1928-1990, renowned Carnatic vocalist.
Madiga	A scheduled caste in Andhra Pradesh, traditionally leather workers.
Maqdoom Mohiuddin	1908-1969, leading Communist and progressive poet in Hyderabad.
Musiri Subramania Ayyar	1889-1975, renowned Carnatic vocalist.
Muthulakshmi Reddy	Doctor, reform activist, legislator in Madras Presidency in the early twentieth century, campaigned actively for Devadasi Abolition.
Nadasvaram	Wind instrument of music used in South India.
Naxalbari	Village in West Bengal where the armed insurrectionary movement the Naxalite movement was born.
Nirmal	A town in Nizamabad district in Andhra Pradesh, famous for its unique stylistic paintings on wood.
Nizam	Muslim rulers of the Hyderabad State prior to independence.
Pandit Rajabhaiyya Poonchwale	Leading exponent of the Gwalior Gharana in Hindustani music.
Patta	Title to land
Peethadhipati	Head of an organised religious sect or *peetham.*
Pothana	15th century Telugu poet who wrote the story of Krishna.
Prasar Bharati	Autonomous body set up by the government to oversee radio and television.
Puranas	Hindu religious texts.
Raghupati Venkayya Naidu Award	Lifetime achievement award in honour of the father of Telugu cinema, R. Venkayya Naidu.
Ravi Narayan Reddy	1908-1991, Leader of Communist Party in Andhra and the Telangana Peasant Struggle, later MP for ten years.
Razakar	Private army established by Kasim Rizvi during Nizam's rule to fight for a fundamentalist Islamic state.
Republican Party	Founded by B R Ambedkar, to protect rights of depressed sections.
Sahitya Academy	Government institution for the promotion of literature.
Samsthanam	Feudal estate.
Sangeet Natak Academy	Central Government institution to promote the performing arts.
Sangeeta Kalanidhi	Award of Madras Music Academy for artists of eminence.
Sarpanch	Elected head of local body at village level.
Savitri	Magazine started by Pulugurthi Lakshminarasamamba, crusader for women's education.
Sawai Gandharva	Leading exponent of Kirana Gharana in Hindustani music, in whose honour an annual music festival is held in Pune.
Sevagram	Gandhi's ashram.
Shanti Niketan	Set up by Rabindranath Tagore in Viswa Bharati University West Bengal.
Siddhendra Kala Kshetram	Centre in Telugu University set up to promote Kuchipudi dance.
Sringara Rasa	Mood depicting beauty and eroticism in the performing arts.
Sri Sri	Srirangam Srinivas Rao, 1910-1983, revolutionary Telugu poet, recipient of the Soviet Land Nehru Award in 1966, author of Khadga Shrusti, and first President of AP Civil Liberties Committee.
Swami Sivananda	A religious leader, head of a sect.
T.V.Subba Rao	A founder of Music Academy, Madras, and widely known musicologist.
Tala	Rhythmic cyclic beats in music.
Tanguturi Prakasam	Freedom fighter, first Chief Minister of Andhra Pradesh.
Telangana Praja Samiti	Formed in 1969 to demand a separate Telangana State.
Telangana	One of the three regions in Andhra Pradesh, originally the Nizam's Dominions.
Thanda	Tribal hamlet.
Toddy	Palm liquor.
Tripuraneni Gopichand	A popular contemporary novellist.
Tyagaraja Aradhana	Annual homage in music to Tyagaraja on his death. anniversary in January.
Upputeru	Canal which carries water from Lake Kolleru to Bay of Bengal.
Urvashi Award	National Award for Excellence in Acting.
Veena Dhanammal	1868-1938, renowned exponent of Veena in Carnatic Tradition.
Vempati Chinna Satyam	Contemeporary Master in Kuchipudi dance.
Vetti	Forced labour.
Victoria Zenana Hospital	Now Government Maternity Hospital.
Vidwan	Scholar, Maestro, both title and formal qualification.
Vinoba Bhave	Founder of Sarvodaya Movement, redistributing land among poor, as part of Bhoodan, where landlords were urged to donate excess land.
Virasam	Revolutionary Writers' Association.
Visharad/Sahiti/Vidushi	Certificates of proficiency in Hindi.
Yakshagana	Form of Kuchipudi, a dance native to Andhra
Zari	Embroidery using gold thread.

Acknowledgements

We gratefully acknowledge the help of the following:
A. P. Gibbs
Abburi Chaya Devi
Abhita
Adilakshmi
Akkineni Kutumba Rao
Ananda Vani
Anda Rama Rao
Anjaneyulu
Aruna
Bal Deshpande
Bucchamma
C. Mrinalini
C. S. Lakshmi
Ch. V. P. Uma Sankar
Chalasani Prasad Rao
Chekuri Rama Rao
Chitra Kannabiran
Choudhury Tejeshwar Rao
Esther Beulah
Gokaraju Sita Devi
Goteti Mohan
Jalandhara
Jameela Nishat
K. G. Kannabiran
K. Pratap Reddy
Keshav Rao Jadhav
Kodavatiganti Varudhini
Lakshmi Tanya
Leela Masilamoni
Manjula
Moturi Usha
Nagarjuna
Nagasuri Venugopal
Nutakki Venkateshwar Rao
Ommi Ramesh Babu
P. Satyavathi
Parakala Pattabhi Rama Rao
Raj Bahadur Gour
Raj Mohan Tella
Ram Mohan Naidu
Ravi Maruth
Renuka Naidu
S. R. Sankaran
S. V. Rama Rao
Sanjay Kishore
Sriramachandramurthy
Sudhakar Undurthi
Tenneti Sudha
Tilak
U. Vindhya
Usha
V. Kalikavatharam
V. L. Rani
V. Ramakrishna
V. Vasanthalakshmi
Vakkalanka Ramakrishna
Varavara Rao
Vasireddy Seetha Devi
Vimala
Y. A. Mirza

Our thanks are also due to the following institutions for photographs and materials.

Maqdoom Bhavan, Hyderabad
Music Academy, Chennai
Nehru Memorial Museum and Library, New Delhi
Potti Sreeramulu Telugu University, Hyderabad
Sitara
Theosophical Society, Chennai



గుడిమెల్ల భరత్ భూషణ్ ఫ్రీలాన్స్ ఫోటో జర్నలిస్టు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో తన ప్రతిభను నిరూపించుకుని అనేక పురస్కారాలను పొందారు. 1956వ సంవత్సరంలో వరంగల్‌లో జన్మించిన భరత్ భూషణ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ తీసుకుని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో ఫోటోగ్రఫీ కోర్సు చేశారు. 1977లో ఉత్తమ విద్యార్థిగా బంగారు పతకం గెలుపొందారు. దృశ్య కళల గురించి భరత్ భూషణ్ తెలుగులో విలువైన రచనలు చేశారు. ఉత్తమ చిత్రాలుగా అవార్డులు పొందిన నాలుగు సినిమాలకు భరత్ భూషణ్ స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేశారు. తెలంగాణాలోని గ్రామీణ ప్రాంతపు సాంస్కృతిక దృశ్యాలను ఎన్నింటినో చెరిగిపోనివ్వకుండా తన కెమెరాతో నిలబెట్టారు. తెలంగాణా ప్రజలనూ, ప్రదేశాలనూ, ప్రముఖ సంఘటనలను వేల ఫోటోలుగా తన వద్ద భద్రపరిచారు.

అనేక సంవత్సరాల నుంచీ ప్రజలపై వారి జీవన పోరాటాలపై తన కెమెరా కన్ను నిలిపిన భరత్ భూషణ్, జన జీవిత యదార్థ దృశ్యాలను అందంగా, హుందాగా ఆవిష్కరించిన ప్రజా కళాకారుడు.

Bharath Bhushan's lens has focussed consistently through the years on people and their struggle for survival, capturing the extraordinary dignity and splendour of everyday life with a realistic detail that can mask the sheer virtuosity of his art. Gudimella Bharath Bhushan is a free lance photo journalist who has won several awards in State and National level competitions. Born in Warangal in 1956 he graduated from Osmania University and studied photography at the Jawaharlal Nehru Technological University winning a gold medal in 1977. He has written extensively in Telugu on visual and performing arts and worked as a still photographer for four award winning feature films. He has worked on the cultural aspects of rural Telangana and maintains an exhaustive archive on people, places and important events.